అఖిల

అఖిల భారత పత్రిక

జనవరి 2022



దివ్యప్రేమ కావ్యం

విషయ సూచిక

సంపాదకీయ సూచన :

రూపాంతరీకరణ మంత్రం సావిత్రి అని మదర్ మనకు చెప్పారు. పఠనం ద్వారా, వ్రాయడం ద్వారా, వినడం ద్వారా, ధ్యానించడం ద్వారా, మననం ద్వారా యెంత యెక్కువగా దాని వాతావరణంలో మనం నివసిస్తామో అంత అధికంగా, సావిత్రి మనకోసం తీసుకొచ్చే పరమసత్యపు కాంతిలోనికి, భవిష్యానికి సంబంధించిన సౌందర్యంలోనికి మనం యెదుగుతాం. శ్రీ అరవిందుల అత్యంత ప్రధాన కావ్యం సావిత్రి. మనకోసమై అది ఒక మహనీయ చేతనలోనికి, దివ్య వెలుగులోనికి, దివ్య సౌందర్యంలోనికి, పరమసత్యంలోనికి, పరమశాంతిలోనికి వైశాల్యతలోనికి ద్వారాలను తెరుస్తుంది. దైవానికి సంబంధించిన దివ్య ప్రేమ, బ్రహ్మానందాలలోకి ద్వారాలను, ఉన్నత దివ్య సామరస్య లయలలోనికి ద్వారాలను సావిత్రి మన కోసం తెరుస్తుంది. సర్వోత్కృష్ట దివ్య జ్ఞానరుచిని, స్పర్శను మనకు ప్రసాదించడానికి సావిత్రి నుండి కొన్ని పాఠ్యాంశాల ప్రత్యేక సంచిక యిది. రూపం ధరించిన, వారు ప్రతిష్టుతులైన మదర్, శ్రీ అరవిందుల వాగ్దేహం వైపు, స్వరదేహం వైపు మీరు మళ్ళేందుకు దాని సజీవ సంపర్కంతో రూపాంతరం చెందేందుకు ఇదొక ఆహ్వానం. నిన్నటి సృష్టి అయిన మనిషి నుండి రేపటి దివ్య మానవాతీత జాతికి చెందిన వానిగా అయ్యేందుకు కష్టభూయిష్ట మార్గంలో సాగుతున్న మానవజాతికి దారి చూపి నడిపించుటకు సహాయపడడమనే కార్యం ద్రష్టలకు ద్రష్ట అయిన వారి ఒక సజీవ దివ్య సాన్నిధ్యంతో తయారైనది సావిత్రి.

అనువాదం - కె.వి. రావు

9849929254



1972 నూతన సంవత్సర శుభాశీస్సులు

ఈ సంవత్సరం శ్రీ అరవిందునికి నివేదించబడుతుంది. ఆయన ఎంతో ఉదారంగా ఈ భూమిపైకి తీసుకొచ్చిన సర్వప్రకాశం, జ్ఞానం, క్రియాశక్తిని స్వీకరించు నిమిత్తం ఆయన ప్రబోధాన్ని ఉత్తమంగా ఆకళింపు చేసుకోవడం, దానిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించడమే నిజంగా ఆయన పట్ల మనం కృతజ్ఞత చూపే శ్రేష్ఠమైన మార్గం.

ఈ ప్రబోధం మనల్ని ఉద్దీపింపజేసి, మార్గం చూపుగాక, నేడు మనం పూర్తిచేయలేకపోయిన దానిని, రేపు పూర్తి చేస్తాం.

పూర్తి చిత్తశుద్ధితో మనం సరియైన వైఖరిని అవలంబిద్దాం. అదే అసలైన సంతోషకరమైన నూతన సంవత్సరం అవుతుంది.

*

దైవం లేకుండామనం పరిమితులం, అయోగ్యులం, నిస్సహాయ జీవులం. దైవంతో అయితే, మనల్ని మనం పూర్తిగా ఆయనకు ఇచ్చివేసుకొంటే, అంతా సాధ్యమే మనకు, ఇక మన ప్రగతికి పరిమితి వుండదు.

శ్రీ అరవిందుల జన్మ శతాబ్ది సంవత్సరం నిమిత్తం, ప్రత్యేకమైన సహాయం భూమికి అందింది; మనం అహంకారాన్ని అధిగమించడానికి, ప్రకాశంలోకి వెలువడడానికి దీనిని అవకాశంగా తీసుకొందాం.

CWM 13:16 - శ్రీ మాత

'సావిత్రి'ని గూర్చి శ్రీమాత

'సావిత్రి' ప్రాముఖ్యత

సాధారణంగా 'సావిత్రి' గ్రంథాన్ని చదివే వ్యక్తి తన మేధను మెరుగు పర్చుకోవడానికి, లోతైన విషయాలను అర్థం చేసుకోవడానికి చదువుతాడు. తనలో భక్తిభావం వృద్ధి చెందడానికి శ్రీ అరవిందుల నుండి సహాయాన్ని పొందే నిమిత్తం ఆయనతో సంపర్కం పెట్టుకోవడానికి సమాధి వద్ద ఏకాగ్ర చిత్తుడవుతాడు. ~~ఈ~~ ~~ఈ~~ అంశాలన్ని నీకు విలువైనవి అనిపిస్తే, వీటిని నియమంగా నిత్యం చేయాలి, ఎందుకంటే అచేతనకు సంబంధించిన సోమరితనం నిన్ను వీటిని ఆచరించనివ్వకుండా చేస్తుంది. నీవు సచేతనమైన ఆధ్యాత్మిక జీవితం జీవించేందుకు జన్మించావు - బహుశ నీవు దీనిని గ్రహించగల్గేటట్లు సంకల్పించుకోలేనంత చిన్నవాడివిగా ఉండి వుంటావు.

ఆశీస్సులు

శ్రీమాత, శ్రీమాతనుండి కొన్ని సమాధానాలు

23 జూలై 1969

నీకు అర్థంకాకపోవడమనేది విషయమే కాదు - సావిత్రి ఎప్పుడూ చదువుతూనే ఉండు. నీవు చదివిని ప్రతీసారీ ఏదో ఒక క్రొత్త అనుభవం కల్గుతుంది; అంతకుముందు ఇక్కడ లేనివేవో, నీకర్థం కానివేవో నీలో ఉదయిస్తాయి, చటుక్కున తేటతెల్లమవుతాయి. ఎప్పుడూ ఊహించని దర్శనం ఆ పదపంక్తుల నుండీ వెలువడుతుంది. నీవు చదువుతూ, అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే ప్రతిసారీ వెనుక దాగి ఉన్న దేదో స్పష్టంగా, విశదంగా ప్రకటితమౌతున్నట్లు నీవు చూస్తావు. నేను చెప్తున్నాను, నీవు మళ్ళీ మళ్ళీ చదువుతున్నప్పుడల్లా అవి వేరే విధమైన ప్రకాశంలో నీకు గోచరిస్తాయి.

ఇది తిరుగులేకుండా జరుగుతుంది. సదా నీ అనుభవం సుసంపన్నం కాబడుతుంది. ప్రతి అడుగులోనూ ఇదొక వివేకోదయం.

కాని నీవు సావిత్రి కావ్యాన్ని ఇతర పుస్తకాలు లేదా వార్తా పత్రికలకు మల్లే చదువకూడదు. ఖాళీగా ఉన్న బుర్రతో, చదవాలి, దేనితోనూ నింపుకోని రిక్తమైన మనస్సుతో చదవాలి. ఇంకే ఇతర ఆలోచనా

ఉండకూడదు; ఎంతో ఏకాగ్రతను కల్గి ఉండి, ఖాళీగా, నిశ్చలంగా వికాసవంతంగా ఉండాలి; అప్పుడు ఆ పదాలు, లయగతులు, భావప్రకంపనలు నేరుగా ఈ తెల్లకాగితం పైకి చొచ్చుకొచ్చేస్తాయి, మెదడుపై వాటిదంటూ ముద్రవేస్తాయి, నీ ప్రయత్నమనేది లేకుండానే వాటినవి వివరించుకొంటాయి. ఉన్నతోన్నత శిఖరాలకు నిన్ను అధిరోహింప జేయడానికి 'సావిత్రి' గ్రంథమొక్కటి సరిపోతుంది నీకు. ఒక మనిషికి నిజంగా 'సావిత్రి'ని ధ్యానించడం తెలిస్తే, అతడికి కావల్సిన సహాయాన్నంతా అతడు అందిపుచ్చుకొంటాడు. ఎందుచేతనంటే, ఎవరైతే ఈ మార్గాన్ని అనుసరించాలని కోరుకుంటారో... ఆ పరమాత్మే స్వయంగా అతనిని చేతితో పట్టుకొని నిర్ధారిత గమ్యానికి నడుపుతున్నాడా అన్నట్లు ఉంటుంది ఈ విస్పష్టమైన సహాయం. అప్పుడు ప్రతి ప్రశ్న, అది వ్యక్తిగతమైనదే కావచ్చు, ఇక్కడ దానికి జవాబు దొరుకుతుంది, ప్రతి కష్టం ఇందులో పరిష్కారాన్ని కనుగొంటుంది; నిజంగా యోగసాధన చేయడానికి అది ఆవశ్యకం. "ఆయన సమస్త విశ్వాన్ని ఈ ఒకే ఒక గ్రంథంలో కూర్చిపెట్టారు". ఇది అపూర్వమైన కావ్యకృతి, ఒక నిరుపమాన పరిపూర్ణతకు చెందిన ఘనకార్యం.

నీకు తెలుసా! 'సావిత్రి'ని లిఖించే ముందు నాకు చెప్పారు. "నేనొక క్రొత్త సాహసకృత్యాన్ని తలపెట్టడానికి తీవ్రంగా ప్రేరేపింపబడుతున్నాను; మొదట్లో నేను వెనుకాడాను, కాని ఇప్పుడు నిశ్చయించుకొన్నాను. ఇప్పటికి కూడా, నేనెంత మేరకు సఫలీకృతుణ్ణి అవ్వగలనో నేనెరుగను. సహాయం కోసం ప్రార్థిస్తున్నాను". అదేమిటో నీకు తెలుసునా? దానిని ప్రారంభించే ముందు ముందస్తుగా నీకు ఆసక్తిని కల్గిస్తున్నాను - అదే ఆయన పలికే తీరు, అణుకువతో నిండి ఉంటుంది, ఒక దివ్య నమ్రత. ఆయనెప్పుడూ తమను తాము చాటుకోరు, వాస్తవంగా ఆయన దీనిని ప్రారంభించిన రోజున నాకు చెప్పారు : "అనంత వైశాల్యతలో నాకు నేనుగా చుక్కాని లేని పడవపై పయనమారంభించాను. ఒక్కసారి మొదలుపెట్టడంతోనే పుటపై పుటగా విరామం లేకుండా, ఎప్పుడో పరిపూర్తి అయిన వస్తువులా దానిని ఇప్పుడిక్కడ ఈ పుటలపై సిరాతో వ్రాస్తున్నట్లుగా ఉన్నది.

నిజానికి, పూర్తిగా 'సావిత్రి' అంతా ఉచ్ఛతమ సీమనుండీ "ఒక్కుమ్మడిగా" దిగివచ్చింది. దానిని శ్రీ అరవిందులు కేవలం తమ ప్రతిభతో ఒక అపూర్వమైన ఘనశైలిలో పంక్తుల్ని కూర్చారు. కొన్ని పర్యాయాలు మొత్తం

పంక్తులన్నీ ప్రకటితమయ్యాయి, వాటిని ఆయన స్పర్శించకుండా యధాతథంగా వ్రాసేశారు; ఆయన అవిశ్రాంతంగా, చాలా శ్రమించారు, ఎందుకంటే ప్రేరణ ఉన్నతోన్నత సాధ్య శిఖరం నుండి రాగల్గాలి. ఎలాంటి కావ్యాన్ని సృష్టించారాయన! అవును దీనికిదే ఒక సిసలైన సృజన, నిరుపమాన కావ్యరచన. ప్రతిదీ అందులోనే ఉంది, అంత చక్కని సరళతతో అంత స్పష్టమైన రూపంతో ఉంది; పద్యపాదాలు పరిపూర్ణంగా సమరసతను కల్గినవి, నిర్మలమైనవి, చిరంతనమైన నిజాలు. బిడ్డా! నేను చాలా చాలా చదివాను. ఆంగ్లంలోనూ, లాటిన్‌లోనూ, గ్రీకులోనూ, ఫ్రెంచిలో చెప్పనక్కరలేదు, ఎన్నెన్నో ఉత్తమ గ్రంథాలను అధ్యయనం చేశాను, జర్మన్‌లో కూడా, ప్రాచ్యపశ్చిమాలకు చెందిన గొప్ప రచనలన్ని మహా ఇతిహాసాలను కలుపుకొని అన్నీ చదివాను; ఇదిగో మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను, 'సావిత్రి'తో పోల్చదగిన గ్రంథాన్ని ఎక్కడా నేను కనుగొనలేకపోయాను. ఈ సాహిత్య రచనలన్నీ, నాకు చప్పగా, బోలుగా, శూన్యంగా ఎలాంటి ప్రగాఢ వాస్తవికతా లేనివిగా కనబడతాయి. కొన్ని అరుదైన మినహాయింపులతో చూస్తే, అవన్నీ 'సావిత్రి'లోని అతి స్వల్పమైన భాగాలకే ప్రాతినిధ్యం వహిస్తాయి. ఎంత వైభవం, ఎంత విశాలత, ఎంత యధార్థత : ఆయన సృష్టించింది అది అమరం, అది చిరంతనం. ఇంకొక్కసారి నీతో చెబుతున్నాను యావత్తు ప్రపంచంలోనే ఇలాంటి గ్రంథం లేదు. దీనిలోని యధార్థ దర్శనాన్ని అటుంచినా, ఇది, స్ఫూర్తికి హృదయస్థానమైన సార పదార్థం. ఆ వాక్య పంక్తుల్ని కేవలం పద్య పాదాలుగానే పరిగణించినా అవి అద్వితీయమైనవిగా, సమున్నత శ్రేష్ఠ సాంప్రదాయ బద్ధమైన కోవకు చెందినవిగా కనుగొంటాడు అధ్యేత. ఆయన సృష్టించిన దానిని ఈ మనిషి ఊహించనేలేడు, కనుక ప్రతిదీ ఆ కావ్యంలోనే ఉంది, సర్వమూ!

'సావిత్రి'ని ఒక సహజాభివ్యక్తిగా చెప్పవచ్చు. అది ఒక ధ్యానం, అనంతతత్వానికి, చిరంతన తత్వానికి చెందిన అన్వేషణ. దానిని కనుక అమరత్వం కోసమనే ఆర్తితో చదివితే, ఆ అధ్యయనమే, అమరత్వానికి మార్గదర్శిగా పనిచేస్తుంది. సావిత్రి గ్రంథాన్ని చదవడమంటే నిజంగా దైవాన్ని సాక్షాత్కరించుకోవడమే. యోగంలో ప్రతి అడుగునూ ఇక్కడ నమోదు చేయడమయ్యింది. ఇతర యోగాల్లోని రహస్యాలతో సహా, తప్పకుండా, ఒక వ్యక్తి సర్వవేళలా చిత్తశుద్ధితో గనుక అనుసరిస్తే, దీనిలో ఎప్పుడూ

ఉన్నదీ, ప్రతి పద్యపాదంలో వ్యక్తం కాబడుతున్న దానితో ఆఖరికి అతిమానస యోగంలోని రూపాంతరీకరణానికి చేరుకోగలడు. అది నిజానికి ఏ దోషమూ లేని మార్గదర్శి, ఆమె నిన్నెన్నడూ వదిలివేయదు; ఈ మార్గాన్ని అనుగమిద్దాం అనుకొన్న వ్యక్తికి ఎప్పుడూ ఆయన మద్దతు, సహాయం ఉంటుంది. సావిత్రిలో ప్రతి పద్య పాదం ఒక మంత్రంగా ఈ మానవుడు జ్ఞానమార్గంలో ఆర్జించిన దాన్నంతటినీ అధిగమించి ఉంటుంది, మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను, శబ్దాలు ఎలా కూర్చబడినాయంటే, ఎలా వ్యక్తీకరించడబడినాయంటే, ఆ లయగతిలో ఉండే ధ్వని, ఇంపుదనం శబ్దానికి మూలమైన 'ఓమ్'లోకి నిన్ను తీసుకుపోతుంది.

బిడ్డా! అవును ప్రతిదీ ఆ గ్రంథంలోనే ఉంది, రహస్యవాదం, మార్మికవిద్య, తత్త్వం, పరిణామ చరిత్ర, మనిషి చరిత్ర, దేవతల చరిత్ర, సృష్టి చరిత్ర, ప్రకృతి చరిత్ర సమస్తమూ అక్కడే ఉంది. విశ్వం ఎలా సృష్టించబడింది, ఎందుకు, ఏ ఉద్దేశ్యం మీద, దాని నియతి ఏమిటి - అంతా అక్కడ ఉంది. నీకు సంబంధించిన అన్ని ప్రశ్నలకు జవాబులు అక్కడే దొరుకుతాయి. ప్రతిదీ వివరించబడుతుంది, ఇంకా ఎవరూ ఎరుగని పరిణామ భవిష్యత్, మానవుని భవిష్యత్ కూడా వివరించబడింది. ఆయన సమస్తాన్ని ఎంత రమణీయంగా, స్పష్టమైన శబ్దాలతో వర్ణించారంటే ఆధ్యాత్మిక 'సాహసాలు' ఎవరైతే ఈ ప్రపంచ మర్మాలు పరిష్కరించాలను కొంటారో వాళ్ళు దానిని చాలా సులువుగా అర్థం చేసుకోగలరు. ఈ మర్మం ఆయా పదాలు, పంక్తుల వెనక భలే దాచబడి ఉంది, దానిని కనుగొనాలంటే తగినంతగా నిజమైన చేతనా స్థాయికి అధిరోహించి తీరాలి. భవిష్య కథనాలనన్నింటినీ, రానున్న వాటినన్నింటినీ చాలా విశదంగా, అద్భుతమైన స్పష్టతతో నివేదించారు. సావిత్రిలో శ్రీ అరవిందులు సత్యాన్ని కనుగొనే, చేతనను ఆవిష్కరించే, సమస్యలోకంటూ ప్రకాశం చొచ్చుకుపోయి దానిని పరివర్తింపజేసే పరిష్కారమనే తాళపు చెవి నీకిచ్చారు. అజ్ఞానం నుండి విముక్తమయ్యే పద్ధతిని, సర్వోన్నత చేతనకు సరిగ్గా ఆరోహించుకొంటూ పోయే త్రోవను చూపారు; ప్రతి దశను, ప్రతి చేతనా తలాన్ని, వాటిని ఎలా దాటాలో, ఆఖరికి మృత్యువనే అవరోధాన్ని అతిక్రమించి, అమరత్వంలోకి ఎలా చేరాలో చూపెట్టారు. నీ ప్రయాణం మొత్తాన్ని సవివరంగా, ఇంకా స్పష్టమైన రీతిలో నీవు కనుగొనగలవు. ఇది అసలైన అనుభవం - 'సావిత్రి'

పతనం, మనిషి రహస్యాలన్నింటినీ ఆయన ప్రకటించేశారు - అలాగే భవిష్యత్‌లో వ్యక్తమయ్యేందుకు వేచి ఉన్న వాటిని కూడా. అలా సావిత్రి లోతుల్లో సమస్తం కనుగొనవచ్చు. కాని దానినంతటినీ ఆవిష్కరించాలంటే జ్ఞానం కావాలి, మృత్యువుని జయించిన అనుభవం కావాలి. ఆయన అన్ని దశలనూ నమోదు చేశారు, పూర్ణయోగంలో సమగ్రంగా ముందుకు సాగడానికిగాను ప్రతి అడుగులోనూ గుర్తులు పెట్టారు.

ఇదంతా స్వీయానుభవం, చాలా ఆశ్చర్యమేమిటంటే, అదంతా నా స్వానుభవం కూడా. నేను చేసే సాధననే ఆయన రచించి వెలువరించారు. ప్రతి వస్తువూ, ప్రతి సన్నివేశం, ప్రతి సిద్ధి, సర్వవర్ణనలూ, ఆఖరికి ఖచ్చితంగా నేను చూచిన అవే వర్ణాలు కూడా, పదాలు, సమాసాలు అన్నీ నేను అవలోకించినవే, నేను విన్నవే. ఇదంతా నేను సావిత్రి చదువక ముందర జరిగిందే. నేను ఆ తరువాత కాలంలో చాలాసార్లు చదివాను, కాని దానికి ముందే, ఆయన వ్రాస్తున్న కాలంలో దానిని నాకు ప్రత్యక్షంగా చదివి వినిపించేవారు. ప్రతిరోజూ ఉదయం శ్రీ అరవిందులు 'సావిత్రి' చదివి వినిపిస్తుంటే వినేదాన్ని. ఆయన రాత్రిపూట వ్రాసేవారు. ఉదయాన్నే చదివి వినిపించేవారు, అవన్నీ పదానికి, పదం మునుపటి రాత్రి నాకు తెలిసినవే అయి ఉండేవి. అవును, అన్ని వర్ణనలు, వర్ణాలు, భావ చిత్రాలు నేను చూచినవే, అన్ని నేను విన్న శబ్దాలే, నేను ఆకర్ణించినవే, పద్యంలో అద్భుతమైన సాహిత్యంలోకి తెచ్చిపెట్టినవే... అవును అవి ఖచ్చితంగా క్రితం రాత్రికి చెందిన అనుభవాలే, ఆయన మరుసటి రోజు ఉదయం చదివి వినిపించేవారు. ఇది ఏదో ఒకరోజు కాకతాళీయంగా జరిగింది కాదు. రోజుల తరబడి జరిగింది. ఆయన వ్రాసింది విన్న ప్రతిసారీ నా గత అనుభవంతో ఆయన చెప్పిన దాన్ని బేరీజు వేసుకొనేదాన్ని. అది తరువాత నమోదు చేసినది కాదు, నేను ఏం దర్శించానో అది ఆయనకు తెలుసు. నా స్వీయానుభవాలనే అజ్ఞాతమైన దాన్ని లేక అతి మానసంలో జరిపే ఉమ్మడి సాహసకృత్యాన్ని కావ్యంలో నివేదించారు.

ఇవన్నీ ఆయన జీవనానుభవాలే, వాస్తవాలే, విశ్వాతీత సత్యం. ఒక మనిషి హర్షాన్ని, విషాదాన్ని, అనుభవించినట్లు ఆయన ఈ సమస్తాన్నీ అనుభవించారు భౌతికంగా. ఆయన అచేతన, అంధకారంలోకి, ఆఖరికి మరణం దరిదాపుల్లోకి నడిచారు. వినాశకర వేదనలను కూడా సహించారు.

పరమానందంలోకి ప్రవేశించడానికి, శ్రేష్ఠ సంపన్నతను శ్వాసించడానికి ప్రపంచ దుఃఖం, పంకిలంలోకంటూ దిగిపోయి, వెలికి వచ్చారు. ఈ ఈ సీమలన్నింటినీ దాటారు, పర్యవసానాలను ఎదుర్కొన్నారు. ఒక మనిషి ఊహించలేనంతగా వేదన పడ్డారు, భౌతికంగాను ఓర్చుకున్నారు. ఆయనలాగా ఇప్పటివరకు ఏ మానవమాత్రుడు బాధపడలేదు. దుఃఖాన్ని పరమాత్మను సంతస హర్షోల్లాసంగా రూపాంతరీకరించేందుకు ఆ దుఃఖాన్ని స్వీకరించారు. ఇది ఒక విధంగా ప్రపంచ చరిత్రలో నిరుపమానమైనది, అద్వితీయమైనది. ఇది ఒక విధంగా ఎన్నడూ జరిగుండలేదు, ఆయనే తొలిసారిగా అజ్ఞేయంలోకి త్రోవను వేశారు. తద్వారా మనం అతి మానసం వైపు స్థిర విశ్వాసంతో అడుగులు వేయగలం. ఆయన మన కోసం కార్యాన్ని సులభతరం చేశారు. 'సావిత్రి' ఆయన రూపాంతర యోగ సర్వస్వం, ఈ యోగం ఇప్పుడు మొదటిసారిగా పృథ్వీ చేతనలో దర్శనమిస్తుంది. కాని మానవుడు దానిని స్వీకరించడానికి సంసిద్ధంగా లేడని నేను భావిస్తున్నాను. అది ఇతనికి అందనంత ఎత్తులో, అత్యంత విస్తారంగా ఉంది. ఇతడు దాన్ని అర్థం చేసుకోలేడు, గ్రహించలేడు, ఎందుకంటే మనస్సుతో 'సావిత్రి'ని అర్థం చేసుకోలేడు. దాన్ని అర్థం చేసుకొని, జీర్ణింపచేసుకోవడానికి ఇతడికి ఆధ్యాత్మిక అనుభవాలు అవసరమౌతాయి. యోగమార్గంలో ఎంతగా మున్ముందుకు పోతాడో, అంతగా బాగా దాన్ని జీర్ణింపచేసుకొంటాడు. కాదు, ఈ కావ్యం ఒక విధంగా భవిష్యత్‌లోనే కీర్తింపబడుతుంది. ఇది రేపటి పద్య కావ్యం అని శ్రీ అరవిందులు "ఫ్యూచర్ పొయిట్రీ"లో ప్రస్తావించి ఉన్నారు. ఇది సూక్ష్మమైనది, బహుస్ఫుటమైనది. 'సావిత్రి' మనస్సులోనో, లేదా మనస్సు ద్వారానో రాలేదు. ధ్యానంలో ప్రకటితమైంది. ఈ మనుషులు ఈ కావ్యకృతిని వర్జిల్ లేదా హోమర్‌ల రచనలతో పోల్చి దీనిని హీనపర్చే సిగ్గుమాలినతనంతో ఉంటారు. వాళ్ళు అర్థం చేసుకోరు, చేసుకోలేరు. వాళ్ళకేమి తెలుసు, ఏమీ తెలియదు. వాళ్ళకు బోధపడాలని చేసే ప్రయత్నం వృథా. అది ఏమిటో మీరంతా తెల్సుకొంటారు కాని చాలా సుదూర భవిష్యత్‌లోనే. క్రొత్త జాతి క్రొత్త చేతనతో దానిని ఆకళింపు చేసుకోగల్గుతారు. నేను నిక్కచ్చిగా చెబుతున్నాను, సావిత్రితో పోల్చదగిన గ్రంథం నీలి గగనం క్రింద లేనే లేదు. ఇది మర్మాలకే మర్మం, ఇది సర్వశ్రేష్ఠ ఇతిహాసం, అపూర్వ సాహిత్యం, అద్భుత కవనం, మహాదర్శనం, ఆయన

లిఖించిన పద్య పంక్తులను సంఖ్యాపరంగా బేరీజు వేసినా అమోఘమైన కావ్యకృతి ఇది. సావిత్రిని అభివర్ణించడానికి ఈ మనిషి మాటలు సరిపోవు. అవును! దీనిని వర్ణించడానికి సర్వోత్తమ శ్రేణి పదజాలం, అత్యుక్తులూ కావాలి. ఇది ఒక సర్వోత్తమ చరిత. కాదు 'సావిత్రి' అంటే ఏమిటో శబ్దాలు వ్యక్తపర్చలేవు; కనీసం అలాంటి వాటిని నేను కనుగొనలేదు. ఇది బ్రహ్మాండమైన విలువకు చెందింది - ఆధ్యాత్మిక విలువ, ఇంకా తక్కిన విలువలూనూ; విషయ వస్తువుగా చిరంతనమైనది, తన నివేదనలో అమితమైనది. దీని కార్యనిర్వాహక శక్తి, వైఖరి విషయంలో ఇది లీలామయమైనది; ఇదొక అద్వితీయం. దీని సంపర్కంలోకి వచ్చే కొద్దీ ఉచ్చతర సంకల్పంలోకి నీవు లేవనెత్తబడతావు. ఓ బిడ్డా, నిజంగా ఇదేమిటో మరి, అత్యంత రమ్యమైన దాన్ని, ఆయన మానవుల కోసం వదిలిపెట్టారు, ఇది సర్వోచ్చ సంభావ్యత. ఇది ఏమిటి? మనిషి ఎప్పుడు తెలుసుకొంటాడు దీన్ని? ఎప్పుడతడు సత్య జీవనాన్ని జీవించ మొదలుపెడతాడు? ఎప్పుడతడు తన ఇదే జీవితంలో దీన్ని అంగీకరిస్తాడు? ఇదింకా తెలియాల్సి ఉన్నది.

ఓ బిడ్డా! నిత్యం సావిత్రి చదివేటప్పుడు, సరిగ్గా చదువు, సరియైన ధోరణితో, పుటలు తెరిచే ముందు కొద్దిగా కేంద్రీకరించు, మనస్సును ఖాళీగా అసలు, ఆలోచనన్నదే లేనంతగా చేసుకోవడానికి ప్రయత్నించు, సూటి మార్గం 'హృదయం ద్వారానే'. నిజంగా నీవు ఈ ఆకాంక్షతోనే ఏకాగ్రచిత్తుడవైతే, బహు కొద్ది కాలంలోనే, బహుశ కొన్ని రోజుల్లోనే... నేను చెబుతున్నాను, నీవు మామూలుగా చేయలేనిది, 'సావిత్రి' సహాయంతో చేయగలవు. ప్రయత్నించి చూడు ఎంత భిన్నంగా ఉంటుందో, ఎంత క్రొత్తగా, ఈ వైఖరితో కనుక నీవు చదువగల్గితే, ఒక విధంగా నీ చేతనకు వెనుకగా... శ్రీ అరవిందులకు ఒక సమర్పణగా... నీకు తెలుసా, ఇది దివ్య చేతనతో దట్టించబడింది. పూర్తిగా చేతనా భరితమై ఉంది; సావిత్రి ఒక జీవునిలా, ఒక వాస్తవమైన మార్గదర్శిలా అవుతుంది. యోగసాధన చేయాలని కోరుకునే వారు ఎవరైనాగాని, చిత్తశుద్ధితో దాని ఆవశ్యకతను సంవేదిస్తూ ప్రయత్నిస్తే యోగ నిచ్చెనకున్న పై మెట్టును సావిత్రి గ్రంథ సహాయంతో ఎక్కగలడు, సావిత్రి ప్రాతినిధ్యం వహించే రహస్యాన్ని ఛేదించగలడు, ఏ గురువు సహాయం లేకుండానే, దీనిని ఆ మనిషి ఎక్కడైనా అభ్యసించగలడు. ఎందుకంటే అతడికి ఒక్క సావిత్రి గ్రంథమే మార్గదర్శిగా ఉండగలదు, సమస్తానికి,

తనకవసరమైనదంతా సావిత్రిలో కనుగొనవచ్చు. కష్టాన్ని ముందుంచుకొని ఎంతో మౌనంగా కూర్చొన్నప్పుడు, ఎట్లా ఏ వైపుగా ముందుకు సాగాలో అతడికి బోధపడనప్పుడు, అవరోధాలను ఎలా అధిగమించాలో తెలియనప్పుడు, ఇలాంటి సంకోచాలు, అనిశ్చియాలన్నీ క్షణం, క్షణం మనల్ని ముంచెత్తుతుంటాయి. అలాంటి వానికి అవసరమైన గమనికలు, అవసరమైన స్థిరమైన సహాయం కావాలి. అతడు నిశ్చలంగా తనను తాను తెరిచి ఉంచుకొని, నిజాయితీతో ఆకాంక్షిస్తే, ఎప్పుడూ ఇక ఒక అదృశ్యహస్తంతో నడుపబడతాడు. అతడిలో విశ్వాస ముంచుకొంటూ, తనను తాను నివేదించుకొనే ఇచ్ఛను కల్గి ఉంటూ, ప్రధానమైన చిత్తశుద్ధిని కల్గి ఉంటే అతడు కడపటి లక్ష్యాన్ని చేరుకోగలడు.

నిజంగా సావిత్రి ఒక విధంగా ఎంతో సుస్పష్టమైనది, సజీవమైనది, సర్వాన్ని తనలో నింపుకొన్నది, చేతనతో మూట కట్టబడింది. అది మానవ సమస్తతత్వ శాస్త్రాలకి, మతాలకి అతీతమైన పరమోన్నత జ్ఞానం. ఇది ఆధ్యాత్మిక మార్గం, ఇది యోగం, తపస్సు, సాధన ఇలా ప్రతిదాన్ని తన ఒకే ఒక దేహంలో ఇముడ్చుకొంది. 'సావిత్రి' అసాధారణ శక్తిని కల్గి ఉంది. స్వీకరించగలిగిన వారిలో ప్రకంపనలు కల్గించుతుంది, చేతనలో ఒక్కొక్క దశకూ చెందిన ప్రకంపనలు. ఇది అనుపమానం. ఇది సమృద్ధమైన సత్యం, ఈ సత్యాన్ని శ్రీ అరవిందులు భూమిపై అవతరింపచేశారు. బిడ్డా! సావిత్రి గ్రంథం ప్రాతినిధ్యం వహించే రహస్యాన్ని కనుగొనే ప్రయత్నం చేసి తీరాలి, దీని ద్వారా శ్రీ అరవిందులు మన కోసం దైవ ప్రేరిత సందేశం ప్రకటింపచేసారు. ఇదిగో సావిత్రి కావ్యం నీ ముందుంది, ఇది కష్టమైనది కాని శ్రమకు అర్హమైనది. ***5 నవంబర్, 1967***

సావిత్రికున్న ప్రాముఖ్యత బ్రహ్మాండమైనది. దీని కావ్య వస్తువు సార్వజనీనమైనది, దీని అభివ్యక్తి దైవీప్రేరితం.

దీని వాతావరణంలో వెచ్చించే కాలం వృథా కాదు. సావిత్రి మహాకావ్యం అద్భుతం. ఆయన ప్రతిదాన్ని ముందే వీక్షించారు, ప్రతిదీ చూచారు, ప్రతిదీ, మొత్తమంతా, ఏ ఒక్క అంశాన్ని కూడా, ఆవిష్కరించకుండా వదల లేదు.

*శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఏప్రిల్ **20, 1963***

సావిత్రి వస్తువు సమస్తం వేరెచటి నుండో వస్తుంది. చెప్పాలంటే సావిత్రి అమిత ప్రధానమైన విషయమని నేను తలంచుతాను.

*శ్రీమాత : శిష్యునితో సంభాషణ, సెప్టెంబర్ **23, 1961***

ఆకర్షించే సావిత్రి!

ఇది ఆయన సందేశమేనని నేను విశ్వసిస్తున్నాను. సావిత్రి ఒక సందేశమైతే తక్కినదంతా సమాయత్తపర్చడం.

సావిత్రి అంటే!

సావిత్రి అంటే వాస్తవంగా విశ్వమాత కేంద్రీకృతరూపం, సాంద్రీకృతరూపం - శాశ్వత విశ్వమాత సమస్త శాశ్వతతత్వంలో నుండి ఉత్పన్నమయ్యే సకల విశ్వాలకూ తల్లి - పృథ్వీ పరిష్కారం కోసం అరుదెంచిన పార్థివ మూర్తిమత్వం. సత్యవంతుడు పృథ్వీ అంతరాత్మ, పృథ్వికి జీవుడు. కాబట్టి పరమాత్మ పలుకుతాడు, 'నీవు ప్రేమించింది, ఎంచుకొన్నది అతనిని' దీని అర్థం, భూమి అని. అన్ని వివరాలు అక్కడే ఉన్నాయి! ఆమె ఎప్పుడైతే క్రిందికి దిగివచ్చిందో, ఎప్పుడైతే సమస్తం సర్దుకున్నదో అప్పుడు పరమాత్మ ఆమెతో అంటాడు, 'ఎవరిని నీవు ఎంచుకొన్నావో, అతనితో వెళ్ళు' దీన్నంతా శ్రీ అరవిందులెలా వర్ణించారు? ఆయన ఏమంటారంటే సావిత్రి అతి జాగ్రత్తగా సత్యవంతుని అంతరాత్మను తన కరకమలాల్లో, పసిబిడ్డను చుట్టి పట్టుకొన్నట్లు, పట్టుకొని అన్ని ఊర్ధ్వ సీమలనూ దాటుకొంటూ, తిరిగి భూమికి వచ్చివేసింది. ప్రతిదీ ~~ఈ~~ గ్రంథంలో ఉన్నది. ఆయన ప్రతి వివరాన్ని ప్రతి ఒకరికీ తేలిగ్గా అర్థం అయ్యేలా వ్రాయడం మరువలేదు - సావిత్రి ఎప్పుడైతే భూమిని చేరుకుంటుందో, ఇక అప్పుడు సత్యవంతుడు తన మానవీయ ఔన్నత్యాన్ని పూర్తిగా తిరిగి పొందుతాడు.

*శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జనవరి **22, 1961***

నీకు తెలుసునా! సావిత్రి ఒక యథాతథ వర్ణన - అది సారస్వతం కాదు, పద్య సాహిత్యం కాదు (అయినా అదే పద్య సాహిత్య శైలిలో ఉంది) - అది యధాతథంగా పాదం, పాదం, పేరాకు పేరా, పుటకు పుట నేను చదివి, తిరిగి జీవించాను. దానితోపాటు నా స్వీయ అనుభవాలెన్నో అవన్నీ శ్రీ అరవిందులకు వివరించినవే సావిత్రిలో ప్రక్షిప్త పర్చినట్లుగా కనిపిస్తూ ఉంటుంది. ఆయన వాటిని చాలా వరకూ జోడించారు. నళిని నాతో చెప్పాడు శ్రీ అరవిందులు చాలాకాలం క్రితం వ్రాసుకొన్న ప్రతిగురించి నళినీకి తెలుసు. మళ్ళీ ఆ కావ్యాన్ని పునఃప్రారంభించినపుడు బ్రహ్మాండమైన అనేక అనుభవాలను ఆయన దానిలో జోడింపచేశారట. ఇదంతా నాకు ఎందుకు

వివరింపబడ్డది... అకస్మాత్తుగా, చదవడంతోనే నేను అనుభవాన్ని జీవిస్తున్నాను, పంక్తి తరువాత పంక్తి, పుట తరువాత పుటగా దీనిలోని వాస్తవికత అమితాశ్చర్యకరం.

*శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జూలై **4, 1961***

సావిత్రిని తీసుకొందాం, ఆ గ్రంథం చాలా స్పష్టంగా వివరిస్తుంది; విశ్వమాత సార్వత్రికంగా ఉండి, విశ్వంలో పనిచేస్తుంది. కాని ఈ పృథ్విపైన మాత్రం పరిణామానికి, దాని పరిపూర్ణత్వాన్ని సంతరింపచేసే కార్యానికి స్ఫుటమైన రూపం ఆమెచే ఇవ్వబడుతుంది, అదే దాని లక్ష్యం. శుభం, ప్రథమంగా విశ్వమాతకు చెందిన ఒకానొక ప్రతినిధి అంశ, ఎల్లప్పుడు ఈ భూమి తనకు తాను సమాయత్తమయ్యేందుకు సహాయం చేసేందుకు ఉంటుంది. ఎప్పుడు సంసిద్ధమవ్వడం పూర్తవుతుందో, విశ్వమాత తనంతట తాను, ఆమె కార్యం నెరవేర్చుకోవడానికి భువిపై అవతరిస్తుంది. ఇది సత్యవంతునితో కలిసి చేస్తుంది - సత్యవంతుడు భూమి అంతరాత్మ. ఆమె పృథ్వి అంతరాత్మతో ఏకమై సన్నిహితంగా జీవిస్తుంది, వారిద్దరూ కలిసి పనిచేస్తారు; ఆమె కార్యం నిమిత్తం పృథ్వి అంతరాత్మను తాను ఎంపిక చేసుకొంది, ఆమె అంటుంది : 'ఇక్కడే నా పనిని చేయబోతున్నాను'. (శ్రీమాత ఉన్నత చేతనా సీమల్ని సూచిస్తున్నారు) ఈ వస్తుజాలమంతా ఎలా ఉన్నదో అలా ఉంటే చాలు. ఇది ఈ భూమిపైనే నీవు పనిచేయాలి.

ఎన్నో ప్రభావాలు, వైశ్విక ప్రతిఘాతాలు ఉన్నవన్నది సుస్పష్టం, అయితే సమస్యపైన ఇక్కడే పనిచేయాలి, ఇక్కడే పరిష్కరించాలి, మన కార్యక్షేత్రం ఇక్కడే కాబట్టి ఆమె దివ్యానందంలో, వైశ్విక స్థితిలో, ఆవల, కాలాతీతంగా, విశ్వాతీత శాశ్వత తత్వంలో జీవించడానికి బదులుగా, ఆమె ఇలా పలుకుతుంది : 'లేదు, నా కార్యాన్ని ఇక్కడే చేయబోతున్నాను, ఇక్కడే నేను పనిచేయనెంచాను, నీవేదైతే వ్యక్తపరుస్తున్నావో అది నా సంకల్పం'... నేను ఇక్కడే నా పనిని చేయాలనుకొంటున్నాను, ఎప్పుడైతే అంతా సంసిద్ధమౌతుందో, పృథ్వి ఆయత్తమౌతుందో, ఎప్పుడు మానవజాతి సిద్ధమౌతుందో (ఇది ఎవ్వరూ ఎరుగకున్నా గానీ), ఎప్పుడు మహా క్షణాలు అరుదెంచుతాయో... అప్పుడు నా కార్యాన్ని పూర్తి చేసుకోవడానికి నేను దిగి వస్తాను'. శుభం. ఇదీ కథ.

*శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జూలై **28, 1961***

సావిత్రి నుండి ఎంపికైన అంశాలు

భువి - స్వభావ మార్పు

భువి - స్వభావాన్ని మార్పుకొప్పించడం కష్టం;
శాశ్వతుని స్పర్శను, మర్త్యత్వం భరించలేదు;...
దైవకృప రక్షించు హస్తాలకు పెడమోము పెడ్తుంది.
భగవత్పుత్రులను, మృత్యువు, బాధలతో యెదుర్కొంటుంది.

CWSA 34:7

జనించని భావరీతులపై ఎగిరిపోవు

ఒక మార్మిక తాండవ నృత్యమందు వలె
మచ్చలేని ప్రహర్షాలపూనినామెలా
పరమసత్యపు బహిరంగ పరచు దైవజ్ఞ మాళిగనుండి ప్రేరితమైయ్యె పాలించె
దేవతల ఏదో భూగృహంలో చరిస్తూ,
సంతసపు హస్తాలలోని నిశ్చల నీరవతా హృదయం
సంపన్న సృజనాత్మక తాళగతులతో నిండె
ఉషస్సు ఆరంభం లాంటి ఒక దేహం
తెరచాటు దివ్యత్వమునకొక గూడులా
లేక ఆవలి వాటికొక బంగరు దేవాలయ ద్వారంలా కన్పించె....
అనుకంప ఒక ప్రగాఢత, నిశ్శబ్దం చేయబడిన గర్భగుడి,
ఆమె ఆంతరిక సాయం, స్వర్గంలోని ఒక ద్వారపు గడియ తీసింది;
ఆమెలో ప్రేమ విశ్వం కన్న విశాల తరమైనది,
సకల ప్రపంచం ఆమె ఒక్క హృదయంలో ఆశ్రయం పొందగలదు.

CWSA 34:14-15

మనలోని ఒక ఐంద్రజాలిక మాయ

ఒక ప్రార్థన, ఒక విశిష్ట కర్మ, ఒక గొప్ప భావన
అతీత క్రియాశక్తికి మానవ బలాన్ని అనుసంధానించగలదు.
అపుడు మహిమయగును సామాన్య నియమం,
ఒక బలీయ కార్యం విషయ ప్రవాహ దిశను మార్చగలదు;
ఒక ఒంటరిభావం, సర్వశక్తివంతం కాగలదు...

ఎంపిక చేయబడిన మానవ పాత్ర

పరమ ఆత్మ వికసనా ప్రక్రియలో
కొన్నివేళల ప్రకటించలేని మహామార్మికత
అవతరణకొక మానవ పాత్రను ఎన్నుకొంటుంది...

CWSA 34:47-48

మనిషి ఇంకా ఒక పసివాడే

మనిషి, విశ్వ ప్రకృతి బలీయ హస్తాలలో ఇంకా పసివాడే...
భూతరూప గతం వైపు అతని స్మృతి తేరిచూచు...
అపకార యాదృచ్ఛికత నుండి తన కర్మ ఫలాలకాపాడు...
పెనగులాడు అజ్ఞానం ఆతని వివేకపు సహచరి...
చివరకు బ్రతుకుతాడో లేదో ఆతనికి తెలియదు.
లేక గతించిన భారీ జంతువులా ఎలుగుబంటిలా అంతమౌతాడో...
తన జీవితార్థాన్నెరుగని అజ్ఞాని యతడు
తన ఉన్నత, వైభవోపేత విధినెరుగని అజ్ఞాని అతడు. *CWSA 34:53*

భగవంతుడు తప్పక యెదుగుతాడు

విశ్వపదార్థంలో అధ్యాత్మ తేజం వెలుగుతుంది...
ఎవరూ అర్థం చేసుకోలేని దాన్ని కొద్దిమంది దర్శిస్తారు.
పండితులు పలుకుతున్నా, నిదురిస్తున్నా భగవంతుడెదుగుతూనే ఉంటాడు.
ఏలనన దాని ఘడియ వరకు, వచ్చు దానిని మనిషి గ్రహించలేడు.
పని పూర్తయ్యే వరకు ఆతనికి నమ్మకమేర్పడదు. *CWSA 34:55*

మానవజాతిలో అత్యధికులు అచేతనులు / అచేతన అని నేనన్న దాని అర్థం ఏమిటంటే దివ్య చేతనతో సంపర్కంలో లేకపోవడం, దివ్య చేతనతో ఎరుకగల సంపర్కంలో లేకపోవడం); కాని, ఎందుకని, ఎలా అనే దానిని గురించి ఒక స్పష్టమైన, కచ్చితమైన దృష్టితో పరిస్థితులకు ఊర్ధ్వంగా వెళ్ళగల శక్తివంతునికి : అది అద్భుతం.

అదీ విషయం. దానినే శ్రీ అరవిందులు సావిత్రిలో వ్రాసారు. భువిపై భగవంతుడెదుగుతాడు - భగవంతుడెదుగుతాడు - కాని మనిషి ... (నవ్వుతారు) పండితుడు మాట్లాడతాడు, నిదురిస్తాడు... పని పూర్తయ్యే

దాకా దానినెవరూ గమనించరు. (సావిత్రి, I-IV) అదలా ఉంది. ఆయనకది తెలుసు.

*ది మదర్ శిష్యునితో సంభాషణలు మే **3, 1969.***

సాచిన హస్తం

పెనగులాడు మన అంతరాత్మలకు దైవం వాగ్దానం చేసారు
మొదటి మనిషి హృదయం, మృత్యువును ఎదిరించి, జీవిత బాధను భరించినపుడు...
ఏదీగాక, కొట్టుకు పోవడం, తేలిపోవడాలే ఉన్నప్పటికీ,
అన్నింటి ద్వారా మనల నడిపే బలమైన దివ్య మార్గదర్శకత ఉంది.

CWSA 34:59

ఇద్దరైన ఒక్కరు

ఆతడు దివ్య తయారీదారుడు, ప్రపంచాన్నతడు తయారుచేసె
ఆతడు దృష్టి, ఆతడే ద్రష్ట;
స్వయంగా అతడు నటుడు, నాటకం,
అతడు స్వయంగా జ్ఞాత, జ్ఞేయం,
ఆతడు స్వయంగా స్వాప్నికుడు, స్వప్నం.
ఒక్కటే అయిన ఇద్దరున్నారు, బహులోకాల క్రీడింతురు.
జ్ఞానా జ్ఞానములందు, వారు పలికారు, ఎదురెదురైనారు.
వారి చూపులు కలవడాలు, విడిపోవడాలు, వెలుగు చీకట్లు;
వారి కుస్తీ, ఆలింగనాలు, మన బాధ, సంతసాలు
వారి కథకు మన చేష్టలు, మన ఆశలు సన్నిహితం;
మన ఆలోచనలో, జీవితంలో వారు రహస్యంగా పెళ్ళాడారు.
రచయిత, నటుడు, తానే రంగస్థలంగా తనతో,
పరమ అంతరాత్మగా ఆతడు, విశ్వప్రకృతిగా ఆమె అచట చరిస్తారు.

CWSA 34:61

ఆతని మానవ అంశ

కేవలుడు, పరిపూర్ణుడు, ఒంటరి
నిశ్చల నీరవత నుండి వెలికి పిలిచాడు...
కేవలుడు, పరిపూర్ణుడు, ఒంటరి

తన నిశ్చల నీరవతతో ఆకాశంలోనికి ప్రవేశించె...
తన బృహత్తర ఏకాకిత్వంలో నివసించినవాడు సర్వమందు వసించె;
ఆకాశమతడే, కాలము అతడు మాత్రమే.
కేవలుడు, పరిపూర్ణుడు, పవిత్రుడు,
మనలో మన రహస్య ఆత్మయైన వాడు...
ఈ మాంస వసతి గృహాన్ని తన స్వంతముగ జేసుకొనె,
ఒక పరస్పర రుణం మనిషిని, పరాత్పరునకు బందీని చేసింది
మన స్వభావాన్నాతడు ధరించినట్లు, ఆతని స్వభావాన్ని మనం ధరించాలి
మనం భగవంతుని బిడ్డలం, కనీసం ఆయనలా ఉండాలి
ఆయన మానవాంశ అయిన మనం దైవంగా ఎదగాలి.
భగవంతుడే తాళంచెవియైన సంక్లిష్టత మన జీవితం. *CWSA 34:67*

ఆమె క్రీడ నిజం

తెలుసుకోవలసిన సత్యమొకటున్నది, చేయవలసిన పని ఒకటున్నది;
ఆమె క్రీడ నిజం; ఒక మార్మికతనతడు నెరవేర్చు;
మాత ప్రగాఢ ప్రపంచ-చాపల్యతలో ఒక ప్రణాళిక ఉంది,
ఆమె బృహత్తర లక్ష్యరహిత ఆటలో ఒక కార్యముంది... *CWSA 34:73*

ఈ మర్మాన్ని జీవించడానికి

విశ్వం ఒక మార్మికతా ప్రక్రియ.
అనంతం, సాంత అంతరాత్మగనయ్యె
చరించు బొట్టులో సమస్త సంద్రమ్ము వసించె,
ఒక కాల-నిర్మిత దేహం అపరిమేయునికావాసమయ్యె.
ఈ మర్మాన్ని తెలిసేటట్లు జీవించ మన అంతరాత్మలు ఇచటికొచ్చె.
CWSA 34:100-101

ఒక రహస్య దివ్య శక్తి వ్యాపారం

మన లోతైన లోతులు తమకు తాము తెలియనివే;
మన దేహం సైతం ఒక మార్మిక దుకాణం;
మన భువి మూలాలు, మన భూమి క్రింద తెరమరుగైనక్కివున్నట్లుగానే
మన మనస్సు, ప్రాణమూలాలు గూడా అగుపడకుండా ఉన్నాయి.

మన ఊటలు వెనుక, మనలోనే సమీపంగా ఉన్నాయి;
గోడ వెనుక ఉన్న శక్తులచే మన అంతరాత్మలు కదల్చబడుతున్నాయి...
సర్వమూ ఒక రహస్య మహాశక్తి వ్యాపారమే. *CWSA 34:161-62*

ఆలోచించే ఆటబొమ్మ

జీవన మనసు ఒక చింతనచేయు ఆటబొమ్మ;
దాని ఎంపిక మౌలిక బలాల కార్యం
వాటి స్వకీయజన్మను, అంతాన్ని, కారణాన్నెరుగనివి
అవి సేవించు అపరిమేయ ఉద్దేశ్యాన్ని క్షణం కూడా చూడలేవు...
సచేతన ఆటబొమ్మ వంద మార్గాలలో నెట్టబడ్తుంది.
త్రోపుడును సంవేదిస్తుంది గాని తోసే చేతులను గాదు...

CWSA 34:162

ఒక రోజాతడు తప్పక వస్తాడు

"ఓహ్, తప్పకుండా మన ఆక్రందన కతడు తప్పక వస్తాడు,
జీవితానికి భువికి ఒకరోజు దిగి వస్తాడు...
ఒక రోజాతడు తన సౌందర్య భయంకర తెరను లేపు
స్పందించు ప్రపంచ హృదయం మీద ఆనందమును విధించు
వెలుగు ఆనందాల తన రహస్య దేహమును నగ్నమ్ము చేయు" *CWSA 34:200*

అత్యున్నతుని విరోధులు

పతనమైన ప్రపంచాన్నుద్ధరించు వారందరు తప్పక రావలె
వారి శక్తి ప్రమాదకర వంపుకమానుల క్రిందకు;
ఏలన దేవతల తేజోమయ బిడ్డలు సైతం.
వారి హక్కును అంధకారము చేయుట, వారి భయంకర హక్కై ఉన్నది
నరకం ద్వారాగాక ఎవరూ స్వర్గాన్ని చేరలేరు. *CWSA 34:226-27*

"నరకం ద్వారా పయనించకుండా స్వర్గాన్నెవరూ చేరలేరు"

కాని మదర్, దైవంతో ఎన్నుకొనబడిన అంతరాత్మ, ఇతరుల కంటె భిన్నమైన రీతిలో నరకం నుండి సాగదా?

భువిపై ఉన్నపుడు, దివ్యసీమలకు చేరడానికి వీలుగా, తన కొన్ని భాగాలలో నిజంగా నరకంలాంటి వాటి ద్వారా అతడు సాగాలి. కాని దైవానికి

సమర్పితమైన వారికి ఆయనచే దత్తత తీసుకొనబడిన వారికి దివ్యరక్షణ చుట్టూ ఉంటుంది, వాళ్లకు సాగిపోవడం కష్టంగా ఉండదు.

ది మదర్: మదర్‌నుండి కొన్ని సమాధానాలు ***29 నవంబరు 1968***

శాశ్వతుని ఛాయా సదృశ తెర

ఆతడు నిశియందు శాశ్వతుని ఛాయా సదృశతెరను దర్శించె,
జీవన గృహ నేల మాళిగగా మృత్యువునెరిగె,
విధ్వంసమందు, సృష్టి దూకుడు నడకను సంవేదించె
ఆముష్మిక లాభమునకు వెలగా, నష్టము నెరిగె
స్వర్గ ద్వారములకు దగ్గర దారి నరకముగ...
జాగృతమైన ప్రహర్షిత జీవకణాలపై రేఖాకృతిని గీసె.
అనిర్వచనీయుని చిహ్నరూప వ్రాతను
మహాకాలంలో వేచి ఉన్న ప్రేమగీతి
బ్రహ్మానంద గ్రంథ మార్మిక సంపుటం
సర్వోన్నతచేతన దివ్యాగ్ని సందేశం. *CWSA 34:232*

ఆమె తాను తానుగానే వుండి అనంతమై వుంటుంది

కాని ఆలోచన లేక మాట శాశ్వత సత్యాన్ని దొరకబుచ్చుకోలేదు;
ఆమె సూర్యుని ఒంటరి కిరణంలో సమస్త ప్రపంచం జీవిస్తుంది.
మన ఆలోచన, సన్నిహిత, సంకుచిత దీపకాంతి గృహంలో
మూత పడిన మర్త్య మనసు డొల్లతనం
ఆలోచనా గొలుసులు ఆమెను మన దానిగా చేసినట్లు కలగనును;
కాని మన స్వభావ మెరిసే బంధాలతో మాత్రమే మనం ఆదుకొంటున్నాం;
ఆమెను పడేసి కట్టేసామంటూ మనల్ని మనమే కట్టివేసుకొంటున్నాం,
ఒక ప్రకాశమయ బిందువుచే కలిగిన మన మైకంలో
ఆమె ఎంత చిన్న ఆకృతిని మనం పట్టుకొన్నామో చూడడంలేదు;
ఆమె స్ఫూర్తినిచ్చు హద్దులు లేనితనాన్ని సంవేదించలేదు,
ఆమె అమర స్వేచ్ఛలో పాలుపంచుకోలేదు.
ద్రష్ట, ఋషి విషయంలో సైతం అలాగే జరుగుతోంది.
ఏలన మానవీయత దివ్యతను ఇంకా పరిమితమే చేస్తోంది...
ఏలన పరమసత్యం ఆమె రూపాలకన్న విశాలం, మహనీయం.

ఆమె వేయి రూపాలను వారు తయారుచేశారు.
వారారాధించు ప్రతిమలలో ఆమెను కనుగొన్నారు
కాని ఆమె ఆమెగానే ఉంటుంది, అనంతమయ్యే ఉంటుంది.

CWSA 34:276

ప్రపంచ - అంతరాత్మ

సమస్త ప్రపంచ నిశ్చల నీరవ అంతరాత్మ అచట ఉంది:
ఒక దివ్య పురుష, ఒక దివ్యసన్నిధి, ఒక దివ్యశక్తి వసించె,
తాను తానుగానే ఉంటూ, సర్వమూ అయిన ఒకే ఒక్క దివ్య వ్యక్తి
దివ్య, పరిశుద్ధ లయలలోనికి మార్పునొందించె.
ప్రేమకు ప్రతిఫలమాశించక ప్రేమించు వాడు...
భువి చేదుకర్కశత్వాల కది స్వాస్థ్యము కలిగించె...
జగత్ శిశువు వూయల నూచె
తన ఆనంద హస్తంతో సమస్త దు:ఖము నాపివేసె;
కీడు విషయాలను వాటి రహస్య శుభంలోనికి నడిపె,
సంతస సత్యంలోనికి హింసించు అనృతాన్ని మలచె;
దాని శక్తి దివ్యత్వాన్ని వెల్లడించుట...
శాశ్వతుడు నూతనముగ ఆ బీజంనుండి జన్మించు.
మర్త్య విషయాలలో మృత్యువును రద్దుచేయు ఒక అగ్నిజ్వాల.

CWSA 34:291

ఏకైక సర్వశక్తివంత దేవేరి

ఎప్పుడూ తెరమరుగై ఉండు సర్వశక్తివంత ఏకైక దేవేరి
ప్రపంచమామె అభేద్య ముసుగు;
యుగాలు ఆమె నడక అడుగు సవ్వడులు...
సమస్త సృష్టి ఆమె అనంత కర్మ.
ఆతని అధ్యాత్మ ఆమె క్రియాశక్తి కొక పాత్రగా చేయబడె...
ఆమెకై ప్రార్థనా పూర్వకంగా జోడించిన హస్తాలనతడు చాచె.
ఆతని హృదయానికొక సాధికార సమాధానంలో
ప్రపంచాలను దూరానికి నెట్టుతున్నట్లు ఒక సంజ్ఞ వెలువడె...
ఒక మోము మార్మిక రేఖా చిత్రాన్ని దర్శించెనతడు.

ఆమె ఉపశమింప చేయజాలని వెలుగు ఆనందాలు...
ఆమె సంద్ర-ప్రహర్ష తీరాల వైపు కొట్టుకొనిపోయె
తన అంతరాత్మ భగ్న నిశ్చలతనుండి ఆతడు వెలువరించె
ఆరాధనా పూర్వక ఒక ఆక్రందన, కోరిక
తన హద్దులులేని మనసు సమర్పణ
తన నిశ్చల నీరవ హృదయ ఆత్మార్పణ.
అచేతస్కుడై ఆమె పాదముల చెంత సాష్టాంగపడె. *CWSA 34:296*

సువర్ణ వారధి

తెల్లని ఆధ్యాత్మిక ఊటలనుండి ఒక దహించు దివ్యప్రేమ
అజ్ఞాన లోతుల విచారాన్ని రద్దు చేసె;
ఆమె అమరమౌ చిరునగవులో బాధ నశించె.
మృత్యువునిచట జయించువానిగా ఆవలినుండి ఒక జీవితం ఎదిగింది;
ఇహనెంత మాత్రం తప్పు చేయకుండుట మనసుకు సహజమయ్యె;
సర్వము, వెలుగు, ప్రేమ ఉన్నచోట తప్పు చేరలేదు.
రూపరహితము, రూపముగలది ఆమెలో కలిసె:
ఒక చూపుచే అపరిమేయమును దాటిపోయె,
ఒక దివ్యమోము క్రిక్కిరిసిన అనంతతల వెల్లడించె.
ఆమె అంగములలో అవ్యక్త రీతి అవతరింప జేయుచు
అంధ ప్రపంచ-క్రియా శక్తులు కాంక్షించు హద్దులు లేని ఆనందం,
ఆమె సౌందర్య దేహం ఆనంద సంద్రాల వెన్నెలకురిపించె
జన్మ, శ్రమ, విధి శిరోభాగాన ఆమె నిలుచు
వాటి మంద్రపరిభ్రమణంలో ఆమె పిలుపుకై యుగ ఆవృత్తులు తిరుగు;
మహాకాల రాక్షస పీఠాన్ని ఆమె హస్తాలు ఒంటరిగనేమార్చగలవు.
నిశి దాచిపెట్టు మార్మికత ఆమెది;
ఆమెది అధ్యాత్మ రసవాది శక్తి;
ఆమె బంగరు వారధి, అద్భుత అగ్ని.
అజ్ఞేయపు ప్రకాశమయ హృదయమామె,
భగవంతుని లోతులలో ఒక శక్తి;
ఆమె దివ్య క్రియాశక్తి, వారింపనలవిగాని దివ్యవాక్కు

మన కష్టమయ ఆరోహణ సూదంటురాయి,
మన సూర్యులన్నింటిని వెలిగించు మహా సూర్యుడామె,
సిద్ధింప జేసుకొనని వైశాల్యతల నుండి వంగిన దివ్యవెలుగు,
అసాధ్యమగు దాని నుండి దారిచూపు ఆనందం,
ఇంతదనుక భువిపైకి రాని సర్వంపు మహాబలమామె.
సమస్త ప్రకృతి మూగగా ఆమె ఒక్కరినే పిలుచు
జీవితపు బాధామయ స్పందనను ఆమె పాదములతో సేదదీర్చ
మనిషి మసకేసిన అంతరాత్మ్మపైగల ముద్రలను భంగించ
వస్తువుల మూతబడిన హృదయాలలో ఆమె అగ్నిని రగిల్చ.

CWSA 34:314

(నేత్రాలు, హస్తాలు లాంటి) సర్వాంగములనుండి గురువు దివ్య కృప ప్రవహిస్తున్నా, పాదముల నుండి ఏది వెలువడుతుందో అది అత్యంత క్రియాశీలము, అనుకంప గలది అని నేనిప్పుడే విన్నాను. అందుచేత, భారతీయ సంప్రదాయం పాదాలకు ప్రణమిల్లడాన్ని ఆదేశిస్తుంది. ఇది నిజమా? నీవడిగిన దానికి శ్రీ అరవిందుల సమాధానమిదిగో ఇక్కడుంది.

... ఎచట ఆమె తన పాదములుంచునో, మైమరపించు, మహిమోపేత ఆనంద ఝురులు అచట ప్రవహించు.

ది మదర్

మానవశక్తి, మానవప్రేమ

ఈ దివ్య వెలుగు సంఘర్షణ లేక ఆలోచనచే రాదు;
మనసు నిశ్చల నీరవతలో విశ్వాతీతుడు పనిచేయు
నిశ్శబ్దమైన హృదయం పలుకని దివ్య వాక్కును విను
ఆతని ఏకైక బలం ఒక విశాల సమర్పణ.
శిఖరాలపై జీవించు ఒక మహాశక్తి తప్పక పనిచేయాలి,
అమృతుని వాతావరణాన్ని జీవితపు మూసి ఉన్న గదిలోనికి తీసుకురావలె
సొంతమును, అనంతముతో నింపవలె.
వ్యతిరేకించు దానినంతా చీల్చి చెండాడవలె
ఎవరికోసమై మన జీవితాలు తయారుచేయబడినవో
ఆ ఏకైకుని ఎవరి కోసమై కోల్పోవుదుమో
ఆ అనేక ఆరాటాలను అణచివేయాలి.

CWSA 34:315-316

నూతన సృష్టి

ఒక బ్రహ్మానందం, ఒక దివ్య వెలుగు, ఒక మహాశక్తి అగ్నిలాంటి తెల్లని దివ్యప్రేమ
ఒకే ఒక అపరిమేయ ఆలింగనంలో సర్వమును బంధించె;
ఏకతా గుండెలపై సృష్టి తన సత్యమును కనుగొనె...
ఆ బ్రహ్మాండమైన పట్టుచే కలిగిన మైకం నుండి
ఆ ఏకైక హృదయ స్పందనల నుండి
నగ్న అధ్యాత్మ విజయంనుండి
ఒక నూతన అద్భుత సృష్టి లేచె...
సమస్తం, సర్వంలో చుట్టివేయబడిన ధవళ వైశాల్యతల దర్శనమయ్యె.
వైరుధ్యతలచటలేవు, విడివడిన భాగాలు లేవు,
సమస్తము ఆధ్యాత్మిక బంధాలతో సర్వముతో కలుపబడె
కరగిపోవని రీతి యేకైకునితో బంధింపబడె:
ప్రతిదీ అనుపమానమైనది, కాని జీవితాలనన్నింటినీ తనవిగా స్వీకరించె...

CWSA 34:323

మనిషి అర్థదేవునికి, జంతువుకు మధ్య ఒక లింకు

అర్థదేవునికి జంతువుకు మధ్య ఒక లింకు,
స్వకీయ గొప్పదనాన్ని, తన లక్ష్యాన్ని ఆతడెరుగడు;
ఎచటినుండి, ఎందుకు తానొచ్చెనో ఆతడు మరచె.
ఆతని అధ్యాత్మ, ఆతని అంగాలు పోరులో ఉన్నవి;
ఆతని శిఖరాలు ఆకాశాన్నందుకొన చాలా క్రిందికి వేరుపడివచ్చె,
జంతుపంకమున ఆతని పదార్థ రాశి పాతిపెట్టబడె.
ఒక విచిత్ర వైరుధ్యత ఆతని స్వభావ పాలన.
వ్యతిరేకతల చిక్కుముడి ఆతని క్షేత్రమయ్యె:
స్వేచ్ఛనాతడడుగు, కాని బంధనాలలో వసించనవసరమ్ముండె,
కొంత వెలుగును చూడ అంధకారావసరమ్మతనికుండె
కొంచెమానందమనుభూతి చెంద దు:ఖావసరమ్ముండె;
ఒక గొప్ప జీవితమును కనుగొన మృత్యువాతని కవసరమ్మయ్యె.
సమస్త దిక్కులకు చూచు, ప్రతి పిలుపు వైపు దిరుగు;
దేనితో నడువవలెనో ఆ కచ్చితమైన వెలుగాతనికి లేదు.

ఆతని జీవితమొక అంధుని చేతి కర్ర, ఒక దాగుడుమూతలాట;
తననే అన్వేషించు, తననుండి పరుగెత్తి పోవు;
తననే కలుసుకొని, తాను కాని మరియొకనిగా తలచు.
సతతమాతడు నిర్మించు, కాని స్థిరతలమును కనుగొనలేడు,
సతతమాతడు పయనించు, ఎక్కడికీ చేరలేడు;
ప్రపంచమునకు మార్గముచూపు, తనకు తాను మార్గదర్శి కాలేడు;
తన అంతరాత్మను కాపాడుకొను, తన ప్రాణాన్ని తాను కాపాడలేడు.

CWSA 34:337

సర్వమూ మారిపోతుంది

భగవంతుని మార్పిడి ఘడియలో సర్వమ్ము మారిపోవు" *CWSA 34:341*

భగవంతునిచే నడుపబడువాని ఓటమి, ఓటమిగాదు. *SAVITRI, III-IV*

అది క్రీడ భాగమైనందుచేత?

గెలుపోటముల భావన మానవ మనసుది. ఒకదానిని కావాలనుకొని, మరొక దానిని వద్దనుకొనేది మానవ మనసు. దైవ ప్రణాళికలో ప్రతి దానికి దాని స్థానము దానికున్నది, దానికి ప్రాముఖ్యతా ఉన్నది. అందుచేత పట్టించుకోవలసిన విషయం విజయం గాదు. పట్టించుకోవలసిన విషయం, ఒక వినమ్రమైన, సాధ్యమైతే దైవేచ్ఛకు ఒక సచేతనమైన పరికరంగా అవ్వడం.

దైవంకోరినట్లుగా ఉండడం, దైవం కోరినది చేయడం, ఇది యధార్థంగా ప్రాముఖ్యమైన విషయం. *CWSA 34:389*

సమస్త విషయాలు భగవంతుని రూపమార్పిడి ఘడియలో మార్పుచెందు.

SAVITRI - III-IV

ఈ ఘడియ రావడాన్ని ఆలస్యం చేయడంగాని, వేగిరపరచడం గాని మనిషి చేయగలడా?

వేరుచేసే చేతనచే సృజింపబడిన పైకి కన్పించే వైరుధ్యతలో ఇదీ జరుగదు, అదీ జరుగదు, కాని, మన మాటలు వ్యక్తపరుచలేని మరేదో అది.

ప్రస్తుత మానవచేతనా స్థాయిలో, దివ్యరూపాంతీకరణ ఆగమనాన్ని వేగవంతం చేసే మానవ ఆకాంక్ష, కృషిని గురించి ఆలోచించడం మంచిది. ఎందుచేతనంటే ప్రయత్నం, ఆకాంక్ష రూపాంతరీకరణ జరగాలంటే అవసరం.

CWSA 34:391

సర్వశక్తివంతుని ఉజ్జ్వల అగ్రగాములు

సర్వశక్తివంతుని ఉజ్వల అగ్రగాములను నేను దర్శించాను
ఒక యుగ సంధ్య వెలుగును వారు దాటడం చూచాను,
అద్భుత ఉషస్సు సూర్యనేత్ర బిడ్డలను,
విశాల ప్రశాంత కనుబొమలతో ఉన్న గొప్ప సృష్టికర్తలను,
ప్రపంచ బహుభారమైన అవరోధాల భగ్నం చేయువారు
భవిష్యత్తు తన సంకల్ప పరంపరలోని మల్లయోధులు,
దేవతల రాళ్ళగనులలోని శ్రామికులు,
మనం పాలు పంచుకోలేనిదాని వార్తావాహకులు,
అమృతత్వపు వాస్తుశిల్పులు...
ప్రహర్ష బంగరు ద్వారాల గదులలోని నర్తకులు,
వారినడక ఒకరోజు బాధపడ్తున్న భువిని మారుస్తుంది
ప్రకృతి మోముపై వెలుగును సమర్థిస్తుంది.
ఉన్నతమైన ఆవల, విధి తచ్చట్లాడుతున్నప్పటికీ
వేటిపై మన హృదయాల శక్తి ఖర్చుపెడుతున్నామో ఆ పని వ్యర్థమేమో అన్పిస్తున్నది,
మన బాధ ఎందుకు పుట్టిందో అదంతా జరుగుతుంది.
జంతువు వెనకాల పురాతన మానవుడొచ్చినట్లుగా
ఈ ఉన్నత దివ్య వారసుడు తప్పక వచ్చు
మనిషి అసమర్థ మర్త్య నడక వెనుక,
అతని నిరర్థక, పరిశ్రమ, చెమట, రక్తం, కన్నీళ్ళ వెనుక:
మర్త్యమనసు ఆలోచించ సాహసించలేని దానినాతడెరుగు,
మర్త్యుని హృదయం చేయ సాహసించనిదాతడు నెరవేర్చు.
మానవ కాల పరిశ్రమకు వారసుడు,
తనపైన దేవతల భారాన్ని వేసుకొంటాడు. *CWSA 34:344*

శాశ్వతుని కళాకారిణి వధువు

నీ రహస్య సూర్యునిలో రక్షితమైన ఓ సత్యమా,
ఓ వివేక వైభవమా, జగన్మాతా,
సృష్టికర్త్రిణీ శాశ్వతుని కళాకారిణియైన వధూమణీ,
రూపమార్పిడిగావించు నీ హస్తంతో సుదీర్ఘ తాత్సారం చేయకు

మహాకాల బంగరు గడియపై నిరర్థకముగ ఈ ఒత్తిడినుంచకు,
తన హృదయాన్ని భగవంతునికై తెరువ కాలం సాహసించనట్లు.
ప్రపంచ ఆనందపు తేజోమయ మూలమా...
అంతరంలో లోతున దాగి సదా నివసించే ఓ బ్రహ్మానందమా...
నీ సజీవ రూపాన్నొకదాన్ని భువికి పంపు
నీ శాశ్వతత్వంలో ఓ క్షణం నిండనీ,
ఒక దేహంలో నీ అనంతత నివసించుగాక,
సర్వజ్ఞ ఒక మనసును
కాంతి కాసారాలు చుట్టివేయుగాక,
ఒక మానవ హృదయంలో సర్వప్రేమ స్పందించనీ.
శిఖరాల నుండి ఒక గొప్ప వాక్కు వెలువడుగాక
ఒక గొప్ప చర్య విధిద్వారాల తాళాన్ని తీయుగాక". *CWSA 34:345*

ఓ బీజం విత్తబడుతుంది

"ఓ బలీయ పురోగామీ, నీ ఆక్రందన విన్నాను
ఒకరు అవతరించి కఠిన ధర్మాన్ని భగ్నంచేస్తారు...
ఆమెలో సర్వబలాలు, గొప్పదనాలు కలుస్తాయి,
భువిపై ఆముష్మిక సౌందర్యమ్మునడయాడు,
ఆమె కురుల మేఘమాలికలలో ఆనందమ్ము నిదురించు,
తన స్వగృహ వృక్షమ్ముపైవలె ఆమె దేహమందు
అమృత ప్రేమ తన వైభవోపేత రెక్కలనాడించు.
దు:ఖరహిత విషయాల సంగీతమామె సోయగమును తీర్చిదిద్దు;
పరిపూర్ణుని వీణియలు ఆమె స్వరముతో శ్రుతిగలుపు
ఆమె నగవునందు స్వర్గధారలు గుసగుసలు పోవు,
ఆమె పెదవులు భగవంతుని తేనెతుట్టెలు,
ఆమె అంగాలు ఆతని ప్రహర్ష బంగరు కలశాలు,
స్వర్లోక ప్రహర్ష పారిజాతాలు ఆమె వక్షోజాలు.
తన శబ్ద రహిత గుండెలలో ఆమె దివ్య వివేకాన్ని భరించు...
శాశ్వతుని ఆనందమామె కనులనుండి చూచు...
మానవ మృత్తికకు స్వర్గశాఖ అంటుకట్టబడు;

తన మర్త్య నడకను విడిచి ప్రకృతి ముందుకు దుముకు.
మార్పులేని ఇచ్ఛచే విధితప్పక మారిపోవు". *CWSA 34:346*

భువికి పుట్టిన జాతి

"ఓ దివ్యశక్తిచే వత్తిడి చేయబడే విధిచే నడుపబడే పుడమి పుట్టిన జాతీ,
మార్పులేని అల్పత్వం కోసం కాదు మీరుద్దేశించబడింది...
ఒక ద్రష్ట, ఒక బలమైన సృష్టికర్త లోపలున్నాడు...
ప్రకృతి జీవకణాలలో సర్వశక్తివంత శక్తులు మూతబడి ఉన్నాయి.
నీ కోసమై నీ ముందు ఒక మహనీయ భవిష్యం నిరీక్షిస్తోంది...
అజ్ఞాన నేత్రాలతో ఇపుడు ప్రపంచం వంక తేరి చూస్తున్నవాడు
కష్టంతో నిశ్చేతన నిశీధి నుండి లేచాడు,
సత్యము వంక గాక బింబముల వంక చూచు,
ఆ వక్రకక్ష్యలను అమృతుని దృష్టితో చూచు...
శాశ్వతుని ద్వారం ముందు మీ శంఖముల పూరిస్తారు.
భువి ఉన్నత మార్పు రచయితలు, మీకదివ్వబడింది
అంతరాత్మ ప్రమాదకర ఆకాశాల దాట
పూర్తిగా మెలకువతో ఉన్న బలీయ దివ్యమాతను స్పృశిస్తావు
ఈ మాంస గృహమున సర్వశక్తివంతుని కలుసుకొంటావు
జీవితంనుండి సహస్రదేహ ఏకైకుని తయారుచేస్తావు.
నీవు నడిచే భువి తెరవేయబడిన స్వర్గ సరిహద్దు
నీవైన వెలుగును నీవు జీవించే జీవితం దాచివేస్తోంది. *CWSA 34:370*

మంత్రం

యోగచెవి యందు మంత్రమింకినపుడు
అంధ మస్తిష్కమును కలచివేయుచు దాని సందేశము ప్రవేశించు
మసక అజ్ఞాన జీవకణములందు దానిని ధ్వనిని నిలుపుకొను;
శ్రోత మాటల రూపమునొకదాని నవగతము చేసుకొను...
ఆ పిదప నిశ్శబ్దుడై, తనలోనే తెలుసుకొన
తన అంతరాత్మ లోలోతుల శ్రవణతకు చేరు:
వాక్కు లయగతులలో తనను తాను పునశ్చరణ జేసుకొను...
ఆతడు దివ్య వైశాల్యతను సంవేదించు, ఒక దివ్యశక్తి యగు,

ఒక సాగరంలా సమస్త జ్ఞానమాతనిపై దుముకు:
శ్వేత అధ్యాత్మ కిరణమ్ముచే మార్పుచెంది
సంతసము, శాంతి నగ్నస్వర్గాలలో ఆతడు నడచు,
భగవంతుని - మోము దర్శించు, అతీత భాషణమును విను:

CWSA 34:375

శాశ్వతుని గోళం నుండి వచ్చిన ఒక వైభవం ప్రేమ

జీవించడం, ప్రేమించడం అనేవి అనంత విషయాలు,
శాశ్వతుని గోళంనుండి వచ్చు ఒక వైభవం దివ్యప్రేమ...
విరియని కుసుమంలా మనలో ప్రేమ వసించు...
ప్రేమ ఆరాధన ఒక మార్మిక దృష్టలా...
ఏకమయ్యే యున్న సర్వముపై ఏకత్వాన్ని విధించ సర్వమూ పెనగులాడు.
దైవం దగ్గర్నుండి చాలా దూరమైపోయి, ఆతని సత్యాన్ని ప్రేమకోరు
జీవితం గ్రుడ్డిది, పరికరాలు మోసగించు
తుచ్ఛం చేయడానికి శ్రమించే శక్తులున్నాయి.
అయినా దర్శనం లభిస్తుంది, సంతసం దక్కుతుంది.
ప్రేమ అమృతాసవానికి తగిన పాత్ర అరుదు,
భగవంతుని పుట్టుకను నిలుపుకొను పాత్ర అరుదైనట్లు;
వేల సంవత్సరాల ద్వారా సంసిద్ధం చేయబడిన ఒక అంతరాత్మ
ఒక సర్వోన్నతుని అవతరణకు సజీవ మూస *CWSA 34:398*

మనుషుల నేత్రాలకదిమంచి లేక చెడుగా కన్పించినా,

మంచికోసమే రహస్య దైవేచ్ఛ పనిచేస్తుంది.
మన భవిష్యత్తు ద్వంద్వ పదాలలో లిఖితమైంది
ప్రకృతి వైరుధ్యాల ద్వారా మనం భగవంతుని సమీపిస్తాం;
అంధకారం నుండి మనం వెలుగుకు ఎదుగుతామింకా,
అమృతత్వానికి మన రాస్తా మృత్యువు... *CWSA 34:424-25*

మనుషులను చెక్కే ప్రకృతి హస్తం

మనుషులను గొప్పగా చేయడం కోసం వారిని చెక్కే,
ఒక ఉత్తేజిత శ్రామికుడు ఉలితో చెక్కు ప్రకృతి హస్తం బాధ...
ఆకృతినిచ్చు దేవతల బ్రహ్మాండ స్పర్శ
మర్త్య నాడులకు భరించలేని చిత్రహింస అయినప్పటికీ,

లోన జ్వలించు అధ్యాత్మ తన బలంలో ఎదుగుతుంది
ప్రతి రాక్షసిక బాధలో సంతసమును సంవేదించు.
తనను రక్షించుకొనువాడు నగ్నముగ, స్థిరముగ నివసించు
జాతిని రక్షించువాడు దాని బాధను పంచుకొనవలె;
ఆ బ్రహ్మాండ సంప్రేరణాన్ని భౌదలదాల్చువాడు దీనినెరుగవలె.
బాధపడ్తున్న ఈ ప్రపంచాన్ని రక్షించవచ్చిన గొప్పవారు
కాలఛాయ, ధర్మంనుండి బయట పడవేయువారు,
బాధావ్యధల కాడి క్రిందకు తప్పక పోవలె...
మనిషి విధిభారాన్ని తమ భుజాలపై వారు మోయాలి,
స్వర్గసంపదలను వారు కొని తెస్తారు, వారి బాధలు వెలగా యిచ్చుకొంటారు.
లేక తమ ప్రాణాలతో జ్ఞానకానుకకు వెల చెల్లిస్తారు. *CWSA 34:444-45*

మర్త్యుల హృదయంలోని ఒక జడ నిరోధాన్ని,

భగ్నం చేసే భగవంతుని సుత్తి
ఆతని మందగతిగల తమస్సు, ఒక సజీవ శిల.
లేమికి, దు:ఖించడానికి హృదయం ఒత్తిడికి లోనుగాకపోతే
ఆతని అంతరాత్మ సంతృప్తితో, హాయిగా పడి ఉండు,
మానవ ఆరంభాన్ని అధిగమించనెన్నడు భావించదు
సూర్యునివైపెగబ్రాకనెన్నడు నేర్చుకొనదు. *CWSA 34:443*

ఆంతరిక యుద్ధం

కంటికగుపించు శత్రువు లేడు, కాని అగుపించనిది
మన చుట్టూ ఉంది. స్పర్శకందని క్రియాశక్తులు ముట్టడించాయి...
ఏనాడో ఒక శత్రు మహాశక్తి పుట్టింది...
శాశ్వత వెలుగును తెరమరుగుచేయ ఒక శక్తి వచ్చింది
శాశ్వత సంకల్పాన్ని వ్యతిరేకించిందొక శక్తి
పొరపడని దివ్యవాక్కు సందేశాలనది దారి మళ్ళించు...
మానవ హృదయాన్నొక గుస గుస ప్రలోభ పెట్టు
అది వివేక నేత్రాల మూసివేయు, అంతరాత్మ పరిగణనుగూడ
ఇచట మనం బాధ పడడానికదే మూలం
అది భువిని విపత్తుకు, బాధకు బంధిస్తుంది.
భగవంతుని శాంతినిగొని తెచ్చువాడు దీనినంతా జయించి తీరాలి.

ఈ రహస్య శత్రువు మానవుడి గుండెలో బసచేసాడు
మనిషి అధిగమించి తీరాలి లేనిచో అతని ఉన్నత విధిని కోల్పోతాడు.
తప్పించుకొనలేని ఆంతరిక సంగ్రామమిది. *CWSA 34:448*

భగవంతుని సూర్యుని దగ్గరకు సుఖకరమార్గాలు

అవును, భగవంతుని సూర్యుని దగ్గరకు సుఖమైన మార్గాలున్నాయి;
కాని వెలుగుతో నిండిన మార్గంపై నడిచేవారు కొద్దిమందే;
అంతరాత్మయందు పరిశుద్ధులైన వారు మాత్రమే వెలుగులో నడుస్తారు...
కాని కొద్దిమంది తప్పించుకొని ప్రపంచాన్నెలా విడుదల చేస్తారు?...
తప్పించుకొనడం యెంత గొప్పదైనా జీవితాన్ని రక్షించలేదు...
పతనమైన జాతిని తప్పించుకొనడం ఉద్ధరించలేదు
లేక దానికి విజయాన్నివ్వ లేదు, భగవంతుని పాలన తేలేదు...
శ్రీ అరవిందులు సావిత్రిలో ఇలా వ్రాసారు.

CWSA 34:448

అవును, భగవంతుని సూర్యుని దగ్గరకు సుఖమైన మార్గాలున్నాయి;
కాని వెలుగుతో నిండిన మార్గంపై నడచేవారు కొద్దిమందే;
అంతరాత్మ యందు పరిశుద్ధులైన వారు మాత్రమే వెలుగులో నడుస్తారు.

సావిత్రి. *VI:II*

అవసరమైన పరిశుద్ధతను సంపాదించుకోవడం యెంత ఆనందం! తమ విషాదాలన్నింటితో నివసించే మనుషుల మధ్య నివసించినపుడు దైవకృప మాత్రమే, ఆ స్థితి నుండి బయటపడ వేయగలదు - తపస్సు చేత, తమ అహాన్ని రద్దు చేసుకొన్న వారిలో సైతం అదే జరుగుతుంది. అది సమస్త పురుష ప్రయత్నం ఆవలి వ్యవహారం. *CWM. 17:379*

ఓ మర్త్యుడా, ఈ ప్రపంచపు గొప్ప బాధాధర్మాన్ని సహించు,...
ఉన్నత పరమసత్యం వైపు తిరుగు, ప్రేమకై శాంతికై ఆకాంక్షించు
ఊర్ధ్వం నుండి నీకు కొద్ది ఆనందం అప్పుగా దక్కింది,
నీ మానవ కాలంపై ఒక దివ్య స్పర్శ
నీ దైనందిన మార్గాన్ని ఒక తీర్థయాత్రగా చెయ్యి,
ఏలన చిన్ని ఆనందాల విషాదాల ద్వారా భగవంతుని వైపు జరుగుతావు.

ఆనందం, అధిదేవత కిరీటం

శాశ్వత, స్వేచ్ఛామయ అధిదేవత కిరీట ఆనందం
జీవితపు అంధ బాధమార్మికత భారమ్ము లేనిది;
అవిద్యా సంతకం బాధ...
జీవితం ఆతనిని కనుగొనేంత వరకు బాధ సమసిపోదు...
జీవించు సమస్తపు రహస్య ద్రవ్యం ఆనందం,
బాధ, విషాదాలు సైతం ప్రపంచ - ఆనందపు వేషాలు...
ఉదాసీనత, బాధ, సంతసాలు, ఒక త్రివిధ మారువేషం,
దారులలో ప్రహర్ష పూరిత నర్తకుని ఆహార్యం
భగవంతుని ఆనందాన్ని నీకు దక్కకుండా చేస్తోంది.
నీ అధ్యాత్మబలం భగవంతునితో నిన్నొకటిగా చేస్తుంది. *CWSA 34:456*

అవిద్యలో పనిచేస్తున్న సత్యం, విధి

అవిద్యలో పనిచేస్తున్న సత్యం విధి.
కనుపించని శాసనాన్ని ఏకైకుడు కాపాడుతున్నప్పటికీ
నీ జమ పుటలో నీ తిరస్కృతిని ఆతడు లిఖించు...
ఓ మనిషీ రాస్తాపై నీ కెదురయ్యే సంఘటనలు ...
నీ విధి కాదు - ఓ క్షణం నిన్ను తాకి వెళ్ళిపోతాయి
నీ అధ్యాత్మ గమనాన్ని మృత్యువు సైతం ఆపలేదు.
నీ వెన్నుకొన్న గమ్యం, రాస్తా, నీ విధి...
మృత్యువు, అధ్యాత్మ అవకాశం
ఒక బృహత్తర ఉద్దేశ్యం రెండు అంతరాత్మలను దగ్గర చేసింది.
ఒక గొప్ప ముగింపు వైపు ప్రేమ, మృత్యువులు కుమ్మక్కైనాయి...
ఈ ప్రపంచం యాదృచ్ఛికతా వంకరటింకర ఇటుకలతో నిర్మితం కాలేదు,
ఒక అంధదేవుడు భవిష్యత్తు రూపశిల్పి కాదు;
జీవన ప్రణాళికను ఒక సచేతన శక్తి తయారుచేసింది,
ప్రతి వంపు, సరళరేఖలో ఒక అర్థం ఉంది. *CWSA 34:459-60*

మార్గం :

స్వరం సమాధానం : "గుర్తుకు దెచ్చుకో నీవెందుకొచ్చావో;
నీ అంతరాత్మను కనుక్కో, దాగిన నీ ఆత్మను బయటకు తీసుకురా,
నిశ్చల నీరవతలో, నీ లోతులలో భగవంతుని ఉద్దేశ్యాన్ని అన్వేషించు,

అప్పుడు ఐహిక స్వభావం దివ్యమైనదిగా మారుతుంది.
భగవంతుని తలుపు తెరువు, ఆతని సమాధిలో ప్రవేశించు...
నీ అధ్యాత్మ దృష్టిని తెరమరుగు చేయు స్పృహను విడిచివెయ్యి...
సమస్త విషయాలు ఆయన ఆలింగనంలోనికి నిన్ను వెడ్తాయి.
నీ హృదయ ఘోషను జయించు, నీ హృదయం భగవంతునిలో స్పందించుగాక
నీ స్వరం, ఆతని దివ్య వాక్కు బలానికావాసమగుగాక
అపుడు నీవు నా శక్తికావాసమై మృత్యువును జయిస్తావు" *CWSA 34:476*

భగవంతుడు మానవ మనసును పూనినపుడు మాత్రమే

తన ముసుగుగా ఐహిక అవిద్యను ధరించినపుడు
మూడడుగులతో తనను వామనునిగా చేసికొన్నపుడు
అది భగవంతునిలోని మనిషి యెదగగల సాయం అవుతుంది...
మానవుడై, మనిషి భగవంతుని మానవ అడుగుల ననుసరించు
ఆతని అంధకారాన్నంగీకరిస్తూ ఆతనికి నీవు వెలుగు తేవాలి
ఆతని విషాదాన్నంగీకరిస్తూ ఆతనికానందాన్ని తేవాలి
పదార్థ దేహంలో, స్వర్గంలో పుట్టిన నీఅంతరాత్మను కనుగొనాలి
CWSA 34:448

మనిషి బొటన వ్రేలికన్న పెద్దదిగాని పురుష

తనదేయైన ఒక చిన్న అంశను ఆమె బయటపెడ్తుంది,
మనిషి అంగుష్ఠము కన్న పెద్దదిగాని
హృదయ రహస్యప్రాంతంలో
ఆనందమును మరచి వ్యధ నెదుర్కొన
భువి బాధను పంచుకొన, గాయాలను సహించ
తారకల శ్రమ మధ్య శ్రమ పడ.
ఇది, మనలో నవ్వేది, యేడ్చేది, దెబ్బకు బాధపడేది.
విజయానికుప్పొంగేది, కిరీటానికి పెనగులాడేది...
ఇది మనలోని వికృతుడైన చిన్ని అధిదేవత;
దివ్యత్వపు ఈ మానవాంశలో
మహాకాలంలో విశ్వాంతరాత్మ గొప్పదనాన్ని ఆమె కూచోబెట్టింది.
వెలుగు నుండి వెలుగుకు, శక్తి నుండి శక్తికి ఉద్ధరించ
ఒక రాజులా స్వర్గ శిఖరాన అది నిలిచేంతవరకు. *CWSA 34:526 27*

ఒక జ్వలిత సర్పం

ఆ మూలశక్తి సజీవ చిత్రం,
ఓ మోము, ఓ ఆకృతి ఆమె హృదిలోనికి దిగి వచ్చింది
ఆమె హృదయాన్ని కోవెలగా పవిత్ర నివాసంగా చేసుకుంది...
ప్రపంచమే కంపించి తన ఆత్మను కనుగొన్నట్టుగా
ఆత్మ లేని మనసు లేని నిశ్చేతనా నిశీధి నుంచి
ఓ జ్వలిత కుండలినీ శక్తి సుషుప్తినుంచి జాగృతమైంది...
ఆమె చక్రాలను తన జ్వలించే నోటితో స్పర్శించింది;
ఓ జాజ్జ్వల్యమాన చుంబనం సుషుప్తిని భగ్నపరచినట్టుగా,
నూతన శక్తిని పొంది, కాంతి పారవశ్యాలతో నవ్వుతూ వికసించాయి.
అప్పుడు ఆ శిరస్సు పై నున్న సహస్రారంలో శాశ్వతుని ఆకాశాన్ని కలిసింది.
శిరస్సు కమలంలో, పదార్థ మూలాధార వికసిత చక్రంలో...
ఆ మూల శాశ్వత శక్తి చిత్రం ఆశీనమై ఉంది
అది ఆ ఆద్యమాత రూపం, వదనం...
ఆమె పైకెత్తి సాచిన చేయి అభయ సంకేతం,
అది సహజ విశ్వశక్తులకు ప్రతీక,
ఆమె చరణాల క్రింద ఓ పవిత్ర మృగం సాధువై పాదాక్రాంతమై కూచుంది,
జ్వాలానేత్రాల ఒక నిశ్చల నీరవ సజీవ శక్తి రాశి. *CWSA 34:528,29*

అంతా అతడే

ఆమె ఆత్మ ఈ విశ్వాన్ని సజీవ దైవంగా చూసింది;
అది ఆ ఒక్కడిని దర్శించింది, అంతా ఆతడేనని తెల్సుకుంది...
అంతులేని కాలంలో ఆమె ఆతనిననుసరించి
సమస్త ప్రకృతి ఘటనలు ఆమెలోని సంఘనటలే...
ఆమె ఒక్కతెయే కాని సర్వమూను;
ఆమె అధ్యాత విస్తృత పరిధి ప్రపంచం..
ఆమె ఇక నెంతమాత్రం ఆమె కాదు, సమస్త ప్రపంచం
అనంతం ఆమె సహజ గృహం
ఆమె యెక్కడా ఉండదు, ఆమె అధ్యాత్మ ప్రతిచోటా
సుదూర తారాలోకాలు ఆమె చుట్టూ పరిభ్రమిస్తాయి.

ఆమె పుట్టుక భువికి తెలుసు, సమస్త లోకాలు ఆమె వలస ప్రదేశాలే,
ఉన్నత మనో ప్రాణలోకాలు ఆమెవే
ఈ సమస్త ఆత్మల ఏకైక ఆత్మ ఆమె
ఆమె వాటిలో ఉంది, అవన్నీ ఆమెలో ఉన్నాయి.
తరుపుష్పొ ఉప చేతన ప్రాణమాయె...
గులాబీలోని మహోత్సవంలో వైభవంలో కాలిపోయింది
ఆమె ప్రపంచ హృదయాలోచన, ఆవేగం
మనిషి హృదయంలో సాగిన అధిదేవత
భగవంతునికై ఆతని అంతరాత్మ ఆరోహణ ఆమె
అమెలో జగత్తు వికసించింది ఆమె దాని ఆధారం
ఆమె కాలం, కాలంలో భగవంతుని స్వప్నాలు
ఆమె ఆకాశం ఆతని రోజులు విస్తృతి
ఆమె సహజ వాతావరణం సర్వోత్కృష్ట చేతన
అనంతం ఆమె కదలికల సహజ స్థలం
శాశ్వతత్వం కాలంపైకి ఆమె ద్వారా చూపు సారించింది. *CWSA 34:557*

మానవ హృదయంలో దాగిన అధిదేవత ఆమె

అతడి ఆత్మ దైవం కోసం చేసే ఆరోహణ ఆమె.
జగత్తు ఆమెలో వికసించింది. ఆమె దాని పునాది.
ఆమె కాలము, కాలంలో భగవంతుని స్వప్నాలు ఆమెయె;
ఆమె విశ్వావరణ, అతడి దినముల విస్తారణ ఆమే...
అతిచేతన ఆమె సహజ శ్వాస,
ఆమె కదలికల మహా అనంతమే సహజ ఆవరణ;
శాశ్వతత్వం ఆమెలోంచి కాలంపైకి చూసింది. *CWSA 34:557*

ఎవరు భగవంతుడు

కాని సావిత్రి నిరసనను నిరసనతో ఎదుర్కొంటూ సమాధానమొసగింది...
నా అశలతనికి నివేదనగా సమర్పించాను
నా తపనలతనికి యజ్ఞంగా సమర్పించాను.
ఎవరు అతడి మార్గాన్ని నిరోధించగలరు,
ఆ అద్భుతాన్ని, ఆ రథసారథిని, ఆ శీఘ్రగతిని ఎవరడ్డుకోగలరు?

అసంఖ్యాకమైన జీవన మార్గాల్లో పథికుడతడు...
స్వర్గ కాంతులకు సుపరిచితమైనవే ఆతని అడుగులు
నరకపు పదును కత్తుల దర్బారులో ఏ బాధ లేకుండా సాగగలడు;
అక్కడికె అతడి అవరోహణ, శాశ్వత ఆనందాన్ని నరకపు సరిహద్దులకు చేర్చడానికి.
అతడు లోతుల్లో శ్రమిస్తాడు, ఎత్తుల్లో ప్రకాశిస్తాడు;
ఓ మృత్యువా! నీ ప్రపంచాన్నతడు తిరిగి తయారుచేస్తాడు".

CWSA 34:591

వెలుగుచే జీవిస్తాం, వెలుగుకే వెళ్తాం

కాని నిరపేక్షుని తెరమాయ;
ఈ ప్రబల ప్రపంచాన్ని ఒక రహస్య పరమసత్యం తయారుచేసింది;
సర్వోత్కృష్ట చేతన గలవానినిదుర నిశ్చేతన...
పదార్థ ఆకృతుల్లో ఆధ్యాత్మిక ఆలోచనను జొప్పించింది...
ఇక్కడంతా పరస్పర విరుద్ధతల మర్మం:
స్వయంగా - దాగి ఉన్న ప్రకాశ ఇంద్రజాలం అంధకారం
బాధ, ఓ రహస్యానంద విషాద ముసుగు
నిరంతర జీవనానికి మృత్యువు ఓ సాధనం...
మృత్యువు ఒక మెట్టు, ఒక ద్వారం, ఓ తడబాటు...
జన్మనుండి జన్మకు దాటడానికి అంతరాత్మ తప్పక స్వీకరించాలి,
మన్ని మన మృత్యురహిత స్థితివైపు నడిపించడానికి ఝుళిపించె కొరడా...
చిరంతన పగటి ఛాయయె శాశ్వత నిశీథి.
నిశీథి మన ఆదికాదు, అంతం కాదు;
ఓ మహాప్రకాశం నుండి మనం ఆమె దగ్గర చేరాం.
దివ్యకాంతిచే జీవిస్తాం, దివ్యకాంతికే చేరతాం. *CWSA 34:601-602*
ఓ నిదానమైన మార్మిక రూప పరివర్తన పనిచేస్తుంది...
ఒంటరి అంతరాత్మ దివ్య ఏకాకి కోసమే తీవ్ర ఇచ్ఛతో జ్వలిస్తుంది.
మనిషిని ప్రేమించిన హృదయం, భగవంతుని ప్రేమకు పులకిస్తుంది...

CWSA 34:632

ప్రేమ దేదీప్యమాన కొక్కెం

ఓ మృత్యువా, నేను సత్యవాన్ జీవితాన్ని తిరిగి కోరింది
నా హృదయ ఉదాత్త మాధుర్యం కోసం కాదు,

లేదా నా శరీర ఆనంద పారవశ్యం కోసం మాత్రమే కాదు
మాకప్పగించబడిన మా ఇరువురి పవిత్ర కార్యసాధనకు మాత్రమే కోరాను.
మా జీవితాలు ఆ తారల క్రింద భగవంతుని సందేశమందించాలి...
ఈ అజ్ఞాన మానవజాతి కోసం ఆ దివ్య ప్రకాశాన్ని ఈ భువిపై దిగివచ్చేలా
ఆకర్షించడానికి,
మానవ హృదయ శూన్యాన్ని అతడి దివ్యప్రేమతో నింపడానికి,
ఈ ప్రపంచంలోని దు:ఖాన్ని అతడి ఆనందంతో స్వాంతన పరచడానికి.
ఏలన నేను - స్త్రీని - భగవంతుని క్రియాశక్తిని
అతడు మనిషిలో శాశ్వతుని ప్రాతినిధ్య అంతరాత్మ.
ఓ మృత్యువా, నా సంకల్పం, నీ ధర్మం కన్న గొప్పది
నా ప్రేమ, విధి బంధనాల కన్న దృఢమైనది...
పృథ్వీపై జీవించడానికి ప్రేమ లేకుండా పోకూడదు;
ఎందుకంటే ప్రేమ, నింగిని - నేలను కలిపే సువర్ణవారధి
ఇక్కడ ప్రేమ, ఆ సుదూర అతీతుని దేవత;
ప్రేమ ఆ నిరపేక్షునిపై మనిషికున్న హక్కు" *CWSA 34:633*

అర్థరహిత శూన్యంలోనుంచి సృష్టి ఉద్భవించితే

అర్థరహిత శూన్యంలోనుంచి సృష్టి ఉద్భవించితే...
ఏ విధంగా ఆ నామరహిత ప్రకాశం మనుషులపై పడకుండా ఉండగలదు?
నిద్రాణమైన ఆ ప్రకృతిలోంచి తెలియరాని శక్తులు ప్రభవించవని ఎలా అనుకోగలం?...
ఇప్పుడు కూడా ఆ అమర ప్రియుని స్పర్శ మనం అనుభూతి చెందుతాం...
ఇప్పటికే భగవంతుడు చేరువయ్యాడు - పరమ సత్యం దగ్గరైంది
అజ్ఞాన నాస్తిక శరీరం అతడిని తెల్సుకోనంత మాత్రాన
ఋషి దివ్య ప్రకాశాన్ని తిరస్కరించాలా, ద్రష్ట తన అంతరాత్మను కాదనాలా?
CWSA 34:649

స్వేచ్ఛ ఇదే

సదా ఆసీనమైన ఆత్మతో ఉన్న స్వేచ్ఛ ఇదే,
జీవన పరిమితుల్లో విస్తృతి, పదార్థ బంధాల్లో దృఢత్వం...
స్వేచ్ఛననుభూతి చెందలేని అంతరాత్మ స్వేచ్ఛయేపాటిది
తన అపరిమిత హృదయంతో అతడిని పట్టి ఉంచడానికి

అతడి పరిమితీకరించు బాహువలయాలను అంగీకరిస్తుంది.
అతడి వశం చేసుకొనే హస్తాలక్రింద పరిపూర్ణ ఆనందంతో ఒదిగిపోతుంది
అతడి మహా కట్టళ్ళల్లో సంతోషంగా నవ్వుతుంది".
బంధనం పెరిగిన కొద్దీ, స్వేచ్ఛ పెరుగుతుంది. *CWSA 34:653*

రహస్య ఆనందం - సమస్తానికి మూలకారణం

వస్తువుల మూలమునందు దాగిన బ్రహ్మానందమున్నది
ఓ మూగ సృష్ట్యానందం, మహాకాల అసంఖ్యాక కార్యాలను గమనిస్తూ ఉంటుంది
వస్తువులలో భగవంతుని సంతసాన్ని నిలుప ఆకాశం విస్తృతి స్థలాన్నిచ్చింది.
వ్యక్తిలో భగవంతుని సంతోషాన్ని నెలకొల్పడానికే మన అంతరాత్మలు పుట్టాయి...
ఆ సర్వసమ్మోహితుడు తన స్వప్నాలతో స్వర్గాన్ని నింపాడు,
సనాతన శూన్య స్థలాన్ని తన అద్భుత - గృహంగా చేసుకున్నాడు.
భౌతిక సంకేతాల్లోకి అతడి ఆత్మను ఒలకబోశాడు...
ఈ శ్రమలో, అజ్ఞానపు దు:ఖంలో సైతం,
ఈ కష్టతరమైన పృథ్వి కఠిన ప్రమాదభరిత నేలపై,
మృత్యువు, దుష్ట పరిస్థితులు చుట్టుముట్టినా,
జీవన సంకల్పం బ్రతుకు తీపి కొనసాగుతాయి. *CWSA 34:630*

ఓ మాతృ దేవత హస్తాలు

ఓ రోజు నేను నా గొప్ప మాధుర్య ప్రపంచాన్ని దక్కించుకుంటాను
దేవతలు బలవంతంగా విధించిన మారువేషాన్ని తొలగిస్తాను
అప్పుడు భయం తొలగిపోతుంది, పాపం వదిలిపోతుంది...
ఆ శుద్ధ అధిదేవతలను దర్శించగల ఆశమాత్రమే ఉండడంగాక
ఆ ఒకే ఒక్క హృదయంనుంచి క్రోధంతో క్రిందికి దూకిన ఆ నల్లని, క్రోధిత దేవతలు.
ఆ శ్వేత దేవతలు ఏం కోల్పోయారో చూడ్డానికి వచ్చిన వాళ్ళు;
వాళ్ళు కూడా రక్షించబడతారు;
ఆ మాతృ వీక్షణం వారిపై ఉంది, ఆమె ప్రేమతో చాచిన హస్తాలు...
ఆమెను కాదనే పుత్రులను దగ్గరకు తీసుకుంటాయి. *CWSA 34:613*

మృత్యుఓటమి

జ్వాలా కీల వలె కాంతి అతడి ఆలోచనలను స్వాహా చేసింది,
కాంతి అతడి హృదయంలో ప్రచండ జ్వాలగా హింస పెట్టింది,

కాంతి అతడి నరాల్లోంచి సాగి అద్భుత వేదనగా మారింది;
ఆమె జ్వాలలో అంతరించిపోతూ అతడి అంధకారం గొణిగింది...
అతడు నిశీథిని పిలిచాడు, అది వెన్ను చూపింది,
అతడు నరకాన్ని పిలిచాడు, అది ముఖం ముడిచి మరలింది,
అతడి జన్మస్థానమైన నిశ్చేతన వైపు తిరిగాడు,
అతడికి ఆధారమైన నిశ్చేతనను పిలిచాడు.
అది అతడిని మరింత అగాధ శూన్యంలోకి తోసింది
అతడే అతడిని కబళించాలన్నట్టుగా;
అతడు అతడి బలాన్ని పిలిచాడు, అది అతడి పిలుపును తిరస్కరించింది.
కాంతి అతడి శరీరాన్ని దహించివేసింది, అతీంద్రియ శక్తి నిర్వీర్యమైపోయింది.
చివరికి అతడికి పరాజయం తప్పదని గ్రహించాడు
అతడు ధరించిన రూపాన్ని కూలిపోనిచ్చాడు,
మానవాంతరాత్మను తను కబళించగలనన్న ఆశను వదిలాడు.
అమరమైన ఆత్మను మర్త్య స్థితిలోనె మగ్గిపొమ్మని బలవంతం చేయక వదిలాడు
భయం కలిగించే ఆమె స్పర్శ కలగకుండా దూరంగా పారిపోయాడు.
తిరోగమిస్తున్న నిశీథిలో ఆశ్రయం పొందాడు. *CWSA 34:658*

సావిత్రిలో - అన్ని విషయాలకు ధర్మాలకు, నియమనిబంధనలకు చక్కని వివరణ ఇవ్వబడింది. శ్రీఅరవిందులు ఈ విషయాన్ని సత్యవాన్ మరణానంతరం, మృత్యువుతో వారి వెంట నడిచిన సావిత్రితో మృత్యుదేవత సంవాదంలో బాగా వివరించారు. ఆమె మృత్యుదేవతతో చెప్పే చివరి వాక్యాల్లో అద్భుతంగా చెప్పిన వాక్యం - "నా దైవం ఆ ధర్మాన్ని మార్చగలడు, నా దైవం ప్రేమ దైవం" అని చెప్తుంది. నా దైవం ప్రేమమయుడు.

అది... అది ధర్మం - ధర్మాన్ని మార్చే హక్కు ఎవరికుంది? అన్న మృత్యువుకు ఆమె ఇచ్చిన అద్భుత సమాధానం.

*శిష్యునికి శ్రీమాత సంభాషణ - నవంబరు, **12, 1960.***

శాశ్వతము - పరము

అతడి నిద్రావస్థ వస్తు సంచయంలోని, సర్వశక్తి,
జాగృతిలో, అతడు శాశ్వతుడు, సార్వభౌముడు...

అన్ని శక్తులు ఇక్కడ అసంఖ్యాక అనుబంధాలుగా అల్లబడ్డాయి.
విశ్వకారణ ఆనందం అతడి దేహంలో నివసిస్తుంది...
అదే పువ్వులో, తారల్లోని రహస్య గుసగుస ధ్వని.
దాని అర్థం లోతు తెలియని అతడి చూపులో వెల్లివిరుస్తుంది.
అతడి పెదవులు ఉషోదయంలోని గులాబీ వలె అందంగా ఒంపు తిరిగాయి;
మనసు అద్భుతాలతో క్రీడించె అతడి నవ్వు
అతడి వీక్షణం శాశ్వత దృక్కు...
ఓ తన్మయ దేవత విపంచి నించి
ఓ లలితగీత సామరస్యం అక్కడ జాలువారింది
ఆ దివ్యానందానికి చెందిన ఏ ఒక్క పాటని వదలక పాడాలని పరితపిస్తోంది;
ఆ ప్రకాశరూపాల జీవితం ఆ విధంగా ఉంటుంది.
అతడు పరిధులు లేని ఆకాశ విశాలత్వం వలె అగుపించాడు,
దు:ఖరహిత పృథ్వి తీవ్ర ఇచ్ఛ వలె అగుపించాడు,
అతడు విశ్వ-విస్తృత సూర్యుని జ్వాలవలె అగుపించాడు. *CWSA 34:683*
శక్తిమంతులైన ఆత్మలు ఎన్నుకున్న ప్రదేశం భూమి;
పృథ్వి ధీరుల యుద్ధభూమి...
ఆ పైనున్న స్వేచ్ఛా వైభవాలన్నింటికన్న
ఓ రాజా! ఈ భువిపై సేవకుడి పాత్ర గొప్పది.
నాకూ, దు:ఖించే మానవులకు స్వర్గాలు బహుదూరం
అందరితో పంచుకోని ఆనందం అసంపూర్ణం. *CWSA 34:686-87*

స్వర్గం - పిలుపు

స్వర్గం పిలుపు చాలా అరుదైనది
ఆ పిలుపును విని స్పందించె హృదయం మరింత అరుదైనది;
సామాన్య మనస్సుకు ఆ ప్రకాశ ద్వారాలు మూసి వేయబడ్డాయి,
ఈ మానవ సమూహాల్ని ఈ పృథ్వీ అవసరాలు - ఈ పృథ్వికి కట్టిపడేస్తున్నాయి.
ప్రేరణ ఉద్ధారణ ఘడియల్లో మాత్రమే
మనిషి గొప్ప విషయాల స్పర్శకు సమాధానమిస్తాడు:
లేదా ఓ బలమైన హస్తం చేత ఉద్ధరించబడి ఆ దివ్య గాలుల్ని పీలుస్తాడు.
CWSA 34:689

పృథ్వికి - మనుజులకు వరాలు

"ఓ ప్రభూ, నీ శాంతిని... ఈ విశృంఖల కాలగతిలో
ఈ గర్జనలు, పతనాల మధ్య
ఈ పృథ్విపై మానవుని అద్భుత ఆత్మకై... నిలుపుకునే వరమియ్యి.
ఓ ప్రభూ! నీ నిశ్చలత, నీ దివ్యహస్తాల ఆనందాన్ని భరించగలిగే నిశ్చలత"
"నీ ఏకత్వం ప్రభూ, చేరువైన అనేక హృదయాలకు,
అసంఖ్యాక ఆత్మల నా అనంత మాధుర్యమా".
"ఓ ప్రభూ, స్త్రీ, పురుషులకు నీ శక్తిని కవచంగా ప్రసాదించు,
వారి దు:ఖంలోంచి సర్వజీవుల్ని, సమస్త వస్తు ప్రపంచాన్ని నీ శక్తితో ఓదార్చి
వారందరిని ఆ మాతృ ఆలింగనంలోకి చేర్చుకోగల శక్తినియ్యి".
"ప్రభూ! ఈ బాధల సజీవమైన ముడిని ఛేదించే నీ కౌగిలి
ఓ ప్రభూ, నీ ఆనందం, సర్వజీవులకు ఊపిరైన నీ ఆనందం
నీ గాఢ ప్రేమ వాహినుల ఇంద్రజాల ప్రవాహాలు
నీ మాధుర్యం ప్రభూ! పృథ్వికై, మానవులకై నాకు ప్రసాదించు".

ఈ యాంత్రిక విశ్వాన్ని

అతి మానవుడు ఈ జీవితానికి రారాజై పాలించాలి.
పృథ్విని స్వర్గానికి సరిజోడుగా, సహచరుడుగా చేయాలి.
అజ్ఞాన మానవ హృదయాన్ని, సత్యం వైపు, దైవం వైపు నడిపించాలి.
అతడి మర్త్యత్వాన్ని అధి దైవం వైపు ఉద్ధరించాలి.
అంధకారపు పునాదుల్లోకి ప్రకాశం చొరబడాలి...
ఓ దివ్య సామరస్యత పృథ్వి ధర్మం కావాలి...
శరీరంలోని అణువణువు దైవాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలి,
మర్త్యత్వంనుంచి ప్రకృతి వెనక్కి మరలిపోవాలి
పృథ్వి అంధకార శక్తులకు ఆత్మ ప్రకాశాలు మార్గం చూపాలి,
జ్ఞానం, ఆకాంక్షి భావంలోనికి
సత్యం, దైవం ఉన్నత సారూప్యతకు.
అతి మనసు ఈ ప్రపంచాన్ని ప్రకాశంతో నింపాలి...
పృథ్విపై ఉండె సత్యం కన్న మరింత గొప్ప సత్యం ఈ పృథ్వికి పైకప్పు కావాలి
మనసు రాదారులపై ఆ సూర్యకాంతులు వెదజల్లాలి...

మనసు దివ్య-దృష్టికి నివాసం కావాలి.
శరీరం అంతర్బుద్ధికి సాధనం కావాలి.
జీవితం, దివ్యశక్తుల అభివ్యక్తికి వాహిక కావాలి. *CWSA 34:707*

మానవాతీతుడు జన్మించాడు

ఈ ప్రకృతికి రారాజుగా అతిమానవుడు జన్మించినపుడు
అతడి ఉనికి ఈ పదార్థ ప్రపంచాన్ని రూపాంతరం చేయాలి...
మానవుడు కూడా ఆత్మపిలుపుకు స్పందించాలి. ఆత్మ వైపు తిరగాలి...
అతడి హృదయంలో నిద్రాణమై ఉన్న అన్నింటిని మేల్కొలపాలి
పృథ్వి రూపొందినపుడు ప్రకృతిని ఏ ప్రయోజన కోసం భావించిందో
ఎందుకు ఆత్మ ఈ అజ్ఞాన ప్రపంచాన్ని తన నివాసంగా చేసుకుందో... తెల్సుకోవాలి.
అతడు సత్యం, దైవం, మరియు ఆనందాల కోసం ఆకాంక్షించాలి...
మనిషి తన స్వీయ ఔన్నత్యాలను అధిరోహించడానికి అభిలాషతో ఉండాలి...
పరమ అధ్యాత్మ ఔన్నత్యాలు ప్రకృతి పునాది
వారి వారి ప్రత్యేక సత్యం రహస్యానికి దగ్గర కావాలి.
వారిద్దరు ఒకటే దైవంగా తెలుసుకోవాలి.
పదార్థ వీక్షణంలో ఆత్మ వెలుగు వెల్లడి కావాలి.
పదార్థం ఆత్మ వదనాన్ని ప్రకటించాలి.
అప్పుడు మానవుడు, అతి మానవుడు ఒక్కటిగా ఉంటారు
పృథ్వంతా ఒకే జీవనంగా సాగుతుంది. *CWSA 34:709*

ఒక ప్రచండ వెలుగులోనికి - సాహసికులు

కొద్దిమంది మాత్రమే ఆ అద్భుత మూలస్థితిలోకి తొంగిచూడగలరు
కొందరు నీలో ఆ రహస్య శక్తిని అనుభూతి చెందగలరు...
మనసు విధించే పరిమితులను అధిగమించి ఆరోహణ చేస్తూ
వారు ఈ ప్రపంచం బృహత్తర ప్రణాళికను కనుక్కోవాలి.
సత్యం ఋతం బృహత్‌లోకి అడుగుపెట్టాలి...
దైవఘడియ ఆసన్నమైనపుడు
ప్రచండశక్తి మాత కాలంలో జన్మిస్తారు.
భగవంతుడు మానవ మృత్తికలో జన్మిస్తాడు
నీ మానవ జీవితాలచే సన్నద్ధం చేయబడిన రూపాల్లో.

అప్పుడే ఆ సర్వోన్నత సత్యం మానవులకివ్వబడుతుంది:
ఈ మనోజీవి కావల వారి నధిగమించిన అస్తిత్వం ఉంది,
ఆ కొలతలు లేనిది, అదే అనేక ఆకృతులుగా ముద్రించబడింది.
అనేకమైన ఆ ఒక్కటి యొక్క అద్భుతం
మనసు స్పర్శించలేని ఓ చైతన్యం ఉంది...
దానికి పృథ్వి మీద నివాసం లేదు, మనిషిలో ఆ కేంద్రం లేదు,
అయినా సమస్త ఆలోచనలకు, ఆచరణకు అదె మూలస్థానం...
ఆ వైభవపు పాత్రలుగా కొందరు తయారుకావాలి.
ఆ శాశ్వత ప్రకాశశక్తికి పాత్రులు కావాలి, ఆధారం కావాలి.
వారె ఆ ఉన్నత అగ్రగాములు, కాలగతులను అధిగమించి సాగుతారు.
పృథ్వి తత్వానికి లోబడి పనిచేసే మనసుకు గొప్ప విముక్తి ప్రదాతలు
ఈ మట్టి మనిషిని ఉన్నతంగా రూపాంతరం చేసే గొప్పశక్తులు.
నూతన అతిమానవ జాతి ప్రథమ సంతానం.
అవతరించిన ఈ ద్విశక్తులు భగవంతుని ద్వారాన్ని తెరవాలి.
శాశ్వత అతిమానసం పృథ్వి కాలాన్ని స్పర్శించాలి
మర్త్య మనిషిలో అతి మానవుడు మేల్కోవాలి.
ఆ లోపల దాగిన అర్ధదేవుని అభివ్యక్తం చేయాలి.
లేదా దివ్య ప్రకాశ మరియు దివ్య శక్తులలోకి ఎదిగి...
హృదయకుహరంలో రహస్యంగా ఉన్న దైవాన్ని ప్రకటించాలి.

CWSA 34:704-05

ఈ పృథ్వీజీవనం దివ్యజీవనం గావాలి.

అజ్ఞానం పొలిమేరలు వెనక్కి జరగాలి...
ఈ ప్రత్యేక ఆత్మలు పరమ అధ్యాత్మ ఏకత్వాన్ని అనుభూతి చెందాలి.
ఈ ఇంద్రియాలు దివ్యజ్ఞానాన్ని తెల్సుకోగల సమర్థతకు పెరగాలి.
ఈ మాంసభరిత శరీరం, నాడులు ఓ వింతైన ఉన్నత సౌఖ్యాన్ని పొందగలగాలి.
ఈ మర్త్య శరీరాలు అమరత్వం సంభవమని తెల్సుకోవాలి...
ప్రతి అంగంలోను ఓ అనుకోని ఆనందం ఉరకలు వేస్తూ పరుగెట్టాలి.
ప్రకృతిలో ఓ శక్తివంతమైన ఉనికి నిండాలి...
సామాన్య చర్యలను ఆత్మ ప్రకాశ కిరణాలు ఉజ్జ్వలింపచేస్తాయి
సామాన్య విషయాల్లో సైతం దైవాన్ని దర్శిస్తాయి.

ప్రకృతి ఆ రహస్య దైవాన్ని అభివ్యక్తి చేయడానికి జీవించాలి,
ఈ మానవ నాటకాన్ని పరమ అధ్యాత్మ తన చేతుల్లోకి తీసుకోవాలి.
ఈ పృథ్వి జీవితం దివ్య జీవనం కాగలదు" *CWSA 34:722-24*

అంతటికి కారణం ఆమె

ఆమెపైననే వేయండి; అంతటికి కారణం ఆమెయే
ఈ ప్రపంచం విన్నది ఈమె గురించె అయితె
ఆనందకరమైన ఏ మార్పుకి ఆశ్చర్యపడకండి
ప్రతి ఆనంద సులభమహిమ
పరుసవేది ఆమె పరివర్తనాత్మక హృదయం
"నా హృదయం తన అంతరార్థానికి మేల్కొంది
ప్రేమ యేకత్వాలననుభూతి చెందడమే జీవితమంటె
ఇదె మా సువర్ణ పరివర్తన మహిమ
ఓ మహర్షీ అదే నేనెరిగిన లేదా అన్వేషిస్తున్న సమస్త సత్యం". *CWSA 34:722-24*

సునీల్ సావిత్రికై కొంత సంగీతాన్ని సమకూర్చినట్టు తెలుసా? దానినతడు నాకు, జులై మొదట్లో విన్పించబోతున్నట్లు నీకు తెలుసా? ప్రేక్షకులుండాలని అతడనుకొంటున్నట్లు నేననుకోవడం లేదు. అది పూర్తిగా వ్యక్తిగతం దానిని **1968**లో మాత్రమే వినాలి - ఫిబ్రవరి **1968**లో - అది సరిగా ఉందో లేదో తెలుసుకొనడానికాతడు చాలా చిన్నభాగాన్నే నాకు చూపిస్తాడు. నీకు ఆసక్తి ఉన్నదనుకొంటున్నాను.

అతడేం చేసినా నేను బాగా ఇష్టపడతాను.

ఆతని సంగీతాన్ని వింటున్నపుడు, కేవలం ఒక్కసారే గాదు, చాలా తరచుగా, విశ్వజనీన సామరస్యతా ప్రాంతంలోనికి వెంటనే ఒక ద్వారం తెరచుకొనేది. అచట ధ్వనుల మూలాన్ని వింటావు. ఒక అసాధారణ భావావేశం, తీవ్రతతో, ఏదో నిన్ను నీలోనుండి నీ బయటకు లాగుతుంది (ఉన్నట్లుండి బయటకు లాగినట్లు సంజ్ఞ). సంగీతం వింటున్నపుడు ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఎప్పుడూ కూడా అది భూమికి చాలా సన్నిహితమైనదేదో. అది ఇక్కడ ఏదో చాలా ఉన్నతమైనది, కాని చాలా సార్వత్రికం, అదీగాక ఒక బ్రహ్మాండమైన శక్తితో ఉంది, ఒక సృజనాత్మకశక్తి. అది, అతని సంగీతం ద్వారాన్ని తెరుస్తుంది.

కొంతమంది ఇప్పుడు ఆతని సంగీతాన్ని రష్యా, ఫ్రాన్సు, అమెరికాల్లో కూడా విని ఉన్నారు. దానిని కాపీ చేసి చుట్టుప్రక్కల విస్తరింపజేయడాని కనుమతి నడిగారు. విచిత్రమేమిటంటే వారొకరికొకరు తెలియదు, కాని వారందరికీ ఒకే అభిప్రాయం కలిగింది; అది రేపటి సంగీతం. అలా అడిగిన వారికి నేనిచ్చిన సమాధానం. “కొద్దిగా ఓర్పు పట్టండి. రెండు సంవత్సరాలలో మేమొక సంగీత శాశ్వత చిహ్నాన్నిస్తాం”. ఒక పెద్ద కార్యంతో దాన్ని ప్రారంభించడం మంచిది. ఎందుకనంటె అది వెంటనే ఒక స్థానాన్నిస్తుంది, లేని ఎడల అది అల్ప ప్రేరణలను మాత్రమే అందిస్తోంది అనుకొంటావు; నీ బుర్రమీద ఏదో కొట్టి దాని ముందు నువ్వు మోకరిల్లేటట్లు చేస్తుంది.

నేను పంక్తులను చదివాను (సహజంగానే ఆంగ్లంలో) దానితో అతను సంగీతాన్ని కూర్చాడు. మాటలు బహుశా సంగీతంతో అతనెప్పుడూ చేస్తున్నట్లు మిశ్రమమై వున్నాయేమో.

నా పఠనం అపుడు, కేవలం, సాధ్యమైనంత అత్యంత స్పష్టతమమైన ఉచ్చారణగలది, చెప్పబడిన దాని పూర్తి అవగాహన కలది, అదీగాక ఒక్క రాగచ్ఛాయ గూడా లేకుండా సాగింది. నేను విజయం పొందాననుకున్నాను. ఎందుచేతనంటే ఒక వారం విరామంలో (ప్రతిరోజూ చదవను) స్వరానికి సంబంధించిన నాదగుణం ఎప్పుడూ ఒకలాగే ఉండేది.

మదర్ : శిష్యునితో సంభాషణలు. జూన్ 25, 1966

మదర్, బాధపడడమనేది అజ్ఞానం, బాధలనుండి వస్తుంది, కాని దివ్యమాత ఆమె బిడ్డలకోసం పడే వ్యధ, బాధల స్వభావం ఎలాంటిది? ఆమె చేయబోయే దాన్ని సావిత్రి ముందుగా దర్శించెనా?

ఆమె అలా చెప్పింది. నువ్వు దాన్ని చదువలేదా? తాను ఒంటరిగానే ఉంటానని గూడా ఆమె చెప్పింది. ఇంకా ఇలా చెప్పింది. వంటరిగానే ఉండడానికి నేను సంసిద్ధం. నీవు చదవలేదా? గత సంవత్సరం వాళ్ళు చదివిన అధ్యాయంలో ఉంది.

“విషాదాల మాత”ను, “మహా బలమాత”ను కలుసుకొంటానని ఆమెకు తెలుసా?

నిజంగా ఆమెకు తెలుసు. మొత్తమంతట్లో సంభవించబోయేదంతా ఆమెకు తెలుసు. చాలా స్పష్టంగా వ్రాయబడి ఉంది. నీక్కావాలసింది నేను తీసుకొస్తాను. చివరకు ఆమెకదంతా తెలుసు. లేకపోతే అలా చెప్పి ఉండేది గాదామె. ఆమెకు అది తెలియకపోతే, అలా ఎలా చెప్పగలిగేది?

సావిత్రితో "విషాదాల మాత" అంటుంది

"బహుశా ప్రపంచం ఒక శాశ్వత నిద్రలో మునిగిపోయినపుడు మూగ శాశ్వత శాంతిలో నేనూ నిదురించగలనేమో..."

ఆహ్! అది, అది మానవ చేతన. అది మానవ చేతన. బాధ సమస్తమూ ఆగిపోయాక, "నేను బదులిస్తాను" అనేది మానవ చేతనా ఛాయగా దీనిని గురించే శ్రీ అరవిందులు మాట్లాడారు నిజంగా. సర్వోత్కృష్ట శాంతికి ఆకాంక్ష ఉన్నపుడు, ఒక ప్రళయం సంభవించి ప్రపంచం అదృశ్యమైపోతే, కనీసం చివరకు శాంతైనా ఉంటుంది. కాని ఆ వాక్యభాగమే స్వయంగా తనను తాను విరోధించుకుంటోంది. ఎందుకనంటే ప్రళయం జరిగితే ఎంతో అధిక శాంతి సంవేదితమౌతుంది. ఎంత కాలమైనా ఏమీ ఉండదు!

కాని కేవలం మానవ చేతన వైరుధ్యతలలో ఇదొకటి! ప్రపంచం ఉన్నంతకాలం బాధపడడం ఉన్నంతకాలం, నేను ప్రపంచంతో బాధపడ్తాను. కాని ప్రపంచమెప్పుడైనా శాంతిలోనికి ప్రవేశిస్తే, అది అసత్తు శాంతిలో అదృశ్యమై పోతుంది. అప్పుడు నేను కూడా విశ్రాంతి తీసుకొంటాను'. ప్రపంచంలో దు:ఖం ఉన్నంతకాలం, నేను ప్రపంచంతో బాధపడ్తాను" అనేది కవిత్వ ధోరణిలో చెప్పడం. అది లేకుండా పోయినప్పుడు మాత్రమే, నాక్కూడా అది లేకుండా పోతుంది.

అప్పుడు "విషాదాల మాత" ఏం చేస్తుంది? ఆమె ఇంకా ఏం చేయగలదు?

ఆమె "ఆనందమాత" అవుతుంది.

సావిత్రి మదర్ చేతనకు ప్రాతినిధ్యం వహిస్తోంది గదూ! కాదా?

అవును.


మరి సత్యవంతుడు దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు?

అతడు అవతారం. అతడు పురుషోత్తముని అవతారం.

*దిమదర్, శిష్యునితో సంభాషణ. **9 డిసెంబర్, 1953***

స్వర్గంలో ఆమె ఆంతరిక సహాయం ఒక ద్వారపుగడియ తీసింది.
ఆమెలో ప్రేమ విశ్వం కన్న విశాలం,
ఆమె ఒకే ఒక్క హృదయంలో సకల ప్రపంచం ఆశ్రయం పొందగలదు.

*సావిత్రి.**33-15***



అవతరించిన ద్వివిధ శక్తి భగవంతుని ద్వారాల తప్పక తెరచు
భువికాలాన్ని శాశ్వత అతి మనస్సు స్పృశించు
మర్త్య మనిషిలో మానవాతీతుడు తప్పక మేలుకొను
దాగిన అర్ధదేవునభివ్యక్తమ్ము చేయు
లేక భగవంతుని వెలుగు భగవంతుని శక్తిలోనికి ఎదుగు
గుహలోని రహస్య అధిదేవతను వ్యక్తమ్ము చేస్తూ.

సావిత్రి పుట : 705

Vol. 52, No. 1
January 2022

Date of Publication
1st January 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

ఫిబ్రవరి 2022



మనకు కనిపించని ప్రకృతి మోము


విషయ సూచిక

సంపాదకీయ సూచన :

సృష్టిలో ప్రతిదానినీ కదిలించే ఒక యాంత్రిక అచేతనా క్రియాశక్తి అని సామాన్యంగా ప్రకృతి పరిగణింపబడ్తుంది. ప్రకృతిని కూలంకషంగా, అధ్యయనం చేయడం ద్వారా, అర్థం చేసుకొనడం ద్వారా సమస్తంపై అధికారాన్ని సాధించగలమని నమ్మారు. ముందుగా రూపమేర్పరిచి ఉంచుకొన్న దానికనుగుణంగా ఆలంబనాలను చక్కదిద్దుకొంటున్న, యాంత్రికమెంత మాత్రమూ కాని, అచేతస్సుకాని ఒక పరిపూర్ణ చిత్‌శక్తి, ప్రకృతి కార్యకలాపాల లోపల, వెనుక ఉన్నదని మనం నమ్మేందుకు ప్రకృతి పనిచేసే విధానాల లోనికి కొంచెం లోతుగా దృష్టిని పోనిస్తేచాలు తెలుస్తుంది. శ్రీ అరవిందులు, మదర్, బృహత్తర సవివరణాత్మక ఆధ్యాత్మిక జ్ఞానంనుండి సహాయం తీసుకొంటూ, ప్రకృతి లోతైన రహస్య కార్యవిధానాల నర్థం చేసుకోవడానికి, ప్రకృతి కొన్ని పార్శ్వాలపై ఈ సంచిక దృష్టి సారించింది.

అనువాదం - కె.వి. రావు

9849929254



... ప్రపంచమంతటా అనంతుని పాలనను వ్యాపింపజేయవలసిందిగా భూమి ఆవాహన చేస్తోంది.

అణువులను రూపాంతరీకరించేందుకు భువిపై నేను విడిచిన పాదముద్రల స్మృతిని, కృతజ్ఞతతో, ఆరాధనా భావంతో, హర్షాతిరేకంతో, సంతోషంగా జ్ఞాపకముంచుకొంటానని విన్నవించుకొంటోంది. నేల, శిలలు, ధూళి, నీరు, గాలి, ఈ విశ్వంలో ఉన్నదంతా నూతన దివ్యచేతనలో పాలుపంచుకొనే సంతోషంలో వికసించటానికి నూతనంగా తిరిగి జన్మించాలని వేడుకొంటోంది.

ది సుప్రీమ్, మోనా సర్కార్, పుట. 52

ప్రకృతి అంటే ఏమిటి?

ప్రకృతి రహస్యాలు - అంతర్గత దైవం

ఒక వ్యక్తి తాను భగవంతుడు వసించే అంతరలోకాలకు నడిపించబడినట్లు అర్థం చేసుకున్నప్పుడు, అతడు పారలౌకికమయిన రహస్యాలనే కాక, ఈ ప్రపంచపు ప్రకృతి రహస్యాలను, ఆమె ఉనికి సత్యాన్ని కూడా చూడగలుగు తాడు. ప్రకృతి ఎలా పనిచేస్తుంది, సృజిస్తుంది. ప్రతి వస్తువుకూ, జీవికీ, మన వ్యక్తిత్వానికి తగిన మార్గాన్ని ఇస్తుంది. చూడగలుగుతాడు. అది సంపూర్ణంగా స్వీయ రీతిలో వికసించడానికి తన ప్రగతికి అవసరమయిన బీజాలను మనలో నాటుతుంది. మన మూలాలలో భగవంతునికి అనుసంధానమై ఉంటుంది.

అందువలననే అన్నింటిలోనూ, జంతువులలో కూడా చరాచర జీవులకూ అన్నింటికీ ప్రాణాన్ని ఇచ్చే ఆ దివ్యకాంతి వెలుగును మనం చూస్తాం.

ఏదైతే ఉత్సాహాన్నీ, ఎదిగే శక్తినీ, సృజించటానికీ, నానాగా అవ్వడానికీ, ఆనందించటానికీ ఒక క్రొత్త దశకు అభివృద్ధిచెంది వికసించడానికి, ఒక కొత్త వెలుగుకు తెరుచుకోవటానికి, ఈ సృష్టిలోనివన్నీ ప్రతి అణువులో దాగిఉన్న దైవాన్ని తిరిగి ఆవిష్కరించడానికి పనిచేస్తున్నదో ఆ వెలువరింతలన్నీ ఆతని సన్నిధితో కంపిస్తుంటాయి, కదలించబడ్తుంటాయి. ఆయన వెలుగుతో, ఆయన ప్రేమలో ఎదుగుతాయి. సృష్టిలో, సమస్త విశ్వంలో తనను తాను అభివ్యక్తం చేసుకుంటూ ఆయన తనను తానర్పించివేసుకొన్నాడు.

ధ్యానంలో ప్రకృతి

ప్రేమ అనేది కేవలం మానవులకే పరిమితం కాదు. మానవ లోకంలో కన్నా ఇతర లోకాలలో అది తక్కువ వైకల్యాన్ని పొందింది. పూలనూ, చెట్లనూ, వృక్షాలనూ చూడండి. సూర్యాస్తమయ వేళ అంతా నిశ్శబ్దమయి పోతుంది. ఒక్క క్షణం కూర్చొని ప్రకృతితో అనుసంధానం కండి. భూమినుండి వృక్షాల వేళ్ళ కిందనుండి పైకి తీస్తున్నట్లుగా వాటి నాడుల ద్వారా ఎత్తైన శాఖలలోకి ప్రయాణించండి. అమితమయిన ప్రేమ, తపనల ఆకాంక్ష, ఆనందం, వెలుగుల కోసం తపన, కోల్పోయిన వెలుగును తిరిగి అభిలషించటం, ఎంతో నిర్మలమయిన, తీవ్రమయిన ఆకాంక్ష మీరు వృక్షాలలో భావించగలిగినప్పుడు

మీ ఉనికి కూడా ఇక్కడ ఇంకా ఆవిష్కృతం కాని శాంతి, వెలుగు, ప్రేమల కోసం ఒక ఆర్ద్రమైన ప్రార్థనలో పైకి పయనిస్తుంది. ఒకసారి మీరీ విశాలమూ, నిర్మలమూ, సత్యమయిన దివ్యప్రేమ సంస్పర్శను పొందాక స్వల్ప సమయమయినా, అల్ప రూపంలో అయినా దానిని అనుభూతి చెంది ఉంటే మనుషుల కామన దానినెంత దిగజార్చిందో మీరు తెలుసుకుంటారు. అది మానవ ప్రకృతో చాలా నీచంగా, క్రూరంగా, స్వార్థంతో, హింసాత్మకంగా, వికృతంగా, లేదా బలహీనమైనదీ, మానసిక ఆవేశంతో కూడుకున్నదీ, స్వల్పభావావేశం, సులభంగా ముక్కలయ్యేదీయైన, పై పై ఉపరితలపు కఠినమైన బెరడుగా మారిపోయింది. ఈ నైచ్యతను, పాశవికతనే గొప్ప అనుకొనే బలహీనతని ప్రేమ అంటారు.

CWM 3:72

ప్రకృతి కార్యాల వెనుక

ఒక వ్యక్తికి ఆంతరిక దృష్టి కలిగి, ఆంతర్యంలో ద్వారాలు తెరుచుకున్నప్పుడు, విషయాల వెనుక ఉన్న సత్యాన్ని దర్శించటం మొదలవుతుంది. ఈ భౌతిక ప్రపంచంలో కూడా మన సామాన్యదృష్టిని చాలా విషయాలు తప్పించుకుపోతాయనేది గ్రహిస్తాం. ఒక సూక్ష్మదర్శిని (మైక్రోస్కోప్) లేదా దూరవీక్షణి (టెలిస్కోప్) లేదా ఆధునిక ఛాయాగ్రహణం ద్వారా తిరిగి సృజించగలిగినదైనా కేవలం ఒక సంకలనం మాత్రమే. ప్రకృతి రహస్యాలను అన్వేషించడంలో తొలి అడుగులు మాత్రమే. ఏ మానవ నిర్మితమయిన యంత్రమూ ప్రకృతి కార్యాల వెనుక ఏమున్నదో అభివర్ణించలేదు. తన సూక్ష్మ కార్యనిర్వహణలో, అది ఎంత సౌందర్యమయమూ, విభిన్నమూ, సూక్ష్మమూ, అద్భుతమూ అయి ఉంటుందంటే ఈ చిన్ని మానవ మేధతో దానిని వర్ణించలేరు.

యంత్రాలతో, తన పరిశోధనలతో ప్రకృతి పనితీరును మెరుగు పరచగలనని మనిషి అనుకుంటాడు. ఈ భౌతిక సామ్రాజ్యంలో తాను సాధించిన నూతన సామర్థ్యాలతో శాస్త్రీయ పద్ధతులలో ప్రకృతి కార్యకలాపాలను భర్తీ చేయగలననుకుంటాడు. తన సూత్రాలతో, అనుభవాలతో, తన పరిశోధనలతో ఏవయితే ప్రకృతి కార్యాలను, సృష్టిని జయించటానికి దారితీస్తాయో వాటి ద్వారా ప్రకృతిని అధిగమించగలనని

నమ్మటానికి సాహసిస్తాడు. ఎంత మూర్ఖత్వం! ఎంత పిచ్చితనం! ఏమి పోలిక!

అతనింకా అనంతత్వాన్ని ఆలింగనం చేసుకొనే ప్రకృతి అంచుల్ని కూడా తాకలేదు. అంతలోనే ప్రకృతిని పరిపాలిస్తున్నానని విర్రవీగుతున్నాడు. అహంకార పూరితమయిన మనిషి గర్వం, అహం, ఉపశమనం లేని దు:ఖపు కబంధ హస్తాలలో ఉన్న జీవుల అర్థం లేని డాంబికాలు వారి మనుగడను భక్షించేవి... అయినప్పటికీ అతను పట్టు విడవడు. నిర్ణయించుకుంటాడు. విజయం సాధించాలనే సంకల్పాన్ని కలిగి ఉంటాడు కానీ అతను చాలా దీర్ఘకాలం తీసుకొనే మార్గాన్ని అనుసరిస్తున్నాడు. అతను గమ్యం చేరడానికి ఎన్నో చుట్టుదారులు చుట్టి రావలసి వస్తుంది.

ప్రకృతి రూపం

చాలా సంవత్సరాలుగా నేను ప్రకృతిని చూసినపుడు, నేనీ వ్యక్తినే చూచాను. చాలా సంవత్సరాలుగా ఆమె నాకు ప్రకృతిగా కనిపించింది. అది ఒక అనుబంధం కాదు. కానీ సోదరి అయే తల్లిలాగా, తల్లి అయే సోదరిలాగా అలా (అక్కడ స్పష్టత లేదు, మాటలకు విలువ లేదు) ఆమె పొడుగ్గా ఉంది. చాలా అందమయిన స్త్రీ, ఆమె చాలా సాదాగా, చాలా చాలా సాదాగా అద్భుతంగా ఉంది. కానీ నాతో ఒక చిన్న పసిపాపలా ఉంది. ఆమె నా చుట్టూ వెనుక తిరగుతూనే ఉంది. 'చూడు నేను నీ బట్టలు వేసుకున్నాను, ఎందుకంటే ఇది నాకు సమ్మతమేనని నీకు చెప్పటానికి' నేను నీ డ్రెస్ వేసుకున్నాను. దాని రంగు చర్మం రంగుకి దగ్గరగా ఉంది. (మదర్ కనిపించే చర్మ భాగాన్ని చూపిస్తారు). అది చర్మంలానే ఉంది. ఆ డ్రెస్ సరిగ్గా అదే రంగులో ఉంది. కాంతివంతంగా కూడా ఉంది. కాంతి వెదజల్లుతున్నట్లుగా ఉంది. చర్మం కూడా కాంతిని వెదజల్లుతుంది. మరి విశేషమేమిటంటే లింగభేదం లేదు. పురుషుడు కాని, స్త్రీ కాని, లింగభేదం లేదు. అది ఇలాంటి ఒక రూపం (మదర్ శూన్యంలో ఒక లావణ్యావంతమయిన ఊహాచిత్రాన్ని గీసారు. మన శరీరాన్ని పోలిన రూపమే కాని లింగభేదం లేదు. రెండు కాళ్ళూ కలిసి ఉన్నాయి. అది చాలా అందంగా ఉంది).

నేను ఎప్పుడూ అడుగుతూ ఉంటాను. అతి మానసశరీరం ఎలా ఉంటుందో అని నాకు చూడాలని ఉంది. అవును నేను చూసాను. నేను నా దేహం ఎలా ఉంటుందో చూసాను. అది బాగుంది (నవ్వు). ఆ శరీరం

చాలా భిన్నంగా ఏమీ లేదు. కానీ చాలా లలితంగా ఉంది. ఎంత అపురూపంగా ఉందంటే సాధారణ మానవులలో ఉండే మొరటు అయిన కదలికలు అక్కడ లేవు. ఆ రెండూ కలిసి ఉండలేవు. ఒకటి ఉంటే మరొకటి అక్కడ ఉండదు. అదే అక్కడ అసలైన సంపూర్ణమయిన విషయం. అది జరుగుతుంది. స్పష్టమవుతుంది. అక్కడ దివ్యానందం తప్ప మరేమీ ఉండదు.

నేనామెను చూస్తున్నాను. ఇంకా ప్రకృతిని చూస్తున్నాను. ఆమె కేశాలు... నాకు తెలియదు. ఆమె కేశాల రంగు మనలా లేదు. అది అన్ని రంగులూ కలిసినట్టుగా ఉంది. నేనెప్పుడూ వేసుకొనేలా ఆమె ఇలానే ముడివేసుకుంది. (శ్రీమాత తన తల వెనక ఉన్న ముడిని చూపిస్తారు. ఎపుడూ, ఆమె ఎపుడూ నేను ముడివేసుకున్నట్టుగానే వేసుకుంటుంది. ఆమె కేశాలు... నాకు తెలియదు. అన్ని రంగులూ కలిగి ఉంది. ఆమెకు పొడవైన ప్రశాంతమయిన ముఖం ఉంది. వయసుకి అతీతంగా, యౌవనంగా కాదు, వయసు మళ్ళినట్లుగా కాదు. నాకు తెలియదు. వయసు లేనట్లుగా ఉంది. ఆ ముఖంలో అసాధారణమయిన శక్తి ఉంది.

అది భౌతికమయిన ద్రవ్య ప్రకృతి. ద్రవ్యమయమయిన భౌతిక ప్రకృతి. ఆమె అన్నది నేను దుస్తులు వేసుకున్నాను. నేను నీ దుస్తులు వేసుకున్నాను. ఎందుకంటే వాటిని నేను స్వీకరించానని చెప్పటానికి. అంటే భౌతిక ప్రకృతి నూతన సృష్టిని తన ఒడిలోకి తీసుకుంది.

*శ్రీమాత, శిష్యునితో సంభాషణ. మే **9, 1970.***

ప్రకృతి ఆనందం

ఉదాహరణకి ఒక సూక్ష్మమయిన ఆనందం ఉంది. అది మధురమూ, గంభీరమూ కూడా. ఒంటరిగా నడుస్తున్నప్పుడు ఒక వ్యక్తికి కలిగే భావన లేదా పరిపూర్ణయిన సామరస్యం ఉన్న సాహచర్యంలో కలిగేది. ఎవరూ అడుగుపెట్టని, మానవ సంచారంతో కలుషితం కాని నిర్జన ప్రదేశంలో, ఎక్కడయితే ప్రకృతి ప్రశాంతంగా, విశాలంగా, నిర్మలంగా ఒక ఆకాంక్షలా, ఒక ప్రార్థనలా పవిత్రంగా ఉంటుందో, పర్వతాల పైన, అరణ్యాలలో స్వచ్ఛమయిన ఏటి ప్రక్క బాటలలో, అనంతమయిన సాగర తీరాలలో ప్రాణశక్తి వ్యక్తిగతమై ఉన్నప్పుడు కొన్ని పరిస్థితులు నెలకొని ఉన్నపుడు

మాత్రమే, ఈ ఆనందపు అనుభూతి కలుగుతుంది. మరొకవైపు ప్రాణశక్తి వ్యక్తికి అతీతంగా విశ్వజనీనమయినపుడు దానిని అనుభూతి చెందే అందరిలోనూ ఒక సంతోషకర ఆనందంగా మారిపోతుంది. దానిని ఆస్వాదించటానికి ప్రత్యేకమయిన భౌతిక పరిస్థితుల అవసరం ఇకపైఉండదు.

నాడీ భూమికకు సంబంధించి వ్యక్తి అన్ని పరిస్థితుల నుండి పూర్తిగా స్వతంత్రుడవుతాడు. వ్యక్తి మోక్షాన్ని పొందుతాడు. నేను అలల స్వరాన్ని విన్నపుడివి నాకెన్నో అద్భుతమయిన విషయాలని చెప్తాయి. అవి నాకు జీవితంలోని ఆనందాన్ని గురించి చెప్పాయి. గమనంలోని పారవశ్యతని గురించి చెప్పాయి. ఓ సాగరమా అనంతంగా సాగే నిత్య నూతనమయిన నీ గానంలో నువ్వు నాకు మళ్ళీ అన్నిటినీ సత్యంగా మార్చే ప్రేమ శక్తిని గురించి చెప్పావు. అజేయమయిన నీ కార్యపు అద్భుతాన్ని ధ్యానిస్తూ ఈ విశ్వాన్ని పరమోన్నత సత్యం వైపు నడిపించే అధిగమించటానికి సాధ్యం కాని ప్రవాహధృతిని అనుభూతి చెందాను. నిన్ను పైకి లేవనెత్తి, నీ ఉపరితలాన్ని పర్వతాలుగా మలిచే శక్తి ఈ ప్రపంచాన్ని తమస్సు నుండి ఉద్ధరించి తనలో దైవం కొరకు ఆకాంక్షను జాగృతం చేస్తుంది.

CWM 2:120

ప్రకృతి శక్తులు


ప్రకృతి శక్తులు గ్రుడ్డివని, హింసాత్మకమని గూడ చెప్పబడింది. కాని అదెంతమాత్రం గాదు! ఆ విధంగా నిర్ణయించే దెవరంటే మనిషి. ప్రకృతితో అతడికున్న పరస్పర సంబంధం ప్రకారం ఆ విధంగా నిర్ణయిస్తాడు, కొంచెం ఆగండి, ఈ ఉదాహరణను తీసుకుందాం - అక్కడ మీ భూమి కంపించితే, పలు ద్వీపాలు మునిగిపోతాయి, మిలియన్ల ప్రజలకు మరణం సంభవిస్తుంది అంటారు : 'ఈ ప్రకృతి వైపరీత్యమని', మానవ దృష్టికోణంలో ఈ ప్రకృతి బీభత్సం అదేమిటో చేసింది. అది మహా విపత్తుపనని, కాని దూకడంలో లేక పరుగు తీయడంలో లేక ఏదో ఒకటో మరొకటో చేస్తుండటంలో, నీకో మంచి గట్టి దెబ్బ తగిలి నల్లని నీలిరంగులో కమిలిపోతుందన్నది యోచించండి - మన కణాలకు అది ఒక భూకంపం. కణాలు పెద్ద సంఖ్యలో నాశనమైనాయి! ఇది నిష్పత్తి సంబంధిత ప్రశ్న. మనకెప్పటికీ ఎంతో చిన్నదయిన మన స్వల్ప చేతనకు, ప్రబలమైనదిగా కన్పిస్తుంది, కాని పృథ్విపైన

ఎక్కడో కొంత సాధారణమైన కముకు దెబ్బ ఎందుకనంటే అది విశ్వంలోనికి సైతం మనం పృథ్విని గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నాం. ఇదేమిటి? ఏమీ లేదు, విశ్వంలో కేవలమొక స్వల్పమైన ఆటవస్తువు. మనం ఈ విశ్వాన్ని గురించి మాట్లాడితే అప్పుడు ప్రపంచంలో అదృశ్యమవ్వడం కేవలం కముకు దెబ్బలు. మరేమి కాదు.

తాను చేసుకోగల్గితే తన చేతనను విశాలం చేసుకోవాలి. తన చేతనను విశాలం చేసుకోవాలనుకున్న ఒక వ్యక్తి నాకు తెలుసు. ఆయన ఒక విధానాన్ని తెలుసుకున్నట్లు చెప్పారు, రాత్రి సమయాన ఆరుబయట వెల్లకిలా పడుకుని నక్షత్రాలను చూసి, వాటితో తనను మమేకం చేసుకోవడానికి ప్రయత్నించి విస్తార ప్రపంచపు లోతులలోనికి వెళ్ళి పరిమాణ స్పృహను, భువి దాని చిన్నవిషయాల వ్యవహార స్పృహను కోల్పోయి ఆకాశంలా విశాలం అయ్యాడు. విశ్వమంత విశాలంగా అనకూడదు ఎందుకంటే విశ్వంలో ఒక చిన్న ముక్కనే మనం చూస్తాం. కాని నక్షత్రాలన్నింటితో గూడిన ఆకాశమవుతాం. కాబట్టి అల్పమయిన మలినాలు అప్పటికి పడిపోతాయి. ఎంతో విశాల పరిమాణంలో విషయాలను అవగాహన చేసుకొంటాడు. ఇదొక మంచి కసరత్తు.

రెండు మంచి కసరత్తులే, వాటిని పోల్చడానికి ప్రయత్నించండి. మీరు చూస్తారు. మీరు వీధిలో నడుస్తున్నారు, అక్కడొక చీమల దండు ఒక గూటినుండి మరొకదానికి వెళ్తున్నది (మీరు క్రిందికి చూడరు, మీరెవరితోనో మాట్లాడుతుంటారు); మీరెంతో అశ్రద్ధతో ఒక అడుగు, మరొక అడుగు వేస్తూ వందల కొలది చీమలను చంపేస్తున్నట్లు ఎరుక గూడా లేకుండా త్రొక్కేస్తారు. మీరే ఒక చీమయితే మీరంటారు : 'ఎంతటి దుష్ట దుర్మార్గ శక్తది - మీరు ఊరక నడుస్తున్నారు. ఎటువంటి ధ్యాసనుంచలేదు. కాని మనల్ని కేవలమొక అల్ప చిన్న చీమలుగా చూచే జీవులున్నాయనుకో అప్పుడు. వారొక అడుగు తర్వాత మరొక అడుగేస్తూ మిలియన్ల కొలది ప్రజలను చంపేస్తారు. వారికా విషయం తెలియను కూడా తెలియదు. వాళ్ళలా నడుచుకొంటూ పోతున్నారు.

CWM 151-52



ఒకప్పుడు దానికి సాధ్యమయిన గరిష్ఠతకు చేరినప్పుడు పరిపూర్ణం అని అంటారెప్పుడూ; కాని అదలాగాదు! ఈ భావానికి సరిగ్గా వ్యతిరేకిస్తూ నేనభ్యంతరం చెబుతున్నాను; ఇదంతా అభివృద్ధిలో కేవలమొక సోపానం అంటే ప్రకృతికున్న పరిమితి శిఖరాగ్రం వరకు వెళ్తుంది, ఇంకేమాత్రం ముందుకెళ్ళలేనప్పుడు కదలలేనప్పుడు మొత్తాన్ని నాశనం జేసి తిరిగి మొదలెడుతుంది. ఇది పరిపూర్ణతని పిలువదగింది కాదు, ఎందుకంటే పరిపూర్ణత అంటే నాశనం చేయబడనిది. ఆమేది ఆరంభించిందో ప్రకృతి దానినేమీ చేయలేనప్పుడు పరిపూర్ణత వస్తుంది. తాను చేయాలనుకున్నది అది కాదని లేక అది చాలదని నమ్ముతూ ఆమె ఆరంభించిన దానిని వరుసగా నాశనం చేయకుండా పోయిన ఉదాహరణ ఇంతవరకూ లేదు. తన సృష్టిలో ఆమె పరిపూర్ణతను పొందిందని అందుచేత చెప్పలేము. ఆమె చేసిన దానిని నాశనం చేయనవసరం కలగనప్పుడు మాత్రమే అది అత్యాధిక్యత అవుతుంది.

ప్రకృతి విధానాలు

"ఉద్దేశపూర్వకంగా" అన్న దానర్థం మనుషులనుకొనేది కాదు. కాని ఖచ్చితంగా తాను దేనివైపు వెళ్తున్నాడో ఆ ఉద్దేశం, గమ్యం అభివ్యక్తి, అంతా కేవలం చేతన పరిమాణం మీద ఆధారపడుతుంది. మనిషికిది గందరగోళంగా కన్పించవచ్చు. ఎందుకంటే అతడు కేవలం వివరాలు మాత్రమే చూడగలడు, అది వృథా కాలక్షేపంగా కన్పిస్తుంది. కాని అతడికి కాలమంటే వ్యక్తి పరిమితకాలం. పరిమితుల్లేని కాలం ప్రకృతి ముందున్నది ఆమె అనంతత్వం. ఎవరికయితే వస్తువులను చేయడం వృథాజేయడం కూడా ఎటువంటిదో దానిలో ఆమెకు తేడా ఏమి కనిపించదు. ఆమెకు పెద్ద డెకిసా వంటిది ఉన్నది. వస్తువులను అందులో వేసి మిశ్రమం తయారుచేస్తుంది. ఎందుకంటే అవే వస్తువులను వెనుకకు తీసుకుని మరొక మిశ్రమం జేయడమామెకు తెలుసు. అదలా ఉంటుంది, ఏది పోగొట్టబడదు, ఎల్లప్పుడు తిరిగి అది ఉపయోగంలో కొస్తుంది. రూపాలు విచ్ఛిన్నమవుతాయి, ద్రవ్యం వెనుకకు తీసుకోబడుతుంది. ఆ విధంగా నిరంతరం జరుగుతుంటుంది. తయారు చేయడం, ధ్వంసం చేయడం ఒక నిరంతర ప్రక్రియ. లోపలిది బయటకు బయటది లోపలకు జరుగుతుంటాయి. అది ఆమెకు ఆనందం కలిగిస్తే వందల వేల సార్లలా ప్రయత్నించడంలో అపకారమేముంటుంది. ఎందుకంటే అక్కడ వృథా అయేదేమీ లేదు, ఆమె పని తప్ప. కాని ఆమె పనే సంతోషమామెకు. పని లేకుండా పోతే, ఆమె లేకుండా పోతుంది గదా!

CWM 5:342-43

శక్తులు, సత్వాలు

ఉదాహరణకు వీస్తున్న గాలిని తీసుకో! ఇప్పుడు శాస్త్రవేత్తలేం చెప్తారో విందాం! ఇవి ప్రకృతి క్రియా శక్తుల అభివ్యక్తులు ఫలానా, ఫలానా సంఘటనల ఫలితమిది అంటారు. వారు వేడి-చల్లదనం, అధికం, అల్పం వగైరా, అంటూ "గాలి వీచడానికవి కారణం వాతావరణంలో ఉత్పత్తి అయిన గాలి ప్రవాహాలు ఇవి" అని చెప్తారు. కాని ఇదిగాదు. వాటి వెనుక కొన్ని జీవులున్నవి, కాకపోతే అవి మన దృష్టికందనంత చాలా పెద్దరూపం కలవి. ఇదెలా ఉంటుందంటే మన రూపాన్ని వర్ణింపమని చీమనడిగినట్లుంటుంది. అది చేయలేదు, చేయగలదా? మహా అయితే చిన్న కొసను చూస్తుంది. మనం పాదం మీద

నడుస్తుంది. అదే దానికొక గొప్ప ప్రయాణం, మనిషి ఆకృతెలా ఉంటుందో తెలుసుకో లేదది. దాదాపు అదే విధంగా ఉంటుందిది. గాలి, వర్షం, భూకంపనల ఇత్యాదులు అనబడేవి ఆ శక్తులివి, అభివ్యక్తులవి నాకిష్టమైతే సంజ్ఞలవి కొన్ని భయం కల్గించేంత పెద్ద జీవుల కదలికలు. వాటి పాదాల చివర్లనుకూడా మనం చూడలేం. వాటి పరిమాణాన్ని నిర్ధారింపలేనంతగా ఉండే శక్తులివి.

CWM 5:383

కాని మేఘాలలో, వాయువులో అల్ప జీవులుంటాయని తెలుసా! ఈ జీవులు ప్రాణిక రంగానికి చెందినవి; అవన్నీ దుర్మార్గమయినవి గావు, తరచుగా ఎంతో కొంటెవి. అత్యధిక సమయమవి ప్రకృతి అతి విస్తార అమిత సాధారణమైన ప్రకృతి ధర్మాలకు విధేయమై ఉంటాయి. కాని వీటిలో కొన్ని జీవులు పాక్షికంగా స్వతంత్రమై స్థానికంగా వర్షం ఇత్యాదివి తెస్తాయి. బహుశా (ఈ చిన్ని జీవులకు ప్రార్థనలు ఇష్టమని చెప్పుకున్నాం), బహుశా 'నిన్నభ్యర్థిస్తున్నారు, కొంత దయగా ఉండు, రేపు మేమేదో ప్రారంభిస్తున్నాం. అల్లరి చేయొద్దు, నీవలా చేయాలనుకుంటే వర్షాన్ని పంపడానికి సాయంకాలం వరకు నిరీక్షించు, వచ్చి మా చిన్న కార్యక్రమాన్ని అస్తవ్యస్తం చేయొద్దు' అని మనం వాటికి చెప్తే బహుశా దీనికి కొంత ఫలితముంటుంది. వర్షం లేనపుడు మేమేదో ప్రార్థిస్తే వర్షం వచ్చినట్లు ప్రజలు మనకు చెప్పడం గుర్తుందా, వర్షాన్నెవరు తెస్తారు? దానికోసం ఒకరోజు వర్షాన్ని పిలుస్తూ ప్రయత్నించిన మంచి సమయం ఒకటుంది. వర్షాన్ని పిలుస్తే వర్షమొచ్చిందా? తర్వాత నిజంగా వర్షమొచ్చింది. అదిగో, ఆ విధంగా జరుగుతుందది. ఇది ప్రాణిక రంగానిది.

CWM 6:201

ప్రకృతి ముందుగా చూస్తుంది

ప్రకృతి తగినంత భవిష్యత్తును చూడగలదు, ప్రతి ఒక శీతోష్ణస్థితికి తగినట్లు దానికి సరయిన వస్తువుని ప్రకృతి తయారుచేస్తుంది. మనిషి మంచి కోసం ప్రకృతి దీన్ని తయారుజేసిందని, మనిషిని కేంద్రంగా చేసి చెప్పగూడదు. ఎందుకంటే దీనినంతా పృథ్విపైన మనిషి కన్పించడానికెంతో ముందే ప్రకృతి కనిపెట్టింది. దేశ శీతోష్ణ పరిస్థితులకు అది ఉత్పత్తి చేసే దానికి అభివృద్ధి

అయిన ఒక విధమైన సామరస్యత, పశువుల ఆకారం పరిమాణాలకి, అవి జీవించే దేశ వైశాల్యతకు మధ్య సామరస్యత ఉన్నదని మనకు తెలుసు. అలాగే ఒక దేశ శీతోష్ణస్థితులకు, ఆ దేశంలో ఉత్పత్తయ్యే వాటికి మధ్య ఒక విధమైన సమరసం అభివృద్ధి అవుతుంది. ఎందుకంటే ఆఫ్రికాలోని ఏనుగులకంటే భారతదేశంలో ఏనుగులు చాలా చిన్నవి. ఆఫ్రికాలో స్థలం అపారం, అందుచేత జంతువులు పెద్దవిగా ఉంటాయి. అది సృష్టిలో ప్రతిష్ఠితమైన ఒక విధమైన సామరస్యత. దేశాలు చిన్నవి అవుతూ జంతువులు జీవించే ప్రదేశాలు మరీ చిన్నవవుతూన్న కొద్దీ స్వేచ్ఛగా తిరిగే స్థలమూ జంతువుల పరిమాణానికి మధ్య సరియైన సంబంధం లేనపుడు పూర్తిగా అదృశ్యమైపోయేంత వరకు జంతువు చిన్నదైపోతూ ఉంటుంది. మీరెక్కువ గృహాలు నిర్మించిన కొద్దీ అధికంగా జంతుజాతులు చిన్నవిగా ఎదుగుతాయి. అలా అయినప్పుడు మనం నియమాలను ఎలా తయారుచేయగలం? అక్కడెంతో కాలం ఎటువంటి ఎలుగుబంట్లు, ఎటువంటి తోడేళ్ళు ఉండవు. సహజంగా మొదట సింహాలు, పులులు లేకుండాపోతాయి, కాని ఇందులో మనుషులేదో కొంత పనిజేశారు - భయం వారిని మరింత విధ్వంసకారులుగా జేస్తుంది. కాని మానవ సందోహాలెంత ఎక్కువయితే అంత తక్కువ ఖాళీ స్థలాలుంటాయి.

CWM 7:53-54

ప్రకృతి కెరటాలు

ప్రకృతిలో పరిస్థితులు చివరకు బాధాకరంగా ముగుస్తాయని సాధారణంగా విశ్వసిస్తుంటారు. తమ జీవితంలో అద్భుత విజయాలను ఆనందించిన తరువాత చివరకు దయనీయస్థితిలో గడిపిన వారి కథలు ప్రతి ఒక్కరికీ తెలుసు. వారికి అద్భుత సామర్థ్యాలు ఉన్నప్పటికీ తుదకు వాటిని పోగొట్టుకున్నారు. అద్భుత నాగరికతకు నమూనాగా ఎక్కువ కాలం కొనసాగిన నాగరికతలు కూడా అదృశ్యమైపోయాయి. అది ఎలా ఉండేదో కూడా గుర్తించుకోలేని రీతిలో అత్యంత దయనీయంగా దేశాలు మారిపోయాయి. భూమి కథ, విజయాలు తరువాత అపజయాల గాథగా కన్పిస్తుంది. అపజయాల తరువాత విజయాలుగా కాదు. వాస్తవానికి, విశ్వం, దైవిక

విషయాల ప్రశ్న వచ్చినపుడు సత్యత ఏ విధంగా తనను తాను వ్యక్తీకరించు కుంటుందో తెలుసుకునే విషయాల పట్ల విశ్వదృష్టి దైవిక అవగాహన అవసరం. పరిస్థితులు అద్భుతంగా ప్రారంభమయినా చెడుగా అంతమవుతాయని సాధారణ నిరాశావాదం అంటుంది. అది బలహీనత, కపటం, హీనత్వం, దుర్మార్గం. అది ఎప్పుడూ ఆధిపత్యం చూపుతున్నట్లు కనిపిస్తుంది. అందువల్లనే ప్రపంచాన్ని తమ వ్యక్తిగత కోణంలో చూసే వారు ప్రపంచం మంచిది కాదని, దానితో పని ముగించుకొని సాధ్యమైనంత త్వరగా బయటపడాలని చెబుతూ ఉంటారు. బోధకులు కూడా ఇదే బోధించారు. అయితే, వారి దృష్టికోణం చాలా సంకుచితమని, వారి మానవ వ్యక్తిత్వ కోణంలోనే ఉందని నిరూపితమవుతోంది. వాస్తవానికి ప్రకృతిలోని కదలికలు అలల వలే ఉంటాయి. అవి ముందుకుపోతాయి. వెనక్కు తగ్గుతాయి. ముందుకు, వెనక్కు చలిస్తుంటాయి.

విశ్వజీవనంలో, భౌగోళిక జీవనంలో కూడా ఉపసంహరణల ద్వారా అవి తెగిపోయినప్పటికీ అది పురోగమన అభివృద్ధియే. అయితే, ముందుకు సాగే క్రమంలో వెనుకకు జరిగే విధంగానే ఈ ఉపసంహరణలు దృశ్యమానమే. నీవు వెనకకు తగ్గినట్లు కన్పించినప్పటికీ మరింత ముందుకు సాగే క్రమమే అది.

CWM 4:22-23.

ప్రకృతితో సమాచారమిచ్చి పుచ్చుకొనుట

ప్రకృతితో సమాచార సంబంధం పెట్టుకోగలిగితే, జీవితంలోని కొన్ని రహస్యాలను నేర్చుకోగలం. అవి చాలా ప్రయోజనకరమైనవి. ముందుగానే తెలుసుకోవడమే కాదు, అనారోగ్యాన్ని కూడా నియంత్రించవచ్చు లేదా ప్రకృతిలోని ప్రళయాలను, విధ్వంసాలను నివారించవచ్చు. చాలా ప్రయోజనాలు ఉన్నాయని గమనించవచ్చు.

సమస్త సృష్టిపై అధ్యక్షత వహించిన సామరస్యతానందాన్ని కనుగొనటం దాని చేతనతో కంపించడం. ఇది ప్రయోజనకరమైన అన్వేషణే. అదొక జీవితకాల కృషి. ఈ చైతన్యాన్ని కనుగొనాలి. సూక్ష్మ ప్రపంచంతో సమాచార సంబంధం పెట్టుకొన్న ఆనందాన్ని అనుభవించాలి. ఒక విధమైన సూక్ష్మ

వినిమయం ద్వారా సంభాషించుట, తనను తాను వ్యక్తీకరించుకొనుట నిశ్శబ్దంలో ఉంటుంది. అది పూర్తిగా విభిన్నమైన భాష.

దానిని మనం మాట్లాడినట్లు పదాలలోకి అనువదించలేము. అయితే అది ఒక సంక్షిప్త నిర్దిష్టమైన వ్యక్తీకరణ, భాషకంటే మరింత ఎక్కువగా అర్థమయ్యేది...

ప్రకృతి సృష్టి శక్తిలోని ముఖ్యమైన భౌతికమయ భాగం. అది సృష్టికి సంబంధించినది. ప్రత్యేకించి భౌతిక ప్రపంచంలోని భూమి గురించి మనకు తెలుసు.

CWM 7:160-61 *శ్రీమాత*

ప్రకృతికి సమర్పించుకొనుట

ప్రకృతికి పూర్తిగా ఎలా సమర్పించుకొనాలో తెలుసుకుంటే, ఆమె పనిని అడ్డగించకపోతే ఎవరికీ అనారోగ్యం ఉండదు. ప్రకృతికి ఆమె మార్గాలు ఆమెకు ఉంటాయి. భయం లేదా కృంగిపోవుట ద్వారా జోక్యం చేసుకోకుండా ఉంటే ఆమె అద్భుతమైన రీతిలో వేగవంతంగా నిన్ను బాగుచేస్తుంది. ఆమె స్పందనలో ఎలా నడవాలో మనకు తెలియాలి. అప్పుడు ప్రమాదాల పట్ల ఎలా జాగ్రత్త వహించాలో ఆమె నిర్దేశిస్తుంది.

ప్రస్తుతంలో తాను ఎలా ప్రవాహంలో ప్రవహించాలో తెలుసుకోవాలి - ఆ అలలు నిన్ను తుది గమ్య స్థానానికి సులభంగా తీసుకుపోతాయి... సమర్పించుకొనుట, తనను ఆమె చేతులలోనికి అర్పించుకొనుట, అలలపై తీసుకువెళ్ళుట... అప్పుడు ఇబ్బందులు, ప్రమాదాలు పూర్తిగా అదృశ్యమై పోతాయి. తనను తాను సమర్పించుకొనుట... పూర్తిగా తెరచుకొనుట... తేలియాడుట.

ఈ స్థితిలో, (సైగ) ఈ విధంగా, ఆకాశాన్ని చూచుట, వెలుగును జూచుట నీటిలోని చీకటిని కాకుండా, ఆమె చేతులలో తనను తాను సమర్పించు కొనుట, మార్గదర్శకత్వం...

మనము ఇలా చేసినపుడు మనను తాకకలిగే ఏ బాధ ఉండదు.

పరమాణువు లోతుల్లో

ఈ పరమాణువుల కేంద్రకపు లోతుల్లో ఒక దివ్యేను రగిలించాను. చిన్నపాటి వణుకుతో, తెలిసీతెలియని ప్రకంపనతో, యాంత్రికశక్తుల వలయంలో చిక్కుకున్న, సనాతన తమస్సులో కూరుకున్న అచేతన రాశి ఉలిక్కిపడి, మేలుకుంది. ఏమీ లేని చోట అది విశ్వాన్ని వెల్లడి చేసింది. జడపదార్థపు అవిజ్ఞ సీమలలో నిస్ప్రాణమై, నిస్వనమై పడి ఉన్న తరుణంలో, జీవరహిత గాఢ సుషుప్తిలో జోగుతున్న వేళ, పరమేచ్ఛ నుండి ఒక అద్భుత ప్రకంపన పెల్లుబికింది. పదార్థం కంపించింది, ఆనంద పారవశ్యంలో జాగృతమయింది.

ది సుప్రీమ్, మోనా సర్కార్

ఈ అణువులలోని పరమాణువులు ప్రచండ వేగంతో నడయాడుతూ, నాట్యం చేస్తూ ఆమె ఒక మూలకాన్ని కూర్చుతున్నట్లే, అవే చలనాలలో మరో విన్యాసాన్ని తెస్తూ మరో రూపానికి ఎలా ప్రాణం పోస్తున్నాయో కదా! ఈ కేంద్రకం పదే పదే విభజన చెందుతూ ఎలా నవ్య సృష్టి చేస్తోందో కదా? సృష్టిలోని ప్రతీ అంశం దాని స్వభావరీత్యా చరిస్తూ, దాని సొంత లయను, స్వచ్ఛంద గతిని అనుసరిస్తూ, దాని ప్రత్యేక లక్షణాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది కదా! ఈ పరమాణువులు వాటిలో అవి ఎంత అద్భుతంగా సంభాషించుకుంటున్నాయో! మిరుమిట్లు గొలిపే వేగంతో కదులుతున్నా ఘర్షణలేని గమనం వాటిది! రివ్వురివ్వున దిశదిశలా దూసుకుపోతున్నా రాపిడి లేని చలనమిది! అంతా విశ్వం అంతా కడు సామరస్యంగా ఒక నిర్దిష్టమైన క్రమం ప్రకారం గమిస్తోంది.

బ్లెస్సింగ్స్ ఆఫ్ ది గ్రేస్, పుట. 81-82

ఓ మహోదధీ!

ఓ నీలి నిషాద మహోదధీ,
పర్జన్యుడు నీ పిలుపును తెలుపుతున్నాడు.
ఉవ్వెత్తున పడి లేచే
సముత్తుంగ తరంగాలు, ఎత్తైన జలనగాల

నడుమ నీటి అగాధాలు.
ఓ బుల్లి తెప్ప అలలపై అల్లలాడుతోంది.
"ఎందుకా భయం?"
నీ గర్జన వినిపిస్తోంది. "అంబరాన్ని చుంబించే
అలల విలయ విహారం
చూసే నీ కన్నులలో ఎందుకు ఆ కలవరం?
ఒక పేరు లేని తెప్ప
తరంగాల నెదిరించి, తేలుతోంది చూడు.
మరణం వస్తుందనా?
మరుజన్మలు లేవా వేలకి వేలు?
నా ప్రళయ గర్జనను ఎదుర్కో.
తీరుబాటుగా తీరంపై పిరికివాడిలా సంచరించకు.
అపాయంలోని ఆనందాన్ని, ప్రమాదంలోని ప్రహ్లాదాన్ని,
దిగిరా, తెలుసుకో!"
ఓ మహార్ణవమా!
నీకన్నా నేనున్నతుడను,
నీ అలలను అతిక్రమిస్తాను, నీ శిఖరాలను ఆరోహిస్తాను.
నీలినింగిలో తారట్లాట వృథా ప్రయాస,
వట్టి మిష.
జగతిని మోసే పాతాళానికి చొచ్చుకుపోతాను,
నిజాన్ని తెలుసుకుంటాను.
నేలపై నిర్లక్ష్యంగా
తారాడితే, మన ఆత్మోన్నతి కోసం పరమాత్మ వేసిన బాట
చేజారిపోతుంది.
అకళంకమైన దివ్యత్వం కావాలి మన చరమ లక్ష్యం.
ఆయన ఆనతి మీదట
అపాయం, అవాంతరం మన కోసం వేచి ఉన్నాయి.
ఓపలేని బాధ, తీర్చరాని వేసట,
ఆయన సంకల్పాలు, మన కాళ్ళకి సంకెళ్ళు.
పర్జన్యపు గర్జన, ఎడతెగని వడగళ్ళ వాన,

ఆయన దీవెన.
మానవుడు ఎదగాలని, అంతరాత్మ విరియాలని.
వెక్కిరించు విధిని, వక్కాణించి, జయించి,
నొప్పిని ఒప్పించి, అపజయాన్ని అధిగమించి
ఇలపై వేలుపులా నిలవాలని, వెలగాలని.
ఓ ప్రళయ మహార్ణవమా!
నీ కల్లోలిత కెరటాలే కైవల్య పథం కానీ.
అరివీర సింగమా!
నా సిగపట్లకి నీ సత్తా కైవసం కానీ.
లేకుంటే,
అగాధమైన నీ లవణజలాంధకారంలో
కనుమరుగౌతాను.
కొండవంటి నీ జలభారాన్ని
మొండిగా భరిస్తాను.
వస్తున్నా సముద్రుడా!
నా బృహదాత్మతో నిన్ను కొలవాలని, నీలో కలవాలని.

CWSA 2:207-08

కనులకి ఇంపైన దృశ్యం

సముద్రంలో అలలని చూస్తుంటాము. కొన్ని సార్లు ప్రశాంతంగా ఉంటాయి. కొన్నిసార్లు ఉవ్వెత్తున ఎగసి పడుతుంటాయి. వాటిలో నిరంతరం చలనం ఉంటుంది. అనవరతమైన మార్పు ఉంటుంది. ఊహాతీతమైన ఆకారాల్లో మబ్బులు రూపుదేలుతుంటాయి. పచ్చనిబయళ్ళపై వీచికలు విహారం చేస్తుంటాయి. సృష్టిలో మరెక్కడా కనిపించనంత క్రమబద్ధతతో, క్రమశిక్షణతో వర్షం కుండపోతగా కురుస్తుంటుంది. కొన్నిసార్లు సమీరాలు సస్యభూముల మీద రాజసంగా సాగిపోతుంటాయి. ఇవన్నీ అత్యద్భుతమైన దృశ్యాలు, ఎవరో సూత్రధారి నడిపిస్తున్నట్టు తీరుగా సాగే గతులు.

ఒక ధూళి రేణువులో

అండపిండ బ్రహ్మాండంలోని ప్రక్రియలన్నిటినీ ఒక చిన్న ధూళిరేణువులో చూడగలుగుతున్నాను. సూక్ష్మాండంలోనే మొత్తం బ్రహ్మాండం అంతా ఒదిగి

ఉంది. కోటానుకోట్ల విస్ఫులింగాల ప్రభ, సమస్త విశ్వ వైభవం, సౌందర్యం అంతా ఒక్క రవికిరణంలో ప్రతిబింబిస్తాయి.

అణువులో, పరమాణువులో, నీటిబొట్టులోనూ అంతే... వాటి ఆలోచనలని, లక్షణాలని మాత్రమే కాక జీవజాతుల చేతనలోని లోజ్ఞానాన్ని కూడా చూడగలుగుతున్నాను. వాటి వికాస క్రమ మూలాన్ని, వాటి అస్తిత్వ పరమార్థాన్ని, జగతి హృదయంలో దాగిన దైవాన్ని, అన్నిటా నిక్షిప్తమైన పరమానందాన్ని, ఉనికి, అస్తిత్వాన్ని తెలుసుకోవాలన్న ఉత్సాహాన్ని, స్ఫూర్తిని తెలుసుకున్నాను.

అన్నీ తెలుసు అనుకుంటాడు గాని మనిషి ఇంకా అజ్ఞానే, బాహ్య వ్యవహారాలలో సామర్థ్యం కోసం ప్రాకులాడే మనిషి వీటన్నిటినీ ఎప్పటికీ తెలుసుకోలేడు. ప్రకృతికి స్వామి కావాలని, విశాల విశ్వానికి యజమాని కావాలని అతడు కనే కలలకి ఇది పూర్తిగా అతీతం.

పోరాడుతున్నావు అంటే యుద్ధం జరుగుతోంది అన్నమాట. యుద్ధాలలో చిన్నవి పెద్దవి ఉంటాయి. భూమి మీద మనుషుల మధ్య జరిగే ఈ పోరాటాలని పైనుండి ఏ దివ్యులో చూస్తున్నారు అనుకుందాము. వారి దృష్టికి మనుషులు చీమల్లా కనిపిస్తారు. చీమల మధ్య కీచులాటలు చూస్తున్నప్పుడు అవి చాలా సహజంగా కనిపిస్తాయి! వాటిని ఆసక్తిగా చోద్యం చూస్తున్నట్టు తిలకిస్తూ, నవ్వుకోవచ్చు - "అదుగో చూడు! ఈ చీమలు మళ్ళీ కొట్టుకుంటున్నాయి!" విశ్వాన్ని పాలించే దివ్యశక్తుల దృష్టిలో భూమి మీద మనుషుల పోరాటాలు చీమల మధ్య కలహాలలాంటివి. అంతకు మించి మరేమీ లేదు. మానవ చైతన్య ప్రమాణాలని ఉపయోగించి బాహ్యసంఘటనలని అంచనా వెయ్యకూడదు... మనిషి దృష్టిలో ప్రకృతి ఒక భీకరశక్తి. తన ప్రచండ శక్తులతో ఆమె విలయ తాండవం చేస్తుంది. మనకు తెలిసింది కేవలం ఈ భూమి మీద జరిగే పరిమాణాలకి పరిమితం! కాని ఒక విధమైన లోజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా, సమస్త విశ్వంలో జరిగే పరిమాణాలన్నీ తెలుసుకోవచ్చు! మానవ చేతనతో పోలిస్తే ఇవన్నీ మహోగ్రమైన, అగణనీయమైన శక్తుల లాస్యాలు, సంఘర్షణలూను! మానవ కాల వ్యవధితో పోలిస్తే ఇవన్నీ శాశ్వతంగా తోచే విషయాలు. వాటి వ్యవధి బృహత్తరమైనది, వాటి వ్యాప్తి బృహత్తరమైనది. మానవ చేతనకి అవన్నీ అగ్రాహ్యమైన విషయాలనే చెప్పుకోవాలి. చీమల

ప్రపంచం మనకి ఎలా కనిపిస్తుందో, ఆ శక్తులకి మానవ ప్రమాణాలు, పరిమాణాలు అలాగే (లేదా అంతకన్నా హీనంగా) కనిపిస్తాయి. ఆ రెండూ ఒక్కలాగే కనిపిస్తాయి.

CWM 5:266 శ్రీమాత

వర్షం

చాలాకాలం క్రిందట నా జీవితంలో ఒక సంఘటన జరిగింది. అది ఇప్పటికీ నాకు బాగా గుర్తుంది. అదేదో కొన్నిరోజుల క్రితం జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. నాకు బాగా జ్వరం వచ్చింది, చాలా అశాంతిగా ఉన్నాను. అందుకని తాజా గాలిని ఆస్వాదించడం కోసం ఇంట్లోనుంచి బయటకు వచ్చి పొలాల్లోకి వెళ్ళాను. అకస్మాత్తుగా వర్షం పడటం ప్రారంభం అయ్యింది. నేనేమో పచ్చటి పొలాల మధ్యలో ఉన్నాను. పైన పెద్ద ఆకాశం చుట్టూతా ఏమీ లేదు. ఒంటరిగా ఉన్నాను. పైగా కుంభవృష్టి. ఏ బాధలు లేని పసిపాపలా ఉల్లాసంగా నాలో నేను ఆనందిస్తున్నాను. నేను పూర్తిగా తడిసి, నా శరీరం తడిసి ముద్దైపోయింది. నాలో ఉన్న లోపాలను, అన్ని బాధలను వర్షం నీరు కడిగివేసి వాటిలో ఉన్న బలం శక్తితో నన్ను నింపుతుందేమోనని అలాగే ఉండిపోయాను. ఒక రకమైన శాంతి తీయదనం నాలోకి ప్రవేశించడం నేను అప్పటికే అనుభూతి చెందాను. తెలియని ఆనందంతో నా శరీరం భౌతికంగా కంపిస్తోంది. నా జ్వరం, బాధలు అన్నీ పోయాయి. నాకు సాధారణ అనుభూతే కాక చాలా బలం పుంజుకొన్నట్లు అనిపించింది. ఒక అర్థగంటలో వర్షం ఏమి చేయగలదో నాకు అర్థమయింది. నా వరకు అది ఒక స్వచ్ఛమైన అనుభవం. ప్రకృతి ఏదైతే మనకి ఇస్తుందో మనిషి తన మనసు జోక్యం లేకుండా దాని ప్రయోజనాలను పొందవచ్చు. ఒక తెలివిగల, సాధారణ జీవితము గడపడానికి మనసు జోక్యం లేకుండా ఉంటే అధిక శ్రమను, చాలా ఆందోళనలను తప్పించుకోగలుగుతాడు. ఏది చేయాలన్నా అతనికి భయం, అతని మానసిక నిర్మాణాలను భంగించడానికి భయపడతాడు, అతని అలవాట్లముందు, అతని గతం ముందు వెనక్కి తగ్గుతాడు. ఒకవేళ అతను భయపడకుండా ఉంటే, ఈరకమైన భయం అతనికిక లేకపోతే - అతని ఉనికినే పాడుచేసే భయం - లేకపోతే అతను ఒక గొప్ప దయగల జీవితం, జీవించగలుగుతాడు. కానీ, అతనికి ఏమి కొరతో అది అంతా... అతని దయనీయమైన పరిస్థితి గురించి మాట్లాడకపోవడమే మంచిది.

ఈ భూమిని ఆశీర్వదించి, శుద్ధిచేయడానికి భగవంతుడు దయ అనే దాన్ని వర్షంగా పంపిస్తాడు. ఇదే ప్రకృతికి, జంతువులకి జీవం పోస్తుంది. దానికి శుద్ధి చేసే అసాధారణ శక్తి ఉంది. వర్షం కిందికి దిగినపుడు ప్రకృతికి జీవంపోస్తుంది. జీవితాన్ని ఆనందంతో నింపుతుంది. మనకి చాలా మార్గాల్లో సహాయం చేస్తుంది. వర్షం వచ్చిన వెంటనే మనల్ని నాశనం చేయడానికి ఎల్లప్పుడు ఉండే హానికరమైన శక్తులను అలాగే ఏదయితే ప్రతికూల నిర్మాణాల వాతావరణాన్ని మనం గాలిలోకి వదిలేస్తున్నామో వాటినన్నిటిని శుద్ధి పరుస్తుంది.

వాతావరణంలో కొన్ని శత్రుశక్తులు కూడా జీవిస్తుంటాయి. వాటికి నీరంటే చాలా భయం. వర్షం పడగానే అవి పారిపోతాయి, అలా చేయలేకపోతే అవి కరిగిపోతాయి. అందువల్లనే వర్షం కురిసాక వాతావరణంలో ఏదో ఒక రకమైన శాంతి స్థాపించబడుతుంది. వర్షం అనేది ఎవరయితే పరిశుద్ధంగా ఉండాలని కోరుకుంటారో, వారి కోరకే! నీలో ఉన్న అన్ని లోపాలను, తప్పులను నీ మలినాలను శుభ్రపరుస్తుంది. వాతావరణాన్ని, ఈ భూమిని, భూమి మీద నివసించే మనుషులను అందరిని శుద్ధి చేసే శక్తి వర్షానికి ఉంది. కొంచెం కూడా భయం లేకుండా, జలుబు వస్తుందేమో అని భయపడకుండా, అనారోగ్యం పాలవుతామేమో అని అనుకోకుండా తనని తాను, తెరచి ఉంచుకోవాలి. మనపైన ఉన్న ఈ విశాలమైన ఆకాశానికి మనల్ని మనం తెరచి ఉంచుకొని, వర్షం మనల్ని శుద్ధి చేయనివ్వాలి. అప్పుడు స్పష్టమైన ఫలితం ఉంటుంది.

*బ్లెస్సింగ్స్ ఆఫ్ ది గ్రేస్, పుట. **53-54***

మూలకాలు

(ప్రత్యేకమైన సందర్భంలో వర్షాన్ని ఆపడానికి ఫ్రెంచ్‌లో శ్రీమాతచే అనుగ్రహించబడిన ప్రార్థన)

సూర్యునికై ప్రార్థన

ఓ సూర్యుడా! మా స్నేహితుడా,
మబ్బులని చెదరగొట్టు
వర్షాన్ని గ్రహించు

నీ కిరణాలు మేము కోరుతున్నాము,
నీ జ్యోతి మాకు కావాలి
ఓ సూర్యుడా, మా మిత్రుడా.

వర్షం కోసం ప్రార్థన :

వర్షం, వర్షం, వర్షం, మాకు వర్షం కావాలి
వర్షం, వర్షం, వర్షం మేము వర్షం కోసం అడుగుతాము.
వర్షం, వర్షం, వర్షం, మాకు వర్షం అవసరం.
వర్షం, వర్షం, వర్షం మేము వర్షం కోసం ప్రార్థిస్తాము.

CWM 15:220

ఉల్క

శ్రీమాతా! ఉల్కని చూస్తే అదేమైనా విశిష్టతను తెలియజేస్తుందా? లేక అది ఏమన్నా మూఢనమ్మకమా?

ఈ ప్రపంచంలో ప్రత్యేకత లేకుండా ఏ విషయమూ లేదు, జీవితంలో ప్రతి పరిస్థితికి ప్రాముఖ్యత లేకుండా లేదు. అవసరమైనది ఏమిటంటే దానిని కనుగొనటానికి తన అస్తిత్వంలోనికి వెళ్ళగలిగినంత లోతుగా వెళ్ళాలి. సాధారణ వివరణల కోసం అయితే ఎక్కువగా అవి మూఢనమ్మకాలే.

17, జనవరి 1951

ఉల్క పతన మార్గము

శ్రీమాత, ఉల్కని చూసి ఆ క్షణంలో దేనికోసమైన ఆకాంక్షిస్తే, ఆ ఆకాంక్ష సంవత్సరం లోపల నెరవేరుతుందని చెప్తారు. అది నిజమేనా? దానర్థం ఏమిటో నీకు తెలుసా? ఆ సమయంలో ఆ నక్షత్రం కనిపించినప్పుడు, ఆకాంక్షను సూత్రీకరించాలి. అది ఎక్కువ కాలం నిలవదు. సూత్రీకరించుకోవడం అంటే, దాని అర్థం అదెప్పుడూ నీచేతన ముందు భాగంలో రూపొంది ఉన్నదని అర్థం. సాధారణ విషయాలకు ఇది వర్తించదు. ఆ విషయాలతో దీనికి సంబంధం లేదు. అది ఆధ్యాత్మిక ఆకాంక్షకి సంబంధించినది. కానీ విషయం ఏమిటంటే నువ్వు కనుక ఆ క్షణంలో నీ ఆధ్యాత్మిక ఆకాంక్షను ఉచ్ఛరించగలిగితే, నీ చేతనలో ముందు భాగంలో అది వున్నట్లు అర్థం. నీ చేతన మీద అది ఆధిపత్యం చెలాయిస్తుందని అర్థం.

తప్పనిసరిగా ఏది నీ చేతన మీద ఆధిపత్యం చెలాయిస్తోందో

దానిని అవశ్యం చాలా వేగంగా సిద్ధింప చేసుకోగలుగుతారు. ఈ ప్రయోగం చేయడానికి నాకు అవకాశం దొరికింది. ఖచ్చితంగా యిదే. ఆ ఉల్క దాటిపోతున్న సమయంలో, ఆ క్షణంలో అలా జరిగింది.

సంవత్సరం ముగిసే లోపు అది నెరవేరింది.

కాని అది ఆ నక్షత్రం వల్ల కాదు! అది నా మొత్తం చేతన మీద ఆధిపత్యం వహిస్తోంది కాబట్టి. నేను దానిని గురించి తప్ప ఇంకోటి ఆలోచించట్లేదు. ఆలోచన దాని గురించి, దాని కోసం కర్మ చేసాను. సాధారణంగా ఇది జరగడానికి ఒక జీవితకాలం తీసుకొంటుంది. కనీసం 35 సంవత్సరాలు తీసుకొంటుంది అని చెప్తారు. పన్నెండు నెలలు గడిచిపోయే లోపల, అది జరిగింది. నేను అదే ఆలోచించడం వలన మాత్రమే జరిగింది. నేను దాని గురించి మాత్రమే ఆలోచించాను.

అది మాత్రమే ఆలోచిస్తున్నందున, నక్షత్రం మెరుస్తున్నప్పుడు నేను దానిని సూత్రీకరించగలిగాను - కేవలం అది ఒక అస్పష్టమైన ముద్ర కాదు. ఇలాంటి ఖచ్చితమైన పదాలతో సూత్రీకరించగలిగాను. "దైవంతో ఐక్యతను సిద్ధింపజేసుకోవడం" అంతర్ దైవము మనం ఇక్కడ మాట్లాడే విషయం అంతర దైవం గురించి. అంతరదైవం గురించే మనం చెప్పుకొంటున్నాం.

అందువలన నక్షత్రం కాదు. ఆకాంక్ష ముఖ్యం, నక్షత్రం అనేది ఒక బాహ్య ప్రదర్శన వంటిది. మరేమీ లేదు. కానీ వేగంగా గ్రహించడానికి ఉల్క అవసరం లేదు. కావలసినది ఏమిటంటే ఆ మొత్తం సంకల్పం అన్నీ ఒక్క విషయం మీదే కేంద్రీకరించబడాలి.

CWM 8:210-211

చంద్రుడు

నీవు చంద్రుడి దగ్గరకు వెళ్ళాలనుకుంటున్నావా? రహస్య మార్గమేమైనా ఉంటే వెళ్ళాలని ఉంది శ్రీమాతా. రహస్యంగానా? అది చరిత్రకన్నా పురాతనమైనది.చాలా సులువుగా ఎవరైనా వెళ్ళవచ్చు చాలామంది దర్శించారు. నేనూ వెళ్ళాను. కానీ అక్కడ ఏమీ లేదు. నీకు వెళ్ళాలని ఉందా?

అమ్మా, అక్కడ ఏమి ఉన్నది?

ఏమీ లేదు

అమ్మా అక్కడ జీవులేమైనా ఉన్నాయా?

ఏ జీవులూ లేవు. ఏమీ లేవు.

చంద్రునిపై నాకు పెద్ద ఆసక్తి లేదు. నేను చేయవలసినదంతా భూమిపైనే ఉంది.

24 జనవరి 1969

చంద్రుడి ప్రాముఖ్యత

(పున్నమి రోజు జన్మించిన శిశువు గురించి శ్రీమాత ~~ఈ~~ విధంగా చెప్పారు)

అతనికి ఆధ్యాత్మిక జీవితం పట్ల ఆసక్తి ఉంటుంది. ఆధ్యాత్మిక జీవితం పట్ల శక్తివంతమైన దృఢసంకల్పం ఉంటుంది చంద్రుడు ఆధ్యాత్మిక మార్గానికి ప్రాతిపదిక. అదొక ఆధ్యాత్మిక ధోరణి.

31 మార్చి, 1968

భూమి

ఆధునిక మానవజాతిలోనున్న ఇబ్బందులన్నింటికీ ప్రతినిధి భారతదేశం. చాలా ఉన్నతమైన యదార్థతర జీవితాన్ని పునరుద్ధరించే భూమే భారతదేశము.

ఒక సుస్పష్ట దర్శనం : అదే విషయం, విశ్వచరిత్రలో, ఒకేచోట కార్యాన్ని కేంద్రీకరించడానికి భువిని ఒక ప్రతీకాత్మక ప్రతినిధిగా చేసింది. ఇప్పుడు సంభవిస్తుంది కూడా అదే, భూమిపై మానవ సమస్యలన్నింటికీ ప్రతినిధి భారతదేశము. కానీ పరిష్కారం కూడా ఇక్కడే దొరుకుతుంది. అందుచేతే అందుకే నేను ఆరోవిల్లీ ప్రారంభించవలసి వచ్చింది.

శ్రీమాత, శిష్యునితో సంభాషణ, 3 ఫిబ్రవరి 1968

"....నీకు తెలుసా! భూమి ఎప్పటినుండి మనుగడలో ఉందో? కొన్ని మిలియన్లు లేదా బిలియన్ల సంవత్సరాలు అని అంటాం. అంటే అర్థం ఏమిటి?

ఆనాడు గడియారాలేమీ లేవు... అర్థమైందా?

సరళంగా చిన్నపిల్లోడిలా శరీరమే చెప్పేది. "కొన్ని బిలియన్ల సంవత్సరాలన్నావు అంటే వాటిని దేనితో కొలుస్తావు" అని అడుగుతోంది.

ఒక సంవత్సరము అని మనం పిలిచేది, ఎప్పుడూ అదే విషయాన్ని తెలుపుతుందని నీకు ఖచ్చితంగా తెలుసా? మనం మామూలుగా కాలానికిచ్చే అర్థంలోని అవాస్తవికత ఎరుక నాకు కలిగింది. ఒక్కొక్కసారి ఒక నిముషం అనంతమైనదిగా కన్పిస్తుంది; కొన్నిమార్లు గంటలు రోజులూ నిలబడకుండా జరిగిపోతాయి.

దేనికైనా ప్రారంభం ఉందని చెప్పారా?

విశ్వం వ్యాకోచ, సంకోచాల ప్రత్యామ్నాయ దశల ద్వారా సాగుతుందనే ఒక సిద్ధాంతాన్ని గురించి 'ఎ' వివరించాడు. ఆ సిద్ధాంతాన్ని శ్రీమాత ఇష్టపడినట్లు కనిపించారు. అవును వాటినే ప్రళయాలు అంటారు.

శ్రీమాత, శిష్యునితో సంభాషణ, ***28*** *ఆగస్టు* ***1968***

మొత్తం భూమి, దానిపై, దానియందున్న ప్రతిదీ ఒక విధమైన కేంద్రీకరణ, చర్మచక్షువుకు కన్పించని ఇతర లోకాలకు సంబంధించినదేదో ఘనీభవించిన ద్రవ్యరాశి.

ఇక్కడ అభివ్యక్తమైన ప్రతిదాని సూత్రం, భావం, లేక సారం, సూక్ష్మసీమలలో ఎక్కడో ఉంటుంది. అభివ్యక్తికి అదొక అపరిత్యాజ్య స్థితి. పైగా అభివ్యక్తి ప్రాముఖ్యత ఎల్లప్పుడూ, అభివ్యక్తమైన దాని మూలంపై ఆధారపడి ఉంటుంది.

CWM 10:60

సూర్యుని మిత్రులుగా చెయ్యి

నగరాలలో, ఇరుకు గనులలో కుక్కినట్లుగా నివసించే యువకుల గురించి బాగా తెలుసు. సెలవులకు గ్రామీణ ప్రాంతాలలో గడపడానికి వచ్చినప్పుడు దక్షిణ ఫ్రాన్స్‌లో ఇక్కడలా కాకుండా సూర్యుడు చాలా వేడిగా ఉంటాడు. (మధ్యదరా తీర ప్రాంతాలలోనున్న ఎండతో పారిస్‌లోని ఎండను పోలిస్తే ఆ తేడా తెలుస్తుంది) అందువల్ల ఈ వేడితో గ్రామీణ ప్రాంతాల చుట్టూ తిరగడం వల్ల కొంత అసౌకర్యంగా ఉండి తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూండే వారు. కానీ ఆకస్మికంగా "మనము సూర్యుడితో స్నేహం చేస్తే ఇక మనకు ఏ హాని ఉండదుకదా!" అని ఆలోచన వచ్చింది.

సూర్యునిలో నమ్మకం, స్నేహం కోసం, ఒక ఆంతరిక కృషిని ఆరంభించారు. కుంగిపోయి "ఎంత వేడిగా, ఎంత మండిపోతుంది అనడానికి బదులు 'సూర్యుడెంత శక్తి, సంతోషం, ప్రేమకలవాడు' వగైరా అనుకొనేవారు. వాళ్ళిలా తెరుచుకొన్నారు. వాళ్ళు ఇంకనెంత మాత్రం బాధపడకపోవడమే గాక 'ఎంత వేడిగా ఉంది' అన్న ప్రతి వానికీ 'మేం చేసినట్లు చెయ్యండి, ఎంత మంచి జరుగుతుందో మీకే తెలుస్తుంది' అని చెప్పగలిగేటట్లు తయారయ్యారు. వాళ్ళు గంటల తరబడి తల మీద ఏమీ లేకుండా, ఏ

విధమైన అసౌకర్యాన్నీ అనుభవించకుండా మండుటెండలో ఉండగలిగే వారు. సూత్రం అదే. ఈ సూత్రము ద్వారానే సూర్యుడిలో ఉండే విశ్వవ్యాప్త శక్తికి వారు తమను తాము అనుసంధానించుకొని ఈ శక్తిని స్వీకరించారు. అది వారి అసౌకర్యాన్నంతా పోగొట్టింది.

ప్రకృతికి దగ్గరగా ఆకాశానికి, చెట్లకు, ఆకులకు, పొదలకు దగ్గరగా గ్రామీణ ప్రాంతాలలో నడుస్తూ ఆ చెట్ల గాలి పీలుస్తూ వాటితో స్నేహం చేసినప్పుడు ఆ విశ్వశక్తికి అనుసంధానించబడతారు. అన్ని విషయాల్లోనూ అది అంతే.

CWM 7:136-37



సహకారం

సహాయమందించుటకు ఎల్లప్పుడూ సంసిద్ధత,
ఏ విధంగా చేయాలో తెలిసి ఉండుట
(శ్రీమాత తెలిపిన పుష్పాల ఆధ్యాత్మిక ప్రాధాన్యత, వివరణ)
శాస్త్రీయ నామం : డయాంతస్ కారియోఫైలస్



శ్రీమాతా, చెట్టు దేనిని సూచిస్తుంది?

వృక్షము సజీవమైనది ఎత్తుగా పెరుగుతూ పనిచేస్తూ, పరివర్తన శక్తిని కలిగి ఉంటుంది జీవితానికి. ఉత్సాహానికి తనను తాను పునరుద్ధరించుకునే శక్తికి, ఆకాంక్షకు ఉదాహరణగా నిలుస్తుంది. వృక్షము అభివృద్ధికి సంకేతం.

8 జూలై 1967

వృక్షము

అందుకోలేని ఆకాశం వైపు చాచినట్లు
కొమ్మలను ఎత్తుగా ఎత్తిపట్టి
నదీతీర ఇసుకలో భువిలోనికి
చొచ్చుకుపోయిన వ్రేళ్ళతో నిలిచి
స్వర్గంతో సరసమాడునది వృక్షం.

ఇది మనిషి అంతరాత్మ. స్వర్గానికి మనం ఎగిరిపోవడాన్ని, పృథ్విపై ఆకలితో ఉండే దేహం, మస్తిష్కాలు, వెనక్కి లాగి ఉంచయత్నిస్తాయి.

CWM 2:207

శ్రీ అరవిందులు

ప్రకృతి చలనాలు

తుఫాను

(అనేకమందిని వ్యాధిగ్రస్తులను చేస్తూ పాండిచేరిని తాకిన తుఫాను విషయం)

అది మొదట ఒక దిశలో వచ్చింది, తరువాత ఒక చచ్చేంత స్థిరత - ఎప్పుడూ అలాగే జరుగుతుంటుంది. తుఫానులు ఎలా పనిచేస్తాయో తెలుసా? ఏదో గుండ్రంగా తిరుగుతున్నట్లుగా ఉంటుంది, కేంద్రంలో చచ్చేంత స్థిరంగా ఉంటుంది. చుట్టూ సుడిగాలి, అది ముందుకు గుండ్రంగా తిరుగుతూ పోతుంటుంది. అందుకని మొదటి భాగం (తుఫాను ముందు భాగం అని కూడా దానిని చెప్పవచ్చు). ఒక దిశనుండి వస్తుంది, రెండో భాగం దానికి వ్యతిరేక దిశలో వస్తుంది. ఆ విషయాలు చాలా బాగా తెలిసిన ఒక అమెరికాకు చెందిన రియర్ అడ్మిరల్ ఇక్కడున్నాడు - సముద్రాల మీద తిరిగేవాళ్ళందరికీ తెలుసు. అతడు సముద్రం మీద తుఫానును దూరం నుండి చూచి మమ్మల్ని హెచ్చరించాడు. కాని అదెప్పుడూ అంతే, నేనది గమనించాను. ఉత్తర దిక్కునుండి మొదటి అల వచ్చింది, ముందుగా మాకు హెచ్చరిక అందినందువల్ల అంతా మూసివేసాం. గాలిమొత్తం ఆగిపోయింది. కాని దక్షిణ దిక్కులోని కిటికీలు తెరిచే ఉన్నాయి. మరో దిశ నుండి రెండవ అల వచ్చింది. (నాకు గుర్తు లేదుగాని, అది సాయంత్రం వేళ జరిగింది, 7 గంటలకు కొంచెం ముందు, ఇక్కడ బల్ల దగ్గర నేను కూర్చొని ఉన్నాను). చూచాను, సుడిగాలి రావడాన్ని చూచాను, దాని లోపల ఏవేవో రూపాలేర్పడ్డాయి, అవి గుట్టలుగా కన్పించాయి; కాని ధూమవర్ణ-నలుపు రంగులో, మరికొన్ని ఎర్రటి ఛాయగల గోధుమ రంగులో ఉన్నాయి. అదంతా గమనించాను, దూరం నుండి చూచాను, అనేకం ఉన్నాయి. ఇళ్ళంత పెద్ద పెద్ద రూపాలవి. గుట్టలుగా సుడిగాలిలోనే అనేక రకాల రూపాలతో వచ్చాయి. నేనిక్కడే ఉన్నాను. రాత్రి భోజనం తీసుకోబోతున్నాను. అప్పుడొక ఎర్రని ఛాయగల గోధుమ రంగు రూపం ఇలా ఇచటినుంచి నీ ఇంటి వైపు (గదిలో దక్షిణం వైపు నుండి ఉత్తరం వైపుకు మదర్ చేయి ఊపుతూ చూపించారు), అది నాకు తగిలింది. ఇలా చూడూ, మూలిగేంత బాధ పెట్టే నొప్పులు! ఆ తరువాత భయంకరమైన

అసౌకర్యం. సహజంగానే, నా మామూలు చికిత్స, కదలకుండా ఉండి దాన్నంతా పురుషోత్తమునకు సమర్పించాను. ఆ రూపం వేగంగా కదిలిపోయింది. ఆగలేదు (వేగంగా కదిలిపోయింది, తాకించి, వెళ్ళిపోయింది) దాని వెనుక (తరువాత నొప్పులు తగ్గాయి, ఆపుకోగలిగాను). ఒక విచిత్రమైన అసౌకర్య స్పృహను వదలిపోయింది... ఒక రకమైన బాధపెట్టాలనే, పొట్టను చీల్చివేసే పదునైన పెద్ద గోళ్ళ పంజాతో పట్టివేసి ఉంచిన బాధ స్పృహను వదిలిపోయింది. నీకూ ఏమైనా జరుగుతుందనుకొన్నాను. ఆ రూపం వెళ్ళే దారిలో ఉన్న వారందరూ అస్వస్థులౌతారనుకొన్నాను. నేను అనేక రూపాల్ని చూచాను గనుక, ఎక్కువ మందే బాధకు లోనై ఉంటారనుకొన్నాను - అనేక రూపాల్లోని ఒకటి నన్ను కొట్టిపోయిందిగదా. తుఫానంత దూకుడుగా అది రావడం చూచాను, దెబ్బకొట్టింది, వెళ్ళిపోయింది. నీకు జ్వరం వచ్చిందని చెప్పినపుడు, వెంటనే "అదీసంగతి" అన్పించింది. నా దేహం, కండరాలు అన్నీ, నేను తుక్కు తుక్కుగా నలుగగొట్టబడినట్లనుభూతి చెందాను.

అది అలా జరిగింది. వైద్యులు అది క్రిములు లేక అతి సూక్ష్మరోగ కారక జీవులు లేక వైరస్‌లు (ఇంకా ఏమిటో దేముడికే తెలియాలి). కాని అదొక ప్రాణిక దుస్సంకల్పం, - ప్రాణిక పగ తీర్చుకోవాలనే కసి - సరాసరిగా పని చేసేందుకు వీలుగా చాలినంత పదార్థపై పొరతో వచ్చింది (మదర్ తమ చేత్తో కొట్టుకొని చూపించారు). అది, తెలుసా, క్షణంలో జరిగిపోయింది. సిద్ధం అవ్వడానికి కాలం అవసరం లేనట్లు జరిగిపోయింది. నీ కడుపును చీల్చి వేస్తూ పోయిన ఒక భగభగమనే కరవాలంలా క్షణంలో జరిగిపోయింది - అందంగా జరిగిపోయింది.

అది పోతుంది.

కాని నేను తక్షణ ప్రభావాన్ని నిలిపివేసాను. (తక్షణ ప్రభావం... దాదాపు చాలా విపత్కర దుర్ఘటన) నా మహనీయ పద్ధతిలో దాని నాపి వేసాను. ఆ విధమైన ఆంతరిక అచంచలత, సమస్తాన్నీ పురుషోత్తముని హస్తాలలో పెట్టడం. ఏదేమైనప్పటికీ, ఆ మరుచటిరోజు, నాకు బాగా లేదు ఇంకా పూర్తిగా స్వస్థురాలిని కాలేదు. దేహం భయంకరంగా చలించిపోయినట్లనిపించింది. విచిత్ర విషయమేమిటంటే (దక్షిణం నుండి ఉత్తరానికి చేయి ఊపి చూపిస్తూ) ఈ రూపం దారిలో ఉన్న వాళ్ళు, నీలాగా జ్వరపడ్డారు. అదేవిధంగా, అదే

విధమైన నొప్పులు - చాలా ప్రత్యేకతగల నొప్పులు. "యు" కూడా దగ్గర దగ్గరగా జ్వరపడ్డాడు. కాని అంతకు ముందు రోజు, తనను తాను రక్షించుకోవడమెలాగో అతనికి చెప్పాను. నా పద్ధతినే అతనూ అనుసరించాననీ, అది బాగా పనిచేసిందనీ చెప్పాడు. పురుషోత్తముని హస్తాల లోనికి "దానినెలా పంపించాలో" (అంటే సమర్పించడం) విశదీకరించాను. అతడు దానిని ప్రయత్నించి "అది బాగా పనిచేసింది, అది వ్రేళ్ళూనుకోలేదు, ఓ క్షణ అసౌకర్యం, తరువాత ఆగిపోయింది" అని చెప్పాడు.

దాన్ని చేయడం నేర్చుకోవాలి, బుర్రతో చేస్తే ప్రయోజనం ఉండదు. ఆ విధమైన శాశ్వత అచంచలతను పిలువ గలిగినపుడే అది ప్రభావం చూపుతుంది... అప్పుడు ప్రభావం వెన్వెంటనే చూపుతుంది. కాని సామాన్యంగా దానిని ఇతరుల కోసం ఎలా చేయాలో జనానికి తెలుసుగాని, తమ కోసం ఎలా చేయాలో తెలియదు. ఎందుకనంటే, వారి విషయంలో, కంపించిపోతూనే ఉంటారు - అది బాగా గాయపరచినపుడు, అలా కంపించిపోవడాన్నాపలేం. కాని చేయవచ్చు. బాధ చాలా తీవ్రంగా ఉన్నపుడు గూడా, దాదాపు భరించలేనంతగా ఉన్నపుడు గూడా, (మామూలుగా మూలగడం మొదలుపెడ్తాడు) అలా చేయగలడు, అలా చేసి ఆ నిశ్చల నీరవ అచంచలతను బాధ కలుగుతున్న స్థానానికి పిలువగలడు - శాశ్వతుని అచంచలత. చాలా చాలా త్వరగా, కొద్ది సెకండ్లలో ఆ తీవ్రత అదృశ్యమై పోతుంది. దాని జ్ఞాపకం మాత్రమే మిగిలి ఉంటుంది. దానిని గురించి ఆలోచిస్తూ దానిని తిరిగి మేలుకొలపాలని ఎవరు అనుకొనకుండా జాగ్రత్తపడాలి, కాని అది ఒక స్మృతిలాగా అది దేహంలో తచ్చట్లాడు తూంటుంది. నీకేదైనా గట్టి దెబ్బ తగిలిన తరువాత బాధ లేకుండా పోయినా దాని తాలూకు గుర్తు మిగిలిపోయినట్లు స్మృతి ఉంటుంది. అది న్యూనాధికంగా ఎక్కువ కాలమే ఉంటుంది. చాలా చాలా నిశ్చలంగా, ఏమీ చేయకుండా, ఆలోచించకుండా, కోరకుండా, చలన రహితంగా, చాలినంత చాలాకాలం ఉండే ప్రయత్నం చేస్తే, అప్పుడు చాలా కొంచెం ప్రభావమే ఉంటుందనుకొంటున్నాను.

శ్రీమాత, శిష్యునితో సంభాషణ, అక్టోబరు ***26, 1963***

ప్రకృతి విపత్తులు

ప్రకృతిలో సంభవించే విధ్వంసాలు, విపత్తులు అంటే భూకంపాలు, వరదలు, ఖండాలు మునిగిపోవడం, వైషమ్యాలు, పాప పంకిలమైన మానవజాతి పర్యవసానాలని, మానవజాతి అభివృద్ధితో బాటు, దానికి తగిన నిష్పత్తిలో భౌతిక ప్రకృతిలో మార్పు చోటు చేసుకుంటుందని ఎవరో అన్నారు. అదెంత వరకు సత్యం?

విపత్తులు, విధ్వంసాలతో కునారిల్లే ప్రకృతిలోనూ, అసామరస్యత గల మానవాళిలోనూ తనను తాను ప్రకటించుకొనేది బహుశా ఒక చేతన చలనమనేది సత్యం. అవి రెండూ కారణం, ఫలితం కావు, కాని ఒక స్థాయికి చెందినవి. వాటికిపైన, భూమిపైన అభివ్యక్తం కావాలని కాంక్షిస్తున్న, దేహం ధరించాలని చూస్తున్న ఒక చేతన ఉన్నది. పదార్థం వైపు తన అవరోహణలో అది ప్రతిచోటా మనిషిలో భౌతిక ప్రకృతిలో ఒకే విధమైన నిరోధాన్ని ఎదుర్కొంటున్నది. మనం భూమి మీద చూచే సమస్త అశాంతి, అసామరస్యత, ఈ నిరోధ ఫలితమే. విపత్తు, విధ్వంసం, ఘర్షణ, హింస, అస్పష్టత, అజ్ఞానం - సమస్త కీడులు అదే మూలం నుండి వస్తున్నాయి. బాహ్య విశ్వ ప్రకృతికి మనిషిగాని, బాహ్య విశ్వ ప్రకృతి మనిషికి గాని కారణం కాదు. కాని ఆ రెండూ, వాటికి వెనుకగల, వాటికంటె మహనీయమైన ఒకేదానిపై ఆధారపడి ఉన్నాయి. దానిని వ్యక్తం చేయడానికి గల పదార్థ ప్రపంచపు, పురోగమనాత్మకమైన ఒక శాశ్వత చలనపు భాగం ఆ రెండూ.

దైవచేతనకు సంబంధించిన దాన్ని పరిశుద్ధంగా క్రిందికి తీసుకురావడానికి చాలినంత స్వీకరణశక్తి ఉన్ముఖత, భూమిపై ఎచ్చటైనా జాగృతమైతే, పదార్థంలో ఈ అవతరణ, అభివ్యక్తి, ఆంతరిక జీవితాన్నే గాక, మనిషిలోని, విశ్వ ప్రకృతిలోని భౌతిక ప్రకటనను, పదార్థ స్థితులను గూడా మార్చగలదు. మొత్తం మానవజాతి స్థితిపై, ఈ అవరోహణ సంభవత ఆధారపడదు. దివ్య వెలుగును క్రిందికి తీసుకురాగలిగినంత బలంగా తయారయ్యే సామరస్యత, ఐకమత్యత, ఆకాంక్ష స్థితికి చేరడానికి మానవ జనాళి వేచి ఉండవలసి వస్తే, అది అల్పాశ మాత్రమే అవుతుంది. ఒక వ్యక్తి లేక ఒక చిన్న బృందం, లేక పరిమిత సంఖ్య ఆ అవతరణ సాధ్యమయ్యేటట్లు చేయవచ్చు. పరిగణనలోనికి వచ్చేది, పరిమాణం లేక విస్తృతి గాదు. భువి చేతనలోనికి, దివ్య చేతన ఒక బొట్టు అయినా ప్రవేశిస్తే, ఇచటి ప్రతి దానినీ మార్చివేస్తుంది.

CWM 3:37-38

ఉదాహరణకు ఒక భూకంపమో, లేక ఒక అగ్నిపర్వతం ప్రేలినపుడో, ఈ సంఘటనలకు సమీపంలో ఉన్నవారి మరణాలకు కారణం అవుతాయి. ఇది స్పష్టంగానే వారికి ఒక విధ్వంసమే. కాని, అది ప్రకృతికొక మంచి తమాషాయేమో ఊహించు! "ఎంత భయంకరమైన గాలి!" అంటాం. సహజంగానే అది మనుషులకు "భయంకరం", కాని ప్రకృతికి కాదే. అది నిష్పత్తికి సంబంధించిన ప్రశ్న, కాదా? అభివ్యక్తం అవ్వాలనుకొంటున్న ఒక ఉన్నత క్రియాశక్తిని, ప్రకృతి నుంచి ఎదురయ్యే నిరోధకశక్తిని చిత్రంలోనికి తీసుకురావడం అవసరం ఉందా అనేది నాకు తెలియడం లేదు, అది సంభవం కావచ్చుగాని అపరిత్యాజ్యం కాదు. బ్రహ్మాండమైన క్రియాశక్తులతో విశ్వప్రకృతి ఆట అది అనీ, ఆమెకది ఒక వినోదం మాత్రమేననీ మనం చాలా తేలికగా అర్థంచేసుకోవచ్చు. సందర్భమేదైనా ఏదీ విధ్వంసం కాదు. విశ్వప్రకృతి చేతనకు, లేక పదార్థ చేతనకు, భౌతికరూపాలు, భువిపై ఉన్న మానవాళి, చీమల్లాంటివి. స్వయంగా నీ విషయమే తీసుకో, చీమలను త్రొక్కకుండా వెళ్ళేందుకు వాటిని దారిలో నుండి ప్రక్కకు తప్పించి వెళ్ళాలనుకోవు కదా! - నీవొక కఠినాతి కఠినమైన "అహింసావాది"వై యుంటే తప్ప అలా చేయవు. నీవు నడుచుకుంటూ పోతావు, కొన్ని వందల చీమలు కాలి కింద పడి నలిగిపోయినా, నీవేం చేయలేవు, చేయవు! అదిగో అదే దివ్యప్రకృతి విషయంలో గూడా. ఆమె సాగిపోతూనే ఉంటుంది. ఆమె కవాతులో కొన్ని వేలమంది మనుషులు ధ్వంసం అయినా దానికేమంత ముఖ్య విషయం గాదు, తిరిగి కొన్ని లక్షల మందినామె తయారుచేయగలదు! అది ఆమెకు కష్టం కాదు.

CWM 4:175

ప్రళయం

అభివృద్ధికి చెందిన సమస్త పని విధానము, కనీసం భూమి మీద ఆ విధంగా ఉంటుంది (ఇతర గ్రహాల మీద అది ఎలా ఉంటుందో నాకు తెలియదు), విశ్వములు భౌతికంగా నశిస్తాయని వారికి తెలుసా, ఒకవేళ ఒక విశ్వాంత భౌతిక చరిత్ర నమోదు చేయబడి ఉంటే?... ఒక విశ్వం సృష్టించబడింది, తిరిగి ప్రళయంలోకి విరమించుకున్నదని సాంప్రదాయాలు మనకు చెబుతాయి, అప్పుడు ఒక కొత్తది వస్తుంది; వారి ప్రకారంగా మనది ఏడవ విశ్వం, ఏడవ విశ్వం గనుక అది ప్రళయంలోకి తిరిగి వెళ్ళదు కానీ ఉపసంహరించుకోకుండా పురోగమిస్తూ కొనసాగుతుంది. వాస్తవానికి

అందువల్లనే మనుష్యులలో శాశ్వతత్వంకోసం, నిరంతరాయ పురోగమనం కోసం ఆ అవసరం ఉన్నది. ఇది ఎందుకంటే సమయం ఆసన్నమయింది.

*శ్రీమాత, శిష్యునితో సంభాషణ నవంబరు **13, 1963***

ఈ అభివ్యక్తి గురించి నాకు గ్రాహ్యత ఉండేది - ఒక వ్యాకోచ, సంకోచ రూప స్పందన గల అభివ్యక్తి అని చెప్పగలను - అది విస్పృజమౌతుంది. కుచించుకుంటుంది, తిరిగి విస్పృజమౌతుంది, ముకుళించుకుపోతుంది - ఈ చలించడము, సరళత్వము, మార్పు చెందే సామర్థ్యము ఎంతవరకు ఉంటాయంటే ఇంక ఒక నూతనమైనదానిని రూపొందించడానికి పున:శోషణ చేసే అవసరం ఏ మాత్రమూ లేని దశకు తెరచివేత చేరుకున్నంతవరకు, అప్పుడు అక్కడ ఒక పురోగమించే రూపాంతరీకరణ ఉంటుంది. థియోన్ ఇలా అనేవాడు (నేను మీకు ఇంతకుమునుపే చెప్పాననుకుంటాను) ఇది ఏడవ విశ్వసృష్టి, దీనికి ముందు ఆరు ప్రళయాలు సంభవించాయి, ఇది ఏడవ సృష్టి, అయితే దీనికే పున:శోషణ కాకుండా రూపాంతరం చెందే సాధ్యత ఉంది. ఇది సంపూర్ణంగా అప్రాముఖ్యమన్నది విశదం, ఎందుకంటే నువ్వు శాశ్వత చైతన్యం పొందిన క్షణంలో విషయాలు ఇలా జరిగినా, అలా జరిగినా అది అతి తక్కువగా పరిగణనలోకి వస్తుంది. ఎప్పటికి అంతం కాని దానికోసం ఆశ, అవసరం ఉన్న పరిమిత మానవ చైతన్యానికి అది ముఖ్యం, ఎందుకంటే 'శాశ్వతత్వ స్మృతి' అని మనం దేనినైతే పిలుస్తామో అది లోలోపల ఉంది. ఆ శాశ్వతత్వ స్మృతి శాశ్వతత్వంలో భాగం పంచుకునే అభివ్యక్తి కొరకు ఆకాంక్షిస్తుంది. ఒకవేళ శాశ్వతత్వ జ్ఞానం చురుకుగా, ఉనికిలో ఉంటే నువ్వు శోకించవు - ఒక జీర్ణమైన వస్త్రాన్ని వదిలిపెట్టడానికి నువ్వు శోకిస్తావా? (నీకు దానితో అనుబంధం ఏర్పడి ఉండచ్చు కానీ ఏమైనా శోకించవు). ఇది అలాంటిదే; ఒకవేళ ఒక విశ్వం అదృశ్యమవుతే దానర్థం అది తన కర్మను పూర్తిగా సఫలం చేసుకున్నదని, తన సాధ్యతల పరిమితిని చేరుకుంది, దాని స్థానాన్ని ఇంకొకటి భర్తీ చేయాలి.

నేను దాని పరిణామ వక్రరేఖను అనుసరించాను. నీవు నీ చైతన్యంతో, అభివృద్ధిలో చాలా చిన్నగా ఉన్నపుడు భూమి అదృశ్యం కాకూడదు, అది శాశ్వతంగా కొనసాగాలి అన్న అవసరాన్ని అనుభూతిస్తావు, (వ్యక్తి తనకు ఇష్టమైనంతగా రూపాంతరం చెందాలి, కానీ భూమి మాత్రం శాశ్వతం కావాలి).

*శ్రీమాత, శిష్యునితో సంభాషణ. మార్చి **4, 1966.***

ఇది ఒక కళాకారుడి వంటిది, ఒక కళాకారుడు తనను తాను రూపొందించుకోవడంలో, ఒక ప్రయత్నం, రెండు ప్రయత్నాలు, మూడు ప్రయత్నాలు అవసరమైనన్ని ప్రయత్నాలు చేసుకుంటూ, దాని పూర్ణతకు చేరడంతో అంతం చేసే, నూతన అభివ్యక్తులను అనువర్తించుకోవడానికి తగినంత గ్రాహ్యతను పొందడంతో అతని తదుపరి ప్రయత్నం అంతమవుతుంది, నూతన అభివ్యక్తుల అవసరాలను, దాని వలన అంతనూ కలిపి తిరిగి మిళితం చేసి, తిరిగి మళ్ళీ బయటపెట్టడానికి ప్రతి దానిని వెనక్కు తీసుకోవలసిన అవసరం ఉండదు. కానీ ఇప్పుడు దానికన్నా ఎక్కువగా నేను చెప్పినట్లుగా ఎంపికకు సంబంధించిన ప్రశ్న. వేరు మాటలలో విషయ వస్తువుగా, తయారవ్వడంలోని ఆనందం కొరకు అభివ్యక్తి తయారయ్యింది (ఆనందం, ఆసక్తి ఏమైనా) ఒకసారి ఏదైతే రూపొందినదో అది తగినంత సరళంగా, తగినంత స్వీకరించ జాలినదిగా, తగినంత మెత్తగా, తగినంత విస్తారంగా, అభివ్యక్తమయ్యే కొత్త శక్తుల చేత స్థిరంగా తీర్చిదిద్దబడేటట్లు తయారైతే ప్రతి దానిని తిరిగి చేయడానికి దేనినీ నిర్మూలించవలసిన అవసరం ఉండదు.

వక్రరేఖ తనను తాను ఒక సామెత ప్రకారంగా చూపుకుంటుంది; "ఏదైతే ఆరంభమవుతుందో అది అంతం కావాలి..." అది ఆవశ్యకంగా వాస్తవం కాని అది మానవ మానసిక నిర్మాణాలలో ఒకటిగా కనిపిస్తుంది.

*శ్రీమాత, శిష్యునితో సంభాషణ. మార్చి **4, 1966.***

మహా ప్రకృతి - నూతన సృష్టి

ఓ మహా ప్రకృతీ, భౌతిక జగజ్జననీ
తప్పక సహకరిస్తానని నీవన్నావు,
వైభవోపేతమైన ఈ సహకారానికి ఎల్లలు లేవు.
- నూతన సంవత్సర సందేశం, జనవరి, **1958**

మరుసటిరోజు శ్రీమాత మహా శివుడు, మహాశక్తితో చిత్రీకరించబడిన ఒక పెద్ద కార్డును నాకు పంపించారు. దాని మీద ఆమె ఇలా వ్రాశారు :

దీనిని ఆధ్యాత్మిక మహదాధిపత్యానికీ మహా భౌతిక మహా ప్రకృతికీ మధ్య సహకారానికి ఒక పార్శ్వంగా పరిగణించవచ్చు.

మహా ప్రకృతి తనదైన విధానాలతోనే ఎల్లప్పుడు సాగిపోతూ వుంటుంది. ఆధ్యాత్మిక విషయాలు కూడా తమ దారుల్లో తాము పోతుంటాయి. మహా

ప్రకృతి, ఆధ్యాత్మికత కలిసి నడవవు. ఇప్పటివరకు వాటి మధ్య ఎటువంటి సహకారమూ లేదు. ఒకరి ఎడ మరొకరికి ఎల్లప్పుడూ ద్వేషభావమే.

నూతన సంవత్సరం ఆరంభమయ్యే నాటికి వాటి మధ్య అంతులేని సహకారం ఉండబోతోంది. సమృద్ధిగా, ఆనంద ప్రాభవ, వైభవాలు ఉండబోతున్నాయి. అక్కడ అతి మానస లోకపు నూతన ప్రపంచ వాగ్దానం ఉంది. కారణం భౌతిక జగజ్జనని అయిన జగన్మాత మహాప్రకృతి తాను సహకరిస్తానని చెప్పటమే. కాబట్టి ప్రతి ఒక్కరు ఆమెను తప్పక ప్రేమించాలి.

మదర్ యు సెడ్ సో 5-11-1957

జనవరి 1, 1958 నూతన సంవత్సర సందేశానికి వివరణ

మనం జరుపుకునే బోధనా తరగతులలోని ఒకనాటి తరగతిలో నేను మహా ప్రకృతి అపరిమిత సమృద్ధి గురించి, అక్షయమగు సృష్టి గురించి చెప్పడంజరిగింది. అది బహుళ రూపాలను ధరించి, వాటినన్నింటిని కలుపుతూ, తిరిగి వేరుచేస్తూ, నాశనం చేస్తూ, ఎప్పుడూ కొంగ్రొత్త సమ్మేళనాలతో కదలిపోతూ ఉంటుంది. నేనంటాను : అది ఒక బ్రహ్మాండమైన కడాయి. దానినుంచి ఏదో ఒక దానిని బయటకు తీస్తుంది. అది సరిగా లేదా, ఆమె దానిని అందులో తిరిగి పడేస్తుంది, తిరిగి మరొక దానిని దేనినో తీసుకుంటుంది... ఒకటా, రెండా లేక వంద రూపాలా, అదేమీ ఆమెకు లెక్కలోకి రాదు. వేల వేల రూపాలు, వందల, వేల, లక్షల సంవత్సరాలు అదేమీ ఆమెకు పట్టదు. అనంతకాలం ముందుంది. దీనినంతా మహా ప్రకృతి ఆనందిస్తుందనేది సుస్పష్టం. ఆమెకు తొందరనేదే లేదు. పరుగు పరుగున వేగంగా ఈ పనిలోని కొంత భాగాన్ని కాని, ఆ పనిలోని కొంత భాగాన్ని కాని పూర్తిచేయమని ఒకవేళ ఆమెకు చెప్పటం జరిగితే, ఎప్పుడూ ఒకటే సమాధానం వస్తుంది : "నేనెందుకు అలా చేయాలి, ఎందుకు? ఇది నీకు వినోదం కలిగించటం లేదా?"

నేను మీకు ఈ విషయాలను గురించి చెప్పిన సాయంత్రం, నేను మహా ప్రకృతితో పూర్తిగా తాదాత్మ్యం చెందాను. ఆమె ఆటలో నేనూ పాల్గొన్నాను. ఇటువంటి తాదాత్మ్యతా చేష్ట ఒక ప్రతిస్పందనకు శ్రీకారం చుట్టింది. అది నాకు, మహా ప్రకృతికి మధ్య ఒక విధమైన సాన్నిహిత్యాన్ని ఏర్పరిచింది. సుదీర్ఘమై వృద్ధి పొందే ఒక గమనంలో అది ఒక అనుభవంలోకి పరిణమించింది. అదే నవంబరు ఎనిమిది నాడు నేను పొందిన అనుభవం.

హఠాత్తుగా మహా ప్రకృతి అర్థం చేసుకున్నది. ఇప్పుడే ప్రభవించిన ఈ నూతన చైతన్యం తనను తిరస్కరించట్లేదని, పైగా అది ఆమెను పూర్తిగా హత్తుకోజూస్తున్నదని, ఈ నూతన ఆధ్యాత్మికత జీవితం నుంచి మరలిపోయేది కాదని, భయంకరమైన కంపన పరిమితి కలిగిన ఆమె గమనం ముందు అది భయంతో వెనుదిరిగిపోదని, పైగా దానికి వ్యతిరిక్తంగా ఆమె బహుముహాలన్నింటితో కలిసిపోవాలని అది కోరుకుంటున్నదని ఆమె అవగాహన చేసుకున్నది. అతి మానస చేతన ఆమెను తగ్గించటానికి రాలేదని, పైగా ఆమెను పరిపూర్ణం చేయటానికి వచ్చిందని ఆమె అర్థం చేసుకున్నది.

అప్పుడు పరమోత్కృష్ట మహా సత్యత నుంచి ఈ విధమైన ఆదేశం వచ్చింది, "ఓ మహా ప్రకృతీ, సహకరించడంలోని ఆనందానికి మేలుకో". అప్పుడు సమస్త మహా ప్రకృతి ఒక ఆనంద తరంగంలాగా ముందుకువచ్చి ఇలా అన్నది, "నేను ఒప్పుకుంటున్నాను, నేను సహకరిస్తాను". అదే సమయంలో, అప్పుడు ఒక నిశ్చలత, ఒక సంపూర్ణ ప్రశాంతత ఏర్పడింది. దాని ఫలితంగా శారీరక సంబంధమైన ఆధారపాత్ర దానిని గ్రహించి, ఎటువంటి భంగపాటు లేకుండా, దేనినీ కోల్పోకుండా, నిలబెట్టుకోవడం సాధ్యమవుతుంది. అప్పుడు మహాప్రకృతి ఈ హర్షాతిరేకంతో కూడిన ఒక కృతజ్ఞతా గమనం వరదలాగా ముందుకు తోసుకువచ్చింది. ఆమె సమ్మతించింది. శాశ్వతత్వమంతటితో తన ముందున్న ఈ అతిమానస చైతన్యం తనను ఇంకా ఎక్కువగా సంపూర్ణంగా సుసంపన్నం చేస్తుందని, తన గమనానికి మరింతగా అధికతరమైన బలాన్నిస్తుందని, ఒక మహత్తరమైన కంపన పరిమితినీ, తన క్రీడకు మరిన్ని సంభావ్యతలనూ ఇస్తుందనే విషయాన్ని ఆమె చూచింది.

అప్పుడు హఠాత్తుగా భూమి నలుమూలల నుండి, అప్పుడప్పుడు ఒకరు వింటూ ఉండే సూక్ష్మభౌతికంలో వినపడే గొప్ప స్వరాలను, డి-మేజర్‌లో బెతోవెన్ సంగీత కచేరిలో లాగా, గొప్ప పురోభివృద్ధి క్షణాలలో వచ్చేవాటిని, యాభైమంది వాయిద్యకారులు ఒకే రాగాన్ని, ఒక్క అపస్వరమూ లేకుండా వాయిస్తున్నట్లుగా నేను విన్నాను. సుదీర్ఘకాలపు ఎడబాటు తర్వాత తిరిగి కలుసుకునే పాత స్నేహితుల కలయికలాగా ఈ మహాప్రకృతి, పరమ అధ్యాత్మ మధ్య జరిగే నూతన సన్నిహితత్వాన్ని వ్యక్తపరుస్తున్నట్లు ఈ సంఘటన ఉంది.

అప్పుడు ఈ మాటలు వెలువడ్డాయి, "ఓ మహాప్రకృతీ, భౌతిక జగజ్జననీ, సహకరిస్తానని నీవు చెప్పావు, ఈ సహకార వైభవానికి ఎటువంటి పరిమితీ లేదు".

పరిపూర్ణ ప్రశాంతతలో దేదీప్యమైన ఈ ఆనంద వైభవాన్ని గ్రహించడం జరిగింది.

ఆ విధంగా నూతన సంవత్సర సందేశం జనించింది.

CWM 9:247

ప్రశ్న : ప్రియమైన మాతా, ఈ వాక్యం నాకు అర్థం కాలేదు :

"పరిణామ మహా ప్రకృతి తొలినాటి దశలలో మనం ఆమె నిశ్చేతన మూగ (నిశ్శబ్ద) రహస్యంతో తలపడ్డాం". ప్రియమైన మాతా, ఏమిటి ఈ రహస్యం?

సమా : మహాప్రకృతి, ఉద్దేశ్యమా?... మొదటినుంచి శ్రీఅరవిందులు చెప్పింది ఇదే, అదేమిటంటే అగాధాలలో దాగి పదార్థకేంద్రంలో దివ్యమహాసన్నిధి ఉంది. మొత్తం ఐహిక పరిణామం అంతా దాని మూలానికి, ఏదైతే ప్రతిదాని కేంద్రంలో ఉందో అటువంటి ఈ దివ్య మహా సన్నిధికే వెనక్కి తిరిగి రావడానికి ఆయత్తపరచబడింది - అదే మహా ప్రకృతి ఉద్దేశం.

విశ్వం పరాత్పరుని విషయ సంజాత వ్యక్తీకరణం. అది ఎటువంటిదంటే ఆయన తనను తాను తన వెలుపల తనను చూచుకొనటానికి, తానుగా తాను జీవించటానికి, తనను తాను తెలుసుకోవడానికి, తనను విషయంగా చేసుకొన్నట్లున్నది. తమ మూలంలాగా అవి తనను గుర్తించటానికి, తనతో ఎరుకతో ఐక్యంగావడానికి, తనను సంభూతిలో అభివ్యక్తం చేయటానికి, సామర్థ్యం కల ఒక పుష్టి ఒక చేతన ఉండాలన్నట్లు అలా విషయంగా కావడం జరిగింది. ఈ విశ్వానికి మరే ఇతర కారణమూ లేదు. విశ్వజనీనమైన ప్రాణానికి భూమి ఒక రకమైన ఘనీభవించిన ప్రతీక, ఒక తగ్గింపు, ఒక ఏకాగ్రత, దాని ఫలితంగా పరిణామ కార్యాన్ని మరింతగా తేలికగా చేయటానికి, అనుసరించటానికి వీలవుతుంది. మనం భూచరిత్రను చూసినట్లైతే, విశ్వం ఎందుకు సృష్టించబడిందో అవగతమవుతుంది. పరాత్పరుడే తనను గురించి తాను శాశ్వత సంభూతిలో ఎరుక పొందేందుకు వృద్ధి పొందుతూన్నాడు. దాని లక్ష్యం, సృష్టించబడినది ఏదైతే ఉన్నదో అది సృష్టికర్తతో సంయోగం చెందడం. అది మహా అభివ్యక్తతలో ఇచ్ఛాపూర్వకంగా, స్వేచ్ఛగా, ఒక ఎరుకతో కూడిన సంయోగం.

ఇదే మహాప్రకృతి రహస్యం. మహాప్రకృతియే కార్యనిర్వాహక మహాక్రియాశక్తి. కార్యమును నిర్వర్తించేది ఆమెయే.

ఈ సృష్టినంతటిని ఆమె తన అధీనంలోకి తీసుకుంటుంది. కనబడేదంతా నిశ్చేతన అయినా అది తనలో పరమోత్కృష్ట చైతన్యాన్ని కలిగి ఉంటుంది. అదే ఏకైక మహాసత్యత. ఆమె దీనినంతా అభివృద్ధి చెందేటట్లుగా, స్వకీయ - ఎరుకను పొందేటట్లుగా, తన వాస్తవికతను సంపూర్ణంగా సాక్షాత్కరించుకొనేటట్లుగా

పనిచేస్తుంది. కాని ఆమె దీనినంతటినీ ఎక్కువగా ప్రారంభంనుండే చూపించదు. అది క్రమక్రమంగా అభివృద్ధి చెందుతుంది. అందుమూలంగానే ప్రారంభంలో అది రహస్యం. తుట్టతుది దశకు సమీపించే సమయానికి అది బట్టబయలవుతుంది. పరిణామంలో మనిషి ఒక స్థాయికి,ముఖ్యంగా ఈ రహస్యం బయటపడటానికి తగినంత ఉచ్చస్థాయికి చేరుకున్నాడు. స్పష్టంగా కనపడేటటువంటి నిశ్చేతనలో చేయబడేది ఏదైతే ఉందో అది ఎరుకతో, ఇచ్ఛాపూర్వకంగా చేయబడవలసి ఉంది. కనుక అది చాలా ఎక్కువ తీవ్రతతో, సాక్షాత్కరించుకొనే ఆనందంలో జరగవలసి ఉంది.

ఇప్పటికే మనిషిలో ఆధ్యాత్మిక సత్యత అభివృద్ధి అయిన విషయాన్ని ఎవరైనా ఒకరు గ్రహించగలరు. దానిని అది తనకు తాను పూర్తిగా, స్వేచ్ఛగా వ్యక్తీకరించుకోబోతున్నది. ఇతఃపూర్వం జంతువులలోను, మొక్కలలోను దానిని చూడాలంటే ఎంతో సూక్ష్మమైన విషయ పరిజ్ఞానశక్తి చూడాల్సిన అవసరం ఉండేది. కాని మనిషి తనకు తాను ఈ ఆధ్యాత్మిక వాస్తవికత ఎరుకను, కనీసంగా మానవ ఉనికిలోని అత్యున్నత భాగంలో కలిగి ఉన్నవాడు కనుక పరమోత్కృష్టమైన ఆద్యమూలం తననుంచి ఏది కావాలని కోరుకుంటు న్నదో మనిషి తెలుసుకోవటం మొదలుపెట్టాడు. దానిని నెరవేర్చడానికి సహకారి అవుతున్నాడు. సృష్టి, సృష్టికర్త విషయజాత వ్యక్తీకరణంలో ఎరుకపొందే అస్తిత్వంగా పరిణమించాలని మహాప్రకృతి కోరుకుంటున్నది. అనగా, సృష్టికర్తకు, సృష్టికి మధ్య భేదం లేదు. కాగా లక్ష్యం ఎరుకతో కూడి సాక్షాత్కరించుకునే ఏకత. అదే మహా ప్రకృతి రహస్యం.

CWM 7:321-22 *శ్రీమాత*

ప్రకృతి - మాత

సేవవృక్షం

పద్యంతర్వాతపద్యం, ఎన్నో పద్యాలు వ్రాయడానికి కారణమైన ఈ ప్రస్తుత సేవవృక్షాన్ని **1930**లో నాటారు. ఒక సమయంలో అది అంతగా వృద్ధిచెందలేదు కాబట్టి పాత భవనం పునాదిని చివరి ఇటుక వరకు తొలగించి కొత్తమట్టి, ఆకు ఎరువు మొదలైన వాటిని ఉంచారు. ఆ రోజుల్లో ఇంటిపనికి తప్ప కూలిపనికి ఎవరిని నియమించలేదు. సాధకులు మాత్రమే చెత్తను తొలగించేవారు. బరువైన గడ్డపారలతో పునాదిని బయటకు తీశారు. వారి అరచేతులు బొబ్బలతో నిండిపోయాయి. అయినాసరే, వారు ఆ ప్రదేశాన్ని చిరునవ్వు చిందించే ఉద్యానవనంగా మార్చే వరకు శారీరక శ్రమను ఏమీ పట్టించుకోకుండా ముందుకుసాగారు.



ఆ సేవవృక్షం పాదాల చుట్టూ ఉన్న భూమిని తవ్వుతుండగా ఒకటి రెండు వేర్లు తెగిపోయాయి. ఈ విషయాన్ని శ్రీమాతకి నివేదించినప్పుడు, ఈ చెట్టు వేర్లు లేదా కొమ్మలను కత్తిరించకూడదని ఆమె తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రీ అరవిందులు చనిపోవడానికి దాదాపు ఇరవై రోజుల ముందు, చాలాకాలంగా ఇక్కడ ఉన్న ఒక సాధకుడు, శ్రీఅరవిందులు తమ గదినుండి బయటకు వచ్చి, ఒక పెద్ద చెట్టుకు ఆనుకుని, దాని మొదట్లో కూర్చున్నట్లు కలగన్నాడు.అతను చాలా ఆశ్చర్యపోయాడు, అతను కలలోనే, ఆయన ఎందుకు అక్కడ ఉన్నారని పరిచారకులను అడిగాడు. "ఇకనుండి ఆయన అక్కడే ఉ ంటారు" అని వారు సమాధానమిచ్చారు. ఇది అర్థంకాక, సాధకుడు అది తన మనసులోని వక్రీకరణ లేదా అపవిత్ర ఆలోచన అని భావించి, ఎవరితోనూ దీని గురించి మాట్లాడకూడదని, శ్రీమాతకు కూడా చెప్పకూడదని వీలైనంత త్వరగా మరచిపోయేలా ఆ కలను పక్కన పెట్టేశాడు. ఆ తర్వాత ఆ చారిత్రాత్మక రోజుల్లో 5వ తేదీ నుండి డిసెంబర్ **8, 1950** వరకు శ్రీ అరబిందోని ఉంచిన గదిలో ప్రతిరోజు పలుమార్లు ఆయనకు శ్రీ అరబిందో దర్శనం కలిగింది; కానీ అతనికి కల గురించి ఏమీ గుర్తులేదు. ఎట్టకేలకు ఆయన మృతదేహాన్ని సేవావృక్షం కింద ఉన్న పేటికలో ఉంచడం చూసినప్పుడు, అతని కళ్ళ ముందు కల మెరిసింది, ఈసారి దాని అర్థం స్పష్టంగా కనిపించింది. కొన్నిరోజుల తర్వాత అవకాశం వచ్చినప్పుడు తన కల గురించి శ్రీమాతకి చెప్పగా అది యథార్థంగా ముందస్తుగా జరుగబోయే నిజానికి సంబంధించినది అన్నారు.

Vol. 52, No. 2
February 2022

Date of Publication
1st February 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

మార్చి 2022



సాధన ప్రాథమిక పాఠ్యపుస్తకం

భాగం - 2

విషయ సూచిక

శ్రీ అరవిందుల రచనల నుండి

మదర్ సంభాషణలు, రచనల నుండి

దైవమునకు చేతననున్మీలనం చేయుట, స్వభావ
పరివర్తనం అనునది సాధకుని లక్ష్యం - శ్రీఅరవిందులు



ఈ దివ్య కారుణ్య వ్యక్తీకరణమే శ్రీ అరవిందులు.
... వారి కనులలో దానిని చూడగలం.
నిజమే వారి కనులనిండా దివ్యకారుణ్యమే.

శిష్యునితో సంభాషణ, డిసెంబర్ 7, 1966

ఒకే ఒక కేంద్రీయ మోక్ష జ్ఞానం - నిరంతర ఆంతరిక స్మృతి

విముక్తి కలిగించు ఒకే ఒక కేంద్రీయ జ్ఞానానికి సంబంధించిన దాని నిరంతర ఆంతరిక స్మృతిని ఈ యోగసాధన అభ్యర్థిస్తుంది. ఆ స్మృతిని తీవ్రతరం చేయడానికి, కర్మలలో కూడా నిరంతరం దానిని బయట పెట్టడం కూడా ఉండాలి. అన్నిటా ఉన్నది ఒక్కటే ఆత్మ. ఒకే దైవం సర్వమూ అయి ఉంది, సమస్తమూ దైవంలోనే ఇమిడి ఉంది. అది సర్వమూ దేవమే. అది మినహా ఈ విశ్వంలో మరేమీ లేదు. కర్మ చేయువాని చేతన సమస్త ద్రవ్యమూగా అది అయ్యేంతవరకు ఈ తలపు లేదా ఈ నమ్మకమే సమస్తానికి నేపథ్యం. మనం యెంతో శక్తివంతంగా గుర్తుంచుకొనేదేది ఉన్నదో లేక యెంతో నిరవధికంగా ధ్యానించేదేది ఉన్నదో, దాని గంభీర, నిరాటంక దర్శనంగా ప్రగాఢ సర్వాలింగక చేతనగా ఈ విధమైన స్మృతి, తనను తాను క్రియాశీలం చేసుకునే ధ్యానం చివరకు మలుపు దిరుగుతాయి. అచట అకస్మాత్తుగా వాటికి కారణమూ, పోషకుడూ అయిన "తత్"లో సమస్త ప్రత్యేక రూపాలను, ఆకారాలను ఆలింగనం చేసుకొని, వాటిని అతిశయించి ఉండడం జరుగుతుంది. అంతటా విశ్వశక్తి కార్యాలను తన భౌతిక దృష్టి అంత స్థూలంగా, దాని దారిలో ఒక స్పష్టమూ, సజీవమైన దర్శనం లేకుండా ఈ మార్గం తన గమ్యాన్ని చేరుకోదు. తన శిఖరాగ్రాలపై విశ్వాతీతమయిన అతి మానసపు సమక్షంలో నిరంతర జీవనంగా, ఆలోచనగా, సంకల్పంగా, కర్మగా అది ఉద్ధరితమౌతుంది. మనం చూసేది, వినేది ఏదయినా, మనం స్పృశించి గ్రహించగలదేదయినా, దేని ఎరుకనయితే మనం కలిగి ఉంటామో, అదంతా మనం ఆరాధించే, సేవించే "తత్"గా తెలుసుకోవాలి. సంవేదించాలి. సర్వమూ దైవత్వ ప్రతిబింబంగా మారిపోవాలి. ఆతని అధిదేవత ఆవాసస్థలంగా దర్శించాలి, సర్వమూ శాశ్వతుని సర్వవ్యాపకత్వంతో ఆవరించబడినట్లు మారిపోవాలి.

CWSA 23:112-113 (SABCL 20:104-105) - *శ్రీ అరవిందులు*

మూలానికి సంబంధించిన మార్మికతలు

ప్రశ్న : ఏకైక ఆద్య విశ్వాతీత దివ్యశక్తి అయిన ఆ జగన్మాత అన్ని లోకాలకు పైన (ప్రతిష్ఠితమై) స్థితమై తన శాశ్వతమయిన ఎరుకను, పరమాత్మను నిలుపుకొని ఉంటుంది.

అదే విధంగా పరమాత్మ తన శాశ్వత చైతన్యంలో జగన్మాతను కలిగి ఉంటాడా?

ఆ ప్రశ్నకు తావేలేదు. వారిరువురూ సారత: అభివ్యక్తిపరంగా ఒక్కటే

(5 డిసెంబర్-1968)

ప్రశ్న : అహం తన స్వీయ నిర్మూలనకు అంగీకరించదా?

వ్యక్తిత్వీకరణ కోసమే అహం సృజించబడింది. ఎప్పుడైతే ఆ కార్యం సాధించబడుతుందో అపుడు అహం తన విలీనానికి అంగీకరించడం అరుదేమీ కాదు.

(డిసెంబరు 7-1968)

శ్రీమాతా! మానవులు స్వంతం చేసుకోవడంలో పొందే ఆనందం దేనికి వక్రీకరణ?

ఆనందాన్ని అహంకారికంగా పరిమితీకరించగా తయారైన వక్రీకరణలే సర్వసుఖాలు.

CWSA 16:389 (SABCL 25:20-21)

శ్రీమాత సర్వాన్నీ కేవలం పైనుండి పాలించటమే కాక ఈ త్రిగుణాత్మకమైన అల్ప విశ్వంలోకి ఆమె దిగివస్తుంది. ఇక్కడ వ్యక్తిత్వం లేనివన్నీ, అజ్ఞాన కదలికలతో సహా, అన్నీ ఆచ్ఛాదితమైన శక్తిగా ఉన్న తన రూపము మరియు కుదించబడిన పదార్థంగా ఆమె సృజనలు. ఆమె ప్రకృతి-దేహం, ప్రకృతి-శక్తి, ఎందుకు ఉన్నాయంటే, పరమోన్నతుని మార్మికమయిన రాయబారిగా ఆమెచే నడిపించబడి, అనంతత్వంలోని సాధ్యతలను సఫలం చేయటానికే. ఆమె ఒక మహాత్యాగానికి అంగీకరించి ఈ జీవాత్మ అజ్ఞాన రూపాల ముసుగును ధరించింది. వ్యక్తిగతంగా కూడా ఆమె ఈ అంధకారంలోకి, దేనినయితే సత్యంగా పరివర్తన చేయదలచు కుందో, ఈ మరణంలోకి - దేనిని దివ్యజీవనంగా మలచాలనుకుందో,

ఈ విశ్వపు బాధలు, మొండి దుఃఖం, వ్యధలు వేటినయితే తన పరమోత్కృష్ట ఆనందం యొక్క రూపాంతర పారవశ్యతలో అంతం చేయాలనుకున్నదో అక్కడికి ఆమె ఎంతో క్రిందికి దిగివచ్చింది. తన సంతతిపై మహత్తరమూ గంభీరమయిన వాత్సల్యం కారణంగా ఆమె ఈ అస్పష్టపు ముసుగు వేసుకోవటానికి అంగీకరించింది. ఈ అసత్యము, అంధకార శక్తుల దాడులను, పీడించే వాటి ప్రభావాలను సహించటానికి భూమిపైకి దిగివచ్చింది. జనన ద్వారాలు, మరణం గుండా ప్రయాణించడానికి జన్మ తీసుకుంది. ఈ సృష్టి బాధలనూ, దుఃఖాన్ని, వ్యధలనూ తనపై వేసుకుంది. ఎందుకంటే అపుడే ఈ సృష్టి, వెలుగు, ఆనందం, సత్యం, శాశ్వత జీవనంలోకి ఉద్ధరించబడుతుంది.

CWSA 32:17 (SABL 25:36-38)

నీకు తప్పక ఉండవలసిన మూడు విషయాలు

మీరు పరివర్తన చెందాలనుకుంటే మిమ్మల్ని మీరు శ్రీమాత శక్తి పరిధిలో ఆమె హస్తాలలో ఉంచుకోండి. ఏ విధమైన ఫిర్యాదులు, అభ్యంతరాలు లేకుండా మీలో ఆమె పనిని అవరోధం లేకుండా చెయ్యనివ్వండి. మీరు మూడు గుణాలను కలిగి ఉండాలి. చేతన, ఎరుక, నమనీయత దాపరికం లేని సమర్పణ. మీ మనసులో, ఆత్మలో, హృదయంలో, మీ శరీరపు కణాలలో చైతన్యాన్ని కలిగి ఉండాలి. మీ అస్పష్టతలో, అచేతనమైన భాగాలలో, కదలికలలో కూడా ఆమె పనిచేయగలిగినప్పటికీ, అది మీరు మెలకువగా ఉండి సజీవమైన అనుబంధాన్ని కలిగి ఉండినపుడు ఉన్నట్లుగా ఉండదు. మీ ప్రకృతి స్వభావం ఆమె స్పర్శకు స్పందించాలి. అజ్ఞాన మనసు ప్రశ్నించినట్లుగా ప్రశ్నించకూడదు. జ్ఞానోదయానికి, మార్పుకు అనుమానాలు, వాదనలు శత్రువుల లాంటివి. మనిషిలో ప్రాణిక చేతన వత్తిడి చేసి తన కార్యకలాపాలపై పట్టుపట్టి, ప్రతి దివ్యసంకల్పాన్ని తన మొండికోర్కెలతో, చెడు సంకల్పాలతో నిరోధిస్తుంది. నిర్వీర్యత, జడత, తమస్సులో కూరుకు పోయిన మానవుని భౌతిక చేతన, అంధకారంలో తన భోగాల అల్పత్వానికి అంటిపెట్టుకొని, అర్థంలేని తన నిత్యకృత్యాలను, సోమరితనాన్ని, మొద్దు నిద్రను భంగపరిచే ప్రతి దివ్యస్పర్శను ప్రతిఘటిస్తూ పెడబొబ్బలు పెడుతుంది. మీ బాహ్య, అంతర వ్యక్తిత్వాన్ని అరమరికలు లేకుండా సమర్పణ

చేసినపుడు మీ ప్రకృతి స్వభావం అన్ని అంగాలలోకి ఈ నమనీయత కొనిరాబడుతుంది. నిరంతరం జ్ఞానం, వెలుగు, శక్తి, సౌందర్యం, సామరస్యతలకు ఉన్మీలనమై ఉండటం వలన సర్వత్రా చైతన్యం మేల్కొని పైనుండి పరిపూర్ణత క్రిందికి ప్రవహిస్తుంది. చివరికి దేహం కూడా మేల్కొని తన చేతనను అతిమానస ఉన్నత చైతన్యానికి ఏమాత్రం తీసిపోకుండా దానితో ఏకమై తన శక్తులు పైనుండి, క్రిందనుండి, చుట్టుపక్కలనుండి చొచ్చుకొని రావటాన్ని అనుభూతి చెంది ఒక పరమోన్నత ప్రేమ, ఆనందాలకు పరవశిస్తుంది.

CWM 32:17 (SABCL 25:36-38) — *- శ్రీ అరవిందులు*

వేగవంతము, విశాలతమము, మహనీయ మార్గము గీతలో ప్రకటించబడినది

ఇది చాలా విశిష్టమైన, విస్తృతమైన, వేగంగా పోగల మార్గం. మానవాత్మను సంబోధిస్తూ భగవానుడు (గీత **12, 8-12** శ్లోకాల్లో) పలుకుతాడు : నాపైనే - నాలో నీ మనస్సు సేదతీరనీ! నీ అవగాహన మొత్తం నాలో వసతి పొందనీ; నానుండే వెలువడుతున్న వీటిని దివ్యప్రేమ, సంకల్పం, జ్ఞానమయ దివ్యాగ్నిలో స్నానమాడించి, నాదాకా లేవనెత్తుతాను. సందేహించకు. ఈ మర్త్య అస్తిత్వానికి అతీతంగా నీవు నాలోనే వసిస్తావు. శాశ్వతప్రేమ, సంకల్పం, జ్ఞానకాంతి, శక్తి, కాంక్ష, ఆవేశపూరిత అమృతాత్మను ఈ పరిమితం చేసే పార్థివ స్వభావ సంకెల పట్టి ఉంచలేదు.

సందేహం లేదు, ఈ మార్గంలో కూడా చాలా కష్టాలున్నాయి. ఎందుకంటే నిమ్న స్వభావం, దాని బలంతో లేదా నిస్తేజంగా క్రిందికంటూ లాక్కుపోయే ఆకర్షణతో ఉంటుంది, అది పైపైకి లేవాలనే రెక్కలకు అడ్డుపడుతూ, ఊర్ధ్వ ఆనంద పరవశతకు, ఉన్నత గమనానికి విరుద్ధంగా పోరుసల్పుతూ ఎదురు తిరుగుతుంది. దివ్యచేతన మొదట్లో గొప్ప ఆశ్చర్యకర సందర్భాల్లో లేదా నిశ్చలమైన, దివ్యమైన సమయాల్లో కనుగొనబడినా కూడా ఒక్కసారిగా పూర్తిగా చిక్కించుకోబడలేదు లేక సంకల్పానుసారంగా పిలిస్తే వచ్చేటట్లు చేసుకో బడలేదు. వైయక్తిక చేతనను స్థిరంగా, నిలకడగా దైవంలోనే నిలుపుకోలేని ఒక అశక్తత తరచుగా మనలో ఉంటూనే ఉంటుంది; వెలుగు నుండి

బహిష్కృతమైన సుదీర్ఘ రాత్రులుంటాయి, వైఫల్యం, సంశయం తిరుగుబాటుతో కూడిన సమయాలుంటాయి. కాని ఐక్యతకు చెందిన అభ్యాసం ద్వారా అనుభవాన్ని నిరంతరం పునరావృతం చేసుకోవడం ద్వారా ఆ సర్వోన్నత అధ్యాత్మ ఈ జీవునిలో ఎదుగుతూ, స్వభావాన్ని శాశ్వతంగా తన పరం చేసుకొంటుంది.

మనసుకున్న బహిర్ముఖ గమన ప్రవృత్తిలోని మొండితనం, బలం వల్ల ఇది కూడా చాలా కష్టమనిపిస్తుందా? అప్పుడు ఒక తేలికైన మార్గముంది, కర్మ ప్రభువు కొరకే సర్వకర్మలూ చేయాలి, దానితో బాహ్యం వైపుకు మనసు చేసే ప్రతి గమనం జీవునిలోని ఆంతరిక సత్యంతో మమేకమౌతుంది. మరల వెనుకకు శాశ్వత యధార్థ గమనంలో దాని మూలస్థానంతో అనుసంధానింప బడుతుంది. అప్పుడు పురుషోత్తముని సన్నిధి సహజ మానవుణ్ణి నింపివేసే వరకూ అతడిలో ఎదుగుతుంది, ఒక అధిదేవతగా, ఒక అధ్యాత్మగా మారుతుంది; జీవితం సర్వం ఒక నిరంతర దైవస్మరణగా అవుతుంది. పరిపూర్ణత కూడా వర్థిల్లి మానవ అంతరాత్మ సర్వ అస్తిత్వం పరమ సత్‌తో మేళవించుకుపోతుంది.

కాని ఈ నిరంతర దైవస్మరణ, మన కార్యాలను ఆయన వరకూ ఉద్ధరించుకోవడం, ఈ పరిమిత మనోబలానికి ఆవలిదిగా అనుభవేద్యం కావచ్చు. ఎందుకంటే దాని విస్మృత స్థితిలో అది చర్య వైపుకు మళ్ళుతుంది. దానికి బాహ్యంగా ఉన్న వస్తువులవైపుకు పోతుంది. లోపలికి చూచుకోవడాన్ని ప్రతి కదలికనూ ఆధ్యాత్మ దివ్య బలిపీఠంపై అర్పించడాన్ని విస్మరిస్తుంది. అప్పుడు కర్తవ్యం - చేసే పనిలో నిమ్న ప్రవృత్తిని నియంత్రించుకోవడం, ప్రతిఫలాపేక్ష లేకుండా కర్మలు చేయడం. ఇక సమస్త ఫలాన్ని త్యాగం చేయాలి. కర్మను నడిపించే శక్తికే వదిలిపెట్టాలి, స్వభావంపై అది విధించే పనినే చేయాలి. ఎందుకంటే ఈ సాధనంతోనే చాలా స్థిరంగా, చాలా సులువుగా అడ్డంకులన్నీ అదృశ్యమైపోతాయి; దానితో మనస్సు స్వేచ్ఛగా పరమాత్మ స్మరణకు వదిలివేయబడుతుంది, దివ్యచేతనా పూరితమైన స్వతంత్రతలో తనను తాను సుస్థిరం చేసుకొంటుంది. ఇక్కడ గీత వివిధ శక్తుల ప్రవర్ధమాన కొలమానాన్ని అందిస్తుంది. నిష్కామ కర్మ యోగానికి కర్మ కౌశలాన్ని కేటాయిస్తుంది. అభ్యాసం, ఒక విధానాన్ని అభ్యసించడం,

ప్రయత్నాన్ని, అనుభవాన్ని పునరావృతం చేయడం అనేది ఒక గొప్ప శక్తివంతమైన అంశం; కాని దీనికంటే ఉత్తమమైనది జ్ఞానం, విషయాదులకు వెనుకనున్న సత్యం వైపుకు విజయవంతంగా దేదీప్యమానంగా విచారణను మళ్ళించడం ఈ చింతనా జ్ఞానం కూడా సత్యంపై ఒకానొక నిశ్శబ్ద సంపూర్ణ ఏకాగ్రతతోనే రాణిస్తుంది. తద్వారా చేతనకూడా దానిలోనే తుదకు వసిస్తుంది, దానితో పాటే సర్వదా ఒకటై ఉండిపోతుంది. ఇంకా మిక్కిలి శక్తివంతమైనది. తాను చేసే కర్మల ఫలితాన్ని త్యాగం చేయడం, ఎందుకంటే అది వెంటనే అలజడికి సంబంధించిన కారణాలనన్నింటినీ నాశనం చేసి పారేస్తుంది. దానం తటదే ఆంతరిక నిశ్చలతను, శాంతిని తెచ్చి పదిలం చేస్తుంది, నిశ్చలత, శాంతియే పునాది, దానిపై తక్కినదంతా శాంతిమయ శక్తి అధీనంలో పరిపూర్ణమూ, సురక్షితమూ అవ్వగలదు. అప్పుడు చేతన కూడా సునాయాసంగా, సంతోషంగా దానికదిగా దైవంలో సుస్థిరమై పరిపూర్ణతలో అవిచలితంగా ఉద్గమిస్తుంది. అప్పుడు జ్ఞాన, భక్తి సంకల్పాలు కూడా చెక్కుచెదరని నిశ్చలతా మృత్తిక నుండి వాటి శిఖరాలను శాశ్వత గగనతలానికి లేవనెత్తుకొంటాయి.

CWM 19:402-03 (SABCL 13:388-89) — *శ్రీ అరవిందులు*

రూపాంతరీకరించు మూడు ఆంతరిక చలనాలు

అంతర్గత కేంద్రంలో విప్లవం సాధించాలన్నా, నూతన రూపాంతరీకరణ రావాలన్నా మూడు నియమాలు అత్యంత అవసరం. కాని ఇవి కలిసి ఒకటిగా ఉన్నపుడే అది సాధ్యపడుతుంది. అవి విడివిడిగా ఫలితాన్ని సాధించలేవు. కలిసి ఒకటిగా పనిచేస్తేనే విప్లవాత్మకమైన రూపాంతరీకరణ సాధ్యపడుతుంది. అప్పుడే సముద్ధరణ పూర్తిగా నెరవేరుతుంది.

"జీవితం కోర్కెల సాధనకు కారణభూతమైనది" అనేది మొదటిది అని గ్రహించాలి. అందువల్ల "ఆకాంక్ష" అనేది ఆత్మకు కేంద్రస్థానంలో ఉంటుంది. జీవితం ఎలా సాగాలన్నా ఇదే ప్రేరకం అవుతుంది. ఇది జీవితంలోని సమస్యల వలయాన్నీ, అస్థిరమైన, అజ్ఞాత పూరితమైన బాధలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది.

ఇక దివ్యజీవనం సాధించాలంటే కోరికలను పూర్తిగా అంతమొందించాలి. వాటి స్థానంలో సుస్థిరమైన పరిశుద్ధమైన చలనశీలతను ప్రతిష్ఠించాలి. అప్పుడే

క్లేశభూయిష్టమైన ఆత్మ స్థానంలో శాంతియుత, దృఢతర సంతోషం నెలకొంటుంది. వ్యక్తిలోని 'చైత్యపురుషుడు' అప్పుడే వికసిస్తాడు. ఇక దివ్యస్ఫూర్తి జీవశక్తిగా వెలువడి అజ్ఞాత పూరిత స్పందనలను, అస్పష్ట మార్గగమనాన్ని విడచి దివ్యత్వ దిశగా పయనించగలదు.

ఇంతేకాదు. మనోమయ, ప్రాణమయ స్పందనలు చైత్యపురుషుని ఆవిర్భావానికి తోడ్పడే ఉపకరణాలుగానే ఉండాలి. చైత్యపురుషుడు దివ్యమార్గానికి దారిచూపే మార్గదర్శిగానే ఉండాలి.

చివరగా అహంను సంతృప్తిపరచే విధంగా ఉన్న జీవితం అంతర్థానమై మేలైన ఆధ్యాత్మిక వ్యక్తిత్వంగా మారాలి. అట్టి ఉనికియే జీవితానికి కేంద్రం. జీవితము భువిపైనే దివ్యత్వాన్ని సంపూర్ణంగా ప్రతిఫలించే విధంగాను, దివ్యశక్తిని అంతరంగంలో మేల్కొలిపే నమ్మకమైన సాధనంగాను తయారుకావాలి.

CWM 23:176-77 (SABCL20:166) — *- శ్రీ అరవిందులు*

అనృత అంతరాత్మ, యధార్థ అంతరాత్మ

మానవుని ముంగిట ప్రాణికోద్రేకం ఎదురౌతుంది. అది జంతు స్వభావంలాంటిదే! అది పెరిగి, పెరిగి 'అహంకారిత ఉద్రేకంగా' మారిపోతుంది. అంధ సహజాతం వలన ఏర్పడిన ప్రేమ దానిని శాసిస్తుంది. జీవితంలో ఉండే విభిన్న అసంపూర్ణతలు, వక్రమార్గాలు, నీచమైన భ్రష్టత్వాలు ఈ విధంగానే సంక్రమిస్తాయి. హృదయం ప్రలోభాలకు, కామవాంఛలకు గురియౌతుంది. కోపతాపాలు ప్రారంభం అవుతాయి. దురాశ, అల్పబుద్ధులు రావటం వలన జీవితం అస్పష్టశక్తిగా మారి, ప్రతి ఉద్రేకానికి బానిసగా మారుతుంది. వీటి కలయికయే అసత్య కామన.

హేతుబద్ధత ఇటువంటి స్థితిని తిరస్కరిస్తుంది. లేదా అదుపులో ఉంచాల్సిన అవసరాన్ని గ్రహిస్తుంది. కాని, ఈ నియంత్రణ కాని, 'అదుపు' కాని, అస్పష్టంగానూ, మోసపూరితంగానూ మారే అవకాశం ఉంది. అర్థంకాని అంతరంగ కుహరంలోని వెలుగులో సత్యాత్మ దాగి యుంటుంది. అక్కడికి దివ్యప్రకాశం ప్రవేశిస్తుంది. అదియే మన ఆత్మ. దాని శాశ్వత అంతర్గత ఉనికిని ఎవరూ గుర్తించలేరు. అందరికీ ఆత్మలు ఉన్నా, కేవలం కొద్దిమందికే ఆ సత్యం తెలుస్తుంది. అది నేరుగా వారికే కనబడుతుంది.

అక్కడ ప్రతిష్టితమై యుండేది దివ్య తేజస్సు దీపకళిక. మనకు సహజంగా సంక్రమించే అస్పష్ట భౌతికాన్ని నిలపియుంచేది అదే! దాని ఆధారంగానే చైత్యపురుషుడు వృద్ధిచెందగలడు. అదే మనలోని పరిపూర్ణ ఆత్మ, నిజమైన వ్యక్తి.

ఈ విధంగా చైత్యపురుషుడు అభివృద్ధి చెంది, హృదయంలో దివ్యత్వం స్పృశించగా, వ్యక్తి మరింతగా తన ఆత్మ స్వభావాన్ని అర్థంచేసుకోవడం ప్రారంభిస్తాడు. ఇక బాహ్య పాశవికత క్రమంగా కనుమరుగై, దివ్యత్వం స్పందనలు, చైతన్యము దివ్యత్వ దిశగా రూపొందుతాయి.

CWSA 23:150 - *శ్రీ అరవిందులు*

సాధన ప్రాథమిక తార్కికాధారం

సహేతుకతయే సాధనలో ప్రాథమికమైనది. ఇక్కడ రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. ఒకటి హృదయ కుహరాన్ని తెరచియుంచటం. రెండు అదే విధంగా మనో కేంద్రాన్ని కూడా తెరచియుంచడం. అప్పుడు అవి వాటి పరిధిని దాటి బయటకు వెళ్ళగలవు. హృదయం తెరచియుంటే చైత్యపురుషుని గుర్తించవచ్చు. మనోమయ కేంద్రం విచ్చుకుంటే ఊర్ధ్వచేతన అందుబాటులోనికి వస్తుంది. ఈ రెండింటి అనుబంధం 'సిద్ధి'కి మూలసూత్రం.

మొదట హృదయంకోసం విప్పారుతుంది. ఇక దివ్యత్వం భూమిమీదకు దిగిరావటం, ప్రకృతి మొత్తాన్ని నడిపించడం జరుగుతుంది. ఆకాంక్ష, ప్రేమ, భక్తిభావము, ప్రార్థన, సమర్పణా భావము అనేవి ఈ రకమైన సాధనకు ఆధారాలు.

ఇతర కోరికలనుండి మనం దూరంగా ఉండాల్సిందే! తదనంతర ఉన్మీలనం జరగాలంటే మనోచేతన కేంద్రీకృతం కావాలి. క్రమంగా దానిని కూడా దాటాలి. దివ్యత్వం, భూవాతావరణం లోనికి రావాలనే ఆకాంక్ష వలన దివ్యశక్తి, దివ్యతేజస్సు, దివ్యజ్ఞానము, దివ్యానందము మనలో ప్రవేశిస్తాయి. అదే శక్తి, అదే ప్రశాంతత.

CWSA 30:320 - *శ్రీ అరవిందులు*

చైత్య పురుషోన్మీలనం

మనిషి ఎక్కువగా బాహ్య, మనో, ప్రాణ, శరీరాలలోనే జీవిస్తూ ఉంటాడు. కాని అతనిలో మరింత ఎక్కువైన సంభావ్యతలతో అంతరంగ అస్తిత్వమూ ఉంది. దానికి అతడు మేల్కొనాలి - ఏలననగా, అతడు ఇప్పుడు దానినుంచి చాలా పరిమిత ప్రభావాన్ని మాత్రమే అందుకుంటున్నాడు. అది అతనిని మహత్తరమైన సౌందర్యము, సామరస్యత, ఆధిపత్యశక్తి, జ్ఞానముల నిరంతర అన్వేషణలోకి పురిగొల్పుతుంది. అలాచేయడం మూలంగా అతడు అతనిలోని నిజమైన అంతరాత్మను కనుగొంటాడు. అది బాహ్య మనో, ప్రాణ, భౌతిక మూలకాలతో కలగలిసిపోయిన మిశ్రమం కాదు. కాని వాటి వెనుకనున్న ఏదో ఒక మహావాస్తవికత. ఒక్కటే అయిన దివ్యాగ్నిలోని నిప్పురవ్వ. అతడు తన అంతరాత్మలో జీవించడం నేర్చుకోవాలి. దాని వల్ల పరిశుద్ధుడై అతడు తక్కిన తన ప్రకృతినంతా దాని ప్రేరణతో దివ్యసత్యం వైపుకు అమర్చాలి. దాని తరువాత ఒక ఊర్ధ్వోన్మీలనమూ, ఇంకా దివ్యసత్యపు ఉన్నతోన్నత ధర్మం అవతరణా కొనసాగగలదు.

CWSA 35:548 (SABCL 26:96)

ఈ యోగంలోని ప్రాథమిక సాక్షాత్కారాలు :

1. అంతరాత్మిక పరివర్తన : దాని ఫలితంగా హృదయ సంపూర్ణ అంకితభావమే ప్రధానోద్దేశమైపోయి, తలపుల, జీవితపు చర్యల పరిపాలకుడు నిరంతరంగా దివ్యమాత సంయోగంలోను, ఆమె దివ్య సన్నిధిలోను ఉండగలగడం.

2. మహోన్నత చేతన దివ్యప్రశాంతత, దివ్య ఆధిపత్య శక్తి దివ్య ప్రకాశము మొదలైనవి శిరస్సు, హృదయం ద్వారా మొత్తం అస్తిత్వంలోకి అవతరించి, శరీరకణాలనన్నింటిని ఆక్రమించుకొనటం.

3. ప్రతి ఒక్క చోటా అనంతంగా ఆ ఏకైకుని, దైవాన్ని, దివ్యమాతను గ్రహించడం ఆ అనంత చైతన్యంలో నివసించటం.

CWSA 30:319 (SABCL 24:1091)

మనలోని అంతరాత్మిక అంశ దైవం నుండి వచ్చినది. అది దైవంతో సంపర్కంలో ఉంటుంది. దాని మూలంలో అది దివ్య సంభావ్యత లతో నిండిన సృజనాత్మక కేంద్రం. అది ఈ నిమ్న అభివ్యక్తతలైన మనో, ప్రాణ, శరీరాల త్రిపుటికి దన్నుగా ఉంటుంది. ఈ దివ్యమూలకం అన్ని జీవ

అస్తిత్వాలలోనూ ఉంటుంది. కాని అది సాధారణ చేతనకు వెనుకగా దాగి స్థిరంగా ఉంటుంది. అది మొదట అభివృద్ధి చెంది ఉండదు. ఒకవేళ అభివృద్ధి చెందినదైనప్పటికీ ఎల్లప్పుడూ లేదా తరచుగానూ సమ్ముఖంలో (ముందు) ఉండదు. అది ఎంతమటుకు తనకు తాను వ్యక్తీకరించుకొంటుందంటే పనిముట్లలోని అపరిపూర్ణత సమ్మతించినంత వరకు, వాటి సాధనాలు మరియు వాటికున్న పరిమితులతో, అది చేతనలో భగవదనుగ్రహం ద్వారా వృద్ధిపొందుతుంది. తనలో ఒక ఉన్నతోన్నత చలనం ఉన్నప్పుడు ప్రతి ఒక్కసారి అది ఎక్కువైన బలంతో ప్రబలమవుతుంది. చిట్టచివరికి ఒక విధమైన గాఢతరమైన, ఉన్నతోన్నత గమనాల సమీకరణం జరిగినప్పుడు (రాశిగా ఏర్పడినప్పుడు), అప్పుడు చైతన్య వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది - దానినే మనం సాధారణంగా అంతరాత్మిక అస్తిత్వం (చైత్యపురుషుడు) అని పిలుస్తాం. ఈ చైత్య పురుషుడే ఎప్పటికీ వాస్తవమైనది. అయినా ఆధ్యాత్మిక జీవితంలోకి మానవుడు మరలటానికి నిగూఢ హేతువు అదే, సాధనాపథంలో అతడికి అత్యంత సహాయకారి. కాబట్టి యోగంలో మనం దానిని ముందుకు తీసుకురావలసి ఉంది.

CWSA 30:103 (SABCL 23:288)

....చైత్యమందున్నదే అంతరాత్మ లేదా దివ్యాగ్నిలోని రవ్వ. అదే వ్యక్తి పరిణామానికి భూమిపై ఆసరా. చైత్య పురుషుడే అంతరాత్మ - చేతన. అది తనకు తాను వృద్ధిపొందుతూ ఉంటుంది. లేదా మనో, ప్రాణ, శరీరాలు దాని పనిముట్లుగా జన్మనుంచి జన్మకు దైవంతో సంయోగానికి సర్వమూ సిద్ధమయ్యే పర్యంతం జరిగే దాని అభివ్యక్తి.

CWSA 28:113 (SABCL 23:291)

అంతరాత్మీకరణమంటే అర్థం నిమ్న ప్రకృతి మార్పు చెందడం, సరియైన దృష్టిని మనస్సులోకి, సరియైన ప్రేరణను అనుభూతిని ప్రాణికంలోకి, సరియైన గమనాన్ని, అలవాటును భౌతికంలోకి తేవటం - సమస్తమూ దైవం వైపుకు, ప్రేమ, ఆరాధన, భక్తి ఆధారంగా ఉన్నదానినంతటినీ - చిట్టచివరగా, ప్రతి ఒక్కచోటా అన్నింటిలో, అలాగే హృదయంలో దివ్యమాత దర్శనమునూ, ఆమె దివ్యశక్తి అస్తిత్వం మొదలగు వాటన్నింటిలో, విశ్వాసం, ఏకాగ్రత, సమర్పణలో పనిచేస్తున్న భావననూ కలిగి ఉండటం.

CWSA 30:281 (SABCL 24:1093)

అంతరాత్మిక రూపాంతీకరణలో మూడు ప్రధాన విషయాలున్నాయి.

1. మార్మిక అంతరంగ మనస్సు, అంతరంగ ప్రాణికం, అంతరంగ భౌతికముల ఉన్మీలనం. దాని ఫలితంగా ఒక వ్యక్తి బాహ్య మనస్సు, వెనుక ఉన్న మనస్సు ఎరుకను పొందడం.

2. అంతరాత్మిక అస్తిత్వం లేక అంతరాత్మ ఉన్మీలనం, ద్వారా అది ముందుకు వచ్చి, మనో, ప్రాణ, శరీరాలను శాసిస్తూ వాటన్నింటిని దైవం వైపు మరల్చడం.

3. ఆధ్యాత్మిక సత్యానికి నిమ్న అస్తిత్వం మొత్తం ఉన్మీలనం కావటం - ఈ చిట్టచివరి దానిని అంతరాత్మిక - ఆధ్యాత్మిక భాగం మార్పుగా పేర్కొనవచ్చు.

CWSA 30:332 (SABCL 24:1092)

పరిశుద్ధ ఆత్మ పుట్టుక లేనిది, మరణం లేదా పుట్టుక ద్వారా సాగిపోయేది కాదు, పుట్టుకకు లేక శరీర, ప్రాణ, మనస్సులకు లేక అభివ్యక్త మహాప్రకృతులకు స్వతంత్రమైనది. అది వీటికి కట్టుబడి పరిమితమైనది కాదు. వాటిని వహించి, ఆసరాగా ఉన్నప్పటికీ వాటి వల్ల అది ప్రభావితం కాదు. దానికి వ్యతిరిక్తంగా, అంతరాత్మ ఏదో ఒక రీతిలో జీవితంలోకి ప్రవేశించి, మరణం ద్వారా ఒక స్థితినుంచి మరొక స్థితికి సాగిపోతుంది - అది తనకు తాను మరణించనప్పటికీ. కారణం అది శాశ్వతం గనుక. అది భూతలంనుంచి ఇతర తలాలకు, తిరిగి భూ ఉనికికి మరలి వస్తుంది. ఈ విధమైన ప్రగతిశీలమైన పరంపరాక్రమంలో పరిణామం ద్వారా జన్మనుంచి జన్మకు పయనిస్తుంది. మానవ స్థితి వరకు అది అలా కొనసాగుతూనే ఉంటుంది. దాని ద్వారా పరిణమించి తనకు తాను ఒక అస్తిత్వం అవుతుంది. దానిని మనం చైత్య పురుష అంటాం. ఈ అస్తిత్వం పరిణామానికి దన్నుగా ఉంటూ, ఒక భౌతిక, ప్రాణిక, మానసిక మానవ చేతనను ప్రపంచానుభవం కోసం దాని పనిముట్లుగా అభివృద్ధి చేస్తుంది. అది ముసుగు వేసుకున్నదై అపరిపూర్ణంగా ఉంటుంది, కాని వృద్ధిపొందే స్వీయ వ్యక్తీకరణతో ఉంటుంది. ఇదంతా అది ముసుగు వెనుకనుంచి చేస్తుంది. కేవలం అపరిపూర్ణమైన పనిముట్లతో కూడిన అస్తిత్వం అనుమతించినంత వరకు అది తన దివ్యాత్మకు సంబంధించినదేనినో ఒక దానిని ప్రకటిస్తుంది. దానికి ముసుగు వెనుకనుంచి సామర్థ్యంతో బయటకు రావడానికి సంసిద్ధమవగలిగే ఒకానొక

సమయం ఆసన్నమవుతుంది. అది ఆదేశాన్నందుకున్నదై, తనకు సాధనమైన ప్రకృతినంతటినీ దివ్యసుసంపన్నత దిశగా మరల్చుతుంది. అసలైన ఆధ్యాత్మిక జీవితానికి ప్రారంభం ఇదే. ఇప్పుడు అంతరాత్మ తనకు తాను, అభివ్యక్తమైన మానసిక మానవ చేతనకంటే ఒక ఉన్నతోన్నత పరిణామానికి సమర్థంగా ఆయత్తమవుతుంది. అది మానసికం నుంచి ఆధ్యాత్మికతకు, ఇంకా క్రమానుగతమైన ఆధ్యాత్మికత ద్వారా అతిమానస స్థాయికి వెళ్ళగలుగుతుంది.

CWSA 30:536-37 (SABCL 23:438-39)

చైత్య పురుష మిగిలిన వాటన్నింటికీ వెనుకగా స్థిరంగా ఉంటుంది. దాని క్రియాశక్తి అసలైన అంతరాత్మ శక్తి. కాని అది ముందుకు బాహ్యంలోకి రావటం జరిగితే, అది తక్కిన వాటన్నింటినీ ముంచెత్తగలుగుతుంది. మనో, ప్రాణ, భౌతిక చేతనలు దాని ముద్రను (లక్షణాన్ని) తీసుకోగలిగినవై, దాని ప్రభావంతో పరివర్తన చెందగలుగుతాయి. ఉచితమైన రీతిలో ప్రకృతి అభివృద్ధి చెందినప్పుడు, మనసులో అంతరాత్మ సంబంధమైనది, ప్రాణికంలో అంతరాత్మ సంబంధమైనది, భౌతికంలో అంతరాత్మ సంబంధమైనది ఉంటుంది. అది ఆ విధంగా అక్కడ బలం కలిగినదై, ఉన్నప్పుడే ఎవరినైనా మనం అతడు అంతరాత్మ కలిగి యున్నాడని అనగలుగుతాం. కాని కొందరుంటారు, వారిలో ఈ మూలకం ఎంతగా లేకుండా ఉంటుందంటే, అసలు వారికి అంతరాత్మ ఉన్నదని నమ్మటానికి మనం మన విశ్వాసమును ప్రయోగించవలసి ఉంటుంది. చైత్య పురుష కేంద్రం భావోద్వేగ అస్తిత్వ కేంద్రం వెనుక ఉంటుంది. భావోద్వేగమే క్రియాశీలంగా అంతరాత్మకు అత్యంత సమీపంలో ఉంటుంది, కనుక అధికశాతం మనుషులలో భావోద్వేగకేంద్రం ద్వారానే అంతరాత్మను చాలా తేలికగా చేరగలగడం వారికి సాధ్యమవుతుంది. అంతరాత్మికీకరణమైన భావోద్వేగం ద్వారానే అది అత్యంత తేలికగా వ్యక్తీకరించబడుతుంది. కాబట్టి చాలామంది ఒక దానిని మరొక దానిగా పొరపాటుబడతారు. కాని వాటి రెండింటి మధ్య ఆకాశానికీ, భూమికీ ఉన్నంత తారతమ్యం ఉంది. సాధారణంగా భావోద్వేగాలు వాటి లక్షణంతో ప్రాణికానికే చెంది ఉంటాయి కాని అంతరాత్మిక ప్రకృతిలో భాగం కావు.

CWSA 28:188-89 (SABCL 23:339)

.... నీవు తెలుసుకోవలసిన అత్యంత ముఖ్యమైన విషయం హృదయంలో అంతరాత్మికాగ్నిని అభివృద్ధి చేసుకోవటం, సాధనకు నాయకుడుగా చైత్య పురుష ముందుకు రావాలని ఆకాంక్షించటం. ఆ విధంగా అంతరాత్మ చేస్తే, నీవు అంటూ ఉండే ఆ "శోధించబడని అహంకార గ్రంథులను (ముడులను)" అది నీకు చూపించి, వాటిని సడలించటం లేదా చైత్యాగ్నిలో జ్వలింపచేయడం చేస్తుంది. అంతరాత్మికాభివృద్ధి, మనో, ప్రాణ, భౌతిక చేతనలలో అంతరాత్మిక పరివర్తన అనేది అత్యంత ముఖ్యమైన విషయం. ఏలనంటే, భద్రంగా, సులభంగా ఉన్నతోన్నత అంతరాత్మిక అవతరణనూ, ఆధ్యాత్మిక పరివర్తననూ చేసేది అదే కనుక. అదిలేనిదే అతిమానసమనేది తప్పకుండా ఎల్లప్పుడూ బహుదూరంలోని అందని ద్రాక్షపండులాగానే ఉంటుంది.

CWSA 30:381 (SABCL 24:1095)

పవిత్రత, నిరాడంబరమైన చిత్తశుద్ధి, ఎటువంటి నటనా మరియు హక్కుభుక్తంగా కోరడాలూ లేనటువంటి స్వార్థాహంకార రహితమై ఎటువంటి కలగలపులేని స్వీయ-సమర్పణ అనేవి అంతరాత్మిక అస్తిత్వ సంపూర్ణ ఉన్మీలనకు నిబంధనలు.

CWSA 30:349 (SABCL 24:1099)

భక్తి (ఆరాధన) మరియు ఎక్కువెక్కువగా సంపూర్ణ అంతరంగ సమర్పణ అనేవి చైత్యోన్మీలనకు అత్యుత్తమ మార్గం.

CWSA 30:352 (SABCL 24:1132)

సూటైన చైత్య కేంద్ర ఉన్మీలన చాలా తేలికైనదే, ఎప్పుడంటే, కేవలం స్వార్థాహంకార - కేంద్రకానికి సంబంధించినదంతా బాగా ఎక్కువగా తక్కువైపోవడంతో పాటుగా, దివ్యజననియందు ప్రబలమైన భక్తి కూడా ఉన్నప్పుడు. ఒక ఆధ్యాత్మిక వినమ్రత, సమర్పణ భావన, ఆశ్రయించి ఉండటం (శరణాగతి) అనేవి ఆవశ్యక విషయాలు.

CWSA 30:352 (SABCL 24:1132)

.... ఆమె వర్ణించింది కచ్చితంగా సరైన ధ్యానంలో అనుభూతి పొందిన స్థితి - ఒక అంతరంగ విశ్రాంత స్థితి, అమిత శ్రమ లేని, ప్రశాంతమైన ఉన్మీలనం, ఆతురత లేదా తెగింపుతో తన వైపుకు గుంజుకోవటమనేది లేకపోవటం, దివ్యశక్తి క్రియాకలాపానికి సామరస్యతా పూర్వకంగా తనను

తాను అర్పించుకోవటం, అటువంటి ఆ ప్రశాంతతలో దివ్యశక్తి పనిచేస్తున్న దనే భావన, ఎటువంటి వ్యాకుతలతతోనూ జోక్యం చేసుకోకుండా ఒక విశ్రాంతిపూర్వక దృఢనమ్మకంతో అది పనిచేయటానికి సమ్మతినివ్వటం. నీకు, 'ఆ అనుభవం లేదా?' అని ఆమె నిన్నడిగినప్పుడు నీవు 'ఉన్నదనీ', 'బాగానే తెలుసుననీ' చెప్పావు. ఇప్పుడు ఆ స్థితే అంతరాత్మిక ఉన్మీలనకు ఆరంభం.

CWSA 30:221-222 (SABCL 24:1360)

నీ సాధన ఇంకా ఎక్కువగా మానసికంలోనే ఉంది. కాబట్టే ప్రయాసగానూ, నెమ్మదిగానూ ఉంటున్నది. అంతరాత్మిక ఉన్మీలనమే దానిని ఇంకా సంతృప్తికరంగా చేయడంతోపాటుగా శీఘ్రపురోగతినీ సాధ్యం చేస్తుంది.

CWSA 30:347 (SABCL 24:1109) *- శ్రీ అరవిందులు*

దైనందిన అభ్యాసానికి మార్గదర్శకత

నీవు పనిచేస్తున్న సమయంలో దైవాన్ని స్మరించకపోవడం అనేది పెద్దగా పట్టింపులేదు. ప్రస్తుతానికి పని ప్రారంభించేటప్పుడు తలచుకోవటం, అంకితం చేయడం అలాగే ముగించేటప్పుడు, ధన్యవాదాలు తెలపడం అనేవి తగినంతగా ఉండాలి. లేకపోతే కనీసం విరామం వచ్చినప్పుడైనా తలుచుకోవాలి. వ్యక్తులు పనిచేసే సమయంలో అన్ని సమయాలలో గుర్తుంచుకున్నప్పుడు (అది చేయవచ్చు) సాధారణంగా వారి మనస్సుల వెనుక భాగంలో అది ఉంటుంది లేదా ద్వంద్వ ఆలోచనలు సృష్టించబడతాయి. ద్వివిధ ఆలోచన, లేక ద్వివిధ చేతన, ఒకటి ముందుండి పనిచేస్తుంది, ఇంకోటి వాళ్ళ లోలోపల సాక్షిగా ఉండి గుర్తుంచుకొంటుంది. చాలాకాలంగా నాది ఇంకో మార్గం ఉంది. ఒక స్థితిలో పనులు వాటంతట అవే స్వయంగా జరిగిపోతాయి. వ్యక్తిగత ఆలోచన ప్రమేయం లేకుండా లేదా మానసిక చర్య లేకుండా జరిగిపోతుంది. అదే సమయంలో దైవంలో చైతన్యం మౌనంగా ఉంటుంది. ఒక సరళమైన నిరంతర ఆకాంక్ష, సమర్పణా సంకల్పాలతో చేసే ప్రయత్నం వల్ల పెద్దగా అది రాదు, లేదా బాహ్యా అస్తిత్వంనుండి అంతర అస్తిత్వాన్ని వేరు చేస్తూ చేసే ప్రయత్నం వల్ల గాని జరుగదు.

పనిచేయడానికి ఆకాంక్ష మరియు అంకితమైన సంకల్పంతో ఒక గొప్ప దివ్యక్రియా శక్తిని పిలిస్తే అది రావడానికి కొంతమందిలో చాలా యెక్కువ కాలం పట్టినప్పటికీ ఆ పద్ధతి గొప్ప ఫలితాలను తీసుకువస్తుంది. సాధన గొప్ప రహస్యం ఇదే! కేవలం బుద్ధి ప్రయత్నంతో అన్ని పనులు చేయడం కాకుండా వెనక ఉన్న శక్తితో పనులు ఎలా చేయించాలి అన్నది తెలుసుకోవాలి. బుద్ధి ప్రయత్నం అనవసరమని అలాగే దానికి ఎటువంటి ఫలితం ఉండదని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. ప్రతీదానినీ తనకు తానుగా చేద్దామని బుద్ధి ప్రయత్నిస్తే అది అందరికీ, ఆధ్యాత్మిక అతిబలాఢ్యులకు తప్ప పెద్ద శ్రమతో కూడిన కృషిగా తయారవుతుంది. మరో పద్ధతి కోరదగినది, దగ్గరదారి అని చెప్పడం కూడా నా ఉద్దేశ్యం కాదు. నేను చెప్పినట్లుగా ఫలితం చాలా ఎక్కువ సమయం తీసుకోవచ్చు. సాధన ప్రతి పద్ధతిలో ఓర్పు మరియు దృఢమైన తీర్మానం అనేవి చాలా అవసరం.

బలవంతులకు బలం అనేది సరైనదే కానీ ఆకాంక్ష, దానికి సమాధానం చెప్పే దివ్యకృప అనేవి మాత్రం పూర్తిగా అపోహలు కావు; అవి ఆధ్యాత్మిక జీవితంలో గొప్ప సత్యాలు. జఔూా 29:215 (జూాదీజూ 23:529-30)

అన్ని పనులు కూడా చాలా నిశ్శబ్దంగా లోపలినుండి చేయాలి - పనిచేయడం, మాట్లాడడం, చదవడం, రాయడం ప్రతీదీ నిజమైన చేతనలో భాగంగా చేయాలి. సాధారణ చైతన్యంతో కూడిన ఒక శాంతిలేని కదలికతో చెదరగొట్టబడి ఉండకూడదు.

CWSA 29:254 (SABCL 23:692)

అంతర్గత ఏకాగ్రత సాధనాంశాలు :

1. హృదయంలో చైతన్యాన్ని నిలపడం, అక్కడ ఒక భావన మీద, రూపం లేక దివ్యమాత నామం మీద నీకు ఏది తేలికగా అనిపిస్తే దానిమీద ఏకాగ్రత నిలపడం.

2. హృదయంలో ~~ఈ~~ ఏకాగ్రత వల్ల క్రమంగా, ప్రగతి శీలంగా మనస్సు నిశ్చలత ఏర్పడుతుంది.

3. హృదయంలో దివ్యమాత ఉనికి కొరకు ఒక ఆకాంక్ష, మనసు జీవితం కర్మల నియంత్రణ.

CWSA 29:225 (SABCL 23:533) - *శ్రీ అరవిందులు*

శ్రీ అరవిందులు సాధకుడికి ఇచ్చిన మంత్రరూపంలో ప్రార్థన

ఓమ్ శ్రీ అరొబిందో మీరా
నా మనస్సుని, నా హృదయాన్ని, నా జీవితాన్ని
నీ కాంతికి, నీ ప్రేమకి, నీ శక్తికి తెరువు.
అన్నింటియందు నేను దైవాన్ని దర్శించెదగాక.

CWSA 22:511 (SABCL 26:512)

శ్రీ అరవిందులు ఒక అంతేవాసి అయోమయస్థితిని సరిచేస్తారు.

నువ్వు ఎక్కడ ఉన్నావు? ఇక్కడ దివ్యమాత సన్నిధిలో, నాకు దగ్గరగా. నువ్వు ఎక్కడికి వెళ్ళుచున్నావు? అంకిత భావం, సేవ ద్వారా దైవంతో ఐక్యం పొందడం వైపు. ఇక్కడ నువ్వు ఏమి చేస్తున్నావు? సేవ, దైవానికి నిన్ను నీవు అర్పించుకొంటున్నావు. దివ్యమాత నీకు రాసినట్లుగా, మిగతా అంతా నీ సరళత, సంపూర్ణత్వంతో నీకు నీవు ఏమి ఇచ్చుకొంటున్నావో, ఏమి సేవ చేస్తావో దాని మీద ఆధారపడి ఉంటుంది.

CWSA 18:182-83 (SABCL 26:512)



నన్ను చూచిన వారు ఇక దు:ఖించరు

సావిత్రి.684

క్షణ మాత్రమైనను దీనిని మరువవద్దు

ఇదంతా స్వయంగా ఆయన నుండి ఆయనచే సృష్టించబడింది అని ఒక్క క్షణం కూడా మరచిపోకూడదు. ఆయన ప్రతిదానిలో ఉండటమే కాదు, ఆయనే సర్వం కూడా. వ్యత్యాసాలు అన్నవి కేవలం ప్రకటన, అభివ్యక్తీకరణలో మాత్రమే ఉన్నాయి.

మీరు దీన్ని మరచిపోతే, ప్రతిదీ కోల్పోతారు.

ప్ర : దైవం అన్నింటిలోను ఉంటుందా, చెత్తబుట్టలో కూడా?

విశ్వమంతా దైవస్వరూపమే. కానీ ఈ అభివ్యక్తీకరణ పూర్తిగా తన మూలపు ఎరుకలేని అచేతన స్థితిలో ప్రారంభమయి కొద్ది కొద్దిగా ఈ చైతన్యం వైపు లేస్తుంది.

CWM 15:5

దైవం ఒక్కటి సత్యం - మిగిలినదంతా అసత్యం. దైవం ప్రతిచోటా ఉంటుంది. పాపిలో అయినా సాధువులో అయినా.

7 ఏప్రిల్ 1958

దైవం ఒక్కటే యథార్థం - మిగిలినదంతా భ్రమ. అయినప్పటికీ దైవం ప్రతిచోటా ఉంటుంది. అజ్ఞానిలో అలాగే ఋషిలో కూడా.

8 ఏప్రిల్ 1958

దైవం ఒక్కటే ప్రేమ - మిగిలినదంతా స్వార్థపూరిత భావావేశం. కానీ దైవ ప్రేమ ప్రతిచోటా ప్రతిదానిలో ఉంటుంది.

- 14 ఏప్రిల్ 1958, వైట్ రోజెస్, పుట 39, 1973 *ed.*

దైవం తనని తాను భౌతిక తలంలో అందం ద్వారా, మానసిక తలంలో జ్ఞానం ద్వారా, ప్రాణిక తలంలో శక్తి ద్వారా, అంతరాత్మిక తలంలో ప్రేమ ద్వారా వ్యక్తపరుచుకొంటాడు.

మనం తగినంత పురోగతి సాధించినపుడు, ఈ నాలుగు అంశాలు ప్రేమతో నిండిన, ప్రకాశవంతమైన, శక్తివంతమైన, అందమైనవిగా, అన్నింటినీ కలిగి ఉండి, అన్నింటిలో వ్యాపించి ఒకదానికొకటి ఒకే చైతన్యంతో ఏకమవుతాయని మనం కనుగొంటాము.

విశ్వ నాటకాన్ని సంతృప్తి పరచటానికి మాత్రమే ఈ చైతన్యం అభివ్యక్తీకరణకు గల పరిపరి విధాలుగా లేదా అంశాలుగా విభజించబడుతుంది.

CWM 15:6

అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటే, ప్రపంచం అది ఉన్నట్లుగా అది కనిపించినట్లుగా చూడటం సరికాదు. మానవ మేధస్సు ఈ ప్రపంచం భగవంతుని పొరపాటు అయి ఉంటుందని, ఈ అభివ్యక్తీకరణ లేదా సృష్టి ఖచ్చితంగా కోరిక ఫలితమని నిర్ణయించింది. తనను తాను వ్యక్తపరచాలనే కోరిక, తనను తాను తెలుసుకోవాలనే కోరిక, తనను తాను ఆనందించాలనే కోరిక. అందువల్ల చేయవలసిన ఏకైక పని ఏంటంటే, కోరికను దాని ఘోరమైన పరిణామాలను నిరాకరించడం ద్వారా ఈ తప్పును అంతం చేయడం.

CWM 15:9

ఇక్కడ ఉన్న ఖచ్చితమైన నిజాలు ఎవరికీ తెలియదు. ప్రతి ఒక్కరూ తమకు తెలిసినట్టుగా మాట్లాడతారు. కానీ వాస్తవానికి ఎవరికీ తెలియదు.

ఒకరోజు అందరికీ సత్యం వెల్లడి చేయబడితే, అన్నిచోట్లలాగే ఇక్కడ కూడా చాలామంది ప్రజలు తమ అజ్ఞానం, వారి తప్పుడు వివరణలు గురించి భయపడతారు.

కాబట్టి అందరూ శాంతితో ఉండాలని, అన్ని తీర్పులకు దూరంగా ఉండాలని నేను సలహా ఇస్తున్నాను - ఇది సురక్షితమైనది.

శ్రీమాత

***22 మార్చి 1967, వైట్ రోజెస్, పుట 160, 1973** ed.*

ఆరంభ బిందువు

సత్యాన్ని కనుగొనడానికి భూమిని విడిచిపెట్టాల్సిన అవసరం లేదు. ఆత్మను కనుగొనటానికి జీవితాన్ని విడిచి పెట్టాల్సిన అవసరం లేదు. దైవంతో సంబంధం కోసం ప్రపంచాన్ని వదులుకోవడం లేదా పరిమిత విశ్వాసాలను కలిగి ఉండటం అవసరం లేదు. భగవంతుడు అన్ని ప్రదేశాలలో, ప్రతిదానిలో ఉన్నాడు. అతని దర్శనం కాకుంటే... మనం ఆయనను కనుగొనటానికి కష్టపడకపోవడమే కారణం. ఇది చెప్పడానికే శ్రీఅరొబిందో వచ్చారు.

కేవలం నిజాయితీ గల ఆకాంక్షతో దీన్ని మనం చేయగలం. మనలో మూసి ఉన్న తలుపును తెరిచి కనుగొనండి. అది మన జీవిత ప్రాముఖ్యతను మార్చేస్తుంది. మన ప్రశ్నలన్నింటికీ సమాధానమిస్తుంది. మన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుంది. మనకు తెలియకుండానే మనం కోరుకునే పరిపూర్ణతకు దారి తీస్తుంది. ఆ వాస్తవికత మాత్రమే మనలను సంతృప్తిపరచగలదు, శాశ్వతమైన ఆనందాన్ని, సమతుల్యతను, శక్తిని, జీవితాన్ని ఇవ్వగలదు.

ప్రారంభస్థానం : అది కావాలి, నిజంగా కావాలి, అదే కావాలి.

తదుపరి అడుగు : అన్నింటికంటే, దాని గురించి ఆలోచించడం

తర్వాత : ఏం జరుగుతుందో చూడాలి మరి

ఏదో జరుగుతుంది. తప్పకుండా ఏదో జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వివిధ రూపాలలో జరుగుతుంది.

CWM 9:274-75

బాహ్యాంతర విషయాలతో ఉన్న మొత్తం గుర్తింపు నుండి మన చైతన్యం ఉపసంహరించుకోవడం, మనం కనుగొనాలనుకునే దానికోసం అంతర్గత ఏకాగ్రతను ఉంచడం మొదటి కదలిక.

ప్రతి ఒక్కరు కనుగొనాలనుకుంటున్న సత్యం.

ఇదే మొదటి కదలిక.

CWM 7:354-55 శ్రీమాత

ఓ ప్రభూ, నానుండి నన్ను విడిపించు

శ్రీమాత ప్రార్థనలు, ధ్యానములు

ఎప్పుడూ యుద్ధాన్ని తప్పించుకొనే నా ధైర్యం ఎలాంటి ధైర్యం? ధైర్యం, శక్తి, పరాక్రమం, నిశ్శబ్ద పట్టుదల పూర్తిగా నిండిన బలమైన మనిషిలా నేను ఎప్పుడు తయారౌతాను; శూన్యంలా నేను అదృశ్యమై శక్తి వ్యక్తీకరించే పరికరంలా ఎప్పుడు మలచబడతాను? జడత్వం లేని ఏకత్వ చైతన్యం ఎప్పుడు నిలుస్తుంది? ఎలాంటి బలహీనత లేని దివ్యప్రేమ నాలో ఎప్పుడు జనిస్తుంది?

ఓ భగవంతుడా! నాలో ఆలోచనలన్నీ అంతమైనప్పుడే ఈ ప్రశ్నలన్నింటినీ అడుగుతున్నాను. సమాధానానికి నా చేతనలో వెతికాను. దొరకలేదు. వ్యక్తిత్వంలో వెతికాను ఎక్కడా దొరకలేదు. నా వ్యక్తిగత సంకల్పంలో వెతి కాను. అక్కడా లేదు. నీ కోసం వెతికాను. అంతా నిశ్శబ్దం. నిశ్శబ్దం. నిశ్శబ్దం.

ఆ నిశ్శబ్దంలో మీ స్వరాన్ని వింటున్నాను. "సమగ్రంగా ఎలా మరణించాలో నీకు ఎప్పటికీ తెలియదు. ఎప్పుడూ ఏదో తెలుసుకోవాలనీ నిదర్శనంగా ఉండాలనీ అర్థం చేసుకోవాలనీ కోరుకొనేది నీలో ఎప్పుడూ ఏదో ఉంది. నా నుండి నిన్ను వేరు చేసే చివరి అడ్డంకిని కూడా ఎలా బ్రద్దలుకొట్టాలో నేర్చుకొని పూర్తిగా సమర్పించుకో. కపటం లేకుండా పూర్తిగా సమర్పించుకో" ఓ భగవంతుడా, అలాగే తయారవ్వాలని చాలా కాలంనుంచి అనుకొంటున్నాను. కాలేకపోయాను. అలా తయారవడానికి కావలసిన శక్తినిప్పుడివ్వగలవా?

భగవంతుడా, నా ప్రియశాశ్వత గురూ, నన్ను వేదనాభరితం చేసే ఈ నిరోధాన్ని భగ్నం చెయ్యి, నా నుండి నన్ను విడిపించు.

CWM 1:19-20 — *శ్రీమాత*

ఆధ్యాత్మిక పునర్జన్మ - కర్మ నుండి స్వేచ్ఛ

గత సంబంధాలు, పరిమితులన్నింటినీ నిరంతరం తిరస్కరిస్తూ ప్రతి నూతన క్షణమూ క్రొత్తగా జీవించడం ప్రారంభించడమే ఆధ్యాత్మిక పునర్జన్మ. అదే కర్మ అని పిలువబడే దానినుండి స్వేచ్ఛ. అది గత చర్యల ప్రవాహము. ఇంకో విధంగా చెప్పాలంటే ప్రకృతి కార్యకారణ సామాన్య కార్యకలాపాలైన బంధాలనుండి విడుదల. చేతనలో ఈ విధంగా గతాన్ని సమూలంగా పెకలిస్తే, తప్పులు, పొరపాట్లు, లోపాలు, స్మృతిలో దృఢంగా మిగిలి ఉండి, జలగలా మన ప్రాణశక్తిని పీల్చేవి కూడా వదిలిపోయి స్వేచ్ఛగా సంతోషంగా మనల్నుంచుతాయి. ఇది ఆలోచనగా వున్న స్వేచ్ఛే కాదు; చాలా దృఢమైనది, వ్యావహారికమైనది, భౌతిక వాస్తవం. నిజానికి మనం స్వంతత్రులం. మనల్నేదీ బంధించదు. బాధించదు. బాధ్యతల భారం లేదు. మన గతాన్నంతా త్రోసిపుచ్చివేయాలంటే, ఎదుర్కోవాలంటే కేవలము పశ్చాత్తాపము, అలాంటి

కార్యాలు చేయడం వలన రాదు, మార్పు చెందని గతం అసలెప్పుడైనా ఉన్నదని, మన సమస్త కట్టుగొయ్యలనుండి మనలను విడిపించే వివేకంగల చేతానస్థితిలోనికది ప్రవేశించగలదనే విషయాన్ని మనం తప్పక మరచిపోవాలి.

కర్మబంధాలనుండి స్వేచ్ఛనొంది ఎప్పటికీ దైవంతో ఐక్యమయ్యే చైత్యపురుషుడిలోకి ప్రవేశించడమే. ఆధ్యాత్మిక పునర్జన్మ. చైత్యపురుషుడి ఎరుక లేక అది సాధ్యపడదు. ఒకసారి మనలో ఉండే ఆత్మనెరిగి ఉండి దైవానికి పూర్తిగా ఎపుడు సమర్పించుకుంటామో అపుడు బంధమంతా కరిగిపోతుంది. అప్పుడు జీవితం క్రొత్తగా ప్రారంభమౌతుంది. గతం పూర్తిగా కరిగిపోయి జీవితం నూతనంగా ప్రారంభమౌతుంది. ఈ విశ్వం అనుభవమంతా అదృశ్యమైపోయి ప్రతి క్షణం ప్రతిదీ క్రొత్తగా సృష్టించబడి జీవిస్తుంది. అదే ఆధ్యాత్మిక పునర్జన్మ ఉన్నత శిఖరం.

CWM 3:176-77 శ్రీమాత

మనసును నిశ్చలం చేయడమెలా?

ప్ర : మనసులో చర్చలనాపడమెలా?

ఎంత సాధ్యమయితే అంత తక్కువ మాట్లాడటం ప్రథమ నియమం.

ఆ క్షణంలో చేస్తున్న దానినే ఆలోచించడం, చేయవలసినదేమిటో లేక ఇంతకుముందు చేసినదేమిటన్నవి ఆలోచించక పోవడం రెండవ నియమం.

గతమేమిటో లేక కానున్నదేమిటోనని ఎప్పుడూ ఊహించకు.

నీ భావాలలో నీవెంత నిరాశావాదాన్ని ఆపగల్గితే అంతగా ప్రయత్నపూర్వక ఆశావాదివి కాగలవు.

అమ్మా, జోక్యం చేసుకోవడాన్నుండి మనసునెలా ఆపగల్గేది?

ఆహా! ప్రథమంగా నీవు సంకల్పించాలి, తర్వాత అల్లరి చేసే మనుషులకు చెప్పినట్లు, "నిశ్శబ్దం పాటించు, నిశ్శబ్దంగా, నిశ్శబ్దంగా ఉండు!" అని చెప్పాలి; మనసు దాని సలహాలన్నింటితో వచ్చినప్పుడు నీవిది చేయాలి. దానిని శాంతింపజేయి, సమ్మతింపజేయి, మౌనంగాజేయి. ప్రథమ విషయం దానిని వినవద్దు, ఇవన్నీ వచ్చిన వెంటనే చాలా సమయం పాటు, ఈ ఆలోచనల న్నింటిని తాను చూసి, అర్థంజేసుకోవాలనుకొని వింటాడు; తర్వాత సహజంగా ఆ దుర్బలుడు నీకు దాని పట్ల అమితమయిన ఆసక్తి ఉన్నట్లు నమ్ముతాడు;

దాని కార్యకలాపాలనది పెంచుతుంది. వినవద్దు. శ్రద్ధ కనపరచవద్దు. అపరిమితమయిన శబ్దమది చేస్తే దానికి చెప్పాలి; నిశ్చలంగా ఉండు", అని చెప్తూ నీకు నీవే అమిత శబ్దం చేయకుండా ఉండు! అర్థమయిందా? "నిశ్శబ్దంగా ఉండండి" అంటూ శబ్దం చేసే ఇతరుల కంటె ఇంకా బిగ్గరగా అరుస్తూ శబ్దం చేసే వాళ్ళను అనుకరించవద్దు.

CWM 6:140-41

.... పూర్తి నియంత్రణలో లేనిదేదో కాని అప్పటికే ఏదో విధంగా ఒక దశకు ప్రతినిధి అయితే : దీనిని మీ తలలో చేయగలగడం (అమ్మ తమ హస్తాన్ని తమ కనుబొమ్మలకడ్డంగా కదిలించారు), కదలికలన్నీ లేకుండా జేయడానికి, ప్రకంపనల నాపడం జేసే సామర్థ్యముండాలి. మానసిక ఉపరితలం మృదువుగా అవుతుంది. దాదాపు పుస్తకం ఖాళీ పేజీ వద్ద తెరిచి నట్లుగా ప్రతిదీ ఆగిపోతుంది, భౌతికంగా అయినట్లు తెలుస్తుంది.... ఖాళీ.

ఇంటి వద్ద ఉన్నపుడు కొంచెం ప్రయత్నించు, నీవే చూస్తావు. ఇదెంతో ఆసక్తికరం. కాబట్టి, ఒక బిందువు ఎక్కడ తన తలలో నాట్యం చేస్తుంటుందో ఆ స్థలానికి చేరతావు. ఆలోచనల వలన ఇబ్బంది పడుతుండడం గురించి ఫిర్యాదు చేస్తుండే, ఎవరో ఒకరికి అతని తలలో శ్రీఅరవిందులిది చేయడం చూశాను. ఇదేదో వారి చేయి బయటికొచ్చి నాట్యం చేస్తున్న చిన్న నల్లని బిందువును (వ్రేళ్ళ అంచులతోనన్న సంజ్ఞ చేసి చూపి) తానొక క్రిమిని పట్టుకున్నట్లు పట్టుకొని వారు దానిని దూరంగా విసిరివేసినట్లుగా విసిరేశారు. అంతే అంతా నిశ్చలం, నిశ్శబ్దం, కాంతివంతం... అది చాలా స్పష్టంగా కన్పించేలా, వారేమీ చెప్పకుండా దానిని బయటకు తీశారు - అది ముగిసిపోయింది.

CWM 9:253-54

సూటిగా మీ మనసును మౌనంగా జేయడానికి ప్రయత్నిస్తే ఇది కష్టయిన పని, దాదాపు అసాధ్యం; మనసు అమిత పదార్థభాగం దాని శాశ్వత కలాపాన్నెప్పటికీ ఆపదు. అది ఓ ఆగని నమోదు యంత్రంలాగా సాగిస్తూనే ఉంటుంది. ఇది నమోదు చేసినదాన్నంతా తిరిగి అప్పజెప్తుంది. దీనినాపడానికి ఓ మీట అక్కడ ఉంటే తప్ప, ఇది నిరంతరాయంగా కొనసాగుతూ, కొనసాగుతుంటుంది. మరొక రకంగా మీ చేతనను ఉన్నత రంగంలోనికి, సాధారణ మానసంపైకి తరలించడం నిర్వహించి వెలుగుకు ఈ తెరుచుకోవడం మనసును నెమ్మదింపజేస్తుంది. ఇదెంతో సమయంపాటు

కలియబెట్టదు, ఆ విధంగా లభించిన మానసిక మౌనం నిరంతరంగా ఉండగలదు. నీవొక్కసారి ఈ రంగంలోనికి ప్రవేశించితే దానినుండి ఎప్పటికీ బయటకు రాకపోవచ్చు - బాహ్యమనసెప్పుడూ శాంతంగా ఉండిపోతుంది.

ఉన్నత వెలుగు కోసం ఆకాంక్షించడం నిజమయిన ఏకైక పరిష్కారం.

CWM 6:253-54 *శ్రీమాత*

స్వీయ ప్రకృతి పరివర్తనం

... ఒక వ్యక్తి స్వభావాన్ని మార్చుకొనలేకపోతే యోగాన్ని అభ్యసించే ప్రయాస అనవసరమని శ్రీ అరవిందులు మనకు చెప్తున్నారు. నిర్దిష్టంగా స్వభావాలను మార్చేందుకే యోగాన్ని అనుసరిస్తారు. లేకపోతే దానికి అర్థమేలేదు. జఔపీ **4:333**

నీ శీలం, నీవు జీవించే విధానం, పరివర్తనం చెందుతాయని వాటిని మర్పించడమే, అత్యంత ప్రధాన సమర్పణ నీ స్వంత స్వభావాన్ని నీవు సమర్పించుకోలేకపోతే, ఎప్పటికీ ఈ స్వభావం మారదు. అందువల్లనే ఇది చాలా ముఖ్యమైనది. నీవు కొన్ని విధాలుగా అర్థం చేసుకొనుట, కొన్ని విధాలుగా ప్రతిస్పందించుట, కొన్ని విధాలుగా అనుభూతి చెందుట, కొన్ని రకాలుగా పురోగతి చెందుట వాటన్నింటికీ మించి జీవితాన్ని చూసే ప్రత్యేక విధానం, దానినుండి కొన్ని విషయాలను ఆశించడం - గనుక, దానిని నీవు తప్పనిసరిగా సమర్పించుకోవాలి. అంటే నీవు నిజంగా దివ్యకాంతిని స్వీకరించాలనుకొంటే, నీవు పరివర్తన చెందాలనుకొంటే నిన్ను నీవు పూర్ణంగా సమర్పించుకోవాలి - నీ జీవన విధానాన్ని ఉన్మీలనం చేయడం ద్వారా దానిని సమర్పించు, సాధ్యమైనంత గ్రహించే విధంగా ఉండు. దానివలన నీవు ఏ విధంగా ఉండాలో ఆ విధంగా ఉండేటట్లు దివ్య చైతన్యం చూస్తుంది. ప్రత్యక్షంగా పనిచేయవచ్చు ఈ అన్ని కదలికలను మరింత సత్య కదలికలుగా, మరింతగా నీ స్వంత సత్యంకు అనుగుణంగా ఉండేటట్లు పనిచేస్తుంది. ఒక వ్యక్తి చేసే దానిని సమర్పించడం కంటే ఇది అనంతంగా చాలా ముఖ్యం. ఒక వ్యక్తి చేసేది ఇది. ఒక వ్యక్తి తాను చేసే దానిని సమర్పించడం కన్న (అతను చేసేదీ ముఖ్యమే. అది చాలా స్పష్టం) అతడేమై ఉన్నాడో దానిని సమర్పించడం మరింత ముఖ్యం. అతడు దేన్నైలా చేస్తున్నాడనే దానికన్న ఏ చేతనతో చేస్తున్నాడనేది చాలా ముఖ్యం.

CWM 4:373 *శ్రీమాత*

దైవంతో యేకతను సిద్ధింపజేసుకోవడం

ప్ర : శ్రీమాతా, రాలిపోతున్న నక్షత్రాన్ని చూస్తున్నపుడు ఆ క్షణంలో ఏదైనా కోరుకుంటే ఆ కోరిక ఒక్క సంవత్సరంలోనే నెరవేరుతుందని అంటారు కదా, అది వాస్తవమేనా?

దాని అర్థం నీకు తెలుసా? ఆ నక్షత్రం కనిపించే సమయంలో ఆ కోరిక రూపొందాలి. అది ఎంతో సేపు ఉండదు, ఉంటుందా? అయితే నక్షత్రం కనిపిస్తున్నపుడే కోరికను రూపొందించుకుంటే, దానర్థం అక్కడ అది ఎల్లప్పుడూ ఉంది, ప్రస్తుతం చైతన్యంలోని ముందుభాగంలో ఉంది అని అర్థం - ఇది సాధారణ విషయాలకు వర్తించదు. దానితో దానికి ఏ సంబంధం లేదు. అది ఒక ఆధ్యాత్మిక కోరికకు సంబంధించినది. విషయం ఏమిటంటే ఆ క్షణంలోనే ఆధ్యాత్మిక అభిలాషను నీవు రూపొందించుకోగలిగితే, దానర్థం నీ చైతన్యం ఉపరితలంలోనే అది ఉన్నట్లు, నీ చైతన్యాన్ని అది శాసిస్తుంది. తప్పనిసరిగా నీ చైతన్యాన్ని శాసించేదానిని చాలా సులభంగా గ్రహించవచ్చు.

~~ఈ~~ ప్రయోగం చేసే అవకాశం నాకు కలిగింది. ఖచ్చితంగా ఇదే. నక్షత్రం ప్రయాణిస్తున్న సమయంలోనే, ఆ క్షణంలోనే చైతన్యం నుండి లేచింది, "నా దేహానికి దైవంతో ఏకత్వం సిద్ధించాలి".

ఆ సంవత్సరం ముగిసేలోగా, అది జరిగింది...

కారణం నాపూర్తి చైతన్యాన్ని అది శాసించినది. నేను దేని గురించి ఆలోచించలేదు. అయితే నేను దానిని మాత్రమే కోరుకున్నాను. దాని గురించే ఆలోచించాను. దాని కోసమే పని చేసాను. అందువలన సాధారణంగా పూర్తి జీవితకాలం పట్టేది - కనీసం ముప్పై ఐదు సంవత్సరాల సమయమని చెపుతుంటారు. పన్నెండు నెలలు గడిచేలోపే జరిగింది.

ఎందుకంటే నేను దాని గురించే ఆలోచించడం, నక్షత్రం ప్రకాశించిన వెంటనే నేను రూపొందించగలిగాను - సందిగ్ధమైన అభిప్రాయంగా కాదు - స్పష్టమైన పదాలతో దానిని రూపొందించాను.

CWM 8:211-12 — *శ్రీమాత*

జీవితం, కర్మల స్వల్ప వివరాలు, ప్రతి ఆలోచన కదలిక, సంవేదన, అనుభూతి కూడా, సాధారణంగా తక్కువ ప్రాధాన్యత ఉన్నప్పటికీ, "దైవానికి ఒక సమర్పణగా దానిని నేను ఆలోచించానా, దైవానికి ఒక సమర్పణగా దీనిని నేను అనుభూతి చెందానా?..." అని నిన్ను నీవు ప్రశ్నించుకొంటూ దాని వైపు చూసిన క్షణమే అవి విభిన్నంగా మారుతాయి. నీ జీవితంలోని ఈ ప్రతీ క్షణాన్ని నీవు మరలా గుర్తుచేసుకుంటే గతంలో ఉన్న దృక్పథం ఇపుడు పూర్తిగా విభిన్నంగా మారుతుంది. జీవితం ఉన్నతంగా ప్రకాశవంతంగా మారుతుంది.

CWM 4:133

శ్రీమాత నీతో ఎల్లప్పుడూ ఉన్నట్లు గుర్తుంచుకో. ఆమెతో ఈ విధంగా సంభాషించు. ఆమె అన్ని ఇబ్బందుల నుండి నిన్ను బయటకు లాగివేస్తుంది :

"నా మేధస్సు కాంతివి, నా అంతరాత్మ పరిశుద్ధతవు, నా ప్రాణిక సుస్థిర బలానివి, నా దేహ సహనశక్తివి అయిన శ్రీమాతా! నేను నీ పైననే ఆధారపడతాను. పూర్తిగా నీ వాడిని కావాలనుకుంటున్నాను. మార్గంలోని అన్ని అడ్డంకులను అధిగమింపజేయి"

CWM 15:230

నిరంతరం దైవ సమక్షంలో జీవించు. ఈ సమక్షమే నిన్ను కదలిస్తున్న, నీవు చేసేదంతా చేయిస్తున్న భావనలో జీవించు. నీ అన్ని కదలికలను దానికి సమర్పించు. ప్రతీ మానసిక చర్య మాత్రమే కాక ప్రతీ ఆలోచన, భావన, సంవేదన కూడా ఆమెకు సమర్పించు. అంతేకాకుండా చాలా సాధారణమైన, బాహ్యచర్యలైన తినడం వంటి వాటిని గూడా ఆమెకు సమర్పించు. నీవు తింటున్నపుడు, నీద్వారా దైవం తింటున్నట్లు నీవు అనుభూతి చెందాలి.

CWM 3:23 *శ్రీమాత*

అనుబంధం

(మదర్ దివ్యసాన్నిధ్యం : ఒక సాధకుని అనుభవం)

("అనంత తీరాలపై మేధానందునితో" గ్రంథంలోని 6వ అధ్యాయాన్ని ఈ క్రింద తిరిగి అందిస్తున్నాం. 1998లో శ్రీమీరా ట్రస్టుచే ఈ గ్రంథం ముద్రించబడింది. ఇందులో మేధానంద స్వీయజీవితానికి సంబంధించిన

విషయాలున్నాయి. 1952 ఫిబ్రవరిలో అతడు ఆశ్రమంలో చేరాడు. మదర్ అతనికి మేధానంద అంటే మనస్సులో ఆనందం అనే విశిష్టార్థాన్ని తెలిపే పేరు పెట్టారు. ఆశ్రమానికి సంబంధించిన గ్రంథాలయంలో అతను పనిచేసి, 1994లో పాండిచేరిలోనే తన దేహాన్ని విడిచి వెళ్ళాడు. అతని అనుభవాలకు సంబంధించిన ఈ క్రింది విషయాలను, అతడు దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలోని తహితి ద్వీపంలో నివసించినపుడు లిఖించాడు.)

చక్కగా సన్నద్ధం చేయబడిన చేతనా క్షేత్రంలో ఎటువంటి ఆధ్యాత్మిక విస్ఫోటనాన్నది ప్రేరేపిస్తుందో తెలియకనే, అప్పుడే తహితికి చేరిన శ్రీ అరవిందుల "ది మదర్" పుస్తకాన్ని 1948లో ఎవరో మేధానందకు ఇచ్చారు. ఆయన పడక ప్రక్కబల్లపై ఉంచిన పుస్తకాన్నతడు చదవడానికి ముందే, తనలోనూ, ప్రతిచోటా మహామాతతో మేధానంద అత్యంత సన్నిహితత్వ ఆవిష్కార ఫలితంగా, ఈ విస్ఫోటన కాల ప్రథమ మాసంలో అతనిచే లిఖించబడిన కొన్ని పాఠ్యాంశాలను తిరిగి మీకందిస్తున్నాం.

(ఆ గ్రంథంలోని ముద్రాపకుల పలుకు)

మొదటి వారం :

మా జీవన విధాన వర్ణన : వస్తువుల మూలంతో ఏకమై గంటల కొలది ప్రగాఢ తృప్తితో ఉండడం. సాధారణ మానవునిగా సంకుచిత చేతనలో తిరిగి తానున్నానని కనుగొని గంటల కొలదీ వ్యథ చెందుతూండడం. వస్తువుల కనిపించే ఆకారాల వెనుక గల ఈ విశాలతర నామరహిత సత్యతలో వెలుగులో తానమాడుతుండే పురుషోత్తముని చేరు మార్గాలకై అన్వేషణ. విశ్వాలకు జన్మనిచ్చే ఈ ప్రేమ ప్రకాశం, వాటిని పోషిస్తున్నది, లయం చేస్తున్నది.

నీవు విచారంతో ఉన్నపుడు, నీవామెకు దూరమౌతావు. సంతోషంగా ఉన్నపుడు నీవామెకు దగ్గరౌతావు. పాడుతున్న చిన్న ఇలకోడి, కపట వేదాంతికన్న ఆమెతో ఎక్కువగా ఏకమై ఉంటుంది. నీకు విచారం కలిగిందంటే నీవు మాయలో పడిపోయావనే దానికి తిరుగులేని గుర్తు - ఎందుకనంటే ఆమె మహదానందపు మహోద్రేకం.

గురువారం, 15 జనవరి 1948

మదర్ కృపవల్ల, సమాధి ప్రథమానుభవం

శనివారం :

ఈ రోజుదయం నేను మేలుకొనగానే నాకు ఎరుకకు వచ్చిన విషయం మదర్ సాన్నిధ్యం, నిన్న, మొన్న ఆనందపులకరింతలతో దానిని గురించి ఆలోచించిన విషయం. "మదర్, ప్రతి ఉదయం నేను కనులు తెరువకముందే, నీ ఆశీస్సులకే అర్థిస్తాను" అని ప్రార్థించి ఆ తరువాత ప్రక్కనే బల్లపై ఉన్న "ది మదర్" అనే చిన్న పుస్తకాన్ని చూస్తాను. దాన్నింకా చదువలేకపోయాను, అదెంతో అందంగా ఉంది. ఈరోజుదయం భయమేసింది. నా కోరికలన్నీ నెరవేరుతాయనే అన్పించింది. ఎవరితోనైనా మాట్లాడాలన్పించింది. యాదృచ్ఛికంగా కలుస్తాననుకొన్నాను. నాకో పరికరం కావాలి. నాకెవరో ఒకరు దాన్నిస్తారు అనుకొన్నాను.

"మదర్ నాకోసం నేనేమీ కోరుకొనకుండా నన్ను తయారుచెయ్యి నీ సంకల్పమే నెరవేరుగాక, నా సంకల్పం మృతమగుగాక, ప్రతిచోటా వాస్తవంగా అది పనిచేస్తున్నట్లు నాలో నీ సంకల్పమే పాలించుగాక". తరువాత (మూరియా, తహతిల మధ్య తిరుగుతుండే చిన్న ఓడ) మిటియరో మీద, ప్రప్రథమంగా కనులు తెరచే పసిబిడ్డకు కన్పించినట్లు ప్రతిదీ క్రొత్తదిగా, ఆశ్చర్యం కలిగించేదిగా - వెలుగు, అలలు, గాలి, అన్నీ కన్పించాయి. మదర్ నాకొక క్రొంగొత్త అంతరాత్మను ప్రసాదించారు. "మదర్, నేను గర్వించకుండా నాకు సహాయం చెయ్యి - నీవు ఎంపిక చేసిన లక్షలాది మందిలో నన్నూ ఒకనిగానే ఉండనివ్వు. నాకు ప్రతిదాన్నీ ఎందుకు అనుగ్రహిస్తున్నావు? నీకివ్వడానికి నా దగ్గరేమీ లేదు". నాలోనే ఉన్న ఆంతరిక సాగరంపై ఎటువంటి స్థిరత ఎటువంటి నిశ్చలత, ఈ సాయంత్రం చోటు చేసుకొందో.

మదర్ నన్ను నేను ఈ స్థిరతకు అర్పించుకొనకుండా చెయ్యి. అధికాధికంగా మదర్! నా అంతరాత్మ నీకు చేరువగుగాక. దినదినమూ నీ పవిత్ర నామాన్నే నా హృదయమాలపించుగాక, దివ్యానందంతో అది నిండిపోవుగాక. మదర్, నీకొరకు నన్నొక పరిపూర్ణ పాత్రను చెయ్యి. ఎప్పటికప్పుడు క్రొత్తగా నన్ను ఆశ్చర్యపరచేదేమిటంటే, మన మదర్ ఏ విధంగానూ కాఠిన్యం చూపరు లేక శాసించరు. ఎల్లపుడూ శుభవార్తలే పలుకుతారు, సమస్తాన్నీ విమోచనం చేసే నవ్వు కలవారు, తమ శత్రువుల ఎడల పరిహాస దరహాసాన్ని చిందిస్తారు, తమ బిడ్డల ఎడల సర్వోపశమన

కోమలత్వం కలవారు. ఆమె యెహోవాకన్న ఒక దేవత, నిగ్రహశక్తి కన్న ఉద్రేకశక్తి. సెయింట్ ఫ్రాన్సిస్ కూడా ఇలా చెప్పాడు "సోదరులారా - ప్రభువునందు మనము ఆనందమనుభవించెదము గాక - మనము మృత్యువును జ్ఞప్తియందుంచుకొనవద్దు, కాని శాశ్వత జీవనమును జ్ఞప్తియందుంచుకొనెదము గాక. నీ కనులు ప్రేమతో నిండినపుడు, దు:ఖము కలిగేంతగా నిండిపోయినపుడు, అపుడు మదర్‌ను ప్రతిచోటునా దర్శించగలవు."

నేనికెంత మాత్రం నిదురించదలచుకొనలేదు. ఎందుకనంటే, నిదురించువానికి ఆమె సన్నిధి ఎరుక ఎంతమాత్రము ఉండదు. కాని ఈ రోజుల్లో, నేను స్వాస్థ్యం పొందుతున్నట్లుగానే అన్పిస్తున్నది. నేనిప్పుడు నిదురిస్తున్నట్లు నా జీవితంలో ఎన్నడైనా నిదురించినట్లు నాకు జ్ఞాపకం లేదు. నా కనులు మూసినంతనే పరిపూర్ణ శాంతి, సంపూర్ణ విశ్రాంతి, నేను తిరిగి మేలుకొన్నపుడు, ఆమె ఇంకా నా చెంతనే ఉన్న నిశ్చాయకత చోటుచేసుకొంటున్నాయి. ఇంతకుముందు నిదురించడమంటే, అంతకుముందుకంటె అధికంగా నన్ను నేను చీకట్లలో పడవేసుకొంటున్నట్లు. రక్షణ లేకుండా నన్ను నేను మాయకు సంబంధించిన పీడకలలోనికి విడచివేసుకొంటున్నట్లు అన్పించేది. ఇప్పుడు నా నిదురకూడా, ఒక మధురమైన, ప్రతిబింబాలు లేని ప్రశాంత వెలుగుతో నిండిపోతున్నది. తన మాతృమూర్తి వడిలో నిదురించడం ఎవరికైనా ఎంత హాయిగా ఉంటుంది. "మదర్, నా హేతుబుద్ధిని నిష్క్రమించమని కోరుతున్నాను. ప్రతిదానినీ అర్థం చేసుకోవాలనే ఈ అలవాటును వదలించుకోవాలని కోరుతున్నాను. నీ స్పర్శను పొందిన వ్యక్తి దేనినీ ఇకనెంత మాత్రం అర్థంచేసుకోలేడు, కాని ప్రతిదానినీ ఆలింగనం చేసుకొంటాడు". "మదర్, రామకృష్ణుడు, నిన్ను సాక్షాత్కరింపజేసుకోవాలనుకొన్న మనిషి ఏకాగ్రత వహించాలని తమ గ్రంథంలో తెలిపారు, కాని నేను ఏకాగ్రత వహించలేను. నన్ను నేను కోల్పోవాలనుకొంటున్నాను. భక్తి, ఆరాధనా మార్గం ద్వారా నిన్ను చేర నన్ననుమతించవమ్మా".

శిఖరం నుండి శిఖరానికి ప్రహర్షంతో దుమికిన వానికి, తార్కిక మార్గాలు చాలా మందకొడిగా బాధాకరమైనవిగా తయారవుతాయి. ఇప్పుడే, నేనో క్షణం

పనిచేయడం ఆపివేసాను. గతంలో అలసిపోయినందువల్ల ఇలా చేసే వాడిని. ఇప్పుడు నేను నూతన బలాన్ని స్వీకరించడానికలా చేస్తున్నాను. మదర్ వెనుక నుండి వచ్చి నన్ను తాకింది, ఆంతరిక జల్లులా పసందైన సంగీతంలా, వెన్నులోనికి, నా అవయవాల మొనలలోనికి, నాలోనికి దిగివచ్చింది. నేనిప్పుడు సమస్తానందాన్ని - ఎందుకనంటే నేను పిలువకుండానే ఆమె నా దగ్గరకు రావడం ఇదే మొదటిసారి. "ప్రియజననీ, నీకోసం పనిచేయాలను కొంటున్నాను. నీవొచ్చి నా పని ఆపివేసావా?" అని కూడా నేను వ్రాయలేకపోతున్నాను. నేను చదువడం లేదని గమనించాను. గతంలో పుస్తకాలలో రోజుల తరబడి నన్ను నేను మరచిపోయేవాడిని. కాని మాటలు కూడా మాయయే, యథార్థ పలుకులు కూడా వక్రీకృతమయ్యేవి, భయంకర వ్యంగ్య ధోరణిలో చాలా తరచుగా అలా జరిగేది. మదర్‌కు నిశ్చల నీరవత అంటే పవిత్ర నిశ్చల నీరవత, ఎంతో మృదువైన నిశ్చల నీరవత, వినే నిశ్చల నీరవత, ఆమె రాకకై ఆశించే నిశ్చల నీరవత అంటే ఇష్టం. ఆ నిశ్చల నీరవత ఉన్నచోటికి స్వయంగా నిశ్చల నీరవతయైన ఆమె నిశ్శబ్దంగా ప్రత్యక్షమౌతుంది. అపుడు ఆ రెండు నిశ్చల నీరవతలూ ఒకదానిలో ఒకటి లీనమైపోతాయి.

మదర్‌కు సంగీతమంటే, ఆనందించే సంగీతం, దుఃఖించే సంగీతం ఇష్టం. అప్పుడు హృదయంనుంచి వెలువడే సంగీతగమకాలు ఆమెలోనికి ప్రవేశించి అచటే, అధ్యాత్మ జలనిధిలో అంతరించి, శాశ్వత కంపనాలుగా అవుతాయి.

కొన్ని పుస్తకాలను సక్రమంగా అమరుస్తున్నపుడు సెయింట్ ఫ్రాన్సిస్ జీవిత గ్రంథంలోని కొన్ని పుటలను చదివాను. నేనిపుడు వాటినన్నింటినీ తిరిగి చదువాలి. అతడు ఆమెను ప్రతిచోటా దర్శించాడు. "పేదరికం" - అగ్నిలో "నా సోదరుడు సూర్యుడు" "నా సోదరి జలం"లో, శిలలు సైతం అతనికి దైవం. ఈ ఉదయం నేను చదునుచేస్తుండగా నా హృదయాంతర్భాగంలోని ప్రకాశవంతమైన దాని మాతృమూర్తి భారతదేశాన్ని గురించిన కథలను చెప్పింది. (ఆమె చెప్పినది) "పనిచెయ్యి బిడ్డా, మన కోసం డబ్బు సంపాదించు అపుడు మనం భారతదేశం వెళ్దాం. అప్పుడు నా చేతినుండి పనిముట్టు జారిపోయిన మాట నిజం".

"మదర్! తారామండలాలు సైతం నీ పాద ధూళి అయినపుడు, ఎంతో

సూక్ష్మాతిసూక్ష్ముడునైన నేను, ఎంతో అల్పుడనైన నేను, వాటినాలింగనం చేసుకొన ఎలా ప్రయత్నించగలను?"

"ఎలా అంటే బిడ్డా, నిన్ను నీవు ఎంతగా ఇచ్చి వేసుకొంటావో, ఎంతగా నిన్ను నీవు కోల్పోతావో అంతగా అంతగా నీవు నాలో భాగమైపోతావు. నాలో ప్రవేశించడం చేతనీవు ఎదుగుతావు. ఏదో ఒకరోజు నక్షత్ర సంయుత ఆకాశం నీ పాదముల చెంత ఉన్న ధూళిగా దర్శించగలవు."

మాయ ఎప్పుడూ నాకంత అందంగా కనిపించలేదు! చెట్ల బెరడులు ఆమె వస్త్రం, శిలలు, పర్వతాలు - ఆమె అద్భుతమైన వస్త్రం. సూర్యుడు, వెలుగు ఆమె మందహాసం. జలపాతాలు, వీచే గాలి ఆమె గానం.

గురువారం :

ఆమె సర్వోన్నత కృప నాలోకి దిగివచ్చిన ఎరుక కలిగి వారం రోజులైంది. వారం రోజులు ఎంతోకాలంగా అన్పించాయి. అసదృశ సంపదల వారం అది.

నాకు మొట్టమొదటిసారి వారం క్రితం ఆమె అనుగ్రహించి ఆశీర్వదించినపుడు కలిగిన ఆనందాన్ని తలచుకొన్నపుడు కలిగిన విచారం నన్నో క్షణం ఆవహించింది. జ్ఞాపకాలతోనూ, ఆశలతోనూ సంతృప్తి చెందకుండా ఎల్లప్పుడూ అధికాధికంగా కావాలని పట్టుబట్టడమే జీవనసారం. అధికంగా అపేక్షించకూడదని, దేనినీ గట్టిగా అభ్యర్థించగూడదనీ, ఆమె విషయంలో సైతం అలా ఉండాలని నేను నేర్చుకొన్నాను. కాని ఇంతకుముందు శ్రీ అరవిందుల అద్భుతమైన ఆ చిన్న పుస్తకాన్ని తెరచినపుడు నా చూపు శీర్షిక మీద "ది మదర్" మీద పడినపుడు, ఆమె ఒక బాణంలా నాలోనికి చొచ్చుకుపోయింది. సక్రమమైన పద్ధతిలోనేనెపుడు ఈ పుస్తకాన్ని చదువగలుగుతానో నాకు తెలియదు. నేను మొదలుపెట్టనే లేదనుకోవాలి. ఆతని పలుకుల ఆనందం నేను కొనసాగించకుండా నన్ను నివారిస్తోంది.

శనివారం :

నిన్నటి రోజంతా నేను ఇటూఅటూ పరుగులు తీయడంతో గడిచిపోయింది. మాయలో లయించిపోయిన నిజమైన బిడ్డ. సాయంత్రం వేళ నేనొక చైనా దేశస్థుడితో ఉన్నాను. అలసిపోయి ఇంటికి తిరిగిరావడానికి

సిద్ధమౌతున్న సమయంలో బయట ఆమె నాకోసం నిరీక్షిస్తున్నదని హఠాత్తుగా గమనించాను. అలసట మొత్తం ఎగిరిపోయింది. ఆ వయోవృద్ధుడైన చైనీయుని నేను ఆలింగనం చేసుకొన్నాను. బయట ఆమె నాలోనికి ప్రవేశించింది, లేక నేనామెలోనికి ప్రవేశించానో నాకు తెలియలా, రెండు ఘంటల శబ్దాలు కలిసిపోయినట్లనిపించింది.

నేను నడుస్తున్నట్లుగా లేదు, బరువేమీ లేనట్లనిపించింది. ఐంద్రజాలిక సౌందర్యం నా చుట్టూ పరచుకొంది. నేనడుగు పెట్టిన పచ్చగడ్డి - అది ఆమె. దానిపై అడుగుపెట్ట ఇహ సాహసించలేకపోయాను. ప్రతి మంచుబొట్టు ఆమెయే. నా దీపం వెలుగు : ఆమె. తారకలు : ఆమె. అలలు అలలుగా ఆమె నాలోనికి దిగివచ్చింది. నేను తిన్నగా నిలబడలేకపోయాను. ఇపుడు కూడా, పులకింత తరువాత పులకింత నాలోనుంచి సాగిపోతోంది. ఎప్పుడు ఎలా ఇంటికి చేరానో నాకు తెలియలా.

మదర్ నీ బిడ్డలకై దీనినే నీవు సన్నద్ధం చేసి ఉన్నట్లైతే, నా ప్రార్థన ఒక్కటే "ఈ స్వర్గ సంబంధ రొట్టెను ప్రతిరోజూ ప్రసాదించు"

తరువాతి మూడు వారాలు :

మదర్ : బిడ్డా! నీవు నన్ను పిలిచినపుడు నీవనుభూతి చెందేది ఒక చిన్న హర్షాతిరేకమే. నీ ఆధ్యాత్మిక జీవన గమ్యాన్ని చేరానని భావించవద్దు. ముందుకు సాగుతూనే ఉండు. నాలో మునకవెయ్యి. నన్ను నిజంగా సాక్షాత్కరింపజేసుకొనే, ప్రతిచోటా నన్ను చూచే, నేనెల్లపుడూ నీతో మాట్లాడగలుగుతూ ఉండే సమయం వస్తుంది.

బుధవారం 4, ఫిబ్రవరి 1948 :

ఈరోజు నేను పనిచేస్తున్నపుడు, ఎలా జరిగిందో నాకు తెలియకుండానే, ఆమెను పోగొట్టుకున్నాను. అసౌకర్యంగా అన్పించింది. ఆమెను వెదుకడానికి అరణ్యంలోనికి వెళ్ళాను. నాలో తప్ప, చెట్లలో, రాళ్ళలో, ప్రతిచోటా, దాగి ఉన్న ఆమెను దర్శించాను. ఆమె పవిత్రనామాన్ని పలికాను, ఆమె జవాబివ్వలేదు. నాకు విచారం కలిగింది ఎంతో సేపు పిలిచాను. నిరాశ చెంది, వెనుదిరగాలనుకొన్నాను. అకస్మాత్తుగా అపుడు, పరిహసిస్తూ, ఆమె నవ్వింది. "లేగదూడ తన తల్లిని పిలుస్తోంది, అమ్మా! అని, తన వెనుకే ఉ

న్న తన తల్లిని చూడలేదు. ఇంకా నన్ను పిలువలసిన అవసరం నీకున్నదా? నీలో, నీ చుట్టూ అంతటా, నీతోనే నేనుంటున్నాని తెలియదా? నీ కళ్ళు కొంచెం తెరువు! విను! తట్టు. అది నీకోసం తెరచుకొంటుందని క్రీస్తు చెప్పాడు గదా! "తట్టవద్దు, పిలువవద్దు, నీ తల్లి ఇల్లు నీకెప్పుడూ తెరచుకొనే ఉంటుందని నేను చెప్తున్నాను". కాని మదర్ నిన్ను కోల్పోయానని ఎంతో భయపడ్డాను. "ఆ భయం వల్లే, నీలో నేనున్నానని అనుభూతి చెందలేకపోయావు".

ఆమె నిన్ను పొదవుకొన్న రోజు ఎంతో సుఖప్రదమైన రోజు. అత్యంత సంక్లిష్టమైన చర్యయైనా ఆమెనుండి నిన్ను వేరు చేయలేనపుడు, నీ శ్రద్ధ పూర్తిగా ఆమెచే ఆక్రమించబడినపుడు, ఆమెయే నిన్ను నడిపే ఆమెయని, నిజంగా ఎరిగినపుడు, ఆమెకే నీ దేహం విధేయమై ఉన్నదని ఎరిగినపుడు, ఆమెచే నీవు పొదవుకొనబడినపుడు, ఆమెను సదా నీ హృదయంలో నీవు భరిస్తున్నపుడు - ఆమె ప్రేమచే మదర్ నిన్ను తన స్వాధీనం చేసుకొన్నట్లన్నమాట. నీవు చూడు, ఆమెనుగాక మరి దేనినీ నీవు చూడవు, నీవు విను, ఆమెనే నీవు వింటావు, నీవు సంవేదించేది, స్పృశించేది, రుచిచూచేది, పానంచేసేది, పలికేది, భావించేది - ఆమెను మాత్రమే.

పనినాపి వేయవలసి వచ్చినా, నీలోనికి ఆనందం వరదలా వచ్చిపడింది గనుక ప్రతి క్షణం ముందడుగు వేయకుండా ఆగిపోయినా, స్వేచ్ఛగల వాడినైనావనే సిద్ధి ప్రాప్తించినా, వ్యధాభరిత ఈ లోకానికి చెందిన వాడనుకాననే సిద్ధి లభించినా, బుద్ధుని మార్గంపై ఉన్నా తెలిసినా అది మదర్ నీ కృపవల్లే జరుగుతుంది. నీవే రథసారథివి, నీవే మార్గానివి, నీవే గమ్యానివి.

వస్తువుల ఈ అరణ్యంలో, వెలుగును చూడడానికి మేము ఎల్లపుడూ ఒక వృక్ష పై భాగానికి ఎగబ్రాకలేము. కాని అప్పుడప్పుడు, నా మార్గాన్ని ప్రకాశింపజేయ యధార్థ సూర్యుని ఒక కిరణాన్ని పంపించు.

అనేక కారణాల వల్ల, చాలాకాలం నుండి నేనీ నోటుపుస్తకంలో వ్రాయలేదు. ప్రధాన కారణం, నేను ఎంతో ఎంతో అనుభవిస్తున్నాను. అన్నింటికంటె ముందు అసలు నేనెందుకాపానంటే, అదంతా నన్ను గురించేనని, ఎప్పుడూ నేనే కన్పిస్తాననీ, అది మీకు బాధ కలిగించవచ్చుననీ భావించడం చేత. అదీగాక నిన్న రూపొందించినది ఈరోజున మరింత

గొప్ప వెలుగులో చూడడం వల్ల అసత్యమౌతోంది. ఒకసారి చేయడం జరిగితే, సంక్లిష్టతలుగానూ, మరింత ఉపరితల సత్యాలుగా తయారయ్యే లోతైన సత్యాలెప్పుడూ ఉంటునే ఉంటాయి. అందుచేతే నాలో నేననుకొన్నాను. తక్కినదాన్నంతా నిశ్శబ్దంలో సాగిపోనిద్దాం అని. కాని వ్రాయమని మదర్ నన్ను ఆజ్ఞాపిస్తోంది.

నేను మదర్‌ను తెలుసుకొని ఇంకా ఒక నెల కూడా కాలేదు, కాని నాకది నా మొత్తం జీవితకాలమంతాగా అన్పిస్తోంది. ప్రారంభంలోని బ్రహ్మాండ హర్షాతిరేకాలు ఇకనెంత మాత్రం లేవు. కాని నేను పనిచేస్తున్నపుడు గూడా ఆమె నిరంతర సాన్నిధ్యం ఉంటున్నది. నేను విశ్రాంతి తీసుకొంటున్నపుడు ఆమె నాలో ధ్యానిస్తోంది. ఆమె సంకల్పాన్ని నేను నెరవేరుస్తున్నపుడు ఆమె హాయి గొలిపే లాలింపు సదా ఉంటున్నది. ఒక వస్తువులో, లేక ఒక జీవిలో నేనామెను కలుసుకొన్నపుడు అదే విధమైన ప్రగాఢ పులకింత ఇంకా కలుగుతూనే ఉంది. ప్రహర్షం, లేక ఆమె మధుర సాన్నిధ్యపు ఎరుక, వీటిలో ఏది అత్యంత విలువైనదో నేను చెప్పలేకపోతున్నాను.

మదర్ నీకు నా కన్నీళ్ళు అర్పిస్తున్నాను. అవి కావాలనుకోవడం ఒక పొరపాటు, ఎందుకనంటే అవి మాయకు చెందినవి. మదర్, మాయను ఇష్టపడనారంభించాను. ఎందుకనంటే నీ ప్రతి ప్రతిబింబిత రూపాల్నే ప్రతిచోటా తారకలలోనూ, మేఘాలలోనూ, నీటిచల్లదనంలోనూ దర్శిస్తున్నాను. నీకు ఈ ప్రతిబింబిత రూపాన్ని అర్పిస్తున్నాను. దానిని వెనుకకు తీసుకో. దాని కారణంలోనూ, దాని ఫలితంలోనూ అది నీకు మాత్రమే చెందినది. మదర్, నా ఆనందాన్ని నీకు అర్పిస్తున్నాను. నా దేహ ప్రతి జీవకణభాగం పంచుకున్న ఆనందం ఇది.

నిర్లక్ష్యం చేయదగిన ఈ ఆనందాన్ని వెనక్కు తీసుకొని వైరాగ్యాన్ని, సంపూర్ణ, సమగ్ర వైరాగ్యాన్ని నాకు ప్రసాదించు. ఎందుకనంటే అదొక్కటే మన ఐకమత్యాన్ని పరిశుద్ధమూ, శాశ్వతమూ చేస్తుంది.

ఒక పరిశుద్ధ హృదయంలోనికి, ఏ ఒక్క కోరికా లేని ఒక పరిశుద్ధ హృదయంలోనికి, ఏ విచారమూ లేని పరిశుద్ధ హృదయంలోనికి, సమస్త అహంకారమూ లేక ఖాళీయైన హృదయంలోనికి, తనను తాను మరచిపోయిన హృదయంలోనికి, పరిశుద్ధమైన, పరిశుద్ధంగా ప్రతిఫలించే అద్దంలాంటి

హృదయంలోనికి మాత్రమే మదర్ ప్రవేశిస్తుంది. ఈ హృదయాన్ని ఆవాసంగా చేసుకోవాలని మదర్ కోరుకుంటుంది. ఎందుకనంటే దాని ద్వారా ఆమె తన మాయను తన క్రీడను గమనిస్తుంటుంది. తన గులాబీల అందాన్ని ఆమె అచట చూడగలదు, తన జీవుల సంగీతాన్ని వింటుంది, దివ్యప్రేమ ప్రభావాన్ని సంవేదిస్తుంది.

ఇకనేమాత్రం ఏకాకిగా ఉండకుండేందుకు, మనుషులలో అత్యంత ఒంటరిగా తయారై ఉండాలి. అత్యంత వైభవోపేతమైన రాజ్యంలో నివసించేందుకు, ఇచట అతనికేమీ ఉండకూడదు. ఎంత సంతోషంతో నా రాజ్యం ఈ భువి కాదు అని క్రీస్తు చెప్పాడు! ఆ విషయాన్నతడు కొంత విచారంతో చెప్పి ఉంటాడని ఊహిస్తున్నాను. ఈ కన్నీళ్ళ లోయనుండి బయటపడడానికెంత తొందరపడ్డాడో మరి! సమస్త చిన్న చిన్న నిత్యకృత్యాల మధ్య, ప్రకాశవంతమైన ముత్యపుచిప్పలలో ఉన్నదానిని వేరుచేయడం, కాఫీ గింజల పొట్టు తీయడం, నా సమయం ఎంత విలువైనదో తెలియని పర్యాటకులను ఆదరించడం - కాలం అంటే డబ్బు అని లోకజ్ఞానం లేని వాళ్ళను స్వీకరించడం అనే పనుల వల్ల నా కంటూ ఒక్క క్షణం కూడా ఉండేది కాదు. సోలార్‌డిస్క్ మీద నా బొటనవ్రేలంత వెడల్పు పచ్చమణి కన్న విలువైనది. నాకు రాజ్యాలు, సామ్రాజ్యాలు, ప్రపంచాలు, కొంగ్రొత్త విశ్వాలు ఉన్నాయి పరిశోధించడానికి. మాయ తెరను దించుతుంది. ఒక అమెరికన్ సైకిలుకు, ఒక ఫ్రెంచి గొలుసును అమర్చమని అడుగుతుంది అది. నేను మునక వేయడానికి సిద్ధపడుతున్నప్పుడు ఆనంద పులకింతలు నా ద్వారా తప్పక జరుగుతుందనే ఆశవైపు సాగిపోతాయి. ఇంతలో రెండు మాటలతో తన క్రొత్త కెమెరా మహత్యాలను గూర్చి వినమని వివరించడానికి నా పొరుగు చైనా వాసి వస్తాడు.


అసహనం చెంది మదర్ నన్ను పిలుస్తుంది. నేను వెళ్ళిపోతాను - నాకు తెలియదు అలా ఎంతసేపుంటానో - ఒక క్షణమా? అనంతకాలమా? నేను తిరిగి వెనుకకు వచ్చి చూస్తే నా ప్రక్క మా అమ్మాయి కన్పిస్తుంది ఇలా అడుగుతూ, "పాపా బట్టలుతికే మెషిన్ను సిద్ధం చేయాలి. ఏం జరిగింది? నీవేడుస్తున్నావెందుకు?" "లేదమ్మా అంతా బాగానే ఉంది. అవి ఆనందభాష్పాలు. రా వెళ్దాం. ఆ మెషిన్ను సిద్ధం చేద్దాం" ఆమె నా కన్నీళ్ళలో

ప్రతిబింబిస్తున్నది గనుక మాయ సైతం అద్భుతమైనదని అన్పించింది.

మేధానందకు "ది మదర్" పుస్తకాన్నిచ్చిన స్నేహితునకు వ్రాసిన లేఖ :

ప్రియమిత్రమా! నీకు నా ఋణాన్ని తీర్చుకోలేను గనుక నా జీవితమంతా నీకు కృతజ్ఞుడనై ఉంటాను. నేనో పనిముట్టునే అని నీవు సమాధానం చెప్తావని నాకు తెలుసు. కాని నీవు ఎంతో పరిపూర్ణమైన పరికరానివి. ఆమెనుండి బాగా ఊటలూరుతూ ప్రవహించే ప్రేమ, అధికంగా ప్రవహించి, నిన్ను జ్ఞానం వైపు నడపడంలో సహాయపడ్తే, అది నాకు సంతోషాన్ని కలిగిస్తుంది. నేననుభవిస్తున్న అవిచ్ఛిన్న సుఖం, ఈ జీవితంలో నా అర్హతకు సంబంధించినది కాదు అనేది తథ్యం, ఒక అత్యంత సూక్ష్మరీతిలో అనేక జన్మలకు సంబంధించినదైనప్పటికీ, తక్కినదంతా పూర్తిగా ఆమె కృపకే చెందుతుంది. ఈ కృప అపారం, దైవానికి ఒక మనిషి ఇవ్వగలిగినదానంతటితో పోలిస్తే, భేదం ఎంతో, ఎంతో, అప్పుడు సకల విశ్వంతోనూ, దాని నక్షత్రమండలాలతోనూ పోటీపడిన మానవ గొప్పదనం అదృశ్యమైపోతుంది.

శ్రీ మీరా ట్రస్టు, పాండిచేరి సౌజన్యంతో...



Vol. 52, No. 3
March 2022

Date of Publication
1st March 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo




Realisation
The goal of our efforts.
(Significance and explanation of the flower giver by the Mother)
Botanical name: Delonix regia

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001


అఖిల
అఖిల భారత పత్రిక
ఏప్రిల్ 2022
మదర్‌ను గురించి శ్రీ అరవిందులు


విషయ సూచిక

సంపాదకీయ సూచన

ఒక అవతార రహస్యాన్ని మరొక అవతారం మాత్రమే తెలుపగలదు. మదర్‌ను గురించిన రహస్యాల్ని శ్రీ అరవిందులు తప్ప మనకు వేరెవరు తెలుపగలరు? అలాగే శ్రీ అరవిందుల గురించిన రహస్యాన్ని మదర్ తప్ప వేరెవరు తెలుపగలరు? వారుభయులు కలిసి అవతరించిన ఈ సమయం ఒక నూతన యుగానికి, ఒక నూతన సృష్టికి, పురుడు పోసుకొనబోవు నూతన మహాకాల ఆగమనానికి చిహ్నం. మనకు తెలిసినా తెలియకపోయినా ఆ నూతన యుగం ఎక్కువెక్కువమంది మనుషులలో నెమ్మదిగా తనను తాను ప్రకటించుకొనడం ప్రారంభించింది. అసంఖ్యాక నూతన సంభావ్యతలతో భూమి సజీవమైయ్యేటట్లు చేసేందుకు మృదువుగా భూమిని స్పర్శించే సూర్యకిరణాలలాగా, దాని తాకిడి చాలా నిశ్శబ్దంగా ఉంటుంది. ఒక భక్త్యంజలిగా, ఒక కృతజ్ఞతాంజలిగా ఆ అవతార ద్వయానికి ఈ సంచికను అంకితం చేసాం.

అనువాదం : కె.వి.రావు

9849929254



మనం మదర్‌గా ఆరాధించే ఆ యేకైక వ్యక్తి సమస్త సృష్టిని అతిశయించి ఉన్న దివ్యచిచ్ఛక్తి. ఆమె ఒక్కరేయైనను బహు పార్శ్వములు కలది. అత్యంత వేగవంతమైన మనసుకు, అత్యంత స్వేచ్ఛామయమైన అత్యంత విశాలమైన మేధస్సుకైనా ఆమె కదలికను అనుసరించడం అసాధ్యం. పురుషోత్తముని చేతన, క్రియాశక్తి మదర్. ఆమె సృజించు దానంతటికన్న చాలా చాలా ఊర్ధ్వాన ఆమె ఉన్నది. తన జీవులకు అభివ్యక్తంగావడానికి ఆమె సమ్మతించిన దేవేరి రూపాలు, పరిమితీకరించబడిన వైయక్తిక స్వభావంతో, చర్యతో ప్రస్ఫుటంగా తయారై ఉంటాయి. గనుక, ఆమె ధరించిన రూపాల ద్వారా ఆమె గమనరీతులు దర్శించవచ్చు, సంవేదించవచ్చు, అధికంగా చిక్కించుకోవచ్చు.

CWSA 32:2 — శ్రీ అరవిందులు

జీవితంద్వారా ముందుకుసాగాలంటే అవసరమైన రెండు విషయాలు.

సమస్త భయప్రమాదాల నుండి భద్రంగా ముందుకుసాగాలంటే రెండే రెండు విషయాలు చాలా అవసరం. ఈ రెండూ ఎప్పుడూ కలిసే నడుస్తుంటాయి. అవి దివ్యజనని పరమానుగ్రహం, నీ వైపునుండి విశ్వాసం, చిత్తశుద్ధి, సమర్పణలతో కూడిన ఆంతరిక స్థితి. నీవు విశ్వాసాన్ని, పరిశుద్ధంగా నిష్కల్మషంగా, పరిపూర్ణంగా ఉంచుకోవాలి. మానసికస్థాయిలో అహంకారిక విశ్వాసం, అత్యాశతో, గర్వంతో, దంభంతో, మానసిక మౌఢ్యంతో, ప్రాణిక సంకల్పంతో, వ్యక్తిగత ఒత్తిడితో, కళంకితమైన ప్రాణిక సత్తా నిమ్నప్రకృతి అల్పసంతృప్తులపై కోరిక అనేది ధూమావృతమైన అల్పకాంతిగల జ్యోతి కొడిగట్టిన దీపమే గాని, స్వర్గం వైపు జ్వలించు జ్వాలగాదు. దైవకార్యం కోసం, దైవ అభివ్యక్తికోసం నీకీ జీవితం ప్రసాదించబడినట్లు పరిగణించు. దైవచేతన శుద్ధత, శక్తి, వెలుగు, వైశాల్యత, ప్రశాంతత, ఆనందాలను దప్ప మరిదేనినీ కాంక్షించకు. మరి దేని కోసమూగాక, నీ మన:ప్రాణ దేహాలను రూపాంతరీకరించ, పరిపూర్ణం చేసుకొన మాత్రమే కాంక్షించు. దైవము, ఆధ్యాత్మిక, అతిమానసిక సత్యములు మాత్రమే కావాలని అర్థించు, మరి దేనినీ అర్థించక పృథ్విపైనా, నీలోనూ, అందుకోసమై పిలువబడిన, ఎన్నుకొనబడిన వారందరిలోనూ అతి మానస సంసిద్ధి జరగాలని మాత్రమే అర్థించు. మరి దేనినీ కాదు. (రూపాంతరీకరణాన్ని : అను) నిరోధించు శక్తులన్నింటిపైనా విజయం సాధించి ఆవశ్యకమైన పరిస్థితులను సృజించాలనే అర్థించు, మరి దేనినీ గాదు.

నీ చిత్తశుద్ధి, సమర్పణ, నిష్కాపట్యతలను సంపూర్ణంగావించుకో. నిన్ను నీవు దైవానికిచ్చివేసుకొన్నపుడు, యేమీ కోరకుండా, షరతులు విధించకుండా మినహాయింపులేమీ లేకుండా, నీలోని సర్వమూ దివ్యజననికే చెందేటట్లు, అహంకార ప్రభావానికి దేన్నీ వదలకుండా, లేదా యే ఇతర శక్తికీ దేన్నీ ఇవ్వకుండా పూర్తిగా దివ్యజననికే ఇచ్చివేసుకో. నీ విశ్వాసం, చిత్తశుద్ధీ, సమర్పణ అధికంగా పూర్ణమైనకొద్దీ, అనుగ్రహమూ, రక్షణా అధికాధికంగా

నీకు లభిస్తాయి. దివ్యమాత అనుగ్రహము, రక్షణా అధికాధికంగా నీకు లభిస్తాయి. దివ్యమాత అనుగ్రహము రక్షణ నీతో ఉన్నప్పుడు, నిన్నెవరంట గలరు, నీవెవరికి భయపడాలి. అనుగ్రహమూ, రక్షణలలో యే కొంచెమైనా సరే నిన్ను సమస్త కష్టాలనుండీ, ఆటంకాల నుండీ, ప్రమాదాల నుండీ సురక్షితంగా దాటించి వేస్తుంది. దాని పూర్తి సన్నిధి నిన్ను పూర్తిగా ఆచ్ఛాదించి ఉన్నపుడు, నీ మార్గంపై నీవు భద్రంగా పయనించగలవు. ఎందుచేతనంటే ఆ మార్గం కూడా ఆమెదే. ఈ దృశ్యజగత్తు నుండి గాని, ఆ అదృశ్య లోకాల నుండి గాని ఎదురయ్యే ఎట్టి ప్రమాదానికీ వెరువక, ఎట్టి శక్తివంతమైన విరోధానికీ చలించక సురక్షితంగా సాగిపోతావు. దాని స్పర్శ, ఇబ్బందులను అవకాశాలుగా, అపజయాన్ని జయంగా, బలహీనతను ఓటమెరుగని బలంగానూ మార్చివేస్తుంది. ఎందుచేతనంటే దివ్యమాత అనుగ్రహం సర్వేశ్వరుని అనుగ్రహమే కనుక నేడుగాని, రేపుగాని, దాని ప్రభావం తప్పదు. అది జారీ చేయబడిన దైవాజ్ఞ అనివార్యం, అప్రతిహతమన్నమాట.

CWSA 32: 8-9

రూపాంతరీకరణకు మూడు విషయాలు అవసరం

ఈ రూపాంతరీకరణను నీవు కోరుకుంటే, దివ్యమాత శక్తుల హస్తాలలోనికి ఏమాత్రం మొమాటం లేకుండా, ఏమాత్రం వైముఖ్యత లేకుండా నిన్ను నీవు అర్పించివేసుకో. ఆమెకెట్టి ఆటంకం లేకుండా ఆమె తన కార్యాన్ని నీలో చేయనివ్వు. ఇపుడు నీవు మూడు విషయాలను తప్పక గ్రహించాలి. ఒకటి చేతన, రెండు నమ్యత, మూడు ఎట్టి మినహాయింపులు లేని సమర్పణ. ఎందుచేతనంటే నీ మనస్సులో, అంతరాత్మలో, హృదయంలో, జీవితంలో, నీ దేహ జీవకణాలలో సైతం ఎరుకతో ఉండు. దివ్యమాత, ఆమె శక్తులు, వాటి మహాకార్యం, అన్నింటినీ తెలుసుకో, ఎందుచేతనంటే నీ అస్పష్ట జ్ఞానంలో సైతం, నీలో సచేతనం గాని భాగాల్లో సైతం, ఆదమరచిన క్షణాల్లో సైతం ఆమె నీలో పనిచేయగలదు, చేస్తున్నది గూడా. అపుడు జరిగే పనీ, వివేకం కలిగి ఆమెతో సజీవ సంపర్కంలో ఉన్నపుడు జరిగే పనీ ఒకటిగా ఉండదు. నీ స్వభావం అంతా ఆమె స్పర్శకు అనువుగా చాలా మృదువుగా తయారుగావాలి. తనకున్నది చాలనుకొని తృప్తిపడే అజ్ఞాన మనస్సు ప్రవర్తించే రీతి, శంకించే రీతి, తగాదా పడే రీతి, నీ స్వభావం ఉండగూడదు. అలా

ఉంటే నీ స్వభావమే జ్ఞానోదయానికి, మార్పుకు, శత్రువౌతుంది. మనిషిలోని ప్రాణికం పట్టుబట్టే విధంగా తన పోకడలపై పట్టుబట్టరాదు. అంతేగాక ప్రతి దైవ ప్రభావానికి, తన అలవిగాని కామనలతోనూ, దురేచ్ఛతోనూ అడ్డుతగలడం జరుగరాదు. అల్పత్వంలోనూ అంధకారంలోనూ గల సుఖాన్ని పట్టుకొని వ్రేళ్ళాడుతూ, దాని లక్ష్యరహిత దినచర్యను, నిర్జీవ అలసత్వాన్ని లేక దాని మొద్దునిదురను వదిలించే ప్రకృతి స్పర్శకు రోదిస్తూ, మనిషి భౌతిక చేతన అడ్డుపడుతున్నట్లు, అశక్తత జడత, తమస్సులలో కూరుకుపోయినట్లు నీ స్వభావం ఇకనెంత మాత్రం ప్రవర్తించరాదు. నీ అంతర్బాహ్య సత్తాల మినహాయింపులు లేని సమర్పణ నీ స్వభావంలోని సర్వభాగాలకు ఈ నమ్యతగొని తెస్తుంది. సదా పై నుండి ప్రవాహంలా క్రిందికి దిగివచ్చే వివేకానికి, ప్రకాశానికి, శక్తికి, సామరస్యానికి, సౌందర్యానికి, పరిపూర్ణతకు, నీవు ఉన్మీలనమై ఉంటే, నీలో ప్రతి భాగంలో, చేతన మేలుకొంటుంది. వెనుకగా ఉండిపోయిన, నీ దేహచేతన సైతం మేలుకొని, తన చేతనను, చివరకు అతీత అతిమానస చేతన, శక్తితో ఏకం చేస్తుంది. పైనుండి, క్రిందినుండి, చుట్టూనుండి, తన శక్తులన్నింటిలోనికి ఇంకిపోతున్న, ఆ అతిమానస అతీతశక్తిని అనుభూతి పొందుతుంది. దివ్యప్రేమ ఆనందాలతో పులకరించిపోతుంది.

దివ్యమాత పనిచేసే పద్ధతులు

కాని ఈ స్థితిలోనే నీవెంతో జాగ్రత్త వహించాలి. తనకతీతమైన వాటినిగూడా తన నియమనిబంధనలకు, తన సంకుచిత హేతుబుద్ధి వాదనలకు, పొరపాటు అభిప్రాయాలకు, అంతులేకుండా విరుచుకు పడుతుండే తన అజ్ఞానానికి అల్పమైన ఆత్మవిశ్వాసానికి లోబర్చాలని, ఐహికానికంకితమైన నీ క్షుద్రమనస్సు చూస్తుంది. అటువంటి వాటిపై మక్కువగల నీ మనస్సుతో దివ్యమాతను గురించి అర్థంచేసుకోవడానికి, ఒక నిర్ణయానికి రావడానికి యత్నించకు. తెలిసీతెలియని అజ్ఞానంలో బందీయైన మానవ మనస్సు దివ్యశక్తి బహుపార్శ్వములు గల స్వేచ్ఛామయ నడకల ననుసరించలేదు. ఆమె దృష్టి, చర్యల వడి, సంక్లిష్టతలు దాని తత్తరపాటు చెందే గ్రహణశక్తిని దాటిపోతుంది. దాని కొలమానాలు, ఆమె చలనం కొలమానాలు ఒకటిగాదు. అమిత వేగంగా మారిపోతుండే ఆమె

నానావిధ వ్యక్తిత్వాలను చూచి, ఆమె లయగతుల నిర్మాణాన్ని, విచ్ఛేదనాన్ని, వేగపు హెచ్చుతగ్గులను, సమస్యలతో ఆమె వ్యవహరించే తీరులో గల రకరకాల విధానాలను, పద్ధతులను, స్వీకరించడం వదలివేయడం, తిరిగి వాటినన్నింటినీ ఒకచోటికి చేర్చడం వంటివి చూచి మానవ మనస్సు దిగ్భ్రాంతి చెందుతుంది. అజ్ఞానమనే దుర్గమారణ్యం ద్వారా ఒక దివ్యప్రకాశాన్ని చేరేటపుడు తాండవనృత్యంలా నర్తిస్తూ పైపైకెగిసిపోయే సర్వోన్నత శక్తి మార్గం దానికంతుబట్టదు. అలాగాక అంతరాత్మను ఆమె కోసం తెరచిఉంచు. ఆమెను అంతరాత్మిక ప్రకృతితో సంవేదించి, ఆ దృష్టితో చూచి సంతృప్తిపడు. ఆ అంతరాత్మ పరమసత్యానికి సరాసరి ప్రతిస్పందిస్తుంది. అపుడు దివ్యమాత నీ మనస్సు, హృదయం, ప్రాణికం, భౌతికం, చేతనలలోనికి అంతరాత్మిక మూలకాల ద్వారా వాటిని వివేకవంతం చేస్తుంది. అంతేగాక వాటికి తన మార్గాలను, తన ప్రకృతిని ఆవిష్కరించుకొంటుంది.

CWSA 32:24-25

మధ్యవర్తిత్వం నెరపే శక్తి

అతిమానస పరివర్తనం దైవం చేసిన శాసనం, పృథ్వీచేతన పరిణామంలో అది అనివార్యం. ఎందుచేతనంటే పృథ్వీచేతన ఊర్ధ్వంవైపు సాగే ఆరోహణం పూర్తికాలేదు, అది చేరుకోవలసిన శిఖరాగ్రం మనస్సుగాదు. ఆ మార్పు జరుగుతుంది. దివ్యప్రకాశం వచ్చినపుడు దానిని తిరస్కరించకుండా గుర్తించే సంకల్పంతో కూడిన పిలుపు నిమ్నం నుండి రావలసిన ఆవశ్యకత ఉంది. పైనుండి ఆ సర్వేశ్వరుని అనుజ్ఞ కూడా అవసరమే. అనుజ్ఞకు, పిలుపుకు మధ్యవర్తిత్వం నెరపే శక్తి దివ్యమాత శక్తి సన్నిధి. దివ్యమాత శక్తి దక్క ఏ మానవకృషీ, తపస్సు మాత్రమే తెరను చించి, మూతను పగులగొట్టి, పాత్రను తయారుచేయలేదు. ఈ అజ్ఞాన, అనృత, మృత్యుమయ, బాధామయ ప్రపంచంలోకి పరమసత్యం వెలుగు, దివ్యజీవనం, అమర ఆనందాలను తీసుకురాలేదు.

CWSA 32:2

శ్రీమాత వైపు తిరిగిన ప్రతి ఒక్కరు

శ్రీమాతవైపు తిరిగిన ప్రతి ఒక్కరూ నా యోగాన్ని చేస్తున్నవారే! ఎవరైనా పూర్ణయోగాన్ని 'చేస్తున్నామని' అనుకోవడం చాలా పొరపాటు. అంటే, తమ స్వంత కృషితోనే యోగంలోని అన్ని పార్శ్వాలను కొనసాగించి ఫలప్రదం చేస్తాను అనుకోవడం. ఏ మానవుడూ అలా చేయలేడు. వారు చేయవలసినది ఏమిటంటే! శ్రీమాత కరకమలాలతో చేయికలుపడమే. సేవ, భక్తి, ఆకాంక్ష ద్వారా ఆమెకు సమర్పించుకోవాలి. అపుడు శ్రీమాత ఆమె ప్రకాశం, శక్తి ద్వారా అతనిలో పనిచేస్తుంది. తద్వారా సాధన జరుగుతుంది. ఒక పెద్ద పూర్ణయోగిగా లేదా అతిమానస జీవిగా నిలవాలని అనుకోవడం, దానివైపు ఎంతదూరంలో ఉన్నానని అడగడం కూడా పొరపాటే. శ్రీమాతకు సమర్పించుకొనుట, అర్పించుకొనుట, నీవు ఏ విధంగా ఉండాలని ఆమె కోరుకుంటుందో అలా ఉండాలని కోరుకోవడమే సరైన దృక్పథం. తక్కినదానిని నిర్ణయించుట, నీలో జరుపుట అనేవి శ్రీమాతకు సంబంధించినవి.

CWSA 32:151-152

ఆమె ఎల్లప్పుడూ ఉంటుంది.

శ్రీమాత నుండి దూరంగా ఉన్నట్లు నేను కొన్ని సమయాలలో ఎందుకు భావిస్తాను? ఆమెను నాతో నిరంతరం అనుభూతి చెందాలని అనుకుంటున్నాను.

శ్రీమాత నీతో ఎల్లప్పుడూ ఉంటుంది. ఆమె నీతో ఎల్లపుడూ ఉందని భావించుటకు అజ్ఞాన క్రియా శక్తులను నీవు పారద్రోలాలి.

"శ్రీమాత నిన్ను చూస్తున్నట్లు, నీవు ఎల్లపుడూ వ్యవహరించు. కారణం ఆమె, వాస్తవానికి ఎల్లపుడూ ఉంటుంది" అని మీరు తెలిపారు.

దానర్థం శ్రీమాతకు అన్ని సమయాలలోనూ అన్ని అప్రాధాన్య ఆలోచనలు తెలుస్తాయా లేక ఆమె కేంద్రీకరించినపుడు మాత్రమేనా?

శ్రీమాత ఎల్లపుడూ ప్రత్యక్షంగా ఉండి, నీవైపు చూస్తుందని చెప్పడం జరిగింది. దానర్థం ఆమె భౌతిక మనస్సుతో నీ గురించి ఎల్లపుడూ ఆలోచిస్తుందనీ, నీ ఆలోచనలను చూస్తుందని కాదు. ఆమె విశ్వజ్ఞానం

ద్వారా ప్రతిచోటా ఉంది. ప్రతిచోటా పనిచేస్తున్నది కనుక ఆమెకా అవసరం లేదు.

మా ఆలోచనలను ఎక్కువగా ఆమెతో పంచుకున్నపుడు ఆమె క్రియాశక్తులకు మరింత ఎక్కువగా మేము తెరచుకొంటాము. ఆమెకు మా సమర్పణం మరింత ప్రభావవంతం అవుతుందని నాకు అనిపిస్తుంది. అది నిజమా?

అవును చక్కగా చెప్పావు.

ఏ అర్థంలో శ్రీమాత "ప్రతిచోటా" ఉన్నట్లు? విశ్వంలోకి ఆమె అవతరించి అక్కడ పనిచేస్తున్న శక్తుల పూర్తి జ్ఞానమున్న కారణంగానా? విశ్వం లేదా "ప్రతిచోటా" అనే దానితో భౌతిక తలం కూడా ఉంటుందని నేను భావిస్తున్నాను. అదే నిజమైతే, భౌతికతలంలో జరిగే అన్ని సంఘటనలు, కార్యాలు శ్రీమాతకు తెలుస్తాయా?

లాయిడ్ జార్జ్ నేడు బ్రేక్‌ఫాస్ట్ ఏమి చేసాడు లేదా రూజ్‌వెల్ట్ ఆమె భార్యతో వారి సేవకుల గురించి ఏమన్నాడు? వాటితో కూడానా? భౌతికతలంలో జరిగే అన్ని సంఘటనలను మనిషి లాగా, శ్రీమాత ఎందుకు తెలుసుకోవాలి? దేహం ధరించినందువల్ల ఆమె పనంతా విశ్వక్రియాశక్తుల కార్యనిర్వహణను తెలుసుకొనుట, ఆమె పనికోసం వాటిని వినియోగించుట. మిగతావి ఆమె ఏమి తెలుసుకోవాలో వాటిని తెలుసుకుంటుంది. కొన్నిసార్లు ఆమె ఆంతరిక వ్యక్తిత్వంతో, కొన్నిసార్లు ఆమె భౌతిక మనస్సుతో, సమస్తజ్ఞానం ఆమెకు ఆమె విశ్వవ్యక్తిత్వంలో ఐక్యమవుతుంది. అయితే జరుపవలసిన కార్యం కొరకు ముందుకు తీసుకురావాల్సిన దానిని మాత్రమే ముందుకు తీసుకువస్తుంది.

"శ్రీమాత నిన్ను చూస్తున్నట్లే ఎల్లపుడూ వ్యవహరించు. కారణం ఆమె, వాస్తవానికి ఎల్లపుడూ ఉంది" అని వ్రాసారు. మరొకసారి, ప్రతిచోటా ఉండటానికి ఆమెకు భౌతికంగా సాధ్యం కాదని ఇటీవల మీరు నాకు వ్రాసారు. దీని గురించి నేను శ్రీమాతను అడిగినపుడు ఎన్నో ప్రదేశాలలో ఉండగలనని ఆమె తెలిపారు. ఈ వ్యతిరేక వాక్యాలను ఎలా సమన్వయించుకోవాలి?

భౌతికంగా అంటే శారీరకంగా, భౌతికంగా, ఆమె దృగ్గోచర దృశ్యమాన భౌతిక శరీరంతో అని భావిస్తున్నావా? అలా కాదని స్పష్టం చేస్తున్నాను.

శ్రీమాతను నీవు ప్రశ్న అడిగినపుడు నీవన్నదాని అర్థం. అది అని ఆమె అనుకోలేదు. దానర్థం! ఆమె ప్రతిచోటా ఉండగలనని చెప్పారు. అంటే ఆమె చైతన్యంలో, అది చైతన్యం, శరీరంగల వ్యక్తి కాదు అక్కడుండేది. చైతన్యం కార్యం కొరకు శరీరం ఒక ఆలంబన పనిముట్టు మాత్రమే. శ్రీమాత ఆమె చైతన్యంలో ఎల్లెడలా స్వయంగా ఉండగలదు. విశ్వవ్యాపక అస్తిత్వం ఎల్లపుడూ ఉంటుంది. విశ్వవ్యాపకం, వ్యక్తిగతం అనేవి ఒకే జీవి రెండు అంశాలు.

CWM 32:169-171

శ్రీమాత క్రియాశక్తి ఏమిటి?

యోగశక్తి అంటే ఏమిటి? యౌగిక మనస్సు శక్తి, క్రియాశక్తి, యౌగిక ప్రాణ క్రియాశక్తి, యౌగిక దేహ క్రియాశక్తి అంటే ఏమిటి?

యౌగిక చైతన్యంలో విషయాలు గురించి మాత్రమే గాక క్రియాశక్తుల గురించి, క్రియాశక్తుల గురించే కాకుండా క్రియాశక్తుల వెనుకగల చైతన్యం గురించిన ఎరుక కూడా ఉంటుంది. ఇదంతా తన ఒక్కరిలోనే ఉండటమే కాదు, విశ్వమంతా ఉన్నదని గ్రహిస్తాడు. ఈ నూతన చైతన్య వృద్ధితో పాటు వచ్చే ఒక క్రియాశక్తి ఉంది. దానితోపాటే అది కూడా వృద్ధి చెందుతూ అది బయటపడడానికి తనను తాను పరిపూర్ణం చేసుకొని సహాయపడుతుంది. ఈ క్రియాశక్తి యౌగిక క్రియాశక్తి. ఇది మన ఆంతరిక అస్తిత్వంలో (చక్రాలు) నిద్రాణమై చుట్ట చుట్టుకుని ఉంది. ఇది అట్టడుగున ఉంటుంది. దీనిని తంత్రాలలో కుండలిని శక్తి అని పిలుస్తారు. అంతేకాకుండా మనపైన కూడా, మన శిరస్సులపైన దివ్య క్రియాశక్తిగా ఉంటుంది. అక్కడ చుట్టుకుని, తనలో తాను ముడుచుకొని నిద్రాణమై ఉండదు. అక్కడ జాగృతమై సచేతనమై బలశాలియై, విస్తృతమై, విశాలమై వుంటుంది.

అక్కడ అది అభివ్యక్తీకరణకు నిరీక్షిస్తూ ఉంటుంది. ఈ దివ్యక్రియాశక్తికి మదర్‌శక్తికి మనము మనల్ని సమర్పించుకోవాలి. మనస్సులో అది దివ్య మనస్సు - క్రియాశక్తి లేదా విశ్వ మనస్సు-క్రియాశక్తిగా అభివ్యక్తమౌతుంది. వ్యక్తిగత మనస్సు చేయలేని ప్రతిదానినీ ఇది చేస్తుంది. అపుడు ఇది యౌగిక మనస్సు -క్రియాశక్తి ఇది అదే విధంగా ప్రాణికంలో లేదా భౌతికంలో అభివ్యక్తమై పనిచేస్తుంటే అపుడు అది యౌగిక ప్రాణ క్రియాశక్తిగా యౌగిక

దేహ-క్రియా శక్తిగా గోచరమవుతుంది. అది ఈ అన్ని రూపాలలో జాగృతమై, బయటివైపు ఊర్ధ్వముఖంగా భళ్ళుమంటూనూ దిగువనుండి తనను విశాలంగానూ విస్తరింపజేసుకుంటుంది. దిగువకు వచ్చి కొన్ని విషయాల కొరకు ఒక నిర్దిష్టశక్తిగా రూపొందుతుంది. అది శరీరంలో దిగువకు పయనించి, పాలనను ప్రతిష్టిస్తూ తన విస్తరణకు పనిచేస్తుంది. పైనుండి విశాలత్వంలోకి విస్తరిస్తూ, మనలోని అల్పత్వాన్ని మనపై ఉండే ఉన్నతత్వంతో కలుపుతూ వ్యక్తిని జగత్సంబంధ విశ్వజనీనతలోకి లేదా పరిపూర్ణత్వం, విశ్వాతీతత్వంలోనికి విడుదల చేస్తుంది.

*

ఇబ్బందులు, శ్రీమాత సహాయం

చలించకుండా, ప్రశాంతంగా, నమ్మకంతో ఉండటమే సరైన దృక్పథం. అయితే శ్రీమాత సహాయం స్వీకరించుటకు కూడా ఇది అవసరం. ఏ కారణంగాను ఆమె సంరక్షణ నుండి వెనుకకు మరలరాదు. అసమర్థ భావాలు, ప్రతిస్పదించ లేకపోవుట, లోపాలు, వైఫల్యాలపై ఎక్కువగా ఆలోచించుట, మనస్సు బాధలో కూరుకుపోయేలా చేయుట, వాటి కారణంగా అవమానపడుట వంటి విషయాలలో చిక్కుకొనరాదు. ఇటువంటి ఆలోచనలు, భావనలు తుదకు బలహీనతలుగా మారుతాయి. ఇబ్బందులు, పొరపాట్లు, లేదా వైఫల్యాలు ఉన్నట్లయితే వాటిని ప్రశాంతంగా గమనించాలి. అవి తొలగిపోయేందుకు ప్రశాంతంగా, నిరంతరం దైవసహాయాన్ని కోరుతూ ఉండాలి. కంగారుపడుట లేదా బాధపడుట లేదా నిరుత్సాహంగా ఉండుట కూడదు. యోగమనేది సులభమైన మార్గం కాదు. స్వభావంలో పూర్తి మార్పును ఒక్క రోజులోనే తీసుకురాలేము. *CWSA* **32:294**

దివ్యక్రియాశక్తికి కూడా కాదు - శ్రీమాతకు తప్పనిసరిగా శరణాగతి చెందాలి. స్వయంగా శ్రీమాతకు మాత్రమే. *CWSA* **32:147**

శ్రీమాతకు నిన్ను నీవు ఉన్మీలనం చేసుకో, ఆమెను ఎల్లప్పుడూ స్మరించు. ఆమె శక్తిని నీలో పనిచేయనియ్యి, అన్ని ఇతర ప్రభావాలను తిరస్కరించు - అదే యోగ నియమం. *CWSA* **29:109**

శ్రీమాత గ్రంథంలో మీరు మన 'మదర్' గురించే చర్చించారు కదా?

అవును.

ఆమె విశ్వాతీతము, విశ్వజనీనము అయిన రెండు బృహత్తర మార్గాలలో తన ఉనికి శక్తిని ధరించిన వ్యక్తి అయిన దివ్యమాతయే కదా?

అవును.

మాపట్ల తన గంభీరమయిన, అనంతమైన వాత్సల్యం వలననే కదా ఆమె ఈ అంధకారము, అసత్యము, దోషయుతము అయిన మరణంలోకి దిగివచ్చింది?

అవును.

CWSA 32:31

మానవులకు దిశానిర్దేశం చెయ్యటానికి, దైవం మానవరూపాన్ని ధరించి, బాహ్యంగా మానవ ప్రకృతిని ఆపాదించుకొన్నా, ఆయన దైవంగా ఉంటూనే అలా చేయగలడు. అక్కడొక ఆవిష్కరణ జరుగుతుంది. అది ప్రగతి చెందే దివ్య చైతన్యపు ప్రతిష్ఠ. అంతేకాని మానవుడు దైవంగా మారటం కాదు. శ్రీమాత తన బాల్యంలో కూడా మానవత్వానికి అతీతంగానే ఉన్నది. చాలామంది అభిప్రాయం దోషపూరితం.

CWSA 32:31

సాధనలో మహత్తరమైన సోపానం

శ్రీమాత శ్రీ అరవిందులకు శిష్యురాలు కాదు. ఆమెకు కూడా నాకు కలిగినటువంటి, అనుభవాలు, జ్ఞానమే ఉన్నాయి.

శ్రీమాత సాధన చిరుప్రాయంలోనే ప్రారంభమయింది. సుమారు ఆమె పన్నెండు, పదమూడేళ్ళ బాలికగా ఉన్నపుడు ప్రతి సాయంత్రము, ఎంతోమంది గురువులు ఆమె వద్దకు వచ్చి అనేకమయిన ఆధ్యాత్మిక శిక్షణలు ఇచ్చేవారు. వారిలో ఒక నల్లని ఆసియా దేశస్థుడుండేవాడు. ఆమె మొదటిసారి నన్ను కలిసినపుడు చాలాకాలం క్రితం చూసిన ఆ నల్లని ఆసియా దేశపు వ్యక్తిని నేనే అని గుర్తించింది. ఆమె ఇక్కడకు వచ్చి ఒకే గమ్యం

కోసం నాతో కలిసి పనిచేయడం దైవ నిర్ణయం.

శ్రీమాత భారతదేశానికి రాకముందే బౌద్ధ యోగంలోనూ, గీతా యోగంలోనూ ఆమె ప్రావీణ్యత కలిగి ఉంది. ఆమె యోగం ఒక మహత్తరమైన సమన్వయం వైపు ప్రయాణిస్తుంది. ఆపై ఆమె ఇక్కడకు రావడం సహజమే. నా యోగానికొక నిర్దిష్టమయిన రూపాన్నివ్వటానికామె సహాయం చేసింది. ఇంకా సహాయం చేస్తూనే ఉంది. ఆమె సహకారం లేకుండా ఇది సాధ్యమయేది కాదు.

ఈ యోగంలోని రెండు అతి ముఖ్యమయిన సోపానాలలో శ్రీమాతను ఆశ్రయించడం ఒకటి.

CWSA 32:36

దివ్యజనని - ప్రకృతి

శ్రీమాతను నిమ్న ప్రకృతి, దాని శక్తుల పనితీరుగా గుర్తించటం పొరపాటు. ఇక్కడ భూమిపై ప్రకృతి కేవలం పరిణామం చెందే అజ్ఞానం కార్యార్థమై ఉంది. దైవం నుండే ఆవిర్భవించినప్పటికీ అజ్ఞానయుతమైన మనఃప్రాణ శరీరాలు తమంతతాము దివ్యం కాదు కనుక, ప్రకృతి యంత్రాంగం శ్రీమాత పూర్ణరూపం కాదు. ఆమె శక్తి ఆ యంత్రాంగంలోనూ దాని వెనుక ఉంటే, దాని పరిణామార్థం పోషిస్తున్నప్పటికీ ఆమె తానుగా అవిద్యశక్తి కాదు. మనం మోక్షం, కైవల్యం, దివ్యసాఫల్యం కోసం ఎవరివైపు తిరుగుతామో ఆమె ఆ పరాచైతన్యం, శక్తి, తేజస్సు, పరా ప్రకృతి.

CWSA 32:62 *శ్రీ అరవిందులు*

శ్రీమాతని అంగీకరించడం అతనికి కష్టంగా ఉన్నట్లయితే, అతను మంచి భక్తుడు ఎలా అవుతాడు? ఎవరికి భక్తుడు? ఒక తెలివైన విద్యార్థి అవడం వేరే విషయం, ఒకరు తెలివైన విద్యార్థి కావచ్చు, కానీ ఆధ్యాత్మిక విషయాలలో చాలా అసమర్థుడు కావచ్చు. ఎవరైనా విష్ణుభక్తుడు లేదా మరేదైనా భగవంతుని భక్తుడు అయితే, అది భిన్నంగా ఉంటుంది. ఎవరైనా వారు పూజించే వస్తువుని మాత్రమే చూడగలరు వేరే వాటిని అంగీకరించలేరు.

CWSA 32:336



శ్రీమాత విజయం, సారత: ప్రతీ సాధకుడికి తనపై తన విజయమే. ఏదేని బాహ్యమైన కార్యరూపం సామరస్య పూర్వక పరిపూర్ణతగా రూపొందేది అపుడు మాత్రమే.

CWSA 32:31 — **శ్రీ అరవిందులు**

శ్రీ అరవిందుల గురించి శ్రీమాత

శ్రీ అరవిందులు ప్రాతినిధ్యం వహించేది :

విశ్వచరిత్రలో శ్రీ అరవిందులు ప్రాతినిధ్యం వహించేది - ఒక బోధనకూ ఒక సాక్షాత్కారానికీ మాత్రమే కాదు. పరాత్పరుని నుండి సూటిగా వెలువడే ఒక నిశ్చయాత్మకమయిన కార్యానికి.

CWM 13

శ్రీ అరవిందులు ప్రపంచానికొక దివ్య భవిత భరోసాను తీసుకొని వచ్చారు.

*

శ్రీ అరవిందులు గత కాలపు మతాలు, బోధనలకు పోటీగా కొత్త బోధనలూ, మతాలు తీసుకురావడానికి భూమిపైకి రాలేదు. గతాన్ని అధిగమించి సంభవించబోయే అనివార్యమయిన భవిష్యత్తుకు నిర్దిష్టమయిన మార్గం వైపు ద్వారాలు తెరుస్తుంది వారి బోధన.

*

శ్రీ అరవిందులు గతానికీ లేదా చరిత్రకు చెందిన వారు కాదు. శ్రీ అరవిందులు సత్య సాక్షాత్కారానికై పురోగమిస్తున్న భవిత.

*

ఆయనెపుడూ మనతోనే ఉంటారు.

ప్రభూ! ఈ ఉదయం మీ కార్యం సాధించబడే వరకూ మమ్మల్ని నడిపించే చైతన్యంలోనే కాక కార్యాచరణలో ఒక శక్తివంతమయిన సమక్షంలా కూడా మాతో ఉంటానని మీరు నాకు హామీ ఇచ్చారు.

ఈ పృథ్వి పరివర్తన చెందే వరకూ మీరు విడువకుండా ఈ ధరణి వాతావరణంలోనే ఉంటాననీ, మీరు పూర్ణరూపంలో ఇక్కడే ఉంటానని వాగ్దానం చేసారు. మీ ఈ అద్భుతమైన సన్నిధికి మేం పాత్రులం కాగలిగేటట్లు అనుగ్రహించండి. అందువలన మాలోని సర్వస్వం ఆ ఒకే సంకల్పానికి కేంద్రీకృతమై, మరింత పరిపూర్ణంగా మీ పరమోత్కృష్టమయిన కార్యాన్ని సఫలీకృతం చేయటానికి నివేదన కావించుకో గలుగుతుంది.

CWM 13:4-6

శ్రీ అరవిందులు దేహత్యాగ సమయంలో మనల్ని విడిచివెళ్ళనని చెప్పారు. నిజానికి ఈ 21 సంవత్సరాలలో మార్గదర్శనం చేస్తూ తన శక్తిని గ్రహించ గలవారికి, తనకు తెరచుకున్న వారికి సహాయం చేస్తూ ఆయన అన్నివేళలా మనతోనే ఉన్నారు.

ఆయన శతాబ్ది సంవత్సరంలో ఆయన సహాయం మరింత బలోపేతమై ఉంటుంది. మరింత ఉన్మీలనమై లబ్ధిని పొందటమనేది మనపైనే ఆధారపడి ఉంది.

వీరోచితమైన ఆత్మ కలిగిన వారికే భవిష్యత్తు సొంతం కానుంది. మన నమ్మకం ఎంత బలీయం కలది, ఎంత నిజాయితీ కలది అవుతుందో మనం అందుకొనే సహాయం అంతకన్నా శక్తివంతంగా, ఫలవంతంగా అవుతుంది.

CWM 13:17

మా గురువు భౌతిక రూపమయిన మీకు మా అనంతమయిన కృతజ్ఞత. మాకోసం ఎంతో చేసి, శ్రమించి, పోరాడి, ఎన్నో బాధలు భరించి, ఎంతో సహించి, ఆశించి, అన్నీ సంకల్పించి ప్రయత్నించి, మాకోసం అన్నీ సంసిద్ధం చేసి సాధించిన మీ ముందు మేము మోకరిల్లి ప్రార్థిస్తున్నాము. ఒక క్షణకాలం కూడా మేమెపుడూ మీకెంత ఋణపడి ఉన్నామో దానిని విస్మరించబోము.

మేము రూపములు చూసి కలవరపడకుండెదము గాక. శ్రీ అరవిందులు మనలను విడిచివెళ్ళలేదు. శ్రీ అరవిందులు ఇక్కడే ఉన్నారు. ఎప్పటిలానే సజీవంగా ప్రత్యక్షంగా ఉన్నారు. ఆయన కార్యాన్ని నిజాయితీగా, ఉత్సాహంగా, అవసరమయిన ఏకాగ్రతతో నిజం చేసుకోవటమనేది మనకే వదిలివేయబడింది.

CWM 13:7 *'శ్రీమాత'*

శాశ్వతజన్మ

ఈ సాయంత్రం నేను ప్రశ్నలకు సమాధానాలివ్వటానికి బదులుగా, మనమందరం శ్రీ అరవిందులను స్మరించుకోవడం మీద దానిని మనలో సజీవంగా ఉంచుకొనే మార్గం మీద ధ్యానం చేద్దాం. ఎప్పటికిన్నీ ఉండే ఆయన ప్రకాశవంతమైన, సజీవమైన, క్రియాశీలమైన చేతనతో, ఈ

మహాసాక్షాత్కారత కోసం పృథ్వికి కేవలం ప్రకటించడానికి మాత్రమే కాకుండా సాక్షాత్కరించుకోవటానికి సైతమూ వచ్చి, ఆ సాక్షాత్కారతను ఇంకా కొనసాగిస్తూ ఆయన చేసిన దానికంతటికి మనం ఋణపడి ఉన్నదానికీ, ఇంకా చేస్తున్నదానికీ కృతజ్ఞతలు తెల్పుకోవడం మీద మనం ధ్యానం చేద్దాం.

రేపు ఆయన శతజయంతి రోజు, విశ్వచరిత్రలో అది శాశ్వత జన్మ.

CWM 9:172

ప్రశ్న : మీరు శ్రీ అరవిందుల జన్మను విశ్వచరిత్రలో "శాశ్వతం" అన్నారు. "శాశ్వతం" అనేదానికి కచ్చితంగా అర్థం ఏమిటి?

సమా : ఆ వాక్యాన్ని చైతన్యపు నాలుగు ఆరోహణాతలాల మీద నాలుగు విధాలుగా అర్థం చేసుకోవచ్చు.

1. భౌతికంగా, ఆజన్మ పర్యవసానం ప్రపంచంలో శాశ్వతంగా ప్రాముఖ్యం కలిగి ఉంటుంది.
2. మానసికంగా, విశ్వచరిత్రలో శాశ్వతంగా గుర్తుండిపోయే ఒక పుట్టుక
3. అంతరాత్మికంగా, యుగం నుంచి యుగానికి ఎప్పటికీ పృథ్విపై పునరావృతమయ్యే ఒక పుట్టుక.
4. ఆధ్యాత్మికంగా, పృథ్విపై శాశ్వతుని పుట్టుక.

CWM 13:10

*

ఆ ప్రశ్న శ్రీ అరవిందుల పుట్టుక గురించి ఆయన జన్మదినం సందర్భంగా నేను పలికిన పదం గురించి. నేను దానిని "శాశ్వతజన్మ" అని అన్నాను. "శాశ్వతం" అంటే అర్థం ఏమిటని నన్నడిగారు.

సహజంగానే, మాటలను వాటి భాషాపరమైన అర్థంలో తీసుకుంటే, "శాశ్వతజన్మ" అనే దానికి ఏమంత ప్రాముఖ్యత లేదు. కాని అది ఎలా ప్రాముఖ్యత కలిగినదో నేను వివరంగా చెప్పబోతున్నాను. యధార్థమైన ఒక భౌతిక వివరణను లేక అవగాహనను, ఒక మానసిక అవగాహనను, ఒక అంతరాత్మిక అవగాహనను ఒక ఆధ్యాత్మిక అవగాహనను చెప్పబోతున్నాను.

భౌతికపరంగా, ఈ పుట్టుక పర్యవసానాలు పృథ్వి ఎంతకాలం ఉంటుందో అంతకాలం ఉంటాయి. శ్రీ అరవిందులు పుట్టుక పర్యవసానాల అనుభూతి పూర్తిగా భూ ఉనికి ఉన్నంతకాలం ఉంటుంది. అందుమూలంగా నేను దానిని "శాశ్వతం" అని అనటం జరిగింది, కొద్దిగా కవితా ధోరణిలో.

మానసికపరంగా, అది స్మృతిపథంలో శాశ్వతంగా నిలిచిపోయే ఒక పుట్టుక.

యుగాల పర్యంతం శ్రీ అరవిందుల పుట్టుక స్మరించబడుతుంది, దానికున్నటువంటి అన్ని పర్యవసానాలతో సహా.

అంతరాత్మికంగా, యుగం నుంచి యుగానికి భూ చరిత్రలో నిర్ణీతకాలంలో జరిగే ఒక అభివ్యక్తత. అనగా, ఈ పుట్టుక దానికదే కొత్తగా జరిగేది, మళ్ళీ జరిగేది, పునరుత్పాదనమయేది, బహుశా ప్రతిసారి ఏదో కొంత ఎక్కువ సంపూర్ణతను, ఎక్కువ పరిపూర్ణతను కొనితెస్తుంది. భూసంబంధమైన శరీరంలో అవతరణ, అభివ్యక్తత, పుట్టుక అనే గమనం ఉంటుంది.

చిట్టచివరగా పూర్తిగా ఆధ్యాత్మిక దృక్కోణంలో, దానిని పృథ్విపై శాశ్వత జన్మగా చెప్పవచ్చు. అవతారం భౌతిక రూపాన్ని తీసుకున్న ప్రతిసారి, శాశ్వతుడు తనకు తాను పృథ్విపై పుట్టడమే అవుతుంది.

"శాశ్వతజన్మ" అనే ఆ రెండు మాటలలో అదంతా ఇమిడి ఉంది.

CWM 9:178-79

అవతారం

భూచరిత్ర ప్రారంభమైనదాదిగా, శ్రీ అరవిందులు ఎల్లప్పుడూ ఉత్కృష్టమైన భూసంబంధమైన పరివర్తనలకు అధ్యక్షత వహించారు, అది ఒక రూపంలోనో లేదా మరొక రూపంలోనో, ఒక నామంతోనో లేదా మరో నామంతోనో.

CWM 13:10

శ్రీ అరవిందులు మానవ శరీరంలో అతిమానస చైతన్యాన్ని అవతరింప జేశారు. ఆయన కేవలం లక్ష్యాన్ని చేరడానికి అనుసరించవలసిన మార్గ రూపురేఖలు, అనుసరించే పద్ధతిని విశదీకరించడం మాత్రమే కాకుండా

ఆయన స్వీయ వ్యక్తిగత సాక్షాత్కారతతో మనకు ఉదాహరణనిచ్చారు. అది చేయబడగలదని, దానినిప్పుడు చేయదగ్గ సమయమని ఆయన మనకు ఋజువునిచ్చారు.

శ్రీ అరవిందులు తలపెట్టిన బ్రహ్మాండమైన పని విజయతీరాలను చేరుతుందనే నీ విశ్వాసంలో ఎన్నడూ ఊగిసలాటను ఒక్క క్షణమైనా రానీయవద్దు. వాస్తవానికి అది యథార్థం : మనం చేపట్టిన కార్యం విషయంలో అక్కడ ఛాయా మాత్రంగా కూడా సందేహం లేదు... పరివర్తన జరిగి తీరుతుంది. దానిని ఏదీ ఆపలేదు, సర్వశక్తిమంతుని శాసనాన్ని ఏదీ భంగపరచ లేదు. సంకోచాన్నంత, బలహీనతనంతటినీ దూరంగా విసిరివేయి. ఆ సుదీర్ఘ పోరాటం శాశ్వతమైన విజయంలోకి మరలే ఆ మహర్దినం విజయం చేసే ముందు కొంతకాలం ధైర్యంతో ఓరిమి వహించడానికి తీర్మానించుకోవాలి.

శాశ్వతమగు పరిణామంలో, ప్రతి అవతారమూర్తి కేవలం ఒక ప్రకటనకారుడు మాత్రమే, ఇంకా ఎక్కువైన సాక్షాత్కారమును ముందుగా తెలియజేసేవాడు మాత్రమే.

అయినప్పటికీ, భవిష్య అవతారానికి వ్యతిరేకంగా గతమందలి అవతారమునే దైవంగా భావించడం మనుజులకు ఎల్లప్పుడూ ఉండే ధోరణే.

మళ్ళీ ఇప్పుడు శ్రీ అరవిందులు భావి సాక్షాత్కారమును ప్రపంచానికి ప్రకటించడానికి వచ్చారు. ఇప్పుడు కూడా ఆయన సందేశం ఇత:పూర్వం వచ్చినవారు ఎదుర్కొన్న అదే వ్యతిరేకతను ఎదుర్కొంటుంది.

కాని ఆయన బహిర్గతం చేసిన సత్యాన్ని రేపటిరోజు (భవిష్యత్తు) నిరూపిస్తుంది, ఆయన పని జరిగితీరుతుంది.

CWM 13:21- 22

ప్రశ్న : ఒకసారి అతిమానస చైతన్యం దృఢంగా నెలకొల్పబడిన తరువాత అవతారాలు ఇంకా పృథ్విపై జన్మ తీసుకోవలసిన అవసరం ఉందా?

సమా : అవనీతలం మీద అతిమానస జీవులు అభివ్యక్తమైన తరువాత ఈ ప్రశ్నకు చాలా తేలికగా సమాధానం ఇవ్వవచ్చు.

శ్రీ అరవిందులే 'ఆఖరి అవతారమ'ని నేను ఎల్లప్పుడూ విన్నాను. కాని

బహుశా మానవశరీరంలో ఆయన చిట్టచివరి అవతారం కావచ్చు. తరువాత సంగతి మనకు తెలియదు...

CWM 10 : 253 శ్రీమాత

శ్రీఅరవిందుల శతజయంతి సందేశం

ఈరోజు శ్రీ అరవిందుల శతజయంతి సంవత్సరంలో మొదటిరోజు. ఆయన మనలను వదలివెళ్ళినప్పటికీ, ఆయన ఇంకా మనతోనే ఉన్నారు, క్రియాశీలంగా.

శ్రీ అరవిందులు భవిష్యత్తుకు చెందినవారు. ఆయన భవిష్యత్తు వార్తావాహకుడు. దివ్య మహదేచ్ఛద్వారా రూపుదిద్దబడిన వైభవోపేతమైన భవిష్య సాక్షాత్కారతను త్వరపరచడానికై అనుసరించవలసిన మార్గమును ఆయన మనకు ఇంకా చూపిస్తున్నారు.

మానవజాతి పురోభివృద్ధికి, దేదీప్యమానమైన భారతదేశ భవిష్యత్తుకు కలిసి పనిచేయాలనుకొనే వారందరూ యోగాకాంక్షతో, ప్రకాశవంతమైన పనిలో తప్పకుండా ఏకం కావాలి.

ప్రశ్న : శ్రీ అరవిందులకు, శ్రీమాతకు అనుసంధానమయిన వారు ఏ పద్ధతులలో శ్రీ అరవిందుల శతజయంతిని అత్యుత్తమంగా జరుపుకోగలరు?

సమా : ఆకాంక్షించు, చిత్తశుద్ధి కలిగి ఉండు, నీ ప్రయత్నంలో హర్షంతో ఉండు.

ప్రశ్న : శ్రీ అరవిందుల శతజయంతిని సాధారణ ప్రజలు ఏ పద్ధతిలో అత్యుత్తమంగా జరుపుకోగలరు?

సమా : అవగాహనతో పురోభివృద్ధికి ప్రయత్నం చేయడంతో.

CWM 13:14 శ్రీమాత

శ్రీ అరవిందుల వారి జన్మదిన శతాబ్ది సందర్భంగా మనం వారికి ఇవ్వగలిగిన గొప్ప నివాళి ఏమిటంటే అభివృద్ధి కొరకు తృష్ణతో ఉండటం, ఈ భూమి మీద దూతగా ఏ దైవప్రభావాన్ని తెచ్చారో దానికి, మన సర్వస్వం తెరవడం.

CWM 13:20

శ్రీ అరవిందుల చేతనకి తెరచుకొని ఉండు. నీ జీవితాన్ని అది రూపాంతరీకరించ అనుమతించు.

CWM 13:14

శ్రీ అరవిందుల సందేశం

వాస్తవం చేసుకొని తీరవలసిన సుందర భవిష్యత్తును ప్రపంచానికి తెలియజెప్పడానికి శ్రీ అరవిందులు వచ్చారు.

ప్రపంచం చేరుకోబోయే వైభవంపై ఒక ఆశ కల్పించడానికే గాక అది చేరుకొంటుందని ధృవీకరించడానికి వారు వచ్చారు.

ప్రపంచం ఒక దురదృష్టకర సంఘటన కాదు. తనను ప్రకటించుకొనడం వైపు జరుగుతున్న ఒక అద్భుతమది.

ఈ ప్రపంచానికి సుందర భవిష్యత్తును ధృవీకరించడం అవసరమైంది. అందుకు శ్రీ అరవిందులు ఆ భరోసా ఇచ్చారు.

*

శ్రీ అరవిందులు కేవలం ఒక దేశానికి చెందినవారు కాదు. ఈ భూమి మొత్తానికి చెందినవారు. ఆయన బోధలు మనల్ని ఉత్తమ భవిష్యత్తు వైపు నడిపిస్తాయి.

*

అతిమానస ప్రపంచ అభివ్యక్తీకరణను ప్రకటించడానికి శ్రీ అరవిందులు ఈ భూమి మీద అవతరించారు. కేవలం ఈ అభివ్యక్తీకరణను ప్రకటించడమే కాకుండా అతి మానస క్రియాశక్తిని కొంత దేహంలోనికి తెచ్చుకొన్నారు. దానిని అభివ్యక్తం చేయడానికి ఎలా తనను తాను సంసిద్ధం చేసుకోవాలో సోదాహరణంగా చూపించారు. మనం చేయదగిన గొప్ప విషయం ఏమిటంటే శ్రీ అరవిందులు ఏమి చెప్పారో అదంతా అధ్యయనం చేయడం, ఆయన ఉదహరించినది గట్టిగా ప్రయత్నించి కొత్త అభివ్యక్తీకరణకు మనల్ని మనం సిద్ధం చేసుకోవడం.

జీవితానికి ఇది ఒక నిజమైన అర్థం ఇస్తుంది. అన్ని అడ్డంకులు దాటడానికి సహాయం చేస్తుంది. క్రొత్త సృష్టికోసం మనం జీవించుదాం. యవ్వనంగా, పురోగమనాత్మకంగా ఉండి బాగా బలంగా, మరింత బలంగా ఎదుగుదాం.

CWM 13:15:17

శ్రీ అరవిందులు, శ్రీమాత.

నేను కేవలం శ్రీ అరవిందుల శక్తిని, నా పిల్లలందరి ప్రియమాతను. నా పిల్లలందరూ నా చేతనలో, నా అస్తిత్వంలో సమభాగులే. రూపాంతరం చెంది, సిద్ధి పొందినప్పుడు, నా, శ్రీ అరవిందుల ఒక పార్శ్వాన్ని అభివ్యక్తం చేయ సమంగా హక్కుగల వారౌతారు.

భువిపై నూతన, దివ్య ప్రపంచ సృష్టిని అనుమతించేది ఒక సామాన్య అభివ్యక్తికి సంబంధించిన సంఘీభావపరమైన ఏకత్వమే. ప్రతి వ్యక్తీ తన వంతు తీసుకొస్తాడు, కాని ఏ భాగమూ, సకలానికి సంబంధించిన సంఘీభావంలో ఒక శక్తిగా తప్ప సంపూర్ణమైనది కాదు.

CWSA 32:84

(ఎరుపు కమలాన్ని శ్రీ అరవిందుల పూవుగా, తెలుపు కమలాన్ని తనదిగా శ్రీమాత పేర్కొన్నారు.)

ఎరుపు కమలం - ఈ భూమి మీద పరాత్పరుని అభివ్యక్తీకరణ చిహ్నం. తెలుపు కమలం - దైవ చైతన్యానికి చిహ్నం.

*

మన దివ్యప్రేమ ఒక శాశ్వతమైన సత్యం.

*

ఆయన లేకుండా నేను లేను.
నేను లేకుండా ఆయన అవ్యక్తుడు.

*

ఎప్పుడయితే నీ హృదయంలో, ఆలోచనలో శ్రీ అరవిందులకు నాకు మధ్య ఎటువంటి వ్యత్యాసము చూపించవో, శ్రీ అరవిందులు గురించి ఆలోచిస్తే నా గురించి ఆలోచించినట్లే అనిపించినపుడు నా గురించి ఆలోచించినపుడు అనివార్యంగా శ్రీ అరవిందుల గురించి ఆలోచించినట్లే అవుతుంది. ఒకరిని చూస్తే ఇంకొకరిని అనివార్యంగా చూసినట్లే ఒకరిలాగే ఒకే వ్యక్తిని చూసినట్లే. అతిమానసశక్తికి, చేతనకి తెరచుకొననారంభించ సిద్ధంగా ఉన్నట్లు నీవు తెలుసుకొననారంభిస్తావు.

CWM 13:22

*

శ్రీమాత శ్రీ అరవిందులు నా ఆశ్రయం.

ఒకే చేతన

నా చేతనకి, శ్రీమాత చేతనకి ఉన్న వ్యతిరేకత పూర్వంరోజుల్లో (x, y, ఇంకొంతమంది ఆ కాలంలో ఉన్నవాళ్ళ వలన) కనుగొనబడింది. మొదట్లో కొంతమంది ఇక్కడ ఉన్నవాళ్ళు శ్రీమాతని పూర్తిగా గుర్తించనప్పుడు లేదా ఆమోదించనప్పుడు అది పొటమరించింది. ఆవిడని గుర్తించిన తరువాత కూడా వాళ్ళు అర్థంలేని ఈ వ్యతిరేకతను వదలకుండా వాళ్ళకి, ఇంకొంత మందికి చాలా గొప్ప హాని కలిగించారు. శ్రీమాత చేతన, నాది ఒకటే. ఒకే దైవచేతన ఇద్దరిలో, ఎందువలన అంటే ఈ జగన్నాటకానికి అది అవసరం. శ్రీమాత జ్ఞానం శక్తి, చేతన లేకుండా ఏమీ జరుగవు. ఎవరయినా నిజంగా శ్రీమాత చేతనను అనుభూతి చెందినపుడు, దాని వెనుక నేను ఉన్నానని అతను తప్పనిసరిగా తెలుసుకొంటాడు. అలాగే నన్ను అనుభూతి చెందితే అదే విధంగా శ్రీమాత చేతనతో అనుభూతి సమానంగా సంవేదిస్తాడు. అలా కాకుండా వేరు చేస్తే (ఈ విషయాలపై వారి మనసులు బలంగా ఉంచిన మలుపులను నేను ప్రక్కనపెడితే) సత్యం ఎలా స్థిరపడుతుంది. సత్యం దృక్కోణం నుండి చూస్తే అలాంటి విభజనలేదు.

CWSA 32:79

గత జన్మలలోని సంబంధాలు

మేము ఏ పుణ్యం చేసుకోవడం వలన ఇంతటి కృప మాకు ఇవ్వబడింది? మామూలు మనుషులము భగవంతుని పాదాల చెంతకు వచ్చే అరుదైన విశేషమైన భాగ్యం ఎలా కలిగింది?

నీ అంతరాత్మ పిలుపు నిన్ను ఇక్కడికి తీసుకువచ్చింది. అంతేకాకుండా గత జన్మలలో ఆకాంక్ష వల్ల నాతో, శ్రీమాతతో ఉన్న సంబంధం వలన ఇక్కడ ఉన్నారు.

గత జన్మలలో నా ఎటువంటి భక్తి శ్రీమాత పాదాల చెంతకు నన్ను తీసుకువచ్చింది?

భగవంతునితో ఐక్యము కొరకు ఆకాంక్ష. బహుశా ఈ భూమి మీదకు దైవం దిగిరావడం కోసం ఆకాంక్ష.

*

మనుషులు భగవంతుని దర్శనం కొరకు అన్ని విధాలయిన ప్రయత్నాలు చేస్తారు, కొంతమంది ఏడ్చి, ఏడ్చి అయినా దర్శనం పొందలేక విఫలమవుతారు. ఇక్కడ మేము ఆశ్రమంలో అంత కృషి చేసినవారముకాము. అయినా మేము మీతో ఉన్నాము. ఇది ఎలా జరిగింది?

ఇలా జరగడానికి చాలా విషయాలు ఉన్నాయి - గత జన్మలలో నాతో, శ్రీమాతతో ఉన్న సంబంధం వలన, మీ పూర్వ జన్మలో మీ స్వభావంలో తెచ్చుకొన్న అభివృద్ధి మిమ్మల్ని భగవంతుని పొందేటందుకు అవకాశం కల్గించింది. ఆ జన్మలో ఉన్న భక్తి అనే బీజం ఇప్పుడు పండ్లుగా ఫలించింది. చివరిగా, భగవంతుని కృప నిన్నిక్కడకు తీసుకొచ్చింది.

పరిణామమును ముందుకు తీసుకుపోవడం

మీరు, మదర్ ఇరువురు భూమి సృష్టించబడినప్పటి నుండి ఉన్నారని చెప్పారు. కాని మిలియన్ల సంవత్సరాల కొద్దీ ప్రచ్ఛన్న వేషములో ఉంటూ మీరు ఏం చేస్తూ ఉన్నారు? ప్రచ్ఛన్న వేషమని ఎందుకు అంటున్నానంటే ఇప్పుడు మాత్రమే మీరు మీ యధార్థతత్వంలో మిమ్ములను మీరు ప్రకటించుకుంటున్నారు.

పరిణామమును ముందుకు తీసుకుపోవడం.

*

"పరిణామమును ముందుకు తీసుకుపోవడం" అని మీరు తెలియచేసిన దానిని అర్థం చేసుకోవడంలో నేను విఫలమయ్యాను. దయచేసి సంపూర్తిగా వివరించగలరా?

దానిని వివరించడమంటే మానవ చరిత్ర మొత్తాన్ని రాయటమే. పరిణామమును ముందుకు తీసుకుపోయేందుకు, ఆవల దశకు తీసుకుపోయేందుకు ప్రత్యేక అవతరణలు ఉంటాయని మాత్రమే చెప్పగలను. అలాగే ప్రతి దశలో భగవంతునికి చెందిన కొంత, ఒక దిశలో, లేదా ఇంకో దిశలో సహాయం చేసేది ఎప్పటికీ ఉంటుంది.

మీరు, మదర్ ప్రారంభం నుండి భూమి మీద స్థిరంగా ఉన్నపుడు, అవతారములు ఒకరి తరువాత ఇంకొకరు క్రిందకు దిగిరావలసిన అవసరమేమున్నది?

మేము భూమిమీద అవతారాలలాగా ఉండలేదు. CWSA 32:87-88

అంటే మీరిరువురు భూమి మీద అవతారాల లాగ లేరు, అయినా పరిణామమును మీరు ముందుకు తీసుకుపోతున్నారని చెబుతున్నారు. కానీ పరిణామమును ముందుకు తీసుకుపోవడానికి దైవమే భూమి మీద ఉన్నపుడు, ఆయన అవతారాలు క్రిందకు దిగిరావలసిన అవసరమేమున్నది?

ఒక ప్రత్యేక కార్యం నెరవేర్చవలసి వచ్చినపుడు, పరిణామము సంక్షోభంలో ఉన్నపుడు అవతారము అవసరమవుతుంది. అవతారము ఒక ప్రత్యేకమైన అభివ్యక్తి, మిగిలిన కాలంలో మానవ పరిమితులలో ఒక విభూతిలాగ కార్యం నిర్వర్తించేది దైవమే.

*

గురువు, దైవము, సత్యము

యథార్థానికి మన యోగంలో గురువుకు, దైవానికి, సత్యానికి ఏ విధమైన తేడా అయినా ఉన్నదా? మీరు, శ్రీమాత కేవలం గురువులే కాదు దైవంగా, మీలో ఎవరు ఏది చెప్పినా అది సత్యధర్మంగా నేను భావిస్తూ ఉన్నాను. మరి మీరు ఎందుకు ఈ మూడు భిన్న పదాలను ఉపయోగిస్తున్నారు?

ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన సాధారణ ధర్మం గురించి, భవ్యత గురించి నేను వ్రాశాను. ఇక్కడ దీని ప్రత్యేక వినియోగం కూడా నీవు తెలుసుకోవాలి. అంతేగాక ఇక్కడ చాలామంది "మదర్ దైవం" అని అనటంతో తృప్తిపడుతున్నారు గానీ ఆమె ఆదేశాలను అనుసరించడం లేదు. ఇతరులు ఆమెను దైవంగా భావించడం లేదు - వీరు ఆమెను ఒక సాధారణ గురువుగా వ్యవహరిస్తున్నారు.

*

మార్గాన్వేషకుల కష్టాలు

వాస్తవంగా మేము ప్రారంభం నుండే భౌతికంగా అతిమనసులో నివసించి ఉంటే, ఎవరూ మా దగ్గరకు చేరలేకపోయే వారు, సాధన కూడా జరిగేది కాదు. అప్పుడు మాకు, భూమికి, మనుష్యులకు మధ్యన అనుబంధానికి ఆశ ఉండేది కాదు. ఆ రీతిగా ఎప్పటికీ తన స్వంత తత్వంలో ఉండటానికి బదులు మదర్ సాధకుల క్రింది చైతన్యం వైపుగా క్రిందకు దిగిరావలసి వచ్చింది. లేకపోతే వాళ్ళు ఇలా అనటం ప్రారంభిస్తారు, "ఎంతదూరం, మీరు

ఎంత తీవ్రంగా ఉన్నారు; మీరు నన్ను ప్రేమించడం లేదు, మీ నుండి నాకు ఎటువంటి సహాయము అందటం లేదు... ఇత్యాది". మానవుడిని కలవాలంటే దైవం ముసుగు వేసుకోవాలి.

CWSA 32:91-93

ఈ మార్గం మీకు లేదా మీలాంటి వారికి చాలా కష్టం, ఇది కేవలం నావంటి, మదర్ వంటి అవతారములు మాత్రమే చేయగలరని మీరు అంటారు. అది ఒక వింత భ్రమ, ఎందుకంటే దానికి భిన్నంగా ఇది అతి సులభమైన, సరళమైన, అత్యంత ప్రత్యక్షంగా ఉన్న మార్గం, దీనిని ఎవరైనా చేయవచ్చు, వ్యక్తి తన మనసును, ప్రాణాన్ని నిశ్శబ్దం చేస్తే, నీ సామర్థ్యంలో ఇంకో మార్గంలో ఉద్రిక్తత, ప్రయాస, అధికశ్రమ ఉంటూ అది కష్టమవుతుంది, తపసు యొక్క ఒక గొప్ప శక్తి అవసరమవుతుంది. మదర్ విషయంలో, నా విషయంలో చూస్తే మేము కష్టాల పర్వతాలను అధిగమించడానికి అన్ని మార్గాలను, అన్ని విధానాలను అనుసరించవలసి వచ్చింది, మీకన్నా లేదా ఈ ఆశ్రమంలో కానీ, లేదా బయట గానీ ఉన్న ఎవరికన్నా ఎంతో అధికమైన బరువు మోయడానికి, దెబ్బలను భరించడానికి అభేద్యమైన చిత్తడి నేల, ఎడారి, అడవి ద్వారా మార్గాన్ని ఏర్పరుచుకుని వ్యతిరేకశక్తులను జయించడానికి మేము నిర్వర్తించిన నిర్దిష్ట కార్యాన్ని మాకు మునుపు ఎవరూ నిర్వర్తించలేదు. ఒక కార్యంలో దివ్యమార్గానికి మా వంటి నాయకులు కేవలం దైవాన్ని క్రిందకు తీసుకువచ్చి, ప్రాతినిధ్యం వహించి, రూపం తీసుకోవడమే గాకుండా మానవజాతిలో ఆరోహణా అంశాన్ని కూడా సూచిస్తూ, మానవజాతి భారాన్ని పూర్తిగా మోయడానికి, కేవలం ఒక కేళిగానో, లీలగానో అనుభవించడం మాత్రమేగాక భయంకర అవతారికలో సమస్త ఆటంకము, కష్టము, వ్యతిరేకత భంగపడి, నాశనమవ్వడం, మార్గంలో నెమ్మదిగా విజయవంతమైన శ్రమతో మాత్రమే సాధ్యమవుతాయి. కానీ ఇవన్నీ పూర్తిగా ఇతరులకు కూడా ఇలాగే అనుభూతిలోకి రావలసిన అవసరం లేదు. మాకు సంపూర్ణ అనుభవం ఉండటం వలన ఇతరులకు ఋజువైన, సులభ మార్గాన్ని చూపగలము. అదీ దీనిని స్వీకరించడానికి వారు సమ్మతించినపుడు మాత్రమే. ఒక బ్రహ్మాండమైన క్రయమును చెల్లించి సాధించిన మా అనుభవాన్ని మీకు, ఇతరులకు ప్రసారం చేస్తున్నాము, "అంతరాత్మిక దృక్పథాన్ని స్వీకరించండి; ఋజువైన సూర్యకాంతి మార్గాన్ని

అనుసరించండి, బాహాటంగా లేదా రహస్యంగా దైవం వైపుగా మిమ్మలను లేవనెత్తడానికి - ఒకవేళ రహస్యంగా అయితే సరైన సమయంలో ఆయన తనను తాను బహిర్గతం చేసుకుంటాడు - కఠినంగా, సంకటంగా, తిరుగుళ్ళుగా ఉండే కష్టమైన ప్రయాణాన్ని విధించుకోవద్దు".

CWSA 32:94-95

శ్రీ అరవిందులు

దివ్యవెలుగుకు, దివ్య పిలుపుకు విశ్వసనీయత

దివ్యపిలుపుకు, అంతరాత్మ వెలుగుకు విశ్వసనీయత అని నేనన్నప్పుడు అది గతాన్ని గురించి, లేక నీలో లోపించిన దానిని గురించి, ప్రస్తావించడం లేదు. అన్ని సందర్భాలలోనూ దుర్ఘటనల్లోనూ ఇది చాలా అవసరము అని సూచిస్తున్నాము. వెలుగు, సత్యం పిలుపుకు వ్యతిరేకించే ఏ సలహాలు, ప్రచోదనలు, ప్రలోభాలను వినకుండా పరమ సత్యపు పిలుపును తిరస్కరించలేని దివ్య వెలుగు హెచ్చరికను వినిపించు. "నేను దైవాంశను, నిస్పృహ చెందను" అని శంక కుంగుబాటు సమయాల్లో చెప్పుకో. ఎలాంటి అసత్య సూచనకూ లొంగక ఇలా సమాధానం ఇవ్వాలి. "నేను శాశ్వతంగా శ్రీ అరవిందులు శ్రీమాత ఎంపిక చేసుకొన్న అమృత బిడ్డను. నా పట్ల, వారి పట్ల నేను నిజాయితీగా ఉండాలి. విజయము తథ్యము. నేను పడిపోయినా మళ్ళీ లేవడం ఖాయం. ఎడంగా తీసుకుపోయి మరో ఆ ధర్మాన్ని అనుసరించేటట్లు చేసే ప్రేరేపణలకు అన్నింటినీ మించి ఇదే గొప్పదని, ఇదే పరమసత్యం అని అది మాత్రమే నాలోని అంతరాత్మను తృప్తి పరుస్తుందనీ సమస్త పరీక్షలు, ఘోరవ్యధలను సహించి, దివ్య మహాయానం చివరి వరకూ సాగిపోతాను" అని సమాధానం చెప్పుకోవాలి. దివ్య వెలుగుకు, దివ్య పిలుపుకు విశ్వసనీయత అని నేనన్నదాని అర్థం ఇదే.

శ్రీమాత శ్రీ అరవిందులకు తెరచుకోవడం

శ్రీమాత, శ్రీ అరవిందులు వారిలో ఎవరికి వ్రాసినా ఒకటేనా? కొంతమంది ఇద్దరూ ఒకటేనని చెప్తారు. కనుక మేము శ్రీ అరవిందులకు వ్రాసినా లేక మదర్‌కు వ్రాసినా మేము మదర్‌కు ఉన్ముఖమైనట్లే. ఇది సరియైన భావనయేనా?

మేమిద్దరం ఒకటే అన్నది సత్యమే గానీ శ్రీమాతకు ఉన్మీలమవడం అదే ఆవశ్యకతను కలిగించే ఒక బాంధవ్యం కూడా ఉంది.

శ్రీఅరవిందుల వారికి ఉన్మీలనమైతే శ్రీమాతకు అతడు ఉన్మీలనమైనట్లు కాదా? మదర్‌కు ఉన్మీలనమైన వారంతా శ్రీ అరవిందులకు ఉన్మీలనమైనట్లు కాదా?

మదర్ విషయంలో నీవన్నది యధార్థమే. శ్రీ అరవిందులకు న్మీలమై య్యారు, మదర్‌కు కాదు అనంటే అర్థం, అతడు నిజంగా శ్రీ అరవిందులకు న్మీలనం కాలేదన్న మాట.

*

ఎవరో చెప్పారు : "నేను ఇక్కడకు వచ్చినపుడు శ్రీ అరవిందులు మాకేమీ యోగం గురించి బోధించలేదు. ఎవరి జ్ఞానాన్ని వారే అనుసరించమని చెప్పారు".

అది నాకు తెలియదు శ్రీమాత ఇప్పుడు కూడా ఏమీ చెప్పడంలేదు. అందర్నీ తెరుచుకొని స్వీకరించమని మాత్రమే చెప్పారు. వారు వారి "జ్ఞానాన్ని" అనుసరించాలని ఆమె చెప్పలేదు. నేను చెప్పాననీ అనుకోవడం లేదు.

CWM 32:104-07

ఆశ్రమం లోపలా బయటా సాధన

విశ్వాసమూ, ఆధ్యాత్మిక మార్గాన్ననుసరించడానికి సమగ్ర నిజాయితీ, ప్రభావానికి తెరచుకొనేందుకు, ఒక సంకల్పమూ సామర్థ్యమూ తప్ప శ్రీ అరవిందుల, మదర్ ప్రభావాన్ని స్వీకరించడానికి షరతులేమీ లేవు. మామూలుగా ఈ సామర్థ్యం, చిత్తశుద్ధి, విశ్వాసం ఫలితంగా ప్రాప్తిస్తుంది.

ఆశ్రమానికి దూరంగా ఉండి కూడా యోగం చేసుకోవడం సాధ్యమే. అలా దానినాచరించే వాళ్ళు అలా ఉత్తర, దక్షిణ భారతదేశంలో చాలామంది ఉన్నారు.

*

వ్యక్తిగత స్పర్శ కూడా ఉంటుంది. కానీ అది చాలావరకు ఆంతరంగిక సాన్నిహిత్యానికి సంబంధించినది, దానికి ఆధారభూతంగా కొద్దిపాటి భౌతిక సంపర్కాలు కూడా వుంటాయి. దూరాన్నుండి కూడా ఈ ఆంతరిక సాన్నిహిత్యాన్ని, ఆంతరిక సహాయాన్ని బాగానే స్వీకరించవచ్చు. అమెరికాలో

శిష్యులెవ్వరూ లేరు. కానీ ఇటీవలే చాలామంది అమెరికన్లు ఇక్కడకు వచ్చి యోగం పట్ల ఆసక్తి చూపించారు. కాని ఫ్రాన్సులో మాకు శిష్యులున్నారు. వారు మాతో వారి వారి ఆధ్యాత్మిక కృషితో అనుభవాల్లో ఈ ఆంతరంగిక సన్నిహిత సంబంధాన్ని సాన్నిహిత్యాన్నేర్పరుచుకున్నారు.

ప్రయాణపు అసౌకర్యం అనే కష్టాన్ని, ఇక్కడుండడం అనే కష్టాన్ని ఎదుర్కోవడం కంటే నీవు ఉన్నచోటునే ఉండి ఈ విధంగా ప్రయత్నించమని నీకు సలహా ఇస్తున్నాం. అవసరమైతే, ప్రస్తుతంలో కంటే మార్గం మీద కొంతదూరం పోయాక మరింత ప్రయోజనకరంగా ఆ పని చేయవచ్చు.

CWSA 32 : 101-03

వారి కరుణ - ప్రేమ

మీపట్ల మా వైఖరిని ఏదైనా మార్చగలదని మీరు అనుకోనవసరం లేదు. మిమ్మల్ని ఆవరించి ఉన్నది బాహ్య విషయాల ద్వారా మారిపోయే మానవ ప్రేమ కాదు. ఇది ఎప్పటికీ మిగిలి ఉంటుంది. మీకు సహాయం చేయడానికి మిమ్మల్ని పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. ఆత్మ-హృదయాల కలయికలో మీ దివ్య స్నేహితుడిని, శ్రీమాతని గుర్తించే కాంతివైపు మిమ్మల్ని నడిపిస్తాము.

*

ఈ భావాలు మీకు వచ్చినప్పుడు, మీరు ఎందుకు శ్రీమాత నుండి పారిపోతున్నారు, ఎందుకు ఆమెను నివారిస్తున్నారు? మీరు ఆమె వద్దకు ఎందుకు రారు, మీకు ఏమి అనిపిస్తుందో, మీమనస్సులో ఏముందో స్పష్టంగా చెప్పండి. మీ ఇబ్బందులను ఆమెను తీసుకోనివ్వండి.

మమ్మల్ని విడిచివెళ్ళడానికి మీరు చెప్పే కారణాలు ఏమాత్రం మంచి కారణాలు కావు. మీరు భగవంతుని గొప్పతనాన్ని చూడాలనుకుంటే తప్పక చూస్తారు. మీరు ఇంకా వేచి ఉంటే, బయట ఎప్పుడూ చూడగలిగే దానికంటే ఎక్కువగా మాతో కలిసి చూస్తారు. మీరు హిమాలయాలను చూడాలనుకుంటే, ఇకనుండి శ్రీమాతతో కలిసి చూడటం శ్రేష్ఠమైన విషయం.

మీరు వెళ్ళిపోతే ఆశ్రమంలో ఇక ఏ చెడు శక్తి మిగిలి ఉండదు అని మీరు చాలా తప్పుగా అనుకుంటున్నారు. ఎందుకంటే ఈ చెడు శక్తి మీ కారణంగా ఇక్కడ లేదు. అతను శ్రీమాతని ఇబ్బంది పెట్టాలనుకుంటున్నాడు,

ఆమె పనిని పాడుచేయడానికి అతను ఇక్కడ ఉన్నాడు. అతను ప్రధానంగా కోరుకుంటున్నది, ఆమె పిల్లలను ఆమె నుండి దూరం చేయడమే, ముఖ్యంగా శ్రీమాతకి చాలా దగ్గరగా ఉండే మీలాంటి వాళ్ళను దూరం చేయడం... మీరు వెళ్ళిపోతే వాడు ఉంటాడు; ఉండటం మాత్రమే కాదు, అతను గొప్ప విజయం సాధించానని అనుకుంటాడు. ఇంకా రెట్టింపు శక్తితో ఇతరుల ద్వారా ఆమెపై దాడి చేయడానికి అంతా సిద్ధం చేసుకుంటాడు.

మీరు శ్రీమాతకి నాకు ఇబ్బంది కలిగించకూడదని మాట్లాడారు; కానీ మీరు వెళ్ళిపోవడం కంటే మాకు ఇబ్బంది కలిగించేది మరొకటి లేదని మీరు గుర్తించలేదా? మీకు వచ్చే తిరుగుబాటు భావాలు దాటిపోయే మేఘాలు; కానీ మీరు మమ్మల్ని ఈ విధంగా విడిచిపెట్టి, మా ప్రేమను తిరస్కరిస్తూ మా సమీపంలో మీ స్థలం ఖాళీగా ఉందని భావించడం నిజంగా మాకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. మీరు కలిగించిన దానికంటే మేము మరింత లోతుగా బాధపడతాము.

వెళ్ళిపోవాలనుకునే మీ ఏకైక కోరిక నిజం కాదని మీకు తెలుసు. మీరు ఈ భావాలలో ఉన్నప్పుడు మాత్రమే ఇలా జరుగుతుంది. ఇది గడిచిపోయే మానసిక స్థితి అని మీకు తెలుసు, మీరు వాటిని తీసుకెళ్ళడానికి శ్రీమాతని అనుమతిస్తే, అవి ఒకేసారి వెళ్ళిపోతాయి. ఇబ్బంది ఏమిటంటే, అవి వచ్చినపుడు, మీరు వాటిని చాలా హృదయపూర్వకంగా తీసుకుంటారు, వెళ్ళిపోవడం తప్ప వేరే దారి లేదని మీరు ఆలోచించడం ప్రారంభిస్తారు. అది పరిష్కారం కాదని నేను మీకు భరోసా ఇస్తున్నాను. మీరు ఈ మనోభావాలతో ఉన్నప్పటికీ, మీనుండి విడిపోవటానికంటే ఉండటానికే ఇష్టపడతాము; మీపట్ల మాకున్న ప్రేమతో పోలిస్తే, మాకు కలిగే ఇబ్బంది కేవలం రవ్వంత మాత్రమే.

CWSA 32:101-03


అవసరమైన ప్రయత్నం

సాధకుడు తన ప్రయత్నంలో కోరుకునేది ఆకాంక్ష, తిరస్కరణ, శరణాగతి. ఈ మూడు పూర్తయితే మిగిలేది శ్రీమాత దయ; పనిచేసే ఆమె

శక్తి. కానీ మూడింటిలో అత్యంత ముఖ్యమైనది, శరణాగతి. మొదటిది చాలా అవసరం, అది నమ్మకం, విశ్వాసం, ఇంకా కష్టసమయాలలో మనం పాటించే సహనం. ఆకాంక్ష ఉంటేనే నమ్మకం, విశ్వాసం ఉంటాయని ఎటువంటి నియమం లేదు. దీనికి విరుద్ధంగా, జడత్వం కూడిన ఒత్తిడి కారణంగా ఆకాంక్ష కూడా లేనప్పుడు, నమ్మకం విశ్వాసం, సహనం నిలిచి ఉంటాయి. ఒకవేళ ఆకాంక్ష తగ్గినప్పుడు విశ్వాసం, సహనం లుప్తమైపోతే సాధకుడు తన సొంత ప్రయత్నంపై మాత్రమే ఆధారపడుతున్నాడని అర్థంచేసుకోవాలి. దాని అర్థం, "ఓహ్, నా ఆకాంక్ష విఫలమైంది. కాబట్టి ఇక నాకు ఆశలేదు. నా ఆకాంక్ష విఫలమైంది, ఇక శ్రీమాత ఏమి చేయగలరు?" దీనికి విరుద్ధంగా సాధకుడు ఇలా అనుభూతి చెందాలి, "ఫర్వాలేదు, నా ఆకాంక్ష మళ్ళీ తిరిగివస్తుంది. నేను ఆమెను భావించనప్పటికీ కూడా తల్లి నాతో ఉందని నాకు తెలుసు; ఆమె నా చీకటి కాలంలో కూడా నాకు సహాయపడుతుంది". అది మీకు ఉండవలసిన, పూర్తి సరైన వైఖరి. ఇది ఉన్న వారిని నిరాశ ఏమీ చేయలేదు; ఒకవేళ వచ్చినా అది తికమకపడి తిరిగిపోవాలి. ఇది తామస శరణాగతి కాదు. తామసిక శరణాగతి అంటే, "నేను ఏమీ చేయను, శ్రీమాతనే అన్నీ చేయనివ్వండి. ఆకాంక్ష, తిరస్కరణ, శరణాగతి కూడా అవసరం లేదు. ఆమెనే అవన్నీ చేయనివ్వండి". ఈ రెండు వైఖరుల మధ్య చాలా తేడా ఉంది.

ఒకటి ఏమీ చేయని భయస్తుడిది, రెండవది తన వంతు కృషి చేసే సాధకుడిది. కానీ అతను కొంత సమయం వరకు ప్రశాంతంగా ఉండి, ప్రతికూలమైనప్పుడు, తల్లిశక్తి, సన్నిధిపై తన నమ్మకాన్ని ఎల్లప్పుడూ ఉంచుతాడు. అవిశ్వాసం ప్రతీకూల శక్తిని అడ్డుకుంటుంది. సాధన కార్యాచరణను తిరిగి పిలుస్తుంది.

CWSA 32:139-140 — *శ్రీ అరవిందులు*


 

మేము పగలు రాత్రి మీతో ఉన్నామనేది చాలా ఖచ్చితమైన విషయం; మీ కలలో లేదా అనుభూతిలో శ్రీమాతని చూడలేకపోతే, ఆమె ఉనికిని అనుభవించకపోతే, మీరు ఆమె ఇక్కడే ఉన్నట్లు భావించాలి. అది మీకు ఖచ్చితంగా సహాయపడుతుంది.

మీరు పరమాత్మ, దివ్యమాత కనుసన్నల క్రింద ఉన్నట్లు ఎల్లప్పుడూ జీవించండి. ఏమీ చేయకుండా ఉండటం, ఏ ఆలోచన లేకుండా అనుభూతి చెందడానికి ప్రయత్నించకపోవడం దైవసన్నిధికి అనర్హమైనవిగా భావించబడతాయి.

అభ్యాసం ద్వారా మాత్రమే స్థిరమైన శ్రీమాత ఉనికి మనకు తెలుస్తుంది; సాధనలో విజయానికి దివ్యకృప చాలా అవసరం, కానీ ఆ కృప అవరోహించ డానికి అభ్యాసం అంతా సిద్ధం చేస్తుంది. మీరు ఇంకా లోతుగా స్వీయ ఆలోచన చేయడం నేర్చుకోవాలి, బాహ్య విషయాలలో జీవించడం మానేసి, మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. మీలో జరిగే శ్రీమాత చర్యలు గురించి తెలుసుకోవాలని ఆకాంక్షించాలి.

CWSA 32:172 — *శ్రీ అరవిందులు*



శ్రీ అరవిందులను ఎవరు అర్థం చేసుకోగలరు? విశ్వమెంత విస్తారమో ఆయన అంత విశాలము, అపారం ఆయన బోధ.

ఆయనకు దగ్గరవడానికి కేవలమార్గం చిత్తశుద్ధితో ఆయనను ప్రేమించడం, ఆయన పనికి దాపరికం లేకుండా తనను తాను సమర్పించుకోవడం. ఆ విధంగా ప్రతి ఒక్క వ్యక్తి తాను చేయగలిగినంత అత్యుత్తమంగా చేయటం జరుగుతుంది. తాము ఎంతగానైతే చేయగలడో అంతగా శ్రీ అరవిందులు భవిష్యవాణి అయిన ప్రపంచ పరివర్తనకు తోడ్పడటమవుతుంది.

CWM 12:397

Vol. 52, No. 4
April 2022


Date of Publication
1st April 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo




Flowers details on page 37

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001


అఖిల
అఖిల భారత పత్రిక
మే 2022
చేతనా పరిణామంలా యోగం

విషయ సూచిక


సంపాదకీయం

యోగం ఈనాడు యింటింటి మాటయ్యింది. అది పుట్టి అభివృద్ధి చెందిన భారత ద్వీవకల్ప నరిహద్దులను దాటి చాలా ఆవలకు పోయింది. నందేహించడానికాస్కారమివ్వని విధంగా మానవాళికి దాని ప్రయోజనం సుప్రతిష్ఠతమైంది. అయినప్పటికీ యదార్థంగా యోగమంటే ఏమిటి అనే లోతైన అవగాహన ఇంకా కలుగలేదు. శ్రీఅరవిందులు, మదర్ ప్రకాశమయ పలుకుల ద్వారా ఆ లోతైన అవగాహనను కలిగించడానికీ సంచికను ప్రత్యేకించాం. స్థలాభావం చేత మేము సాంప్రదాయక యోగాలను మాత్రమే స్వీకరించాం. శ్రీ అరవిందుల యోగం గురించి మరో ప్రత్యేక సంచికలో వివరిస్తాం.

అనువాదం : కె.వి.రావు

9849929254





బంధ విముక్తుడైనవాడు ముక్తి పొందినట్లే. అతడే స్వేచ్ఛాజీవి. మోక్షాన్ని కోరుకోవటం కూడా ఒక విధమైన బంధనే! అది చిట్టచివరి బంధన. ఆత్మకు పూర్తి స్వేచ్ఛ కావాలంటే ఆ బంధన కూడా వదలుకోవలసినదే! కోరిక లేకపోవటమే బంధన లేకపోవటం. ఆత్మ ఎప్పుడూ స్వేచ్ఛగానే ఉంటుంది. బంధనలన్నీ ఒక విధంగా భ్రమలు గొలిపేవే. వాటినుండి బయట పడాలనుకోవటం కూడా భ్రమయే.

CWSA 12-6 — శ్రీ అరవిందులు

"యోగం" అంటే ఏమిటి?

జీవితము - యోగము

సరియైన దృక్పథం ఉంటే జీవితమంతా యోగమే అవుతుంది. అది బాహ్య చేతనలోనూ, అంతర్గత చేతనలోనూ అంతే. అంతర్గతంగా దాగియున్న రహస్య శక్తులను బాహ్య చేతనలోనికి తీసికొని వచ్చి, తనకు తానుగా పరిపూర్ణత్వాన్ని పొందే ప్రయత్నమే యోగము. అట్టి ప్రయత్నము అత్యున్నత స్థాయికి చెందినది. మానవ వ్యక్తిత్వాన్ని విశ్వాతీత ఉనికితో అనుసంధానం చేసే ప్రక్రియ అది. అనంత విశ్వంలో అది మానవులలోనే కొంతైనా ఉంటుంది. కళ్ళకు కనపడే రూపానికి వెనుక ఉన్న శక్తిని మనం చూడగలిగితే ప్రాణుల ఉనికియే ప్రకృతి యొక్క బృహత్తర యోగం అని గ్రహించవచ్చు. అది బాహ్య, అంతర్గత చేతనలద్వారా తనను తాను నిరంతరం అభివృద్ధి చేసుకు పోతూ, తన అవ్యక్త అవకాశాలను వెలికి తీసికొని వస్తుంది. ఈ విధంగా తాను "దివ్య సత్యం"తో లయమవుతుంది.

భువిలో కేవలము మానవుడే మేధాసంపత్తి కలిగినవాడు కావటం వలన, ఈ బృహత్కార్యాన్ని అతనితోనే ప్రారంభించి అతని ఇచ్ఛానుసారం, అతని స్వీయ చేతనతో త్వరిత గతిన శక్తివంతంగా సాధిస్తుంది. పరిణామ క్రమాన్ని ఒకే ఒక జీవితంలోనే లేదా కొన్ని నెలల్లోనే సాధించే ప్రక్రియనే "యోగం" అని అంటారని వివేకానందులు కూడా చెప్పారు కదా!

CWSA 23- 6-7

యోగ లక్ష్యం :

స్వీయ పరిపూర్ణత్వమే యోగ లక్ష్యం; ఆత్మను పరిహరించటం కాదు. యోగికి రెండు మార్గాలు సూచించబడ్డాయి: ఒకటి, ప్రపంచం నుండి బయటకు రావటం; రెండు, ప్రపంచంలో పరిపూర్ణత్వాన్ని సాధించటం. మొదటిది సన్యాసం వలన సిద్ధిస్తుంది; రెండవది సాధన వలన లభిస్తుంది. ప్రపంచంలోని దైవత్వాన్ని చూడలేక పోతే మొదటిది సిద్ధిస్తుంది. ప్రపంచంలో ఉన్న దైవత్వాన్ని సాధించగలిగితే రెండవది లభిస్తుంది. ప్రపంచంలో ఉంటూనే పరిపూర్ణత్వ జీవితాన్ని సాధించటమే మన విషయంలో తగినది; ప్రపంచాన్ని త్రోసి రాజనే మార్గం కాదు. యుద్ధంలో విజయం సాధించటమే లక్ష్యం; తిరోగమనం కాదు!

గౌతమ బుద్ధుడు, శ్రీ ఆది శంకరులు ప్రపంచం అసత్యం అని భావించారు. అందువలన ప్రపంచాన్ని తిరస్కరించటమే వారికి తెలిసిన విజ్ఞానం. అసలు ఈ ప్రపంచమంతా బ్రహ్మమే! ఇదే దైవము; ఇదే సత్యము; ఇదే ఆనందము. కాని మానసాహంకారం వలన ఇది అనృతము అనుకుంటాము. ఇందువలననే జీవితం దుఃఖాభాజనంగా తోస్తుంది. ఇంతకు మించిన భ్రమ గాని, బాధ గాని ఇంకేదీ లేదు!

CWSA 12: 26-27

దివ్య పరిపూర్ణత్వ దిశగా అవరోహణ

యోగం వలన అసత్యం నుండి సత్యం వైపుగానూ, దుర్బలత్వనుండి దృఢత్వము వైపుగానూ, బాధలు, దుఃఖాలనుండి ఆనందం వైపుగానూ ఎదుగుతాము. బంధనాల నుండి స్వేచ్ఛలోనికి, తమస్సు నుండి వెలుగులోనికి అస్తవ్యస్త స్థితినుండి స్పష్టత లోనికి పయనించవచ్చు. అసంపూర్ణమైన దాన్ని సంపూర్ణంచేసేది, భిన్నత్వం నుండి ఏకత్వాన్ని సాధించేది, మిధ్యా ప్రపంచంలో దైవాన్ని చూపించేది ఈ యోగమే!

అందరూ విశ్వసించే ఈ యోగం వలన ఒనగూడే ఇతర ప్రయోజనాలన్నీ ఒకదానితో నొకటి సంబంధంలేని ప్రత్యేక శకలాలకు సంబంధించినవే. వాటిని అనుసరించటం నిష్ప్రయోజనము. భగవంతుని పరిపూర్ణత్వాన్ని పుణికి పుచ్చుకో గలిగినదే పూర్ణయోగము. ఆ విధంగా దివ్యత్వపు పరిపూర్ణత్వాన్ని సాధించినవాడే

పూర్ణయోగి.

దైవానిదైన పరిపూర్ణత్వాన్ని సాధించటమే మన గమ్యం. ఆ ఉనికిని పుణికి పుచ్చుకోవాలి. ఆ దివ్యానందాన్ని సంపూర్ణంగా అనుభవించాలి. ఇదే పూర్ణయోగ సిద్ధికి లక్ష్యం. ఆ సిద్ధి పొందిన వారు మానవాళికి దానిని అందించాలి. ప్రస్తుతానికి మనం ఆ లక్ష్యాన్ని చేరుకోలేక పోయినా, మనం విఫలమైనట్లు కాదు. ఆ ప్రయత్నంలో మనం హృదయపూర్వకంగా రెండు అంగుళాలు ముందుకు సాగినా, మానవాళి దివ్యత్వం కోసం చేసే సమరంలో కొంత పురోగమనమే. దైవం మనకోసం సిద్ధం చేసిన ఆ దివ్య జ్యోతిని కనీసం మసక చీకటిలోనైనా గుర్తించినట్లే!

CWSA 12:98

ద్వైదీ భావాల స్థానంలో ఏకత్వాన్ని ప్రతిష్టించండి

క్లుప్తంగా చెప్పాలంటే భిన్నత్వాల స్థానంలో ఏకత్వాన్ని ప్రతిష్టించండి. అహం స్థానంలో దివ్య చేతననూ, అజ్ఞానం స్థానంలో దివ్య చేతననామయ ఆలోచనలలో దివ్య జ్ఞానాన్నీ నింపండి. బలహీనతలను, పోరాటాలను దివ్య ప్రణాళికకు అనుబంధం చేయండి.

CWSA 12:101

చేతనలో మార్పు

బయటకు కనపడే సత్యం నుండి సాధకులను అంతర్గత సత్యం వైపు చేర్చే మార్గమే యోగము. యోగం వాస్తవ ప్రపంచాన్ని నిరాకరించదు. కాని, దానిలోని అంతర్గత సత్యాన్ని చూడగలిగేటట్లు చేస్తుంది. జీవుల అజ్ఞానపు పొరల క్రింద దాగిన దివ్య చేతననూ, దివ్య విజ్ఞానాన్ని వెలువరిస్తుంది. చేతనలోని మార్పే యోగం ముఖ్య లక్ష్యం. యోగం ఒక శాస్త్రం; ఒక ప్రక్రియ బాహ్య మానస చేతనను, ఆధ్యాత్మిక మానస చేతనగా చేసే మార్గమే యోగము.

CWSA 12:327

హఠ యోగం

హఠ యోగం వెనకనున్న మూల సిద్ధాంతం

హఠ యోగం లక్ష్యం ప్రాణమును శరీరమును జయించటం అన్నకోశంలో, మరియు ప్రాణిక వాహకంలో వాటి రెండింటి కలయిక స్థూల శరీరాకృతిని నిర్మిస్తుంది, మనం చూసిన వాటి సమతౌల్యమే మానవ శరీరంలో మహా ప్రకృతి చేసే అన్ని చర్యలకు పునాది. మహా ప్రకృతి నెలకొల్పిన సమతౌల్యం సర్వసాధారణ స్వార్థాహంకార జీవితానికి తగినంతగా సరిపోతుంది. కాని హఠయోగి లక్ష్యానికి అది సరిపోనిది. కారణం, సర్వసాధారణ మానవ జీవితకాలంలో భౌతిక యంత్రాన్ని

ముందుకు నెట్టడానికీ, ఈ చట్రంలో, ప్రపంచ-పరిసరాల ద్వారా వ్యవస్థీకృతమై దానిలో నివసించే వ్యక్తి జీవితం ద్వారా అది కోరుకొనే అనేక కార్యకలాపాలను కొంత హెచ్చు తగ్గులతో సరిగా పని చేయటానికీ అది గణించబడింది. కాబట్టి హఠ యోగం మహా ప్రకృతి చేసే దానిని సరిదిద్ది, మరియొక సమతౌల్యాన్ని నెలకొల్పాలని ఆశిస్తున్నది. దాని ద్వారా అనిశ్చింతగా, చాలామటుకు దాని అపరిమిత పరిమాణంలో లేదా లోనికి వేగంగా తీసుకువచ్చే చాలాహెచ్చైన ప్రాణికం లేక క్రియాశీలశక్తిని భరించగలగటం భౌతిక చట్రానికి సాధ్యమవుతుంది. మహా ప్రకృతిలోని సమతౌల్యత పరిమిత పరిమాణంలో వ్యక్తీకరణమైన దాని మీద, ప్రాణిక శక్తి మీద ఆధారపడి ఉంటుంది. దానికంటే ఎక్కువైతే వ్యక్తిగతమైన, వంశపారంపర్య అలవాట్లు కలిగిన వ్యక్తి దానిని భరించటం, వినియోగించటం, నియంత్రించడం చేయలేడు. హఠయోగంలోని సమతౌల్యం చాలా తక్కువగా స్థిరపరచబడి, పరిమిత చర్యను కలిగిన విశ్వజనీన శక్తిని శరీరంలోనికి అనుమతించడం, నిలిపి ఉంచు కోవటం, వినియోగించడం, నియంత్రించడం ద్వారా వ్యక్తి ప్రాణికం యొక్క విశ్వజనీనీకరణకు తలుపులు తెరుస్తుంది.

CWSA 23 : 33-34

హఠయోగ లక్ష్యం

శరీరం ద్వారా సుసంపన్నతను పొందటానికి ఒక సాధనం శుద్ధ (అచ్చి) హఠయోగం. దాని పద్ధతులు భౌతికమైనవి, కఠిన పరిశ్రమతో కూడుకున్నవి, బ్రహ్మాండమైనవి, సంక్లిష్టమైనవి, కష్టమైనవి. అవి ఆసన, ప్రాణాయామ, శారీరక పరిశుద్ధతల్లో కేంద్రీకృతమై ఉంటాయి. ఆధునిక లేక కలగలసిన హఠయోగంలో ఆసనాల సంఖ్య పరిమితం, అయినప్పటికీ అవి అనేకమే కాకుండా బాధాకరమైనవి. ప్రాచీన కాలంలోని హఠయోగంలో లేదా శుద్ధ హఠయోగంలో అవి లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రాచీనకాలంలో హఠయోగులు వాటన్నింటినీ అభ్యసించారు. ఆసనమంటే కేవలం ఒక ప్రత్యేక శారీరక స్థితి (అవస్థ). సాంకేతిక పరిభాషలో, అది పరిపూర్ణ మయిందీ, జయించబడిందీ ఒక మనిషి ఒకే భంగిమలో, అది ఎంత శ్రమతో కూడు కున్నదైనా లేదా అసాధ్యమయినదిగా అనిపించినా, శ్రమమూలంగా బలవంతంగా శారీరక స్పృహ పొందకుండా నిరవధికంగా ఉండగలటం. ఆసనం మొదటి లక్ష్యం శరీరాన్ని జయించడం కారణం, శరీరం దివ్య మవగలగాలంటే అది తప్పక జయించబడాలి. దానిని ఏ విధంగానైనా శాసించగలగటం, ఎన్నటికీ దానిచేత శాసించబడకుండా ఉండటం. రెండవ లక్ష్యం, నాలుగు భౌతిక సిద్ధులైన లఘిమ, అణిమ, గరిమ, మహిమలను అభివృద్ధి పరచడం ద్వారా భౌతిక ప్రకృతిని జయించటం. పరిపూర్ణ 'లఘిమ' ద్వారా మనిషి గాలిలోకి ఎగరగలగడమే కాకుండా, తన సహజ మూలకం ద్రవ్యంలాగా గాలిలో నడుస్తాడు. పరిపూర్ణ 'అణిమ' ద్వారా

అతడు తన సూక్ష్మ శరీరం ప్రకృతిని స్థూలశరీరంలోకి తీసుకురాగలడు అప్పుడు దానిని అగ్ని ఎంతమాత్రమూ కాల్చలేదు, ఆయుధాలు గాయపరచలేవు, గాలిలేక ఊపిరి ఆగిపోవడమనేదే ఉండదు. దానిని నీరు ముంచివేయలేదు. పరిపూర్ణ 'గరిమ' ద్వారా అతడు వజ్ర సమానమైన స్థైర్యాన్ని అభివృద్ధి చేయగలుగుతాడు, హిమపాతం కూడా దానిని చెక్కు చెదర్చలేదు. పరిపూర్ణ 'మహిమ' ద్వారా అతడు కండలు పెంచకపోయినా హెర్క్యులస్‌ను మించి సాహసకృత్యాలు చేయగలడు. ఈ సామర్థ్యాలు (శక్తులు) సంపూర్ణంగా మనుషులలోఎంతమాత్రమూ కానరావు. కాని కొంత మేరకు హఠయోగా అభ్యసించే వారందరిలోనూ ఉంటుంది. వాటి ఉనికిని యోగం లోలోతుల్లోకి వెళ్ళినవారు లేదా వ్యక్తిగతంగా సిద్ధుల అనుభవం కలిగినవారు ఎవ్వరూ సందేహించరు. హఠయోగం మూడవ లక్ష్యం, యోగశక్తిని శరీరంలో అభివృద్ధి పరచడం. అది తప: లేక వీర్య లేక యోగాగ్ని అని పిలవబడుతుంది. నాల్గవ లక్ష్యం, ఊర్ధ్వ రేతస్కుడవటం, అనగా మొత్తం శరీరంలోని వీర్యశక్తిని మెదడులోకి జేర్చి, శరీరమును పరిశుద్ధంగాను, విద్యుత్‌మయంగాను చేయటానికి ఎంత ఆవశ్యకమైతే అంత తిరిగి పంపుతూ ఉండటం.

CWSA 1 : 504-05

ఆసన పద్ధతి

హఠయోగంలో ఆసనాలను వేసే విధానం రెండు నిగూఢ భావాలను ఆధారం చేసుకొని ఉంది. అవి వాటికి అనేక సార్థకతలను కట్ట బెడ్తాయి. మొదటిది భౌతిక నిశ్చలత్వం ద్వారా నియంత్రణ. రెండవది నిశ్చలత్వంతో పొందే ఆధిపత్యశక్తి. జ్ఞాన యోగంలో మానసిక నిశ్చలతతో పొందే ఆధిపత్యశక్తి ఎంత ముఖ్యమైనదో, హఠయోగంలో భౌతిక నిశ్చలతతో లభించే ఆధిపత్యశక్తి అంతే ముఖ్యమైనది, ఇంకా సమాంతరమైన కారణాల వల్ల కూడ మన అస్తిత్వంలోని, మన ప్రకృతిలోని గాఢతరమైన సత్యాలకు అలవాటుపడని మనస్సుకు అవి రెండూ (హఠ యోగ, జ్ఞాన యోగాలు) చాపల్యమైన అచేతన స్తబ్దతను వెంబడిస్తూ అన్వేషిస్తున్నట్లు, తోస్తుంది. సత్యం దానికి సూటిగా వ్యతిరేకం. కారణం యోగి ఉదాసీనత అనేది మనస్సుకు సంబంధించినదైనా గాని లేదా శరీరానికి సంబంధించినదైనాగాని సామర్థ్య శక్తి యొక్క అత్యంత ఉత్కృష్టమైన, పెంపైన, ఆధిపత్య, జితేంద్రియతా స్థితి. మన మనస్సుల సర్వసాధారణచర్య చాలామటుకు ఒక అస్తవ్యస్తతతోనూ వ్యాకులత్వంతో, పూర్తి దుర్వ్యయంతో, సామర్థ్యశక్తి శీఘ్రమైనటువంటి తాత్కాలిక వినియోగం తప్ప మరేమీ కాదు. స్వీయ నియంత్రిత ఇచ్ఛను పొందటానికి కేవలం దాని చర్యలలో చాలా అల్పమైన దానిని మాత్రమే గ్రహించటం జరుగుతుంది.

ఈ దృష్టి కోణం నుంచి అది దుర్వ్యయమని అర్థం చేసుకొన్నా, విశ్వజనీన మహా ప్రకృతి దృష్టిలో మనకు దుర్వ్యయమైనది ఆమె ఏర్పాటుచేసిన క్రమ వ్యవస్థ

లక్ష్యానికి పనికి వస్తుంది. అదేవిధంగా మన శారీరక చర్యలూ వ్యాకులతతోనే నిండి ఉంటాయి.

అది శరీర నిరంతర అసమర్ధతకు సూచన. దానిలోనికి ప్రవేశించే పరిమిత జీవశక్తిని లేదా దానిలో ఉత్పన్నమయ్యే దానిని అది పట్టి ఉంచలేదు. పూర్తిగా కిందిస్థాయి ద్రవ్యంతో క్రమగతమైన, చక్కని మిత వ్యయంతో కూడిన చర్య ఫలితంగా ఈ మహా ప్రాణశక్తి సర్వసాధారణంగా చెదరి పోవడమే అవుతుంది.

ఆసనంలోని నిశ్చలత మొదటి లక్ష్యం. శరీరం మీద విధించబడిన వ్యాకులతను వదిలించుకోవడం, చెల్లా చెదరైపోతూ, దుబారా అయిపోయే దానికి బదులుగా మహాప్రాణ సామర్ధ్య శక్తిని పట్టి ఉంచడం. ఆసన అభ్యాసంవలన పొందే అనుభవం, అచేతన ద్వారా సామర్ధ్యశక్తి అంతరించి పోవడానికి, తగ్గిపోవడానికి బదులుగా దాని గొప్పవృద్ధిలోనికి కుమ్మరింపు, విస్తరణం అవుతుంది. ఈ వృద్ధిని భరించడానికి, ఈ అంతరంగ చర్యను నిలిపి ఉంచటానికి మొదట ఇది సామర్ధ్యం లేనటువంటిదై, ప్రచండమైన కంపనలతో దానిని బయట పడేస్తుంది. తరువాత తనంతతాను దానికి అలవాటు పడుతుంది. ఎప్పుడైతే ఆసనం జయించబడుతుందో, అది ఆ భంగిమలో ఎంతో సౌలభ్యం కలిగినదవుతుంది. మొదట ఎంత కష్టమైన దైనప్పటికీ, లేక దానికది అసాధారణమైనదైనప్పటికీ, ఎంతగా తన సౌఖ్యమైన వైఖరులలో కదలనిది లేదా సోమరితనం కలిగినదైనప్పటికీ, అది భరించడానికి ఎంత ఎక్కువ ప్రాణికశక్తి తేబడినా దానిని కదలికలలో ఒలకబోసుకోవలసినటువంటి ఆవశ్యకత అనేది లేకుండా అది దానిని పట్టి ఉంచుకోగలిగే సామర్ధ్యం కలిగినదవుతుంది. ఈ వృద్ధి ఎంత బ్రహ్మాండంగా ఉంటుందంటే అది అపరిమితం అని అనిపిస్తుంది. దాని ఫలితంగా పరిపూర్ణుడైన హఠయోగి, మనిషి సాధారణ భౌతిక శక్తులకు వాటి అత్యంత ఉన్నతిలో కూడా సామర్ధ్య శక్తిని ఖర్చు చేయటమనే అద్భుత కృత్యాలను చేయటానికి సమర్ధుడవుతాడు.

CWSA 23 : 531-32

ప్రాణాయామం వెనుకనున్న మూల సూత్రం

ప్రాణాయామం అనేది విశ్వమును నడిపించే చలనశక్తికి, ప్రాణిక శక్తి మీద ఆధిపత్యం సంపాదించడం. మానవ శరీరంలో ప్రాణములు లేదా ప్రాణిక శక్తి యొక్క అత్యంత గమనార్హమైన క్రియ శ్వాస ప్రక్రియ. అది జీవానికి, కదలికలకు అత్యంతా వశ్యకం. హఠయోగి దానిని జయిస్తాడు. దాని నుంచి తనకు తాను స్వతంత్రుడవుతాడు. కాని అతడు ఈ ఒక్క ప్రాణికచర్యకు మాత్రమే తన శ్రద్ధను పరిమితం కావించడు. అతడు దాని అయిదు ప్రధాన ప్రాణిక శక్తులుగాను,

అప్రధానమైన బహుశక్తులు గాను వర్గీకరిస్తాడు. అతడు వాటిలో ప్రతి దానికి ఒక పేరు పెట్టాడు. అవి పని చేసే అనేక ప్రాణిక ప్రవాహాలనన్నింటిని అతడు నియంత్రించడం నేర్చు కుంటాడు. అసంఖ్యాక ఆసనాలున్నట్లుగానే, చాలా గొప్ప సంఖ్యలో వివిధరకాలైన ప్రాణాయామాలున్నాయి. వాటినన్నింటినీ స్వాధీన పరచుకోకపోతే ఒక మనిషి పరిపూర్ణ హఠయోగి కానేరడు. పరిపూర్ణ ఆరోగ్యాన్ని, బలాన్ని, ప్రాణశక్తిని అది ఖాయ పరుస్తుంది (బల పరుస్తుంది). అది ఒకరు కోరినంత కాలం జీవించగలిగిన శక్తులను అనుగ్రహిస్తుంది. అది నాలుగు భౌతిక సిద్ధులతో పాటు, మానసిక సంబంధమైన వాటిని అయిదింటిని అనుగ్రహిస్తుంది. అవి : ప్రాకామ్య లేక మనస్సు, ఇంద్రియాతీతమైనవిగా అనుకొనే ఇతర నైపుణ్యాలు, వ్యాప్తి లేక ఇతరుల ఆలోచనలను, అనుభూతులను, సామర్ధ్యాలను లేక వ్యక్తిత్వాన్ని ఇతరులలో జొప్పించటం, ఐశ్వర్యం లేదా సంఘటనలు, యాజమాన్యం, సంపద, అన్ని కామనల లక్ష్యాల మీద నియంత్రణ, వశిత లేదా గర్భితమైన (అంతరంగంలో అణచిపెట్టబడి ఉన్న) వాటిని బలవంతంగా గ్రహించే ఆధిపత్యశక్తి మరియు చెప్పినదాని మీద లేక మాటమీద తక్షణ విధేయతను రాబట్టే ఆధిపత్యశక్తి ఇషిత, అనగా ప్రకృతి ఆధిపత్య శక్తుల మీద, అచేతనమైన లేదా అవివేకమైన వాటి మీద పరిపూర్ణ నియంత్రణ. వీటిలో కొన్నింటిని ఐరోపాలో వశీకరణం (హిప్నోటిజమ్) లేక ఇచ్ఛ / శక్తి ప్రక్రియలుగా ఈ మధ్యనే కనుగొన్నారు. కాని ఐరోపా వాసుల అనుభవాలు, ప్రాచీన హఠయోగులు సాధించిన వాటి లేక కొంతమంది ఇప్పటి ఆధునికుల అనుభవాలతో కూడా పోలిస్తే అవి బలహీనమైనవి అశాస్త్రీయమైనవి. గుర్తుంచు కోవలసిన విషయం, ప్రాణాయామం ద్వారా అభివృద్ధి పరచబడిన ఇచ్ఛాశక్తి అంతర్మానసమైనదే కాని ఆధ్యాత్మికం కాదు.

CWSA 505 : 06

ప్రాణాగమనం

యోగ విజ్ఞాన శాస్త్రం ప్రకారం ప్రాణం మొత్తం నాడీవ్యవస్థ మరియు మొత్తం భౌతిక శరీరమంతటా వ్యాపించి, దాని ప్రక్రియలనన్నింటిని నిర్ధారించే అయిదు విధానాలైన గమనం. ఏదైతే ప్రాణం యొక్క ఈ అయిదు ఆధిపత్య శక్తులనన్నింటిని నియంత్రిస్తుందో దానికి తెరవడానికి ఒక విధమైన తాళం చెవిలాగా శ్వాస ప్రక్రియ బాహ్య గమనాన్ని హఠయోగి స్వాధీన పరచుకొంటాడు. అతడు తెలివిగా ఈ అంతరంగ ప్రక్రియలను అన్నింటినీ యెరిగి ఉంటాడు. అతడు మానసికంగా తన మొత్తం జీవితాన్ని, చర్యలను యెరిగి ఉంటాడు. ప్రాణాన్ని నాడులన్నింటి ద్వారాను లేక నాడి వాహికలలోను నిర్దేశించగల సామర్ధ్యాన్ని అతడు కలిగి ఉంటాడు. ఆరు

చక్రాలలోను లేదా నాడీ వ్యవస్థ నాడి గ్రంధుల కేంద్రాలలో దాని చర్యల ఎరుకను అతడు కలిగి ఉంటాడు. ప్రస్తుతం పరిమితంగా, అలవాటుగా ఉన్న, యాంత్రికంగా ఉన్నవాటి చర్యలకు మించి ప్రతి ఒక్కదానిని తెరవగలిగిన సామర్థ్యాన్ని అతడు కలిగి ఉంటాడు. క్లుప్తంగా, అతడు శరీరంలోని జీవం యొక్క అత్యంత సూక్ష్మ నాడీ వ్యవస్థను, మోటైన భౌతిక దృక్పథాలను పరిపూర్ణంగా నియంత్రించగలుగుతాడు. అంతకంటే కూడా, ప్రస్తుతం ఐచ్ఛికమైన దైవున్న మన జాగృత చైతన్యానికీ, ఇచ్ఛకూ వశంలో లేని దాని నియంత్రణను సైతం అతడు కలిగి ఉంటాడు.

CWSA 23: 535

బ్రహ్మాండమైన అహంకారం

ఈ రెండు గొప్ప అభ్యాసాలే కాకుండా హఠయోగులు అనుసరించే ఇంకా అనేకమైన ఇతర పద్ధతులూ, అసాధారణమైన సాధనా పద్ధతులూ ఉన్నాయి. వాటి ద్వారా వారు ప్రతిదినం శరీర భౌతిక మాలిన్యాలను తొలగిస్తూ ఉంటారు. అనేకమైన కష్టంతో కూడిన ఈ భౌతిక అభ్యాసాల ద్వారా వారు అసాధారణ ఆధిపత్య శక్తినీ, జీవశక్తినీ, పురుషత్వాన్నీ, దీర్ఘాయుర్దాయాన్నీ చేజిక్కుంచుకుంటారు. అంతేకాకుండా సర్వసాధారణ మానవ హద్దులను చెరిపివేసే అతీత జ్ఞానాన్నీ, సమాధిలో శరీరాన్ని వదలివేయడం, ఒక్కమాటలో చెప్పాలంటే, హఠయోగి యోగంలో సంప్రాప్తించే ప్రతి ఒక్క ఉత్కృష్ట ఆధిపత్య శక్తినీ ప్రయోగించగలుగుతాడు. కాని అచ్చమైన (మిశ్రమంలేని) హఠయోగాభ్యాసం ఒక బ్రహ్మాండమైన అహంకారాన్ని తయారు చేస్తుంది. యోగి అరుదుగా దానిని అధిగమించడం జరుగుతుంది. ఆధునిక హఠయోగం రాజయోగంతో కలసిపోయింది. కాబట్టి, అది అంతగా పురుషత్వశక్తిని కలిగి ఉండటం గాని లేదా అంతగా ప్రమాదకారిగాని కాదు.

CWSA 1: 506

హఠయోగ పరిమితులు

ఈ విధమైనటువంటి హఠయోగ ఫలితాలతో కళ్ళు బైర్లుకమ్మగా, నీచమైన లేక భౌతిక మనస్సు మీద తేలికగా అవి తను ప్రభావాన్ని చూపుతాయి. అయినప్పటికీ, మనం ఒక ప్రశ్న అడుగవచ్చు, ఇంత కష్టపడి శ్రమించి చిట్టచివరికి సాధించేమిటి? భౌతిక మహా ప్రకృతి లక్ష్యం కేవలం భౌతిక జీవిత సంరక్షణ. దాని అత్యున్నత పరిపూర్ణత. ఇంకొక భావనలో, భౌతిక జీవనం ఎంతో గొప్పదైన భోగించే సామర్థ్యమును అస్వాభావిక (విపరీత) ప్రమాణంలో అమలు పరచడం జరిగింది. కాని హఠయోగం బలహీనత ఏమిటంటే, మిక్కిలి పరిశ్రమతో కూడిన కష్టమైన దాని పద్ధతులు కాలం మీద, శక్తిమీద ఎంతగానో గట్టి ఆవశ్యకతను ఉంచడంతో

పాటుగా, అవి మనుషుల సర్వసాధారణ జీవితం మీద పూర్తి తెగింపులను విధిస్తాయి. దాని మూలంగా ఈ ప్రపంచంలోని జీవితకాలంలో దాని ఫలితాలను ఉపయోగించుకోవడం ఆచరణాత్మకం కాకపోవడం గాని లేక అవి అసాధారణంగా నియంత్రించబడటం గాని జరుగుతుంది. ఈ నష్టానికి మారుగా మనం అంతరంగంలో మానసికమైన, క్రియాశీలమైన మరొక ప్రపంచంలో మరొక జీవితంలో లబ్ధి పొందుదామని అనుకొన్నట్లైతే ఈ ఫలితాలను రాజయోగం ద్వారా, తంత్రం ద్వారా ఇంకా తక్కువ పరిశ్రమతో కూడిన పద్ధతులతో, చాలా తక్కువ కఠిన విధానాలతో పొందటం జరగవచ్చు. అన్యధా, భౌతిక ఫలితాలైనటువంటి ఎక్కువైన ప్రాణశక్తి, పొడిగించబడిన యవ్వనం, ఆరోగ్యం, దీర్ఘాయుర్దాయం అనేవి తక్కువ ఉపయోగాన్నిచ్చేవి. మనం వాటిని కలిగి ఉంటే, మనకు మనం లోభులమే అవుతాం. సర్వసాధారణ జీవితానికి దూరంగా, కేవలం వాటికోసం మాత్రమే బతుకుతూ, వినియోగించకుండా, ప్రపంచపు మొత్తం సమిష్టి కార్యక్రమాలలో పాల్గొనకుండా జీవితాన్ని గడపడమే అవుతే హఠయోగం గొప్ప ఫలితాలనే ఆర్జిస్తుంది, కాని చాలా అల్ప ప్రయోజనానికై అధికమైన వెలను వెచ్చించి.

CWSA 23 : 35 — శ్రీఅరవిందులు

రాజయోగం

ప్రథమ నియమం

శారీరక పరిపూర్ణతను సాధించగోరే మానవుడికి హఠయోగం ఒక ముఖ్య సాధనంగా సంక్రమిస్తోంది. కానీ శరీరాన్ని అధిగమించినప్పుడు హఠయోగాన్ని ఒక ఇబ్బందికరమైన, హీనమైన ప్రక్రియగా గుర్తించి దాన్ని విడిచిపెట్టి రాజయోగాన్ని అందుకుంటాడు. ప్రస్తుత మానవ పరిణామం జరుగుతున్న యుగానికి ప్రత్యేకమైన యోగం రాజయోగం. రాజయోగంలో విజయం సాధించడానికి మొదటి నియమం దేహాత్మబుద్ధి, అంటే దేహమే ఆత్మ అనే భావన కన్నా ఉన్నత స్థితిని చేరుకోగలగడం. రాజయోగి ఒక దశలో దేహం తనది కాదనిపించే, దేహానికి తనకి సంబంధం లేదనిపించే స్థితిని చేరుకుంటాడు. దాని సమస్యలు అతణ్ణి ఇబ్బంది పెట్టవు, దాని సరదాలు అతడికి ఆనందాన్నీయవు. తన సమ్మతి లేకపోవడంతో త్వరలోనే ఆ సమస్యలు, సరదాలు అతణ్ణి వీడి రాలిపోతాయి. తన సమస్యలు, సరదాలు హృదయంలోను, మనసులోను ఉంటాయి. ఎందుకంటే ఇప్పుడతడు తమోపూర్ణమైన పదార్థం కాదు. అతడిప్పుడు రజోగుణ సంపన్నుడైన, మనోమయ జీవి, ఇకపై హృదయంలో గాని, బుద్ధిలో గాని అతడు దైవ సాక్షాత్కారాన్ని పొందాలంటే వీటిని

అతడు జయించాలి. హృదయంలో దైవసాక్షాత్కారాన్ని పొందడమే రాజయోగ మార్గానికి పరమార్థం.

CWSA 1 : 507

మనోనైశ్చల్య సిద్ధి

ప్రాణాయామం అంటే నిజానికి మనలోను, ప్రకృతిలోను ఉన్న ప్రాణశక్తిని అదుపుచేసుకోవడం. రాజయోగికి అది ఎంతో అవసరం. కాని దాన్ని మరింత సరళమైన పద్ధతులతో సాధించగలము. రాజయోగికి నిజంగా ఉపయుక్తంగా అనిపించే భౌతిక ప్రక్రియ ఒక్కటే. అదే నాడీశుద్ధి. నాడీశుద్ధి అంటే క్రమబద్ధమైన శ్వాసప్రక్రియ ద్వార నాడీమండలాన్ని శుద్ధి చేసుకోవడమే. దాన్ని పడుకుని ఉన్నపుడో, కూర్చుని ఉన్నపుడో, చదువుకుంటున్నపుడో, వ్రాసుకుంటున్నపుడో, నడుస్తున్నపుడో ఎప్పుడైనా చెయ్యి వచ్చును. ఈ అభ్యాసం ఎన్నో సత్ఫలితాలని ఇస్తుంది. మనస్సుని, దేహాన్ని అది నిశ్చలపరుస్తుంది. శరీరంలో దాగి వున్న వ్యాధి మూలాలని ప్రక్షాళన చేస్తుంది. గత జన్మల నుండి సంక్రమించిన యోగశక్తిని తట్టిలేపుతుంది. అలాంటి నిద్రాణశక్తి లేని సందర్భాలలో కూడా అది కుండలినీ శక్తి యొక్క జాగృతికి అడ్డుపడే అవరోధాలని తొలగిస్తుంది.

ఈ అభ్యాసం కూడా అంత ముఖ్యం కాదు. మనసు నిశ్చలం అయితే శరీరం నిశ్చలం అవుతుందని, మనోనైశ్చల్యం ద్వార శారీరకమైన, ప్రాణికమైన నైశ్చల్యాన్ని సాధించవచ్చని రాజయోగికి తెలుసు. రాజయోగం యొక్క మూలరహస్యం ఇదే. మనస్సే శరీరానికి అధిపతి. శరీరాన్ని అది సృష్టిస్తుంది, నియంత్రిస్తుంది. శరీరం మనసుకి అధిపతి కాదు, సృష్టి కర్త కాదు, శాసనకర్త కాదు.

CWSA 1 : 508

యమ నియమాదుల చేత నైతిక ప్రక్షాళన

రాజయోగంలో కూడా ప్రాణాయామం వినియోగించబడుతుంది. హఠయోగంలో ఎలాంటి అంతరాత్మిక ప్రయోజనాల కోసం దాన్ని వాడుతారో, ఇక్కడ కూడా అలాంటి ప్రయోజనాల కోసమే వినియోగిస్తారు. అయితే రాజయోగంలో వాడే అభ్యాస క్రమంలో ప్రాణాయామాన్ని ఒక దశలో మాత్రమే వాడుతారు. అయితే చాలా పరిమితం గాను, మూడు నాలుగు ప్రత్యేక ప్రయోజనాల కోసమే వాడుతారు. అయితే అది ఆసన, ప్రాణాయామాలతో ప్రారంభించక, నైతిక ప్రక్షాళనతో మొదలవుతుంది. ఈ ప్రాథమిక విజయం అతి ముఖ్యమైనది. అది జరగని పక్షంలో తక్కిన రాజయోగ మార్గం అంతా ఊహించరాని మానసిక, నైతిక, భౌతిక ప్రమాదాలతో అల్లకల్లోలమై ఉంటుంది. ఈ నైతిక ప్రక్షాళన సాంప్రదాయక వ్యవస్థలో

ఐదు యమాలతో, ఐదు నియమాలతో కూడుకుని రెండు విభాగాలుగా విభజించబడి ఉంటుంది. మొదటి వర్గంలో నైతిక ఆత్మ సమ్యమనానికి చెందిన నియమాలు ఉంటాయి-సత్యవచనం, అహింస, అపరిగ్రహం మొ॥. అయితే వీటిని కూడా నైతిక ఆత్మ సంయమనం, ఆత్మ శుద్ధి యొక్క ఆవశ్యకతను తెలిపే కొన్ని సామాన్య సూచికలుగా మాత్రమే పరిగణించాలి. మనిషిలోని రాజసిక అహంకారాన్ని, ఉద్రేకాలని, వాంఛలని జయించి, అవి పూర్తిగా సద్దుమణిగేలా చేసే ఏ ఆత్మ శిక్షణా ప్రయత్నాన్నయినా 'యమం' అంటారు. తాపత్రయ విరహితమైన నైతిక నైశ్చల్యాన్ని సాధించి, రజోగుణ ప్రధానుడైన మానవుడిలోని అహంకారాన్ని నాశనం చెయ్యడమే ఇక్కడ ముఖ్యోద్దేశం. 'నియమ' అనేది కూడా క్రమశిక్షణతో కూడిన మానసిక నియమావళి మాత్రమే. ఆ అభ్యాసాలలో అన్నిటికన్నా ఉత్కృష్టమైనది దివ్యాత్మను ధ్యానించడం. సాత్విక నైశ్చల్యాన్ని, నైర్మల్యాన్ని సాధించడం ఈ అభ్యాసాల లక్ష్యం. ఈ అభ్యాసాల వల్లనే మనసులో ఏకాగ్రత ఏర్పడుతుంది. ఈ మానసిక ఏకాగ్రత అనే పునాది మీద తక్కిన యోగ మార్గాన్ని సుస్థిరంగా అనుసరించవచ్చు.

ఈ రకమైన పునాది కుదిరిన తరువాత ఆసన, ప్రాణాయామాలు రంగ ప్రవేశం చేసి వాటి సత్ఫలితాలని ఇస్తాయి. అయితే మానసిక, నైతిక అస్తిత్వం మీద నిగ్రహాన్ని సాధించగలిగితే అది కేవలం మన సామాన్య చేతనను సరైన, సంసిద్ధ స్థితిలో ఉంచుతుంది. యోగం యొక్క ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన ఉన్నత చైతన్య అస్తిత్వ అభివ్యక్తీకరణని, పరిణామాన్ని సాధించాలంటే అది మాత్రమే సరిపోదు.

CWSA 23 : 538-39

రాజయోగంలో ఏకాగ్రత

రాజయోగంలో ఏకాగ్రత నాలుగు దశలుగా విభజించబడి ఉంటుంది. మనస్సుని, ఇంద్రియాలని బాహ్య విషయాల నుండి వెనక్కు తీసుకోవడంతో అది మొదలవుతుంది. ఒకే విషయం మీద మనసును ఏకాగ్రం చేసి అన్య భావాలని, మనోవృత్తులని నివారించే దశకు చేరుకుంటుంది. ఆ తరువాత మనసుని దీర్ఘకాలం కోరుకున్న లక్ష్యం మీద నిలపడం జరుగుతుంది. ఇక చివరిగా చేతన పూర్తిగా అంతర్ముఖమై బాహ్య చిత్త వృత్తులకి దూరమై, సమాధి స్థితి యొక్క ఏకత్వాన్ని చేరుకుంటుంది. ఈ రకమైన మానసిక అభ్యాసం యొక్క లక్ష్యం మనసుని బాహ్య ప్రపంచం నుండి, మానసిక ప్రపంచం నుండి మరల్చి దివ్యాత్మతో ఐక్యతను పొందేలా చెయ్యడం. కాబట్టి మొదటి మూడు దశలలోను ఏదో ఒక మానసిక ఆధారాన్ని, ఆలంబనని వినియోగించుకోవాలి. అనేక విషయాల మధ్య విచ్చలవిడిగా

సంచరించే అలవాటున్న మనసు, అనన్యంగా ఒకే విషయం మీద కేంద్రీకరించడం కావడం నేర్చుకోవాలి. ఆ ఒక్క విషయం దైవ భావానికి ప్రతీక కావాలి. అది సామాన్యంగా ఒక నామం గాని, మూర్తిగాని, మంత్రం గాని అవుతుంది. దాని సహాయంతో మనసు స్వామి యొక్క ఎరుకలోను, ఆరాధనలోను స్థిరంగా నిలిచిపోతుంది. అలా ఒక భావన మీద కేంద్రీకృతమైన మనస్సు, భావన నుండి యదార్థంలోకి ప్రవేశిస్తుంది. మౌనమై, మమేకమై. ఐక్యతను సాధిస్తుంది. ఇదే సాంప్రదాయక పద్ధతి.

అయితే రాజయోగ తత్వాన్ని అవలంబించే ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. అవి మానసిక, అంతరాత్మిక అస్తిత్వం ఆధారంగా పని చేస్తాయి. వాటిలో కొన్నిటి లక్ష్యం మనో లయం కాదు. మనో నైశ్చల్యం మాత్రమే. ఈ అభ్యాసంలో మనం సాక్షీభావాన్ని అవలంబించి మనోవృత్తులని గమనిస్తూ ఉన్నప్పుడు, లక్ష్యరహితంగా ఆలోచించే దాని అలవాటు నెమ్మదిగా హరించుకుపోతుంది. లక్ష్యరహితంగా పరుగులు పెట్టే ఆలోచనలకి ఇప్పుడు లోనుండి ఆమోదం ఉండదని, ఇక వాటి మీద ఆసక్తి ఉండదని తెలిశాక ఆలోచనలు సద్దుమణుగుతాయి. ఈ పద్ధతులని మరింత నిష్ఠగా అనుసరించినప్పుడు బహిర్ముఖమైన ఆలోచన పూర్తిగా నిర్మూలించ బడుతుంది. మనస్సు దాని లోతుల్లో అది మునిగిపోయి శుద్ధ నైశ్చల్యంతో లయమై పోతుంది. ఇక అప్పటి నుండి అది శుద్ధాత్మని ప్రతిబింబించడం గాని, అతిచేతన అస్థిత్వంలోకి ప్రవేశించడం గాని జరుగుతుంది. పద్ధతులు వేరు కావచ్చు గాని, లక్ష్యం ఫలితం ఒక్కటే.

CWSA 23 : 540

పతంజలి యోగ మార్గం

రాజయోగంలో సచేష్టము, స్వల్ప చేష్టము, నిశ్చేష్టము అని మూడు మార్గాలు ఉంటాయి. వాటిలో మొదటిది ప్రయత్నం చేత సాధ్యమయ్యేది. రెండవది తక్కువ ప్రయత్నం చేతను, మూడవది ఏ ప్రయత్నమూ లేకుండానూ సాధ్యం అయ్యేది. పతంజలిది మాత్రమే బాగా వ్యవస్థీకృతమైన పద్ధతి. మూడూ క్రమబద్ధీకరించబడ్డవే, సచేష్టమైనవే, చివరికంటా గొప్ప వేసటతోను, ప్రయాసతోను కూడుకున్నవే...

వాటిలో మొదటి మెట్టు నైతిక ప్రకృతి యొక్క సంసిద్ధతను సాధించడం. హృదయ క్రమశిక్షణను సాధించి, దాని ముఖ్య లక్షణాలైన ప్రేమ, నైర్మల్యం, ధైర్యం, నైశ్చల్యం అనే గుణాలని సాధించడం. అవి లేకుండా రాజయోగ సిద్ధి అసంభవం. పతంజలి ఐదు 'యమా'లని లేదా నైతిక అభ్యాసాలని బోధిస్తాడు. అవి సత్యం, న్యాయం లేదా నిజాయితీ, అహింస, సౌశీల్యం, స్వంతదనపు లేమి,

అలాగే ఐదు నియమాలని, లేదా నైతిక అలవాట్లని బోధిస్తాడు. అవి-పరిశుద్ధత, నైర్మల్యం, సంతుష్టి, శిష్టాచారం, అధ్యాత్మిక గ్రంథాల అధ్యయనం, దైవారాధన, దైవభక్తి. ఈ అలవాట్లని, ఆధారాలని సుస్థిరపరచుకుని హృదయంలోని మాలిన్యాలని వదలించు కోవాలంటే, ఈ అభ్యాసాలని అదేపనిగా చెయ్యాలని పతంజలి బోధిస్తాడు..

పతంజలి ఆ తరువాత ఆసన, ప్రాణాయామాల ద్వార దేహనైశ్చల్యాన్ని సాధించి, ఆసన ప్రాణాయామాల ద్వార ప్రాణశక్తిని నిగ్రహించాలని సూచిస్తారు. దాని కారణంగా స్పష్టంగా తెలుస్తోంది ప్రాణామాయం వల్ల నైర్మల్యం సిద్ధించదు, శక్తి సామర్థ్యాలు పెరుగుతాయంతే. మనలో ప్రతి లక్షణాన్ని అది వృత్తిలో, తీవ్రతలో పదింతలు పెంచుతుంది. అందుకే శక్తి, స్వభావం ముందే నిశ్చలమై, నిర్మలమైతేగాని, దాని కోసమే ప్రాణామాయాన్ని అనితరంగా అభ్యసిస్తే, దాని వల్ల నైతిక, భౌతిక, మనోజన్య సమస్యలెన్నో ఏర్పడతాయి.

ఈ తరువాత మనస్సుని నిగ్రహించే సమస్యని ఎదుర్కోవాలి. నిరంతర మార్పుకి లోనయ్యే ఆ చంచల శక్తిని నియంత్రిచడం అతి కష్టం. పతంజలి ఇక్కడ కూడా వెనకటి దశలలో చేసినట్టే పూర్తిగా అభ్యాసం మీదనే ఆధారపడతాడు. నాలుగు ప్రత్యేక పరిణామ దశల ద్వార ఏకాగ్రతను సాధించవచ్చు నంటాడు. మొదటిది ప్రత్యాహారం, అంటే ఇంద్రియాలని వాటి విషయాల నుండి వెనక్కు తీసుకోవడం. రెండవది ధారణ. ఈ దశలో విజయాన్ని సాధించడం అంటే ఏకైక భావన మీదనో, తలంపు మీదనో, వస్తువు మీదనో మనస్సుని లగ్నం చెయ్యొచ్చు. ఇక ధ్యానం అంటే ఆ స్థితిని ఒక నియత సమయం పాటు కొనసాగేలా చెయ్యడం. చివరిగా సమాధి అంటే దీర్ఘకాలం ఆత్మలగ్నం అయ్యేలా మనస్సుని వెనక్కు తీసుకోవడం.

ఒకసారి ఏకాగ్రత కుదిరాక పతంజలి యోగసారం అని వర్ణించే దశని చేరుకో వచ్చు. ఈ దశనే సంయమనం అంటారు. ఈ దశలో మానసిక, నైతిక వృత్తులన్నిటినీ నిలిపి, యోగి తన బుద్ధిని కావలసిన లక్ష్యం మీద లగ్నం చేయడం జరుగుతుంది. ఆ లక్ష్యం దైవసాక్షాత్కారం కావచ్చు. ఐహికానందాలు కావచ్చు. కాని వృత్తులని నిశ్చలం గావించడం ఎలా సాధ్యం? ఎందుకంటే యమ, నియమాలు జీవితంలో కొన్ని మంచి అలవాట్లు నేర్పిస్తాయి. అవి మనస్సుని, హృదయాన్ని పూర్తిగా శుద్ధి చెయ్యలేవు. ప్రత్యామ్నాయ పద్ధతిలోనే ఆ విజయాన్ని సాధించగలము. చెడు వృత్తులని ప్రవేశపెట్టాలి. కొన్ని మేలైన వృత్తుల స్థానంలో ఒక ఏకైక శ్రేష్ఠతమ వృత్తిని ప్రేవేశపెట్టాలి. ఆ విధంగా చివరికి పరమ సంయమనాన్ని చేరుకోగలము. దీన్ని సాధించడం సులభం కాదుగాని, అసాధ్యం కాదు. అయితే అందుకు ముందుగా పతంజలి చెప్పినట్లు ఏకాగ్ర చిత్తాన్ని సాధించాలి హఠయోగంలోని కుండలిని మేల్కొల్పడం జరగాలి.

CWSA 23 : 508-10

దిగువ ప్రాణిక అస్తిత్వానికి చెందిన విశృంఖల చలనాల స్థానంలో గొప్ప క్రమ శిక్షణతో కూడిన మానసిక సదాచారాలని ప్రతిక్షేపించడమే రాజయోగం యొక్క మొదటి పరిణామం. సత్యవర్తనం, అహంకారపూరిత కామితాల పరిత్యాగం, అన్యులకి కీడు తలపెట్టకపోవడం, హృదయ నైర్మల్యం, మనో ప్రపంచానికి స్వామి అయిన దివ్యపురుషుణ్ణి సదా ధ్యానిస్తూ, మనసు ఆ దిశలోనే ఉన్ముఖమై ఉండడం-వీటన్నిటి వల్ల సదాశుద్ధమైన, సుతోషకరమైన మానసిక, హార్దిక స్థితి నెలకొంటుంది.

అయితే ఇది మొదటి మెట్టు మాత్రమే. ఆ తరువాత మనసు యొక్క ఇంద్రియాల యొక్క సామాన్య వృత్తులన్నీ పూర్తిగా నిశ్చలం కావాలి. అప్పుడే ఆత్మ ఉన్నత చైతన్య స్థితులకి స్వేచ్ఛగా ఆరోహించి, పరిపూర్ణ స్వేచ్ఛకి, ఆత్మసిద్ధికి కావలసిన పునాదిని ఏర్పరచుకోగలుగుతుంది. అయితే సామాన్య మనసులోని దోషాలన్నిటికీ కారణం ప్రాణిక, పార్థివ శరీరాల ప్రతిచర్యలకి అది నిబద్ధమై ఉండడమేనన్న సంగతి రాజయోగం విస్మరించదు. కాబట్టి హఠయోగ పద్ధతికి చెందిన ఆసన, ప్రాణాయామాది సాధనాలని అది వినియోగించుకుంటుంది. కాని ఆ సాంప్రదాయాలకి చెందిన అంసఖ్యాకమైన, సంక్లిష్టమైన, క్రియారూపాలని ఏకైక సరళ, సఫలదాయక పద్ధతులని త్రోసిపుచ్చుతూనే, మరొక ప్రక్కదాని సువేగమైన, సఫలదాయకమైన విధానాలని ఒక నిద్రాణమైన అంతర్గత శక్తిని, ఒక అప్రాకృతిమైన సామర్థ్యాన్ని మేల్కొల్పడం కోసం వాడుకుంటుంది. ఆ నిద్రాణ శక్తినే యోగ పరిభాషలో కుండలిని అనే పేరుతో, నిద్రితమైన సర్పసదృశ శక్తిగా వర్ణిస్తారు. అది జరిగాక ఈ యోగవిధానం చపల మనస్సుని పూర్తిగా నిశ్చలం గావించి, కేంద్రీ కృతమైన మానసిక శక్తి చేత అంచ లంచెలుగా దాన్ని ఒక ఉన్నత స్థితికి ఉద్ధరించ గలుగుతుంది. ఆ విధంగా ఒక పరిపూర్ణ కేంద్రీకృత చైతన్య స్థితి ఏర్పడుతుంది. ఆ స్థితినే సమాధి అంటారు.

CWSA 23 : 36

రాజయోగానికి హద్దులు

ఏ విధంగా అయితే హఠయోగం ప్రాణ, దేహాలతో వ్యవహరిస్తూ, భౌతిక జీవన సామర్థ్యాల యొక్క అతిశయ వృద్ధినే లక్ష్యంగా తీసుకుని పనిచేస్తూ, ఇంకా ముందుకు వెళ్లి మానసిక జీవనానికి ఆ పురోగతిని విస్తరింపజేయడానికి ప్రయత్నిస్తుందో, అదే విధంగా రాజయోగం మనస్సుతో వ్యవహరిస్తూ, మానసిక జీవన సామర్థ్యాల అతిశయ వృద్ధినే లక్ష్యంగా తీసుకుని పనిచేస్తూ, ఇంకా ముందుకు వెళ్లి ఆ పురోగతిని ఆధ్యాత్మిక జీవన రంగానికి విస్తరింపజేయడానికి ప్రయత్నిస్తుంది. కాని అసాధారణమైన సమాధి స్థితుల మీద ఆధారపడడమే ఈ సాంప్రదాయంలోని

బలహీనతగా పరిణమిస్తోంది. ఈ బలహీనత వల్ల అది మనసును భౌతిక జీవనం నుండి దూరం చేస్తుంది. ఏ భౌతిక జీవనం అయితే మనకీ ఆధారం అవుతుందో, ఆ భౌతిక జీవనాన్ని అది అశ్రద్ధ చేస్తుంది. ముఖ్యంగా ఈ సాంప్రదాయంలో ఆధ్యాత్మిక జీవనంలో సమాధి స్థితికి విపరీతమైన ప్రాముఖ్యత నివ్వడం జరుగుతుంది. ఆధ్యాత్మిక జీవనాన్ని పూర్తిగా సక్రియం గావించి జాగృత స్థితిలోను, సామాన్య దైనిక వ్యవహారాలలోను దాన్ని వినియోగించుకోవడం మన లక్ష్యం. కాని రాజయోగంలో వివిధ వృత్తులన్నీ సామాన్య జీవన అనుభూతులకీ వెనుక ఉన్న ఒక సూక్ష్మతలానికే పరిమితమవుతాయి. అందుకు భిన్నంగా ఆ వృత్తులన్నీ అభివ్యక్తమై మన సంపూర్ణ అస్తిత్వాన్ని ప్రభావితం చెయ్యాలి, పెనవేసుకోవాలి.

CWSA 23 : 39-37

కుండలిని-చక్రాలు-పూర్ణయోగం

అంతరాత్మిక కేంద్రాల ద్వార ఆరోహిస్తూ కుండలిని మేలుకునే విధానము, అంతరాత్మిక కేంద్రాలని శుద్ధి చేసే విధానము తంత్ర విద్యలో భాగాలు, మన యోగంలో అంతరాత్మిక కేంద్రాలని శుద్ధి చేసి తెరిపించడానికి ఐచ్ఛికమైన విధానమేమీ లేదు. అందుకు వేరే పద్ధతి వాడబడుతుంది. ఇందులో కూడా చైతన్యం అంతరాత్మిక కేంద్రాలని దాటుకుంటూ ఆరోహించి పైన ఉన్నత చైతన్యాన్ని చేరుకుంటుంది. కేంద్రాలే కాక ఆ కేంద్రాలు శాసించే(మానసిక, ప్రాణిక, భౌతిక) తలాలు తెరుచుకోవడం జరుగుతుంది. అలాగే అధ్యాత్మిక పరివర్తనకి కీలకమైన అవరోహణ కూడా జరుగుతుంది. అందుకే ఈ యోగంలో రూపాంతరీకరణ ప్రక్రియ కోసం తంత్రజ్ఞానం అవసరం అంటాను.

(పూర్ణయోగంలో) ఐచ్ఛికంగా చక్రాలని తెరిపించడం జరగదు. శక్తి యొక్క అవరోహణ చేత అవి వాటికవే తెరుచుకుంటాయి. తంత్ర విద్యలో అవి మూలాధారంతో మొదలుకుని కింది నుండి పైకి తెరుచుకుంటాయి. మన యోగంలో అవిపై నుండి కిందికి తెరుచుకుంటాయి. కాని మూలాధారంలోని శక్తి పైకి ఆరోహించే పరిణామం మాత్రం తప్పక జరుగుతుంది.

CWSA 2 : 36-37

జ్ఞాన యోగం

జ్ఞానమార్గం ద్వారా ఆత్మ సాక్షాత్కారం : జ్ఞాన మార్గం అద్వితీయ పరమాత్మను సాక్షాత్కరించుకోవడాన్ని లక్ష్యంగా, కల్గి ఉన్నది. 'విశద' మేధోపరమైన అంతర్విచారణ 'వివేకం' సరియైన వివేచనతో ఇది ముందుకు సాగుతుంది. మన జీవన అస్తిత్వంలోని, కనిపించే, అధిభౌతికమైన విభిన్న మూలకాలను వేరు పర్చుకొని పరిశీలిస్తుంది. వాటితో కలిసి పోవడాన్నీ నిరాకరించుతూ వాటినుండీ బయట పడి, వేరు కావడానికి వాటిని ప్రాకృతిక అంశాలుగా, అధిభౌతిక ప్రకృతికి చెందినవిగా, మాయాకల్పనలుగా, ఒక దృగ్విషయక చేతనగా పిలుస్తుంది. తద్వారా అది విశుద్ధమైన ఎటువంటి వికారం చెందని, నశించని, దృగ్విషయకమైన భౌతికం లేదా ఇతర విధానాల సమ్మేళనాలతో నిశ్చయించలేని అద్వితీయ ఆత్మతో సరియైన తాదాత్మ్యత చెందగలదు. ఈ బిందువు నుండే ఈ మార్గం (సాధారణంగా అనుసరించే) చేతన ఒక భ్రాంతిగా పార్థివ ప్రపంచాలను తిరస్కరించే దిశగా, మళ్ళీ తిరగిరాకుండా ఆత్మ పరమాత్మలోకి అంతిమ లయం చెందేందుకు నడుపుతుంది.

కానీ ప్రత్యేక పరిసమాప్తి జ్ఞాన మార్గంలో అనివార్యమైన పర్యవసానం కాదు. ఎందుకంటే చాలా విస్తృత రీతిలో అనుసరిస్తూ, స్వల్ప వ్యక్తిగత లక్ష్యంతో జ్ఞాన విధానం, ఒక శ్రేష్ట భావాతీత స్థితికి తగ్గని దైవం కోసం వైశ్విక అస్తిత్వానికి చెందిన సశక్తమైన విజయం వైపు నడుపగలదు. ఈ ప్రస్థానానికి చెందిన స్థాన బిందువే పరమాత్మ సాక్షాత్కారం, ఇది వ్యక్తి వైయక్తిక అస్తిత్వంలోనే కాదు, సమస్త జీవుల్లోనూ... ఆఖరిగా లోకానికి సంబంధించిన దృగ్గోచర అంశాలు సైతం ఒక దివ్య చైతన్య కేళిగా సాక్షాత్కరించడం, అది దాని ఒక నిజ స్వభావానికి పూర్తిగా పరాయిదిగా కాదు. పైగా ఈ అనుభవం లోపల లబ్ధి పునాదిగా ఇంకా మరింత విస్తృతి సంభవమౌతుంది. దానిలో, దాని ప్రతీకలు, రూపాల కేళిద్వారా, జ్ఞానానికి అద్వితీయమైన ఏకైక లక్ష్యాన్ని గ్రహించేందుకు ఉపయోగపడే విధంగా అవి ఎంత ప్రాపంచికమైనవయినా, జ్ఞాన సంబంధమైన అన్ని అంశాలను దివ్యచైతన్యానికి చెందిన క్రియా, కలాపాలుగా పరివర్తింప చేయడం.

CWSA 23 : 38

సాంప్రదాయిక మార్గం, సమగ్ర జ్ఞాన మార్గం

నిశ్చల నీరవ ఆత్మలోనో లేదా పరమ శూన్యంలోనో లేదా అనిర్దిష్ట పూర్ణతలోనో లయమైపోయే నిమిత్తం శరీరాన్ని, జీవనాన్ని, ఇంద్రియాలను, హృదయాన్ని, ఆలోచనను వరుసగా దిగ్విజయంగా నిరాకరించడం, అంతం చేయడం ద్వారా

సాంప్రదాయిక జ్ఞాన మార్గం ముందుకు సాగుతుంది. సమగ్ర యోగ మార్గం ఒక సమగ్ర ఆత్మ పరిపూర్ణతలోకి ప్రవేశించడానికి ఉద్దేశింపబడుతున్నామని భావించబడుతుంది. ఇక్కడ నిలువరించవలసింది మన స్వంత అచేతనను, అజ్ఞానాన్ని, అజ్ఞానం వలన కల్గే ఫలితాలను మాత్రమే. అహంకారంగా మల్చుకొంటున్న మనలోని అసత్యాన్ని తొలిగించి వేయాలి; అప్పుడు మనలో నిజమైన జీవనుడు ప్రకటితమౌతాడు. ప్రాణంలోని నీచ ప్రాణిక తృష్ణగా, మన భౌతిక అస్తిత్వ యాంత్రిక ఆవృత్తిగా మల్చుకొంటున్న ప్రాణికంలోని అసత్యాన్ని తొలగించి వేయాలి; అప్పుడు దైవశక్తిలో నిక్షిప్తమైన మన నిజ జీవం, అనంతానికి చెందిన హర్షోల్లాసం గోచరమౌతుంది. ద్వంద్వమైన భావోద్రేకాలకి, దృగ్గోచర ప్రదర్శనలకి మొగ్గు చూపే ఇంద్రియాల్లోని అసత్యాన్ని తొలిగించి వేయాలి; దానితో మనలో దాగిఉన్న గొప్ప గ్రహణ శక్తి వీటిద్వారా దైవం వైపు తెరచుకొని దైవిక రీతిలోనే దానికి స్పందిస్తుంది. కలుషిత వాంఛలు, ఆశలు, ద్వంద్వ భావావేశాలతో ఉన్న హృదయంలోని అసత్యాన్ని తొలగించివేయాలి; అప్పుడు మన లోలోపల ఉన్న గహన హృదయం అన్నీ జీవుల పట్ల దాని దివ్య ప్రేమతో, అనంత స్పందనలకు, దాని అనంత కాంక్షతో, పరితపనతో తెరుచుకొనగల్గుతుంది. దాని అపరిపక్వమైన మానసిక నిర్మాణాలు, దాని దురహంకార పూరిత వక్కాణాలు, నిరాకరణలు, దాని పరిమిత, ప్రత్యేక కేంద్రీకరణలతో కూడిన మానసిక చింతనలోని అసత్యాన్ని తొలగించి వేయాలి; అప్పుడు ప్రచ్ఛన్నంగా ఉన్న సహజ మహత్తర జ్ఞాన సముదాయం భగవంతుని అసలు సత్యానికి, అంతరాత్మకు, ప్రకృతికి, విశ్వానికి విప్పారుతుంది. ఒకానొక సమగ్ర స్వీయపరిపూర్ణ సాఫల్యత, దానికున్న సహజ సంజనితమైన ప్రేమ, హర్షోల్లాసం, భక్తి, ఆరాధన మొదలైన వాటికి సంబంధించి హృదయానుభవాల ఉచ్ఛస్థితి, ఒక నిర్నిరోధమైన సంపూర్ణత, వస్తు స్వరూపాల్లోని, మంచిని, ఆనందాన్ని, దివ్య సౌందర్యాన్ని అనుసరించేందుకు ఇంద్రియాలకు ఒక నిర్దిష్టమైన, సంపూర్ణమైన ఉచ్ఛస్థితి; జీవన శక్తికి దాని కార్యాలను, దైవశక్తిని, సమర్ధతను, పరిపూర్ణతను అనుసరించగల ఒక నిర్ధిష్ట పరాకాష్ఠ స్థితి. సత్యం కోసం ప్రకాశం, దివ్య ప్రజ్ఞ జ్ఞానం వైపు పరితపనతో అనుసరించడం కోసం, చింతన దాని స్వంత పరిమితులను దాటే ఒక పరాకాష్ఠ స్థితి. వేరేవి కాదు, మన స్వభావంలో వాటంతటవే వాటిల్లోనుండి ఆయా అంశాలను వదిలించుకోవడమే వాటి ముగింపు. కాని వాటినవి ఆ పరమమైన దానిలోకి ఒక్కసారిగా అధిగమించిపోతే వాటి స్వంత పూర్ణ స్థితులు, అనంత తత్వాలు, వాటి సమరసతలు కొలమానాన్ని అవి దాటి ఉంటాయి.

CWSA 23 : 291-92

ఏకాగ్రత శక్తి

దేనిమీదైనా ఏకాగ్రతను పెట్టడం ద్వారా మనం ఆ విషయాన్ని తెల్సుకో గల్గుతాం. దానిలో మూసుకొని వున్న రహస్యాలను అది బహిర్గతం చేసేలా చేస్తాం; ఈ మామూలు వస్తు విషయాలను తెల్సుకొనేందుకు కాదు, ఆ ఒకే ఒక్క స్వతంత్ర వస్తువును గ్రహించేందుకు ఈ శక్తిని ఉపయోగించాలి. ఈ ఏకాగ్రత ద్వారా ఇంకా మనకు అతీతంగా ఉండి, ఇంకా మనకు అగ్రాహ్యంగా యేది ఉన్నదో దానిని సముపార్జించేందుకు మళ్ళీ, మొత్తం సంకల్పం సంఘటిత పరచబడాలి ; ఈ శక్తియే గనుక తగినంతగా, సుశిక్షితంగా, తగినంత ఏకోన్ముఖంగా, తగినంత చిత్త శుద్ధితో, పూర్తి భరోసాతో, తనకదే విశ్వసనీయంగా, సంపూర్ణ విశ్వాసంతో ఉంటే ఆ లక్ష్యం ఎలాంటిదైనా గాని, దాన్ని సిద్ధింప జేసుకోవడానికి వినియోగించగలం; కాని లోకం మనకు ప్రసాదించే బహు వస్తుజాలాన్ని పొందేందుకు దానిని ఉపయోగించకూడదు. ఏది జ్ఞాన యోగ్యమైన విషయమయ్యిందో, ఏ విషయం అనుసరణయోగ్యమై ఉన్నదో దానిని ఆధ్యాత్మికంగా గ్రహించడానికి ఆ శక్తిని ఉపయోగించాలి. మన సంపూర్ణ అస్తిత్వాన్నికి సంబంధించి ఒక స్థాయిలో ఏకాగ్ర పర్చుకోవడం ద్వారా మనం ఎలా ఎంచుకోగలమో అలా అవ్వగలం; ఉదాహరణకి మన మింతకు మునుపు ధైర్యం, బలానికి బదులు బలహీనతల, భయాల రాశిగా ఉన్నా, లేదా గొప్ప పవిత్రంగా, పునీతంగా, శాంతితో ఏకమాత్ర ప్రేమ పూరిత విశ్వాత్మగానూ కాగలం; కాని ఇప్పుడు చెప్పబడుతున్నట్లు ఈ శక్తిని ఈ విషయాలుగా మనమిప్పుడున్న స్థితికి ఇవి ఎంత ఉచ్చంగానన్నా ఉండనీ, మారడానికి ఉపయోగించకూడదు, అన్నింటికీ పైన కర్మకు, గుణాల నుండి విముక్తంగా విశుద్ధ, సంపూర్ణ జీవునిగా అవ్వడానికి ఉపయోగించాలి. తక్కిన ఏకాగ్రత అంతా సమాయత్త మవ్వడానికి ముందస్తు సోపానాల కోసం, భ్రష్టమై, స్వయంగా చిందర వందర అయిన చింతనకు క్రమబద్ధమైన శిక్షణ నొసగడానికి, సంకల్పం అస్తిత్వం వాటి ఘనమైన అద్వితీయ లక్ష్యం వైపుగా ఉండటంలో విలువైనదిగా ఉంటుంది.

CWSA 23 : 318

ఒక భావ చింతనపై ఏకాగ్రత

ఈ ఏకాగ్రత భావ చింతన ద్వారా ఆలోచనను, రూపాన్నీ నామాన్ని కీలకాంశాలుగా ఉపయోగించుకొంటూ ముందుకు పోతుంది. అవి రూపానికి, నామానికి, సమస్త ఆలోచనకి వెనుక దాగి ఉన్న సత్యంపై మనస్సును కేంద్రీకరింపజేసేందుకు దోహదపడతాయి ; ఎందుకంటే 'భావం' ద్వారానే మనోమయ పురుష వ్యక్తపర్చబడుతున్న మొత్తం అభివ్యక్తీకరణకు ఆవలిగా, దైనికైతే

'భావం' మాత్రమే ఉపకరణమో దానిలోకి ఉద్గమిస్తుంది. మనముంటున్న ప్రస్తుత మానసిక అస్తిత్వం ఆ భావంపై ఏకాగ్రత నుంచి మన మనస్తత్వంలోని అడ్డంకులను పగులకొట్టి ఏచేతన స్థితికి, జీవుని స్థితికి, సచేతన సశక్త జీవుని స్థితికి, సచేతన జీవుని ఆనందానికి సంబంధం కుదుర్చుకొని సంభాషణలు చేస్తున్నదో ఆ భావమే వాటి ప్రతీక, కదలిక, లయగతి అయ్యి ఉన్నది. అప్పుడు భావ ఏకాగ్రత ఒక సాధనం, మన అస్తిత్వంలోని ఉచ్ఛ చేతనా భూమికను తెరిచే తాళపు చెవి; ఆ ఆత్మానంద అస్తిత్వంలో, స్వీయ జ్ఞానానికి చెందిన అనంతత్వం, సామరస్యత, సర్వోచ్ఛ సత్యచేతలోకి, ఒక నిర్దిష్టమైన సమీకృత సమస్త అస్తిత్వాన్ని లేవ నెత్తడమే లక్ష్యం, పరాకాష్ఠ; ఇదే సమాధి అన్న దానికి మేము చెప్పబోయే అర్థం.

CWSA 23 : 321

ఏకాగ్రతలోని మెట్లు

ఏకాగ్రతలో తొలిమెట్టు ఎప్పుడూ నాలుగు చెరగులా వ్యాపించే మనస్సును ఏకైక విషయానికి చెందిన ఒక భావ స్రవంతిని అంచలంచలుగా అనుసరించే విధంగా అలవాటు పరచడం. ఆ విషయంపై శ్రద్ధ నిలపడంలో అన్ని రకాల ఎరలు, పరాయి ఆకర్షణ పిలుపుల ద్వారా విచలిత మవ్వకూడదు. ఇలాంటి ఏకాగ్రత మన సాధారణ జీవితంలో సహజంగా సరిపోతుంది. కాని మనసుకు బాహ్యంగా ఎలాంటి ధ్యేయ వస్తువు లేదా క్రియ లేకుండా అంతర్గతంగా ఏకాగ్రతను నిలపాల్సి వచ్చినప్పుడు అది చాలా కష్టమౌతుంది ; అయినా జ్ఞానార్థి అంతర్ముఖ ఏకాగ్రతతో దానిని ప్రభావితం చేసుకోవల్సి ఉంటుంది. అది ఒక మేధావి అయిన చింతనాశీలుని ఆలోచనావళి కాదు. అతడి లక్ష్యం తన అభిప్రాయాలను బౌద్ధికంగా జోడించడమే అయి ఉంటుంది. బహుశా మొదట్లో తప్ప, దాని హేతుబద్ధమైన ప్రక్రియ, ఆ భావానికి సంబంధించిన ఫలప్రదమైన సారాన్ని ఎంత మేరకు ఆత్మ సంకల్పం సత్యానికి సంబంధించిన అన్ని పార్శ్వాలను లభింపజేసేలా ఒత్తిడి తెస్తుందో అంతమేరకు అవసరమౌతుంది. అట్లాగే దివ్యప్రేమ ఏకాగ్రతకు ధ్యేయ వస్తువు అయితే దివ్య భావ సారం ప్రేమగా దానిపై మనస్సు ఎట్లాంటి రీతిలో దృష్టిని కేంద్రీకరించాలంటే ఆ దివ్యప్రేమకు చెందిన విభిన్న అభివ్యక్తులన్నీ జ్వాజ్వల్యమానంగా ఉదయించాలి. అది యోచనలో మాత్రమే కాదు సాధకుని దృష్టిలో, అస్తిత్వంలో, హృదయంలోనూ జరగాలి. ఆలోచన ముందు కలుగువచ్చు, తదుపరి అనుభవం కలుగవచ్చు. కానీ దానికి సమానంగానే మొదట అనుభవం కల్గి ఆ అనుభవం నుండీ జ్ఞానం ఉదయించవచ్చు. తరువాత సిద్ధించిన అంశం ఒక స్థిరమైన అనుభవంగా అయ్యేవరకూ అది అలానే నిలుపుకొని ఉండాలి. ఆఖరికి

అదే అస్తిత్వ ధర్మం లేదా సూత్రం కాగలదు.

ఇది ఏకాగ్రతతో కూడిన ధ్యాన ప్రక్రియ; కాని ఆ భావం యొక్క తత్వసారంపైనే మొత్తం దృష్టినంతా కేంద్రీకరించి ఏకాగ్ర పరచడమనేది చాలా కఠినమైన పద్ధతి. కాబట్టి విషయానికి సంబంధించిన ఆలోచనా పరమైన జ్ఞానమో లేదా మనోవైజ్ఞానికమైన అనుభవాన్ని చేరుకోవడమో కాదు. ఆ వెనుక వున్న దాని సారాన్ని నేరుగా అందుకోవడం. ఈ పద్ధతిలో పోతున్నప్పుడు ఆలోచన ఆగిపోతుంది, ధ్యేయ వస్తువుకి చెందిన పారవశ్యధ్యానంలో లీనమౌతుంది. లేదా ఒక ఆంతరిక సమాధి ద్వారా దానిలో కలిసిపోతుంది...

మూడవ విధానం మొదట్లో ఒకనొక విషయంపై కఠిన ధ్యానం నిలపడం కాదు, అలాగే ఆలోచనాత్మక దృష్టికి సంబంధించి ఒక వస్తువుపై తీక్షణంగా ఏకాగ్రచింతన చేయడమూ కాదు. మొదట మనస్సును నిశ్చలపర్చడం చేయాలి. ఇది పలువిధాలుగా చేయబడుతుంది; మానసిక క్రియాకలాపంలో పాల్గొనకుండా దానికి వెనుక నిలబడి, అది అనుమతించని దానికై ఉరకలు పరుగులు పెట్టి అలిసిపోయేవరకు, దానిని పరిశీలిస్తూ ఉండటం. పెరుగుతూ పోయే, పూర్ణమైన నిశ్చలతలో ఆఖరికి అదిపడిపోతుంది. ఇంకొక పద్ధతి-ఆలోచనలను, సలహాలను చెవినపెట్టకుండా తిరస్కరిస్తూ ఉండటం. అవి చొచ్చుకొని లోపలికి వచ్చినప్పుడల్లా బయటకు నెట్టివేస్తూ, ఉండటం. జీవునిలోని శాంతిని పట్టి నిలుపుకోవడం. వాస్తవానికి అది ఎప్పుడూ కలత, యిబ్బందితో ఉండే మనస్సుకు వెనుక ఉంటుంది. ఎప్పుడైతే ఈ రహస్య శాంతి ప్రకటితమయ్యిందో ఆ మహానీరవత జీవునిలో స్థిరపడిపోతుంది. సాధారణంగా దానితో పాటే అంతటినీ వ్యాపించి ఉన్న నీరవ పరబ్రహ్మానికి చెందిన అనుభవం, ఆకళింపు కల్గుతుంది. ప్రతిదీ మొదట్లో ఆభాసంగా, ఆకారంలా కనిపిస్తుంది. అచంచలతను ఆధారంగా చేసుకొనే ప్రతిదీ బాహ్య దృగ్గోచర వస్తు జాలానికి చెందినది కాక దివ్యాభివ్యక్తిలోని లోతైన సత్యానికి చెందిన జ్ఞానంలో అనుభవంలో నిర్మితం కావాలి.

CWSA 23 :323-24 శ్రీ అరవిందులు

నివృత్తి లేక సర్వసంగ పరిత్యాగము

నివృత్తి భావనకు, వర్తమానంలో కట్టిబెట్టబడిన అర్థానికి, మనం దానికిచ్చే ఆశయ పరిధికి భేదం చూడగలం. ప్రస్తుతం దాని అర్థం ఆత్మ-తిరస్కృతి, భోగపరాయణత్వం, సుఖం కలిగించే వాటిని త్యజించడం. మనిషి అంతరాత్మకు, తనను తాను తిరస్కరించుకోవడం ఒక ఆవశ్యక క్రమశిక్షణ, ఎందుకనంటె అతని హృదయం, అజ్ఞానమయమై, బంధన మేర్పరచుకొంటుంది. సుఖసంతోషాల యెడల

వైముఖ్యం అవసరం, ఎందుకనంటే అతని యింద్రియం, యింద్రియ జన్య సంతృప్తుల పంకిలమైన తేనెలో చిక్కువడి, అందులో కూరుకుపోయివుంది. సుఖసంతోషాలనిచ్చే వాటిని తిరస్కరించడం విధించబడింది, ఎందుకనంటే, మనస్సు ఆ విషయం మీద స్థిరపడిపోతుంది, దాన్నిదాటి ఆవలకు పోవడం లేక తనలోనికి తను పోవడం జరుగదు. మనిషి మనస్సు అలా అజ్ఞాని గాక పోయినట్లైతే, సంగత్వమేర్పరచుకొనకపోతే, తన అవిశ్రాంత చాంచల్యతలో బద్ధితంకానప్పుడు సైతం, వస్తువుల రూపాలతో భ్రమకు లోనుగాకపోతే, నివృత్తి అవసరం లేదు. అల్పతరమైన దాని నుండి ఉచ్ఛతరమైన దానికి, సంతసం నుండి దివ్య సంతసం వైపు, ఆనంద పథం మీద పయనించ గలుగుతుంది. ప్రస్తుత కాలంలో అది ఆచరణీయం కాదు. సత్యతపరంగా చూస్తే అదేమిటో దానిని సంపాదించుకో గలగడానికి, అది దేనియందు సంగత్వ మేర్పరచుకొన్నదో, అట్టి ప్రతిదానినీ అది అంతరంగంలో విడిచివేయాలి. బాహ్యమైన పరిత్యాగం అంతముఖ్యం కాదు, అయినప్పటికీ కొంతకాలం పాటు అదీ అవసరమై, అనేక విషయాలలో అది అనివార్యం, కొని సమయాల్లో సమస్తాన్నీ పరిత్యజించడం, ప్రయోజనం కలిగిస్తుంది. మనలో అధిష్ఠించి వున్న దైవానికి, ఆగ్రహకారణమయ్యే, స్వయిచ్ఛ పూర్వక బలాత్కారాలు, భయంకరంగా తనను తాను హింసించుకోవడాలు వుండకూడదనేది వున్నప్పటికీ - తన పురోగతి ఒకానొక సమయంలో, అంతరాత్మ యీ సంపూర్ణ బాహ్య నివృత్తి ద్వారా పయనించడమనేది ఒక దశ అని సైతం మనం చెప్పవచ్చు. కాని చివరకు యీ పరిత్యాగం లేక ఆత్మ-తిరస్కృతియెప్పుడూ కూడా ఒక ఉ పకరణమే, ఎందుకనంటె దాని ఉపయోగం తరువాత లేకుండాపోతుంది. ఒక విషయం మనల్ని యెంత మాత్రం పట్టి బంధించలేనపుడు, ఆ విషయాన్ని పరిత్యజించవలసిన అవసరం వుండదు. ఎందుకనంటే, అంతరాత్మయికనెంత మాత్రం విషయాన్ని ఒక విషయంగా గాక, అది వ్యక్తం చేసే దైవాన్ని భోగిస్తుంది. సుఖసంతోషాలను నిషేధించడం యెంత మాత్రం అవసరం లేదు, ఎందుకనంటే అంతరాత్మ సుఖాన్ని కోరుకోదు, కాని వ్యక్తిగత అవసరం లేని లేక స్వయంగా ఆ వస్తువునే భౌతికంగా తన వశం చేసుకోవాలని అనుకొనకుండా సమస్త వస్తువు లందు సమంగా దైవానికి సంబంధించిన ఆనందాన్ని పొందుతుంది. అంతరాత్మ యికదేనినీ తనదని అననపుడు, ఆత్మ-తిరస్కృతి క్షేత్రాన్ని కోల్పోతుంది, కాని యెరుకతో సర్వజీవులందు గల పరమాత్మ సంకల్పానికి విధేయమై వుంటుంది. అదిగో అపుడు, మనం ధర్మం నుండి స్వేచ్ఛ పొంది, పరమ ఆధ్యాత్మ విశృంఖల స్వేచ్ఛలోనికి విడుదలౌతాము.

CWSA 23 : 333

బాహ్యమైన ప్రక్రియగాక ఆంతరికమైన ప్రక్రియ

మన నివృత్తి, ఆంతరికానికి సంబంధించినది అనేది స్పష్టం. ముఖ్యంగా, అన్నింటినీ మించి, సంగత్వం, యింద్రియాలలో హృదయంలో కోరిక తీర్చుకోవాలనే తపన, ఆలోచనలో కర్మలో స్వ-సంకల్పం చేతన కేంద్రంలో వుండే అహంకారాలకు సంబంధించిన నివృత్తియై వుండాలి. ఎందుకనంటే, మన నిమ్న ప్రకృతితో యీ మూడు ముడులతో మనం బంధించబడి వున్నాం. మనం వీటిని పూర్తిగా నివృత్తి చేసుకొంటే, మనల్ని బంధించేదింకేమీ వుండదు. అందుచేత నాది అనే మమకారాన్ని, కోరికను పూర్తిగా నెట్టివేయాలి. కలిమిగాని లేమిగాని, ఆనందంగాని, బాధగాని, జీవనంగాని, మరణంగాని, ఉచ్ఛంగాని, నీచంగాని, పాపంగాని, పుణ్యంగాని, స్నేహితుడుగాని, భార్యగాని, సంతానంగాని, వాటిన్నింటిలో వున్న లేక వాటిన్నింటికావలగా వున్న, ప్రపంచంలో వున్న దేనితోనూ మనకు సంగత్వ ముండకూడదు. మనం ప్రేమించవలసిన దేమి లేదని కానీ, మనం ఆనందించ దగినదేమి లేదనికాదు దీనర్థం. ప్రేమలో సంగత్వముంటే అది అహంకారమౌతుంది గాని స్వయంగా ప్రేమకానేరదు. సుఖం కోసం, సంతృప్తి కోసం వుండే ఆకలిలో వుండేది పరిమితి, అభద్రతా భావమేగాని, వస్తువులలోని దివ్యానందం కోసం అన్వేషించడంగాదు. అత్యంత తీవ్రోద్రేకంతో కూడిన వ్యామోహానికి సంబంధించిన తాత్కాలిక బలప్రయోగానికావల శాంతియుతమైనప్పటికి, శాశ్వతంగా తీవ్రత గలిగి వుండే ఒక విశ్వజనీన ప్రేమ వుండాలి మనకు. వాటి రూపాలకు అంటిపెట్టుకొని వుండక భగవంతుని ఆనందంలో వ్రేళ్ళూనుకొన్న, వస్తుగత ఆనందం, కాని వాటిలో వాటికే తెలియకుండా అవి దాచిపెట్టిన, విశ్వానికి సంబంధించిన చిక్కులలో బంధింప బడకుండా విశ్వాన్ని ఆలింగనం చేసుకొనే ఆనందం వుండాలి మనకు. దీనినే నిర్లిప్తత అంటారు. వస్తువులందలి మహోదానందం, నిష్కామము, నిర్లిప్తము, కోరిక నుండి స్వేచ్ఛగలది అయినందున దానికి సంగత్వముండదు.

CWSA 23 : 329-30

కేంద్రీయ ముడి

సమస్త నిరోధానికి కేంద్రం అహంకారం. దీని అసలు రహస్యంలోనికి, మారువేషంలోనికి అన్వేషిస్తూ పోయి బయటకులాక్కొచ్చి, ఛేదించాలి. ఎందుకనంటె దాని మారువేషాలు అంతులేనన్ని, తనను తాను కన్పించకుండా దాచిపెట్టు కొనడానికి సాధ్యమైన ప్రతి లేశ అవకాశాన్ని వినియోగించుకొంటుంది. పరహితత్వం, ఉదాసీనత, తరచుగా దాని అత్యంత ప్రభావంతమైన మారువేషాలు. దానిని వేటాడగా నియమించ బడిన దివ్య వేగులను ముఖా ముఖి, ఆ ముసుగులు కప్పుకొని ధైర్యంగా

యెదుర్కొంటుంది. ఇక్కడ మనకు సర్వోన్నత జ్ఞాన సూత్రం సహాయపడ్తుంది. మన అసలు దృక్పథంలో యీ భేదాలతో మనకేం పనిలేదు. ఎందుకనంటే అక్కడ నేను నీవు అనేది లేదు. సమస్త దేహాలలో సమంగా పరమాత్మ మాత్రమే ఉన్నాడు, వ్యక్తిలోనూ బృందంలోనూ సమంగా ఉన్నాడు, దానిని నిజం చేసుకోవడం, దానిని వ్యక్తం చేయడం, దానిని సేవించడం, దానిని సఫలం చేయడం మాత్రమే ప్రధానం. ఆత్మ-సంతృప్తి, పరహితం, భోగం, ఉదాసీనత అనేవి ప్రధానం కావు. ఇతరులకు స్వార్థసేవగా లేక అహంకారిక భావంలో తనను గొప్పగా చూపించుకోవడంగా లేక అహంకారిక భోగానుభవంగా, ఇంద్రియలోలత్వంగా కన్పించే సాక్షాత్కారం, సఫలం చేయడం, యేకైక పరమాత్మకు సేవజేయడం వంటి పని మన నుండి ఆశించబడినప్పుడు, దానినిచేద్దాం. మనుషుల అభిప్రాయాలచేగాకుండా ఆంతరంలో వున్న మార్గనిర్దేశికునిచే మనం నడుపబడాలి. పర్యావరణ ప్రభావం యెంతో సూక్ష్మరీతిలో పనిచేస్తుంది. బాహ్యం నుంచి మనవైపు చూచే అత్యుత్తమంగా కన్పించే ముసుగును దాదాపు మనకు తెలియకుండానే ధరిస్తాం. పేదరిక ఆచ్ఛాదనాన్ని ధరించి మనల్ని మనం బలవంతపెట్టుకొన్నాం లేక సేవ ముసుగును లేక ఉదాసీనత, సర్వసంగ పరిత్యాగ బాహ్య ఋజువుల మచ్చలేని మహర్షిత్వాన్ని పైన వేసుకొన మనల్ని మనం ఒత్తిడికి గురిచేసుకొన్నాం. ఎందుకనంటే దానిని మన నుండి సంప్రదాయం, జనాభిప్రాయం కోరింది. అందుచేత మన పరిసరాల్లో ఒక ఉత్తమ అభిప్రాయాన్ని మనం రూపొందించుకోవాలి. కాని యిదంతా పసలేనిది, భ్రాంతి. వీటిని పూనమని మనకు పిలుపు వుంది, ఎందుకనంటే అది మన సేవకొక యేక రూపాన్నిస్తుంది, అంతే సమానంగా యివ్వకపోవచ్చు కూడా. బాహ్య విషయాలను చూచే మానవ చూపుకు విలువ లేదు, ఆంతరిక దృష్టికే సమస్త విలువ.

CWSA 23 : 331

సన్యాసం, నిస్సంగత్వం

(వార్తాపత్రికలు చదవకపోవడం, ఒక నిర్ణీత ఆహారాన్ని మాత్రమే తీసుకోవడం, కొన్ని వస్తువులను మాత్రమే అట్టిపెట్టుకోవడంలాంటి) నియమాలు, ప్రాణికం, భౌతికాలను, సాధనా క్రమశిక్షణ క్రిందికి తీసుకురావడానికి, మోజులు, ప్రేరేపణలు, యింద్రియలోలత్వాలు, వెంటపడగా చేతన చెల్లా చెదురుగాకుండా వుండడానికి ఉద్దేశించినవి. కాని, యేదో గొప్ప కోసం, లేక నిష్ఠకు సంబంధించిన గర్వంతో, కేవలం చెయ్యాలి గనుక చెయ్యాలి అని తేలికగా తీసుకొని చెయ్యగూడదు. అవి ఒక సాధనోపాయాలుగా మాత్రమేగాక, స్వతహగా వాటికెంతో మహోన్నత ప్రాముఖ్యత ఉన్న వాటిగా యెంతో గొప్ప వాటిగా భావించి చెయ్యాలి. అవి మానసిక మొండి తనంగా మారడానికి అవకాశం వున్నది నిజమే. వాటిసరైన స్థానంలో వాటి నుంచి, సరైన ఉద్దేశ్యంతో చేస్తే, వాటి పనికవి యెంతో సహాయకాలవుతాయి.

*

(కాలంలో అప్రాముఖ్య విషయాలు) అనే యీ భావాన్ని, సన్యాస శిక్షణా విధానం ప్రపంచంలో ఉన్న మమకారాన్ని వదలించుకోనడానికి కొన్ని సమయాలలో అది ఉపయోగిస్తుంది - కాని యేవిధమైన సద్భావాత్మక లేక క్రియాశీల ఆధ్యాత్మిక కార్యానికది మంచిది కాదు.

*

మమకారాన్ని లేక సంగత్వాన్ని సన్యాసం తీసివేయలేదు - అంటే దేనిపై మమకారం వున్నదో ఆ వస్తువు నుండి దూరంగా పారిపోవడమే అవుతుంది. అది సహాయ పడవచ్చునేమో గాని, స్వయంగా సమూల నివారణ చర్యకానేరదు.

CWSA 29 : 383-84

వైరాగ్యం

ప్రాణికపు బలమైన ఆకర్షణకు విరుగుడుగా ఒక తాత్కాలిక దశగా దానికి గల ఉపయోగాన్ని నేను గుర్తించాను. కాని వైరాగ్యమెప్పుడూ కూడా, జీవితం నుండి పెడముఖం పెట్టేందుకు మొగ్గుచూపుతుంది. వైరాగ్యంలో, తామసిక అంశాలైన నిరాశ, కుంగుబాటు వగైరాలు తరచుగా, అస్తిత్వపు క్రియాశక్తిని నాశనం చేస్తాయి, అదీగాక కొన్ని సందర్భాలలో, వ్యక్తి భువిని కోల్పోయి, స్వర్గాన్ని అందుకోలేని రెండు సందిగ్ధస్థితులలో పడిపోయేందుకు కూడా దారితీయవచ్చు. అందుచేత వైరాగ్యం స్థానంలో, త్యజించవలసిన లైంగిక సంబంధం, దర్పం, అహంకర్తృత్వం, రాగాలను పూర్తిగా స్థిరచిత్తంతో త్యజించడాన్ని నేను యెక్కువగా యిష్టపడుతాను. కాని సాధనకు, దివ్యకార్యానికి ఉపకరణాలుగా చేయదగిన, కళలు, సంగీతం, కవిత్వం వగైరా కార్యకలాపాలను, శక్తులను త్యజించడాన్ని యిందులో జతచేయగూడదు. జీవితాన్ని పరిత్యజించకుండా, జీవనానందాన్ని ప్రాణిక, క్రియాశక్తిని చంపకుండా, లేక చెరచకుండా యోగసాధన చేయవచ్చు.

*

సన్యాసపరమైన, తామసికమైన వైరాగ్యాన్ని నేను గతంలో అభ్యంతర పెట్టాను. తామసిక వైరాగ్యమంటే జీవితంలో ఓడిపోవడం వల్ల కలిగే వైరాగ్యం, జీవితంతో నిజంగా విసుగు చెందినదువల్ల కలిగినది కాదు. వ్యక్తి జీవితంతో తూగ లేక, లేక దాని కానుకలను జయించలేకపోవడం వల్ల కలిగే వైరాగ్యం. ఎందుకనంటే అతడు వికలుడైన లేక బలహీనుడైన వాడికి ఒక విధమైన ఆశ్రయం లభించే చోటుగా యోగంలోకి వస్తాడు. ప్రపంచ పాఠశాల తరగతిలో ఓటమిపాలైన పిల్లలకు, ఒక ఉపశమన కానుక అన్నట్లు దైవందగ్గర కొస్తాడు ప్రపంచ బహుమతులను, లేక కానుకలను రుచిచూచిన వాడు, కాని అవి తనకు చాలలేదు లేక, చివరకు నిస్సారమైనవి అని ఒక ఉన్నతతర మరింత అందమైన ఆదర్శం కోసం వాటినుండి

వెనుదిరిగిన వాని వైరాగ్యం, జీవన సంగ్రామాల్లో తన పాత్ర పోషించి, కాని దానికంటె మరింత మహనీయమైన దాన్ని తననుండి అభ్యర్థించబడుతున్నదని గ్రహించిన వాని వైరాగ్యం, చాలా చక్కని సహాయకారి, వైరాగ్యానికి ఒక మంచి ద్వారం. జీవితం అంటే యేమిటి అనేది నేర్చుకొని, జీవితానికిపైన, వెనుక యేమున్నదో తెలుసుకోవాలని ఆ వైపు తిరిగేది సాత్త్విక వైరాగ్యం. జీవితాన్ని ప్రపంచాన్ని పూర్తిగా తిరస్కరించి, అనిర్దిష్ట అపరిమేయంలో అదృశ్యమైపోవాలనుకొనేది సన్యాస పరమైన వైరాగ్యం. ఈ యోగంలో దానికి అభ్యంతరం చెబుతాను. ఎందుకనంటే అది నా లక్ష్యానికి పొసగనది. నా లక్ష్యం దైవాన్ని జీవితంలోనికి తీసుకురావడం. కాని యిప్పుడున్న జీవితంతో యెవరైనా సంతృప్తి పడితే, అప్పుడు జీవితంలోనికి దైవాన్ని తీసుకురావాలని కాంక్షించడానికి కారణం కన్పించదు. కనుకయిప్పటి జీవితంతో అసంతృప్తితో వున్నందున, వైరాగ్యం అంటే దానికి పూర్తిగా అంగీకారమే, ఒకానొక అర్థంలో నా యోగానికి అది అనివార్యం సైతం అవుతుంది.

*

సాత్త్వికవైరాగ్యం కూడా వుంది - కాని చాలా మందిది రాజసిక లేక తామసికమైన వైరాగ్యం. తన స్వీయ జీవన పరిస్థితులకు వ్యతిరేకంగా చేసే తిరుగుబాటుతో రాజసిక వైరాగ్యం సాగుతుంది. అసంతృప్తి, నిరాశ, జీవితంలో విజయం సాధించలేని అసమర్థత లేక యెదుర్కొనలేని అసమర్థత, జీవన ఒత్తిడులు, బాధల క్రింద పడినలిగిపోవడం నుండి తామసిక వైరాగ్యం తలెత్తుతుంది. మనుగడలోని డొల్లతనాన్ని, తక్కువ దుఃఖమయమైన యెక్కువ భద్రత, సుఖంగలదేనినో పొందాలనే కోరికనూ లేదా ఇచటి మనుగడ నుండి స్వేచ్ఛ కోసం కాంక్షించాలనే భావాన్నీ యివి తీసుకొస్తాయి. కాని అవి వెంటనే ఒక ప్రకాశమందు ఆకాంక్షను లేక ప్రశాంత పరిశుద్ధ ఆకాంక్షను ఆధ్యాత్మి సిద్ధి కోసం తీసుకురాలేవు.

CWSA 29 : 388-89 — శ్రీఅరవిందులు

భక్తి యోగం

భక్తి నియమం

భక్తి మార్గంలో అత్యున్నత ప్రేమను, ఆనందాన్ని అనుభవించుట లక్ష్యంగా ఉంటుంది. భగవంతుడికి చెందిన భావనలో అతని వ్యక్తిత్వంలో దివ్య ప్రేమికునిగా, విశ్వ ఆనందమయునిగా భావించబడుతుంది. అపుడు ప్రపంచం ఆ భగవంతుని క్రీడగా వ్యక్తమవుతుంది. మానవ జీవితం దానిలో తుది దశగా వివిధ దశల ద్వారా స్వీయ గోప్యత, ఆత్మాభివ్యక్తిని అనుసరిస్తుంది. భక్తియోగంలోని నియమం భావుకత

ప్రవేశించే మానవ జీవితంలోని సాధారణ సంబంధాలు అన్నింటిలో ఉపయోగించుకుంటూ క్షణభంగురమైన ప్రాపంచిక సంబంధాలను వర్తింపజేయకుండా అనంత ప్రేమికుని, అనంత సౌందర్యవంతుని అనంత ఆనందమయుని ఆనందం కోసం ఉపయోగించుకొంటుంది. అర్చనను ధ్యానాన్ని ఆరంభించడానికి దైవసంబంధ తీవ్రతను పెంపొందించుకోవడానికి సన్నద్ధం కావడానికి మాత్రమే ఉపయోగిస్తారు. ఈ యోగం విశాల దృక్పథంలో ఉంటుంది. అందువలననే భగవంతుని పట్ల శత్రుత్వం మరియు వ్యతిరేకతను కూడా తీవ్రమైన, సహనశీలత లేని మరియు ప్రతికూల ప్రేమగా భావిస్తూ జ్ఞానం, ముక్తికి సాధ్యమైన మార్గాలుగా భావిస్తారు. సాధారణంగా ఆచరించినా ఈ మార్గం కూడా ఏకేశ్వరోపాసన కాని మరొక విధమైన అలౌకిక, అతీత స్థితిలోకి ప్రాపంచిక అస్తిత్వం నుండి దూరంగా తీసుకుపోతుంది.

అయితే అక్కడ కూడా ప్రత్యేక ఫలితాలు అనివార్యం, అతిమానసం మరియు వ్యక్తి మధ్య సంబంధానికి దివ్యప్రేమయుత క్రీడకు మాత్రమే పరిమితం కాకుండా ప్రారంభ సంస్కరణను కూడా యోగం కల్పిస్తుంది. అంతే కాకుండా అత్యున్నత ప్రేమను, ఆనందాన్ని పొందేందుకు కలిసిన భక్తుల మధ్య ఏక భావనను మరియు పరస్పర ఆరాధనను కూడా రూపొందింస్తుంది. మానవులలో మాత్రమే కాకుండా అన్ని రూపాలకు సరళంగా వర్తింపచేసే విధంగా జంతువులతో సహా అన్ని ప్రాణులలో దివ్య ప్రేమ లక్ష్య సాధనలో మరింత సాధారణ సంస్కరణను కల్పిస్తుంది.

CWSA : 23 :19

వాస్తవానికి అత్యంత సన్నిహితమైన భక్తి యోగం ఈ నాలుగు సాధారణ దశలుగా మారినప్పటికీ అంతరాత్మ ఇచ్ఛ భగవంతుని వైపు మరలినపుడు మరియు అతని పట్ల భావనాపూర్వక సంఘర్షణ, ప్రేమలోని విరహం మరియు దివ్య ప్రేమ ఫలితం, పొందిన ప్రేమలోని ఆనందం మరియు ఆ అనంత క్రీడ, దివ్యప్రేమికుని శాశ్వత ఆనందాలు అలౌకికమైన ఆనందానికి హృదయస్థానంగా ఉంటాయి. ఈ అంశాలు ఒక్కసారిగా చూసినపుడు చాలా సరళమైనప్పటికీ సిద్ధాంతపరంగా లేదా విశ్లేషణ సమయంలో చాలా గహనంగా ఉంటాయి.

*

ఆరాధన

భావనాపూర్వకంగా, ఈ మార్పును కలుగజేసే ప్రారంభ దశ ఆరాధనయే, సాధారణ మతంలో ఈ ఆరాధన బాహ్యా ఆరాధన రూపాన్ని సంతరించుకుంటుంది. అది మరింత బహిర్గతమైన పూజక్రతువుల ఆరాధనగా అభివృద్ధి చెందుతుంది. ఈ అంశం సాధారణంగా అవసరమే. దీనికి కారణం

చాలా మంది వారి భౌతిక తలాలలోనే జీవిస్తారు కానీ భౌతిక చిహ్నమైన శక్తిని గాకుండా దేనినీ అనుభూతి చెందరు. ఇక్కడ మనము తాంత్రిక సాధన అవలంబించవచ్చు. మంద, జంతువు లేదా భౌతికప్రాణిక, పశుసంబంధంగా ఆచారపూర్వక ఆరాధన ఈ మార్గంలో ప్రారంభ దశగా ఉంటుంది.

*

ఆరాధన గాఢమైన యోగంగా మారడానికి ముందు ప్రేమ పుష్పదళం తన సూర్యుని పట్ల దానికి గల శ్రద్ధ మరియు స్వయం ఉద్ధరణ ద్వారా అందిస్తున్న దైవం పట్ల తీవ్రమైన, పెంపొందే సమర్పణను తీసుకురావాలి, ఈ సమర్పణలో దైవంతో సంసర్గం కోసం లేదా మన అంతరంగ దేవాలయంలోకి దైవ ప్రవేశం కొరకు లేదా హృదయంలోని పీఠంలో అతని సాక్షాత్కారం కోసం తగిన విధంగా యోగ్యత పొందేందుకు స్వయం నిర్మలీకరణ ఒక అంశం. ఈ నిర్మలీకరణ స్వభావపరంగా నైతికంగా ఉండాలి. అంతే కాని నిజమైన మరియు అనిందాపూర్వక చర్యలు లేదా మనం యోగ దశలోకి చేరుకున్నప్పటికీ సాంప్రదాయక మతంలో పేర్కొన్న విధంగా భగవంతుని నియమావళి పట్ల విధేయత కొరకు నీతివాదుల అధ్యయనంగా ఉండరాదు. అతనిలోని దైవం లేదా మనలోని దైవమనే ఆలోచనతో గల అన్ని విభేదాలను, (కథార్సిస్), పారద్రోలేదిగా ఉండాలి.

మొదటి సందర్భంలో భావన అలవాటుగా బహిర్గతంగా దైవాన్ని అనుకరిస్తున్న చర్యగా మారుతుంది. రెండవ సందర్భంలో మన స్వభావంలో అతనిపై ప్రీతి పెరుగుతుంది. ఉత్సవ పూజకు ఈ అంతర్గత ఆరాధన, దైవం పట్ల ప్రీతి పెరుగుట వలన బాహ్యమైన నైతిక జీవనం ఆరంభమవుతుంది. అది దైవం పట్ల (సాదృశ్య ముక్తి) ప్రీతి ద్వారా అల్పస్థాయి స్వభావం నుండి స్వేచ్ఛను పొంది దైవిక స్వభావంలోకి మార్పుగా పరిణమిస్తుంది.

*

సమర్పణ

దైవానికి మన సర్వస్వం సమర్పించుట ద్వారా సమర్పణ పరిపూర్ణ మవుతుంది. మన అన్ని ఆలోచనలను, మన పనులను కూడా సమర్పించాలి. కర్మయోగం మరియు జ్ఞానయోగంలోని ఆవశ్యక అంశాలలోకి యోగం తనదైన పద్ధతిలో, ఒక విలక్షణ భావనతో తీసుకువెళుతుంది. భగవంతునికి జీవితాన్ని, కర్మలను త్యాగం చేయటమే. అయితే ప్రేమ పరిత్యాజ్యం భగవంతుని ఇచ్ఛపట్ల ఇచ్ఛను పెంపొందించుకునే విధంగా ఉంటుంది. భక్తుడు అతని జీవితాన్ని అతనితో పాటు అతనికి చెందినదంతటినీ, అతను చేసినదంతటినీ భగవంతునికి సమర్పించు కుంటాడు.

ఈ శరణాగతి సన్యాస మార్గంగా మారవచ్చు. సాధారణ మానవ జీవితాన్ని విడిచిపెట్టి, అతని సమయాన్ని ప్రార్ధన, స్తుతి, ఆరాధన లేదా పారవశ్య ధ్యానానికి అంకితం చేసి, అతని వ్యక్తిగత సంపదలను త్యజించి సన్యాసి లేదా భిక్షువుగా మారినపుడు అతని ఏకైక ఆస్తి దైవం మాత్రమే. అతను దైవంతో కలయికకు, ఇతర భక్తులతో కలయికకు సహాయం చేసే లేదా కలయికకు సంబంధించినవి మినహా జీవితంలోని అన్ని కార్యకలాపాలను విడిచి పెడతాడు లేదా దైవ సహజమైన ప్రేమ, దయ, మంచిని, విడిచిపెడుతున్న మానవులకు సన్యాసి జీవిత సురక్షిత స్థావరం నుండి సేవలనందిస్తాడు. అయితే విస్తృతమైన స్వయం సమర్పణ, ఏదైనా పూర్ణ యోగానికి తగినది, జీవితమంతటినీ అంగీకరించుట, ప్రపంచాన్ని పూర్తిగా దివ్య నాటకంగా భావించుట, సర్వస్వాన్ని అతనికి అప్పగించుట, అతను అన్నీ అయిఉన్నా అతనికి చెందిన వ్యక్తిగా మాత్రమే ఉంటాడు. మన కోసం కాకుండా అతనికి సమర్పణగా అన్ని పనులను చేస్తాడు. దీని ద్వారా అంతర్గత, బహిర్గత జీవితం రెండింటిలో పూర్తి క్రియాశీల సమర్పణ అచంచల సమర్పణగా మారుతుంది.

దైవానికి అలోచనలు సమర్పించుట కూడా ఉన్నది. ప్రారంభంలో ఆరాధన లక్ష్యంగా మనస్సును స్థిరీకరించే ప్రయత్నమే ఇది. సాధారణంగా అవిశ్రాంతమైన మానవ మనస్సు ఇతర ఉద్దేశ్యాలతో నిండి ఉంటుంది. అది ఊర్ధ్వముఖంగా ఉన్నప్పటికీ క్రమంగా ప్రపంచం పట్ల ఆకర్షితమవుతాయి. అందువలన అంతిమంగా అది అలవాటు పూర్వకంగా అతనినే చింతిస్తుంది. మిగతాదంతా అప్రాధాన్యతగా ఉంటుంది. అతనికి సంబంధించిన వాటిలోనే చింతన కొనసాగుతుంది. తరచుగా ఒక భౌతికమైన చిత్రం లేదా మరింత సన్నిహితంగా ప్రత్యేకించి ఒక మంత్రం లేదా భగవంతుని నామం సహాయంతో ఇది జరుగుతుంది. తద్వారా భగవంతుడిని పొందడానికి ఉపయోగపడుతుంది. మానసిక భక్తి ద్వారా భగవంతుని పొందేందుకు మూడు దశలు ఉన్నట్లు కొంతమంది భావిస్తారు. భగవంతుని నామం, గుణాలు మరియు వారికి సంబంధించిన అంతటినీ క్రమంగా శ్రవణం చేస్తూ ఉండటం మొదటిది. రెండవది వారి గురించి లేదా దైవం గురించి లేదా వ్యక్తిత్వం గురించి నిరంతరం చింతన చేయడం. లక్ష్యంపై మనసును నిలిపి స్థిరీకరించడం మూడవది. ఇది సంపూర్ణ జ్ఞానం ద్వారా వస్తుంది. వీటి ద్వారా సాహచర్య భావన లేదా ఏకాగ్రతగా లేదా చాలా తీవ్రంగా సమాధి, ఏర్పడుతుంది. పారవశ్య సమాధిలో బాహ్య వస్తువుల నుండి ఏకాగ్రత కోల్పోతాము. కానీ ఇదంతా వాస్తవానికి ఆకస్మికమే. ఆవశ్యకమైన అంశమేమిటంటే ఆరాధనా లక్ష్యంపట్ల మనసులో చింతన,తీవ్రమైన భక్తి ఉండాలి.

*

పూర్ణ యోగ భక్తి మార్గం

పూర్ణయోగ భక్తి మార్గంలో దేవత అనే ఈ భావన విశ్వాత్మకం చేయ బడుతుంది. అతనిని బహుళ రూపాలలో ఆలింగనం చేసుకోగల సంబంధంతో సన్నిహితంగా మెలగడం ఉంటుంది. అతను అంతటా ఎల్లవేళలా ఉన్నట్లు మరియు అతనికి సంపూర్ణంగా అర్పించుకొనుట, సమర్పించుకోవటం, శరణాగతి చెందుట చేయాలి. తద్వారా అతను మన చెంతనే, మనలోనే, మనము అతనితో, అతనిలో వసిస్తాము. మననం, దర్శనం, అన్నింటిలో అతనిని స్థిరంగా చింతించుట, ఎల్లవేళలా అన్నింటిలో అతనిని దర్శించడం ఈ విధమైన భక్తికి ఆవశ్యకం. మనం భౌతిక స్వభావంగల అంశాలను చూచినపుడు మనము వాటిలో మన ప్రేమ యొక్క దైవ లక్ష్యాన్ని చూడాలి, మనము వాటిలో వారిని దర్శించాలి. వాటితో మన సంబంధాన్ని అతని రూపాలతో మనము సంబంధాలు ఏర్పరచుకుంటున్నట్లుగా చూసుకోవాలి. భౌతిక ప్రపంచ పరిధులను దాటుతున్నపుడు ఇతర తలాలలోని జీవుల గురించి తెలుసుకుంటాము లేదా సంబంధం కల్గివుంటాము. అయినప్పటికి మన మనస్సులకు అదే చింతన, దృష్టి వాస్తవమని తెలపాలి. మన మనస్సులు భౌతికంగా కనిపించే అకారాలనే గ్రహించే అలవాటుతో ఉంటాయి. మనలో రహస్యంగా ఉన్న దివ్యత్వాన్ని మనము ఉపేక్షిస్తాము. ఈ గాఢమైన, పుష్కలమైన గ్రహణశీలత ఈ ఉన్నత సంబంధా న్నంతటినీ ఆహ్వానించే ప్రేమ, ఆనందాన్ని నిరంతర అలవాటు ద్వారా సాధించాలి. ఈ భగవంతుని అన్ని రూపాలలో మనం హృదయపూర్వకంగా సంపూర్ణంగా ఆరాధించే ఏకైక భగవంతుని దర్శించాలి. మన ఆధ్యాత్మిక ఆలంబన పెరుగు తున్నకొద్దీ అంతటా అతడే ఉన్నాడనే స్థాయికి మనం చేరుకుంటాం. ఈ స్ఫురణ వలన ఆనందం ప్రపంచంపట్ల మనం చూసే మన సాధారణ నిరంతర విధానంగా మారుతుంది. అది బహిర్గతంగా లేదా విశ్వజనీనత లక్ష్యంగా అతనితో మన కలయికను తీసుకువస్తుంది.

*

ప్రియతముని చిత్రం

అంతర్గతంగా ప్రియతముని చిత్రాన్ని అంతర్నేత్రం దర్శించగలగాలి. మనలోని అతని నివాసంలో అతని ఉనికి మాధుర్యాన్ని మన హృదయాలకు తెలియజేస్తూ మన వ్యక్తిత్వ శిఖరాల నుండి స్నేహితునిగా, గురువుగా, ప్రేమికునిగా మనస్సు, జీవిత కార్యకలాపాలన్నింటినీ శాసిస్తూ, విశ్వంలో అతనితో పాటు మనలను ఏకీకృతం చేస్తూ వసించాలి. స్థిరమైన అంతర్గత కలయికనే ఆనందం సన్నిహితంగా, శాశ్వతంగా నిరంతరం కొనసాగాలి. మన సాధారణ కార్య నిమగ్నతల నుండి దూరంగా

అంతర్గతమైనపుడు లేదా మన మానవ కార్యకలాపాలను దూరంగా పెట్టినపుడు మాత్రమే ఈ కలయిక అసాధారణ సాన్నిహిత్యం, ఆరాధనకు పరిమితం కాకూడదు. మన అన్ని ఆలోచనలు, ప్రేరేపణలు, భావనలు, కార్యాచరణలు అతని అంగీకారం లేదా నిరాకరణ కోసం అతనికి నివేదించాలి లేదా ఈ దశకు మనము చేరనట్లయితే మన కోరికలను త్యాగం చేస్తూ అతనికి అర్పించాలి. అందువలన అతను మనలోకి మరింత మరింతగా అవతరిస్తాడు. అంతర కోశాలలో నివసిస్తాడు. అతని ఇచ్ఛ, శక్తి అతని జ్యోతి, జ్ఞానం, ప్రేమ, సంతోషాలతో వాటిల్లోకి వ్యాపిస్తాడు. అంతిమంగా మన అన్ని ఆలోచనలు, భావనలు, ప్రేరణలు, చర్యలు అతనినుండే పయనించి బీజంగా, రూపంగా వాటికవే మారతాయి. మన పూర్ణ అంతరంగంలో మనము ఆరాధించే దైవం, మన స్వీయ జీవితాల మధ్య ఎటువంటి తేడాలు లేనంతవరకు అతినిలో భాగంగా మనము చైతన్యాన్ని పెంపొందించుకోవాలి. ఆ విధంగానే జరుగుతున్న అన్నింటిలో దివ్య ప్రేమికుడు మనతో జరుపుత్ను వ్యవహారాలను దర్శించడానికి మనము రావాలి. వేదన, దుఃఖములో కూడా అటువంటి ఆనందాన్ని పొందగలగాలి. భౌతికమైన ఇబ్బందులు అతని బహుమతులుగా మారి ఆనందంగా రూపొంది తుదకు ఆనందంలో కరిగిపోతాయి. దివ్యత్వమైన స్పర్శ భావనతో మరణం, అతని హస్తస్పర్శ అద్భుతమైన రసవాది పరివర్తనగా ఉంటుంది.

దుఃఖం, విచారంతో నిండి ఉన్నందున కొంతమంది జీవితాన్ని నిరాకరిస్తారు. అయితే భగవంతుని ప్రేమికునికి దుఃఖం, విచారం అతనితో కలయికకు సాధనాలుగా, అతని శక్తికి చిహ్నాలుగా మారుతాయి. అతని ప్రకృతితో మన కలయిక పూర్తయిన వెంటనే విశ్వాత్మక ఆనందపు ఈ ముసుగులు గుప్తమై తుదిగా అంతమవుతాయి. వారు ఆనందంలోకి మారుతారు.

CWSA 23 : 601-02 శ్రీ అరవిందులు

కర్మయోగం

పనిచేసే మార్గ లక్ష్యమేమిటంటే సమస్త మానవ కార్యకలాపాలన్నింటిని ఆ మహోన్నతమైన సంకల్పానికి అంకితం చేయడమే. ఆసక్తి కల లక్ష్యం కోసం ప్రాపంచిక ఫలితం కోసం చేసే అన్ని పనుల్లోను అహంభావ లక్ష్యాలన్నింటిని త్యజించడంతో ఇది మొదలవుతుంది. ఈ త్యాగం ద్వారా మనస్సుని సంకల్పాన్ని పవిత్రకరించగా మనము ఆ మహా ప్రాపంచిక మన అన్ని చర్యలకు చర్యదారుడిగా ఆ గొప్ప సార్వత్రికశక్తిని అంగీకరిస్తూ, మన చర్యలన్నిటికి ఆయనే నిజకర్తగా, ఆ శక్తిని మన పాలకుడిగా, మార్గదర్శకుడిగా అంగీకరిస్తూ, వ్యక్తి అనేవాడొక కేవలం

ముసుగని, ఒకసాకని ఒక పరికరమని, లేదా మరింత సానుకూలంగా చెప్పాలి అంటే మనచేతనల యొక్క కేంద్రమాయనే అని వాటితో ఆయనకి అసాధారణ సంబంధముందనీ అంగీకరిస్తాం. అపుడా సార్వత్రిక శక్తికి మన పనుల్ని, వాటి ఫలతాలన్నింటిని పూర్తిగా వదిలివేయాలి. దీని లక్ష్యం ఏమిటి అంటే ఆత్మని బంధనాల నుండి బాహ్యాస్థితుల నుంచి విడుదల చేయడం, ఆసాధారణ కార్యకలపాల ప్రతిచర్యలని ఉపసంహరింపజేసుకోవడం. అన్ని మార్గాల్లోలాగానే అన్ని స్వరూపాలనుంచి, బంధనాల నుంచి, అసాధారణ ఉనికిలోని ప్రతిస్పందనల నుంచి ఆత్మని విడుదల చేస్తూ ఆమహోన్నత శక్తిలోనికి పయనించడానికి కర్మయోగాన్ని ఉపయోగించారు. కానీ ఇక్కడ కూడా ప్రత్యేక ఫలితం అనివార్యం కాదు. అన్ని మార్గాల్లోలాగానే, అన్ని పనులలోను, అన్ని సంఘటనలలోనూ, అన్ని జీవచర్యలలోను, ఆయనయే వున్నాడన్న అహంకార రహిత స్పృహతో కార్యకలాపాల నిర్వహణే విశ్వ చర్యలలో ఆత్మలీనమయి పోవడమే ఈ మార్గం యొక్క చివరి అంకపు లక్ష్యమయి వుండవచ్చు. ఆ విధంగా దీనిని అనుసరిస్తే అది మానవ నడవడిక సంకల్పాన్నంతా దైవస్థాయికి ఉన్నతీకరించి, దాని ఆధ్యాత్మికీకరణ, మనిషిలో సేచ్ఛ, శక్తి, పరిపూర్ణతల వైపుకు జరిగే జగత్కృషిని సమర్ధిస్తుంది.

CWSA 23 : 39-40

ధరిత్రిపై భగవంతుడు వర్షించడానికో మార్గం

సర్వజ్ఞుడు, సర్వశక్తి సంపన్నుడయిన వానితో యోగి మనిషిలోపల, బయట కూడా తనకు తానుగా ప్రత్యక్ష సంబంధం పెట్టుకొంటాడు. అతడు అనంతునితో సమశ్రుతిలో వుంటాడు. స్థిరమైన ఔదార్యత లేక క్రియాశీల ఉపకారం ద్వారా ప్రపంచంపై భగవంతుని శక్తి వర్షించడానికి ఒక ప్రవాహ మార్గంగా తయారవుతాడు. ఎపుడయితే మానవుడు తన స్వప్రయోజనాల బురదలోంచి పరులకోసం, వారి సుఖదుఃఖాల్ని పంచుకోవడంలోని ఆనందం కోసం పైకిలేస్తాడో ఎపుడయితే మానవుడు ఫలితం కోసం ఆందోళన పడకుండా, జయాపజయాలపై సమశీలత గలిగి ప్రేమతో, ఉత్సాహంతో సంపూర్ణంగా పని చేస్తాడో. తన పనులన్నింటిని, తన ఆలోచనలన్నింటిని, భగవంతుడికి వదిలేస్తూ తన మాట, తన చేత భగవంతుడికి ఒక సేవగా ఆయన పాదాల ముందు సమర్పిస్తాడో : ఎపుడయితే అతడు భయాన్ని, ద్వేషాన్ని, అయిష్టతని, ప్రకృతి శక్తులయిన తొందరపాటు తనం లేకపోవడాన్ని, అశాంతిని పొందక పోవడాన్ని, అనివార్యమైన ఖచ్చితత్వాలనుంచి విముక్తుణ్ణి చేసుకొంటాడో: ఎపుడయితే అతను తన ఆలోచనని, శరీరాన్ని, మనస్సుని లేదా

వీటన్నిటి మొత్తాలు తాను కాదని, తన నిజస్వరూపాన్ని తెలుసుకొనేంత ఎత్తుకు ఎదుగుతాడో : ఎపుడయితే తన అమరత్వాన్ని గుర్తించి అసత్యమైన మరణాన్ని గురించి ఎరుకతో వుంటాడో : ఎపుడయితే జ్ఞానం యొక్క ఆ గమనాన్ని అనుభవించి తనను తాను అర్పించుకొంటాడో మరెపుడయితే దివ్యశక్తి అతని మనస్సుని స్వీకరిస్తుందో, అతని మాట, యింద్రియాలు అన్ని శరీర భాగాలు సంపూర్ణ సమర్పణ అవుతాయో ఆ విధంగా ఎపుడయితే తనవనుకొన్నవి అన్నీ వదిలేస్తాడో, ఆ సర్వశక్తిమంతుడికి సమర్పణ చేస్తాడో అపుడు మానవాళికి సహాయకుడు. ప్రేమమూర్తి అయిన శాశ్వత మానవుడిలో దైవం నివసిస్తాడు. బాధలేని, అశాంతిలేని తప్పుడు భ్రాంతిలేని ఉత్సాహంతో మనిషి వుంటాడు. - అదే యోగం.

CWSA 13 : 11

గుర్తుంచుకోండి మరియు సమర్పణ చేయండి

మనం, ప్రతిసారి చేసే తప్పేమిటి అంటే ఆధ్యాత్మికత అంటే దైనందిన జీవితాన్నించి వైదొలగి పోవడమే నన్న అపోహలో వుండటమే. “సర్వమూ త్యజించు” అని ఈశోపనిషత్తు చెబుతుంది. నువ్వు అన్నింటి నుంచి ఆనందాన్ని పొందు, ఇతరుల సంపదను ఆశించకు అది ఈ ప్రపంచంలో నీ కర్తవ్యాన్ని నీవు నిర్వహిస్తూ నూరేళ్ళు జీవించు, నీ సర్వకర్మల నుంచి నీవు తప్పించుకొనేందుకు మరో మార్గమేది లేదు యిది తప్ప” మతపరమైన ఉన్నత స్థితులు మానవ పోరాటాలకు అతీతంగా వుంటాయని భావించడం తప్పు. పోరాటం చేయమని అర్జునుణ్ణి పదే పదే శ్రీకృష్ణ భగవానులే నిర్దేశించింది ఇందుకే ; “యుద్ధం చేయి, నీ శత్రువులని పారద్రోలు”! నన్ను గుర్తుంచుకో యద్ధం చేయి” ! నీవు చేసే పనులన్నింటిని నాకే సమర్పించు, పూర్తి ఆధ్యాత్మికతలో, నిరాసక్తుడిగా వుండు, స్వప్రయోజనాలని ఆశించకు, యుద్ధం చేయి ! నీ ఆత్మను నా ఆత్మలో ఐక్యంచేయి” మతాన్ని అనుసరించేవాడు ప్రాపంచిక నడవడికను వదిలివేయడం లేదని, పూర్తి సాత్వికుడిగా మారలేదని, ఋషిగా, ప్రేమ స్వరూపుడిగా లేడని, ప్రాపంచిక విషయాలపై అనురక్తి లేనివాడయి వుండాలని ఆశించడం, అనుకోవడం చాల తప్పు; ఏది అవధులు దాటకూడదు. భగవద్గీత భోధించినదానికి వ్యతిరేక దిశలో ఎవడయితే కర్మలు నేను చేస్తున్నాను అన్న అహంతో చేయడో ఎవడయితే నేను చేసిన పనులు నావి కావని తలుస్తాడో అతడు ఈ ప్రపంచాన్నంతా సంహరించినా అతడా చర్యలకు బద్ధుడు కాడు” కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడి రథం నడిపిన ఆ శ్రీకృష్ణ పరమాత్మ, ఆ కురు క్షేత్ర యుద్ధ ఉత్పాదపు సాక్షిగా కర్మయోగాన్ని నిర్వచించాడు; ఈ శరీరమే రథమని ఇంద్రియాలు పరిగెత్తే గుర్రాలని, ఆ రక్తపాతంలో నుంచీ ప్రపంచంలో అన్ని కర్మలను

చేస్తూ మానవుని ఆత్మను భగవంతునిలోనికి ఎలా చేర్చాలో దారి చూపాడు.

CWSA 13 : 12

గీతలో పొందుపరచబడ్డ కర్మయోగ పంక్తులు

మరందులో పొందుపరచబడ్డ పంక్తులు ఏమిటి? గీత ప్రధాన సూత్రము, గీత ఆధ్యాత్మిక మార్గముల్ని రెండింటిని గొప్ప మరియు ఉన్నత స్థితులుగా లేదా సమానత్వ, ఏకత్వ స్థితులుగా గుర్తించవచ్చు. ఆ ప్రవాహ మార్గమెపుడూ ఎలా వుంటుంది అంటే మన జీవితంలో ఏ నిబంధనలు లేని ఒప్పందల లాగ మన అంత:కరణలో మన ఆత్మలా అంత:త్యాగమెపుడూ సర్వస్యశరణాగతికి, సమానత్వానికి దారి తీసి, విడగొట్టే అహం నుంచి మనల్ని ఏకత్వంలోనికి నడుపుతుంది. కాని ఈ ఏకత్వం ఒక చలించని ప్రశాంతత లేదా నిష్క్రియాత్మక వైఖరి కాకుండా తప్పకుండా శక్తిశీలమైన ఏకత్వంగా వుండాలి. మనం పూర్తిగా ఆ భగవంతునికి లొంగిపోయినపుడు, ఏదయితే అహంతో కుదించబడి, విచ్ఛిన్నం కాని ఏ ఉన్నతశక్తికి మనల్ని మనం సమర్పించుకొంటామో. అపుడు గీత మనకి వాగ్దానం చేస్తుంది. మనమెన్ని పనుల మధ్యలో నిమగ్నమై వున్నా ప్రకృతి వ్యతిరేక శక్తుల నుంచి స్వేచ్ఛ యిస్తాను అని. ఇది దేన్ని ప్రతిపాదిస్తుంది అంటే నిష్క్రియాత్మకతలో నుంచి వచ్చే క్రియాశీలకత్వాన్నే; స్థిర ప్రశాంతతపై ఆధారపడి మార్పులేని అతి పెద్ద చర్య దీని రహస్యం - అంత:కరణలోని నిశ్శబ్దత నుంచి వచ్చిన ఒక స్వేచ్ఛావ్యక్తీకరణ.

CWSA 23 : 95

నిష్కామకర్మ

కార్యరంగంలో కోరిక విభిన్న రూపాలని సంతరించుకొంటుంది, కానీ అందులో చాలా శక్తివంతమైనది ఏదంటే నేను చేస్తున్న పనులకి ఫలితం కావాలను కోవడం, దానికోసమే పరితపించడం. మనం కోరుకోని ఫలితం అంతర్గత ఆనందం యొక్క బహుమతి కావచ్చు; ఇది కొంతమంది ఇష్టపడే ఆలోచన లేదా కొంతమంది ప్రతిష్టాత్మకమైన అహంభావోద్వేగాల సంతృప్తిని సాధించగలదు లేకపోతే మన అత్యున్నత ఆశలు మరియు ఆశయాల విజయానికి గర్వపడటం లేదా ఒక బాహ్య బహుమతి కూడా కావచ్చు. పూర్తిగా పదార్ధ సంపద, స్థానం, గౌరవం, అదృష్టం లేదా ఇతర ముఖ్యమైన శారీరక కోరిక కావచ్చు. కానీ ఇవన్నీ కూడా మన అహంభావనను పట్టుకొనివున్న ఎరలు. ప్రతిసారి ఈ సంతృప్తి మనల్ని పాండిత్య

భావనతో మోసగిస్తుంది మరియు పని చేసే వారిని నడిపిస్తుంది. స్వేచ్ఛ యొక్క ఆలోచన, నిజంగా మనల స్థూలంగా లేదా సూక్ష్మంగా, కొంతమంది గొప్ప లేదా అజ్ఞానంలో, గుడ్డి కోరిక యొక్క వ్యక్తి చేత కప్పబడి మార్గనిర్దేశనం చేయబడుతున్నాము. అందువల్ల గీత మనకు బోధించేదేమంటే మనం మన పనిని ఫ్రతిఫలాన్ని ఆశించకుండా చేసుకొంటూ పోవడమే. దీనినే నిష్కామకర్మ అనంటారు.

CWSA 23 : 42-44


సమానత్వం - కోరికను త్యజించడం

హృదయం యొక్క సంపూర్ణ సమానత్వంలో అన్ని ఫలితాలకు, అన్ని ప్రతి చర్యలకు, అన్ని సంఘటనలకు ఇది పరీక్ష పెడుతుంది. అది అదృష్టం కాని దురదృష్టంకాని, బాధాకరమైన సంఘటన కాని, సంతోషకరమైన సంఘటన కాని, గౌరవం కాని అగౌరవం కాని, విజయం కాని ఓటమికాని మనల్ని చలింప చేయకుండా అన్ని భావోద్వేగాల నుంచి, నాడీ ప్రతి చర్యల నుంచి మానసిక దృష్టి నుంచి, కొద్దిపాటి అయిన కలవరం, ప్రకంపనల నుంచి కానీ మనల్ని విముక్తులని చేసే 'శక్తి' ని గీత సూచిస్తుంది. అతి చిన్న ప్రతిచర్య, క్రమశిక్షణ అసంపూర్ణమని మనలో కొంతభాగం అజ్ఞానం, బానిసత్వాన్ని దాని చట్టంగా అంగీకరిస్తుందని, పాత స్వభావానికి అంటుకొనివుంటుందని రుజువు.

అన్ని చర్యలు, మరింత ఎక్కువ ఎక్కువగా భగవంతుని వైపుగా చేయాలి అపుడు చివరకు దైవ మనస్సాక్షిని కలిగి వుంటాడు; మన చర్యలని దైవం కోసం త్యాగం చేయాలి. చివరికి మన అస్తిత్వం, మన మనస్సు, సంకల్పం, హృదయం, భావం, జీవితం, శరీరం సర్వం సమర్పణ చేస్తూ ప్రతి ఒక్కరు దేవుడి ప్రేమను, దేవుడి సేవను ఏకైక ఉద్దేశ్యంగా చేసుకోవాలి. నిజానికి దాని గొప్ప భావన ~~ఈ~~ ఉద్దేశ్య రూపాంతరీకరణ, కర్మల అసలు శీలం. కర్మ భక్తి జ్ఞాన యోగాల అనుపమాన సమన్వయానికి ఇది పునాది. సచేతనంగా అనుభూతి చెందే శాశ్వతుని సంకల్పమే ఏకైక చోదకుడనీ దానిని ఆరంభించే ఏకైక ఆద్యుడనీ మన కోరిక కాదనీ చివరకు తెలుస్తుంది.

కర్మయోగంలో భగవంతుని చేరడానికి మూడు ప్రధాన పద్ధతులు వున్నాయి అవి 1) సమానత్వం 2) మనం చేసే అన్ని పనుల నుంచి ఫ్రతిఫలం రావాలి అన్న కోరికలన్నింటిని త్యజించడం 3) మనం చేసే ప్రతి పనిని ఆ సర్వోన్నతుడికి, మనలోనూ, అందరిలోనూ వున్న ఆతనికీ సమర్పణ చేయడం.

CWSA 23 : 102-105 శ్రీ అరవిందులు



తంత్రయోగం

దక్షిణ - హస్త, వామ హస్త మార్గాలు

భారతదేశంలో మొదట దాని స్వభావంలో ఏది సమన్వయాత్మకమైనదో, ఏది ప్రకృతి యొక్క గొప్ప కేంద్రాన్నుండి ఆరంభమవుతుందో, ప్రకృతి ఓ గొప్ప గతిశీల బలమే ఆ పేరెన్నికగన్న యోగ విధానం యింకా ఉనికితో ఉండడం గమనిస్తాము; కాని యిదొక ప్రత్యేకమయిన యోగం, ఇతర సంప్రదాయాల సమన్వయంగాదు. ఈ విధానం తంత్రమార్గం. దాని పరిణామాల కొన్నింటి కారణంగా తాంత్రికులుగాని వీరి వలన అప్రదిష్టపాలైంది. ఏది పుణ్య పాపాల ద్వందానికతీతంగా యెదిగినా సంతృప్తి పడక, వీటిని అప్రయత్న ధర్మయుక్త క్రియతో తొలగించడానికి బదులు కొన్నిసార్లు స్వీయంగా కూరుకుపోయే విధంగా,

హద్దులు లేని సాంఘిక అవినీతి విధానమవడంగా కన్పించిన దాని వామహస్త మార్గ పరిణామాలు ప్రధాన కారణం కాగా అప్రతిష్ట పాలయింది. అయినప్పటికీ దాని మూలంలో ఏది కనీసం పాక్షికంగా సత్యమో ఆ భావాలపైన స్థాపించిన తంత్రం గొప్పశక్తివంతమయిన విధానం. కుడిచేతి, ఎడమచేతి మార్గాలు, దక్షిణ మార్గం వామమార్గం అని రెండుగా జేసిన దాని విభజన గూడా ఓ ప్రత్యేక ప్రగాఢ ప్రత్యక్ష గ్రహింపు నుండి ఆరంభమయింది. దక్షిణ, వామ పదాల పురాతన సంకేతాత్మక భావంతో యిది జ్ఞాన మార్గం, ఆనంద మార్గాల మధ్య గల వ్యత్యాసం, తన స్వీయ ఊర్జాలు, మూలకాలు, అంతర్నిహిత శక్తులను అధికారం, ఆచరణలో సరియైన విచక్షణతో తనను తాను మనిషిలో ప్రకృతి ముక్తం చేసుకోవడం ఒకటైతే, మనిషిలోప్రకృతి తనవయిన శక్తులు, మూలకాలు అంతర్నిహితశక్తులను, అధికారం, ఆచరణలో సంతోషంగా అనుమతి ంచడం ద్వారా మనిషిలో తనను తాను విముక్తం గావించుకుంటూ ఉండడం రెండవది కాని రెండు మార్గాలలోనూ చివరికి ప్రధాన సూత్రాల అస్పష్టత సంకేతాలు వికారం జేయబడి, భంగపడడమయింది.

శక్త్యారాధన

అయినప్పటికీ ఇక్కడ గూడా వాస్తవ విధానాలు, సాధనలు ప్రక్కకు వదిలేసి కేంద్ర సూత్రం కావాలనుకుంటే మొదట వేద, యోగ విధానాల నుండి తంత్రం తనను విస్పష్టంగా వేరు జేసుకోవడం చూస్తాము. ఓ భావంలో మనమిప్పటి వరకు పరీక్షించిన అధ్యయనాలన్నీ వాటి సూత్రంలో వేదాంతికములు; వాటి బలం జ్ఞానంలో ఉన్నది, (వాటి పద్ధతి జ్ఞానం) అదెప్పుడూ బుద్ధితో తెలుసుకోవడంగానప్పటికీ, కాని బదులుగా ప్రేమలో, విశ్వాసంలో వ్యక్తం జేయబడిన హృదయ జ్ఞానం లేక క్రియ ద్వారా పనిజేస్తున్న సంకల్పంలోని జ్ఞానంగావచ్చు. వీటన్నింటిలో యోగ ప్రభువు పురుషుడు, తెలుసుకుంటూ పరిశీలించుతూ, ఆకర్షించుతూ, పాలించుతూ వుండే సచేతన అంతరాత్మ కాని తంత్రంలో యిది ప్రకృతి, ప్రకృతి - ఆత్మ, దివ్యశక్తి, విశ్వంలోని పాలనాధికారి శక్తిలోని సంకల్పం. ఈ శక్తిలోని సంకల్పం యొక్క సన్నిహిత రహస్యాలు, దాని పద్ధతి, దాని తంత్రం నేర్చుకుంటూ, ఆచరించుతూ తంత్ర యోగి అతడి శిక్షణ గమ్యాల ననుసరించి - గురుత్వం, పరిపూర్ణత్వం, మోక్షం, మోక్షానందం పొందుతాడు. వ్యక్త ప్రకృతి నుండి వెనుకకు విరమించుకోవాడానికి బదులు ఎదుర్కొని, పట్టుకుని, జయించుతాడు, కాని చివరికి ప్రకృతి యొక్క సాధారణ పోకడలాగా తంత్రయోగం దాని యంత్రాంగంలో దాని సూత్రాన్ని అధికంగా పోగొట్టుకున్నది, సూత్రాలకు సంబంధించిన, గుహ్య నిర్మాణ విధానంగా తయారైంది. దానిని యధార్థంగా వినియోగిస్తే యిప్పటికీ

శక్తివంతమయినదే కాని వాటి మౌలిక ఉద్దేశ స్పష్టత నుండి పడిపోయింది.

మనకున్న ఈ కేంద్రీయ తాంత్రిక భావనలో సత్యం యొక్క ఒక పార్శ్వం శక్తిఆరాధన, అన్నింటినీ సంపాదించడానికి ఏకైక ఫలప్రదమయిన బలం శక్తి. దీని మరొక చివర శక్తిని మాయ యొక్క శక్తిగా, సక్రియాశక్తి వలన సృజింపబడిన మోసలు నుండి విడుదల జేసే మాధ్యమాలుగా, మౌన క్రియా శూన్య పురుషుని కోసం చేసే అన్వేషణగా వేదాంతిక భావనలో ఉన్నది. కాని సమగ్ర భావనలో ప్రభువు, చైతన్య పూరిత ఆత్మ, ఆయన కార్యనిర్వాహక శక్తి ప్రకృతి ఆత్మ, "సత్" స్వభావం పురుషుడు పరిశుద్ధ, అనంత, సచేతన స్వయంభువ అస్తిత్వం. శక్తి లేక ప్రకృతి చిత్ స్వభావం గలది, - ఇది పురుషుని స్వీయ యెరుక గల అస్తిత్వం, పవిత్రము, అనంతము అయినశక్తి. విరామము, కర్మల మధ్య ఆ రెండింటి బాంధవ్యమున్నది. సచేతన స్వయం భువ నిండు ఆనందంలో మహాశక్తి లీనమైనపుడు విరామం: పురుషుడు తనను తానుగా తన మహాశక్తి యొక్క కర్మలో ప్రవహిస్తున్నపుడు కర్మ, సృష్టి, భోగం లేక సంభూతి ఆనందం ఉంటాయి. కాని ఆనందమే సృష్టికర్త, సృష్టి అవుతున్నదంతా తానే అయినప్పుడు దాని పద్ధతి తపస్సు లేక ఉనికిలో నున్న తనదయిన అనంత సామర్థ్యం మీద పురుషుని చైతన్య బలం ఉనికి పట్టయితే దాని నుండి భావనల సత్యాలు లేక నిజమయిన భావాలు, విజ్ఞానం తయారు జేస్తుంటే, అవి సర్వజ్ఞాని, సర్వశక్తివంతమయిన స్వీయ ఉనికి నుండి ఆరంభమవుతూ, వాటి సాఫల్యత పట్ల రూఢి గల్గి మనసు, ప్రాణం, పదార్థం అనువాటిలో వాటి వయిన స్వభావాన్ని యిముడ్చుకుని, వాటి వయిన, నియమాను సారం తగినట్లవుతుంటాయి, తపస్సు కాలక్రమంలో సర్వశక్తివంతం అవడం దివ్యభావ దోషరహితంగా సఫలంగావడం యోగాలన్నింటికి అసలయిన పునాది, వీటిని మనిషిలో దివ్యేచ్ఛగా పరమ శ్రద్ధగా పరిగణిస్తాము, చివరికి ఓ సంకల్పం తనంత తాను ప్రభావ వంతమౌతుంది. ఎందుకంటే అది అభివ్యక్తిలో సాక్షాత్కరింప జేసుకొని జ్ఞానం యొక్క ద్రవ్యం, ఓ సత్యం లేక నిజం అయిన భావం, అది అధోచేతన యొక్క అసంకల్పిత ప్రతి క్రియయిన ఓ విశ్వాసం, భావం యొక్క ఈ స్వీయ నిశ్చితత్వం, యోయాఃశ్రద్ధా సాపవస్థా' మనిషి విశ్వాసమేదయితే లేక అతడిలోని నిశ్చిత భావమేదయితే అదవుతాడు అని గీత చెప్పినప్పుడు యిది అర్థం.

CWSA 23 : 42-44

భువిపై దివ్యజీవన యోగం

మనము సాధన చేసే యోగం కేవలం మన కోసంగాదు దైవం కోసం, దాని ప్రధాన లక్ష్యం ప్రపంచంలోదైవ సంకల్పాన్ని కనుగొనడం, దానిని నెరవేర్చడం కోసం పని చేయడం, ఆధ్యాత్మిక రూపాంతరీకరణను ప్రభావవంతం గావించుటకు, దివ్య జీవితాన్ని, దివ్య స్వభావాన్ని మానవాళి మానసిక, ప్రాణిక భౌతిక శరీరాలలో అవతరింపజేయుట. యోగానికి ముక్తి అవసరమైన స్థితి కానీ మానవుని స్వేచ్ఛ, రూపాంతరీకరణ దాని ప్రధాన లక్ష్యం. అది వ్యక్తిగత ఆనందంగాదు దివ్యానందాన్ని అవతరింపజేయడం - క్రీస్తు స్వర్గరాజ్యమును భువిపై మన సత్యయుగమును అవతరింపజేయడం. వ్యక్తిగతంగా మోక్షం అవసరం లేదు; ఆత్మ నిత్యముక్తం, బంధం ఒక భ్రమ. మనం బంధించబడినట్లుగా ఆట ఆడుతున్నాము గానీ నిజంగా బంధించబడలేదు. ఆయన సంకల్పించినప్పుడు మాత్రమే మనం స్వతంత్రుల మౌతాం. ఈ ఆట నిర్ణేత ఆ పరమోన్నతుడే, ఆ పరమ పురుషుని అనుమతి, అనుగ్రహం లేకుండా ఏ ఆత్మకూ ఆట విడుపులేదు.

CWSA 13 : 71

తన స్వంత మోక్షానికి, లేకకొద్ది మంది మోక్షానికి శ్రమించే వ్యక్తి చేసే పని, అతను విజయం సాధించినప్పటికీ అల్పమైనది. సమస్త మానవ జాతికి అంతరాత్మశాంతిని, ఆనందాన్ని, పరిశుద్ధతను, పరిపూర్ణతను తీసుకురావడానికి మాత్రమే జీవించే వ్యక్తి విఫలుడైనా లేక పాక్షిక విజయాన్నే సాధించినా, లేక పరిమిత కాలానికే అయినా అది అనంతంగా మహనీయమైనదౌతుంది.

CWSA 13 : 91

స్వేచ్ఛ, పరిపూర్ణత కోసం ఎన్నో యోగపద్ధతులు ఎన్నో ఆధ్యాత్మిక శిక్షణలు, ఆత్మ గురించి దైవసంబంధ దారులెన్నో ఉన్నవి. ప్రతి మార్గానికి దాని ప్రత్యేక లక్ష్యం, యదార్ధ సత్యం కోసం ప్రత్యేక సన్నిహిత్తం, ప్రత్యేక పద్ధతి దానికి సహాయపడే వేదాంత శాస్త్రము ప్రత్యేక సాధనలు ఉన్నాయి. కానీ వీటన్నింటి సారాన్ని గ్రహించి (సారాన్నే వివరణలుకాదు) ఈ లక్ష్యాలు, ఉద్దేశ్యాలు, పద్ధతులు విధానాలన్నింటినీ ఆలింగనం చేసికొని ఏకీకృతంగావించిన తత్వము సాధనగా నిలిచేదే పూర్ణయోగం.

CWSA 12 : 356

అతిమానస యోగంలో మొట్టమొదటి పదం సమర్పణ చివరి పదం కూడా సమర్పణే. స్వేచ్ఛ రూపాంతరీకరణ కోసం సంకల్పంతో ఎవరికివారు శాశ్వత దైవానికి సమర్పించుకొని, దివ్యచైతన్యంలోకి లేవనెత్తబడితే, అప్పుడు యోగం ప్రారంభమౌతుంది; పూర్తి సమర్పణలో అది తారస్థాయినందుకొంటుంది. ఎప్పుడైతే సమర్పణ పూర్తవుతుందో అప్పుడు యోగం చివరి దశకు చేరి, మొత్తంగా అతిమానసంలోకి ప్రవేశించి అస్తిత్వం పరిపూర్ణత్వం పొంది, స్వభావమంతా రూపాంత రీకరణ చెందుతుంది.

CWSA 12 : 367

మన యోగం రూపాంతరీకరణ యోగం, చైతన్యమంతటిలోనూ, మొత్తంగా స్వభావమంతా పైనుండి క్రిందివరకూ, అంతర్గతలోతుల్లో నుండి అత్యంత బాహ్య చలనాల వరకూ కూడా రూపాంతరీకరించే యోగం. అది నైతిక పరివర్తనగాదు, ఒక మత మార్పిడిగాదు, రుషి గావడం కాదు, సన్యాసి నియంత్రణ గాదు, మనం దర్శించే జీవన, ప్రాణిక చలనాలను ఉన్నతీకరించడం లేక అణచి వేయడంగాదు, భౌతిక అస్తిత్వాన్ని వైభవోపేతం చేయడంగాని లేక అనాగరిక నియంత్రణ లేక తిరస్కరించడం గాని కాదు. మనం దర్శించింది అల్పమైన దానినుండి ఒక మహనీయమైన దానిలోనికి, నిమ్న స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి ఉపరితలచేతన నుండి ప్రగాఢ చేతనలోనికి మార్పు - నిజానికి సాధ్యమైనంత విశాలతను, అత్యున్నత, అతి లోతైన సంపూర్ణ పరివర్తన, రాశిలో, ద్రవ్యంలో, మొత్తం అస్తిత్వ ప్రతి చిన్న విషయాన్ని, యింకా సిద్ధింపజేసుకొనని సృష్టి దివ్య స్వభావంలోనికి ఒక సంపూర్ణ పరివర్తన, పరిణామం అది.

CWSA 12 : 37

శ్రీ అరవిందులు

సాధారణ యోగలక్ష్యం అంతరాత్మను ప్రకృతి నుండి విడుదల చేయడం లేక బహుశా కొన్నిసార్లు అంతరాత్మను ప్రకృతిలో విడుదల చేయడం. మన లక్ష్యం అంతరాత్మను, ప్రకృతిని రెండింటినీ దైవంలోనికి విడుదల చేయడం.

CWSA 12 : 367

Vol. 52, No. 5 Date of Publication Registered: PY/41/2021-23
May 2022 1st May 2022

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — *Sri Aurobindo*



Picture on the Cover:

The soul of man soars as the Bird, the Hansa, past the shining firmaments of physical and mental consciousness, climbs as the traveller and fighter beyond earth of body and heaven of mind by the ascending path of the Truth to find this Godhead waiting for us, leaning down to us from the secrecy of the highest supreme where it is seated in the triple divine Principle and the source of the Beatitude.

cwsa 15: 371 ***Sri Aurobindo***

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**


A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

జూన్ 2022



కృతజ్ఞత చూపే పద్ధతి


విషయ సూచిక

సంపాదకీయ సూచన

ఏదేమైనప్పటికీ చాలామంది కృతజ్ఞతను మనుషులకు, దానికి గల సంబంధం కోణంలోనూ, భౌతిక వ్యధకు సంబంధించినదిగానూ పరిగణిస్తారు. యోగంలో ఒకానొక చేతనాస్థాయిని కృతజ్ఞత తెలియచేస్తుంది. అనగా, సమర్పణా భావంతోను, దృఢవిశ్వాసంతోనూ దైవం వైపు తిరగడం, దైవం నుండి బయటినుండి, లోనుండీ స్వీకరించే కానుకలకు సంతసించడం, సంతృప్తి చెందడం. వాస్తవానికి కృతజ్ఞత ఒకానొక స్థితిలో జీవితంలో సంభవించే సమస్తాన్నీ దివ్యకృపాకటాక్షపు ఆశీస్సులుగా, కానుకలుగా వ్యక్తి స్వీకరిస్తాడు.

అనువాదం : కె.వి.రావు

9849929254



ఓ ప్రభూ, నీవు నాకు ఆశ్రయానివి, నా దీవనవు, నా బలానివి, నా ఆరోగ్యానివి, నా ఆశవు, నా ధైర్యానివి. నీవు పరమోత్కృష్ట శాంతివి, నిష్కల్మషానందానివి, పరిపూర్ణ పవిత్రాత్మవు. మితిలేని, నిరంతర ఆరాధనా భావానికి అతీతమైన కృతజ్ఞతలో మునిగిపోయి నీ ముందు నా సమస్త అస్తిత్వమూ సాష్టాంగ పడుతున్నది. భారతదేశ పరిశుద్ధ అగరు ధూపంలా, నా హృదయం, మనసులనుండి ఆరాధన పైపైకెగయుచున్నది.

మనుషులందు, నీ వైతాళికునిగానేనగుదును గాక. అలా అయినపుడు నీ అనంత దయాదాక్షిణ్యంలో నీవనుగ్రహించే బ్రహ్మానంద స్థితిని అందుకు సంసిద్ధులై ఉన్న వారందరికీ రుచి చూపించే దాననౌతాను. నీ పరమ శాంతియే ప్రపంచమును పాలించుగాక.

CWM 1 : 15 — శ్రీ మాత

కృతజ్ఞత - ఒక అరుదైన సుగుణం

సుగుణాలు : (పిన్నలకు, పెద్దలకు ఓ కథ)

ఒకానొకపుడు ఒక అద్భుతమైన రాజభవనం ఉంది. దాని మధ్యలో ఒక రహస్య పవిత్ర స్థలం ఉంది. ఆ ప్రాంగణంలోకి ఇంతవరకెవరూ వెళ్ళలేదు. ఇంకా చెప్పాలంటే ఆ భవనపు అత్యంత దూరప్రాంతాలు కూడా, మనుషులకు అందుబాటులో లేవు. ఎందుకనంటే ఆ భవనం చాలా ఎత్తైన మేఘం మీద ఉంది. ఏ యుగంలోనైనా సరే చాలా కొద్దిమందికి మాత్రమే దానిని చేరే మార్గం తెలుసు.

అది పరమసత్యపు భవనం.

ఒకరోజున అచట ఒక పండుగ జరుగుతోంది. భువిపై సుగుణాల పేరుతో గౌరవించబడే పెద్ద చిన్న దేవతలు, దేవేరులలాంటి చాలా భిన్నమైన జీవులకై, మనుషులకు కాదు, ఆ పండుగ జరుగుతోంది.

ఆ భవన ముందు భాగం ఒక పెద్ద హాలు. అచటి గోడలు, నేల, పై కప్పు, స్వయంగా ప్రకాశం గలవి. నానా విధ తళుకులతో మెరిసిపోతూ ధగధగలాడిపోతున్నాయి.

అది వివేకపు హాలు. నేలకు దగ్గరగా, చాలా మృదువైన కాంతి, అందమైన ముదురునీల వర్ణంతో ఉంది. కాని పైకప్పుకు క్రమంగా స్పష్టపడుతూ చేరుకొంటోంది. ఆ పై కప్పుకు ఛాండ్లియర్స్‌లాగా ఆభరణాల లాంటి గుండ్రని చక్రాలు వ్రేళ్ళాడుతున్నాయి. వాటి అనేక పలకలు కళ్ళు మిరుమిట్లుగొలిపే కిరణాలను వెలువరిస్తున్నాయి.

సుగుణాలు విడివిడిగా ప్రవేశించాయి. త్వరగానే, సానుకూల బృందాలుగా ఏర్పడ్డాయి. అంతా ఒకసారైనా ఒకచోట కలుసుకొన్నందుకు చాలా ఆనందపడ్తున్నాయి. ఎందుకనంటే ప్రపంచమంతా లోకాలన్నింటా చాలా విస్తారంగా అవి చెదరిపోయి ఉంటాయి మామూలుగా. అనేకమంది పరిచయం లేని వారి మధ్య ఒంటరియైపోయి ఉంటాయి.

పండుగలో "నిజాయితీ" పెత్తనం చేస్తోంది. పారదర్శకమైన దుస్తులు ధరించి ఉంది, చాలా శుద్ధమైన నీటిలా ఉంది. ఆమె చేతిలో ఒక అత్యంత

పరిశుద్ధమైన నాలుగు ముఖాలుగల ఘనస్ఫటికం ఉంది. దాని ద్వారా వస్తువుల్ని వున్నదాన్ని ఉన్నట్లు చూడగలం. మామూలుగా కన్పించే వాటి కన్న అవి చాలా భిన్నంగా ఉన్నాయి. ఎందుకనంటే అచట వాటి ప్రతిబింబాలు వికృతంగాకుండా ప్రతిబింబిస్తాయి.

ఆమెకు దగ్గరగా, ఇద్దరు విశ్వసనీయ రక్షకులుగా, ఏకకాలంలో గౌరవప్రదమూ, గర్వించదగినవీ అయిన "వినమ్రత" గంభీరమైన మోముతో, నిర్మల నేత్రాలతో, దృఢత్వాన్నితెలిపే, శాంతమైన, గంభీరమైన వాతావరణంలో ఉండే "ధైర్యం" నిలబడి ఉన్నాయి.

"ధైర్యం"కు దగ్గరగా ఆమె చేతిని ఆతని చేతిలో ఉంచి ఒక స్త్రీ నిలబడి ఉంది. ఆమె మొత్తం తెరమాటున ఉంది. ఏమీ కన్పించడం లేదు. ఆమె ఆచ్ఛాదన మాటు నుండి దేనినో వెతుకులాడుతున్న నేత్రాలు మెరుస్తున్నాయి. అది "విచక్షణ".

వారందరి మధ్య ఒకరి దగ్గర్నుండి మరొకరి దగ్గరికి వస్తూ పోతున్నప్పటికీ ప్రతి వాని దగ్గర ఎప్పుడూ ఉండి పోతున్నట్లు కన్పించేది "దానగుణం". ఆమె ఏకకాలంలో జాగరూకతతో ఉంటుంది, స్థిరంగా కూడా ఉంటుంది, చురుకుగా ఉంటుంది అయినా వివేకంతో ఉంటుంది. బృందాల మధ్యలో తిరుగుతూ తన వెనుక మృదువైన తెల్లని కాంతిని వదిలిపోతుంది. ఆమె విస్తరింపజేసే, మృదువుగా చేసే వెలుగు, చాలామందికి కన్పించని ఎంతో సూక్ష్మమైన తేజస్సు ఆమె సన్నిహిత స్నేహితురాలు, విడదీయలేని సహచరి, ఆమె కవల సోదరి "న్యాయం" దగ్గర్నుండి ఆమెకు వస్తున్నది.

"దానగుణం" చుట్టూ ఒక తేజోమయ రక్షకుడు, "దయ", "సహనం", "సౌమ్యత", "ఉత్సుకత" ఇతరమైనవనేకం గుమి గూడి ఉన్నాయి.

తామంతా అక్కడున్నాయి, లేక కనీసం వాళ్ళలా అనుకొంటున్నారు. కాని ఆకస్మికంగా బంగారు ప్రాంగణం దగ్గర ఒక క్రొత్త వ్యక్తి ప్రత్యక్షమైంది.

ఎంతో అయిష్టతతో, ద్వారకాపలాదారులుగా నియమితులైనవారు ఆమెను లోనికి వెళ్ళ అంగీకరించారు. అంతకు ముందెన్నడూ ఆమెను వారు చూడలేదు. అదీగాక వాళ్ళకు సదభిప్రాయం కలిగించేదేదీ ఆమెలో కన్పించలేదు.

నిజానికామె చాలా చిన్నది, అనాదరణకు గురైనది. ఆమె ధరించిన తెల్లని

దుస్తులు చాలా నిరాడంబరమైనవి, దాదాపు బాగాలేవు. కొంచెం సిగ్గుపడుతూ, మోమాటపడుతూ ఆమె కొద్ది అడుగులు ముందుకు వేసింది. అంత పెద్ద తేజోమయుల సాన్నిధ్యంలో తానున్నందుకు కొంచెం అసుఖంగా ఉన్నట్లు కన్పిస్తూ ఎవరివైపు వెళ్ళాలో తెలియక ఆమె ఆగిపోయింది.

తన సహచరులతో కొంచెం మాట్లాడిన తర్వాత వాళ్ళు కోరినందున "విచక్షణ" క్రొత్త వ్యక్తివైపు వెళ్ళింది. జనం మోమాట పడుతున్నపుడు చేసినట్లు గొంతు సవరించుకొని, తనలో తానాలోచించుకొనడానికో క్షణం ఆగి ఆమె వైపు తిరిగి,

"మా పేర్లతో, మా యోగ్యతలతో ఒకరికొకరం తెలిసినవారమే ఇచట సమావేశమయ్యాం. నీ రాకకు మేం ఆశ్చర్యపడుతున్నాం. ఎందుకనంటే నీవు మాకు పరదేశీయురాలిలా కన్పిస్తున్నావు లేదా అదివరకు మేమెన్నడూ నిన్ను చూడనిదానిగా కన్పిస్తున్నావు. దయతో నీవెవరివో మాకు చెప్తావా?" అన్నది.

ఒక నిట్టూర్పు విడిచి క్రొత్తగా వచ్చినామె,

"అలాగా! ఈ చోటున పరిచయం లేని దానిగా కన్పించినందుకు నేను ఆశ్చర్యపడడం లేదు, ఎందుకనంటే నన్ను చాలా అరుదుగా ఎక్కడికైనా ఆహ్వానిస్తారు. నా పేరు "కృతజ్ఞత".

CWM 2 : 5-7

అంతరాత్మకు సంబంధించిన నిస్వార్థ, దేనినీ పరిగణించని క్షణం

జంతువులకు పూర్తిగా ప్రాథమిక స్థితికి సంబంధించిన మనసు మాత్రమే ఉన్నది. మనుషుల మాదిరి అవిచ్ఛిన్న ఆలోచనలతో అవి బాధపడవు. ఉదాహరణకు వాటియెడల దయతో యేదైనా పనిచేసినపుడు అప్రయత్నంగా అప్పటికప్పుడు కృతజ్ఞతను సంవేదిస్తాయి. మనుషులు, నూటికి తొంభై ఎనిమిది మంది, మంచిగా ఉండడంలో ఎందుకుండాలి అని తర్కించడం మొదలుపెట్టి తమను తాము ప్రశ్నించుకుంటారు. మానసిక కార్యకలాపపు గొప్పగా విచారించదగిన విషయాలలో ఇదొకటి. జంతువులకు దీనినుండి స్వేచ్ఛ ఉంది. వాటియెడల నీవు దయ చూపించినపుడు, అప్రయత్నంగా

అవి కృతజ్ఞతతో నిండిపోతాయి. అదీగాక వాటికొక దృఢనమ్మకం ఉంది. దానితోనే వాటి ప్రేమ తయారైంది. ఆ నమ్మకం ఒక బలమైన సంగత్వంగా మారుతుంది. నీకు సన్నిహితంగా ఉండాలనే ఆపలేని అవసరంగా మారుతుంది.

ఇతరమైనది కూడా ఉంది. యజమాని నిజంగా ఒక మంచి మనిషై ఉంటే, జంతువు విశ్వసనీయంగా ఉంటే, అంతరాత్మిక, ప్రాణిక క్రియాశక్తుల పరస్పర ఆదానప్రదానం ఉంటుంది. ఆ పరస్పర ఆదానప్రదానం జంతువుకొక అద్భుత విషయం అవుతుంది. దానికది ఎంతో సంతసాన్ని కలిగిస్తుంది. ఆ విధంగా అవి నీకు బాగా సన్నిహితంగా ఉండడానికిష్టపడినపుడు, నీవు దానిని పట్టుకొని ఉంటే, దానికది ఆంతరికంగా కంపిస్తుంది. అనురాగం, సౌమ్యంగా ఉండడం, రక్షణనివ్వడం రూపంలో నీవు వాటికిచ్చే శక్తిని అవి అనుభూతి చెందుతాయి. అది వాటిలో ఒక లోతైన బంధాన్ని సృజిస్తుంది. కుక్కలు, ఏనుగులు, గుఱ్ఱాలలాంటి కొన్ని ఉన్నత జంతువులలో, అది ప్రేమకై చాలా చెప్పుకోదగిన అవసరాన్ని సృజిస్తుంది. (మనస్సుకు సంబంధించిన సమస్త తర్కాలు, వాదనలు నిజంగా దానిని కాదనలేవు) అది అప్రయత్నంగా జరుగుతుంది, సారత: చాలా పరిశుద్ధం, ఎంతో అందమైన సంగతి అది.

మనిషిలో మనసు పనిచేసే విధానం ప్రాథమిక సంస్కారరహిత రూపానికి చెందినది. అంతకు ముందు చాలా మెరుగుగా ఉన్న అనేక విషయాలను, దాని ప్రథమ అభివృద్ధి చెందని రూపం చెడగొట్టింది.

మనిషి గనుక ఉన్నత స్థాయికి ఎదిగి తన బుద్ధిని చక్కగా ఉపయోగించుకొంటే సహజంగానే, విషయాలకు మరింత గొప్ప విలువ వస్తుంది.

కాని రెండు స్థాయిలకు మధ్య ఒకదారి ఉంది, అక్కడ మనిషి అత్యంత హేయమైన, అల్ప ప్రయోజనానికే తన బుద్ధిని ఉపయోగిస్తున్నాడు. అతడు దానిని బేరసారాలకు, పెత్తనానికి, మోసగించడానికి పనిముట్టుగా వాడుతున్నందు వల్ల అది చాలా అసహ్యంగా తయారైంది. అనేకమంది మనుషులకంటె ఎంతో ఉన్నతమైన వాటిగా నేను పరిగణించిన జంతువులను నా జీవితంలో నేనెరుగుదును. ఎందుకనంటే ఆ విధమైన తుచ్ఛ బేరసారాలు, మోసగించి లాభపడతామనేవి వాటిలో లేదు. దాన్ని పట్టుకొనే ఇతరమైనవి ఉన్నాయి - మనిషితో ఉండే సంపర్కం ద్వారా దానిని పట్టుకొంటాయి -

కాని ఆ గుణం లేనివి కొన్ని ఉన్నాయి.

నిస్వార్థత, బేరసారాలు లేని తనం అనేది ప్రపంచంలోని అంతరాత్మిక చేతన అత్యంత సుందర రూపాలలో ఒకటి. మానసిక కార్యకలాప ఉన్నత శ్రేణికి లేచిన కొద్దీ, అది అరుదైనదిగా అవుతుంది. ఎందుకనంటే బుద్ధితోపాటు సమస్త కౌశలం, తెలివి, అవినీతి, బేరమాడడం వస్తాయి. ఉదాహరణకు ఒక గులాబి వికసించినపుడు, ఆ పనినది అప్రయత్నంగా చేస్తుంది. అందంగా ఉండడంలోని సంతసం కోసం, మధురంగా పరిమళ భరితం అవ్వడంలోని సంతసం కోసం, జీవించడంలో గల సమస్త సంతసాన్ని వ్యక్తం చేయడంలో అది బేరమాడదు. అది చాలా అప్రయత్నంగా ఉండడం, జీవించడంలోని సంతసం కోసం ఆ పని చేస్తుంది. మనిషినే తీసుకో, కొన్ని మినహాయింపులనలా ఉంచి, ఆతని మనసు క్రియాశీలం అయిన క్షణం నుండి, తన అందం, తెలివితేటలనుండి కొంత ప్రయోజనాన్ని పొంద ప్రయత్నిస్తాడు. అది అతనికి దేన్నైనా తెచ్చిపెట్టాలని, అది మనుషుల ప్రశంసనుగాని, అంతకంటె ఇంకా క్షుద్రమైన లాభాలను గాని తెచ్చిపెట్టాలని కోరుకొంటాడు. తత్పర్యవసానంగా అంతరాత్మిక దృక్పథం నుండి చూస్తే, గులాబి మనుషులకంటె ఉత్తమమైనదవుతుంది.

CWM 5 : 239-40

కారుణ్యం, కృతజ్ఞతలనేవి చైత్యపురుష సుగుణాలు

కారుణ్యం, కృతజ్ఞత మౌలికంగా అంతరాత్మిక సుగుణాలు. చైత్యపురుష సక్రియాత్మక జీవితంలో పాల్గొన్నపుడే అవి చేతనలో కనబడతాయి. ప్రాణిక, భౌతికాలకు ఆ సుగుణాలు బలహీనతలుగా అనుభవానికొస్తాయి. ఎందుకంటే అవి సహజశక్తికున్న బలంపై ఆధారపడి ఉంటాయి. ఎప్పుడూగూడా, మనస్సు తగినంతగా సుశిక్షితమైనది కాదు గనుక ప్రాణికానికి తోడుదొంగే అవుతుంది. భౌతిక స్వభావానికి బానిసే అవుతుంది. దానికున్న నియమ సూత్రాలు, అర్థచేతనా వ్యవస్థతో అణిచి వేయగల్గినవిగా ఉంటాయి. వాటినది పూర్తిగా అర్థం చేసుకోదు. ఎప్పుడైతే మనస్సు తొలి అంతరాత్మిక చలనాలను ఎరిగి మేల్కొంటుందో అప్పుడు వాటిని దానికున్న అజ్ఞానంతో వక్రీకరించివేస్తుంది. కారుణ్యరసాన్ని జాలిగుణంగా, లేదా మహా అయితే ఔదార్యంగా, కృతజ్ఞతను తిరిగి కనబర్చాల్సిన గుణంగా, కొంచెంకొంచెంగా అనుసరిస్తూ గుర్తించగల్గే,

ప్రశంసించే శక్తిగా మార్చుతుంది. చైత్యపురుష చేతన వ్యక్తి ఉనికిలో శక్తివంతంగా ఉన్నప్పుడు మాత్రమే అది ఏ పరిధిలోనైనాగాని, తన సహాయార్థమున్న సమస్తం కోసం, ఎలాంటి నీచత్వంతో మిశ్రితం కానిదిగా కారుణ్యం, అలాగే ఏ రూపంలోనైనాగాని దివ్యసన్నిధిని, అనుగ్రహాన్ని ప్రకటింపజేసే సమస్తంకోసం, ఎలాంటి న్యూనతా భావం లేని కృతజ్ఞత వాటి వాటి మౌలిక ఉజ్జ్వల విశుద్ధతలో అభివ్యక్తీకరింపబడతాయి.

CWM 15 : 277

ప్రేమకున్న కంపనంలాంటిదే శుద్ధకృతజ్ఞతాకంపనం

నా చిన్నతనంనుండీ (అప్పుడు నాకు ఐదేళ్ళు, ఆ ఐదేళ్ళప్పటి జ్ఞాపకాలు) అంటే 80 ఏళ్ళకు పైబడే, అపారమైన వ్యతిరేకతను, అసంతృప్తిని కల్గించే మనుషులే నా చుట్టూ ఎప్పుడూ ఉంటూ వచ్చారు. (కొన్ని చాలా తీవ్రంగా పరిగణింపబలసినవి ఇంకా ఉన్నాయి.) పూర్తి కృతఘ్నుతకు సంబంధించిన సందర్భాలు అధికాధికమయ్యాయి. నా ఎడల కాదది, దానినసలు నేనేమాత్రం పట్టించుకోను. ఆ కృతఘ్నుత దైవం ఎడల ఆ కృతఘ్నుత ఉండడమనేది ఎంతో బాధ కలిగించే విషయం నాకు. నేను నా జీవితంలో చూచినది, నేను సహించలేకపోయిన గుణాల్లో ఇదొకటి - అవి ఉన్నత విషయాలు. ఎందుకంటే ఆ వేదన అనుమతింపబడింది. అది కొంత అటూఇటూగా మూఢమైన, కొంత హెచ్చుతగ్గులుగా తెలివైన రూపాలను తీసుకొంటుంది... అదే ఒక రకమైన చేదు. అది ఒక్కొక్కసారి వ్యక్తిగత రూపాలను తీసుకొంటుంది. అది ఘర్షణను మరింత కష్టం చేస్తుంది. ఎందుకంటే దాన్ని వ్యక్తుల సమస్యలతో కలుపలేము - ఇది 'వ్యక్తిగత' సమస్య కాదు, ఈ ప్రపంచంలో ఒకే ఒక 'వ్యక్తిగత' మైన కదలిక ఉంటుందని తలంచడం పెద్ద తప్పు; మనిషిలోని అజ్ఞాన పూరితమైన చేతనే దాన్ని 'వ్యక్తిగతం'గా మార్చుతుంది. కాని అలా కాదు, ఇదంతా ప్రాపంచిక ధోరణి; ఇది మనస్సుతో వచ్చింది; జంతువులకు ఈ ధోరణి లేదు. అందుకే వాటిల్లో అత్యంత భయంకరమైన వని అనుకొన్న వాటిల్లో కూడా మాధుర్యాన్ని చవిచూస్తాను. ఆ గుణం మనిషిలో లేదు.

(సుదీర్ఘ నిశ్శబ్దం)

అయినా ఆ చలనాలన్నింటిలో ఒక్కటి మాత్రం చాలా హర్షోల్లాసాన్ని కల్గిస్తుంది. కల్తీలేని విశుద్ధ హర్షోల్లాసం, అహంకారం చేత మలినపడని, స్వత:సిద్ధమైన కృతజ్ఞత.

అది ఒక విధంగా ప్రత్యేకమైనది. అది ప్రేమయితే కాదు, అది ఆత్మసమర్పణ కాదు... అది నిండైన హర్షపు ఉప్పొంగు. బాగా నిండైనది. దానికదే సాటి అయిన ఒకానొక భావస్పందన అది. అది నిన్ను విశాల పర్చుతుంది. అది నిన్ను పూరిస్తుంది - అది బహు తీక్షణమైనది.

మనిషి చేతనకు సంబంధించి అందుకోగల్గిన అన్ని చలనాల్లో, చాలావరకూ అహంకారం నుండీ అత్యధికంగా అది నిన్ను బయటకు లాగుతుంది. ఎప్పుడైతే ఫలానా ఆశయమంటూ లేని, కృతజ్ఞతయై ఉండి ఉంటే ఆ భావస్పందనయే (మూలత: ఉనికికి మూలమైన దానికి చెందిన కంపనమిది) అనేక గొప్ప ఆటంకాలను చిటికెలో మటుమాయం చేస్తుంది. (ఆ కృతజ్ఞత అనే భావప్రకంపనం పై శ్రీమాత ధ్యాస నిలిపి ఉంచుతారు చాలా సేపటివరకు) ఆ విశుద్ధ భావ ప్రకంపనలోకి నీవు ప్రవేశించినపుడు వెనువెంటనే అది కూడా ప్రేమ వంటి గుణాన్నే కల్గి ఉన్నదని గ్రహిస్తావు. దీనికొక దిశ లేదు. ఇది ఒక దానిలో నుండీ ఇంకొక దానికి ప్రయాణించేది కాదు, ఇక్కడినుండీ అక్కడికి మారదు. (క్రిందికి, పైకి సంజ్ఞతో సూచిస్తున్నారు శ్రీమాత) ఇది (గుండ్రంగా అనే సంజ్ఞ) అది ఏకకాలికం, సంపూర్ణం.

ఉనికికి రెండు ధ్రువాలు అవసరమైన దేనినోగా దీని విషయంలో నేననుకోను; అది ఒక ధ్రువం నుండీ మరో ధ్రువానికి పోదు. లేదా ఆ ధ్రువం నుండి ఈ ధ్రువం దగ్గరకు రాదు. దీని శుద్ధత దృష్ట్యా ఇది ప్రేమ ప్రకంపనం వంటిదే, ఇది అక్కడనుండీ ఇక్కడికి, ఇక్కడినుండి అక్కడకు ప్రయాణించదు, ఉనికికి సంబంధించిన ధ్రువాల నడుమ. ఇది తనకు తాను తన స్వీయ అస్తిత్వం ఆనందం కోసం ఉంటుంది, (నేను ఇప్పుడు చెబుతున్నదంతా దీనిని ఎంతో చెడగొడుతుంది) ప్రేమలాగానే.

ఆ రెండు ధ్రువాలే ఉనికికి కారణమని, ప్రతిదీ వాటి చుట్టూ పరిభ్రమిస్తుందని, ఆ రెండు ధ్రువాలు లేకుండా ఉనికన్నదే లేదని మాటిమాటికి విసుగు పుట్టే పర్యంతం చెప్పారు. (శ్రీమాత తమ శిరసును

అటూఇటూ కదుపుతారు) కాని అలా లేదిది. దీని అర్థం మనిషి తన సాధారణ బహిర్ముఖ చేతనతో దానికి పైన ఉన్న చేతనను అర్థం చేసుకోలేడు. మనం అక్కడ ఉన్నాం. అది మనకు తెలుసు. కాని సారత: (శ్రీమాత మళ్ళీ తమ శిరసును కదుపుతారు), ప్రేమ అలా కాదు.

చివరగా కృతజ్ఞత అంటే మౌలిక ప్రేమ ప్రకంపనకు సంబంధించిన చాలా కొంచెం రంగు అద్దబడిన తేజం.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిశంబర్ 21, 1963


డిశంబర్ 9, 1950

మా గురుదేవుణ్ణి సమావృతమై ఉన్న ఓ భౌతిక ఆచ్ఛాదనమా! తమకు

ఏది సవ్యమైన వినమ్రత, ఏది అపసవ్య వినమ్రత?

వినమ్రంగా ఉండండి అనగానే, యితరుల ముందు వినమ్రంగా ఉండమని చెప్తున్నారని వెంటనే అనుకొంటారు. యధార్థ వినమ్రత, దైవం ముందు వినమ్రత అంటే దైవం లేకుండా వ్యక్తికేమీ విలువ లేదనీ, వ్యక్తియేమీ చేయలేడని, యేమీ అర్థం చేసుకోలేడని, అనేది ఒక కచ్చితమైన, సరియైన, సజీవ అర్థం. ఎవరైనా అసాధారణ తెలివితేటలు గల, సామర్థ్యం గల వారైనా సరే, దైవచేతనతో పోలిస్తే శూన్యమే అని చెప్పాలి. ఈ భావాన్నెపుడూ మనసులో ఉంచుకోవాలి. ఎందుకనంటే అప్పుడే, అతను స్వీకరించడానికి తగిన ధోరణికలవాడౌతాడు. దైవానికి వ్యతిరేకంగా వ్యక్తిగత మిథ్యా ప్రాముఖ్యతలను అడ్డుపెట్టనటువంటి ఒక వినమ్ర స్వీకరణ అవుతుందది.

ది సన్‌లిట్ పాత్ పుట 36 *శ్రీమాత*



అనంతమైన కృతజ్ఞతాభివందనాలు, మా కోసం ఎంతో సంభాళించి, ఎంతో శ్రమించి, పోరాడి, వేదనకోర్చి, ఆకాంక్షించి, సాహసించి, సర్వం సంకల్పించి, ప్రయత్నించి, మమ్మల్ని సమాయత్తపర్చి, మా కోసం సమస్తం సాధించి పెట్టిన తమ ఎదుట సాష్టాంగ నమస్కారము చేస్తున్నాము.

- మిత్రా

కృతజ్ఞతతో మీ జీవితాన్ని నింపుకోండి

కృతజ్ఞతతో మీ దినచర్యను ప్రారంభించండి

మీరు ఉదయం లేవగానే మీ దినచర్యను ప్రారంభించే ముందు ప్రేమతో, కృతజ్ఞతతో మీ ఈ గొప్ప కుటుంబాన్ని ప్రశంసలతో అభినందించండి, మెచ్చుకోండి. రాబోయే కాలం వరకు ఈ మానవాళి రక్షకులు ఎప్పుడో వచ్చారు, వస్తూనే ఉన్నారు, వస్తూనే ఉంటారు, ఎప్పటికీ. మార్గదర్శకులుగా, బోధకులుగా వినయపూర్వకమైన, అద్భుతమైన సేవకులుగా పరిపూర్ణత నిట్టనిలువు మార్గంలో పైకి పోవడానికి వాళ్ళ సోదరులకి సహాయం చేయడానికి వస్తారు. కాబట్టి మీరు మేల్కొన్నప్పుడు పూర్తి విశ్వాసం, కృతజ్ఞతతో కూడిన మీ ఆలోచనలను దాని మీద కేంద్రీకరించండి. దానివల్ల ఆ ఏకాగ్రత ప్రయోజనకరమైన ప్రభావాలు మీకు త్వరలో అనుభవంలోకి వస్తాయి. మీ పిలుపుకి స్పందించిన వారి ఉనికిని, మీరు అనుభూతి చెందుతారు. వారి కాంతి, ప్రేమతోనిండిపోతారు. అప్పుడు కొంచెం బాగా అర్థం చేసుకోవడానికి, మరికొంత ప్రేమించడానికి, ఎక్కువ సేవ చేయడానికి మీ రోజువారి ప్రయత్నం మరింత ఫలవంతంగా, తేలికగా ఉంటుంది. ఎదుటివారికి మీరు చేసే సహాయం మరింత ప్రభావవంతంగా ఉంటుంది. అచంచలమైన సంతోషంతో మీ హృదయం నిండిపోతుంది.

CWM 2 : 115-116

దైవానుగ్రహానికి, ప్రేమకి కృతజ్ఞతతో ఉండండి

మనుషుల జీవితాన్ని, చర్యను, హృదయాన్ని ఉన్నవాటినున్నట్లుగా పరిగణించినట్లయితే, దైవిక కృప కురిపించే ఈ అపారమైన ప్రేమకు బదులుగా వచ్చే ద్వేషం, ధిక్కారం లేదా ఉదాశీనతను చూసి ఆశ్చర్యపోతావు. ఈ ప్రపంచానికి ప్రతి క్షణంలోనూ అపారమైన ప్రేమ ఆ దైవిక కృప కురిపిస్తోంది. దివ్యమైన సంతోషం వైపు నడిపిస్తోంది. మానవ హృదయంలో మాత్రం పేలవమైన ప్రతిస్పందన కనబడుతోంది. మనుషులు దుర్మార్గుల పట్ల, దోషాలు ఉన్న వారి పట్ల, తప్పుగా మారిన వారి పట్ల విఫలమైన వారిపట్ల,

వైఫల్యాల పట్ల మాత్రమే కనికరం చూపిస్తారు. ఇది నిజంగా దుర్మార్గానికి వైఫల్యానికి ఒక ప్రోత్సాహం. ఈ సమస్య అంశాన్ని ఇంకొంచెం బాగా ఆలోచించినట్లయితే, ద్వేషానికి తిరిగి ప్రేమను ఇవ్వడం అనే అవసరాన్ని నొక్కి చెప్పడం అనేది బహుశా చాలా తక్కువగా ఉంటుంది. ఎందువలన అంటే మానవ హృదయాలు అపారమైన ప్రేమకి ప్రతిస్పందించి చాలా నిజాయితీగా, కృతజ్ఞతతో అర్థం చేసుకొని అభినందిస్తే ఈ ప్రపంచంలో విషయాలన్నీ చాలా త్వరగా మారతాయి.

CWM 3 : 187

అంతా బాగున్నప్పుడు కృతజ్ఞతతో ఉంటారు.

అపాయం ఉన్నప్పుడు మాత్రమే మానవులు దైవానుగ్రహపు ప్రణాళికలను ఏదయినా ప్రమాదం జరిగే ముందర లేక ప్రమాదం జరిగి దాంట్లోంచి వాళ్ళు తప్పించుకొన్నప్పుడు తెలుసుకొంటారు. ఉదాహరణకి ఒక ప్రయాణం లేకపోతే ఇంకోటి ఏదయినా సరే ప్రమాదం జరగకుండా సజావుగా సాగిందంటే అది గొప్ప అంతులేని దైవానుగ్రహం అని తెలుసుకోరు. ఆ సామరస్యం ఎలాంటి మార్గాలకి స్థిరం చేయబడిందంటే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగవు. వాళ్ళకి అంతా చాలా సహజంగా కనబడుతుంది. మనుషులు ఎప్పుడన్నా అనారోగ్యం బారిన పడి త్వరగా కోలుకున్నప్పుడు వారు చాలా సంపూర్ణమైన కృతజ్ఞతతో ఉంటారు. వారు చాలా బాగున్నప్పుడు కూడా కృతజ్ఞతతో ఉండాలన్న ఆలోచన రాదు. అయినా అదంతా ఒక గొప్ప అద్భుతం! సామూహిక ప్రమాదాలలో ఆసక్తి కలిగించే విషయం ఖచ్చితంగా మంచిచెడుల నిష్పత్తి, వాటి మధ్య ఒక రకమైన సంతులనం లేక అసమతుల్యత ప్రజల విభిన్న వాతావరణములచే తయారైన సాముదాయక వాతావరణం.

CWM 5 : 406

అనుగ్రహాన్ని అంగీకరించడానికి ఉత్తమమార్గం

ప్రశ్న : కృతజ్ఞతతో భగవదనుగ్రహాన్ని అంగీకరించడానికి మార్గం ఏమిటి? అన్నిటికన్నా ముందు దాని అవసరాన్ని మీరు సంవేదించాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం. భగవంతుని దయ లేకుండా మీ నిస్సహాయతను గురించి మీకు తెలిసేలా చేసే ఖచ్చితమైన అంతర్గత వినయాన్ని కలిగి ఉండటం, నిజంగా అది లేకుండా మీరు అసంపూర్ణము, అశక్తులు. ఆరంభించాలంటే ఇదే మొదటి అంశం. ప్రతి ఒక్కరికి ఇది అనుభవం అవ్వచ్చు. చూడండి. కొంతమంది మనుషులకి ఏమీ తెలియదు. చాలా క్లిష్టమైన పరిస్థితులలో ఉన్నప్పుడు లేక వేరే ఏదన్నా ఇబ్బందులను ఎదుర్కొంటూ అవి పరిష్కరించాల్సినవి అయినప్పుడు, నేను ఇప్పుడే చెప్పాను. ఒక ప్రేరణను అధిగమించాల్సి వచ్చినప్పుడు లేక ఏదో వాళ్ళని కలవరపెట్టినప్పుడు అప్పుడు వాళ్ళు ఏదో పోగొట్టుకున్నామని తెలుసుకొంటారు. వాళ్ళకి ఏమి చేయాలో తెలియదు. వారి మనస్సుకాని వారి సంకల్పంకాని వారి భావనలు కాని సహాయం చేయవు. ఆ సమయంలో ఏమి చేయాలో తెలియదు. అప్పుడు జరుగుతుంది అంతర్గతంగా ఒక విధమైన పిలుపు. తాను చేయలేనిదానిని ఆ పిలుపు చేయగలుగుతుంది. తాను చేయలేని దానిని తాను దేనిని ఆకాంక్షించాడో అది చేయగలుగుతుంది.

ఇది మొదటి స్థితి. మీరు కనుక అప్పుడు భగవంతుడి దయ మాత్రమే ఇదంతా చేయగలదు అని తెలుసుకొంటే మిమ్మల్ని ఆ పరిస్థితుల నుంచి ఆయన కృప మాత్రమే బయటపడేయగలదు, మీకు పరిష్కారం ఇవ్వగలదు. బయటికి రావటానికి బలం చేకూర్చగలదు. ఇది తెలుసుకొంటే, చాలా సహజంగా మీలో తీవ్రమైన ఆకాంక్ష మేల్కొంటుంది. ఆ చేతన మీరు తెరుచుకోవడంగా తర్జుమా అయ్యింది. మీరు కనుక పిలిస్తే, ఆకాంక్షిస్తే జవాబు వస్తుందని ఆశిస్తే, సంపూర్ణంగా, సహజంగా భగవంతుని కృపకి మిమ్మల్ని మీరు తెరచి ఉంచుకొంటారు.

తరువాత మీరు దీనికి చాలా శ్రద్ధ చూపించాలి. (శ్రీమాత తమ పెదవుల మీద వేళ్ళు ఉంచుతారు) ఆయన కృప మీకు సమాధానం ఇస్తుంది. ఇబ్బందులలోనుంచి భగవంతుని కృప మిమ్మల్ని బయటపడేస్తుంది. మీ సమస్యలకు ఒక పరిష్కారం ఇస్తుంది. కష్టాలలోంచి బయటికి రావడానికి

సహాయం చేస్తుంది. కానీ, ఒక్కసారి కష్టాల్లోంచి బయటికి వచ్చాక అదంతా భగవదనుగ్రహం అని మాత్రం మర్చిపోకూడదు. అంతా మీ గొప్పతనం అని అనుకోకండి. ఇది చాలా ముఖ్యమైన అంశం. మనుషులలో చాలావరకు కష్టం తొలగిపోగానే నాకు నేనుగా ఆ కష్టంనుంచి బయటపడ్డాను అని అంటారు.

అక్కడ మీది పొరపాటు. మీ తలుపుని మూసి మీరే గొళ్ళెం వేసి తాళం పెట్టినట్లే. ఇంక మీరు ఏమీ గ్రహించలేరు. మరల ఇంకొకసారి ఒక తీవ్రమైన వేదన, ఈ విధమైన అంతర్గత మూర్ఖత్వం అవసరమవుతాయి. మీ అంతట మీరు ఏమీ చేయలేరని ఇంకొకసారి మీకు తెలుస్తుంది. మీరు శక్తిహీనులని ఎప్పుడయితే ఒక అవగాహన మీలో పెరుగుతుందో అప్పుడు కొంచెం తెరచుకోవడం అనేది ఆరంభమవుతుంది. ఇదంతా నా ప్రతాపము, నా నైపుణ్యము, నా సామర్థ్యము వల్లే అంతా అవుతోంది అని ఆలోచించినంత కాలము నిజంగా మీరు ఒక తలుపు మూయడం కాదు, మీకు తెలుసా చాలా ఎక్కువ తలుపులు ఒక దాని మీద ఒకటి మూసేస్తున్నారు, గొళ్ళెం పెడుతున్నారు. ఒక కోటలో మీకు మీరు బంధించుకొంటున్నారు. అక్కడికి ఏమీ ప్రవేశించలేవు. అదే ఒక గొప్ప లోపము; ఒకరు చాలా త్వరగా మరచిపోతారు. సహజంగా ఎవరి సామర్థ్యానికి వారు తృప్తిపడతారు.

CWM 6 : 325-26

సాధారణ దుర్ఘటనలు, మహాకాళిముష్టిఘాతం

ప్రశ్న : మహాకాళి ముష్టిఘాతం స్వభావం యెలాంటిది?
అది నీకు చాలా సుఖాన్నిస్తుంది. నీ హృదయంలో ఒక మధురమైన మనువెచ్చదనాన్నిస్తుంది. చాలా సంతృప్తిగా అన్పిస్తుంది.
ప్రశ్న : దాని కోసం ఆకాంక్షించాలా, లేక సహజంగానే ప్రాప్తిస్తుందా?

అవును, నిజంగా పురోగమించాలనే ఆకాంక్షలో నిజాయితీ ఉండాలి. 'అవును, నేను పురోగమించ గోరుతున్నాను" అని యధార్థంగా నిజాయితీతో చెప్పాలి... "ఏం జరిగినా సరే, నేను పురోగమించాలి" అని అంటే అప్పుడది ప్రాప్తిస్తుంది.

కానీ నేను చెప్పినట్లు ఒక తీవ్రమైన సంతోషాన్ని కలిగించే సుసంపన్నతా శక్తిచే అది లభిస్తుంది. తనలో దేనినో ఆపివేయాలనీ, చేసిన బుద్ధి తక్కువ పనిని మరల చేయకుండా ఉండేందుకు, లేక చేయడానికతి కష్టంగా కన్పించే దానిని చేయాలని నిశ్చయించుకొన్నపుడు, నిశ్చయించుకొన్నదాన్ని నెరవేర్చడానికి స్వసంకల్పపు పూర్తి నిజాయితీనుపయోగిస్తే, నీవు చేయాలని నిశ్చయించుకొన్న దానిని చేయ బలవంతం చేస్తూ, ఒక భయంకర ముష్టిఘాతం వచ్చిపడ్తుంది. కాని నీవు ఘనుడవైనట్లనుభూతి చెందుతావు, చాలా సుఖంగా అన్పిస్తుంది, అద్భుతం అనిపిస్తుంది, (అమ్మ తమ హృదయం వంక చూపిస్తారు) ఇక్కడ యేదో అద్భుతం అనిపిస్తుంది.

పూర్తిగా బాహ్య, యాంత్రిక, భౌతిక చేతనలో అజ్ఞాన స్థితిలో వున్న కారణం చేత నీపై వచ్చిపడే దుర్ఘటనకు పెద్ద భేదమే వుంది. ఆ స్థితే అనివార్యంగా వాటి పర్యవసానాలను సహజంగానే తీసుకురాగల సమస్త తెలివితక్కువ పనులను నీతో చేయిస్తుంది. నీకు నీవు అధిపతివి కావాలని, పరమ సత్య చేతనలో మాత్రమే జీవించాలని దృఢంగా నిర్ణయించుకొన్నపుడు నీవు ఉద్ధరింపబడే పూర్తి ఉన్నతస్థితికి దీనికి మధ్య గొప్ప భేదం ఉంది. పురోగతికి వెచ్చించవలసినదెంతైనా అదొక విషయమే గాదు, వెచ్చించు, పురోగమించు. అప్పుడు నీకు జరిగేవన్నీ యెంతో అర్థవంతమైనవి అవుతాయి. వాటిలో అత్యంత స్పష్టంగా ప్రకాశించే ఆ సత్యాన్ని చూస్తావు. మార్గంపై నీకు మార్గనిర్దేశం చేస్తూ మార్గాన్ని ప్రకాశమయం చేసే ఆ వెలుగును స్పష్టంగా చూస్తావు. నీ వెన్నుపైపడి నిన్ను తుత్తునియలు చేసే బండరాయిలా అదింకెంత మాత్రం అన్పించదు. నిన్ను తన అధీనం చేసుకొనే ఉజ్వలత.

అందుచేతే ఎప్పుడూ యిలా అంటుంటారు. ఆ స్థాయి నుండి బయటపడి యీ స్థాయికెగబ్రాకు. ఆ పిదప ప్రతిదీ, ప్రతిదీ మారిపోతుంది.

కాని ఆ స్థాయి నుండి పూర్తిగా బయటపడాలి, అక్కడే వుండిపోగూడదు. ఒక పాదమిక్కడ మరో పాదం అక్కడ ఉంచ ప్రయత్నించగూడదు, దాని వల్ల యేం ప్రయోజనం ఉండదు.

CWM 6 : 325-26

నీ లోపాలు చూపే వారికి నీవు ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉండు

మానవులంతా పురోభివృద్ధి చెందాలనీ నీ లోపాలను తెలియజెప్పేవారికి కృతజ్ఞులుగా ఉండాలని, వారి సాహచర్యమే కోరాలనీ ఇతిహాసాలు చాటి చెప్పాయి. ఆ దిశగా ఎంతో సహాయాన్నందించాయి.

ఇది ప్రత్యేకంగా దివ్యమైనది. నీ పొరపాట్లను తెలియజేస్తే నీలో దాగి ఉన్న సంపదను చూపించినట్లే. నీ అభివృద్ధి నాటంకపరిచే అసమర్థత, అపార్థం, బలహీనత, నిజాయితీలేమి ప్రతిసారీ నీ లోపాన్ని కనుగొంటే నీలో దాగి ఉన్న సంపదను వెలికి తీసినట్లే.

నీ లోపాలను చూపించే విచక్షణ విజ్ఞత కలిగిన వారి సాన్నిహిత్యాన్నే కోరుకుంటే, వారు నీలో ఉన్న సంపదను వెలికితీస్తారు. - ధమ్మపద.

"అబ్బా, నాలో ఇంకా మరో లోపం దాగి ఉందే" అని విచారించేబదులు అందుకు విరుద్ధంగా అద్భుతమైన దానిని పొందానని కనుగొన్నానని సంతోషించు. లోపాన్ని పట్టుకుని గమనించినంతనే సమూలంగా లాగిపారేయాలి. యోగసాధకులు తప్పు తెలిసిన వెంటనే తీసివేసి త్రోసిపుచ్చి నాశనం చేసే శక్తిని కలిగి ఉంటారు, ఉండాలి.

పొరపాటును కనుగొనడం అంటే ఒక దానిని పొందడం. నీ అభివృద్ధినాటంకపరిచే ఆ పొరపాటును ఒక వెలుగు కిరణం నీలో ప్రవేశించి చక్క దిద్దుతుంది.

యోగసాధకులు ఈ బలహీనతను నీచత్వాన్ని సంకల్పలేమితనాన్ని జ్ఞానవంతులు కాగానే శక్తివంతులు కావాలనే తొందరపాటును అంగీకరించరు. బలహీనత తెలిసినప్పటికీ అలాగే కొనసాగించ యోగసాధనలో అంగీకరించరు. పైగా అది దాదాపు నిజాయితీ లేమి అంచున ఉన్నట్లే. అంత అపాయమని ఏ క్షణంలో గమనిస్తావో వెంటనే నిర్ణయించుకొని దానిని పెకలించి వేయాలి. మౌలికంగా జ్ఞానము, శక్తి ఒకటే - నీ అస్తిత్వంలోని ఏ భాగంలోనైనా చెడు సంకల్పనీడ ప్రవేశించినా అది నిన్ను బలహీనుడిగా, శక్తిహీనుడిగా చేస్తుంది. దానిని సమూలంగా నిర్మూలించాలి.

అజ్ఞానంలో తప్పుచేయడం పాపం కాదు, ప్రపంచంలో సర్వసాధారణంగా జరిగేదిదే కానీ తెలిసి చేస్తే అది చాలా తీవ్రమైనది. అంటే పండులో పురుగులా నీలో ఎక్కడో దాగి ఉన్నదాన్ని, వెంటాడి, వేటాడి ఎంత కష్టమైనా సమూలంగా పెకలించి వేయాలి. ఎంత చిన్న బలహీనతైనా సరే సమస్యలన్నింటికీ

మూలకారణమై కాలక్రమేణా సరిచేసుకోలేనంతగా నాటుకుంటుంది.

నీకు తెలియని లోపాలను తెలియచేస్తే సంపూర్ణంగా సంతోషించు, నిందించడానికి బదులుగా బలంతో నిర్మూలించావు గావున ఆనందించు. ఆ ఆనందమే బలహీనతలన్నింటినీ పారద్రోలే శక్తినిస్తుంది.

CWM 3 : 220-22

కృతజ్ఞతా ప్రార్థనే అత్యుత్తమమైన ప్రార్థన

ప్రార్థన పూర్తిగా బాహ్యమైనది. ఫలాపేక్షణకో, ఒక నమూనా ప్రకారమో ప్రార్థిస్తే అది ఒక సూత్రంలా నియమంలా ఉంటుంది. ఒక ఆకాంక్షను ప్రార్థనగా మలుచుకోవచ్చు కానీ ప్రార్థన కావలిగా ఉండేదే ఆకాంక్ష. తనను తాను మైమరచి పోయేటంత గొప్పది. ఏం కావాలనుకుంటున్నావో అందులోనే జీవించడం అదంతా దైవానికి సమర్పించుకోవటం. నీవు కోరుకున్నది లభించడానికి ప్రార్థించవచ్చు. కానీ నీకు లభించినదానికి కృతజ్ఞతగా ప్రార్థించడం అన్నింటికీ మించిన గొప్పది. అదే సరైన గొప్ప కృతజ్ఞతాభావన. దైవం కరుణతో నీకు ఏమి ప్రసాదించారో ఏం చేశారో, పరమాత్మలో నీవు ఏం చూశావో ఆ పరమాత్మని స్తుతించడం, సమర్పించుకోవడం ఇదంతా ప్రార్థనే. ఎవరికి వారు ముందే ఏర్పరచుకున్న భావాలతో గాక, అహంకార పూరితమైనది గాక ఖచ్చితంగా అన్నింటినీ మించి ఉత్తమమైనది.

CWM 5 : 141

అమోఘమైన ఆ పరమాత్మానుగ్రహాన్ని ఎప్పుడూ మరువకు

దైవసాక్షాత్కారం కోసం ఆశ్రమవాసి అతని జీవితాన్ని అంకితం చేసాడు. ఆ సాక్షాత్కారానికి నిజాయితీ, నమ్మకం, నమ్రత, కృతజ్ఞత, పవిత్రత చాలా అవసరం, అనివార్యము. ఈ సుగుణాలేవీ లేక పురోభివృద్ధి జరిగిందనుకుంటే అది కేవలం నటన, భ్రమే ప్రారంభదశలోనే అణగద్రొక్కబడుతుంది.

హృదయపూర్వకంగా దైవంతో ఐక్యమవ్వాలనే ఆకాంక్షతో అస్తిత్వమంతా నిండాలి - ఒక భాగం కావాలనుకోవడం మరొక భాగం వద్దనుకోవడం తిరస్కరించడం ఉండగూడదు. పేరు ప్రతిష్ఠలకోసం గాక అహంకారంతోగాక నిండుగా దైవాన్ని దైవం కోసమేననే సంకల్పంతో ఆకాంక్షించాలి.

వారి సమర్పణయందు వారికి విశ్వాసముండాలి, స్థిరత్వం ఉండాలి. ఒకరోజు విశ్వాసంతో ఉండడం - ఉండాలనుకొన్న విధంగా విషయాలు లేనందున విశ్వాసం కోల్పోవడం అనేది సమస్త సందేహాలకు తావిస్తుంది. సంశయంలో తగుల్కొనడం అనేది నిరుపద్రవంగా ఆడే ఆట కాదు. అంతరాత్మకు ముప్పు పట్టించే, బొట్టుబొట్టుగా పడే విషం అది.

అవతలి వ్యక్తి ఏదై వున్నాడో దానిని సరిగా ప్రశంసించడమే నమ్రత, జీవితంలో ఎన్ని విజయాలు సాధించినా ఆ పరమాత్మ ఆశయాన్ని నెరవేర్చడంతో పోలిస్తే అంతా శూన్యమే. వీటన్నింటికీ మించి పరమాత్మ నిర్దేశించిన మార్గాలను నిర్ణయించడం, దూషించడం వారి అసమర్థతకు నీచత్వానికీ పరాకాష్ఠ.

ఎంతటి అజ్ఞానైనా అవగాహన లేకున్నా, అహంకారైనా, అసమర్థత ప్రతీకారజ్వాలలున్నా భగవంతుని లక్ష్యాన్ని చేరుకోవడానికి అతి సులువైన తేలికైన దగ్గరమార్గం కృతజ్ఞతగా ఉండి ఎప్పుడూ దైవాన్ని విస్మరించకపోవడం.

వైట్‌రోజెస్, పుట. 35 *శ్రీమాత*

కృతజ్ఞత చూపే పద్ధతి

నిశ్చలమైన సమర్పణకు, కృతజ్ఞతా పూర్వక నివేదనకు మధ్య వ్యత్యాసం

ప్రశ్న : శ్రీమాతా పోయినసారి పాఠ్యాంశంలో భగవంతునిలో విశ్వాసమున్న వారు, (వారి దైవంలో) సంపూర్ణంగా ఆయనకే చెందుతారు. వారి జీవితంలోని ఘటనలన్నీ దైవ సంకల్పానికి వ్యక్తీకరణలుగా ఉంటాయి. వారు ఆ ఘనటలను ఒక నిశ్చల నివేదనతోనే కాక, కృతజ్ఞతతో అంగీకరిస్తారు. ఎందుకంటే వారికి ఎప్పుడు, ఏది సంభవించినా అది వారికి హితమయినదే అని విశ్వసించి ఉంటారు.

ప్రశ్న : శ్రీమాతా! నిశ్చలమైన నివేదనకు, కృతజ్ఞతా పూర్వక నివేదనకూ మధ్య వ్యత్యాసమేమిటి?

నిశ్చలము, కృతజ్ఞతా పూర్వక సమర్పణ? మీరొక ఆజ్ఞను స్వీకరించినపుడు, మీరు దానిని తితీక్షాభావంతో చేయవచ్చు. ఎందుకంటే సమర్పణ కావాలని సంకల్పం చేసుకున్నారు కనుక, మీరా ఆజ్ఞను అనుసరిస్తారు. అందులో ఏమాత్రం సంతోషం, ఆనందం లేకుండా ఎంతో పొడిగా, పైపైన మీరు మీతో అనుకుంటారు. 'నేనిది చేయాలని చెప్పబడింది, నేను చేస్తున్నాను "అంటే అడిగిన దానిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించటం లేదు. మీకివ్వబడిన విషయానికి అంటిపెట్టుకుని ఉండటానికి ఇష్టపూర్వకంగా కృషి చేయటం లేదు. ఇది తితీక్ష నివేదన. మీరు విధివ్రాతను అంగీకరించి ఫిర్యాదు చేయటం లేదు. ఎందుకంటే ఆ ఫిర్యాదు చేయకూడదని మీరు నిర్ణయించుకున్నారు కనుక. ఆ నిర్ణయం వలన కాక మరొక విధంగా అయితే మీరు ఫిర్యాదు చేస్తారు.

మరొక సందర్భం ఏమిటంటే ఎందుకు అనుజ్ఞ ఇవ్వబడిందో తెలుసుకోవటం దాని ఆంతరంగికమయిన అర్థాన్ని గ్రహించి, మీ పూర్తి సామర్థ్యంతో దానిని వ్యక్తీకరించాలని అనుకోవటం. జ్ఞానంతోనూ, ఆనందంతోనూ అది భగవంతుణ్ణి మీకు సన్నిహితం చేస్తుందని, సంపూర్ణమయిన తృప్తినిస్తుందని భావించటం. అప్పుడు మీకు సంతోషంగా, సంతృప్తిగా ఉండి సహకరిస్తారు. అది చాలా వైవిధ్యాన్ని కలిగి ఉంటుంది.

ప్రశ్న : నిశ్చల నివేదనలో వ్యక్తి ఆనందంగా, సంతోషంగా ఉండడా?

సాధారణంగా ఒక వ్యక్తి తనను గురించి తాను చాలా అతిశయాన్ని కలిగి ఉంటాడు. తానేదో చాలా ఉన్నతమయిన కార్యాన్ని చేస్తున్నానని భావిస్తాడు. ప్రశ్నించడం, అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం అనుసరిస్తాడు. కానీ తితీక్షా భావనతో ఉంటాడు. కనీసం అది మంచిదా, కాదా అని తనను తాను ప్రశ్నించుకోడు, చాలా ఉన్నతంగా భావిస్తాడు. గర్వంతో పొంగిపోతాడు. అలాంటి వారిక్కడ చాలామంది ఉన్నారు.

ప్రశ్న : అయితే అది నిజమైనసమర్పణ కాదు కదా?

రెండవ వ్యక్తి ఇంకా మెరుగు. అతనికి ఆ పని ఎందుకు చేస్తున్నానేది అర్థం చేసుకున్నానన్న తృప్తి ఉంటుంది. ఆ పనులను ఎంతో ఆనందంగా చేస్తాడు. వాటిని చేయడం ద్వారా దృఢమయ్యాననే భావనను కలిగి ఉంటాడు. కానీ మొదటి ఉదంతంలో వ్యక్తి తలను క్రిందకు మరింత క్రిందకు వంచి, నిరంకుశమైన యాజమాన్యం సర్వశక్తిమంతతతో తనను నలిపివేస్తున్నట్లు భావిస్తాడు.

CWM 6 : 63-64 — *శ్రీమాత*

ఉత్తమమైన మార్గమేమిటంటే దైవకృపను మీపై పని చేయనీయటమే. ఎపుడూ దానిని వ్యతిరేకించకుండా కృతఘ్నత చూపకుండా, ఎదురు తిరగకుండా, నిరంతరం దాని గమ్యమయిన వెలుగు, శాంతి, ఐక్యత, ఆనందాల వైపు దానిని అనుసరించాలి.

దైవ కృప చాలా తక్కువ మంది నుండి విరమించుకుంటుంది. ఎక్కువమంది తామే స్వయంగా దివ్యకరుణ నుండి ఉపసంహరించుకుంటారు.

SABCL 23 : 163 — *శ్రీఅరవిందులు*



కృతజ్ఞతలోని ఆనందం

దివ్యకృప ఉన్నత జ్ఞానంలో సంపూర్ణ విశ్వాసం

వ్యక్తిలో ఎంతో నైర్మల్యం నివేదనలో ఎంతో తీక్ష్ణత దైవకృప సర్వోన్నత జ్ఞానంలో సంపూర్ణమయిన విశ్వాసం ఉండాలి. మనకు హితమైనదేదో, మనకన్నా ఆ కృపకే ఎరుక అనే విషయాన్ని తెలుసుకొని ఉండాలి. ఒక వ్యక్తి తన ఆకాంక్షను ఆ దైవకృపకు సమర్పించినపుడు, నిజంగా తగినంత తీవ్రతతో సమర్పించినపుడు, దాని ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. కానీ వాటిని ఎలా చూడాలి అనేది తెలుసుకోవాలి. చాలామంది అది పూర్తిగా సహజమని భావిస్తారు. అది ఎందుకు జరిగింది, ఎలా జరిగింది అనేది చూడరు. 'సహజంగానే అది ఇలానే ఉండాలి' అని అనుకుంటారు.

అందువలన వాళ్ళు ఆనందాన్ని కోల్పోతారు. ఎందుకంటే అంతిమ విశ్లేషణలో ఒక వ్యక్తి కృతజ్ఞతతో నిండి ఉన్నప్పుడు దైవకృపకు అభివంద్యమై ఉన్నప్పుడు అది ఒక కొసమెరుపును ఇస్తుంది. ప్రతి అడుగు అడుగునా విషయాలు ఏ విధంగా, సరిగ్గా ఎంత ఉత్తమంగా ఉండాలో అలాగే ఉండటాన్ని చూస్తారు.

CWM 7 : 239

దైవసంపర్కంలోకి ప్రవేశించటానికి అత్యంత శక్తివంతమైన మాటలు

ప్రధానవిషయాలు రెండున్నాయి. ఉత్సుకతను రేకెత్తించే సామర్థ్యం. అది, ఏదైనా ఒక వ్యక్తిని అధికతరమైన లేక స్వల్పతరమైన అతని జడత్వం నుంచి అతనిని మేల్కొల్పి కొంత ఎక్కువగాగాని, తక్కువగాగాని పూర్తిగా అతడిని ఆ విషయంలోకి విసిరివేసేటటువంటిది. ఉదాహరణకు, తన కళకోసం కళాకారుడు, తన వైజ్ఞానిక శాస్త్రం కోసం వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు, సర్వ సాధారణంగా, ఎవరైతే సృష్టి చేస్తారో లేక నిర్మాణం చేస్తారో అటువంటి ప్రతి ఒక్క వ్యక్తికి ఒక ఉన్మీలనం ఉంటుంది. అది ప్రత్యేక నైపుణ్యపు ఉన్మీలనం, అతనిలో ఉత్సుకతను రగిల్చే ఒక ప్రత్యేక సంభావ్యత. ఎప్పుడైతే అది క్రియాశీలంగా ఉంటుందో, అస్తిత్వంలో ఏదో మేల్కొంటుంది, చాలామటుకు అస్తిత్వమంతా మొత్తం చేసే పనిలో పాల్గొనటమవుతుంది.

అది అలా ఉండగా, మరి కొంతమంది ఉంటారు. వారికి జన్మత: (స్వతస్సిద్ధంగా) కృతజ్ఞతాపూర్వక నైపుణ్యం ఉంటుంది. వారికి త్వరపడి ప్రత్యుత్తరమిచ్చే తీవ్రత ఉంటుంది. వారు ఆత్మీయ వెచ్చదనం, భక్తి, ఉత్సాహాలతో మొత్తం జీవితమంతటికీ, అత్యంత స్వల్పాతిస్వల్పమైన మూలకానికీ, అత్యంత చిన్న సంఘటనకూ వెనక ఉండే అద్భుతమని అనుభూతి చెందే ఏదో ఒక దానికి ప్రత్యుత్తరమిస్తారు, అన్నింటి వెనుక ఉన్న పరమోత్కృష్ట సౌందర్యమును లేక అపరిమిత దివ్యానుగ్రహమును అనుభూతి చెందేవారు వారు.

ఒక నిర్మల కృతజ్ఞతా జ్యోతి నిరంతరం మన హృదయంలో వెలుగుతూ

ఉన్నదనీ, కేవలం మనం చూసే విపరీతత్వం మాత్రమే కాకుండా దివ్యమనేదీ ఉన్నదని, దైవం ఉనికి ఉన్నదని. ప్రతి ఒక్కసారి లేశమాత్రమైనా స్పష్టంగాకాని లేక అస్పష్టంగాకాని నిన్ను దివ్య ఉనికి మహనీయ మహా వాస్తవికతతో సంపర్కంలోకి తేవటం జరిగితే, నీ హృదయం చాలా తీవ్రమైన, చాలా అద్భుతమైన ఒక ఆనందంతో, ఎటువంటి కృతజ్ఞతతో నిండిపోతుం దంటే అన్ని విషయాలలోనూ అత్యంతానందాద్భుత రసమున్న విధంగానే.

కృతజ్ఞత ఇచ్చే ఆనందానికి సమానమైనది మరేదీ లేదు. ఎప్పుడైనా ఒక పక్షిపాటను విన్నా, అందమైన ఒక పుష్పాన్ని చూసినా, ఒక పసిపిల్లను చూడటం తటస్థించినా, ఉదారమైన ఒక పనిని శ్రద్ధతో పరికించినా, అందమైన వాక్యాన్ని చదివినా, అస్తమిస్తున్న భాస్కరుణ్ణి చూసినా, అది ఎటువంటిదైనాగాని, ఇటువంటి భావోద్వేగం హఠాత్తుగా నిన్ను పైగొంటుంది - వాస్తవంగా చాలా గాఢమై, చాలా తీక్షణమైనది - ప్రపంచం దైవాన్ని అభివ్యక్తం చేస్తున్నదని, ప్రపంచం వెనుక దివ్యమైనదేదో ఉన్నదని.

కాబట్టి, కృతజ్ఞత లేని భక్తి పూర్తిగా అసంపూర్ణమైనదని, భక్తితోపాటుగా కృతజ్ఞత తప్పకుండా రావలసి ఉంటుందని నిశ్చయంగా నాకనిపిస్తున్నది.

CWM 8 : 39-40

కృతజ్ఞత మార్పు తలుపు తెరిచే ఒక మార్గం

ప్రశ్న : శ్రీమాతా! వ్యక్తి చేతన ఎలా మారుతుంది?

ఒక్కొక్కసారి ఒక ఉదారమైన చర్యను చూచినప్పుడు ఒక ప్రత్యేకమైనది విన్నప్పుడు, ధీరోదాత్తతను, ఔదార్యాన్ని లేదా ఆత్మ మహనీయతను ప్రత్యక్షంగా సాక్షిగా ఉండి చూచినపుడు, ఒక ప్రత్యేకమైన ప్రతిభను, విలక్షణమైన పద్ధతిలో ఎంతో అందంగా పనిచేసేవారిని కలిసినప్పుడు, వారి పట్ల ఒక రకమైన ఉత్సాహం లేదా ప్రశంస, ఒక రకమైన కృతజ్ఞత ఆకస్మికంగా వ్యక్తిలో మేల్కొంటుంది. ఒక కొంగ్రొత్త చేతనా స్థితికి అంతక్రితం తానెరుగని ఒకానొక స్థితికి తలుపు తెర్చుకొంటుంది. ఇది కూడా మార్గదర్శక సూత్రాన్ని పట్టుకొనే త్రోవే. ఇంకా వేలాది మార్గాలున్నాయి, ఇక్కడ చేయవలసింది మేల్కొని ఉండి వీక్షిస్తూ ఉండటమే.

CWM 8 : 405

కృతజ్ఞత రాత్రుల్ని తగ్గించుతుంది; కృతఘ్నత వెలుగుని మూసివేస్తుంది.

సాధారణంగా అస్పష్టతకు చెందిన కాలావధులు తరచుగా ఉంటుంటాయి, అవి చాలా సాధారణం; అలాంటప్పుడు హైరానా పడకుండా నిమ్మళంగా, నిశ్చలంగా ఉండి, ఇవి ఆధ్యాత్మికమైన రాత్రులని, ఇవి నిండైన పగటివెలుగుగా మార్చబడతాయని అర్థం చేసుకుంటూ ఉండాలి.

నీవు అట్లాగే శాంతంగా ఉండగలగాలంటే దైవం అందించే సమస్త సహాయానికిగాను నీ హృదయంలో ఆయన పట్ల కృతజ్ఞత ఉండాలి. అస్పష్టత దీర్ఘకాలం పాటు కొనసాగుతున్నప్పుడు, కృతజ్ఞత కూడా తెరమరుగవుతుంది. ఏది ఎలా ఉన్నా ఒక సత్వరమైన, సశక్తమైన తరుణోపాయం ఉంటుంది. అది ఎల్లవేళలా నీ హృదయంలో పవిత్రీకరణాగ్నిని జ్వలింపజేసుకొంటూ ఉండటం, అభివృద్ధికై ఆకాంక్ష, ఒక తీవ్రతతో కూడిన సమర్పణోన్ముఖ ఉత్సాహం. ఎవరు నిజాయితీపరులో వారందరి హృదయాల్లో, అగ్ని జ్వలింప బడుతుంది. నీవు మాత్రం దానిని కృతఘ్నత నివురుతో కప్పబడనివ్వకూడదు.

CWM 14 : 246-247

అహంకారం దానికేమి కావాలో, దానికేమి లేవో దానిగూర్చే ఆలోచించు కొంటూ ఉంటుంది. ఇదే దాని నిరంతర పూర్వాక్రమణం.

అంతరాత్మ దానికివ్వబడిందేమిటో ఎరిగి అంతులేని కృతజ్ఞతతో ఉండిపోతుంది.

CWM 14 : 257

మొత్తం లోకమంతా నాశనంగానీ, నా మోజులన్నీ తీర్చాలి. ఇదిగో ఇది అహంకారపూరితమైన మనస్సు ధోరణి దానితో నిబంధనల్ని అన్నింటిపైనా రుద్దడానికి చూస్తుంది. దైవం దృష్టికి నిబంధనలు, కోరికలు అన్నీ ఒక్కటే, ఏ తేడా లేదు. నిబంధనలు మనసు చాపల్యాలైతే, కోరికలు ప్రాణికం చాపల్యాలు.

CWM 14 : 342

మన కృతజ్ఞత దైవం యందు ఉండాలి.

ప్రశ్న : మాధుర్యమయీ! తన కృతజ్ఞతను మనిషి పట్ల, భగవంతుని పట్ల వ్యక్తపర్చగల ఉత్తమ విధానం ఏమిటి?

అసలెందుకు నీవు మనిషిని, భగవంతుణ్ణి ఒక చోట పెడుతున్నావు?

మానవుడు మూలత: దైవమే, కాని ప్రస్తుతం కొన్ని అరుదైన మినహాయింపుల్ని పక్కనపెట్టి చూస్తే అతడిలో ఉంటున్న దైవం పట్ల పూర్తి అచేతనుడుగా ఉన్నాడు; ఈ అచేతన పదార్థ జగత్తుకి చెందిన అసత్యాన్ని రూపొందిస్తుంది.

మన కృతజ్ఞత దైవం వైపుగానే ఉండాలని, నీకిది వరకే వ్రాసి వివరించాను! మనిషి విషయంలో ఒక సుహృద్భావాన్ని పరస్పర సహకార ధోరణిని కల్గి ఉండాలి.

చాలా ప్రగాఢంగా, తీవ్రంగా, నిరంతరాయంగా, పూర్తిగా దైవం పట్ల కృతజ్ఞత కల్గి ఉండటమే సంతోషంగా, ప్రశాంతంగా ఉండేందుకు సర్వోత్తమ మార్గం. మనిషి దైవం పట్ల తన కృతజ్ఞతను నిక్కమైన రీతిలో వ్యక్తపర్చడమే, ఆయనతో మమేకమవ్వడం.

CWM 16 : 313-14 *శ్రీమాత*

పుచ్చుకొనేవారు ఎవరైనా కాని, ఇచ్చే కానుక ఏదైనా కానీ, అది పరమాత్మయే, సర్వంలో ఉన్న సనాతనుడే. అతడే దాన్ని స్వీకరిస్తున్నాడు, అతడే దాన్ని అంగీకరిస్తున్నాడు. ప్రస్తుతం గ్రహీత దాన్ని తిరస్కరించినా లేక పట్టించుకోకపోయినా సరే. ఎందుకంటే పరమాత్మయే ఈ విశ్వాన్ని అధిగమించి ఉన్నాడు, మళ్ళీ అతడే ఇక్కడ ఉన్నాడు. ఇక్కడే మనలోనూ, ఈ ప్రపంచంలో, దాని ఘటనాక్రమంలోనూ దాగి ఉన్నాడు; అతడు సర్వజ్ఞ సాక్షీభూతుడుగా, మన క్రియలను స్వీకరించే వాడుగా, అలాగే వాటి రహస్య అధిపతిగా ఉన్నాడు. మన క్రియాకలాపాలు, మన ప్రయత్నాలు, ఆఖరికి మన పాపాలు, తడబాట్లు, వేదనలు, సంఘర్షణలు అన్నీ అస్పష్టంగానో లేదా ఎఱుకతోనో, మనకు తెలుస్తూనో, మనకు కనబడుతూనో లేదా తెలియకనో ముసుగులో ఉండి, ఏకైకుని చేత వాటి తుదిఫలితానికై పాలింపబడు తున్నాయి. సమస్తం, ఆయన అసంఖ్యాకరూపాల్లోనే ఆయన వైపుకే తిరిగి,

ఆ రూపాల గుండానే ఏకైక సర్వాంతర్యామికి సమర్పించుకొంటుంది. ఏ రూపంలో, ఏ భావస్ఫూర్తితో అయితే, మనం ఆయనను చేరుతామో ఆ రూపంలోనే, ఆ భావస్ఫూర్తితోనే నివేదనను స్వీకరిస్తాడు.

CWM 23 : 110

ప్రతి క్షణం, మనలోని ప్రతి కదలిక సనాతనుడికి ఒక నిరంతర, వినమ్ర ఆత్మనివేదనకు సంకల్పించుకోవాలి.

గొప్ప అసాధారణమైనవి, ఉన్నతమైన వాటికంటే అల్పమైన వాటిని, సర్వసామాన్యమైన వాటిని, తృణప్రాయమని తగ్గించిచూడక వాటిని నివేదిత కర్మలుగా ఆచరించాలి. మన వైయక్తికమైన స్వభావం మన అహం కంటే గొప్పదైన, మనకు అతీతంగా ఉన్న దానికి ఆంతరిక, బాహ్యానికి చెందిన ఏకైక చేతనాగతిలో సమర్పితమై జీవించాలి. ఏ కానుక ఎవరికి మనం బహూకరిస్తున్నామన్నది విషయమే కాదు. సమస్త జీవకోటిలో ఒకే ఒక దివ్యపురుషునికి సమర్పిస్తున్నామన్న చేతన మన కర్మలో ఉండాలి.

CWM 23 : 111 *శ్రీ అరవిందులు.*

కృతజ్ఞత ప్రకటించడానికి సర్వోత్తమ మార్గం

"అహం" తగ్గించుకోవడమే కృతజ్ఞతకు అతి ముఖ్యము. దీనితోపాటు "పరిణామశీలత" కూడా నిరంతరం కొనసాగాలి. ఇతరులు పరిణామం చెందే ప్రయత్నం చేస్తూ ఉంటే మనలో కూడా ఆ కోరిక బలంగా నాటుకుంటుంది. కాని కొన్ని సమయాలలో ఇతరుల ప్రవర్తన మనను తప్పుదారి పట్టించవచ్చును కూడా! అందువలన ఎవరికి వారుగనే పరిణామం చెందే ప్రయత్నం చేయాలి. ఇతరులతో సంబంధం పెట్టుకోగూడదు. ఈ రకమైన పరిణామం, అంటే 'అహం' తగ్గించుకుంటేనే, సుస్థిరమైన శాంతి, సంతోషాలు లభిస్తాయి. అట్టి పరిస్థితిలోనే వ్యక్తులు పరిణామం కోసం కృషి చేయటానికి సమ్మతిస్తారు. ఇట్టి విశ్వాసం వారిలో మేల్కొనాలి.

ఇతరులకు మనం చెప్పవలసింది ఒక్కటే : "శాంతి నిన్ను ఏలాలనుకుంటే 'అహం' అనే దాన్ని పారద్రోలు" అని నిజాయితీగా ఆకాంక్షిస్తే దైవసహాయం ఎప్పుడూ తోడుగా ఉంటుంది.

CWM 16 : 428

పరిపూర్ణ విశ్వాసంతోనూ, కృతజ్ఞతాభావంతోనూ దైవానికి సమర్పించుకోవటం :

జీవితంలో ఎదురయే అన్ని సమస్యలకు కారణం "కేవలం దైవసహాయం మీదనే ఆధారపడాలి" అని అనుకోకపోవటమే! భౌతిక చేతన దీనినే అర్థం చేసుకోవాలి.

యాంత్రికమైన విశ్వజగత్తులో మనలను విముక్తులను చేసేది కేవలము దివ్యశక్తియే. నూతన జాతి ఆవిర్భావానికి, అభివృద్ధికి ఈ 'విముక్తి' తప్పనిసరి. పూర్తి విశ్వాసంతో, కృతజ్ఞతాభావంతో మనకు మనంగా దైవానికి సమర్పించుకున్న నాడే అన్ని కష్టాలను అధిగమించవచ్చు.

CWM 16 : 433

ఆనందం కొరకే కృషి చేయటం :

ప్ర : మధుమయీ, మనం ఎంత కృషిచేసినా పురోభివృద్ధి లేకపోతే నిరుత్సాహపడతాము గదా! అప్పుడు ఏమి చేస్తే ఉత్తమం?

సమా : "నిరుత్సాహ పడకపోవటమే". నిరుత్సాహం ఎటూ దారితీయదు. మొదటగా మనం తెలుసుకోవలసింది ఏమిటంటే, "నిజంగా పురోభివృద్ధి అంటే ఎలా ఉంటుందో మనం తెలుసుకోగలమా?" అనేది.

సర్వసాధారణంగా మనకు తెలిసేది ఏమిటంటే కదలకుండా ఉన్నట్లు కనబడేది చాలాకాలం అట్లానే ఉంటుందనుకోవటం, అదే శాశ్వతం అనుకోవటం. ఇది సరియైన భావన కాదు. అది ఉన్నట్లుండి ముందుకు దూకడానికి సిద్ధపడుతున్న ప్రక్రియ కూడా కావచ్చును గదా!

సాధారణంగా మనం కాలాన్ని వారాలలో, నెలలలో, లెక్కిస్తాము. కాని, ఉన్నట్లుండి అంతర్గతంగా మనకు తెలియకుండా పనిచేస్తున్న మార్పు కూడా ఫలితానికి కారణం కావచ్చును గదా! యోగప్రక్రియ అంతా ఇట్లానే ఉంటుంది. పురోగతి సాధించాలంటే చేసే పనిని ప్రేమించాలి. కృషిలో ఆనందం, పురోగతిపై ఉన్న ఆకాంక్ష వాటికి అవే చాలు. ఫలితంతో దీనికి సంబంధం లేదు. చేస్తున్న దానిలో ఆనందం ఒక యోగం. ఫలితం, మనసుకు రాకూడదు. జీవితంలోనూ ఇంతే! ఫలితం మన చేతిలో ఉండదు. ఇదే

సక్రమమైన మార్గం.మన కృషి మనోభావాలు ఆలోచన అసంకల్పితా చర్యలు కేవలం ఆనందం కోసమే ఫలితం కోసం కాకూడదు.

ఫలితం గురించి ఆలోచించడం అంటే లాభనష్టాలను బేరీజు వేసుకోవడము. ఇది వ్యాపార ధోరణి. దీని వలన మన నిజాయితీ, నిరపేక్ష భావన హరింపబడతాయి.

పురోగతి కోసం మనం చేస్తున్న కృషికి కారణం మనలోని తపన, ఆకాంక్ష. ఇది నీలో చాలా అవసరం. సర్వేసర్వత్రా ఉన్న దివ్యచేతనకు నీవు అర్పించాల్సినది ఇదే. కృతజ్ఞత కూడా ఇదే. ఇక 'పురోగతి', 'ఫలితము' అనే వాటిని గురించి ఆలోచించకూడదు. పురోగతి నీ ఆకాంక్షపై ఆధారపడదు. సరియైన సమయంలో దానంతట అదే వస్తుంది.


ఇక గుర్తుంచుకోవలసిన అంశాలు రెండున్నాయి. ఫలితం గురించిన విషయంపై మనకు ఏమైనా అవగాహన ఉన్నదా? దైవం మీద పూర్తి నమ్మకం ఉంటే, మనం దైవానికి ఇవ్వగలిగినంతా ఇచ్చి, "దానికి బదులుగా ఆయన ఏమి ఇస్తాడు?" అనే విషయం ఆలోచించకూడదు. నిజంగా రూపాంతరం

నీ ప్రేమ ఆనందంతో మా హృదయాలను నింపు

నీ ప్రకాశ తేజస్సుతో మా మనసులను ముంచెత్తు

నీ విజయాన్ని ప్రభావవంతం చేసేలా మమ్మల్ని అనుగ్రహించు!

CWM 1 : 178 — శ్రీమాత





చెందాలనుకుంటే మనకు మార్గం, గమ్యం ఫలితంపై అవగాహన ఉండాలి గదా? కాని, మనకు ఆ విషయంలో ఏ అవగాహనా లేదు. మనకు తెలిసినదంతా ఊహ మాత్రమే! అది కూడా స్వల్పమైన, అల్పమైన, పైపైన గోచరించే భావాలే. అవి సాపేక్షమైనవి కూడా! ఫలితం ఎలా ఉండగలదో, ఎలా ఉండాలో మనకు లేశమాత్రం కూడా తెలియదు. అది వచ్చిన తరువాతనే అర్థం అవుతుంది. అప్పుడు వెనుదిరిగి చూచి, "ఇట్లా జరిగిందా? ఈ దిశగా పురోగమిస్తున్నానా?" అనుకుంటాము. జరిగిన తరువాత ఇట్లా అనిపిస్తుంది. అంతకుముందు మనం ఆలోచించినది, ఆశించినది, కేవలం అస్పష్ట భావనలే అని తెలుస్తుంది. అవన్నీ పైకి రేఖామాత్రంగా కనబడేవే! నిజమైన పురోగతితో పోల్చి చూస్తే అవన్నీ అపరిపక్వమైన భ్రమలే!

మొదటగా తెలిసేది ఏమిటంటే మనది కేవలము 'ఆకాంక్ష' మాత్రమే

అని అర్థం అవుతుంది. ఆధ్యాత్మిక ఫలితాలపై అవగాహన ఉండదు. అది దైవానికి మాత్రమే తెలుస్తుంది.

రెండో విషయం ఏమిటంటే సాధకుడు, "నేను నా కృషి చేస్తున్నాను, దాని ఫలితంగా నేను పురోగమించాలి. లేకపోతే నేను దైవం కోసం ఏ త్యాగమూ చేయను" అనేది. ఇట్లా గనుక మనం తీర్మానిస్తే అది ఇచ్చి, పుచ్చుకోవటం అవుతుంది. ఇది ఒక విధమైన వ్యాపార ధోరణి! కేవలం 'వ్యాపారమే' అవుతుంది!

ఫలితం అప్రయత్నంగా జరిగే విషయం. ఇంతకంటే (అంటే ఫలితంపై దృష్టిలేని) మేలైన సాధన, సమర్పణ ఇంకొకటి ఉంటుందా? ఇది మాత్రమే ప్రయోజనకరమైనది.

CWM 9 : 316 - 18 *శ్రీమాత*

కృతజ్ఞతా భావం : మూసిన తలుపులు తీసి మనను దివ్యకారుణ్యంతో ముంచి ఎత్తేది.

CWM 14 : 154

మానవుడు కొంచెం తెలివిగా మారినపుడు అతను దేని గురించీ ఫిర్యాదు చేయడు. అన్ని అంశాలను అతని సంపూర్ణ దయ వ్యక్తీకరణగా దైవం పంపినట్లుగా భావిస్తాడు. మనం ఎంతగా శరణు పొందుతామో, అంత, మరింతగా మనం అర్థం చేసుకుంటాము. మనమెంత కృతజ్ఞతాపూర్వకంగా ఉంటామో అంత సంతోషంగా ఉంటాము.

CWM 10 : 342 *శ్రీమాత*

కృతజ్ఞతతో దైవాన్ని స్మరించుట

శ్రీ అరవిందుల స్మృతులపై ధ్యానించండి

ఈ సాయంత్రం ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు బదులుగా శ్రీ అరవిందుల స్మృతులపై మనం ధ్యానించాలని నేను అభిలషిస్తున్నాను. మనలో, వాటిని సజీవంగా నిలుపుకొనుట, వారి ప్రకాశవంతమైన, సజీవమైన క్రియాశీలక చేతనతో వారు చేసిన ఇప్పటికీ చేస్తున్న కార్యాల పట్ల మనం చూపవలసిన కృతజ్ఞతాక్రమంలో ఇది దోహదపడుతుంది. ఈ ఉన్నత జ్ఞానం గురించి భూమిపై ప్రకటించుటకు మాత్రమే కాకుండా దానిని గ్రహించుటకు, గ్రహించుటను కొనసాగించుటకు వారు అవతరించారు. రేపు వారి జన్మదినోత్సవం, విశ్వచరిత్రలో శాశ్వతమైన జననం.

CWM 9 : 172

వారి బోధనలు జాగ్రత్తగా అర్థం చేసుకోండి, ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించండి

వారి బోధనలను జాగ్రత్తగా అర్థం చేసుకొనుట, ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించుట వారు దయతో భూమికి తీసుకువచ్చిన ప్రకాశం, జ్ఞానం, శక్తి అంతటికీ మనం కృతజ్ఞత చూపుటయే నిజమైన ఉత్తమ విధానం.

వారి బోధనలు మనలను చైతన్యవంతులను చేసి మార్గదర్శకత్వం వహించాలి. దానికి నేడు మనం చేయలేము, రేపు చేద్దాము. విశ్వాసంతో సరయిన దృక్పథాన్ని అవలంబిద్దాం. అదే నిజమైన జన్మదినోత్సవం అవుతుంది.

CWM 13 : 16

శ్రీ అరవిందులకు మన కృతజ్ఞత వ్యక్తీకరించడానికి వారి బోధనలను జీవితంలో ఆచరించడంకంటే ఉత్తమంగా ఏమీ చేయలేము.

CWM 13 : 28

ప్రశ్న : 'ఆశ్రమ నిజమైన బిడ్డ'గా అనిపించుకునేందుకు అవసరమైన లక్షణాలు ఏమిటి?

చిత్తశుద్ధి, ధైర్యం, క్రమశిక్షణ, సహనశీలత, దైవకార్యం పట్ల సంపూర్ణ విశ్వాసం, దైవ అనుగ్రహం పట్ల అచంచల నమ్మకం. వీటినన్నింటినీ సహనం, పట్టుదల, నిరంతర ఆకాంక్ష, అపరిమిత ఓరిమితో సాగించాలి.

CWM 13 : 113

కృతజ్ఞత అర్థం

ఇదీ కృతజ్ఞత అర్థం. దైవం ఉన్నాడు, ఒక అద్భుతమైన అనుభూతితో ఉత్కృష్టమైన ఆనందం మనలను ముంచివేస్తోంది. మనము మనలను మహోన్నత భగవంతునికి ప్రశాంత ఆరాధనలో సమర్పించుకొందాం.

ది సుప్రీమ్, పుట. 63

ప్రశ్న : శ్రీమాతా, నేను ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటాను, మీ పట్ల నా కృతజ్ఞత ఎట్లా వ్యక్తం చేయగలను?

నా పట్లా!... ఆహా! ఇది ఒక ప్రత్యేక అంశం. నాకు హక్కులేదు. ఆ ఇబ్బందిని ఎవరూ తీసుకోరు. ఒక ఇబ్బంది, అడ్డంకి లేదా దాడి జరిగితే, నాకు ప్రార్థన, సహాయం కోసం అభ్యర్థన ఇలా పంపుతారు! "నన్ను రక్షించు. దయచేసి నన్ను కాపాడండి" లేదా ఆ ఇబ్బందులను దాటేందుకు "శ్రీమాతా, నాకు సహాయం చెయ్యి. మమ్మల్ని కాపాడేందుకు మీ హస్తాలను అందించు. మీ కృపను మాపై వర్షింపజేయి. మాపై దయజూపు" అంటూనే వేడుకుంటారు. అపుడు కృప తన పనిని పూర్తి చేసినపుడు దయామయశక్తి అయిన ఆమె... అపుడు, వారికొరకు నేను నిరంతరం పూర్తిచేసిన సహస్రానేక పనులకు కృతజ్ఞతాపూర్వక పదమైనా ఉండదు. నేను వారిని రక్షించిన లేదా వారి కొరకు ఇబ్బందిని తొలగించినపుడు ఆ తరువాత ఒక మాట కూడాఉండదు. కృప వారి కోసం అన్ని ఇబ్బందులను అధిగమించినప్పటికీ... వారిని కాపాడి, సంరక్షించి అన్ని ఇబ్బందులను అధిగమింప జేసినప్పటికీ... ఒక్క పదం గూడా దిగువనుండి పైకి రాదు. వెంటనే మరచిపోతారు. ఇబ్బందులనుండి వారిని ఒక బలవత్తరమైన శక్తిబయటకు లాగినదని, అదిలేకుండా వారు కాపాడబడి ఉండేవారు కాదని, వారు ఏ విధంగా సురక్షితంగా, ప్రశాంతంగా ఉన్నారో కూడా గమనించరు. మరచిపోతారు. వారిపై ఒక జాడ కూడా లేకుండా పోతుంది. వారిని రక్షించిన ఆశ్చర్యజనకమైన అద్భుత ఘటనను వారు

గుర్తుంచుకోరు... కృతజ్ఞతాపూర్వక దృక్పథం వాస్తవంగా ఉపేక్షించబడినది. ప్రపంచంలో అది కనబడటం లేదు. ఆఖరికి అది చాలా అరుదైనదిగా మారిపోయింది! కృతజ్ఞతాపూర్వకంగా ఉండుట! అదే వ్యత్యాసం.


ది సుప్రీమ్, పుట. 59-60 — *శ్రీమాత*

కృతజ్ఞత అది ఒక అంతరాత్మిక సంవేదన. అంతరాత్మ వికసనానికి సహాయం చేసే అంతరాత్మికమైనదంతా కలిపి కృతజ్ఞత. ఆత్మను పుష్పింప జేయుటకు సహాయం చేస్తాడు. ఆధ్యాత్మిక కోణంలో భావావేశం ఎటువంటి తప్పుకాదు. అయితే మార్గంలో అది ఒక ప్రతిబంధకంగా మారకూడదు.

SABCL 24:768

మీ ఆకాంక్షలను, మీ కృతజ్ఞత లేదా మీ ఆరాధన కోసం, మీరు చేయాలనుకుంటున్న పురోగతిని వ్యక్తపరుస్తూ ప్రతిరోజూ ఒక ప్రార్థనను వ్రాయాలి. అది దీర్ఘంగా ఉండవలసిన అవసరం లేదు, కొన్ని పంక్తులు మాత్రమే చాలు; అది మిమ్మల్ని మీరు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. మీరు శ్రీ అరవిందులతో, నాతో నేరుగా మాట్లాడుతున్నట్లు వ్రాయాలి. తద్వారా మీరు శ్రీ అరవిందులతో నాతో సాన్నిహిత్యాన్ని సృష్టించుకోగలుగుతారు.

వైట్ రోజెస్, పుట. 35 — *శ్రీమాత*



దివ్యకృతజ్ఞత - రెండు కథలు

శ్రీమాత మార్చి **29, 1914**న మొదటిసారిగా శ్రీ అరవిందులను కలుసుకున్నారు. ఆమెకు ఇచ్చిన సూచనలను అనుసరించి, ఆమె మధ్యాహ్నం **3.30** గంటలకు శ్రీ అరవిందులు నివసించే ఇంటికి చేరుకున్నారు. ఆమె వీధిలో ఒక వ్యక్తిని ఇలా అడిగారు "అరబిందోఘోష్ ఎక్కడ నివసిస్తున్నారు?" అతను నిశ్శబ్దంగా "గెస్ట్‌హౌస్" తలుపు వైపు చూపించాడు. శ్రీమాత ఈ వ్యక్తి పేరు చిరునామాను ధృవీకరించుకొన్నారు. ఆ తర్వాత, అతని జీవితాంతం ప్రతినెలా, శ్రీమాత అతనికి కామేశ్వర్ ద్వారా నిర్ణీత మొత్తాన్ని పంపించారు. తర్వాత దర్శన దినాలలో వారిని చూసేందుకు కూడా అనుమతించారు. అతను సాక్షాత్తు భగవంతుని నివాసాన్ని తనకు సూచించినందుకు కృతజ్ఞతతో అతనిని చూసుకున్నానని శ్రీమాత చెప్పారు.

శ్రీమాత బట్టలు కుట్టడం

మరమ్మతు చేయటం అలవాటు చేసుకున్న ఒక సాధికను ఒకసారి రుమాలును డార్నింగ్ చేయమని అడిగారు. (డార్నింగ్ - నూలును అల్లడం ద్వారా రంధ్రం సరిచేసే విధానం). ఆమె శ్రీమాత సహచరి అయిన దత్తాతో ఇలా చెప్పింది "ఈ రుమాలు చాలా తరచుగా డార్నింగ్ చేయడం వల్ల అసలు పదార్థం లేకుండా పోయింది". దత్తా సమాధానం, "ఫర్వాలేదు, ఒకసారి నేను అమ్మతో చెప్పాను, ఈ చేతిరుమాలు చాలా చిరిగిపోయిందని". "నేను దానిని ఒకవైపుకు మాత్రమే ఉంచుతూ వాడుతున్నాను. ఇది నాకు చాలాకాలం, చాలా చక్కగా ఉపయోగపడింది, ఇప్పుడు మీరు దానిని విసిరివేస్తున్నారు" అన్నారు అమ్మ. ఈ మాటలతో శ్రీమాత తన కుర్చీలోంచి తటాలున లేచి, రుమాలును తీసుకుని ఒడిలో పెట్టుకున్నారు. అప్పటినుంచి నేనేం మాట్లాడలేదు.

మోర్ విగ్నెట్స్ ఆఫ్ శ్రీ అరొబిందో అండ్ ది మదర్, పుట. ***37,45***

కృతజ్ఞతపై సూత్రాలు

అన్ని పరీక్షలకు కృతజ్ఞతతో ఉండండి, అవి దైవానికి దగ్గరి దారి. మీ హృదయం సంతోషంగా ఉండాలంటే దానిని ఎల్లప్పుడూ కృతజ్ఞతతో నింపండి. కృతజ్ఞత అనేది దైవానికి నిశ్చయమైన మార్గం. నేను ఇచ్చే దాన్ని సంతోషంగా స్వీకరించడం స్వార్థం కాదు. అహంకారానికి సంతోషకరమైన కృతజ్ఞతకంటే మెరుగైన నివారణ మరొకటి లేదు.

దైవం మీకు ఇచ్చిన దానిని ఎల్లప్పుడూ ఆనందంగా స్వీకరించండి.

మీ కృతజ్ఞతను కొనసాగించడం చాలా కష్టం; ఒకసారి అది చాలా బలంగా వస్తుంది మళ్ళీ అది వెనక్కు వెళుతుంది. మీకు కృతఘ్నత ఉన్నప్పటికీ భగవంతుడు ప్రతి దానిని సహించగలడు ఎందుకంటే ప్రతిదీ ఎందుకు, ఎలా అన్నది అతనికి పూర్తిగా తెలుసు. మీరు ఒక నిర్దిష్ట పని ఎందుకు చేస్తున్నారో ఆయనకు తెలుసు. అతనికి ఆ పని పూర్తిగా తెలుసు అందుకే అతను దానిని సహించగలడు.

ఒక జీవి గొప్పతనం కృతజ్ఞతా సామర్థ్యం ద్వారా కొలవబడుతుంది.

CWM : 14 : 25, 154-155 — *శ్రీమాత*

Vol. 52, No. 6
June 2022

Date of Publication
1st June 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Flower on the Cover:

Gratitude

It is you who open all the closed doors and allow the saving Grace to enter.

(Significance and explanation given by the Mother)

Botanical name: Ipomoea carnea

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

You must keep your aspiration steady and
be patient in your endeavour —
and you are sure of success.

The Mother



అఖిల

అఖిల భారత పత్రిక

జూలై 2022

దైవారాధనలా కర్మ

విషయ సూచిక

సంపాదకీయ సూచన

జూలై **2022** : శ్రీ అరవిందుల యోగంలో కర్మలకు చాలా ప్రాధాన్యత ఉన్నది. ఈ యోగం మానవసేవపై గాని లేక యేదైనా మానసిక ఆదర్శంపై గాని పట్టుబట్టదు. కాని దైవాన్ని సేవించడం మీదే ఒత్తి చెప్తుంది. రాజసికాహంకారంపై ఒక తెరను వేసే విధంగా, తరచుగా పరోపకారం తయారైనప్పటికీ, మానవసేవ మనలను విశాలం చేస్తుంది. మరీ పూర్తి మానవ స్థితికి మనలను కట్టిపడవేసి ఉంచే ఒక, మహా అయితే, సాత్త్విక భ్రమ అవుతుందది. భువిపై తన పెన్నిధులనన్నింటినీ గ్రుమ్మరించ వీలుగా దైవానికి ఒక ప్రవాహమార్గంగా, ఒక పనిముట్టుగా అవ్వడం ద్వారా మనం, మన మానవ సూత్రానికతీతులం గావడమనే దాన్ని గురించి ఈ యోగం చెప్తుంది. ఆరాధనగా మారే కర్మల ద్వారా మన మొత్తం అస్తిత్వపు ప్రార్థన ద్వారా దీనిని అత్యుత్తమంగా చేయవచ్చు. దైవాన్ని సేవించడం వల్ల మన మానవ చేతన, క్రియా శీల దైవ చేతనతోనూ, దాని రూపాంతరీకరించు శక్తితోనూ సంపర్కంలోనికొస్తుంది. పూర్ణయోగపు ఈ పార్శ్వానికి ఈ సంచికనంకితం చేసాం.

అనువాదం : కె.వి.రావు

9849929254



ఓ దివ్యప్రేమా, అత్యున్నత విజ్ఞానమా, పరిపూర్ణ ఏకత్వమా! రోజంతా ప్రతిక్షణమూ నిన్నే తలుస్తాను. నిన్నే పిలుస్తాను. మరే కోరికా లేదు. కేవలం నిన్నే ఆశ్రయించి, నీ సేవకై అంకితమైన పరికరాన్ని, పరికరాన్ని మాత్రమే!

ఈ భావనే నా జ్ఞప్తిలో ఎప్పుడూ ఉంటుంది. నా చేతన నీలో లీనమౌగాక! నీ దైవ భావనను దర్శించనీ. ఆ భావనతోనే నేను ప్రతి విషయాన్నీ అవగాహన చేసికొందునుగాక!

ఓ దైవమా, నీ సార్వభౌమాధికారము ప్రకటితమౌగాక; నీ కార్యక్రమము సఫలమౌగాక! నీ సేవకుడు నీ సేవకే అంకితమౌగాక. నానుండి "నేను", "నా" అనేవి శాశ్వతముగా తొలగిపోవును గాక. నా అస్తిత్వమెల్ల కేవలము నీ సాధనముగా మాత్రమే మిగిలియుండును గాక!

CWM 1 : 134 — *శ్రీ మాత*

నిజమైన సేవ

దైవారాధనలా కర్మ

ఇప్పుడే ప్రారంభం అవుతున్న మాసాన్ని ఈ ఉదయమే వీక్షించాను. ముమ్ముందు నిన్ను ఎలా సేవించుకుంటానో అనిపించింది. నిశ్శబ్దంలో కూడా ఏవో ధ్వనులు అస్పష్టంగా వినిపించాయి. ఇలా వినిపించింది :

"ఇతర పరిస్థితులు ఎంత స్వల్పమైనవి. నీవు ప్రాకులాడతావు? మరింత సరళంగా ఉండు, మీ పాత నమ్మకాన్ని అభివృద్ధి చేసుకో. మనం మిగతా విషయాలలో ఇబ్బందులు పడకుండా ఉండటమే అసలైన కర్తవ్యం. సరియైన కర్తవ్యం చేపట్టలేదే అని మథన పడటం, చెడు తలపులు తెచ్చినంత శిక్షను తెచ్చిపెడుతుంది. నిశ్చల జలధిలోని ప్రశాంతత మాత్రమే నీలోని అసలైన సేవా భావాన్ని తెలుసుకునేలా చేస్తుంది".

ఈ జవాబు స్వచ్ఛమైన కాంతిరేఖలా స్వచ్ఛంగా ఉంది. విషయం కొట్టవచ్చినట్లు సునాయాసంగా అవగాహనలోనికి వచ్చింది. నిశ్చలమైన జలధిలో తేలుతున్నట్లు అనిపించింది. నాకు ఆసాంతం అవగతమైంది. సరియైన వైఖరి ఎలా ఉంటుందో తెలిసింది.

ఇక నేను కోరాల్సింది ఒక్కటే. "ఓ ఉన్నత అధిపతీ, నా సర్వోన్నత గురువర్యా, ఇదే స్థితిలో నిరంతరం ఉండేలా నాకు స్పష్టమైన అవగాహన ప్రసాదించు."

బిడ్డా నిన్ను నీవు బాధించుకోవద్దు.

ప్రశాంతం; శాంతం; శాంతం.

CWM 1:26

ఇదే స్వచ్ఛమైన తేజోవంతమైన జవాబు. వివరిస్తున్న స్థితిని ఏ సమస్య లేకుండా వివరించింది. నేను లోతైన జలాల్లో ప్రశాంతంగా తేలిపోతున్నట్లు అనిపించింది. ఉత్తమమైన వైఖరి ఏమిటో నాకు స్పష్టంగా తెలిసింది.

ఓ ఉత్తమ అధిపతీ, నా అత్యున్నత గురువర్యా. నాకు స్పష్టమైన దారి చూపు. తగినంత శక్తిని ప్రదానం చేయి. స్పష్టమైన దారి చూపు. నేను ఇదే స్థితిలో ఉండాలి.

CWM 1:20

"నీవు భగవద్గీతలో కర్మయోగసారాన్ని అందిపుచ్చుకోవాలంటే ముందుగా నిన్ను, నీ అస్తిత్వాన్ని సమస్యలను అత్యున్నత చేతనలో లీనం చేయి. ఒక సమున్నతా శక్తి ఈ ప్రపంచాన్ని నడిపిస్తున్నదని గ్రహించు. జరుగ వలసిన కార్యక్రమానికి నీవొక సాధనంగా మారు. అది చిన్నదైనా, పెద్దదైనా కావచ్చు. మార్గం ఏదైనా దానిని పూర్తిగా అంగీకరించి, నీదైన ఇచ్ఛను పూర్తిగా సమర్పించు. విచ్ఛిన్నమైన, అస్థిరమైన చిత్తముతో జీవితంలోనూ, యోగంలోనూ విజయం సాధించలేవు"

చేస్తున్న పని ఏదైనా అది 'గీతా' సారాన్ని సాధించే ప్రయోగశాలయే అని భావించాలి"

CWSA 29:238

కర్మల ద్వారా సాధన

నిష్కామ కర్మ : తొలినియమం

కర్మ చేయడంలో 'కోరిక' అనేక రూపాలలో ఎదురౌతుంది. కాని అన్నింటికంటే బలమైన కోరిక ప్రాణికానికి సంబంధించినది. అది కేవలం ఫలితం వైపే చూస్తుంది. ఇది 'ఆత్మానందానికి' దోహదపడవచ్చు. తన భావాలకు గాని, ఇతర ఆశయాలకు గాని, అహంకార జనిత భావోద్రేకాలకు గాని తృప్తిని కలిగించవచ్చు. ఇందువలన "నేను విజయం సాధించాను" అనే గర్వం కూడా వస్తుంది. మరో విధంగా చూస్తే అటువంటి సంతృప్తి భౌతిక, ఆర్థిక విషయాల కోరికలకు సంబంధించినది కావచ్చు.

ఏతావాతా ఇవ్వన్నీ అహంకారం నుండి పుట్టినవే! ఇవి మనలను భ్రమలకు గురిచేస్తాయి. మనం వాటి ప్రభావంలోనికి వస్తాము. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వచ్చినంత సంతృప్తి వస్తుంది. నిజానికి మనం వాటి వలన ఒక విధంగా ఉచ్చులో పడతాము. అది చిన్నదో, పెద్దదో కావచ్చు. కాని అది గ్రుడ్డి విశ్వాసాలకు సంబంధించినదే అని చెప్పక తప్పదు. అదే ఇప్పుడు ప్రపంచాన్ని నడుపుతున్నది. ఈ కారణం వలననే భగవద్గీతలో "ఫలితం మీద దృష్టి పెట్టకు" అని శ్రీ కృష్ణుడు ఉద్బోధించాడు. అదే 'నిష్కామ కర్మ'

CWSA 23 : 102

'సమత'యే కర్మయోగానికి పరీక్ష :

కర్మయోగం విధించే నియమం వలన మనలో సమతౌల్యాన్ని సాధించటం జరుగుతుంది. ఫలితాలు ప్రతిచర్యలు ఏ విధంగా ఉన్నా వాటిని పట్టించుకోగూడదు. అదృష్ట దురదృష్టాలు, గౌరవాగౌరవాలు, కీర్తి, అవమానాలు, జయాపజయాలు, ఆనంద, ఆవేదనలు మనలను కుదిపివేయకూడదు. మనపై ఏ ప్రభావము చూపకూడదు. మనసు మీద గాని, నాడీ వ్యవస్థతీరులో గాని ఏ మార్పూ రాకూడదు. అప్పుడే 'భగవద్గీతలో' చెప్పిన పరిపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించినవారము అవుతాము. దీనికి ప్రత్యామ్నాయం లేనే లేదు. దీనికి భిన్నంగా ఏ స్వల్ప మార్పు ఉన్నా క్రమశిక్షణలో లోపం ఉన్నట్లే. మనలోనే ఏదో అజ్ఞానము, ప్రతిబంధకము ఉన్నదన్నమాట!

CWSA 23 : 103

దివ్యత్వంవైపు తొలి అడుగు :

అసలు మనం ఎలా ప్రారంభం కావాలి? ఎందుకంటే సాధారణంగా మానవులు శారీరక, ప్రాణిక, మానసిక కోరికలతోనూ, అవసరాలతోనూ పనిచేయటం ప్రారంభిస్తారు. భౌతిక, ఆర్థిక అత్యాశలూ, కీర్తికండూతి, మానసిక సంతృప్తి, అధికార దాహం, ఆనంద పిపాస కూడా ఉండవచ్చు. ఇంతేగాక నైతిక, సాంఘిక సేవలు కూడా ఇందుకు దోహదం చేస్తాయి. తాను నమ్మిన మత సిద్ధాంతాలను, రాజకీయ పార్టీల ఆశయాలను ప్రచారం చేయాలనే తహ తహ కూడా కార్యక్రమాలకు కారణభూతమవుతుంది. ఈ కారణాలు ఏవీ లేకపోతే అసలు కర్మలే ఉండవు.

భగవద్గీత ఏమి బోధించిందంటే కర్మ దైవపరంగా, దైవముఖంగా సమర్పణా భావంతో జరగాలి. అది కూడా దైవావేశంలో జరగాలి. కర్మలు దైవానికి సమర్పణలుగా మారాలి. మన మనసు, ఇచ్ఛ, హృదయము, అవగాహన,జీవితము, పరమాత్మకే సమర్పించి, దైవప్రేమ మాత్రమే మనకు ప్రేరణ కావాలి. ప్రేరణ రూపాంతరం చెందితే అదే కీలకమైన భావన అవుతుంది. అదే ఏకతా భావన పునాది. అదే ప్రేమ. అదే విజ్ఞానం.

శాశ్వతంగా ఉన్న ఇచ్ఛ కర్మలను నడిపిస్తుంది. ఈ ప్రయత్నానికి యాజమాన్యం వహిస్తుంది.

సమత, కోరికలనుండి విముక్తి కర్మలకు నిజమైన ఫలితాలు. సర్వోన్నత దైవానికి త్యాగం చేసినప్పుడే మనం దైవత్వ దిశగా తొలి అడుగు వేయగలం.

CWSA 23 : 104-5 - *శ్రీ అరవిందులు*

ప్రాణిక అస్తిత్వ పరివర్తన

అగ్ని ప్రభావం వల్ల జరిగే నీ ప్రాణిక అస్తిత్వ పరివర్తనకు సంబంధించిన చెప్పుకోదగ్గ గుర్తు, నీ ఇబ్బందులను, ఆటంకాలను చిరునవ్వుతో ఎదుర్కోగలగడం. ఇప్పటి నీవు చేరవలసి ఉన్నచోటికింకా చేరుకోలేక పోయినందున, నీ పొరపాట్లకు చింతిస్తూ, అంతా కుప్పకూలిపోయిందని బాధపడ్తూ, విషాదంలో మునిగిపోయి ఉండనవసరంలేదు. ఆ కుంగుబాటును చిరునవ్వుతో చెదరగొట్టివెయ్యి. వంద పొరపాట్లైనా నిన్నేం చేయలేవు. తప్పు చేసానని చిరునవ్వుతో గుర్తించు. ఆ తప్పును భవిష్యత్తులో తిరిగి చేయకుండేందుకు చిరునవ్వుతో తీర్మానించుకో. నీకు నిరుత్సాహం కలిగించినపుడు సంతోషం పొందే అపకార శక్తులు సృజించేవే, సమస్త కుంగుబాటు, అయోమయస్థితులు. నిజానికి వినమ్రత ఒక విషయం, కుంగుబాటు మరో విషయం. మొదటిది ఒక దివ్యచలనం, తరువాతది ఒక చాలా అనాగరిక అంధకార శక్తుల ప్రకటనం. అందుచేత సంతోషంగా నీ కష్టాలను ఎదుర్కో, రూపాంతరీకరణ మార్గం మీద అడ్డగించే ఆటంకాలను, చెదరని సంతసంతో ఎదుర్కో. శత్రువును మట్టుబెట్టడంలో అత్యుత్తమ విధానం అతని మోములోనికి నవ్వుతూ చూడటమే! రోజుల తరబడి ఒడిసి పట్టుకొని, పోరాడినప్పటికీ అతడు తరగని శౌర్యాన్ని ప్రదర్శిస్తూనే ఉండవచ్చు. కాని అతనిని చూచి ఒక్కసారి నవ్వు, అంతే, ఇహ చూసుకో అతడు దౌడుతీస్తాడు. దైవంపై దృఢనమ్మకంతో విశ్వాసంతో నవ్వే ఒక నవ్వు, మనిషికి సాధ్యమయ్యే గొప్ప విధ్వంసక శక్తి. అది శత్రుసైన్యాన్ని చెల్లాచెదురు చేస్తుంది. అతని అధికార గణంలో ప్రమాదకర భయాన్ని విస్తరింపజేస్తుంది. విజయవంతంగా నిన్ను ముందుకు తీసుకుపోతుంది.

సాక్షాత్కార ప్రక్రియలో పరివర్తన చెందిన ప్రాణికం సంతోషాన్ని పొందుతుంది. ఆ ప్రక్రియలో ఇమిడి ఉన్న సమస్త ఇబ్బందులను ఆనందాను భూతితో అంగీకరిస్తుంది. పరమ సత్యాన్ని దానికి చూపినప్పటికంటె, దాని

నిమ్న స్వభావంలోని అసత్యతను నగ్నంగా దానికి చూపించినప్పటికంటె అధిక సంతోషాన్నదెన్నడూ పొందలేదు. తన వీపు మీద ఏదో భారాన్ని మోసుకుపోతున్నట్లుగా అది యోగాన్నాచరించదు. అదొక ఆనందదాయకమైన వ్యాపకంగా చేస్తుంది. రూపాంతరీకరణకదొక షరతు అయినట్లైతే, అత్యంత దుర్గమమైనదాన్ని సైతం సహించనిష్టపడుతుంది. పితూరీ చేయకుండా, సణగకుండా, అది సంతోషంగా సహిస్తుంది, ఎందుకనంటే, అది ఆ విధంగా చేసేది దైవంకోసం గదా! విజయాన్ని చేజిక్కించుకొంటాననే అచంచల విశ్వాసం దానికుంటుంది. పరివర్తనకు సంబంధించి శ్రీ అరవిందులచే స్వీకరించబడిన మహా కార్యం చివరకు విజయంగా పర్యవసిస్తుందనే తన నమ్మకంలో, క్షణికమైన ఊగిసలాట కూడా ఎన్నడూ ఉండదు. ఎందుకనంటే అదే నిజానికి వాస్తవంగనుక. మన చేతిలో ఉన్న పనికి సంబంధించిన పర్యవసాన్ని గురించి లేశమాత్ర సంశయం కూడా ఉండదు. కేవలమది ఒక ప్రయోగం కాదు, అతి మానసపు అనివార్య ఒక అభివ్యక్తి. పరివర్తన చెందిన ప్రాణికానికి, విజయాన్ని గురించి ముందుగానే తెలుసుకొనే జ్ఞానం ఉంటుంది. పురోగతి వైపు ఒక సంకల్పాన్ని నిలిపి ఉంచుకొంటుంది. ఆ సంకల్పం ఎన్నడూ వెన్నుచూపదు. దైవ విజయాన్ని గురించిన తన నిశ్చితత్వం నుండి జనించిన శక్తిని నిండుగా అనుభూతి చెందుతుంది. తన శత్రువులను నిలువరించి చివరకు వారిని జయించిన తనలోని పారపడని శక్తి ఎరుక దానికెప్పుడూ ఉంటుంది. అదెందుకు నిర్వేదం చెందాలి లేక పితూరీ చేయాలి. రూపాంతరీకరణ జరుగబోతున్నది, దానినేదీ ఎన్నడూ ఆపలేదు. సర్వశక్తివంతుడైన వాని శాసనాన్ని భరించలేదు. అందుచేత సమస్త ఆత్మన్యూనతను, బలహీనతను నీ నుంచి దూరం చేసుకో,సుదీర్ఘ పోరాటం, శాశ్వత విజయంగా మారే ఆ గొప్ప రోజు వచ్చేంత వరకు ధైర్యంగా తీర్మానించుకో, అన్నింటినీ సహించు.

CWM 3 : 138-140

ప్రాణిక పరివర్తన చిహ్నాలు

ప్రాణికం కర్మలో సమర్పితమైనదనే దానికి గల అనేక ఇతర చిహ్నాలలో ఇవి కూడా ఉన్నాయి :

సమస్త జీవనమూ, కర్మ, ఈ సమర్పణలో, శరణాగతిలో ప్రాణిక స్వభావపు ఒక బలమైన సంతోషం అన్నీ మదర్‌వేననే (కేవలం భావం గానటువంటి, లేక ఆకాంక్షకానటువంటి) ఒక అనుభూతి. తత్పర్యవసానమైన స్థిరత్వం గల సంతృప్తి, ఆహంకారికంగా కర్మకు, దాని వ్యక్తిగత ఫలితాలకు అంటుకుపోయి ఉండడం అదృశ్యంగావడం. కాని అదే సమయంలో కర్మలో దైవకార్యం కోసం శక్తిసామర్థ్యాలనుపయోగించడంలో ఒక గొప్ప ఆనందం.

వ్యక్తి కర్మల వెనుక దైవ క్రియాశక్తి ప్రతిక్షణం, పనిచేస్తున్నదనే, నడుపుతున్నదనే సంవేదన.

ఏ పరిస్థితైనా, లేక ఘటనైనా సరే భగ్నం చేయలేని, ఎల్లపుడూ నిలిచి ఉండే విశ్వాసం. కష్టాలు సంభవిస్తే అవి మానసిక అనుమానాలను లేవనెత్తవు. లేక చేష్టలుడిగేటట్లు సమ్మతించడం జరుగదు. చిత్తశుద్ధి గల సమర్పణతో దైవశక్తి కష్టాలను తొలగిస్తుందనే ఒక సుస్థిర నమ్మకంతో ఉండడం, ఈ నమ్మకంతోపాటు ఆమెవైపు మరింత మహనీయంగా తిరగడం ఆ పని కోసమై ఆమె మీద ఆధారపడడం ఉంటుంది. నిండైన విశ్వాసం, సమర్పణ ఉన్నపుడు, సరైన సాధనోపాయాలను స్వీకరించి సరైన పనిచేసేటట్లు చేసే దివ్యక్రియాశక్తిని స్వీకరించటం జరుగుతుంది. అపుడు పరిస్థితులు తమంత తాము అందుకనుగుణంగా తయారౌతాయి, ఫలితం దృగ్గోచరమౌతుంది.

ఈ స్థితికి చేరడానికి, ముఖ్యంగా కావలసిందేమిటంటే, చెదరకనిలిచి ఉండే ఆకాంక్ష, ఆవాహన, ఆత్మ నివేదన, దారికడ్డుగా తనలో, లేక తన చుట్టుపక్కల నిలిచే వాటినన్నింటినీ తిరస్కరించే ఒక సంకల్పం ప్రారంభంలో ఎల్లపుడూ ఇబ్బందులుంటాయి. పరివర్తనకు యెంతకాలం పడ్తుందో అంతకాలమూ అవి ఉంటాయి. ఒక కుదురుకొన్న విశ్వాసం చేత, సంకల్పం, సహనం చేత వాటినెదుర్కొన్నపుడు అవి అదృశ్యమై తీరుతాయి.

CWSA 29 : 233-34

ఆదర్శవాదం, కర్మయోగం, అతిమానసయోగం :

ఏదైనా మానసిక లేక నైతిక నియంత్రణ క్రింద వ్యక్తిగత లక్ష్యసాధనకు, సంతృప్తికై చేసే పనితో సాధారణ జీవితం ఉంటుంది. దైవానికి ఒక యజ్ఞంలా తన కర్మను నివేదించడం, కోరికను జయించడం, అహం రహిత, కోరికలేని కర్మ, దైవం ఎడల భక్తి, జగచ్చేతనలోనికి ఒక ప్రవేశం, సమస్త జీవులతో

ఏకంగావడం, దైవంతో ఐకమత్యత గీత యోగంలో ఉన్నాయి. ఈ యోగం దాని చరమ లక్ష్యం అతి మానస వెలుగును క్రిందికి తీసుకురావడాన్ని స్వభావాన్ని రూపాంతరీకరించడాన్ని దానికి జత చేస్తుంది.

CWSA 29 : 238

సాధకుడు తన కర్మను తానే ఎంచుకొని, దానిని దైవానికి నివేదనగా చేయడమనేది సాధారణ కర్మయోగం - తన మనస్సు, లేక హృదయం, లేక ప్రాణికాల ఆంతరిక ప్రచోదనం ద్వారా తాను నడుపబడుతున్నాననే అర్థంలో అది తనకివ్వబడిందని అనుకొంటాడు, ఆ ఆంతరంగిక ప్రచోదనం వెనుక ఏదో జగత్సంబంధ శక్తి లేక ఆ జగత్తు దివ్యశక్తి ఉన్నదని సందేవిస్తాడు. జగత్తు కార్యానికై తనలో, ఇతరులలో సమస్త కర్మల వెనుక పనిచేస్తున్న ఏకైక దివ్య క్రియాశక్తిని తాను చూడగలిగే విధంగా తనకు తాను శిక్షణ ఇచ్చుకొంటాడు.

ప్రత్యక్ష శరణాగతికి సంబంధించిన ఆదర్శం ఒకసారి చిక్కితే, అతడు ప్రత్యక్షంగా నడిపేదానిని, లేక దివ్యమార్గదర్శకుడిని అతడు కనుగొనాలి. అందుచేత అతడు చూచేదాన్నంతా కేవలం మానసికం, ప్రాణికం లేక భౌతిక ప్రేరేపణలు అన్నీ తన స్వీయ స్వభావం నుండి లేక విశ్వప్రకృతి నుండి వస్తున్నట్లు చూచి, వాటన్నింటినీ తిరస్కరిస్తాడు. నిజమే, పూర్తి శరణాగతి విశిష్టత అనేది, ఆతడు అందుకు సంసిద్ధుడైనపుడే లభిస్తుంది.

CWSA 29 : 238

మన కృషికి నియమాలు :

మన కృషికుండవలసిన నియమాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. ఈ సూత్రాలలో లేక తత్సమమైన వాటిలో అవి ఒకఆదర్శాన్ని సూచిస్తున్నాయి.

అహంలోగాక భగవంతునిలో నివసించడం, అల్పమైన అహంకార చేతనలో - చాలామంది ఉన్నట్లు - గాక, సర్వాంతరాత్మ, విశ్వాతీత చేతనలో నివసించాలి, చరించాలి.

సమస్త సంఘటనల ఎడల, సమస్త జీవుల ఎడల పరిపూర్ణ సమతాభావనతో ఉండాలి. తన ఆత్మలో అవి ఏకం, దైవంతో ఏకమై ఉన్నాయని దర్శించాలి, సంవేదించాలి. సర్వమూ తన ఆత్మలో ఉన్నాయనీ, భగవంతునిలో ఉన్నాయనీ, తాను సర్వమునందూ ఉన్నాననీ సంవేదించాలి.

అహంలోగాక, భగవంతునిలో పనిచేయాలి. ఇచటగూడా, తన వ్యక్తిగత అవసరాలు, ప్రమాణాలను బట్టిగాక పనినెంచుకోవాలి. మనకు ఊర్ధ్వానగల పరమ సత్య జీవన ఆదేశాలకు విధేయమై పనినెంచుకోవాలి. ఆధ్యాత్మిక చేతనలో మనం స్థిరంగా చాలినంతగా కుదురుకొన్న వెంటనే, మన ప్రత్యేక సంకల్పంచే లేక కదలికచే ఇకనెంత మాత్రం పనిచేయరాదు. కాని అధికాధికంగా, మనల్ని అతిశయించిన దైవేచ్ఛ మార్గదర్శకత్వం, ఆంతరిక ప్రచోదనం క్రింద పనిజరిగేటట్లు, అభివృద్ధి చెందేటట్లు అనుమతించాలి. జ్ఞానంలో, క్రియాశక్తిలో, చేతనలో, చర్యలో, దైవశక్తితో కలిసి జీవిస్తున్న ఆనందంలోనికి ఉన్నతీకరించబడడం సర్వోన్నత ఫలితం చివరిది. ఐహిక వాంఛతో, ప్రాణిక సహజాతంతో, లోనుంచి నెట్టబడడంతో, భ్రమాత్మక మానసిక స్వేచ్ఛా సంకల్పంతో నడుపబడని, పెత్తనం చేయబడని ఒక క్రియాశీల కదలికను సంవేదించడం జరగాలి. కాని తేజోమయమైన అవగాహన కలిగిన, ఒక అమృత ఆత్మానందంలో, ఒక అనంత ఆత్మ జ్ఞానంలో పరిణమించిన ఒక క్రియాశీల కదలికను సంవేదించడం జరగాలి. ప్రాకృతిక మానవుడు దివ్య ఆత్మలో, శాశ్వత ఆధ్యాత్మకు లోబడేటట్లు చేయడం, అందులో సచేతనంగా నిమజ్జనం చేయడం వల్ల ప్రాప్తించే కర్మచేయు విధానం. ఈ ప్రాపంచిక ప్రకృతికి ఎల్లకాలమూ అతీతమైనది, మార్గదర్శకత్వం వహించేదీ అధ్యాత్మ.

CWSA 23 : 101

కర్మల అతిమానస విధానం :

యధార్థంగా దివ్య కర్మలను చేసే వానిగా అవ్వాలని నీవు అనుకొంటే నీ మొట్టమొదటి లక్ష్యం సర్వకామనల నుండి, తనకే ప్రాధాన్యమిచ్చుకొనే అహం నుండి పూర్తిగా స్వతంత్రుడవై ఉండాలి. నీ సమస్త జీవనమూ పురుషోత్తమునికి ఒక నివేదన, ఒక యజ్ఞం అవ్వాలి. కర్మచేయడంలో నీ ఏకైక లక్ష్యం సేవజేయడం, స్వీకరించడం, నెరవేర్చడం, తన కర్మలలో దైవశక్తిని అభివ్యక్తం చేసే పరికరంగా తయారుగావడం. నీ, ఆమె సంకల్పం మధ్య భేదం లేకుండా ఉండేంత వరకు దివ్యచేతనలో నీవు ఎదగాలి. నీలో ఆమె అంత:ప్రేరణదప్ప మరే ఉద్దేశ్యమూ ఉండగూడదు. నీలో, నీ ద్వారా ఆమె సచేతన చర్యగాక మరే చర్య జరగరాదు.

ఈ సంపూర్ణ క్రియాశీల తాదాత్మ్యతా సామర్థ్యం నీకు లభించేంతవరకు, ఆమె సేవ కోసం సృజించబడిన ఒక అంతరాత్మను, ఒక దేహాన్ని, సమస్తాన్నీ ఆమె కోసమే చేసే వ్యక్తిననీ నిన్ను నీవు పరిగణించుకోవాలి. ఒక ప్రత్యేక శ్రామికుడిననే భావం బలంగా నీలో ఉన్నప్పటికీ, పనిచేసేది నీవే అని అనుకొంటున్నప్పటికీ, ఆమె కొరకే ఆ పని జరగాలి. సమస్త అహంకారిక ఎంపిక ఒత్తిడి వ్యక్తిగత ప్రయోజనం కోసం పడే సమస్త ఆరాటం, నీ కోసమే అనే కోరికకు సంబంధించిన సమస్తాన్నీ స్వభావం నుండి కూకటి వ్రేళ్ళతో పెరికివేయాలి. ఫలితం కోసమే అభ్యర్థన ఉండరాదు, కానుక కోసం వెంపర్లాట ఉండగూడదు. నీకు దక్కే ఒకే ఒక ఫలం దివ్యజనని సంతోషం, ఆమె కార్యాన్ని నెరవేర్చడం, నీకు ఒకే ఒక కానుక, దివ్య చేతనలోనికి, ప్రశాంతత లోనికి, బలం, ఆనందాల లోనికి ఒక నిరంతర పురోగమనం. సేవకు సంబంధించిన సంతోషం, కర్మల ద్వారా లభించే ఆనందాలు అంతరంగంలో పెరగడం అనేవి నిస్వార్థ కార్యకర్తకు చాలినంత పరిహారం అవుతుంది.


కాని నీవొక పరికరానివే గాని, కార్యకర్తవు కూడా కాదని అధికాధికంగా అనుభూతి చెందే సమయం వస్తుంది. ఎందుకనంటే, మొదట నీ భక్తి శక్తి, ఒత్తిడిచే, దివ్యజననితో నీ సంపర్కం చాలా సన్నిహితమైనదిగా అవుతుంది. అదెంతగా అలా అవుతుందంటే, ఎల్లవేళలా ఆమె ప్రస్తుత మార్గదర్శకతను పొందడానికి, ఆమె ప్రత్యక్ష ఆదేశాన్ని, ప్రేరణను, చేయవలసిన కార్యాన్ని గురించి, దానిని చేసే పద్ధతిని గురించి, ఫలితాన్ని గురించి కచ్చితమైన సూచనకై కేవలం నీవు ఏకాగ్రత వహిస్తే సరిపోయేంతగా అవుతుంది. తరువాత దివ్యశక్తి ప్రేరణ కలిగించడం, మార్గం చూపించడమే గాకుండా నీ పనులను ప్రారంభించి, కొనసాగిస్తున్నదని నీ కదలికలన్నింటికీ మూలం ఆమెయేననీ, నీ శక్తులన్నీ ఆమెవేననీ, మనఃప్రాణదేహాలు ఆమె చర్య జరుపుతున్నట్లెరిగిన, సంతసం నిండిన పరికరాలనీ, ఆమె క్రీడకాలంబనాలనీ, భౌతిక విశ్వంలో ఆమె అభివ్యక్తికి మూసలనీ నీవు తెలుసుకొంటావు. ఈ ఐకమత్యత, ఆధారపడడం కన్న సుఖప్రదమైన పరిస్థితి మరేదీ ఉండదు. ఎందుకనంటే ఈ అడుగు, ఈ అజ్ఞానపు ఒత్తిడి, అందులో బాధపడుతూ సాగుతున్న జీవితపు సరిహద్దు రేఖ నుండి నిన్ను ఆవలకు, ఎచటనో ఉన్న నీ ఆధ్యాత్మిక అస్తిత్వ సత్యంలోనికి, దాని ప్రగాఢ శాంతి దాని తీవ్ర ఆనందంలోనికి తీసుకుపోతుంది.

చిట్టచివరి పరిపూర్ణత

ఈ పరిపూర్ణత ఇలా కొనసాగుతుండగా, ఎప్పటికంటే ఎక్కువగా ఆవశ్యకమైన విషయం నీ అహం మాలిన్యాలనుంచి, వక్రీకరణాలనుంచి నిన్ను నీవు స్వతంత్రంగా ఉంచుకోవటం... గట్టిగా ఆశించడాలు, పట్టు బట్టడాలు (హఠం) అనేవి మెల్లగా నీలోనికి చొరబడి నీ ఆత్మ-సమర్పణను, త్యాగాలను మలినపరచకుండా జాగరూకత వహించాలి. ఎటువంటి నిబంధనలనూ విధించకూడదు. నిన్ను వశపరచుకొన్న మహదాధిపత్యశక్తిని స్వాధీనం చేసుకోవాలని గట్టిగా కోరుకోవడం జరగకూడదు. పనిముట్టుకు గర్వమనేది ఉండకూడదు. నీ ద్వారా పనిచేస్తున్న మహత్తరమైన శక్తులను వక్రీకరించి స్వకీయ వినియోగానికి లేదా స్వీయవ్యక్తిగతమైన, వేరైన సంతృప్తికి మనస్సులోగాని లేదా ప్రాణికంలోగాని లేదా భౌతిక భాగాలలోగాని అనుమతి నొసగకూడదు. నీ విశ్వాసమూ, నీ చిత్తశుద్ధీ, నీ ఆకాంక్ష పరిశుద్ధతా సంపూర్ణంగా ఉండి, అస్తిత్వంలోని అన్ని తలాలకూ, పొరలకూ వ్యాప్తి చెందాలి. అప్పుడు నిన్ను కలవరపరిచే ప్రతి ఒక్క మూలకమూ, వక్రీకరణకు గురిచేసే ప్రభావాలూ క్రమక్రమంగా నీ ప్రకృతినుండి రాలిపోతాయి.

ఈ పరిపూర్ణత చిట్టచివరి దశకు చేరేది సంపూర్ణంగా నీవు దివ్యమాతతో తాదాత్మ్యం చెందినప్పుడు. నీవు ఇక ఎంతమాత్రం మరొక, వేరైన అస్తిత్వముగాను, పనిముట్టుగాను, సేవకుడుగాను లేక పనివాడుగాను కాకుండా నిజంగా ఒక శిశువుగా, ఆమె చైతన్యంలో, శక్తిలో శాశ్వతమైన అంశగా నీకు నీవు అనుభూతి చెందినప్పుడు. ఎల్లప్పుడు ఆమె నీలోఉంటుంది, నీవు ఆమెలో ఉంటావు. నీ సమస్త ఆలోచనలు, చూడడం దగ్గర్నుంచి నీ కర్మ, నీ శ్వాస, కదలికలు సైతం ఆమెనుంచే వస్తున్నాయనీ, ఆమెవేననేది నీకు నిరంతరమైన, నిరాడంబరమైన, సహజమైన అనుభవం అవుతుంది. నీవు ఒక వ్యక్తిగా, ఆధిపత్యశక్తిగా, ఆమె ద్వారా, ఆమె నుంచి రూపుదిద్దుకు న్నావని, క్రీడకోసం ఆమెనుంచి బయల్పరచబడ్డావని, అయినప్పటికీ ఆమెలోనే భద్రంగా ఎల్లప్పుడూ ఉంటావని, ఆమె అస్తిత్వ అస్తిత్వంగా, ఆమె చేతన చేతనగా, ఆమె శక్తి శక్తిగా, ఆమె దివ్యానంద ఆనందంగా నీకు నీవు తెలుసుకుంటావు, దర్శిస్తావు, అనుభూతి చెందుతావు. ఈ పరిస్థితి సంపూర్తిగా ఉన్నప్పుడు, ఆమె అతిమానసశక్తులు స్వేచ్ఛగా నిన్ను కదలించగలిగినప్పుడు, అప్పుడు నీవు దివ్యకర్మలకు పరిపూర్ణుడవవుతావు. జ్ఞాన, ఇచ్ఛ, కర్మలు కచ్చితంగా, నిరాడంబరంగా, ప్రకాశమానంగా, అప్రయత్నంగా, దోషరహితంగా, పరాత్పరుని నుంచి బయల్వెడలే ప్రశాంతతగా, శాశ్వతుని దివ్య గమనంగా అవుతాయి.

CWSA 32 : 12 - 13 — *శ్రీ అరవిందులు*



డిసెంబర్ 29, 1916

ఓ నా ప్రియమైన దివ్యప్రభూ, నీ దివ్యప్రేమ పనిముట్టుగా ఉండేటట్లు
నాకు ఉపదేశించు.

CWSA 32 : 641 *శ్రీ అరవిందులు*

కర్మల వెనుక గల దైవేచ్ఛ

నిజమైన అభివృద్ధి అసలైన మూలంలోను, ఆత్మ-నియంత్రణలోను ఏ ఇష్టాయిష్టాలు లేకుండా ఎంచుకోవడం, కోరిక లేకుండా కర్మల నిర్వహణ. ఇది చాలా కష్టమైన పని. ఈ భావనలో ఎంపిక అనేది సత్యమైన దానిని దర్శించడం, దానిని ఉనికిలోకి తీసుకురావడంగా ఉంటుంది. ఆ విధంగా ఎంచుకోవడం, ఏ విషయాన్నైనా, ఏ వ్యక్తినైనా, కర్మనైనా, పరిస్థితినైనా ఎటువంటి కనీసపు పక్షపాతమైనా లేకుండా ఎంచుకోవడం అనేది సర్వసాధారణ మానవ అస్తిత్వానికి కచ్చితంగా చాలా కష్టమైన పని. అయినప్పటికి ఒక వ్యక్తి ఏ విధమైనటువంటి ముందస్తు అభిప్రాయాలు లేకుండా, ఆకర్షణలన్నింటికీ, ఇష్టాలన్నింటికీ అతీతంగా, స్వేచ్ఛగా, మార్గదర్శనం చేసే దివ్యసత్యం మీదనే కేవలం స్థిరంగా, దృఢంగా తన చిత్తాన్ని నిలిపి కర్మనాచరించడం నేర్చుకోవాలి. ఆ విధంగా దివ్యసత్యానికి అనుగుణంగా ఆవశ్యకమైన కార్యాన్ని ఎంచుకున్నవాడై, ఏ కోరికా లేకుండా ఆ వ్యక్తి కర్మ చేయాలి.

నిన్ను నీవు జాగ్రత్తగా పరిశీలిస్తే, కర్మ చేయటానికి ముందు నీలో ఒక అంతరంగ ప్రేరణ, ఏదో నిన్ను ముందుకు నెట్టేటువంటి దాని అవసరం నీకు ఉంటుంది. ఈ ప్రేరణ సాధారణ మనుషులలో సర్వసాధారణంగా ఉండే కోరిక. ఈ కోరికను దివ్యసత్యం ఒక స్పష్టమైన, కచ్చితమైన, నిరంతర దర్శనంతో పున:స్థాపించాలి.

కొందరు దీనిని భగవద్వాణి, భగవానుని దివ్యేచ్ఛ అని అంటారు. ఈ మాటల అసలైన అర్థం తప్పుగా చిత్రీకరించబడ్డది. నేను దానిని "దివ్యసత్యం" అని పిలవటానికి ఇష్టపడతాను. కనుక ఇది మనం పేరుపెట్టలేనటువంటిదీ, సమస్త ఉనికికి మహామూలమూ, మహాలక్ష్యమూ అయిన ఆ "తత్" పరిమిత దృక్పథమే అయినప్పటికీ నేను కావాలనే భగవంతుడు (గాడ్) అనే పదాన్ని వాడటం లేదు. కారణం మతాలు దీనిని సర్వశక్తిమంతుడైన ఒక అస్తిత్వానికి, ఎవరైతే ఈ సృష్టికి వేరుగా, బాహ్యంలో ఉన్నాడో ఆయనకు వాడారు కనుక. ఇది నిజంకాదు.

అయినప్పటికీ, భౌతిక తలంలో ఈ తేడా స్పష్టం. కారణం ఇంకా మనం ఎంతమాత్రమూ అలా ఉండాలని కోరుకోని దానిగానే ఉన్నాం, అతడు, మనం ఏమవ్వాలని కోరుకుంటున్నామో అదంతా తానే అయి ఉన్నాడు.

CWM 4 : 1 - 2

ఇచ్ఛను దృఢంగా ఉంచుకో

ఇచ్ఛను దృఢంగా ఉంచుకో, తిరుగుబాటు చేసే భాగాలను చెప్పినట్లు వినని అల్లరి పిల్లలలాగా పరిగణించు. వారి మీద నిరంతరంగా, ఓర్పుతో పనిచేయి. వారి తప్పులను వారికి చూపించి, ఒప్పించు.

నీ చైతన్యపు లోతులలో చైత్యపురుషుడున్నాడు. దైవం దేవాలయం నీలోనే ఉన్నది. ఈ కేంద్రం చుట్టూ వేరుగా ఉండే భాగాలన్నింటినీ ఏకీకరించవలసిన అవసరం ఉంది. ఒకసారి నీవు గనుక చైత్యపురుష చైతన్యాన్ని, దాని ఆకాంక్షను అందుకోవడం జరిగితే, ఈ సందేహాలు, కష్టాలన్నీ పటాపంచలైపోతాయి. దానికి కొంత ఎక్కువో, తక్కువో సమయం పట్టవచ్చు. కాని చిట్టచివరికి నీవు కచ్చితంగా సఫలీకృతుడవవుతావు. ఒకసారి గనుక నీవు దైవం వైపు మరలి, "నేను నీవాడనవ్వాలని కోరుకుంటున్నాను" అని అంటే, దైవం సరేనంటాడు. అప్పుడు ప్రపంచమంతా ఏకమైనా దైవం నుంచి నిన్ను దూరం చేయలేదు. ఎప్పుడైతే కేంద్ర అస్తిత్వం తనకు తాను సమర్పణ చేసుకుంటుందో, ప్రధానమైన కష్టం అదృశ్యమైపోతుంది. బాహ్య అస్తిత్వం ఒక పొరలాంటిది. సాధారణ మానవులలో ఈ పొర ఎంత గట్టిగాను, మందంగాను ఉంటుందంటే, వారికి వారి అంతరంగంలోని దైవం ఎరుక ఉండదు. ఒకసారి గనుక, కేవలం ఒక్క క్షణమైనా, అంతరంగ అస్తిత్వం "నేనిక్కడ ఉన్నాను, నేను నీ వాడిని" అని అంటే, ఒక వంతెనలాంటి నిర్మాణం జరిగి, కొద్దికొద్దిగా పై పొర పలచనై, పలచనై, రెండు భాగాలూ పూర్తిగా కలిసిపోతాయి, అంతరంగం, బాహ్యం ఒకటైపోతాయి.

CWM 3 : 7

దైవసంకల్పాన్ని గుర్తించడం :

మీరు అడగవచ్చు, దైవసంకల్పం మమ్మల్ని ఎప్పుడు కర్మ చేసేలా చేస్తుంది? అది ఎలా తెలుసుకోవాలి. దైవసంకల్పాన్ని గుర్తించడం కష్టమైనది కాదు. అది నిర్దిష్టమైనది. ఆ మార్గంలో అంతగా ముందుకు కొనసాగలేకపోయినా మీరు తెలుసుకోవచ్చు. ఆ స్వరాన్ని మీరు తప్పనిసరిగా వినాలి, హృదయంలో ఇక్కడ ఉన్న ఆ చిన్న స్వరం మీరు వినాలి. ఒకసారి ఆ వినడానికి అలవాటుపడితే, మీరు దైవసంకల్పానికి (విరుద్ధంగా) వ్యతిరేకంగా ఏదయినా చేస్తే, మీరు ఒక అసౌకర్యాన్ని అనుభూతి చెందుతారు.

ఆ తప్పుదారిని మీరు అంటిపెట్టుకొని ఉన్నారంటే, మీరు చాలా కలవరపడతారు. అయితే, మీరు కనుక మీ అశాంతికి ఏదో ఒక సాకుని కారణంగా చెప్పి, మీ తప్పుదారిలో ముందుకు సాగిపోతే, మీరు క్రమంగా గ్రహణశక్తిని కోల్పోతారు. ఆఖరికి మీరు అన్ని విధములా తప్పులు చేస్తూ సాగిపోవచ్చు. ఎటువంటి అసౌకర్యానికీ లోనవరు. కానీ ఒక్కసారి మీకు చిన్న ఇబ్బంది అనిపించినప్పుడు మీరు ఆగి మీ అంతరాత్మను ప్రశ్నిస్తే "దీనికి కారణమేమిటి" అని, అప్పుడు మీకు సమాధానం దొరుకుతుంది. మొత్తం విషయమంతా చాలా స్పష్టంగా తెలుస్తుంది. మీరు ఆగి ఆ కారణం కోసం చూసినప్పుడు, సంపూర్ణంగా, సూటిగా, నిజాయితీగా ఉండండి. మొదట మీ మనస్సు చాలా అందమైన ఆమోదయోగ్యమైన వివరణను నిర్మిస్తుంది. దానిని కొంచెం కూడా అంగీకరించకుండా దానిని దాటి చూడండి, అడగండి. "ఈ కదలికల వెనక ఉన్నదేమిటి?" "నేనెందుకు ఇది చేస్తున్నాను?" చివరికి ఎక్కడో ఒక మూలన మీరు కనుక్కొంటారు, ఒక చిన్న అలను, మీ వైఖరిలో ఒక చిన్న తప్పు మలుపు లేక మెలికను. దీని వల్ల ఇబ్బంది, కలవరపాటు కలుగుతున్నాయని మీకు తెలుస్తుంది.

CWM 3 : 8 - 9

ప్రేరణ మార్పు

మానవులు సాధారణంగా ప్రాణికంనుండి పొందిన ప్రేరణలతో పనిచేయడం లేదా వారి వ్యవహారాలు కొనసాగించడం అంటే అవసరాలు, సంపదమీద కోరిక, లేక విజయము లేదా హోదా లేదా అధికారం, కీర్తి లేదా కార్యాచరణకు పురికొల్పడం లేదా సామర్థ్యాలను వ్యక్తపరచడంలో ఆనందం, వారు వాళ్ళ సామర్థ్యానికి తగినట్లుగా విజయం సాధించడమో లేక విఫలమవడమో, పనిలో ఉన్న శక్తి లేక అదృష్టమో లేక దురదృష్టమో వారి స్వభావానికి లేక కర్మకి ఫలితంగా వస్తుంది. ఒకరు ఎప్పుడయితే ఈ యోగాన్ని తీసుకొని, వారి జీవితాన్ని దైవానికి పవిత్రంగా అంకితం చేయాలని కోరుకుంటారో ప్రాణిక సాధారణ ప్రేరణలన్నీ ఇక ముందు పూర్తిగా స్వేచ్ఛను కల్గి ఉండవు. వాటిని మరొకటి భర్తీ చేయాలి. ప్రధానంగా మానసిక, ఆధ్యాత్మిక ఉద్దేశ్యం ఇది. సాధకుడికి మునుపటిలా అదే శక్తితో పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది కూడా తనకోసం కాదు, దైవంకోసం. సాధారణ కీలకమైన

ఉద్దేశ్యాలు లేదా ప్రాణికశక్తి ఇకపై స్వేచ్ఛగా పనిచేయలేకపోతే, వేరొకదానితో భర్తీ చేయకపోతే, పనిలో పెట్టబడిన ఒత్తిడి లేదా శక్తి క్షీణించవచ్చు లేదా విసయాన్ని ఆజ్ఞాపించే శక్తి ఇకపై ఉండకపోవచ్చు. నిజాయితీగల సాధకునికి కష్టం అనేది తాత్కాలికం. కానీ, అతను తన సమర్పణలో లేదా తన వైఖరిలో లోపాన్ని చూసి దానిని తొలగించుకోవాలి. అప్పుడు, దైవికశక్తి అతని ద్వారా స్వయంగా పనిచేస్తుంది. దాని ప్రయోజనాల కోసం అతని సామర్థ్యాన్ని ప్రాణశక్తిని ఉపయోగిస్తుంది.

మీ విషయానికొస్తే చైత్యపురుషుడు మీ మనస్సులో ఒక భాగం మిమ్మల్ని యోగానికి దగ్గరచేసింది, దానికి సిద్ధపడింది. కానీ ప్రాణిక స్వభావం లేదా దానిలో ఎక్కువ భాగం ఇంకా చైత్యపురుష కదలికకు అనుగుణంగా లేదు. చురుకైన ప్రాణిక స్వభావ అవిభక్త సమర్పణ ఇంకా పూర్తిగా జరగలేదు.

CWM 29 : 233 *శ్రీ అరవిందులు*

కర్మల లక్ష్యం

ఒక సాధనోపాయం

★ పని మాత్రమే లక్ష్యం కాదు. పని ఒక సాధనోపాయం.

★ దివ్యక్రియాశక్తికి తెరచుకున్న చేతనతో చేసిన పని, తప్పకుండా సాధనే అవుతుంది.

★ సాధన లేకుండా యోగ లక్ష్యాన్ని అందుకోలేము. పనిని సాధనలో భాగంగా పరిగణించాలి. వాస్తవానికి నీవు పనిచేస్తున్నపుడు, పని గురించే ఆలోచించాలి. దైవ స్ఫురణతో, వాహకంగా యోగ చేతనతో నీవు నేర్చుకోగలవు.

ఆధ్యాత్మిక పవిత్రీకరణ

★ పారితోషికం లేదా వ్యక్తిగత ప్రయోజనం లేదా పరిహారం లేకుండా ఇతరుల కోసం లేదా పనికోసం చేసిన పనినే సాధారణంగా అనాసక్తితో కూడిన పని అని భావిస్తాం. కానీ యోగంలో ఎటువంటి నిబంధన లేదా కోరిక లేకుండా సమర్పణగా దైవంకోసం నిష్కామంగా చేసిన పని అని అర్థం - ఎందుచేతనంటే అది దైవేచ్ఛ లేదా దైవం పట్ల ప్రేమతో మాత్రమే అది జరుగుతుంది.

★ నీ అంతర్గత పురోగతి, పరిపూర్ణత కోసం యోగాన్ని ఆచరించుట మాత్రమేగాక దైవం కోసం కూడా పని చేయడం అనేది నీ లక్ష్యం అవ్వాలి.
★ ఆధ్యాత్మికంగా పవిత్రీకరించే పని ఏమిటంటే వ్యక్తిగత ఉద్దేశ్యాలు లేకుండా, కీర్తి లేదా ప్రజలలో గుర్తింపు లేదా ప్రాపంచికమైన ఘనత పట్ల కోరిక లేకుండా, ఒకరి మానసిక లక్ష్యాలు లేదా కీలకమైన కోరికలు అభ్యర్థనలు లేదా భౌతిక ప్రాధాన్యతలపై బలవంతం చేయకుండా, అహంకారం లేదా అసంపూర్ణమైన ఆత్మనిశ్చయం లేదా హోదా లేదా ప్రతిష్టల కోసం అభ్యర్థన లేకుండా, దైవం కోసం మాత్రమే, దైవ నిర్ణయం మేరకు మాత్రమే చేసిన పని. అహంకారపూరితంగా చేసిన పనంతా అజ్ఞాన ప్రపంచంలోని వ్యక్తులకు మంచిదైనప్పటికీ యోగం కోరే వారికి ఉపయోగముండదు.
★ ఏ భావన, చేతనతో పనిచేసామో అదే దానిని యౌగిక కర్మగా చేస్తుంది. అంతేగాని స్వయంగా కర్మ యౌగిక కర్మ అవ్వదు.
★ ప్రతిఫలం కోసం ఏదైనా జేయుట యోగ నియమానికి విరుద్ధం. ఎవరైనా ఒక పనిని అది సరయినందున లేదా దైవం కోసం చేయాలి అంతేగాని ప్రతిఫలంకోసం కాదు.

CWSA 29 : 231 - 33

పని ప్రయోజనం

పని చేస్తూ ఉండుట అంతర్గత అనుభవం, బహిర్గత అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించుటలో సహాయపడుతుంది. లేకపోతే ఏకపక్షీయత పెరుగుతుంది. నిర్దిష్టత, సమతుల్యతా లేమి వృద్ధి చెందుతుంది. అంతేకాకుండా దైవం కోసం సాధనాపర పని చేయుట కూడా అవసరం. కారణం ఏమిటంటే తుదకు సాధకుడిని అంతర్గత వృద్ధి నుండి బహిర్గత ప్రకృతి, జీవనంలోకి తీసుకురావడానికి పని వీలు కల్పిస్తుంది, సాధనను సమగ్రం చేయుటలో సహాయకారిగా అవుతుంది.

CWSA 29 : 240

దైవకార్యానికి శిక్షణ

ఇక్కడ చేసిన పని, ప్రపంచంలో చేసిన పని ఒకటి కాదు. అక్కడ చేసిన పని ప్రత్యేకంగా దైవకార్యం కాదు. అది ప్రపంచంలో సాధారణమైన పని మాత్రమే. కానీ దానిని ప్రతి ఒక్కరూ ఒక శిక్షణగా, కర్మయోగ భావనతో

చేయాలి. ఏ విధమైన పని చేస్తున్నామని కాదు. ఏ విధమైన భావనతో చేస్తున్నామనేదే ముఖ్యం. దానిని గీతలో చెప్పిన విధంగా నిష్కామంగా, ఏ బంధం లేకుండా, అయిష్టంగా కాకుండా, పురోగతికోసం లేదా పై వారిని సంతృప్తి పరచుటకు కాకుండా, వారికి అప్పగించిన పనిగా మాత్రమే నిర్వర్తించాలి. అది ఒక అంతర్గత శిక్షణ మాత్రమే. అంతకుమించి మరేమీ కాదు. ప్రతి ఒక్కరూ ఈ మూడు విషయాలు సమత్వం, నిష్కామం, అంకిత భావంతో నేర్చుకోవాలి. కార్యమనేది దాని కోసం కాదు. ఒకరు దానిని నిర్వర్తించుటను, దానిని నిర్వర్తించే విధానాన్ని దైవానికి సమర్పించాలి. ఆ విధమైన భావనతో చేసినపుడు ఏ పని అనేది ముఖ్యం కాదు. ప్రతి ఒక్కరూ తమకు తాము ఆ విధంగా శిక్షణ ఇచ్చుకున్నట్లయితే, దైవంకోసం నేరుగా ప్రత్యేక పనిని (ఆశ్రమ పని వంటిది) ఏ రోజునైనా అప్పగించినపుడు దానిని సరైన విధానంలో చేయుటకు సంసిద్ధుడవుతాడు.

అవును నిజమే! పని ఉత్తమ ప్రయోజనం అదే! అది ప్రకృతిని పరీక్షిస్తుంది. సాధకునికి అతని బాహ్యంలోని లోపాలను చూపిస్తుంది. లేకపోతే వాటిని గమనించలేకపోవచ్చును.

CWSA 29 : 240 - 241

స్వభావ దోషాలను రూపుమాపుకొనుము :

పని చేయకుండా ఉండటానికి కారణంగా దోషాలను అంగీకరించడం కాకుండా దోషాలను తొలగించుకునేందుకు సాధనగా పనిని చేయుట ఉత్తమ విధానము. మీ స్వభావంలోని మార్చలేని నియమాలుగా ఈ ప్రతిక్రియలను అంగీకరించడం కాకుండా అవి ఎక్కువ కాలం కొనసాగవు అని మీ మనస్సుకు చెప్పుకోవాలి. చేతనను శుద్ధి చేయుటకు, వాటిని పూర్తిగా నిర్మూలించుటకు శ్రీమాత శక్తి సహాయాన్ని అర్థించాలి.

శరీరంలో ఇబ్బందులు తప్పనిసరిగా రావాలని నీవు విశ్వసిస్తే అవి సహజంగానే వస్తాయి. అలాకాకుండా నీ మనసులో అవి రావని, ఒక ఆలోచన, ఇచ్ఛను నిలుపుకుంటే అవి రావు. అవి వచ్చేందుకు ప్రయత్నిస్తే వాటిని తిరస్కరించాలి. మీ నుండి దూరంగా పారద్రోలాలి.

సాధకునికి బాహ్య ఇబ్బందులు, కష్టాలు, విపత్తులు, ఈర్ష్య, రాజసిక కోరికలను అధిగమించుటకు సర్వస్య శరణాగతికి మార్గం మాత్రమే.

విజయంపై దృష్టి నిలిపినంత కాలం వారు కొంతగానైనా అహంతో చేసినట్లవుతుంది. ఇబ్బందులు, బాహ్య కష్టాలు ఆ విధంగా ఉన్నట్లు, చూపడానికి, పూర్తి సమతాస్థితికి రావలసిందిగా హెచ్చరిక మాత్రమే. దానర్థం విజయశక్తిని పొందకూడదని కాదు. చేస్తున్న పనిలో తక్షణ విజయం అన్నింటికన్న ముఖ్యమని కాదు. ఆ శక్తిని స్వీకరించి, ఉన్నతమైన, అత్యున్నతమైన సరైన దృష్టిగా తీర్చిదిద్దుకోవాలి. అంతర్గత శక్తిని వృద్ధి చేసుకోవాలి. దీనిని చాలా ప్రశాంతముగా, ఓపికగా, ప్రస్తుత విజయం లేదా వైఫల్యాలతో పొంగిపోకుండా లేదా కృంగిపోకుండా నిర్వర్తించాలి.

పనిలో సరైన వైఖరి

పనిలో ఆధ్యాత్మిక ప్రభావం మన అంతర్గత వైఖరిపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యమైనది ఆ పనిలో పెట్టే సమర్పణ స్ఫూర్తి. పనిలో శ్రీమాతని స్మరించుకోగలిగితే లేదా ఒక నిర్దిష్ట ఏకాగ్రత ద్వారా శ్రీమాత ఉనికిని లేదా పనిని చేయిస్తున్న శక్తిని అనుభూతి చెందితే, అది ఆధ్యాత్మిక ప్రభావాన్ని మరింత ముందుకు తీసుకువెళుతుంది. చీకటి, అలజడి, నిస్పృహలతో ఎవరైనా ~~ఈ~~ పనులను చేయలేకపోయినా, పనికిగల అసలైన ప్రేరణశక్తి అయిన ప్రేమ, భక్తి వెనుక ఉంటాయి. ఆ కష్టకాలం తర్వాత మేఘం వెనుక ఉండి వచ్చే సూర్యుడిలా తిరిగి వస్తాయి. సాధన అలాంటిది. అందుకే చీకటి క్షణాలను చూసి నిరుత్సాహ పడకుండా, అసలైన అవసరం ఇంకా ఉందని గ్రహించాలి. చీకటి క్షణాలు ప్రయాణంలో ఒక భాగం మాత్రమేనని, అవి ఒక్కసారి ముగిసినప్పుడు గొప్ప పురోగతికి దారితీస్తాయని గ్రహించు.

CWSA 29 : 241 - 242

అహంకార కేంద్రీకృత ప్రవర్తనను దూరం చేయుట

సాధారణంగా, నిష్పక్షపాతంగా ఉండటమంటే అహంకార-కేంద్రీకృత ప్రవర్తన లేకుండా ఉండడం. విషయాలు తనను ఎలా ప్రభావితం చేస్తాయనే కోణం నుండి పరిగణించకుండా అసలు విషయాలలో ఏమి ఉన్నాయో చూడడం, నిష్పక్షపాతంగా అంచనా వేయడం, ఒకరి స్వంత వ్యక్తిగత దృక్కోణం లేదా అహంకార ఆసక్తి, భావన ద్వారా కాకుండా, విషయాల ఉద్దేశ్యం కోసం పరమాత్మ సంకల్పం ద్వారా పని చేయగలగడం, పనికి ఏది మంచిదో, అది తన స్వంత ప్రతిష్ఠను, సౌకర్యాన్ని పట్టించుకోకుండా, పనిని

తనదిగా భావించకుండా శ్రీమాతదిగా భావించి వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ సరైన నియమం, క్రమశిక్షణ, వ్యక్తిత్వం ప్రకారం ఎంతో ఉత్తమంగా చేయాలి. నిర్వ్యక్తికంగా పని చేసే వ్యక్తి తన ఉత్తమ సామర్థ్యం, ఉత్సాహం, పరిశ్రమను పనిలో ఉంచుతాడు. అతని వ్యక్తిగత ఆశయాలు, అభిరుచులను కాదు. అతను ఎల్లప్పుడూ తన అల్ప వ్యక్తిత్వం కంటే గొప్పదైన అతని భక్తివిధేయతల గురించి ఆలోచిస్తాడు. అదే అతని ప్రవర్తనను నిర్దేశిస్తుంది. పనిలో మీ కష్టం ఏమిటంటే, మీరు దానిని మీ పనిగా, మీ వ్యక్తిగత దృక్కోణంలో ఎక్కువగా పరిగణించడం. కాబట్టి వ్యక్తిగత సౌలభ్యం, ఆలోచనలు, పనులు చేసే విధానం, పలుకుబడి, హక్కులకు సంబంధించిన ప్రశ్నలు పెత్తనం చేసే స్థానానికి చేరుకుంటాయి. ఫలితంగా గొడవలు ఏర్పడతాయి. నిర్వ్యక్తికంగా ఉండడం నేర్చుకోవాలి. అది లేకుండా లోకంలో ఏ పని బాగా జరగదు. యోగంలో సాధకునికి ఇది ఎంతో అవసరం!

CWSA 29 : 244-45

సమతా దృష్టి సాధన

కష్టాలను ఎదుర్కోలేక నిస్సహాయతను ప్రదర్శించడం యోగంలో భాగంకాదు. అనుకూల-ప్రతికూల, అదృష్ట-దురదృష్ట కరమైన సంఘటనలు, మంచి-చెడు, విజయం-వైఫల్యం రెండింటినీ ఎదుర్కొనేందుకు ప్రశాంతమైన సమదృష్టి అవసరం. వెనుచూపకుండా భరించడం నేర్చుకోవాలి. రాజసిక ఆనందం లేదా దు:ఖం లేకుండా, అవసరమైనవన్నీ చేయడం, కష్టాలు వైఫల్యాలు వచ్చినప్పుడు నిరుత్సాహ పడకుండా ఉండగలగాలి. వ్యక్తి తన జీవనభారం క్రింద కృంగిపోకుండా ఎప్పుడూ చేయగలిగినదాన్ని చేస్తూనే ఉండాలి.

CWSA 29 : 243

దైవసేవ

అధికారం కోసం ఆరాట పడరాదు, అత్యాశ, అధికారిక అహం ఉండకూడదు. శక్తి లేదా శక్తులు ప్రాప్తిస్తే వాటిని తన స్వంతమైన వాటిగా పరిగణించరాదు. దైవం కోసం దైవమిచ్చిన బహుమతులుగా పరిగణించాలి. గర్వం, ఆధిక్యత, అహంభావం లేకుండా ఉండాలి. అత్యాశ, స్వార్థం కోసం దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించాలి. ప్రకృతిలోని సరళమైన స్వచ్ఛమైన అంతరాత్మిక స్థితిలో దైవిక సేవకు సరిపోయే విధంగా జీవించాలి.

అన్ని అహంకార ఉద్దేశ్యాలనుండి విముక్తి పొందడం, మాటలో చర్యలో సత్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం, స్వసంకల్పం, స్వ-ప్రతిష్ట లేకుండా ఉండటం, విషయాలలో జాగరూకతతో ఉండటం దోషరహిత సేవకుడికి ఉండాల్సిన లక్షణాలు.

* * *

చదవడం అధ్యయనం చేయడం మనస్సును సిద్ధం చేయడానికి ఉపయోగపడినప్పటికీ, అవి యోగంలో ప్రవేశించడానికి ఉత్తమ సాధనాలు కాదు. ఇది లోపలనుండి వచ్చే స్వీయ-అర్పణ- అదే సాధన. శ్రీమాత చైతన్యంతో మీరు ఏకం కావాలి. మనసులో హృదయంలో చిత్తశుద్ధి సంకల్పం వాటికి సాధనాలు. శ్రీమాత ఇచ్చిన పని ఎల్లప్పుడూ ఆత్మ సమర్పణకు క్షేత్రంగా ఉంటుంది. అది ఆమెకు అర్పణగా భావించాలి. ఆత్మ సమర్పణ ద్వారా ఆమె శక్తిని ఆమె ఉనికిని అనుభవించగలరు.

ఎవరైనా హిమాలయాలకు వెళితే, నిష్క్రియధ్యానానికి అలవాటు పడిన వానిగా, జీవితానికి, శ్రీమాత సేవకు సరిపోని వ్యక్తిగా తయారయ్యే అవకాశం ఉంది. కాబట్టి తదుపరి జీవితంలో పాత్ర కూడా ఆ విధంగానే ఉంటుంది. ఇది కేవలం ఈ యోగంలో ఎటువంటి అన్వయం లేని పాత ఆలోచనల ప్రభావం. ఇక్కడే శ్రీమాత దగ్గర జీవిస్తూ, చేసే పనిలో శ్రీమాత పరిపూర్ణ సాధనంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడాలి.

CWSA 29 : 245 - 246

స్వీయ అంకిత భావం

స్వీయ అంకితభావం మీరు చేసే నిర్దిష్ట పనిపై ఆధారపడి ఉండదు, కానీ అది ఏ రకమైనది అయినా సరే అది పనిచేసే పరమాత్మపై ఆధారపడి ఉంటుంది. ఏదైనా పని చాలా బాగా చాలా జాగ్రత్తగా దైవానికి అర్పణగా, కోరిక లేదా అహంభావం లేకుండా, మంచిచెడులలో మనస్సుని సమానంగా, ప్రశాంతంగా, దైవంకోసమే తప్ప వ్యక్తిగత లాభం చూసుకోకుండా, బహుమతి లేదా ఫలితం కోసం కాకుండా, అన్ని పనులకి సంబంధించినది దైవికశక్తి అనే చైతన్యం అని తెలుసుకోవడం, ఇవన్నీ కర్మ ద్వారా స్వీయ అంకిత భావానికి గల మార్గాలు.

* * *

వాస్తవానికి పెద్ద చిన్న అనే ఆలోచన ఆధ్యాత్మిక సత్యానికి చెందినది కాదు

* * *

ఆధ్యాత్మికంగా చిన్న పెద్ద ఏమీ ఉండదు. అలాంటి ఆలోచనలు సాహితీవేత్తలు అనుకునేలా పద్యం రాయడం గొప్ప అని, బూట్లు తయారుచేయడం లేదా భోజనం తయారుచేయడం చిన్న పని తక్కువ పని అనికాదు. కానీ పరమాత్ముని దృష్టిలో అన్నీ సమానమే - అన్నింటిలో గల పరమాత్మ మాత్రమే ముఖ్యమైనది. ఇది ఒక నిర్దిష్టకరమైన పని ఎలాంటిదో ఇదీ అంతే, అంతేగాని పెద్దది, చిన్నది అని ఏమీ లేదు.

* * *

మీకు నచ్చనిది చేయడం కాదు, మీరు ఇష్టపడకపోవడం మానేయాలి. మీకు నచ్చినది మాత్రమే చేయడం అంటే ప్రాణికాన్ని తృప్తిపరుస్తూ ప్రకృతిపై దాని ఆధిపత్యాన్ని కొనసాగించడం - ఎందుకంటే అది రూపాంతరం చెందని స్వభావ సూత్రం, దాని ఇష్టాలు అయిష్టాలచే నియంత్రించబడి ఉంటుంది. ఏ పనినైనా సమదృష్టితో చేయగలగడం కర్మయోగసూత్రం. శ్రీమాత కోసం అని ఆనందంతో చేయడం ఈ యోగంలో నిజమైన కీలకమైన అంతరాత్మిక స్థితి.

CWSA 29 : 246 - 247

ఒక మనిషి ఏ భావనతో పనిచేస్తాడు అన్న దానిపైనే అంతా ఆధారపడి ఉంటుంది.

ఏది ఏమయినా ప్రాచీన ఆధ్యాత్మిక భారతదేశంలో పరిగణించిన దానికన్నా అధికంగా వ్యాపారాన్ని, ఒక చెడ్డ వ్యావకంగా, లేక కళంకపూరితమైనదిగా నేను చూడలేదని చెప్పగలను. ఒకవేళ నేనలా చేస్తే 'ఎక్స్' లేదా బొంబాయిలో ఉండి తూర్పు ఆఫ్రికాతో వర్తకం చేసే మా శిష్యులనుండి పైకం స్వీకరించగల్గి ఉండేవారం కాము. అప్పుడిక మేము వాళ్ళ వాళ్ల కార్యాన్ని నిర్వహించమని ప్రోత్సహించలేము. పైగా ఆ పనిని వదిలిపారేసి వారి వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి మాత్రమే కృషి చేయమని చెప్పాలి. అప్పుడు 'ఎక్స్'కి తనలోని ఆధ్యాత్మిక వెలుగును అన్వేషించడానికి, అతడి మిల్లును దాని పాటికి దానిని, దయ్యాలకి వదిలిపెట్టి ఏదో ఒక

ఆశ్రమానికి పోయి ధ్యానం చేసుకోమని చెప్పనా? నాకుకూడా రాజకీయ రంగంలో పనిచేయమన్న ఆదేశం వచ్చినట్లు, వ్యాపారం చేయమని 'ఆదేశం' వచ్చి ఉంటే ఎంతమాత్రం ఆధ్యాత్మిక పరమైన లేదా నైతిక పరమైన విచారం లేకుండా చేసి ఉండేవాణ్ణి. ఏ భావనతో అది చేయబడుతున్నది. ఏ సూత్రంపై అది నిర్మింపబడుతున్నది, ఏ ఉపయోగార్థం అది మళ్ళింపబడుతుంది అన్నదానిపైనే అంతా ఆధారపడి ఉంటుంది. నేను రాజకీయం చేశాను. అత్యంత హింసాత్మకమైన కోవకు చెందిన విప్లవాత్మక రాజకీయాలు 'ఘోర కర్మ' అని చెప్పుకోగల కర్మను చేశాను. యుద్ధానికి మద్దతు పలికాను. ఎందర్నో మనుషుల్ని యుద్ధం చేయమని పంపాను. అయినా రాజకీయాలన్నవి అంతగా లేదా అన్ని వేళలా అంత పవిత్రమైన వ్యాపకాలు కావు. యుద్ధమన్నది ఆధ్యాత్మికమైన కర్మ అనిపించుకోదు! కానీ కృష్ణుడు అర్జునుణ్ణి చాలా భయంకరమైన యుద్ధాన్ని చేయమని పిలుపునిచ్చాడు. తననే ఉదాహరణగా తీసుకొని మానవసంబంధమైన ప్రతి పనిని చేయమని ప్రోత్సహించాడు, 'సర్వకర్మాణి'. కృష్ణుడు ఒక ఆధ్యాత్మికతా శూన్యుడైన మనిషి అని, అర్జునుడికి ఆయన ఇచ్చిన సలహా పొరపాటుగా ఇచ్చినదనీ లేదా అది సూత్రపరంగా తప్పుడు సలహాగా మీరు తీర్మానిస్తున్నారా? ఈ విషయంలో కృష్ణుడు ఇంకా ఒక అడుగు ముందుకు వేసి ఒక వ్యక్తి గనుక ఒక పనిని సరైన మార్గంలో, సరైన భావంతో తన మౌలిక స్వభావం, ప్రవృత్తి, సామర్థ్యం, తనకు సూచించినట్లుగా చేస్తే అతడి ధర్మాన్ని బట్టి అది అతడిని దైవంలోనికే నడిపిస్తుందని మరీ ప్రకటిస్తాడు. వైశ్యుని, బ్రాహ్మణుని, క్షత్రియుని వృత్తికి, ధర్మానికి సాధికారత కలుగజేస్తాడు. ఆయన దృష్టిలో ఒక మనిషి వ్యాపారం చేయడానికి ద్రవ్యాన్ని సృష్టించడానికి, లాభాలు గడించడానికి ఆధ్యాత్మికపరమైన మానవునిగా యోగసాధన చేస్తూ ఆంతరిక జీవనం చేయడానికి పూర్తి అవకాశముంది.

గీత సదా కర్మను భక్తి, జ్ఞాన యోగాల వలె ఆధ్యాత్మిక సిద్ధికి సాధనగా చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏ వాంఛా లేకుండా ఏ అహంకారపూరిత ధోరణి లేదా ఉద్దేశ్యం లేకుండా కర్మను దైవానికి ఒక అర్పణగా, త్యాగంగా చేయాలని కృష్ణుడు ఒక ఉచ్చతర శాసనాన్ని విధిస్తాడు. ధర్మాన్ని అనుసరించుతూ అన్ని కార్యాలు చేయవచ్చు. సరిగా చేసిన కర్మ, దైవాన్ని చేరుకోవడంలో

లేదా ఆధ్యాత్మిక జ్ఞానానికి, ఆధ్యాత్మిక జీవనానికి చేరువ కావడంలో ఆటంకం కాలేదు అనేది ఆయా విషయాల పట్ల భారతీయ సాంప్రదాయ వైఖరి.

CWSA 29:248-49

ఆధ్యాత్మిక పరిపూర్ణత పొందడానికి ఒక సాధనం

అయినా సన్యాసి ఆదర్శం చాలామందికి అవసరమౌతుంది. ఆధ్యాత్మిక పరంపరలో దీనికంటూ స్థానమున్నది. నా వరకూ నేను ఏ మనిషీ - వైరాగ్యంతో లేదా కఠోరమైన సన్యాసిలా నిస్సంగత్వంతో జీవించ లేకపోతే ఆధ్యాత్మికంగా సంపూర్ణుడు కాలేడని చెబుతాను. స్పష్టంగా, సంపద పట్ల పేరాశ, ధనాన్ని సృష్టించడం అన్నది తన స్వభావం నుండీ లేకుండా పోవాలి. అదే విధంగా ఆహారం పట్ల చాపల్యం లేదా ఇంకొక దానిపై పేరాశ పట్ల, అత్యాశ మొదలైన విషయాలన్నింటి పట్ల లంపటం చేతనలో నుండి తొలగించబడాలి. బైరాగి జీవనశైలిని లేదా దానితో ఏకమైపోవడమే ఆధ్యాత్మిక పరిపూర్ణతకు అనివార్యమని నేను సూచించను.

ఆధ్యాత్మిక స్వీయ సమర్థత ఆధిపత్యానికి సంబంధించిన విధానం, దైవానికి ఆత్మసమర్పణం, శరణాగతి చెందే విధానం ఉన్నది. కార్యనిర్వహణ నడుమ కూడా, అహంకారాన్ని, కోర్కెను వదిలివేయగల లేదా ఎలాంటి కార్యంలోనైనా లేదా సర్వకార్యాల్లోనూ అహాన్ని, కామనను వదిలివేయమనే దైవం మన నుండి గట్టిగా కోరుతాడు. అలా కాకపోయి ఉంటే భారతదేశంలో జనకుడు, విదురుడు లాంటి గొప్ప ఆధ్యాత్మిక మానవులు ఉండి ఉండేవారు కాదు. అప్పుడే కృష్ణుడు, బృందావనం, మధుర, ద్వారకల ప్రభువుగా, రాజపుత్రుడిగా, యోధుడిగా, కురుక్షేత్ర 'సారథి'గా ఉండి ఉండే వాడు కాదు. ఆయనయే అత్యంత గొప్ప సన్యాసి. భారతీయ శాస్త్రాలు, భారతీయ సాంప్రదాయంలో మహాభారతంలో లేక మరో గ్రంథంలోనే కాని జీవిత పరిత్యాగానికి చెందిన ఆధ్యాత్మికత, క్రియాశీలకమైన ఆధ్యాత్మిక జీవితం, ఈ రెండింటికి సముచిత స్థానాన్ని కల్పించడం జరిగింది. ఈ రెండింటిలో మొదటిదే భారతీయ సాంప్రదాయమని, ఇక్కడ ఈ జీవితాన్ని అంగీకరించడం, అన్నిరకాల (సర్వకర్మాణి) పనులకూ పూనుకోవడం అన్నది అభారతీయం అని, అది ఐరోపాకు, పాశ్చాత్యానికి, అనాధ్యాత్మికతకు చెందినదని ఎవరూ అనలేదు.

CWSA 29 : 250

పనిచేస్తున్నప్పుడు దైవాన్ని జ్ఞప్తియందుంచుకోవడం

పని చేస్తూ ఉండగా దివ్య సన్నిధిని జ్ఞప్తిలో ఉంచుకోవడం మొదట్లో అంత సులువు కాదు; కాని పని పూర్తి చేసిన వెనువెంటనే ఆయన సన్నిధి స్ఫురణను పునరుత్తేజితం చేసుకోవడం సరియైనది. కొంత కాలానికి సన్నిధికి చెందిన స్ఫురణ పనిచేస్తూన్నప్పుడు కూడా దానంతటదే కల్గుతుంది.

CWSA 29 : 258 - 59

నీవు వివరించి చెబుతున్న అన్ని కష్టాలు పూర్తిగా సహజం, చాలామంది విషయంలో సాధారణంగా ఎదురయ్యేవే. నిశ్చలంగా ధ్యానంలో కూర్చొని దైవాన్ని స్మరించడం, ఎఱుకతో ఉండడం చాలా తేలిక. కాని పనిలో మునిగిపోవల్సి వచ్చినప్పుడు అది కష్టం. పనిలో దైవాన్ని స్మరించడం తత్పరతను కలిగి ఉండడం అన్నది స్థాయిల వారీగా రావల్సిదే, నీవు దానిని ఉన్నపళాన ఒక్కసారిగా వచ్చి పడాలని ఆశించకూడదు. అది రెండు విధాలుగా జరుగుతుంది, మొదటిది, శ్రీమాతను జ్ఞాపకం చేసుకోవడం, పనిని ఆమెకు సమర్పించుకోవడం అభ్యసిస్తూ ఉంటే ప్రతిసారీ ఫలానా పని చేస్తూ (పని చేస్తున్నప్పుడల్లా కాకుండా, పని ప్రారంభంలో లేదా మరెప్పుడైనా జ్ఞాపకం చేసుకోగలడు) ఉంటే అప్పుడు నెమ్మదిగా అది స్వభావానికి తేలిగ్గా అలవాటైపోతుంది. రెండవది, ధ్యానం ద్వారా ఆంతరిక చైతన్యం వృద్ధి చెందడం ప్రారంభమౌతుంది, కొంతకాలం తదుపరి అది హఠాత్తుగా, ఒక్కసారిగా కాక అధికాధికంగా దానికదిగానే శాశ్వతమైపోతుంది. అప్పుడా మనిషి దీనిని బయట పనిచేస్తున్నదానికి భిన్నమైన చేతనగా భావిస్తాడు. మొదట్లో తాను పనిచేస్తున్నప్పుడు, దీనిని వేరే చైతన్యంగా తలంపడు, కాని పని ఆగిపోయినప్పుడు తాను పనిచేస్తున్నంత సేపు అది వెనకు ఉన్నదని, ఉ ండి పర్యవేక్షిస్తుందని భావించుతాడు. తరువాత పని జరుగుతున్నప్పుడు కూడా సంవేదించడం మొదలౌతుంది. ఒకే చేతనలోని రెండు భాగాలుగా దానిలో ఒక భాగం పర్యవేక్షిస్తూ, వెన్నుదన్నుగా ఉందని, శ్రీమాతను స్మరిస్తూ, ఆమెకు సమర్పించుకొంటే మరొక భాగం పనిచేస్తుందని అనుభవమౌతుంది. అది ఘటించినప్పుడు, నిజమైన చేతనతో గనుక పనిచేస్తే అది అంతకంతకూ సులువైపోతుంది.

మిగతా వాటి విషయంలో కూడా ఇదే పద్ధతి. నీలో ఆంతరిక చేతనాభివృద్ధి ద్వారా నీవు చెప్పేవన్నీ ఎక్కడికక్కడ సరైపోతాయి. ఉదాహరణకి నీలో ఒక

భాగం పనిచేయడానికి ఉత్సాహంగా ఉంటుంది. మరొక భాగం 'నిశ్చలత'కు చెందిన ఒత్తిడిని అనుభవిస్తూ ఉండి ఇక పనికి ఉపక్రమించదు. నీ మనఃస్థితి ఏది ముందుకొస్తుందో దానిపై ఆధారపడి ఉంటుంది. అందరి విషయంలోనూ ఇదే జరుగుతుంది. ఈ రెండు స్థితులు కలవడం చాలా కష్టం. కానీ సమయం వచ్చినప్పుడు అవి రెండూ సమాధానపడతాయి. అప్పుడొక భాగం సంతులనంగా, ఒక ఆంతరిక ధ్యానంలో ఉండగా, మరొక భాగం దానిచే మద్దతు ఇవ్వబడి పని వైపుకు నెట్టబడుతుంది. స్వభావానికి చెందిన రూపాంతరీకరణ, అలాగే మనలోని పొత్తుకుదరని విషయాల నడుమ సామరస్యం తెచ్చే పనంతా సాధనయే. కాబట్టి నీలోని ఈ అంశాలనన్నింటినీ పరిశీలించుకొంటూ పోతున్నప్పుడు నీవు నిరుత్సాహపడవలసినవసరం లేదు. తన లోపల ఇలాంటివి కనుగొనని మనిషి అంటూ ఎవరూ ఉండరు. సాధకుని పిలుపు, స్థిరమైన అంగీకారం మేరకు ఇదంతా ఆంతరిక క్రియాశక్తి ద్వారా సమకూర్చబడుతుంది. మనిషి స్వతహాగా తనకు తానుగా దీనిని చేసుకోలేడు. కాని దివ్యశక్తి అతనిలో పని చేయడం ద్వారా అది జరుగుతుంది.

CWSA 29 : 259 - 260

ఈ సమస్తం నిశ్చలంగా లోపలినుండే చేయబడాలి - అది పనిచేయడం, మాట్లాడడం, చదవడం, వ్రాయడమన్నది యథార్థ చేతనలో భాగంగానే జరగాలి. కాని చెల్లాచెదురైన, చంచలమైన కదలికలకు చెందిన సాధారణ చేతనతో కాదు.

CWSA 29 : 254

దైవబలాన్ని, క్రియాశక్తిని స్వీకరించడం

దైవబలాన్ని స్వీకరించడం తద్వారా అది నీ ద్వారా నీ బాహ్య జీవితాంశాల్లో పని చేయడానికి మూడు నియమాలున్నాయి.

1. నిశ్చలత, సమత : ఏదిజరుగుతున్నా విచలితం కాకుండా, మనస్సును నిలకడగా సుస్థిరంగా ఉంచుకొని, శాంతంగా, సమత్వంతో శక్తుల ఆటను చూస్తూ ఉండటం.

2. అఖండ విశ్వాసం : పరమ శ్రేష్ఠమైనదే జరుగుతుందనే విశ్వాసం. దానితో పాటు తనను తాను ఒక యథార్థ ఉపకరణంగా చేసుకోవడం, దీనికి ఫలితం, తన ఇచ్ఛ దివ్య ప్రకాశం చేత నడుపబడుతూ, కార్యం దాని సమక్షంలో జరుపబడుతూ ఉండటమే. కర్తవ్యకర్మ

3. స్వీకరణా మృదుత్వం : దివ్యక్రియాశక్తిని స్వీకరించగల సామర్థ్యం, తన సన్నిధిని సంవేదించడం, ఆ సన్నిధిలో శ్రీమాత సన్నిధిని సంవేదించడం, దానినే పనిచేయనిస్తూ వ్యక్తి దృష్టిని, సంకల్పాన్ని, కార్యాన్ని, మార్గనిర్దేశనం చేయనివ్వడం. ఈ శక్తి, సన్నిధి అనుభవేద్యమై ఈ మృదుత్వం చేతన క్రియాశీలకం అయ్యే అలవాటుగా చేస్తుంది. అది ఇతరమైన మూలకాలకు కాకుండా ద్యివశక్తిని మాత్రమే స్వీకరించగల మృదుత్వం. తదుపరి ఫలితం మాత్రం తథ్యం.

CWSA 29 : 266

క్రమము, లయ

క్రమము, లయ లేని భౌతిక జీవనం లేదు.

ఈ క్రమము మారినపుడు, అది ఆంతరిక అభివృద్ధికి విధేయమై ఉండాలి. అంతే తప్ప బాహ్య నవీనత కొరకు కాకూడదు. ఉపరితల నిన్ను ప్రాణికంలోని ఒక నిర్దిష్ట భాగం మాత్రమే బాహ్యమార్పుకోసం, తన స్వంత నవీనత కోసం అన్వేషిస్తుంది.

వ్యక్తి ఒక స్థిరమైన ఆంతరిక అభివృద్ధి వలననే జీవితంలో ఒక స్థిరమైన నూతనత్వాన్ని, విఫలం కాని ఆసక్తిని కనుగొంటాడు. ఇతర సంతృప్తికర విధానమంటూ లేదు.

చాలామటుకు భౌతిక విషయాలలో వాటితో వ్యవహరించడానికి ఒక కార్యక్రమాన్ని స్థాపించాలి. లేదంటే అంతా గందరగోళము, అస్తవ్యస్తతల ఒక సముద్రం అవుతుంది. మనుష్యులు సూత్రాలు లేకుండా సరైన మార్గంలో వాటితో వ్యవహరించడానికి తగినంతగా అభివృద్ధి చెంది ఉండనంతవరకు, భౌతిక విషయాల నిర్వహణకు స్థిరమైన సూత్రాలు తయారు చేయవలసి ఉంటుంది. కానీ ఆంతరిక అభివృద్ధి, సాధన విషయంలో ప్రతి చిన్న వివరణలో ఒక స్థిరమైన ప్రణాళికను చిత్రించి, "ప్రతిసారి నువ్వు ఇక్కడ, ఇలా, అదే పద్ధతి మీద ఆగాలి. ఇంక వేరే దేని మీద కాదు" అనటం అసాధ్యం. విషయాలు చాలా గట్టిగా బంధించబడి, ఏదీ జరగలేనంత జడంగా ఉంటాయి; అటువంటిచోట నిజమైన, ప్రభావితం చేసే చలనమంటూ ఉండదు. భౌతిక విషయాలలో ప్రతిభకు, పరిపూర్ణతకు క్రమము, సమత్వము, నిర్వహణలు

అత్యవసరమైన ఒక భాగం, ఇవి సాధనమును తన కార్యానికి ఎక్కువ అర్థమైనదిగా తయారుచేస్తాము.

CWSA 29 : 276

(క్రమశిక్షణ) సత్యానికి చెందిన ఒక ప్రమాణానికి గానీ, ఒక సూత్రానికి గానీ, కర్మ ధర్మానికి గానీ, తనకన్నా అధికమైన ఒక అధికారి విధేయతకు గానీ, కారణము, మేధ సంకల్పాలచేత ఆవిష్కరించబడిన సిద్ధాంతాల చేత తప్ప స్వంత ఊహ, ప్రాణప్రచోదనలు, కోరికల చేత చర్య తీసుకోకూడదు. యోగంలో గురువుకు లేదా దైవానికి లేదా గురువు ప్రకటించిన సత్య ధర్మానికి విధేయమై ఉండడం క్రమశిక్షణకు పునాది.

CWSA 29 : 278

ఇతరుల దృక్పథంలో

ఇతరుల దృక్పథం నుండి చూస్తూ, వారి స్వభావాన్ని అంగీకరించడం - మరీ కఠినంగా, అధికారికంగా లేదా ఖండితంగా కాకుండా, మరీ బలహీనంగా, సర్దుకుపోయి, లేదా దయాళువుగా ఉండకుండా వారి స్వభావాన్ని అంగీకరించడం, అయినా స్థిరంగా ఉన్నప్పటికీ ఆ స్థిరత్వాన్ని కుశలత, దయలతో మేళవించడం - ఇవి తన స్థితి, అధికార హోదాలో తనకన్నా క్రింద వారితో వ్యవహరించేపుడు అత్యవసరమవుతాయి. అయితే ~~ఈ~~ స్థితి తలక్రిందులైనపుడు కూడ ఇది అవసరం, ఎందుకంటే దీనివలన ఉద్యోగ సంబంధిత అధికారులతో అనవసరమైన గొడవ, ఘర్షణలు ఉండవు.

CWSA 29 : 282

నియమంగా ఉండగలగడం ఒక గొప్ప శక్తి. వ్యక్తి తన కాలానికి, తన చలనాలకు అధినేత అవుతాడు.

CWSA 29 : 277 *శ్రీ అరవిందులు*

పని గురించి ఆలోచించడం

నీ పని గురించి అది చేస్తూ ఉన్నప్పుడు మాత్రమే - ముందు గాని తర్వాత గాని గాదు ఆలోచించు. ముగించిన పని మీదకు మీ మనసు పోకూడదు. అది గతానికి చెందింది తిరిగి దాని మీద పనిచేయడం అంతా శక్తిని వృథా చేయడమే.

మీ మనసును అది చేయబోయే పని మీద శ్రమించకుండా చూడు. మీలో ఆ పనులు చేయనున్నది దానిదయిన సమయంలో అది చేయ చూస్తుంది. ఈ రెండు మానసిక అలవాట్లు మీ మనసు గత కార్యనిర్వహణా విధానానికి సంబంధించినవి. దీనినే తొలగించాలని రూపాంతకరీంచు, దివ్యక్రియాశక్తి చూస్తున్నది. నీ ఒత్తిడికి, అలసటకు కారణం, నీ భౌతిక మనస్సు అందులోనే కొనసాగాలని పట్టుబట్టడం. తన అవసరం ఉన్నప్పుడే నీ మనసును పనిచేయనివ్వాలని, నీవు గుర్తుంచుకోగలిగితే, ఒత్తిడి తగ్గుతుంది, లేకుండా పోతుంది. అతిమానస కార్యనిర్వహణా విధానం, భౌతిక మనసుని స్వాధీనం చేసుకొని, దానిలోనికి దివ్యకాంతి, అప్రయత్న చర్యను ప్రవేశపెట్టకముందుగల, మార్పిడికి సంబంధించిన విషయం.

CWSA 29 : 287

భౌతిక విషయాలతో వ్యవహరించడం

పదార్థ వస్తువులను తృణీకరించగూడదు. అవి లేకుండా పదార్థ ప్రపంచంలో అభివ్యక్తి ఉండదు. భౌతిక వస్తువులకు వాటికే స్వంతమైన ఒక జీవితమున్నది. విలువ ఉన్నది. అవి వాటి ధర్మపై ఆధారపడి ఉండవు. భౌతిక వస్తువులను గౌరవించుట అత్యంత శ్రద్ధగా జేసి మరియు వాటిని జాగ్రత్తగా వినియోగించడం యోగంలో ఒక భాగం. ఎందుకంటే అది లేకుండా పదార్థంపైన సాధికారత రాదు.

మీరే భౌతిక విషయాల గురించి విశ్వసిస్తున్నారో అది సత్యం. వాటిలో ఓ చైతన్యమున్నది. మనకు, మనిషి, జంతువు జీవితం అని ఏది తెలుసో ఆ జీవితం, ఆ చేతన, వాటిలో ఉన్నది కాని అది ఇంకా రహస్యమేగాని, నిజం. అందుచేత మనకు భౌతిక వస్తువుల గురించి గౌరవం ఉండాలి. వాటిని సవ్యంగా ఉపయోగించాలి. దురుపయోగించక, వృథా చేయక, అమర్యాద చూపక, లేక అజాగ్రత్తతతో మొరటుగా వాడకూడదు. సర్వము, చేతనావంతమూ లేక సజీవము అనే ఈ అనుభూతి మన భౌతిక చేతన - మనసు మాత్రమే గాదు - తన అజ్ఞానం నుండి మేలుకొని, సర్వమునందున్న ఏకైకుని, ప్రతిచోటా దైవాన్ని ఎరుగగలిగినపుడు, కలుగుతుంది.

ఏ కార్యక్రమమైనా దైవానికర్పించినపుడు లేక అది దైవశక్తితో చేయబడిందనే, చేతనతో లేక, విశ్వాసంతో చేస్తే, దానిని సాధనలో భాగంగా తీసుకోవచ్చు. ఇది అత్యంత ముఖ్యం.

CWSA 29 : 287 - 290 — *శ్రీ అరవిందులు*

చైతన్యం పెంపొందించడం

దైవానికి ఒక నివేదనగా కర్మ చేయడం ద్వారా చైతన్యం ఉత్తమంగా అభివృద్ధి చెందుతుంది.
సోమరితనం, నిష్క్రియత, తామసంలో ముగిసిపోతాయి. అది అచేతనలోనికి పడడం; ఇది సమస్త పురోగతికి వెలుగుకు విరుద్ధం.

తన అహంను అధిగమించడం, దైవ సేవలో మాత్రమే జీవించడం సత్య చేతనను పొందేవైపుకు అది ఆదర్శం, అతి దగ్గరి దారి.

CWM 14 : 297 శ్రీమాత

దానిని అత్యంత స్వంత పనిగా తీసుకోకు. అసామరస్యత అయోమయ స్థితి, ప్రపంచమంతా విస్తరించి ఉంది. ఎందుకంటే సత్యం చర్యను అసత్యం నిరోధించడం కారణం. ఇక్కడ సత్యం చర్య ఎక్కువ చేతనావతంగానూ, కేంద్రీకరించీ ఉన్నందున దాన్ని నిరోధించే శక్తీ రెచ్చిపోయి ఉంటుంది. ఈ గొప్ప సంక్షోభ స్థితిలో సంఘర్షణలోని క్రియాశక్తులచే అనేకమంది వ్యక్తులు కీలుబొమ్మల వలె కదిలించబడతారు.

CWM 13 : 157

జీవించడం కోసం ఎవరు మీ మీద ఆధారపడతారో వారితో మీరెంతో మర్యాదగా ఉండాలి. మీరు వారిని అగౌరవ పరిస్తే వారు చాలా బాధపడతారు. తమ ఉద్యోగాలు పోతాయేమోననే భయంతో వారు మీకు తోటి మనిషికి సమాధానం చెప్పినట్లు చెప్పలేరు. మీ పై అధికారులతో మొరటుగా వ్యవహరించడంలో కొంత హుందాతనం ఉంటుందేమో గాని, నీ మీద ఆధారపడిన వారి విషయంలో యధార్థమైన హోదా, వారితో చాలా సరసంగా వ్యవహరించడంలో ఉంటుంది.

CWM 13 : 169 శ్రీమాత

దైవకార్యానికి ప్రతిబంధకాలు

మానవ సేవా భావన :

గాఢ వాంఛ సర్వసామాన్య రూపాలలో ఒకటి మానవ సేవా భావన. అటువంటి సేవ లేక కర్మ ఎడల ఉండే సమస్త సంగత్వం, వ్యక్తిగత గాఢవాంఛకొక చిహ్నం. మానవాళికి బోధించడానికి తన దగ్గర గొప్ప సత్యం

ఉన్నదని నమ్మే, అనేకమంది శిష్యులు కావాలని అనుకొనే, శిష్యులు విడిచివెళ్ళిపోతే అసౌకర్యంగా ఉన్నట్లనుభూతి చెందే లేక తన దగ్గరికి వచ్చిన వాడినెవరినైనా ఒడిసి పట్టుకొని, తన శిష్యునిగా చేసుకోవాలని ప్రయత్నించే గురువు, తన గాఢవాంఛనే అనుసరిస్తున్నాడు గాని, మరి దేనినీగాదనేది స్పష్టం. దివ్య ఆదేశాన్ని అనుసరించేందుకు నీవు సంసిద్ధంగా ఉంటే, నీకే పనినప్పగించినా చేయడానికి సిద్ధంగా ఉంటే, అదెంత విస్మయం కలిగించేంత పెద్ద పనైనా చేయడానికి సిద్ధంగా ఉంటే, ఆ మరుసటి రోజే నీవు ఆ పనిని స్వీకరించినపుడున్న ప్రశాంతతోనే, దాని బాధ్యత నీది కాదని, విడిచి వేయగలగాలి. ఏ వస్తువు యెడల గాని, ఏ విధమైన జీవన విధానం యెడల గాని మమకారం ఉండకూడదు. నీవు పరిపూర్ణ స్వేచ్ఛగల వాడివిగా ఉండాలి. యథార్థమైన యౌగిక ధోరణి ఉండాలని అనుకొంటే దైవం దగ్గర్నుండి ప్రాప్తించే ప్రతిదానినీ నీవు సమ్మతించాలి. ఏ విచారమూ లేకుండా తేలికగా దానిని వదలివేయగలిగి ఉండాలి. ఒక సన్యాసి "నేనేమీ కోరను" అనే ధోరణి, వ్యావహారిక మానవుని "నాకిది కావాలి" అనే ధోరణి రెండూ ఒకటే. వ్యావహారిక మానవుడు తనకు కావాలనుకొనే దానిపై ఎంత మమకారంతో ఉంటాడో అంతగానూ సన్యాసి తన వైరాగ్యంపై మమకారంతో ఉంటాడు.

దైవం దగ్గర్నుండి వచ్చే సమస్త విషయాలను నీవు అంగీకరించాలి. ఎందుకనంటే దాగి రహస్యంగా ఉన్న కోరికల వల్ల కూడా కొన్ని వచ్చి పడతాయి. నీవు వాటినలా వచ్చినవని గుర్తించకపోయినా, ఉపచేతనలో కోరికలు పనిచేసి, విషయాలను నీ దగ్గరకు తెస్తాయి. అలా అయినప్పటికీ అవి దైవం దగ్గర్నుండి గాక, మారువేషంలోని కోరికల దగ్గర్నుండి వస్తాయి.

ఏదైనా ఒకటి దైవం దగ్గర్నుండి వచ్చినపుడు దానిని తేలికగా తెలుసుకోగలవు. స్వేచ్ఛగా ఉన్నట్లు, సుఖంగా ఉన్నట్లు, శాంతంగా ఉన్నట్లనుభూతి చెందుతావు. ఏదైనా తనంతదావచ్చి నీ ముందు తనను చూపుకొన్నపుడు, ఎగిరి గంతేసి, "ఆ! చివరకు నాకది దక్కింది" అని అరిస్తే, అది కచ్చితంగా దైవం దగ్గర్నుండి రాలేదని తెలుసుకో. దైవంతో ఏకమవ్వడానికి సమాచార సంబంధం పెట్టుకొనడానికి సమత తప్పనిసరి స్థితి.

CWM 3 : 9 - 10

అభీప్స యోగ భ్రష్టతకు దారితీస్తుంది

ఎందరో యోగులు అభీప్స వలన యోగ భ్రష్టులౌతారు. ఈ కండూతి చాలా కాలం గుప్తంగా ఉంటుంది. దాని గురించి ఎటువంటి అవగాహన లేకుండానే చాలామంది మార్గంలో నడవడం ప్రారంభిస్తారు. కానీ శక్తులు వచ్చిన తరువాత ఇత:పూర్వం వ్యక్తం కాకుండా ఉన్న ఈ తీవ్రమయిన అభిలాష మరింత బలంతో పైకి లేస్తుంది.

చాలా అద్భుత శక్తులు సాధించిన ఒక యోగి కథ ఉంది. ఒకరోజు ఆయన శిష్యులు ఆయనను ఒక ఘనమైన విందుకు ఆహ్వానించారు. ఎత్తు తక్కువగా ఉన్న ఒక పెద్ద పీట మీద ఆహార పదార్థాలు అమర్చారు. శిష్యులంతా గురువుగారిని ఆయన శక్తులను ప్రదర్శించమని అడిగారు. అలా చేయకూడదని అతనికి తెలుసు. కానీ అతనిలో అభీప్స బీజం ఎక్కడో దాగి ఉంది. 'ఫరవాలేదు. ఇది చాలా నిరపాయమైనది. ఇది చేయటం వలన ఇలాంటివి సాధ్యమేనని వీళ్ళకు తెలుస్తుంది. భగవంతుని మహిమను కూడా తెలుసుకుంటారు'. "టేబుల్ తీసివేయండి. కేవలం టేబుల్ మాత్రమే. దానిపై వస్త్రాన్ని, ఆపై పాత్రలను అలానే ఉంచండి" అన్నాడాయన. ఓ అలా చేయటానికి వీలుకాదు. అన్నీ పడిపోతాయని శిష్యులు అరిచారు. కానీ ఆయన పట్టుపట్టడంతో వాళ్ళు టేబుల్‌ను తొలగించారు. విచిత్రం! ఆ వస్త్రం, దానిపై ఉన్నవన్నీ క్రింద టేబుల్ ఉన్నట్లుగా అలానే నిలిచి ఉన్నాయి. కానీ ఆ గురువుగారు ఒక్కసారిగా ఏడుస్తూ, అరుస్తూ బయటకు దూకి, 'నాకు ఇకముందు ఎప్పుడూ శిష్యులు వద్దు. నేను భగవంతుని వంచించాను'. అతని హృదయం జ్వలించడం మొదలుపెట్టింది. 'నేను దివ్యశక్తులను స్వార్థానికి వాడా'నని ఆక్రోశించాడు.

శక్తులను ప్రదర్శించడం నేరం. అంటే వాటికి ఏ ప్రయోజనం లేదని కాదు. అవి ఎలా ప్రాప్తించాయో వాటిని అదే మార్గంలో ఉపయోగించాలి. 'అవి భగవంతునితో మమేకమయినపుడు ప్రాప్తిస్తాయి' కనుక వాటిని దైవ సంకల్పానుసారంగా వాడాలి తప్ప, ప్రదర్శనకు వాడకూడదు. మీకెవరైనా ఒక అంధవ్యక్తి తారసపడితే, మీకు అతనికి దృష్టిని ఇవ్వగల శక్తి ఉంటే, ఆ వ్యక్తికి కనుచూపు రావాలన్నది భగవత్సంకల్పం అయితే మీరు కేవలం 'అతను చూడగలుగుతాడు' అంటే చాలు, కేవలం అతనికి నయం చేయడానికి అతను

చూడాలని మీరు కోరుకుంటే, అది మీ వ్యక్తిగతమయిన కోరికను తృప్తిపరచటానికే అవుతుంది. చాలాసార్లు అటువంటి సందర్భాలలో మీరు మీ శక్తిని కోల్పోవడమే కాక ఆ వ్యక్తిలో తీవ్రమయిన కలకలాన్ని సృష్టిస్తారు. బాహ్య దృష్టికి రెండు విషయాలు ఒకే విధంగా కనిపించినా ఒక సందర్భంలో మీరు దైవ సంకల్పాన్ని అనుసరిస్తారు, మరొక సందర్భంలో ఏదో వ్యక్తిగతమయిన ప్రేరణలో పనిచేస్తారు.

CWM 3 : 7 - 8

అవసరము - కోరిక

మనలోని ప్రాణిక చేతన - కోరికలకు, ఉద్రేకాలకు (ఉత్ప్రేరణలకు) ఉత్సుకతకు, హింస, క్రియాశీల ఊర్జం, నిరాశాజనకమయిన కుంగుబాటు, వ్యామోహాలు, తిరుగుబాటుకు నిలయమై ఉంటుంది. అది అన్నిటినీ చలింపచేయ గలదు, నిర్మించగలదు, సిద్ధింప చేయగలదు. అది అన్నిటినీ నాశనం చేసి అంతమొందింపగలదు. అది మనిషిలో శిక్షణనివ్వడానికి అత్యంత కష్టతరమైన అంశం అందుకు సుదీర్ఘమయిన శ్రమ, అనంతమయిన సహనం, పరిపూర్ణమయిన నిజాయితీ లేకపోతే మొదటినుండే వ్యక్తి తనను తాను వంచించుకుంటాడు. ప్రగతి కోసం చేసే ప్రయత్నమంతా వృథా అవుతుంది.

CWM 12 : 6

నిజమైన అవసరానికీ, కోరికకూ మధ్య సరిహద్దును తెలుసుకోవడం కష్టం. (యోగపరమైన ఆదర్శంలో ఏ విధమయిన అవసరాలు ఉండవు. అందువలన ఏమీ కావాలనుకోవటం ఉండదు) కానీ ఈ వ్యాసం సహృదయులైన వారి కోసం వ్రాయబడింది. ఎవరైతే తమను తాము తెలుసుకొని నియంత్రించుకోవాలనుకుంటారో వారి కోసం. అక్కడ మనం నిజంగా ఒక సమస్యను ఎదుర్కొంటాం. అదే ఒక అసాధారణమయిన నిజాయితీకై నిర్బంధం. ప్రాణిక చేతన జీవితాన్ని అనుభవించే ప్రథమ మార్గం - కోరిక. అయినప్పటికీ అవసరాలు ఉంటాయి. కానీ వస్తువులు కోరుకోబడటం కాకుండా, నిజంగా అవసరమా? కాదా? అనేది తెలుసుకోవటం ఎలా? అందుకు చాలా ధ్యాసను ఉంచి మిమ్మల్ని మీరు పరిశీలించుకోవాలి. మీలో ఏదయినా చాలా చిన్న తీవ్రమయిన ప్రకంపన

కలిగిస్తే అప్పుడు ఖచ్చితంగా కోరిక ఉన్నదనేది తెలుస్తుంది. ఉదాహరణకి 'ఈ ఆహారం నాకు అవసరమని మీరంటే, మీరు నమ్ముతారు, ఊహించుకుంటారు. భావిస్తారు. మీకది అవసరమని అనుకొని దానిని పొందటానికి అవసరమయిన ప్రయత్నాలు చేస్తారు. అది అవసరమా? లేక కోరికా అని తెలుసుకోవాలంటే మీ వైపు మీరు చాలా సన్నిహితంగా చూసుకోవాలి. మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాలి. నేను ఆ వస్తువును పొందకపోతే ఏమవుతుంది? వెంటనే అందుకు సమాధానం బాగుండు అని వస్తే అది కోరిక అనే విషయం నిశ్చయమౌతుంది. అన్నిటికీ ఇదే వర్తిస్తుంది. ప్రతి సమస్యనుండి వెనుకకు తగ్గి మీ వైపు చూసుకొని 'చూద్దాం, నేనా వస్తువుని పొందబోతున్నానా? అని ప్రశ్నించుకున్నపుడు, ఆ క్షణంలో మీలో ఏదో ఆనందంతో గంతులు వేస్తే, మీరు నిర్ధారించుకోవచ్చు, అక్కడ కోరిక ఉన్నదని, అలా కాకుండా మీలో ఏదో మీకు 'నాకది ప్రాప్తించటం లేదు' అని అంటే మీరు చాలా నిరాశకు గురి అయితే అది కూడా కోరికే అవుతుంది.

ప్రాణిక చేతన మిమ్మల్ని మోసగించకూడదనుకుంటే, మీరు చాలా జాగ్రత్తగా ఉండటమే కాక, మీ నిజాయితీ కూడా చాలా అద్భుతమైనదిగా ఉండాలి. మిమ్మల్ని నిరుత్సాహ పరచాలని నేను అద్భుతమైన పదాన్ని వాడటం లేదు. అందుకు విరుద్ధంగా మీలో నిజాయితీ పట్ల మరింత మహత్తరమైన ఆకాంక్షను కలిగించటానికే అలా చేసాను.

CWM 4 : 49 - 50 — *శ్రీమాత*

ప్రాధాన్యత ఇవ్వటం

ప్రాధాన్యతలు, ఇష్టాయిష్టాలను మరచిపోవాలా లేక వాటిని తటస్థం చేసుకోవాలా?

వాటిని కలిగి ఉండకూడదు.

మనసు నిశ్శబ్దమయినపుడు, బేరీజు వేయటం మానివేసినపుడు, తను జ్ఞానమనుకునే దానిలో ముందుకు వెళుతున్నపుడు ఒక వ్యక్తి జీవితమనే సమస్యను పరిష్కరించటం ప్రారంభిస్తాడు. బేరీజు వేయటం నుండి నిగ్రహించుకోవాలి. ఎందుకంటే మనసు కేవలం పనికి ఒక పరికరం మాత్రమే. సత్యమయిన జ్ఞానానికి ఉపకరణం కాదు. నిజమైన జ్ఞానం మరెక్కడినుండో వస్తుంది.

బేరీజు వేయటం నుండి నిగ్రహించుకోగలిగితే వ్యక్తి సత్యం యొక్క మరింత ఖచ్చితమయిన జ్ఞానాన్ని చేరుకోగలుగుతాడు. ఈ ప్రపంచంలో తొమ్మిది వంతుల దు:ఖం మాయమయిపోతుంది.

మనసు తనకు తెలియదని అంగీకరించగలిగితే ఈ విశ్వంలోని అస్తవ్యస్థతలో అధికభాగం తటస్థమయి పోతుంది.

CWM 4 : 3 శ్రీమాత

బంధాలను అధిగమించడం

మీ ప్రకృతి స్వభావాన్ని అనుసరించి లేదా మీ అంతరాత్మచేత ఆజ్ఞాపింపబడినపుడు, మీ జీవితరేఖా పథాన్ని ఏదో కారణంగా, మీరు ఎంచుకున్న కార్యాన్ని మార్చుకోవలసిన అవసరం లేదు. అదే మీ సరియైన ధర్మమవుతుంది. ఈ మూడు పరీక్షలు చాలు, అంతకుమించిన నిర్ణీతమయిన నడవడికనుగానీ, కార్యమార్గాన్ని కానీ జీవనాన్ని కానీ గీతామార్గం నిర్దేశించి ఉండలేదు. మీరు ఏ చైతన్యపు స్ఫూర్తితో పనిని చేస్తున్నారన్నదే అక్కడ ముఖ్యం. వేర్వేరు ప్రకృతులకు లేదా స్వభావాలకు బాహ్యమయిన రూపం వైవిధ్యాన్ని కలిగి ఉండవచ్చు. దివ్యశక్తి మీ పనికి బాధ్యత వహించి పనిచేస్తున్నదనే స్థిరమైన అనుభవం మీకు కలగనంత వరకూ ఆ విధంగానే ఉంటుంది. ఆ తరువాత ఆ శక్తే ఏమి చెయ్యాలి ఏమి చేయకూడదనేది నిర్ణయిస్తుంది.

అన్ని బంధాలను అధిగమించటమనేది వాస్తవంలో కష్టతరమే. అది సుదీర్ఘమయిన సాధన ఫలంగా మాత్రమే సాధ్యం. ఆంతరంగికమయిన ఆధ్యాత్మిక అనుభవంలో చాలా వేగవంతమయిన సమగ్రమయిన ప్రగతి ఉంటే తప్ప సాధ్యం కాదనేది గీతా బోధన సారం. ఫలం పట్ల కోరిక సమసిపోవటం, చేసే పనికి అంటిపెట్టుకోకపోవటమూ అనేది, అన్ని ఘటనల పట్ల, అందరిపట్లా, మంచి లేదా చెడు కీర్తిపట్ల, ప్రశంస, దూషణలు, అదృష్ట, దురదృష్టాల పట్ల సమత్వాన్ని కలిగి ఉండటం, అహంకారాన్ని విడిచిపెట్టడం, అనుబంధాల నుండి బయటకు రావటానికి యేవి అవసరమో అవన్నీ కూడా. ఎపుడైతే మీరు చేసే ప్రతి పనీ పరమాత్మకు స్వచ్ఛంద నివేదనగా చేయగలిగినపుడు, హృదయాన్ని పూర్తిగా ఆయనకు సమర్పించినపుడు,

అందరిలో అన్నిటిలో భగవంతుడున్నాడనే స్థిరమైన అనుభవం కలిగినపుడు, ఈ చైతన్యం, అనుభవం వ్యక్తి అన్ని భాగాలలోను అన్ని కదలికలలోను 'సర్వభావేన' కలగాలి - కేవలం మనసులోను, ఆలోచనలలోనే కాక, అపుడు అనుబంధాలన్ని వీగిపోవటం సులభతరమౌతుంది. నేను గీతామార్గం గురించి చెబుతున్నాను. తపోజీవితం గడిపేవారు ఇదే ధ్యేయాన్ని మరొక విధంగా పొందుతారు. విషయాల అనుబంధాలను తెంపివేసుకోవటం జరిగితే, తద్వారా ఆ అనుబంధమే తిరస్కారము, నిరుపయోగం వలన క్షీణించిపోతుంది.

CWSA 29 : 236 - 237

పనిలో ఆనందం

దైవానికి సేవ చేయాలనుకునే వారికి ప్రార్థన

ప్రతి ఆటంకాన్ని తొలగించిన ఓ పరమాత్మా మీ కీర్తి కీర్తించెదన్.

మీ కార్యాన్ని నిర్వర్తించుటలో ఏ ఆటంకమూ లేకుండా అనుమతించుప్రభూ

మీ అభివ్యక్తీకరణకు ఏ జాప్యము నిర్బంధం లేకుండా కరుణించండి ఓ దేవాధిదేవా

ప్రతిక్షణం ప్రతి విషయం మీ యధేచ్ఛను సఫలీకృతం చేయుటలో కరుణించండి ఓ కరుణామయా!

మహోన్నతమైన ఉన్నత శిఖరాల నుండీ శరీరంలో అతి చిన్న కణం వరకూ అస్తిత్వంతో ప్రతి అంశం ప్రతి కార్యకలాపంలోనూ మీ ముందు ప్రణమిల్లుతున్నాను. మాలో ఎప్పటికీ చెదరని విశ్వాసం నిలిచేలా కటాక్షించండి ఓ ప్రభూ!

మరెవ్వరి ప్రభావాలకూ లోనుకాక పూర్తిగా మీ కనుసన్నల ఛాయలలోనే మమ్ములను నిలువనీయండి.

ఎన్నటికీ మరువని లోతైన ప్రగాఢ కృతజ్ఞత కటాక్షించండి.

మీరు మాకనుగ్రహించిన మహాద్భుతమైన బహుమానాలను ఒక్క క్షణం వృథాగాకుండునట్లు వినాశనముగాకుండునట్లు కనికరించండి.

మహోన్నతమైన ఓ ప్రభూ మీ వైభవాన్ని కీర్తించెదను.

మీ విజయంలో చురుకైన తీవ్రమైన లోతైన పరిపూర్ణ అచంచల విశ్వాసాన్ని మాకనుగ్రహించండి.

ఓ పరాత్పర సత్యమా

CWM 1 : 482 *శ్రీమాత*

ఒక ఆసక్తికర కథ : నిష్క్రమించిన ఓ శరణాగతుడు

ఉదాహరణకు యస్.డి.నే తీసుకో : జీవితాంతం శ్రీ అరవిందులను సేవిస్తూ జీవించిన మనిషి - నా ఛాయాచిత్రాన్ని గుండెలకు హత్తుకొని చనిపోయాడు. ఇతడు చాలా అంకితభావం గల వ్యక్తి. చెక్కుచెదరని అంకితభావం గల, బాగా ఎరుకగల వ్యక్తి. అతని అస్తిత్వ భాగాలన్నీ అంతరాత్మ చుట్టూ చక్కగా వ్యవస్థీకరించబడినాయి. అతడు తన దేహాన్ని విడిచే రోజున చిన్న "యమ్", సమాధి ప్రక్క ధ్యానిస్తున్నపుడు ఆకస్మికంగా ఆమెకొక దర్శనం జరిగింది. సమాధి ప్రక్కనున్న చెట్టు పూవులన్నీ (పసుపుపచ్చ పూలు, నేను వాటిని "సేవ" అన్నాను) ఒక పెద్ద బొకేలాగా తమంత తాము తయారై తిన్నగా పైకి, పైపైకెగసిపోయాయి. ఆమె దర్శనంలో యీ పుష్పాలు యస్.డి. ఆకారంతో అనుసంధానమయ్యాయి. ఆమె పరుగెత్తుతూ యస్.డి. యింటికి చేరింది - అతడు పరమపదించాడు.

ఈ అంతర్దర్శనం గురించి నాకు తర్వాత తెలిసింది. అతడు నిష్క్రమించినప్పుడు అతని అస్తిత్వమంతా ఐక్యమై సమకూర్చబడి పూర్తిగా సజాతీయమై విచలనముతో చెదరని గొప్ప ఆకాంక్షతో "పరార్థం" అని శ్రీ అరవిందులు చెప్పినదాని పొలిమేర వరకు శ్రీ అరవిందులు తమ అతి మానస కార్యనిర్వహణకు భువిపై అధ్యక్షత వహించి ఉన్న అచటికి నేరుగా, దారి తప్పకుండా చేరుకుంది. ఆ వెలుగులో అతడు కరిగిపోయాడు.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ

*జూన్ **24, 1961***

Vol. 52, No. 7 Date of Publication Registered: PY/41/2021-23
July 2022 1st July 2022

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Flower on the Cover:

Work

Let us offer our work to the Divine,
this is the sure way of progressing.
(Spiritual Significance and explanation of the flower
given by the Mother)
Botanical name: Acacia auriculiformis

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by


SRI AUROBINDO SOCIETY-605001

150 Birth Anniversary
SRI AUROBINDO 1872—1950

అఖిల

అఖిల భారత పత్రిక

ఆగష్టు 2022



కవితలలో శ్రీ అరవిందులు

విషయ సూచిక

సంపాదకీయ సూచన

మనుషులు చూడగల విధంగా ఉపరితలం మీద తమ జీవనమెన్నడూ లేదు గనుక ఎవరూ తమ జీవితాన్ని గురించి వ్రాయలేరని శ్రీ అరవిందులొకసారి వ్యాఖ్యానించారు. బాహ్యసంఘటనల, వాటిని నిర్దేశించే ఆంతరిక సంఘటనల, చేతనాస్థితులను తెలుసుకొన్నప్పుడు మాత్రమే నిజమైన విలువను ఇవ్వగలిగినప్పటికీ, జీవిత చరిత్రలు రచించే వాళ్ళు ప్రధానంగా బాహ్య సంఘటలను మాత్రమే నమోదుచేస్తారు. స్వీయ జీవితాన్ని గురించి వ్రాసే ధోరణిలో ఉన్న వారి కవితలు, కొన్ని లేఖల ద్వారా ఉన్నదే శ్రీ అరవిందుల ఆంతరిక జీవితంలోనికి మనం ప్రవేశించిడానికి గల ఒకే ఒక మార్గం. వారి సాధన, జీవితాల విభిన్న కాలాల ద్వారా వారి ఆంతరిక స్థితులను సూచించే కవితల మాలగా ఈ సంచికను తయారుచేసి వారి 150వ జన్మదిన వార్షికోత్సవం నాడు ఒక నివేదనగా వారికి సమర్పిస్తున్నాం.

అనువాదం : కె.వి.రావు, 9849929254



అనంతమనే సాగరం నుండి
నిశ్చల నీరవతాగిరి-శిఖరాలపై
స్వర్ణమయుడై
జ్వాలాయుధుడై అరుదెంచెను
తన మహత్వమ్ము మహాకాంక్ష
ప్రపంచాన్ని స్వేచ్ఛామయం తప్పక చేయాలని చూచె

CWSA 2:649

వెలుగు

ఆదిమ దైన్యపు గర్భంలో మొదలాయెను ఒక చలనం
నల్లగా, నిస్తేజంగా పార్లాడెను పసి భాస్కర తేజం

నా బంగరు కురుల జలతారు దారాలతో
అల్లా నాతనికొక యుద్ధ వస్త్రాన్ని;
ఎల్లలు లేని ఆకాశాన్ని
గాలి కంబాలపై తీరముగా నిలిపి
విశాల విను వీథులపై
నిక్కంపు నీలాన్ని అలమాను
తారల చమ్కీల నద్దాను

వసంత సీమల తరుశాఖలపై
వన్నెల విరులని విరచించాను
మచ్చలేని పచ్చలనమర్చాను.
వసంత కన్యక విమల నయనాలతో
కాంతులు నా తపనల తళుకులే.

పావన హృదిపై పడగానే పాపపు చారిక
రగిలే కన్నీటిబొట్టునై
విధిలేక ఇల రాలాను.
శాపగ్రస్త లోకంలో తరంగాల విలయం
నెమ్మదించింది, నేల తెప్పరిల్లింది.
తొలినాటి తెప్పలో మిగిలిన జీవం
మృతులను దాటి ఇలపై పాదం మోపింది.
దిశదిశలా ప్రసరించిన ఆదిమ తేజం
జగతి వెతలను తరిమి కొట్టింది.
విప్పారే మబ్బులపై మెరుపుల విన్యాసం
దేవుడి శాంతిసందేశాన్ని రచించింది.

CWSA 2:5 — *అనువాదం : డా॥ వి. శ్రీనివాస చక్రవర్తి*

ఒక శంపాసుతుడు

వహ్ని చరణాలతో దిగి వచ్చాడు ఉజ్జ్వలంగా అతి వేగంగా
ఒక శంపాసుతుడు భూమి మీదకు.
గర్భంలోనే వెలుగు ఉద్భవించింది
మనుష్య రూపం ఉరిమే బలంతో నిండింది.
స్వర్గ శాంత వేగం, మధుర మహత్త స్వచ్ఛమైన ఉద్వేగం
రెక్కలున్న బలమూ దిగి వచ్చాయి
మర్త్య దేహంలో - ఏకనామంతో - అందరు దేవతలూ నివసించారు.

ప్రతి ఆనంద స్వప్నపు మడతలో
సమస్త కాంతి రహిత భూగోళాన్ని
ఒక విశాల చలన తరంగం కలచివేసింది
జీవనం ఉజ్జ్వల వైభవంలో పోతపోయ బడింది.
సముద్ర హస్తాలు కాల చక్రాలను అందుకున్నాయి. మరలా - మనిషి
అంతరాత్మ దేవతలు
స్వీకరించిన అతివేగం గల తేజోమహితమైన రథసారథి అయింది.
ఝుంఝూ పక్షితమైన అతని జీవనమార్గంలో
ఉన్నత భూమికల వైపు దూసుకుపోయింది ఒక కాంతికిరణం
ప్రాచీన ఫలకాలు పెద్దగా ధ్వనిస్తూ జారిపడిపోయినాయి.
వృద్ధ ప్రకృతి మృత కుడ్యం కూలిపోయింది.

యువ సౌందర్యం. భావన, దీప్తి గల
కొత్త ప్రపంచంలోకి, భగవంతుడు తనను తాను కొంగ్రొత్తగా మలచుకొని
దైవశబ్దాలు మానవుని పెదవులపై పలికాయి.
అద్భుతం తొంగి చూచే శ్వేత ఉదయాలలో
హృదయం మెరుపులగ్రక్కుతూ శ్వేత ఉషస్సులకు మేల్కొన్నది.
వాయువే ఉదాత్తమైన ఉడుపు. ఒక ఆనందం
జీవితం దివ్యమైన ఒక క్రీడ

CWSA 2:670 *అనువాదం : ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య*

అద్వైతం

నేను సాలమన్ సింహాసనమైన ఓ పర్వతం మీద పచార్లు చేసాను.
అక్కడ శంకారాచార్యుల ఓ చిన్న ఆలయముంది.
వసుంధర అభూత కల్పనల కడ్డు తెరవేసిన ఆ శిఖరాన కాలపుటంచుల
మీదుగా అనంతాకాశానికభిముఖంగా అది నిలచి ఉంది.

నా చుట్టూ రూపరహితమైన ఏకాంతం ఆవహించింది.
పేరుపెట్టి వివరించలేని వైచిత్రిగా మారింది సమస్తం.
అనాద్యంతమౌ
అనాచ్ఛాదిత విశ్వపు ఆవిర్భవించని ఒకే ఒక సత్యంగా మారింది.

పరమాత్మ ఏకైక బీజాక్షరం "ఓం" తానైన మౌనరాగం
ఆచూకీ తెలియరాని ఆగమనం, నిశ్శబ్ద నిష్క్రమణం
కనిన వినిన ప్రతి క్షణిక కదలికకూ స్వస్తిపలుకుతూ
అవక్తవ్యమైన శిఖరాగ్ర వేదికపై రాజ్యమేలింది.

మూగవోయిన నిగూఢ ప్రకృతి రహస్యాల శిగలో కల్కితురాయి
ఏకైక ఏకాంత ప్రశాంతి, చలించని శూన్యకాంతి - అవిరళ కాంతి

CWSA 2:621 *అనువాదం : ఎ. ఆదిశేషయ్య*

దివ్య శ్రవణం

స్వనములన్నియు స్వరములన్నియు నీదు సుస్వరమే,
ఊఱుము సంగీతమును మరియు ఖగాక్రందనమును
ఆమె విషాదానందాలు జీవన రణగొణ ధ్వనులు
లలిత మాధుర్య వాగ్విశేషతయు సబబగు శబ్దములు
అప్రమేయాంబుధి యానందాట్టహాసమును
విజయమై వాయు పథమున నేగు విమాన ఝుంకారమును
భూమికిని తన వేగమును చాటు మోటారు శంఖారావమున
నిక్కి నీలిగి కదలెడు యంత్ర నినాదమును దుందుభి స్వనమును
అంతరిక్షానిల శంఖంబు పూరించుచుండు
దూరముల గుప్త రహస్యముల గూర్చిన పిలుపుయును

కమలాప్తరశ్మి ప్రభాపూరిత భూభాగ పూరితాంతరస్మృతియు
ఇప్పుడన్నియు నీదు యాశ్చర్య ధ్వనుల సంగతులుకాగ
దృష్టిలేని హృదయంబునుండి గుప్తసామరస్యంబొకటి పొడసూపు
అన్నియు వర్ధిల్లు నందమున ఆతడున్నందుచేత.

CWSA 2:622 *అనువాదం : ఆర్.సుబ్రహ్మణ్యం పంతులు*

శిలారూప దేవేరి

అడుగడుగునా గుడులతో అలారారే ఓ పట్టణంలో ఓ చిన్న గుడిలో
కొలువున్న, ఓ శిల్పి మలచిన దేవతామూర్తి చూచింది నావైపు -
ఊపిరున్న, రూపుగొన్న ఓ దివ్యచైతన్యపు బొమ్మ, ఎల్లలెరుగని
ఆయమ్మ అతిమానస రూపాంతరీకరణకు పట్టుగొమ్మ
అజ్ఞానాంధకారపు ఒడిలో ఆదమరచి నిదురిస్తున్న వసుంధర దరికి,
ఇచ్ఛాశక్తి సమన్విత జగజ్జనని మౌనంగా దిగివచ్చింది,
ఆ సమగ్ర శక్తి స్వరూపిణి, తా వికసించిన ఎడారులలో
ఆకాశంలో, అంభోధులలో వినిపించక కనిపించక నిలిచింది.
మనసు ముసుగులో మనోమయ పురుషుని చేరువలో
పెదవి కదల్చక పెను గాంభీర్య మౌనం దాల్చింది, మనం
ఆమె రహస్యాలను ఛేదించి స్వస్వరూప జ్ఞానం పొందేవరకు
పరీక్షించడానికి నిర్ణయించుకొన్న ఆ జ్ఞాన ప్రసూనాంబిక
కదలని అర్చనా మూర్తులలో కదిలే భక్తులలో తాను సమం
ఆ అనంత చైతన్య సౌందర్యం, కదలని కదలిక, కదిలే మౌనమాలిక.

CWSA 2:608 *అనువాదం : ఎ. ఆదిశేషయ్య*

అతిథి

నా మస్తిష్కం చే ముసుగు కప్పబడిన అపరిమేయ
ప్రశాంత లోతైన మరణ రహిత అస్తిత్వాన్ని
ప్రశాంతమైన రక్షణ అత్యంతాన్ని నేను శోధించాను.

అమృతుని దృష్టితో
మరణం ప్రపంచాన్ని చూస్తుంది

దైవం
మానవ దృశ్యానికి సాక్షి
హృదయానికి, శరీరానికి
బాధ, దుఃఖం లేకుండా
స్వచ్ఛమైన శబ్ద రహితమైన
రక్షణ స్థానానికే ఆ ప్రస్థానం.

ప్రమాదం, భయం
విధి వేట కుక్కలు
తమ తాళ్ళు తెంచుకుంటాయి
శరీరాన్ని నరాలను ఛిద్రం చేస్తాయి
కాలరహిత అధ్యాత్మ స్వేచ్ఛామయి

నా అంతరాత్మ మరణ రహిత ద్రవ్యంలో
జాగృతమైన, భగవంతుని కిరణం సాక్షి
సర్వశక్తివంతుడైన అతిధి, జ్వాలలాంటివాడు
రహస్యమైనవాడు

మరణం దగ్గరవుతూ వస్తుంది
భవిష్యత్తు తన సుంకం తాను తీసుకొంటుంది
ప్రకృతి నివాసాన్ని బద్దలు కొట్టే
శబ్దాలను అతడు వింటాడు
శాంతంగా, భయంకరంగా
ప్రకాశవంతంగా! అతడు ఆసీనుడై వుంటాడు.

CWSA 2:612 *అనువాదం : శ్రీరామదాసు అమరనాథ్*

సాక్షీభూత అధ్యాత్మ

ఎవరూ కదిలించలేని చైతన్యపు శాంతిలో నివసింతును నేను
నీ ప్రపంచశక్తి కార్యములను
అనంతము గుండా కదలాడే తన బలీయరెక్కలను
మరణమేలేని అశ్వపుకాల పరుగులను వీక్షించుచున్నాను
తన వెనుక సుదీర్ఘ వరుసలో తారకలను, పాలపుంతలను

సుడుల ద్రిప్పుచు లాగుకొని పోవు బ్రహ్మాండ మూగ ఊర్జం
నా అస్తిత్వంలో ఒక అతి పెద్ద సర్పంలా
తన ఆనంద వజ్ర పడగతో, బాధామయ కోరలతో
చుట్టచుట్టుకొని వుండె
ఎగసేను మసక అచేతనపు లోతులనుండి
మానవుల హృదయముల మనసులందు ఎగబాకేను చుట్లు విప్పుకొని
కాంతిమయ నిద్రావస్థ ఒకానొక ఉన్నత తలమును
శాశ్వతస్తరపు ఆనందం, వైభవాలను స్పృశించె
ఈ సర్పాన్ని నేను భరించాను, తాకబడలేదు, చలనరహితుడిని
నీ సర్వజ్ఞ, మార్మిక ఇచ్ఛానువర్తినైతి

CWSA 2:602 *అనువాదం : ఎ.జె. విక్రమ్*

నిర్వాణం

అంతయు అదృశ్యమై నిశ్శబ్ద పరమ ఏకాంతమే మిగిలె
ఆలోచన నుండి మనస్సు, విషాదం నుండి హృదయం ముక్తమయ్యె
నమ్మకమును దాటి అసత్తు విస్తరించె
నేను లేను ప్రకృతి లేదు, జ్ఞేయాజ్ఞేయమ్ము గూడ.
నగరం, వర్ణమ్ము లేని ఛాయాచిత్రమై
అల్లననాడె అసత్యమై కంపించి, స్పష్టత లేని రూపములై
ప్రవహించె సినిమాలా శూన్య ఆకారములు
సంద్రమ్ములో పైకి కన్పించు కొండకొమ్ముపలె
తీరాలు లేని అఘాతాలలో అల్లలనాడునట్లు ప్రపంచమ్ము కన్పించె
కేవలమపరిమితము, ధృవమ్ముకలిసినట్లు
బ్రహ్మాండశాంతి రూపరహిత అచంచలత
సర్వము నాక్రమించె - నేనొకపుడేదియో, అందు
ఒక నిశ్చల నీరవ నామరహిత శూన్యం
అజ్ఞేయమందు కరిగిపోవ లేదా
అనంతుని ప్రకాశ సంద్రాల పరివశించుటే చాలుననుకొనె

CWSA 2:561 *అనువాదం : కె.వి.రావు*

అంతరిక సార్వభౌముడు

ఇప్పుడు నా అంతరంగంలోని
అధికాధిక దైవావిర్భావం
ప్రకృతి నేలపై
ఆయన సార్వభౌమాది
అధికారాలను దృఢపరుస్తోంది
చెరసాల శిబిరాన్ని
నా మనస్సు వదిలివేసింది,
ఆత్మోన్నతాల నుండి
అది కాంతిమయ సాగరాన్ని
ప్రవహింపజేస్తోంది!

నా హృదయంలోని
నిగూఢ ప్రశాంత కాంతి
ఆయన ఆజ్ఞను నిర్వర్తించుటకై
మహోన్నత స్వర్గదేవతలు
స్వారిచేయు ఉచ్చైశ్రవం వలె

సువిశాల పక్షాలను సిద్ధపరచి
నా జీవశక్తికి తోడైయున్నది
నా ఇంద్రియాలు పరమానందపు
స్వర్ణద్వారాలుగా మారుతాయి

అంధస్థూలదేహ కోశపు
తమో ప్రమత్తతను ముంచివేస్తూ;
స్పర్శ శబ్ద దృక్కుల ద్వారా
ఒక పారవశ్యం పులకరిస్తుంది,
ఆయన వెలుగు పిలుపుకు
నా అంధకారం దాసోహమంటుంది!

నాలోని ప్రకృతి ఒక రోజున
ఆయనవలె విజయవంతమై
ప్రశాంతమై, శాశ్వతమై,
అనంతమై ఆసీనమౌతుంది!

CWSA 2:613 — *అనువాదం : ఎన్. అప్పాస్వామి*

విమోచనం

సుడులు తిరుగు మనో చలనమును నా నుండి విసిరివైచితిని
ఇక ఇప్పుడు చైతన్యపు ప్రశాంత స్వేచ్ఛా మౌనము నందు నిలిచితిని;
కాలము మరణములేని వాడినై జీవజాతిని అధిగమించితిని,
నా శాశ్వతత్వపు కేంద్రమందు.

నేను తప్పించుకొంటిని మరియు నా చిన్ని అహము మరణించినది;
అమరుడగు ఏకాంతుడను అనిర్వచనీయుడను;
నేను సృజించిన విశ్వమునుండి వెలుపలకు వచ్చితిని,
నామరహితుడనై, పరిమాణమునకందనంత

విశాలమైన తుదిలేని కాంతిచే నా మనసు మూగవోయెను,
నా హృదయము ఆనందము, శాంతి ఏకాకి
నా ఇంద్రియములు స్పర్శ శబ్ద రూప ఆకర్షణల ఉచ్చుకు అతీతమాయెను
ధవళ అనంతములలో నా దేహము ఒక బిందువయ్యేను,
ఒకే ఒక పురుషుని కేవల నిశ్చల పరమానందమును నేను;
నేను ఎవ్వరినీ కాను, ఉన్నదంతయును నేను.

CWSA 2:604 — *అనువాదం : ఎ.జె.విక్రమ్*

జీవన్ముక్తుడు

మూకవోయిన భూతత్వమునకు తెలిసిన
నిశ్శబ్దమును మించినది కలదు; అది అంతరాత్మలో
అచంచలమైయున్నది. అది సర్వదా అనంతముల
స్పర్శతో సర్వదా స్పృశింపబడియున్నది.
అది శాశ్వతత్వపు పాదపీఠము

ఇక్కడొక అద్భుతమున్నది
భువివైపు దృష్టిబరుప నిరాకరించునది
సర్వమును దర్శించు నేత్రమును
గొప్ప జ్వాలలో ముంచెత్తు
భగవంతుని నిశ్చలత్వమును
తెరచినది, మేల్కొల్పినది;
ప్రకృతి అచంచల అంబుధిని కదలించుచున్నది.

ఒక శక్తి అవతరించుచున్నది;
దానిని విధి జయించలేదు, చలింపజేయ
(అది) పర్వతముల కంటె స్థిరము
గంభీరముగ పారు జలముల
ఏకైకశక్తి ప్రకాశమానమగు నిశ్చలత;
అలుపు లేకుండ లోకములను, యుగములను భరించుచున్నది

(దానిని) అంతులేని ఆనందము ఆవరించియున్నది
ఉన్నత స్థాయిలోని నిరపేక్ష అమృతమయ ఆనందము వశపరుచుకొనె
ప్రేమతో ఏకముచేసి ముద్రవేసినది
(అది) సర్వసౌందర్యము, సర్వ ప్రియము
గుప్పిట ఏకత్వము ప్రేమ ముద్రను వేసె.

అతడు కాలము మందగతినుండి తప్పుకొని
ఆలోచన ఆలాపన లేని ఆనందముతో పరవశించి
శాశ్వతమై హృదయములో జ్వలించును.
వ్యక్తిరూపము, గుర్తులను విప్పును
ఊర్ధ్వమున సర్వజ్ఞ నిశ్చలత యందు ఆసీనమైయున్నది.

ఇక్కడ మర్త్యదేహమును అంగీకరించుచున్నప్పటికి
అతడు చావులేని వాడె. పరిమితి, బంధము గాని అతనికి లేదు.
ఆతనికి కల్పములు క్రీడాస్థలములు
జీవితము, దాని కర్మలు, ఆతని అద్భుతమైన

వేచియున్న ప్రకృతికి దైవశక్తులను తీసికొనివచ్చుటే (పని)
దాని శ్రమ బాధలను, విశాలమైన రెక్కలుగల శాంతితో సహకరించును.
ఆమె చిరకాలపు బాధను సంతోషముతో తొలగించును.
నిశ్చేతన చీకటిలో వెలుగును ప్రసరింపజేయును.

అతడు కర్మలు చేయుచు జీవించును,
ఎవరి అంతరాత్మ ఉన్నత విషయములైన
శాశ్వతత్వము, అతిమానసికాలను
స్వాధీనం చేసుకొని ఆనందానుభూతిననుభవించుచున్నదో ఆతనికి
మనస్సు చిన్న భావములు వ్యర్థ విషయములు -
సర్వజ్ఞుడు, అతనికి మార్గదర్శి, ప్రేమికుడు, రక్షణ అయి ఉన్నాడు.

CWSA 2:551 - 52 *అనువాదం : మానాప్రగడ శ్రీరాములు*

ఆహ్వానం

గాలి, తుఫాను, నా చుట్టూ చెలరేగుతుండగా
పర్వతం వరకు, చిత్తడి నేల వరకు నేను వెళ్తాను.
వాగులో నడుచుకుంటూ, మంచులో కష్టంగా కదులుతూ
నాతో వచ్చేదెవరు? నాతో పైకెవరు రాగలరు?

నగరాల అల్ప వృత్తములలోగాక
నీ తలుపులు, గోడలచే నొక్కివేయబడి నివసిస్తున్నాను.
ఆకాశంలోని నీలం నాపై భగవంతుడు
నాకు వ్యతిరేకంగా గాలి తుఫాన్లు తిరుగబడ్తున్నాయి.
నా పరగణాలలో ఏకాంతంతో క్రీడిస్తాను.
దుస్సాహసం నాకు సఖుడు
గాలి చెలరేగుతుండే మెట్టభూములకు ఆరోహించక్కడే నాతో
గొప్పగా ఎవరు నివసిస్తారు? స్వేచ్ఛగా ఎవరు జీవిస్తారు?
పెనుతుఫాను, పర్వతాల ప్రభువును నేను.
స్వేచ్ఛ, అభిజాత్యాల అధ్యాత్మను నేను
దృఢంగానే వుండి అపాయానికొప్పుడినై
నా రాజ్యాన్నెవరు పంచుకుంటారు, నా ప్రక్కనెవరు నడుస్తారు

CWSA 2:201 *అనువాదం : కె.వి. రావు*

శ్రీకృష్ణ

స్వర్గపుటంచుల నధిగమించి కృష్ణచరణారవింద స్పర్శకై
ఆబగా అఱ్ఱులు చాస్తున్న వసుంధర భావతీవ్రానుభూతిని
అన్వయించుకున్న నేను, మనోజ్ఞ మధుర గంభీర విశ్వంలో
విలీనమైన ఆత్మ మనోరథాన్ని ఎట్టకేలకూ అవగతం చేసుకొన్నాను.
నా కనుదోయిలో మనోజ్ఞమైన ఆ అనంత వీక్షణా సౌందర్యం ప్రతిఫలించింది.
ఆ విశ్వప్రేమికుని మురళీగాన మాధుర్యం నా వీనులలో ప్రతిధ్వనించింది.
నిశ్శబ్దంగా నా హృదయంలో నిరంతరంగా నిలిచిన అనంతానందపు
మనోజ్ఞ వైచిత్రి వైవిధ్యాలూ ఆర్ద్రతానుకంపనలూ వెల్లివిరిసినవి.
ఈ విశ్వమంతా తన విభుడు తననుజేరి ఆలింగనం చేసుకోవాలని
ఆకాంక్షిస్తూ సమ్మోహనంగా నిలకడతో నిలిచిన ఓ మజిలీ,
ఆ వేణునాదం చెవులకు చేరువయ్యే కొలదీ
జీవితం వింత అనుభూతులతో జలదరిస్తున్నది.
ఈ ఒకే ఒక క్షణం కోసం ఎన్నెన్నో యుగాలుగా వేచియున్న ప్రపంచం
చిట్టచివరకిపుడు సఫలీకృత మనోరథయై నాలో కదలాడుతున్నది.

CWSA 2:601 *అనువాదం : ఏ. ఆదిశేషయ్య*

సమర్పణ

ఓ పరమాత్మా! నేను నీ సాధనాన్ని,
నీవు నాలో వున్న నిగూఢాత్మవు, ప్రకృతివి,
మృత్యుపాశ బద్ధ నా సర్వవ్యక్తిత్వము
నీ దివ్య నిశ్చల మహత్తులో కలసిపోనిమ్ము
నీ మానస ధారా మార్గముకై
నా విదీర్ణమనోతలము నర్పించితిని,
నీ మహదేచ్ఛగా నుండుటకై
నా సంకల్పమును సమర్పణగావించితిని;
మన అనిర్వచనీయ మార్మిక సంయోగమందు
నాదన్న దేదీ మిగులనీయకు,
నీ ప్రేమపూరిత విశ్వప్రకంపనలతో,

నా హృదయము స్పందించును
భూతలోపయోగమునకై నా దేహము
నీ యంత్రముగా మారును;
నా నాడీ రక్తనాళికలందున
నీ పరవశత్వపు ధారలు కదలాడును;
నా యాలోచనలు కాంతి భైరవములై
నీ శక్త్యాధీనములగును.
నిత్యము నిన్నారాధించుచు
నీ ప్రతిరూపమందు, ఆత్మయందు
నిన్ను శాశ్వతముగ ఆరాధించుటకు
నిన్ను కలుసుకొనేందుకు
మాత్రమే నా యాత్మను నిలిపివుంచుము.

CWSA 2:611 *అనువాదం : ఎన్. అప్పాస్వామి*

దైవ కార్యకర్త

సమచిత్తంలో నేనెదుర్కొంటాను పృథ్వీ సంఘటనలను;
అందరిలో నీ పదధ్వనులు వినబడతాయి. కంటపడని
నీ పాదాలు నా ముందు దైవీమార్గాన నడుస్తాయి. పరిపూర్ణమై
సకల జీవన అద్భుతావహపూర్ణ తత్వమీవు.
ఏ ప్రమాదమూ నా ఆత్మశాంతిని కలవరపర్చలేదు;
నీవే నా కర్మలన్నీ; నీ పనులు చేస్తాను వైదొలగుతాను;
అపజయం ఊయలలూగుతుంది నీ అమృతహస్తాలపై
విజయం అదృష్టదేవత అద్దంలో ప్రతిబింబించి నిష్క్రమించే ప్రతిరూపం
మనిషి విధితో చేసె మొరటుపోరాటంలో నా బలం హృదయంలోని నీ మందహాసం;
శ్రమించేది నాలోని శక్తి ఆర్భాటంతో కూడిన ప్రణాళిక పట్ల,
ఉదాసీనంగా ఉంటుంది ముందుకు ప్రాకే సుదీర్ఘకాల సర్పం పట్ల
ఏ శక్తీ నీలో వశించి ఉన్న నా ఆత్మను నాశనం చేయలేదు.
నీ సాన్నిధ్యమే నా అమరత్వం.

CWSA 2:612 *అనువాదం : కె. వెంకటేశ్వర్లు*

భాగం-2

నీలి పక్షి

దైవత్వమనే ఉత్తుంగశృంగం మీద నిలచిన
నేను నీలాకాశంలో చరించే సుపర్ణుణ్ణి
ఛందోబంధాలను మధురంగా దేవబృందాలకు
సత్యస్వరంతో నిత్యంగా వినిపిస్తాను.
అనంతానంద ఆకాశంలోకి
అగ్నిజ్వాలగా, అనలకీలగా, ఎగురుతాను
బాధాసర్పదష్టులైన పృథివీపుత్రులకు
ఆనందమనే అగ్ని బీజాలనందిస్తాను.
నా రెక్కల్ని ఈకల్ని కదిల్చి దేశకాలాతీతమైన
శాశ్వత కాంతిసీమ మెట్టుతాను
పరమాత్ముని ముఖాలోకనానందాన్నీ
ఆత్మానందాన్నీ అందరికీ ప్రసాదిస్తాను.
జ్ఞానమనే అశ్వత్థవృక్షాగ్రం పై వ్రాలి
అరుణారుణ దృక్కులతో జగత్తులను వీక్షిస్తాను
నందనవన పారిజాత సుమాల మధ్య
దివ్యామృత స్రోతస్వినీ తీరాన విహరిస్తాను.
నా హృదయమే సవితృమండలం
నా మానసమే నిస్తరంగ సాగరం
నా గానమే ఛందోబృందాల సామం
నా గమనమే సృష్టిసవన సంకల్పం

CWSA 2:533 *అనువాదం : ధారా రాధాకృష్ణమూర్తి*

నిశ్చల నీరవతావాణి

ఇప్పుడు నా మనసు సద్దు చేయని అనాచ్ఛాదిత ప్రతిరూపం
ప్రపంచ దృష్టి స్పష్టం, అనుపమానం.
నీరవ నిశ్శబ్ద సంపుటిపై ఒక ఆరాధ్యదేవత సంతకం చేశాడు

అనాఘ్రాత పుష్ప ఇచ్ఛ అకల్మషమైన ఆలోచనల గొప్పదనం
ఒక్కోసారి ఆ పుటల మీద అజ్ఞానం రాయొచ్చు
మేధావి గూడా వ్రాస్తూ కాలాన్ని ఊహించవచ్చు
క్షణభంగురమైన కాంతి మెరుపు వంటి సందేశాలను విసిరేస్తుంది
ఆత్మలకు ఆహారంగా ప్రకృతి అంచున
పచార్లు చేస్తుంది
కానీ, ఇప్పుడు ధ్వని రహితము, అగోచరము
అయిన సర్వజ్ఞుని కిరణ ప్రభవమైన
గొప్ప మాటను నేను వింటాను
చెవి విన్నది ఆ వాణి యొక్క మౌనమే
రోజు యొక్క శాశ్వత వైభవం సేవాసంస్థ నుండి దుముకుతున్నది
అన్నీ విస్తారాన్నుంచీ, శాంతికి భంగం కలిగించని వాని నుంచీ తిప్పుతున్నవే
సముద్రపు విస్తారముక్తి కలిగించే
కోలాహలం సంతోషం కొరకే!

CWSA 2:609-10 — *అనువాదం : కె.వి. రావు*

విశ్వజనీన అంతర్యామి

నాదు అంతరాత్మాలింగనమందిమిడీకృతమై యున్నదీ జగత్తంత
నా యందే వెలుగుచున్నవి చిత్త-స్వాతి నక్షత్రాదులు
ఏ సజీవరూపం వైపు చూచినను
మరో మోముతో నా స్వీయదేహమునే చూచు
నన్నున్ గాంచెడి సర్వ నయనంబులు నాదు నయనంబులే
ఎద ఎదవన్ వినిపించెడి హృదయ స్పందన నా ఒకే హృదయస్పందన
మధువు వోలె జగత్యానందంబు ప్రవహించు నా ద్వారా
తనదు వేలాది విచారంబులు నాదు వేదనలే యగు.
తనదు సర్వకర్మలు, నాపై కెగిసి జారిపోవు కెరటంబులు
ఆంతర్యంబున నిరంతర నిశ్చలత నొంది యుండుదు
కాలరహితుడనై, స్పర్శ కందని వాడనై జన్మించకుండ నేను కూర్చుందు.
నాదు ప్రశాంత దర్పణమునందు సర్వమూ ఛాయలే

నాదు విశాల అతీత స్థితి విశ్వసుడులన్ పట్టి వుంచు
సాగరంబున ముత్యము వోలె నేనందు దాగి యుందు.

CWSA 2:601 అనువాదం : సునీతి పంతులు

అనంతసాహసం

అనంత అనామిక జలధి పైన
పయనించె నాదు చిన్నారి నావ;
మర్త్యతీరంబున్ వదలితి నేను.
నా వెనుక నున్నదంతయు కనుమరుగాయె, నేను ముందుకే చూతు
అజ్ఞేయ అగాధంబు, దారిచూపు మసక దీపం
కానంగరాని కరంబేదియో స్వాధీనంబందుంచుకొని నా చుక్కానినిన్
అంధకార కుడ్యములచే బంధింపబడియె సాగరంబు,
ఆకొన్న అచేతన సింహగర్జనయా అది
లేకున్న ఒక మృతయోగి నిద్రాసాగరమా
నేనన్వేషించు శక్తి మహనీయతను, నా చుట్టూ సంవేదించితిన్
క్రిందయున్నవి దాని బ్రహ్మాండ అగాధంబుల్
ఆవలన్, ఎవ్వరు అడుగిడని అదృశ్య శిఖరమున్నది
కానరాని ఆ అగాధంబునన్
ఏకాకి, అనుపమానమైన దానియందు కలిసిపోదు
మేల్కాంచెదన్ ఆ ఆకస్మిక భగవత్తేజంబులో
అదియే అలౌకిక అత్యద్భుతానంద పారవశ్యతయున్.

CWSA 2:606 అనువాదం : సునీతి పంతులు

విశ్వ చేతన

విస్తృతమైన ప్రపంచాన్ని విశాలమైన
నా వ్యక్తిత్వంతో చుట్టబెట్టాను
కాలము, స్థలము నా ఆత్మలు చూస్తున్నాయి
నేనే దేవుణ్ణి, దానవుణ్ణి, దయ్యాన్ని, భూతాన్ని
తీవ్ర ఝుమ్ ఝుమ్‌ను నేనే, జ్వలిత నక్షత్రాన్ని నేనే!

సమస్త ప్రకృతి నా యందు శ్రద్ధగా సపర్యలు చేస్తుంది.
నేనే సంఘర్షణ మరియు శాశ్వత విరామం
ప్రపంచ ప్రమోదం పరవశింపజేస్తూ
నాలో ప్రవహిస్తుంది
నా ఒంటరి గుండెతో లక్షలాది మంది దు:ఖాన్ని భరిస్తాను
అందరితో సమీప తాదాత్మ్యం నేర్చుకున్నాను
అయినా నేనుగా తయారవడానికి
ఏదీ నన్ను బంధించలేదు
సృష్టి లోకం పిలుపును మోసుకుంటూ
అనశ్వరమైన గృహానికి అధిరోహణ చేస్తున్నాను
అగణితమైన రెక్కలతో కాలం, జీవితం దాటి
పుట్టిన వానిలో పుట్టబోయెడి వానిలో
ఇంకా నేను ఉన్నాను.

CWSA 2:603 — *అనువాదం : కిరణ్‌బాబు*

విశ్వ అధ్యాత్మ

సర్వ ప్రకృతిలో వ్యాప్తమై ఉండు ఏకాత్మను నేను
పరిమాణమునకందక కదలని సాక్షిగా కూర్చుందన్నవాడు
ఆమె గిరులపైన వెలసిన ఏకాంత నిశ్శబ్దము ఆతడు
ఆమె విశ్వబలాల వృత్తాకార చలనము అతడు.

దేహాధీనమైన మనస్సు పరిధిని బ్రద్దలు గావించితిని
ఆత్మకు రూపమును మాత్రముగా ఇక ఉండబోను.
జ్వలించు పాలపుంతలు నాలోన కొలువు తీరినవి,
విశ్వమే నా బ్రహ్మాండమైన సకలము.

నా జీవితము పల్లె, ఖండాల జీవితం
భూ వ్యధను నేను, ఆమె ఆనంద పరవశ చలనము నేను;
అన్ని జీవుల విచారాన్ని, వాటి వస్తువును పంచుకొనుచున్నాను
నన్ను తాకి పోవు ప్రతి కత్తిపోటును, ప్రతి చుంబనమును సంవేదించుచున్నాను.

ప్రతి క్రియను, ఆలోచనను, భావాన్ని నేను తటస్థముగా భరించుచున్నాను,
నా అనంత అస్తిత్వమందు కాలము సాగిపోవుచుండు.

CWSA 2:619 *అనువాదం : ఎ.జె.విక్రమ్*

విశ్వమానవుడు

నేను ప్రపంచాన్ని ఒక వైపు నుండి మరొక వైపుకు చూస్తాను
ఏ దిక్చక్రమూ నా దృక్కులకు గోడ కట్టలేదు
నేను టోకియో, పారిస్, జపాన్‌లను చూస్తాను
బార్సిలోనా పైనా, కాంటన్ వీధుల్లోనూ
బాంబులు దద్దరిల్లడాన్నీ వీక్షిస్తాను
మానవుని అసంఖ్యాకమైన అకృత్యాలను,
చిన్ని చిన్ని మంచి పనులను ఒక్కడినే గ్రహిస్తాను
నేనో పశువుని అతను చంపుతాడు
పక్షులకు ఆహారమిస్తాడు, రక్షిస్తాడు
తెలియని మనసుల ఆలోచనలు, వారి పారవశ్యం నన్ను ఉన్నతుడిని చేస్తాయి
లక్షలాది జీవుల దు:ఖాన్ని ఒంటరి గుండెలో
తీసుకుపోతాను.

CWSA 2:637 *అనువాదం : కిరణ్‌బాబు*

దివ్యకాంతి

కాంతి, నిరవధిక కాంతి! చీకటికిక్కడ ఇక చోటేది!
జీవిత అజ్ఞానపు అగాధాలు వాటి మార్మికతను వదిలేస్తాయి
ఇంతకుముందు లోతుచూడని బ్రహ్మాండమైన వాటి అచేతనపుటగాధాలు
ఉంటాయి మినుకుమినుకుమంటూ అస్పష్టంగా ఎంతో నిరీక్షణతో
మారని మాయని విశిష్ట నిరంతర కాంతీ!
తెరువు, బిగిసిన రహస్య ద్వారాలను
అనంతుని దృఢసంకల్పచిత్తంలో వెలుగొందుతున్న దివ్యకాంతి
వాడని రోజాపుష్పం పుష్పించిన నా యెదలో కదలాడుతోంది.
నరనరాల హర్షాతిరేకంతో పొంగులెత్తుతున్న కాంతి!

దట్టమైన దివ్యకాంతి! ప్రతి పరితప్త జీవకణం భావావేశంలో
పెల్లుబికి నిశ్శబ్ద పారవశ్యంలో భద్రంగా
పదిలపర్చింది. ఒక సజీవ అమృతత్వ భావనని.
అత్యద్భుత దివ్యకాంతిమహోదధిలో నా అగాధాలను సంగమింపజేసి
ఆయన నిత్యానంద సమున్నత ఔన్నత్యానికి కదిలిపోతాను.

CWSA 2:618 *అనువాదం : ఎ. కైలాసపతి*

మహా ప్రణాళిక

ఆమె హర్షోల్లాసానికి, వేదనకు, ఆమె సమ్మోహనత్వానికి
ఆమె దరహాస వాయిద్య సంగీతానికి
మరులు గొలుపు జీవితం పిలిచే పిలుపుకు నేనిక చిక్కను
సద్దుమణిగె వేణుగాన లీలామయ క్షణాలు
రూపం, వర్ణం, క్లుప్త ఆనంద పారవశ్యం
నే వింటా నా విశాల ఆత్మ ఏకాంతంలో
ఈనశ్వర అధరాలు మెదలని నిశ్శబ్ద వేళ
ఆ స్వరం పలుకుతుంది
విశుద్ధ వస్తు విషయాల వింతను వెతుకుతా
చిరంతన నిశ్శబ్దం నుండీ పుడతా
మనిషి అంతరాత్మలో అవసరమొకటున్నది
ఈ ఉపరితల కాంతులు తీర్చలేవు దానిని
మనస్సు, జీవితం వాటి విభవం వాదోపవాదాలు
విస్తృత విషయానికి ఆలస్యపు అవతారికలు
పరమ దివ్య ప్రణాళికకు ఒక తికమక రేఖాకృతి
పరాత్పర చారిత్రక కావ్యానికి ఒక ముందుమాట

CWSA 2:606 *అనువాదం : సిహెచ్. హర్షవర్ధన్*

శివ

హిమకైలాస ధవళ శిఖరాగ్రాన
చిదంబరానంత - ఏకాంత - పరమేశ్వరుడు! -

పరమ ప్రశాంత జ్వాలా - యవనిక వెనుక
దిగంబరాద్భుత తాండవానంద పారవశ్యైకాంత రక్షణ చేయు.
కాని, -
అపరిమిత శివానంద పారవశ్య స్పర్శతో -
అనంత శూన్య అగాధాల మీదుగా అఖండ దృష్టి సారించు;
అచేతన (జడ) మహా గంభీర నిశ్శబ్దాల మధ్య -
మహిత భూమాత మధుర ముగ్ధభావనల గమనించు,
అర్థ-జాగృతమై ఆ దేవి శివకృపాలోకనంతో ప్రబుద్ధమై, -
అంత, -
హృదయ స్పందన ఛంద సంకల్ప గతిలో భ్రమణమొందు,
ఆద్య సృష్టి కారణానంద శివనటరాజ తాండవాద్భుత
లయ తాళగీతిని లోకాల రచించు
జీవముత్పన్నమైంది జనని గర్భంలో, మనస్సు పరిణమించింది;
ఆమె, మోమెత్తి తానే ఆతడైన, ఆ పరమేశ్వరు దర్శించు,
తుదకు, ఆత్మ పరమాత్మ గాఢాలింగనంలో (శివశక్తి)
ఒక్కటి అయ్యే పర్యంతం

CWSA 2:609 *అనువాదం : కె.యస్.భాస్కరరావు*

తాదాత్మ్యతానందం

జ్వాలామయ రీతిలో ప్రకృతి సమస్తానికి చలనం నేర్పబడెను
సమస్త భూతాలు నా ఆలింగనంలోనే ఉన్నాయి.
జ్వాలామయ అనంత ప్రేమానంద హృదయమా,
ఎలా నీవు ఒక మర్త్య దేహమందు కొట్టుకొనుచున్నావు!
నా నాడులందు అగ్నివలె జ్వలిస్తున్నది నీ ప్రహర్షమే
నా సర్వకణములు, అణువులు నీతో పులకరించెను;
ఈ దేహము నీ పాత్ర, నీ పరమానందమునకు మాత్రమే
పనికి వచ్చు ఒక సజీవ మధుపాత్ర
నీ సువర్ణకాంతికి, నేనొక కేంద్రమును
దాని సువిశాలమైన, అస్పష్ట పరిధి కూడా నేనే,
నా ఘనత నొందిన కాంతిమయ నిర్మల అంతరాత్మవు నీవే;
నా మనస్సు మెరిసే నా ఇంద్రియ జ్ఞానము, నా సంకల్పము నీవే.

నీ చైతన్యపు అనంత శ్వాసను నాలో అనుభూతి చెందుచున్నాను.
నీ శాశ్వతత్వపు ఒక చిన్న కదలికే నా జీవితం.

CWSA 2:601 — *అనువాదం : ఎ.జె.విక్రమ్*

బ్రహ్మానందం

నురుగు నిండిన శ్వేత సింధువులాంటి పూర్ణానందంచే కబళింపబడి
దివ్యానందపు ఒక ఎగిసే కెరటమైనాను.
అనిర్దిష్టంగా పారు ప్రమోదు ఉద్వేగ కాంతినై,
సురలోక ఝరుల సుడిగుండమునైతిని.
అక్షయుని ఆనందాల పాత్రను నేను,
అతని పసిడి పారవశ్యపు పిడుగుపాటు పుష్టిని నేను,
సృష్టి శీర్షానుదయించిన ఆనందజ్యోతిని నేను.
అతని పారవశ్యాద్భుత అగాధము నేను.
దైవపు విభూతిలో మత్తిల్లితిని,
పుట్టుక నెరుగని అతని సొగసుతో పరాజయం పాలైతి;
శాశ్వతుని మోమును ప్రత్యక్షంగా ప్రవీక్షించితి.
నా మనస్సు కాంతిలీను అతని ఖడ్గముతో వ్రక్కలైనది,
అతని ఆనందమయ స్పర్శతో నా హృదయం ఛిద్రమైనది,
అతని జ్వాజ్వలమైన కృపతో నా జీవితం ఉల్కాధూలిమయం

CWSA 2:616 — *అనువాదం : ఎన్.ఎస్.రవి*

అమృతత్వం

భగవంతుని స్వీయ స్వేచ్ఛను నేను బాగా త్రాగి మత్తిల్లితిని
దాని నుంచి ఒక నిగూఢ సాధికారతను పొందితిని;
అది జీవించి ఉండునట్లు భౌతిక దేహమునందు దాచి ఉంచితిని,
విశాలమైన స్వేచ్ఛ కలిగిన నేను, ఒక నిష్ప్రపంచ జీవిని.
ఒక ఘడియ ఆ పరాతత్వముతో ముద్రితమై
విశ్వజనీన సంకెళ్ళనుండి కొక్కెముల నుండి నన్నది తప్పించెను;
మృత్యువును, కాలమును నిషేధించి నా ప్రకృతి
అమృతత్వపు లోతైన హృదయమందు నివసించేను.

అజ్ఞానముతో ఆమోదించిన దేవుని ఒడంబడిక రద్దు చేయబడినది;
కాలము, శాశ్వతపు ముగింపులేని రోజులుగా అయినది,
సజీవ అనంత ఆకాశపు విశాల ఆత్మయే నా అంతరాత్మ
తన జన్మించు ఆనవాలును తేజోవంతం చేసింది
ఉర్వి పరిచ్ఛదము వెనుక; పృథ్వి ముసుగు లోపల
అవినాశి స్పష్ట రూప మూస ఎదుగుచుండెను.

CWSA 2:616 — *అనువాదం : ఎ.జె.విక్రమ్*

శ్రీకృష్ణ

అమేయ తేజో వారాశీ! ఓ విశ్వవ్యాప్త అనంత చైతన్యమా!
దాగుడు మూతలాడుతూ, ఇతరుల కంట బడకుండా
నీ కౌగిళ్ళలో దాచుకొన్న - వికసిత వదనంతో అలరారే
ఆ అవ్యయ దేహధారులెవరు?...
అనంత విశ్వవ్యాపిత దివ్యచైతన్యావిష్కృత విలాసమా!
విశ్వము కాలము నిస్సారంగా పడి ఉన్నవి -
"మేము నిర్వ్యాపకులం - అక్కడ మరెవ్వరూ లేరు"
"నేను నేను మాత్రమేనని" పెనుగులాడుకొంటూ,
లోకులు లోకము వ్యర్థ ప్రయత్నాలలో తలమునకలవుతున్నారు.
ఒకడున్నాడు - జీవాత్మకు పరమాత్మ;
సువిశాల విశ్వానికాత్మ; కాలానికి ఊట చెలమ;
హృదయాలకు హృదయం; మనస్సులకు మనస్సు -
అతడొక్కడే మహత్తరంగా ఉపవిష్టుడై ఉంటాడు.
అహో! శూన్యరహితంగా, పరిపూర్ణంగా తనలో తాను లీనమై
మహోజ్జ్వలంగా నిశ్శబ్ద గంభీరాంతరంగుడై
ఆప్యాయంగా హృదయానికి హత్తుకొనే అతని కరకమలాలలో
మనోజ్ఞంగా ఒదిగిపోయిన వేణువును అతని అధరాలు ముద్దెట్టుకొన్నాయి;
ఆ అధరారుణిమ మధురతకు సామగాన ఝరులు జాలువారాయి.
సకలాంత:కరణమతడు; సకల చైతన్యమతడు;
విశ్వమంతయు అతనిదే, విశ్వమే అతడు!
ఆ ప్రేమమయుని వింతపోకడల ఆరాధనలో

ఎందరో తమను తాము ఆత్మీయంగా అర్పించుకొన్నారు,
ఆ పారవశ్యానుభూతులను సొంతం చేసుకొన్నారు.
ఏకంలో ద్వంద్వం - అపార దివ్యజ్ఞాన పరిపూర్ణమైన
వ్యత్యాసమును సువిదితం గావించుకొన్న ద్వంద్వం
అనురక్తికి రెండు, ముక్తికొకటి - అనూహ్యమైన అతని విచిత్ర లీల ఇది -
బ్రహ్మచర్యం చెరగని రాసలీల - అమలిన శృంగార రసహేల!
ప్రేమ పారవశ్యంలో పెల్లుబికిన శాశ్వతానంద ప్రహేళిక
విశ్వాంతరంగంలో మురళి వినిపించిన ఆధ్యాత్మ ప్రణాళిక!!


CWSA 2:637 *అనువాదం : ఎ. ఆదిశేషయ్య*

భాగం-3

స్వర్ణకాంతి

మీ సువర్ణ తేజస్సు నా మేధో వలయంలోప్రవేశించిది.
ఆ కాంతి పరిష్వంగంలో నా మనోకుహరంలోని వెలసిపోయిన గదులు
జ్ఞానతేజాలంకృత అతీంద్రియోపరితలానికి ప్రతిగా విరిసినవి,
ఓ ప్రశాంత ఓజస్తేజోలంకరణం, ఓ ఓంకారజ్వాల
నా శిరస్సునుండి స్వరపేటికపై జాలువారింది మీ సువర్ణ తేజస్సు.
నా వాక్కంతా ఇప్పుడు వేద పదబంధ స్వరకల్పన
ఆ నిశ్చల చింతన, నా ఏకైక స్వరమా! నీ స్తోత్రమాలిక;
నా మాటలు సురాపానమత్తచిత్తములు, దైవోన్మత్తములు.
మీ అమృతత్వంలో నా మనుగడను మర్థించి
మీ స్వర్ణకాంతి ప్రవంతులు నా హృదయంలో సంగమించాయి.
ఇప్పుడు నా దేహం ఓ దేవాలయంగా ఎదిగింది, మీ ఆవాసంగా మారింది
దాని భావోద్వేగములన్నీ ఏకాగ్రతతో మీ వైపే మరలి ఉన్నవి.
ఇప్పుడు మీ స్వర్ణ కాంతులు నా పాదాలచెంత పారాడుచున్నవి
నే నున్న ధరిత్రి ఇపుడు మీ ఖేలావని, మీ పీఠం.

CWSA 2:605 *అనువాదం : ఎ. ఆదిశేషయ్య*



ప్రగాఢ హృదయం గల ద్రష్ట

ప్రగాఢ హృదయంగల ద్రష్ట, రహస్యాల దివ్యబాద్‌షా
భగవానుని హృదయం నుండీ ఉబికే మార్మిక ప్రేమ స్రోతస్సు
నీవెరిగిన త్రోవల్లో కాలంలో ఇంతవరకు
ఏ పాదం అడుగెయ్యలేదు
పదాలు గెంతెను జ్వలిస్తూ, ప్రజ్ఞా సాగరాల జ్వాలామయ కెరటాలవి
స్వర్గపు తీరాలను కడిగేసే కెరటం నీ విశాలాత్మ
ఆలోచనలు మండుచూ విరుచుకు పడెను నగ్నంగా
మానవరాత్రిని దాటుతూ
దేవతల శ్వేత నక్షత్ర లిఖితాలు
వెలుగు పొత్తంలో నుండీ పుట్టుకొచ్చెను
పుటపుటగా ఈ పుడమిన
మాధ్యులైన పిల్లలకందించబడెను

CWSA 2:677 *అనువాదం : సిహెచ్. హర్షవర్ధన్*



భగవంతుని మాతృమూర్తి

మానసవేదనల వెనుక, మానవజననం వెనుక,
ఆలోచనల, అపభ్రంశాల వెనుక, కాలం తప్పటడుగుల వెనుక
ఒక మహాచైతన్య, నిరంతర చిచ్ఛక్తి భాసిస్తోంది.
ఆమె భగవంతుని మాతృమూర్తి ఆతని సహోదరి, ఆతని సతీమణి.
భగవంతుని వివేకతనూజ, భగవత్‌శక్తి సహచరిణి.
మానస, జీవన ఇంద్రధనుర్లోకాల సృష్టికి
ప్రభవించిందామె విశ్వాతీతుని రహస్య హృదయంనుండి
అతిచేతనరోచిర్మయ శిఖరాలు,
అచేతనా అగాధాల అంధయాత్ర మధ్య
పాషాణ సుషుప్తిలో పునరావృత, పరిభ్రమణంలో

శతకోటి నక్షత్రాల నిద్రాణ సంచలనంలో
ఎదురుతిరిగే శీతల శూన్యంలో
ఆమె జీవన సాహస ఇతిహాసం, ఆమె కాంక్షమయ స్వప్నరాశి.
చీకటి శక్తుల ఖేలనం నడుమ నిలబడి,
సృష్టి తప్పిదాలు, దుష్టవైకల్యాలను రూపుమాపి,
అజ్ఞాన ప్రపంచ విషాదాంత నాటకాన్ని
భగవానుని అమృత ఆనంద పారవశ్య దివ్యరూపకంగా మార్చాలని
ఆమె ఇక్కడే ఈ భువన తీరాలలో మెరుస్తున్నది.
ఆమె భగవంతుని మాతృదేవత.
మన అంతరాత్మల అమ్మ
భగవానుని జననలీలలో మనమంతా క్రీడాకారులం.
ఆయన వారసులం, ఆయన శాశ్వతత్వం మనదే సుమా!

CWSA 2:642-43 — *అనువాదం : యజ్ఞన్న*

దివ్య జ్ఞానేంద్రియం

నిశ్చయంగా, నేనిక తినబోను పుడమి తిండి
తిందును స్వర్గఫల శాకాలను
మర్త్య సుఖం నుండి దివ్యాద్భుతానికి
మార్చినావు నా ఇంద్రియపు అలవాటును
ఇప్పుడు యీ దృష్టి, యీ శ్రవణం ఒక పారవశ్యం
ఇలలోని పరిమళాల తియ్యందనం సమస్తం
అద్భుత కెంపు గులాబీ సువాసనతో సరితూగు
ప్రతి స్పర్శలో లోతైన జలదరింపు ఆక్రమణ
తన మూలం అనంతమన్నట్లుండి పోవు
నీ స్పర్శను సంవేదింతు; అవినాశియైన నీ ఆనందం
ఆ ఆహ్లాద క్షణంలోనికి దుడుకుగా వచ్చి చేరె
విశుద్ధ ఉద్వేగపునీత, నిష్కామ నిర్మల
ఉల్లాస భరిత నీ పావన జ్వాలతో, యీ దేహం దహించుకపోతున్నది

CWSA 2:624 — *అనువాదం : సి. హెచ్.హర్షవర్ధన్*

మరుగుజ్జు నెపోలియన్

(హిట్లర్, అక్టోబర్ 1939)

చూడు! చూడు మాయ తన సంకల్పంతో చేసిన వైపరీత్యము
ఒక హింసాత్మక ఉత్పాతం జనించింది,
వాస్తవం కూడా విడ్డూరంతో ఏకమై పెరిగింది,
ఆమె మంత్రదండపు ఆధిపత్యంలో
చిన్నదైనా గొప్ప విషయాలు సాధిస్తుంది,
హీనమైన విషయాలు కులీనతను పొందుతాయి.
ఈ చిరుజీవి పృథ్వి కిటునటు పాదములు మోపు
గత కాలపు మహాకాయుడి భూరి విగ్రహము మాదిరి.
నెపోలియన్ మనస్సు అతి విశాలం, ధీరం, వేగవంతము,
అతని హృదయం సాగరం మాదిరి నిశ్చలమూ, ఉద్రేకపూరితము
అతని సంకల్పం ముష్టిలో, పట్టులో బలిష్టమే.
అతని కంటిచూపు ప్రపంచాన్నే చేత పట్టగలదు
పెద్ద, చిన్న విషయాలపై సార్వభౌమ్యత చూపగలదు.
అంచనాకందని చలనం, దానికున్న అవకాశం
విడువక చేజిక్కుంచుకొని కలిపించెను సంసర్గత.
ఎక్కడో అధోలోక పదార్థంలో తయారైన ఈ జీవి,
ఏ రకమైన వైభవమూ లేక ఆటాడే భూతం మాదిరి,
ఇనుము, బురద కలిసిపోయినట్లున్న ఆతని ప్రకృతి పదార్థం,
కుటిలత, కుశలత కూడిన కుంచిత నరాలతో
పరిమితమై ఉన్న చిన్న స్వాప్నిక మస్తిష్కం గల
దీన, దుర్బల రసాత్మక అహంభావి, అతడు మొరటువాడు.
అతని హృదయం ఎరుగదు ఏనాడూ మాధురీయ, నవ్యప్రాయాన్ని,
ఆశలతో భయాలతో సంప్రేరితమైన దురుసు మనిషి,
కేకలు, కన్నీళ్ళతో గడిపే తీవ్రనాడీ వ్యాధి పీడితుడు,
కఠినాత్ముడు, నిర్దయుడు, దుష్టుడు, చిరుతడు, పాశవికుడు,
కర్ణకఠోర గాత్రంతో గావుకేకల ప్రవక్త.

ఇదమిద్ధ భావాలు కోరవడ్డ ప్రబుద్ధుడు,
మన మానవ ప్రస్థానంలో నాయకునిగా నటిస్తున్నాడు.
అతని భుజబలమే భవిష్యత్తు విజయతోరణం కాగలదట.
ఆతని ఆరగింపుకు ప్రపంచమొక పరిపక్వ ఫలమట.
అతని ఛాయ లండన్ నగరం నుంచి కొరియా దాకా పడుతున్నది.
పట్నాలు, దేశాలు అతని పాదాల క్రింద తుత్తినియలైపోతాయి.
ఒక భీతాహం తన గుప్పిటలో ప్రజను బంధిస్తున్నది.
నురగలు గ్రక్కే ఆ నోటి దగ్గర ప్రపంచ భవిత నిరీక్షిస్తున్నది.
ఒక రాక్షసశక్తి ఈ కురుచ మానవుని ఆదుకుంటున్నది.
ఒక భూరి శక్తి చేతిలోని చిన్న మొరటు పరికరము.
స్వేచ్ఛాయుత ఆత్మానందాన్ని, కాంతినీ గర్జిస్తూ,
బలము, నేర్పు, రాక్షసశక్తులతో కూడినదై.
మానవత్వాన్ని నేలకూల్పు దృఢసంకల్పంతో
ఒక ఉక్కుపాదం కింద భూమినంతటినీ ఏకం చేయాలని,
తన భయానక, దుర్మార్గ ప్రణాళిక అమలుకు నడుం కట్టింది.
మానవుని మనస్సునూ, సంకల్పాన్నీ ఒక్కసారిగా అణగద్రొక్కుతూ
సాధుత్వాన్నీ, కౌశల్యాన్నీ ఒక భయంకర పట్టులో బిగింది,
జనసమూహాల్లో రాక్షస నినాదాలు కురిపిస్తున్నది.
దాని అంధ సామ్రాజ్యాల ననుమతిస్తే,
ఆ పాలన ఘోరమైన ఘడియను సిద్ధం చేసి
అచేతన తన హక్కును తిరిగి పొందనిస్తుంది.
పరాప్రకృతి చైతన్యశక్తిగా వెలువడిన మానవుడు
తొలుతటి నిశీథిలో కూరుకపోగలడు.
పూర్వపు సృష్టి వెళ్ళిపోయినట్లుగానే
భూరి జంతువులు డైనాసార్‌లతో పాటు శిక్షను పంచుకుంటాడు.
అదంతా ఆ రాక్షసుని కట్టువస్త్రపు ఛాయయే
భయకంపిత భూగోళంపై అలుముకున్నది.
ప్రాణాంతక మిట్టపై నున్న అతని ఉన్నత భవనంలో
ఒంటరిగా ఆ అధికార స్వరాన్ని ఆలకిస్తాడు,

ఆతని చర్య అకస్మాత్తుగా ఎంచుకొన్న నియంత,
రాక్షస చాతుర్యంతో విసిరే పులిపంజా.
ఆతని శరీరం వినియోగించలేని ఒక మహాశక్తి -
అల్ప మానవుడైన కారణాన ఆ భయంకర అతిథి భరించలేని
కల్లోల జలధి యందు దురదృష్టపు నావలాగ -
ప్రేరేపించినది, ఆలోచించ, లంఘించ, ఘోషించ, పోరాడ
ప్రేరేపితుడై బెదరించి, భయపెట్టి, సడిచేసి, పాశవికుడై,
లంఘిస్తూ, గెలుపొందుతూ, అజేయుడై
ఆ సంక్షుభిత రహదారిపై
అంతకుమించిన పైశాచిక శక్తినియుదాక నెట్టబడు, భగవానుని పిడుగుపాటుని

CWSA 2:641 — *అనువాదం : డా॥ అమరవాది ప్రభావతి,*
ప్రొ. అమరవాది వేంకటరామ శాస్త్రి

క్రూర నియంతలు

నీ కోసం గాలించే నా కళ్ళకి కనిపించారు
ఆ నలుగురు, పరమ భీకరులు,
కల్లల వేలుపులు, అజ్ఞానానికి నాయకులు,
వెతకి, మృతికి సాటిలేని సామ్రాట్టులు.

ఏ అంతులేని చిమ్మచీకటి అచిత్తి నుండి
ఉద్భవించింది వారి సామ్రాజ్ఞత్వం?
కోటి కల్లల కుటిల ప్రచారకులు
విశ్వవేదనకు విలేఖకులు.

నీదేనా స్వామీ ఆ నాల్గు ముఖాల నల్లని ముసుగు?
నీ కాలాతీత హృదయానికి కాలంలో గుడి కట్టాలని
ఆత్మను దాని విశ్వకార్యంలో లగ్నం చేశావు.
ఈ వికార మారువేషంలో నిను వెల్లడి చేసుకున్నావు.
నీవే, ఈ ముట్టడిని కట్టడి చేయగలవాడవు నీవే,
ఓ జ్యోతీ! ఓ అమర జ్యోతీ! ఓ అమలిన శాంతీ!

CWSA 2:624 — *అనువాదం : డా॥ వి.శ్రీనివాసచక్రవర్తి*

సమరంలో

కాల అపారాంబుధిలో నుండి
జీవనం నుండి సులభముగ తప్పించుకొను మార్గముపై
తరచుగా మందగతిని సాగే యుగాల బృహదుపసంహారణలో
నీకు కొంత లాభం నా పతనం వల్ల దక్కునేమోనని
నేను మరణించ సమ్మతించితిని, ఓటమిని భరించితిని.
మెరసిపోతూ సాగించే నా అంతరాత్మ యానాన్ని వ్యతిరేకించుటకు
ఈ ప్రపంచ నిశ్చేతన మహాశక్తికి నీవిచ్చావు హక్కును.
నిశి విధించు సుంకాన్ని ప్రతి అడుగున ఆమె విధించు
ఆమె అన్యాయ గుమాస్తా అయిన దుర్విధి, లెక్క వ్రాసివుంచు.
నా చుట్టూ రాక్షస క్రియాశక్తి వత్తిడి కలిగించుచుండె
ఈ భువి వారిది, రుసుముగా వారు పగళ్ళను పట్టివుంచుతారు
నేను గాయాలతో నిండిపోయాను, పోరు నిర్దాక్షిణ్యమైనది
ఇది నీ విజయ ఘడియ కాదా?
అయినా నీవు యిచ్ఛయించినదే! ఇంకా విధికేమి బాకీ వున్నావు
ఓ లోకాల సనాతనుడా, నీవెరుగుదువు, నీకు తెలుసు.

CWSA 2:614 అనువాదం : కె.వి.రావు

నిశ్చేతన

మసకేసిన అనంత నిశ్చేతన శూన్యంలా
కనుపించే నిశి రెక్కల నిదురనుండి
చైతన్య రహిత అగాధం నుండి ఒక మహాశక్తి లేచె
మాంత్రికుని మహా ఊర్జపు సుళ్ళు తిరిగే జ్వాల

ఏదో బృహత్తర నిద్ర మత్తు ఉన్న వివేకం
చింతనా ప్రక్రియ, పథకం, లేకుండా పన్నాగం పన్నుచు
మండుతున్న తారకల దివ్యవైభవం వరుసలో తీర్చిదిద్దె
జంతువుల సజీవ దేహాలను, మనిషి మస్తిష్కాన్ని

ఏ కఠిన ఆవశ్యకత లేక క్రమబద్ధ యాదృచ్ఛికత
జగత్సర్వమునెరుంగ సజీవమయ్యె?
సంఖ్యల ఏ గారడి, ఏ యాంత్రిక నర్తనం
చేతనను వృద్ధి చేసె, అంతరాత్మను పూనె?
సర్వశక్తివంతుని నివాసమంధకారము
సర్వజ్ఞత ఆచ్ఛాదనం భగవంతుని అంధ ముసుగు.

CWSA 2:604 *అనువాదం : కె.వి. రావు*

భాగం-5

శిఖరాల స్వరం

అమేయబంధుర అనంతానంత
జ్ఞానఖడ్గాన్ని ఝుళిపిస్తున్న రీతిగా
ఘణిల్లున మ్రోగే సింహనాదపు తీరులా
వినబడుతున్నది స్వరావళి ఎక్కడో!
సువర్ణ ధనువునుండి వదలిన
నిశ్శబ్ద శబ్దవేదిలా ఝుమ్మని
నా కర్ణపుటాలలో వినిపిస్తున్నది
హృదయాంతరాళాల్లో ప్రతిధ్వనిస్తున్నది

నేను ఒంటరినై...
ఆదమరచిన వేటగాడు విడిచిన బాణంలా
నిబిడాంధకారంలో నిశిరాత్రిలో
సేదతీరుతున్న తరుణంలో

ఉన్నత శిఖరాల నుండి
స్వర్గలోకం నుండి
దైవం పరధ్యాన్నంగా పవళించి ఉండగా
ఈ లోయలోకి విసిరివేయబడ్డాను
నేను సాధించినదేమైనా ఉందా?
ఉంది... ఉంది...

మాటలాడుతున్నా లేదా...
మాటలు కరువై నిలబడిపోయినా
సదా ప్రకాశించే జ్ఞానసూర్యుడిలా
భావాతీత జ్ఞానాన్ని విరజిమ్మే యత్నంలో
అధోలోకపు ధవళకాంతులను
ప్రకృతిపై పారదర్శకంగా
ప్రకాశింపజేస్తూ... ప్రవహింపజేస్తూ...
అమృతాన్ని సేవిస్తూ
కమ్మని కలల ఎదపై
శాంతిసౌఖ్యాలను ప్రసాదిస్తూ
అలాగే...
ఓ అనంతకాలం ఉండిపోయాను.

CWSA 2:681 *అనువాదం : డా॥ టేకుమళ్ళ వెంకటప్పయ్య*

భగవంతుని శ్రమ

రజితరాగ మారుతాలలో
నీలి బంగారు మేలికాంతిలో
నీకై కన్న స్వప్నాలను
వజ్రాల మూటలా మృదువుగా కప్పి ఉంచా.

భూనభాలకు వారధిగా
హరివిల్లు నిర్మించాలని ఉంది;
వర్తిస్తున్న ఈ గ్రహసీమలో
అనంతత్వ బీజాలు నాటాలని ఉంది.

స్వర్గం సుదూరంలో
వీక్షించలేనంత వెలుగులా ఉంది;
నిలుపుకునే అవకాశం లేదు,
మూలాలకు పట్టు దొరకడం లేదు.

చిన్మయాన్ని కొని తెచ్చేవాడు
మృణ్మయాన్ని కాదనగలడా?
ఇహలోకపు భారం మోస్తూ
క్లేశాలను దాటాల్సిందే!

దైవాన్ని ఒత్తిడి చేస్తూ,
అజ్ఞానపు శ్రామికుడిలా
భూమ్మీద ఉన్నా నేను;
జీవ మరణ ద్వారాల మధ్య.

పదార్థపు బురదగుంటలో
లోతెంతో అన్వేషిస్తూ,
స్వర్ణనదీ ప్రవాహానికి
స్వర్గలోకపు వెలుగు బాటకు

పదార్థపు కాళరాత్రిలో
పవిత్రాగ్నిని వెతికా నేను;
కాని కాలుని కోపం నరుని శాపం
చివరకు నీకందిన బహుమానం.

మనిషి మనసు, పశువు మనసే;
పశుప్రవృత్తి గెలవాలని
పాపతాపాల ప్రీతిగ చూచే,
ఒక భూతమందు దాగున్నది.

దివ్యతేజం 'భూతాలకు' దూరం;
శుద్ధమైన అందాలను కాదని,
సంతోష భయోద్రేకాల
నాటకంలో పాత్రధారివి.

చుట్టూ తిమిరంతో సమరం;
మనం చూచే 'సౌర' గోళాలు
ఈ అస్థిర ప్రపంచానికి
సగం కాంతి మాత్రమే సమకూరుస్తూ ఉన్నాయి.

ఆశలనే దీపాల వెలుగులో
అఖాతపు అంచుల దాపున,
పాక్షిక సత్యాలు చూపే
పాంథశాల జీవయాత్ర.

సత్యమైన సత్యాన్ని కాదని, భయంతో
అజ్ఞానపు దైవాలను, అసుర 'శక్తులనూ'
ఆరాధిస్తున్నాము మనం;
వెలుగుల వెలుగులు కాదని.

కన్నదంతా కావాలని మళ్ళీ మళ్ళీ కోరాలి,
చనిపోయిన వాళ్లంతా మరల పుట్టి తీరాలి,
చేసిన యుద్ధాలన్ని మరల మరల చేయాలి,
ఫలమున్నా, లేకున్నా జీవయాత్ర సాగాలి.

నా వంటిన గాయాలు వందలైనా, వేలైనా,
అప్రతిహత యుద్ధ వీరులెంత మంది ఎదురైనా,
అనుకున్నది జరగాలి, ఆగకుండ సాగాలి;
'అతిమానస' ఆనందం అందరకూ అందాలి.

చీదరించుకున్న వారు ఎవరైనా దానవులే;
"నీ భావి ఎండమావి, నీ స్వప్నం పగటికల.
ఆకశాన ఏ విధంగా అగ్నిశిఖను అద్దుతావు,
పతనమైపోతావు, నీ పని పనికిరాని దవుతుంది.

"ఎందుకలా స్వర్గసుఖం పలవరిస్తూ పోతావు
ఆ బంగారు భవనమేది, ఆనందం ఎక్కడుంది?
అజ్ఞానపు చీకటిలో అటూ ఇటూ కొట్టుకునే
మనుగడయే మనకున్న అయోమయపు విధివ్రాత.

"నిశీధిలో మసలుకొనే భూతలమే మనకున్నది,
మిణుగు, మిణుగు దీపాలే మన ముందున్నవి కాదా?
ఆ దివ్యకాంతి నెలా భరియించగలం మనం;
దేవుని ఆకాంక్షనెలా తీర్చగలదు మానవాళి?

"అందులకే ఆ 'దేవుని' హతమారుద్దామా మనం!
ఆ తేజం, ఆ భారం పటాపంచలౌతుంది;
అంతులేని ఆ కాంతి అదృశ్యం అవుతుంది,
మానవ హృదయం ఎంతో తేలికపడిపోతుంది"

కాని మానవ హృదిలోనే ఆ దైవం నివశించేది;
ముప్పులతో, తప్పులతో, తడబాటుల గమనంతో
అనామకం అని పిలిచే ఆ ఆనందం కోసం
ఎడారిలో, బుడుగుల్లో నిరంతరం పయనించేది.

ఎవరో అంటున్నారు, ఎలుగెత్తి పిలిచారు;
"సాగిపో, సాగిపో ఎవరూ చేరని చోటికి;
గట్టివైన మూలాలకు చిట్టచివర చేరాలి,
బంధించిన కవాటాన్ని తట్టి మనం తెరవాలి."

విషయాల మూలల్లో ఒదిగి ఒదిగి కూర్చున్నది.
నాకు కనపడిందొక నారీముఖ ఆసింగం;
దైవరహస్యాన్నంతా దాస్తూ చూస్తూ ఉన్నది;
విచ్చుకున్న రెక్కలపై నిద్రాణం అయి ఉన్నది.

మనసులోని ఆటంకాలందులకే వదిలేశా,
తీరని కోరికలనే అఖాతాలు దాటేశా;
శారీరపు దారుల్లో, సందులేని గొందుల్లో,
ఆవలి గట్టున ఉండే మార్మిక లోకం చేరా.

మూగదైన భూలోకపు భీతావహ గుండియల
చీకటి లోతుల మ్రోగే ఆ ఘంటిక విన్నాను;
ఆవేదన మూల కారణమేదో కాక
ఆ నరకపు లోగుట్టును సైతం కనుగొన్నాను నేను.

పై నున్నది డ్రాగన్ల ఘోష,
ప్రక్కన 'దయ్యాల' మ్రోత;
ఆలోచన జనియించిన శూన్యంలో పరికించా,
అంతులేని లోతుల్లో అలుపెరుగక నే నడిచా.

ఆశ నిరాశల మధ్యన అందిందొక సోపానం,
అనంతమైన శాంతాన్నే కవచంగా ధరియించి,
ఆ దేవుని సొంతమైన దివ్యకాంతి పుంజాలను
మానవ అగాధంలోనికి మరలించా, కొనితెచ్చా.

నేనైన నా వాడు నాతోనే ఉన్నాడు
కప్పియున్న మాయంతా మటుమాయం అయ్యింది;
ఆ దేవుని సుస్వరాన్ని, అతని సంకల్పాన్ని విన్నా
అతని ఇచ్ఛను నా నుదుట దాల్చా.

ఊర్ధ్వ, అధో లోకాలకు నిర్మించానొక వారధి;
సేంద్రచాప శంపావృత శిఖరంపై
వెల్లివిరిసె స్వర్ణధార;
జగాలెల్ల ప్రకాశించె, ఆ కాంతుల మిలమిలలో

భూలోకపు హృదయంలో వెలిగిందొక దివ్యజ్యోతి;
వెలుగుతాయి ఇక నుంచీ అమరభాను దీప్తిశిఖలు;
జన్మ అవధుల్లో, ఆ అద్భుత కుహరంలో
రూపొందిన ఆ శక్తులు ఎదురు చూస్తూ ఉంటాయి.

సత్యం దివ్యానందం దర్శించే దీపాలై
వెలుగును ముమ్ముందొక స్వర్ణశిఖ సోపానం;
అజ్ఞానపు తిమిరాలను అంతం చేయాలని
దివ్యశిశువు లొస్తారు, దివ్యకాంతి దీధితితో
ప్రణవ నాదం విన్పించె బాకాతో

వినూత్న కాంతిపుంజాల వెండి వెలుగుల్లో
నవజీవన ద్వారాలకు నగిషీలను చెక్కాలి
పైన కప్పు పసిడి కాంతి, క్రింది నేల తళతళలు
జగమంతా వెలుగుతుంది, ఆచ్ఛాదన అంతరించి.

నూత్న రజత కాంతులతో
నా స్వప్నం ఫలిస్తుంది
స్వర్ణలీల దుస్తులతో
సజీవ సత్యం గమిస్తుంది.

CWSA 2:538 *అనువాదం : కె.ఆర్.ఎల్.నరసింహారావు*

ముగింపు?

మనమింతకాలం జీవించిన దానికి
మనం చేసిన దానికి, లేక కలగన్న దానికిదా ముగింపు
నా పేరు మరుపున పడిపోవడం, రూపంలేకుండాపోవడం
ఇదా ముగింపు?
రాతి పలక క్రింద పాడైన
లేక అగ్నిలో బూడిదగా మారిన ఒక దేహం
ఒక మనసు కరిగిపోవడం మరచిపోయి తన ఆలోచనలను కోల్పోవడం
ఇదా ముగింపు?
ఒకప్పుడున్న ఇకనెంత మాత్రం ఉండని
ఒకప్పుడెంతో ఉన్నతమైన మన గాఢ వాంఛలు
నిశ్చల భువిచే, స్థిర సూర్యకాంతిచే హేళన చేయబడి చనిపోవడం
ఇదా ముగింపు?
భగవంతుని వైపు ఎగబ్రాక మన మానవ ఆరాటాలు
ఇతర హృదయాలను మోసగిస్తూ సాగిపోతాయి.
అదే సమయంలో ప్రపంచం, మృత్యువు, నరకం వైపు మునిగిపోతుంటుంది.
ఇదా ముగింపు?
వీణ పడిపోయె, వ్రయ్యలై, మూగదై పడి ఉంది
అగుపించని వాద్యకారుడు చనిపోయెనా?
వృక్షం నరికి వేయబడింది గదా, పక్షి యెక్కడుండి పాడుతుంది,
పాట కూడా ఆగిపోక తప్పదా?
మనసులో పథకం రచించి, సంకల్పించి, భావనచేసి
భువి విధిని తిరిగి ఆకారించ పనిచేసిన ఒకడు
హృదయంలో ప్రేమించి, తపనచెంది, ఆశించిన ఆ ఒకడు
అతడు కూడా అంతమవ్వాలా?
ఆతని నామం మర్త్యమందు అమర్త్యం
ఇచట ఒక కళాకారుడైన అధిష్టాన దేవుడు
దివ్య ఆకారాలలో తనను తాను రూపరీత్యా మార్చుకొనుచుండు
లేకుండా పోయేందుకిష్టపడడు
తారకలెందుకు తయారుచేయబడెనో అదంతయు పూర్తియగు దనుక
హృదయం భగవంతునావిష్కరించుకొను దనక
అంతర్మాత తనను తానెరుగుదనుక. అపుడు సైతం
ముగింపు ఉండనే ఉండదు.

CWSA 2:643 *అనువాదం : కె.విరావు.*

Vol. 52, No. 8
August 2022


Date of Publication
1st August 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**


A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

సెప్టెంబర్ 2022



భారతదేశమంటే....

విషయ సూచిక

సంపాదకీయ సూచన

భారతం అంటే నిజంగా యేమిటి?

భారతదేశాన్ని గురించిన విభిన్న భావాలూ, విభిన్న సిద్ధాంతాలూ వున్నాయి. వాటిలో చాలా వరకు అన్యదేశీయ ఆలోచన, అవగాహనలనుండి అరువు దెచ్చుకొన్న వెలుగులే. కాని భారతీయ అంతరాత్మ ద్వారా భారతాన్ని దర్శించినపుడు మాత్రమే నిజంగా భారతదేశం అంటే యేమిటో అర్థమౌతుంది. భారతీయ చింతన, భారతీయ ఆధ్యాత్మిక శక్తికి కుసుమించిన మహోమహనీయ కుసుమం - శ్రీ అరవిందులు - మనకు విదితం చేసిన భారతీయ భావనను ఈ సంచికలో మీ ముందుంచుతున్నాం.

అనువాదం : కె.వి.రావు

9849929254


సనాతన ధర్మం

భారత దేశం పునరుత్థానమౌతుంది అన్నపుడు ఉద్ధానమయేది సనాతన ధర్మం. హిందూదేశం మహత్తరమయినది అన్నపుడు ఆ ఘనత సనాతన ధర్మానిది. హిందూదేశం పరివ్యాప్తమై తనను తాను విస్తరింప చేసుకుంటుందని అన్నపుడు అది సనాతన ధర్మం ప్రపంచమంతటా వ్యాపించి, తనను తాను విస్తరింప చేసుకుంటుందని అర్థం. ధర్మం కోసం, ధర్మం చేతనే భారతదేశం పరిఢవిల్లుతుంది.

మనం సనాతనమూ, శాశ్వతము అని పిలిచే ఈ మతమేమిటి? అది కేవలం హిందూ మతమే. ఎందుకంటే హిందూదేశం దానిని పదిలపరచింది. ఈ భరత ద్వీపకల్పంలో, హిందూ మహాసముద్రపు, హిమాలయాల ఏకాంతంలో ప్రవృద్ధమైనది, ఎందుకంటే ఈ పవిత్రమూ, పురాతనమయిన భూమిలో దానిని యుగయుగాలుగా భద్రపరిచే బాధ్యత ఆర్య వంశానికి అప్పగించబడింది. కానీ అది ఒకే దేశపు అవధులకు పరిమితం కాదు, ప్రపంచంలో సరిహద్దులు కల ఒక భాగానికి మాత్రమే ప్రత్యేకంగా, శాశ్వతంగా స్వంతం కాదు. మనం హిందూమతం అని పిలిచేది ఒక శాశ్వతమయిన మతం, ఎందుకంటే అది మిగిలిన అన్ని మతాలను తన పరిష్వంగంలో ఇముడ్చుకొనే విశ్వజనీనమయిన మతం. ఏ మతమైనా విశ్వజనీనం

కానపుడది శాశ్వతం కాలేదు. ఒక సంకుచితమైన మతం, ఒకే వర్గానికి చెందిన మతం, లేదా ప్రత్యేకమయిన మతం ఇం పరిమితమయిన కాలం వరకు, పరిమితమయిన ధ్యేయం కోసం మాత్రమే మనగలదు. ఈ ఒక్క మతం మాత్రమే పదార్థ వాదాన్ని జయించి, విజ్ఞాన శాస్త్రపు పరిశోధనలను, వేదాంతపు ఊహాగానాలను పొందుపరచుకొని ఎదురుచూస్తుంది. ఈ మతం భగవంతుని సాన్నిహిత్యాన్ని మానవ జాతిపై హత్తుకొనేటట్లు చేసింది. మనిషిదైవాన్ని చేరుకోవడానికి సాధ్యమైన మార్గాలను తన పరిధిలో పొదువుకుంది. ఏ సత్యం గుర్తించి అన్ని మతాలు మాట్లాడుతున్నాయో, ఆ సత్యాన్ని ప్రతి క్షణం నొక్కి చెపుతుంది. దైవం మానవులందరిలోనూ, అన్నిటా ఉన్నాడని, మనమంతా ఆయనలోనే నడయాడుతూ మన ఉనికిని కలిగి ఉన్నామని చెబుతుంది. ఈ ఒక్క మతమే మనం ఈ సత్యాన్ని అర్థం చేసుకొని, విశ్వసించగలిగేటట్లు చేయటమే కాక దానిని మనలోని అన్ని భాగాలలోనూ సిద్ధింపచేసుకోగలిగేటట్లు చేస్తుంది. ఈ ఒక్క మతమే ప్రపంచానికి, విశ్వమంటే ఏమిటో చూపిస్తుంది. ఆ వాసుదేవుని లీలగా దర్శింపచేస్తుంది. ఈ లీలలో మన పాత్రను ఉత్తమంగా ఎలా పోషించాలో దాని సూక్ష్మమయిన న్యాయం, ఉదాత్తమయిన నియమాల గురించి చెప్పేది కూడా ఈ మతమే. ఈ ఒక్క మతమే చాలా సూక్ష్మమయిన వివరాలలో కూడా జీవితాన్ని మతం నుండి వేరుచేయదు. ఏదయితే అమృతత్వాన్ని ఎరిగి ఉందో, ఏది మరణం ఉనికిని మన నుండి చిట్టచివరి వరకూ తొలగించివేసిందో అదే హిందూమతం.

CWSA 8 : 10 - 12 — *శ్రీ అరొబిందొ*



భారత అంతరాత్మ

ఏకమేవ అద్వితీయం. రెండవది లేని ఏకత్వం. ఈ సమన్వయ పరిచే గుణం అన్నిటినీ మనలో పొదువుకునే భారతీయ మత మనసు ఏకత్వం గురించి నొక్కి చెప్పవలసిన అవసరముంది - ఎందుకంటే మరొక విధంగా అయితే భారతీయ జీవన సంపూర్ణమయిన అర్థాన్ని, సంపూర్ణమయిన భారతీయ సంస్కృతిని కోల్పోతాం. కేవలం ఈ విశాలము, నమనీయమైన సుగుణాన్ని గుర్తించినపుడు జాతి జీవనంపై వ్యక్తి జీవనంపై దాని సమగ్రమయిన స్వభావాన్ని గుర్తించగలము. ఒకవేళ 'హిందూమతంలో ఏముంది? ఏమి బోధిస్తుంది? ఏమి ఆచరిస్తుంది? దానిలో సార్వజనీనంగా ఉండే సాధారణ అంశాలేమిటి?' అని ఎవరైనా అడిగితే, మనం హిందూమతం మౌలికమయిన మూడు భావాలపై లేదా మూడు అత్యున్నతమూ, బలమైన ప్రాథమిక ఆధ్యాత్మిక అనుభవాలపై ఆధారపడి ఉన్నదని చెప్పవచ్చు. ప్రథమంగా వచ్చేది వైదిక ఏకత్వపు ఉనికి భావన. దేనినయితే ఋషులు వేర్వేరు నామాలతో పిలిచారో, దేనిని ఉపనిషత్తులు అన్నీ తానే అయి, విశ్వజనీనమయిన, ఏకమేవ అద్వితీయంగా స్తుతించాయో, బౌద్ధమతపు ధృవం, మాయా వాదపు పరతత్వం, ఆస్తికుల పరబ్రహ్మ, లేదా పురుషోత్తముడు ఎవరైతే తన శక్తిలో ఆత్మను కలిగి ఉంటాడో, ఒకే మాటలో చెప్పాలంటే ఆ శాశ్వతుడు, అనంతుడు. ఇది మొదటి సార్వజనీనమైన పునాది, కానీ దీనినే మానవ మేథ అనంతమయిన సూత్రాలుగా అభివర్ణించగలదు. దీనిని అన్వేషించి, సన్నిహితంగా సమీపించి, శాశ్వతమూ, అనంతమూ, సనాతనమయిన దానితో ఏదో ఒక స్థాయిలో ఐక్యత పొందడం ఆధ్యాత్మిక అనుభవ అత్యంత ఉన్నతమూ, కడపటి ప్రయత్నము అవుతుంది. అది భారత దేశపు మతపరమైన మనసు తొలి విశ్వజనీన నమ్మకమవుతుంది.

ఏకమూ అనంతమయిన దానికి అనేక మార్గాలు

ఈ పునాదిని ఏ సూత్ర రూపంలో అనుమతించినా, భారతదేశంలో గుర్తించబడిన వెయ్యి మార్గాలలో ఒకదానిని లేదా వాటినుండి శాఖగా వచ్చిన కొత్త మార్గం దేనితోనైనా ఈ మహత్తర ఆధ్యాత్మిక ధ్యేయాన్ని అనుసరించినపుడు మీరు మత అంత: కేంద్రంలో ఉంటారు. దాని రెండవ

మూల భావన శాశ్వతుని, సనాతనుని మనిషి చేరుకోవడానికి ఉన్న బహుళమైన మార్గాలు. అనంతునిలో అనేకమయిన అనంత తత్వాలున్నాయి. ప్రతి అనంతత్వము సనాతనం. ఇక్కడ ఈ పరిమితులలోనే భగవంతుడు తనను తాను ఆవిష్కరించుకొని, ప్రపంచంలో వివిధ మార్గాల్లో తనను తాను సార్థకం చేసుకుంటాడు. కానీ ప్రతి మార్గం శాశ్వతుని వద్దకు చేరుస్తుంది. ప్రతి పరిమితమయిన దానిని మనం అన్వేషించవచ్చు. అన్నిటినీ అతని రూపం, సంకేతంగా భావించి అనంతుణ్ణి చేరుకోవచ్చు. అన్ని విశ్వశక్తులూ అవతరణలే. అన్ని శక్తులూ ఆ ఏకైక శక్తి అస్తిత్వ శక్తులే. ప్రకృతి కార్యక్రమాల వెనుక పనిచేస్తున్న దేవతలందరినీ ఒకే దైవం విభిన్నమయిన శక్తులు, నామాలు, వ్యక్తిత్వాలుగా దర్శించి, ఆరాధించాలి. మనకు మంచి లేదా చెడుగా గోచరించినా, అంగీకరించినా, అంగీకరించకపోయినా అదృష్టమయినా దురదృష్టమయినా ఒక అనంతమయిన చిచ్ఛక్తి, పరిపాలనా శక్తి, సంకల్పం లేదా న్యాయం, ప్రకృతి, శక్తి లేదా కర్మ సంభవించే దాని అంతటి వెనుక ఉంటుంది. ఆ అనంత తత్వం సృష్టి చేసినపుడు బ్రహ్మగా, పరిపోషించేటపుడు విష్ణువుగా, వినాశనం చేసేటపుడు లేదా తనలో లయం చేసుకున్నపుడు రుద్రుడు లేదా శివుడిగా ఉంటాడు. ఈ విశ్వాన్ని సంరక్షిస్తూ, రూపుదిద్దుతూ, దీనిని నిలిపి ఉంచడంలో ఉపకరిస్తూ, ఒక సర్వోన్నత శక్తి ఈ ప్రపంచాలకు తల్లిగా, లక్ష్మి లేదా దుర్గగా, వినాశపు ముసుగులో కూడా మేలు చేస్తూ చండి లేదా నల్లని కాళి రూపంలో ఆ జగన్మాత ఉంటుంది. ఒకే దైవం అనేక దేవతా రూపాలలో నామాలలో తన గుణాలను ఆవిష్కరిస్తాడు. దివ్యప్రేమ స్వరూపుడైన వైష్ణవుల దైవం శాక్తుల దివ్యశక్తి రూపమైన భగవంతుడు. రెండు విభిన్నమయిన దేవతా మూర్తులుగా కనిపించినా నిజానికి వారు వేర్వేరు రూపాలలో ఉన్న ఒకే అనంతత్వం. వ్యక్తి ఆ సర్వోత్తముని ఏ నామరూపాలతో అయినా, జ్ఞానము లేదా అజ్ఞానంతో వాటి ద్వారా లేదా వాటికతీతంగా, చివరికి ఆ సర్వోత్కృష్ట అనుభవానికి ముందుకు సాగిపోతాం.

CWSA 20 : 194 - 96

ప్రతి మనిషిలోనూ దైవం

హిందూమతపు మూడవ మూల భావన దృఢమైన పరిణామం.

అంతరమైన ఆధ్యాత్మిక జీవనానికి ఎంతో శక్తివంతమైనది. సర్వోన్నతుని లేదా దైవాన్ని ఒక విశ్వజనీన చైతన్యం ద్వారా, అంతర, బాహ్య ప్రకృతులను చొచ్చుకొని పోతూ చేరుకోగలిగినపుడు ప్రతి వ్యక్తిగత ఆత్మ తనలోనే తన స్వీయ ఆత్మ భాగంలోనే ఆయనను కలుసుకోగలడు. ఎందుకంటే ఆత్మలో ఆ ఏకైక దివ్య అస్తిత్వంలో సన్నిహితంగా ఒకటైన లేదా కనీసం సన్నిహితంగా సంబంధం కలిగినదేదో ఉంది. హిందూ మతపు సారం ఈ విధంగా ప్రగతి చెందడం పట్ల గురి కలిగి ఉంది. ఆ విధంగా జీవించడం వలన ఈ ఆత్మ జ్ఞానాన్ని మన మనఃప్రాణాల నుండి మరుగుపరచే అజ్ఞానం నుండి బయటకు వచ్చి మనలోని దైవత్వపు ఎరుకను పొందుతాము. ఈ మూడు విషయాలను సమన్వయ పరిచినపుడు అది సంపూర్ణమయిన హిందూ మతమౌతుంది. దాని సారాంశము ఒకవేళ ఏదయినా నమ్మకమవసరమయినపుడు అది విశ్వాసమవుతుంది.

CWSA 20 : 195

ఒకే దైవం - అనేక దేవతలు

కాలాతీతము, నామ, రూప రహితమైన సర్వోన్నతుని ఊహపై హిందూమతం ఆధారపడి ఉంటుంది. కానీ అది నూతన జాతుల సంకుచితమూ, అజ్ఞానమయము అయిన ఏకదేవతోపాసన మతం వలె, శాశ్వతుని, అనంతుని మధ్యంతరమైన రూపాలు, నామాలు, శక్తులు, వ్యక్తిత్వాలను ఖండించదు లేదా నిర్మూలించదు. వర్ణరహితము, పాలిపోయి అస్పష్టమయిన విశ్వాతీత ఆస్తికత్వం దాని ఆది, మధ్య, అంతము కాదు. ఒకే దైవం సర్వంగా ప్రకృతితోనే నిర్మించబడింది. అందువలన హిందూమతం బహుదేవతారాధనం కాదు. ఎందుకంటే ఈ విశ్వజనీనతకు ఆవల అది విశ్వాతీత శాశ్వతుని గుర్తిస్తుంది. హిందుత్వపు బహుదేవతారాధన పురాతన యూరపు బహుదేవతారాధన కాదు. ఎందుకంటే ఇక్కడ ఆరాధకుడికి అన్ని దేవతా రూపాలు ఒకే దైవం రూపాలు, నామాలు, వ్యక్తిత్వాలు, శక్తులు అని తెలుసు. అతని దేవతలంతా ఒకే పురుషుడి నుండి ఆవిర్భవిస్తారు. అతని స్త్రీ దేవతా మూర్తులంతా ఒకే దివ్యశక్తి శక్తులు. ప్రాచుర్యం పొందిన ఆస్తికతను పోలిన హిందూమత ఆరాధనా మార్గాలు మరింత విషయాన్ని కలిగి ఉన్నాయి. ఎందుకంటే అది దైవం యొక్క అనేకమయిన దృక్కోణాలను మినహాయింపు

లేకుండా అన్నిటినీ సమ్మతిస్తుంది. భారతీయ విగ్రహారాధన పరిణతి చెందని రాతి మనిషి విగ్రహారాధన కాదు. ఎందుకంటే ఇక్కడ ఎంతో అజ్ఞానిక్కూడా రూపం అనేది ఒక సంకేతం, ఆలంబన అని దాని అవసరం తీరిన తరువాత విసిరివేయవచ్చుననే విజ్ఞత ఉంది.

CWSA 20 : 192

వైదికయోగం

కానీ వైదిక బోధనలోని అత్యున్నత శక్తి తదుపరి భారతీయ తత్వశాస్త్రాలకు, మతాలకు, యోగపద్ధతులకు మూలమయ్యింది. ఇవన్నీ మానవుని ఆంతరిక జీవితానికి అనువర్తితమై ఉన్నాయి. మనిషి మృత్యువుకు ఆధీనుడై భౌతిక విశ్వంలో జీవిస్తున్నాడు. నైతిక అస్తిత్వానికి చెందిన 'అసత్యం'లో ఎక్కువగా నివసిస్తున్నాడు. మృత్యువుకు అతీతంగా ఉండాలంటే, శాశ్వతులలో ఒకరు కావాలంటే అతడు అసత్యం నుండి సత్యం వైపుకు మళ్ళాలి, కాంతి వైపుకు మళ్ళాలి, చీకటి శక్తులతో యుద్ధం చేస్తూ వాటిని జయించాలి. దివ్యశక్తులతో, వారి సహాయంతో సంబంధం ఏర్పరుచుకుంటే దీనిని సాధిస్తాడు; ఈ సహాయాన్ని క్రిందకు పిలిచే విధానమే వేదమార్మికుల రహస్యం. బాహ్యత్యాగ సంకేతాలకు ఈ ప్రయోజనం కొరకే ప్రపంచమంతటా నిగూఢ రీతిలో ఒక ఆంతరిక అర్థాన్ని ఇవ్వడం జరిగింది. ఇవి మానవత్వంలోకి దేవతలను పిలవడాన్ని, ఒక అనుసంధించే త్యాగాన్ని, ఒక సన్నిహిత పరస్పర మార్పిడిని, ఒక పరస్పర సహాయాన్ని, ఒక అన్యోన్య సంబంధాన్ని సూచిస్తాయి. మానవ ఆంతరంలో దేవతాశక్తుల ఒక నిర్మాణము, దివ్యస్వభావ విశ్వజనీనతకు చెందిన ఒక ఏర్పాటు ఉంది. ఎందుకంటే దేవతలు సత్యాన్ని సంరక్షించేవారు, దానిని పెంపొందించేవారు, శాశ్వతశక్తులు, అనంత దివ్యమాత పుత్రులు; శాశ్వతత్వానికి మార్గం దేవతల ఊర్ధ్వమార్గం, సత్యమార్గం, దీని వలన సత్యధర్మంలోకి ఒక పెంపుదల ఉంటుంది. మనిషి కేవలం తన భౌతిక ఆత్మ పరిమితులే కాకుండా, అతని మానసిక, సాధారణ అంతరాత్మిక స్వభావ పరిమితులకు అతీతంగా అత్యున్నత తలంలోకి, సర్వోత్కృష్ట సత్యంలోనికి దూసుకుపోవడంతో అమృతత్వాన్ని చేరుకుంటాడు; ఎందుకంటే అక్కడ అమృతత్వపు పునాది ఉంది, అది త్రివిధ అనంతత్వ సహజస్థానం. ఈ భావవల మీద వేద ఋషులు తనను తాను అధిగమిస్తూ

ఒక అత్యున్నత ఆధ్యాత్మికతలోకి తీసుకుపోయే ఒక గాఢమైన మానసిక, అంతరాత్మిక క్రమశిక్షణను రూపొందించారు, ఇది తదుపరి భారతీయ యోగానికి మూలమయ్యింది.

ఉపనిషత్తులు

ఉపనిషత్తులు భారతీయ మనసుకు చెందిన సర్వోన్నతకార్యం, ఇవి తమ మేధలో అత్యున్నత ఆత్మ-ప్రకటన, దానిలోని శ్రేష్ఠ కవిత్వం, దాని పదభావనల అత్యున్నత సృష్టి- ఇవన్నీ సాధారణ రకానికి చెందిన ఒక సాహిత్యపర లేదా కవిత్వ కళాఖండం మాత్రమే కాదు కానీ ప్రత్యక్ష, గాఢవ్యక్తిత్వం యొక్క ఆధ్యాత్మిక ప్రకటనకు చెందిన ఒక విస్తారపు ధృతప్రవాహం అన్నది విశిష్ఠ సత్యం, ఇది ఒక అసమాన మనస్తత్వానికి సాక్ష్యం, ఆత్మ అసాధారణ మళ్ళింపు. ఉపనిషత్తులు గాఢమైన మతసంబంధ శాస్త్రాలు - ఎందుకంటే అవి లోతైన ఆధ్యాత్మిక అనుభవాలకు చెందిన ఒక ప్రమాణం - అభివ్యక్తికి, ఒక అక్షయమైన కాంతి, శక్తి, విస్తారతల అంత:స్ఫూర్తి వేదాంతపు ప్రమాణ పత్రాలు, అవి పద్యంలో గాని లేదా లయాత్మక వచనంలో గానీ ఎలా వ్రాయబడి ఉన్నా ఒక సమగ్రతకు చెందిన ఆధ్యాత్మిక కావ్యాలుగా, వచనంలో ఆవశ్యకమైన ఒక విఫలం కాని స్ఫూర్తిగా, లయలో, ప్రకటనలలో విలక్షణంగా ఉంటాయి. ఒక మనసు ప్రకటించుకోవడంలో వేదాంతం, మతం, కావ్యం ఒకటి చేయబడ్డాయి. ఎందుకంటే ఈ మతం ఒక ఆరాధనా వ్యవస్థతో అంతంకాదు, ఒక మతసంబంధ - నైతిక ఆకాంక్షకు పరిమితం కాదు, కానీ భగవంతుడిని, పరమాత్మను, ఆత్మను, మన అధ్యాత్మ, అస్తిత్వ అత్యున్నత సమగ్ర సత్యాన్ని అనంతంగా ఆవిష్కరించుకోవడానికి పైకి ఎదుగుతుంది, ఉజ్వల జ్ఞానపారవశ్యతలో సంభాషిస్తుంది. ఈ పారవశ్యత చలితము, సఫలము అయిన అనుభవానికి చెందినది. ఈ వేదాంతం సత్యం గురించిన ఒక సంక్షేప బౌద్ధిక భ్రమ, లేదా తార్కిక బుద్ధి నిర్మాణము కాదు. కానీ ఇది దర్శించిన, అనుభూతి చెందిన, జీవించిన సత్యం, ఒక ధృవీకృత ఆవిష్కరణను, స్వాధీనమైన దానిని ప్రకటించే సంతోషంలో అంతర లోతుల్లోని మనసు, అంతరాత్మలను చిక్కించుకున్నది. ఈ కవిత్వము అరుదైన ఆధ్యాత్మిక ఆత్మ-దృష్టి, ఆత్మ, పరమాత్మ, విశ్వంల గాఢమైన

ప్రకాశిత సత్యానికి చెందిన అద్భుతాన్ని, సౌందర్యాన్ని ప్రకటించే సాధారణ తలానికి అతీతంగా ఉద్ధరించబడిన రసజ్ఞ మనసు కార్యం. ఇక్కడ అంతఃస్ఫూర్తి మనసు, వేదద్రష్టల సుపరిచిత మానసిక అనుభూతులు ఒక సర్వోన్నత శిఖరస్థాయిలోకి సాగుతాయి. కఠోపనిషత్తులోని ఒక వాక్యంలో చెప్పబడినట్లుగా అది తన స్వీయ భౌతికాన్ని బహిర్గతం చేస్తుంది. దాని ఆత్మ-ప్రకటనకు చెందిన ముఖ్య పదాన్ని ప్రకటిస్తూ అంతరాత్మను నిర్మించేటట్లున్న ఆధ్యాత్మిక శ్రవణంలో తమను తాము పునశ్చరణం చేసి లయల స్పందనను మనసుకు ఆవిష్కరింప చేస్తుంది, ఆత్మ-జ్ఞాన ఔన్నత్యాలపై తృప్తిగా సంపూర్ణంగా అమరుస్తుంది.

శ్రేష్ఠభావన

తన యధార్థ ఆధ్యాత్మికతను, జీవిత ప్రయోజనాన్ని కనుగొనడానికై అన్వేషించడమనే శ్రేష్ఠభావన భారతీయుల జీవన, సాంస్కృతిక సాంఘిక ఆదర్శాలను శాసించింది. ఆ ఆవిష్కారానికి ఒక కట్టడంగా, ఆలంబనగా, అజ్ఞానమయ ప్రాకృతిక మనుగడను ఆధ్యాత్మిక ముసుగులోనికి మనిషి ఆరోహణకు అన్వేషించడం ఆ శ్రేష్ఠభావన. అందుకు అవసరమైనది, మొదట అతని నిమ్న భౌతిక, ప్రాణిక, మానసిక స్వభావ పరిణామం, రాజకీయ, సాంఘిక నిర్మాణ సంబంధ బయటకు కన్పించే ఒత్తిడి క్రింద, భౌతిక క్లిష్టపరిస్థితులలో సైతం, భారతం ఈ ప్రబల భావనను పూర్తిగా ఎన్నడూ మరచిపోలేదు. మనసు, మతం, చింతన, కళలు, సాహిత్యాలలో భారతదేశం అసాధారణ ఔన్నత్యాలకు, వైశాల్యతలకు చేరినప్పటికీ, వీటి ద్వారా ఒక ఆధ్యాత్మిక ఆత్మ ప్రకటన జరిగినప్పటికీ, దానికంటె, మనిషి యదార్థ ఆత్మ, ఆతనిలోని అధ్యాత్మ సంబంధిత ఒక వ్యక్తీకరణగా సాంఘిక జీవనాన్ని తయారుచేయడం. అందులో కష్టం ఉన్నప్పటికీ, అది అత్యంత మహనీయమైనది. ఆమె బాహ్య జీవనంలో కొన్ని చాలా పాక్షిక సిద్ధులు, చాలా అపరిపూర్ణ తాత్కాలికాలను దాటి ఆవలకు పోలేక పోయింది. అది సాధించినది ఒక సర్వ సామాన్య ఆధ్యాత్మీకరించే సంకేత వ్యవస్థ, ఒక గొప్ప ఆకాంక్షను చొనుపుట, సామాజిక జీవనానికొక విధమైన వర్ణాన్నివ్వడం, ఆధ్యాత్మిక భావనకు సానుకూలమైన సంస్థలను సృజించడం. భారతీయ

వ్యవస్థలో గుర్తింపబడిన, ఆసక్తి, ఆనంద ప్రధాన కామన అనే రెండు మానవ లక్ష్య, నడతల ప్రథమ, సంస్కార రహిత భాగాల సహజ క్షేత్రం రాజకీయాలు సమాజం, ఆర్థిక విషయాలు. ఉన్నతతర ధర్మాన్ని జీవితానికి సంబంధించిన ఈ బాహ్య పార్శ్వంలోనికి పాక్షికంగానే గాని అధికంగా తీసుకురాలేదు. రాజకీయాలలో గూడా చాలా కనీస స్థాయిలోనే తీసుకొచ్చారు. ఎందుకనంటే నైతికతతో రాజకీయాలను నియంత్రించడమనేది మామూలుగా కపటనాటకం కొంచెం హెచ్చైనది. సాముదాయక బాహ్యజీవితానికి మోక్షానికి మధ్య పరస్పర సహకారానికి, లేక యధార్థ ఐక్యతకు ఆలోచన కూడా జరుగలేదు లేక ప్రయత్నమూ జరుగలేదు. ఇంకా ఎదగని మానవజాతి గత చరిత్రలో, ఎక్కడైనా విజయం పొందడమనేది జరుగలేదు. తదనుగుణంగా భారతీయ సాంఘిక, ఆర్థిక (ఇతర పరిధులలో కన్నా చాలా ముందుగానే ఆ ప్రయత్నం భగ్నమైనప్పటికీ) జీవితం, జీవన కార్య సరళి జీవన విధానాలకు సంబంధించిన ఆమె రాజకీయ పాలన సైతం ఉన్నత ధర్మంచే శాసించబడేదని, ఆధ్యాత్మిక విశిష్ట నేపథ్యం, ఆమె ప్రాచీన వ్యవస్థ ఎంతగా పురోగమించిందో అంతవరకు రేఖామాత్రంగా ఉన్నదని మనకు తెలుస్తుంది. ఆధ్యాత్మిక జీవన సంపూర్ణ సిద్ధిని ఒక సర్వోన్నత లక్ష్యంగా వ్యక్తిగత కృషికి విడిచివేసింది. ఇంతటి కృషిని గూడా ఎంతో పట్టువిడువకుండా, ఓర్పుతో ఆమె నిర్వహించింది. ఆమె సాంఘిక పౌరపాలనా వ్యవస్థకు ఇదొక విలక్షణమైన రూపాన్నిచ్చింది. మరింత సంపూర్ణ లక్ష్యంతో, మరింత సమగ్ర అవగాహనానుభవంతో, జీవితాన్ని, అధ్యాత్మను మరింతగా సమన్వయపరచగల ఒక నిర్వివాద జ్ఞానంతో, తన సనాతన మహా కార్యాన్ని స్వీకరించి విశాలం చేసేది బహుశా భవిష్యద్భారతం. మనిషి సాముదాయక స్వరూపపు స్థాయి, కర్మలను, లోతైన ఆధ్యాత్మిక సత్యం సాక్షాత్కారం మీద, ఇంకా ఉపలబ్ది పొందని మన అస్తిత్వ ఆధ్యాత్మిక అంతర్నిహిత శక్తుల మీద ప్రతిష్ఠించడం ఆమె మహాకార్యం. ఆ విధంగా ఆమె తన ప్రజలను జీవితాన్ని ఆత్మవంతంగా చేసి, ఆ జీవితాన్ని మానవాళిలో మహనీయ పరమాత్మ లీలగా చేయడం విరాట్పురుషుని ఒక సచేతన జన సముదాయ అంతరాత్మ, దేహంగా చేయడం ఆమె ఆ మహాకార్యం.

CWSA 20 : 397 - 98

దేవభాష

సంస్కృత భాష ప్రాచీన ప్రామాణిక సృజనలు, తత్సంబంధ, సంపన్నత, వస్తుపరిమాణం, రెండింటిలో సమృద్ధి, వాటి శక్తివంతమైన వాస్తవికత, శక్తి, అందం వాటి కళ, నిర్మాణం, గొప్పతనం, న్యాయం మరియు ప్రసంగం యొక్క ఆకర్షణ, వాటి ఆత్మ విస్తృతి ప్రపంచ గొప్ప సాహిత్యాలలో ముందు వరుసలో చాలా స్పష్టంగా నిలుస్తాయి. ఒక అంచనాకు రావడానికి సమర్థులైన వారిచే విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన భాష, మానవమనస్సు ద్వారా అభివృద్ధి చేయబడిన అత్యంత అద్భుతమైన, అత్యంత పరిపూర్ణమైన, అద్భుతమైన తగినంత సాహిత్య సాధనాలలో ఒకటి, ఏకకాలంలో గంభీరమైనది, మధురమైనది, సౌకర్యవంతమైనది, బలమైనది, స్పష్టంగా ఏర్పడిన, పూర్తిగా శక్తివంతమైన, సూక్ష్మమైన దాని నాణ్యత, స్వభావం, దాని మౌలిక మనస్సును మూర్తీకరించిన జాతి స్వభావం, నాణ్యత ప్రతిబింబించే మాధ్యమంగా ఉన్న సంస్కృతికి తగిన సాక్ష్యంగా ఉంటుంది. కవి, ఆలోచనాపరులు దీనిని ఉపయోగించిన తీరు దాని సామర్థ్యాల వైభవానికి తీసిపోలేదు. భారతీయ మానసికం ఉన్నతమైనది, అందమైనది ఒక్క సంస్కృతభాషలోనే కాదు. ప్రతి ఒక్క విషయంలోను ప్రభావితం చేస్తుంది. అయినప్పటికీ దాని అత్యంత ప్రముఖమైన, నిర్మాణాత్మకమైన గొప్ప సృష్టి ఆ భాషలో ఎక్కువభాగం ఉంటుంది. దీని పూర్తి అంచనాను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. అలాగే పాళీభాషలోని బౌద్ధసాహిత్యం, కవిత్వ సాహిత్యాలు ఇక్కడ సమృద్ధిగా ఉన్న సృజనలు చాలా తక్కువగా సుమారు ఒక డజను సంస్కృత, ద్రవిడ భాషా కావ్య సాహిత్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం పూర్తి అంచనాకు అవసరం.

ఇతిహాసాలు లేదా చారిత్రక సంప్రదాయం

పూర్వపు వేదవిద్య అంశాలలో ఒకటి విశిష్టమైనది, ఇతిహాస, సంప్రదాయం. ఈ పదాన్ని ప్రాచీన విమర్శకులు, మహాభారతం, రామాయణాన్ని తరువాతి సాహిత్య ఐతిహాసిక కావ్యాలనుండి

వేరుచేయడానికి ఉపయోగించారు. కొంత ఆధ్యాత్మిక లేక మత లేక ఆదర్శపూర్వకమైన దానిని వ్యక్తం చేసే విశిష్ట పురాణగాథ లేక కథ ద్వారా మానవ మనసును మలచే సృజనాత్మక ప్రయోజనానికై మలుపు త్రిప్పబడిన పురాతన చారిత్రక లేక ఐతిహాసిక సాంప్రదాయానికి చెందినది ఇతిహాసం. పెద్ద ఎత్తున, భారీ ప్రయోజనం కల మహాభారతం, రామాయణం ఈ రకమైన ఇతిహాసాలు. ఈ గొప్ప కావ్య రచనలను ఆ బృహద్రచనలకు జోడించిన కవులు కేవలం ఒక పురాతన కథను అందంగా లేదా ఉదాత్తంగా చెప్పాలని, చాలా ఆసక్తి కలిగించే అర్థవంతమైన కావ్యాన్ని రూపొందించాలని ఉద్దేశించలేదు. అయినప్పటికి వారు ఈ రెండింటినీ చాలా విజయవంతంగా నిర్వహించారు. వారు జీవిత వాస్తు శిల్పులుగా సృజనాత్మక తను వెలువరించే వారిగా, జాతీయ భావన మతం, నైతికత, సంస్కృతికి సంబంధించిన విశిష్ట రూపాల రూపకర్తల పనితీరుతో, స్పృహతో వారు రచనలు సాగించారు. జీవితంపై లోతైన అతి భావనకు సంబంధించిన ఒత్తిడి, మతం, సమాజాలకు సంబంధించిన ఒక విశాల, వీర్యవంతమైన దృక్పథం ఈ కావ్యాలలో తాత్విక భావనకు సంబంధించిన కొంత మొగ్గుదల సాగుతుంది. భారతదేశం మొత్తం ప్రాచీన సంస్కృతి ఒక గొప్ప మేధోపరమైన అవగాహన, సజీవ ప్రకటనా శక్తితో వాటిలో రూపం తీసుకొంది. మహాభారతం పంచమ వేదంగా చెప్పబడింది. అవి గొప్ప కావ్యాలే కాకుండా ధర్మశాస్త్రాలు, మతపరమైన నైతిక, రాజకీయ, సామాజిక, విశాల బోధన రూపం అని ఈ రెంటింటిని గురించి చెప్పారు. వాటి ప్రభావం, పట్టు ప్రజల మానసికం మరియు జీవితం మీద చాలా గొప్పగా ఉన్నాయి. అవి భారతీయ ప్రజల బైబిల్ అని కూడా వర్ణించబడ్డాయి. ఇది చాలా ఖచ్చితమైన సారూప్యత కాదు, ఎందుకంటే భారతీయ ప్రజల బైబిల్‌లో వేదాలు, ఉపనిషత్తులు, పురాణం, తంత్రశాస్త్రాలు, ధర్మశాస్త్రాలు కూడా ఉన్నాయి. ప్రాంతీయ బాషలలోని మతపరమైన కవిత్వ బృహద్రాశిని గురించి చెప్పపనిలేదు. ఈ ఇతిహాసాల పని ఉన్నతమైన తాత్విక, నైతిక ఆలోచన, సంస్కృతికి సంబంధించిన ఆచరణా విధానాలకు ప్రాచుర్యం కల్పించడం : ప్రజలకు జాతీయ స్మృతులుగా, మరుగు పడకుండా నిలిచి ఉండేటట్లు తయారుచేయగల విశిష్ట మూర్తిత్వాల చుట్టూ ప్రముఖంగా మంచి ఉపశమనం, ప్రభావం చూపించే కావ్యచట్రంలో, కావ్యకథా నేపథ్యం మీద

అంతరాత్మలో, ఆలోచనలో ఉత్తమమైన దానినంతా, లేక జీవితానికి సవ్యమైన దానిని, భారతీయ సృజనాత్మక ఊహకు, ఆదర్శ మనసుకు లేక సాంఘిక, నైతిక, రాజకీయ, మత సంస్కృతిని ప్రకాశింప చేసి, నిజం చేసే దానిని గుప్పించడం ఈ ఇతిహాసాల కార్యం. ఈ విషయాలన్నిటిని ఒకచోట చేర్చి కళాత్మక శక్తితో, చెప్పడంలో ఉండే కచ్చితత్వం ప్రభావంతో సగం ఐతిహాసిక, సగం చారిత్రాత్మకమైన దానికి ఒక కావ్యరూపం ఇచ్చారు. అయినప్పటికి ఇకనుండి లోతైన, అత్యంత సజీవ సత్యంగా ప్రజలచే, వారి మతంలో ఒక భాగంగా గౌరవించబడింది. ఈ విధంగా మహాభారతం, రామాయణం సంస్కృత మూలంలో లేదా ప్రాంతీయ భాషలలో తిరిగి వ్రాయబడినా, కథకులు, గాయకులు, వ్యాఖ్యాతల ద్వారా జనబాహుళ్యంలోకి వెళ్ళాయి. ఇవి ప్రజారంజక విద్యకు సంస్కృతికి ప్రధాన ఉపకరణాలలో ఒకటిగా మిగిలిపోయాయి. ప్రజల ఆలోచన, శీలము సౌందర్యారాధన, మతపరమైన మనస్సును రూపొందించాయి. నిరక్షరాస్యులకు కూడా తత్వశాస్త్రం, నీతి, సామాజిక, రాజకీయ ఆలోచనలు సౌందర్య సంబంధ భావోద్వేగం, కవిత్వం, కల్పితగాథలు, భావుకతకు సంబంధించి తగినంత మోతాదును అందించారు. వేదం ఉపనిషత్తులలో ఉన్న సంస్కారవంతమైన తరగతులకు సంబంధించినది, లోతైన తాత్విక సూక్తి గ్రంథం లేదా ధర్మశాస్త్రం, అర్థశాస్త్రంలో పొందుపరచబడినది. ఇక్కడ సుపరిచితమైన కథ మరియు ఇతిహాసాలతో ముడిపడి ఉన్న సృజనాత్మక మరియు సజీవ రూపాలలో పెట్టబడింది. జీవితానికి సుస్పష్టంగా, ప్రాతినిధ్యం వహించేటట్లు మిళితం చేయబడింది. తద్వారా ఆత్మ ఊహ తెలివితేటలకు వెంటనే నచ్చే అందరూ తక్షణమే గ్రహించగలిగే ఒక సజీవశక్తిగా తయారుచేయబడింది.

CWSA 20 : 345 - 347

మహాభారతం

మహాభారతం ముఖ్యంగా భరతుల యొక్క కథ మాత్రమే కాదు. ఇది జాతీయ సంప్రదాయంగా మారిన తొలి సంఘటన ఇతిహాసం, కానీ ఇదంతా విస్తృత స్థాయిలో ఆత్మ, మతపరమైన, నైతిక మనస్సు, సాంఘిక, రాజకీయ ఆదర్శాలు, సంస్కృతి యొక్క ఇతిహాసం, భారతదేశం జీవితం. భారతదేశంలో కొంత పరిమాణంగల సత్యంతో చెప్పబడింది. 'మహాభారతం

అనేది ఒకే ఒక వ్యక్తి మనస్సు సృష్టి, ప్రకటన కాదు, ఒక జాతి మనస్సు అది. ఇది మొత్తం ప్రజలందరిచే దానికదిగా వ్రాయబడిన కావ్యం. ఒక చిన్న మరింత పరిమితం చేయబడిన ఉద్దేశ్యంతో పురాణ కవితకు వర్తించే కావ్యకళ ప్రమాణాలను దానికి వర్తింపజేయడం నిరర్థకం. కానీ ఇప్పటికి దాని వివరాలు దాని మొత్తం నిర్మాణం రెండింటిపైన గొప్ప పూర్తి స్పృహతో కూడిన కళ వెచ్చించబడింది. మొత్తం గీతం ఒక విశాలమైన జాతీయ దేవాలయం వలె నిర్మించబడింది. అది నెమ్మదిగా దాని అపారమైన, సంక్లిష్టమైన భావనకు గదినుండి గదికి క్రిక్కిరిసిన విశిష్టమైన వర్గాలు, శిల్పాలు, శాసనాలు, దైవికమైన లేదా అర్థ-దైవిక నిష్పత్తిలో గుంపులుగా చెక్కబడిన ఆకృతులు వెలువడుతుంటాయి. మానవత్వం మానవత్వాతీత తత్వానికి అతిశయింపజేసి సగం ఉద్ధరించబడినప్పటికీ, మానవ ఉద్దేశ్యానికి, ఆలోచనకు, అనుభూతికి ఎల్లప్పుడూ యధార్థమై ఉన్నదే. నిజానికి సంబంధించిన జీర ఆదర్శ స్వరాలతో నిరంతరం లేవనెత్తబడినదై ఈ ప్రపంచ జీవితం పుష్కలంగా చిత్రితమైంది. కానీ దాని వెనుక ఉన్న ప్రపంచాల శక్తుల సచేతన ప్రభావానికి, సాన్నిధ్యానికి లోబడి ఉన్నది. కావ్యగాధకు సంబంధించిన విస్తారమైన నడకలలో, ఏకరీతినుండే భావనకు సంబంధించిన అవిరామంగా సాగిపోయే సుదీర్ఘ వరుస క్రమంచే ఒకే మొత్తంగా అయ్యింది. ఒక పురాణ కథనంలో కథ, పద్యం ఒక అవసరమైనట్లుండే, కథను నడిపే తీరు, కావ్యంలో ప్రధాన ఆసక్తి కలిగించే విషయం. ఇది ఒకేసారి అతి పెద్ద, అతి సూక్ష్మ కదలికలతో దానిలో విస్తారమూ, ప్రస్ఫుటమూనై వివరణలో కొట్టొచ్చినట్లు, ప్రభావం చూపేటట్లుగానై, శైలి నడక వేగంలో సదా సరళం, బలీయం, పౌరాణికం. అదే సమయంలో కథావస్తు రూపంలో అత్యంత ఆసక్తి కలిగిచేంది, ఒక కావ్యగాధగా చెప్పే పద్ధతిలో సుస్పష్టంగా ఉన్నా, అంతకంటే అది ఇంకా అధికమైన మరేదో భారతీయ జీవనం, సంస్కృతికి సంబంధించిన కేంద్రీయ భావనలు, ఆదర్శాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండే, ఒక విశిష్ట గాథ, ఇతిహాసం, ప్రధాన ఉద్దేశ్యం ధర్మం ఎడల భారతీయ భావన. ఇక్కడ సత్యం, వెలుగు, ఐక్యత అధిదేవతలకు చీకటి, విభజన, అసత్యం, శక్తులకు మధ్య పెనగులాట అనే ఊహ ఆధ్యాత్మికత, మతం, ఆంతరం నుండి బాహ్య మేధో, నైతిక, ప్రాణిక స్తరంలోనికి తీసుకురాబడింది.

ఇది కథకు సంబంధించిన రూపంలో ఒక వ్యక్తిగత, ఒక రాజకీయ పోరాటపు ద్వంద్వరూపాన్ని తీసుకుంటుంది. భారతీయ ధర్మపు మహనీయ నైతిక ఆదర్శాలకు నమూనాగా, ప్రతినిధులుగా మూర్తీభవించిన వారికీ అసురీ సంబంధ అహంకారం కలవారు, స్వసంకల్పాను సారం ప్రవర్తిస్తూ ధర్మాన్ని దురుపయోగం చేసే మూర్తిత్వాలకు మధ్య జరిగేది ఒక వ్యక్తిగత సంఘర్షణ.

రాజులు, ప్రభువంశాల దురాశాపూరిత తలబిరుసుతనం గల పాలనాధికారం బదులుగా, పోరు సలుపుతున్న జాతులను ఏకం చేసే ధర్మరాజ్యం లేక సామ్రాజ్యాన్ని స్థాపించి, దాని ఆధిపత్యాన్ని స్థిరతను, శాంతిని, న్యాయాన్ని ప్రతిష్టించడంతోఒక మానవీయ సామ్రాజ్యంగా ముగిసే అంతర్జాతీయ సంఘర్షణ, ఒక రాజకీయ సంఘర్షణ. ఇది దేవతలు - అసురులు, దేవుడు - రాక్షసుడు మధ్య సాగిన పురాతన పోరాటం. కానీ మానవ జీవితపరంగా చిత్రితమైంది.

CWSA 20 : 347 - 348

రామాయణం

రామాయణం, మహాభారతం వలె సారత: అదే రకమైన రచన; ఇది ప్రణాళిక పరంగా మరింత సరళం, మరింత సున్నితమైన ఆదర్శ స్వభావం, కవితా హాయినిచ్చే ఒక చక్కని మెరుపు, రంగులలో మరియు రంగు యొక్క మాత్రమే భిన్నంగా ఉంటుంది. చాలా ఎక్కువ చేర్పు ఉన్నప్పటికీ, కావ్యంలో ప్రధాన భాగం ఒకే చేతితో వ్రాయబడిందనేది స్పష్టం. అందువల్ల అది సంక్లిష్టమైనది ఏకరీతి జరిగిన నిర్మాణం అని ఎక్కువగా తెలుస్తూనే ఉంది. తాత్వికత తక్కువ, స్వచ్ఛమైన కవిత్వ మనస్సు ఎక్కువ, కళాకారుని పాత్ర ఎక్కువ, నిర్మించే వాని పాత్ర తక్కువ. మొత్తం కథ మొదటినుంచి చివరివరకు ఒక ముక్కలా ఉంటుంది. కథన స్రవంతి ఏ విధంగానూ, దారి తప్పటం అనేది లేదు. అదే సమయంలో ఒకే విధమైన విశాల దృష్టి వివరణలో, సూక్ష్మాంశ వివరణకు సంబంధించిన, ఎడతెగక నిలిచియున్న సంపదతో, భావనలో ఐతిహాసిక సంభ్రమాశ్చర్యాలు కలిగించే విస్తారమైన రెక్కలతో ఆకాశయానం సైతం ఇంకా అధికంగా అందులో ఉంది. కట్టడానికి గల శక్తి, బలమైన పనితనం, మహాభారత రచనా విధానం, భారతీయ భవన నిర్మాణాలలో ఒక కళను గుర్తుచేస్తుంది. దానిని చూపే విధానం భారతీయ

నిర్మాతల కళను గుర్తుచేస్తాయి. రామాయణ వైభవం స్థూల చిత్రణకు సంబంధించిన ఆత్మ విశ్వాసాన్ని, వర్ణాల సంపదను సూచిస్తుంది. అతి సూక్ష్మ విషయాలను ఆలంకారికంగా చిత్రించడంలో రామాయణం సాహిత్యపు, భారతీయ వర్ణ చిత్రాల నమూనా. పురాణ కవి ఇక్కడ ఇతిహాసాన్ని తన అంశంగా తీసుకొన్నాడు. ఇది పాత భారతీయ రాజవంశంతో ముడిపడి ఉన్న ఒక పురాతన కథ. ఇతిహాసం దానిని కల్పిత కథలు, జానపద కథల నుండి తీసుకొన్న వివరణలతో పూరించింది. మరింత సహృదయంతో ఉన్నత ఉద్దేశ్యానికి విశిష్టతను కలిగిన దానిగా తయారుచేసేందుకు సమస్తాన్నీ ఒక గొప్ప రూపంగా అతిశయింపజేసింది. మహాభారతంలోని విషయమే ఇందులోనూ ఉన్నది. భూమి జీవనంలో రాక్షసిక శక్తులతో దైవశక్తుల వైరం. కానీ మరింత పూర్తిగా ఆదర్శ రూపాల్లో అది జరిగింది. స్పష్టంగా సహజాతీత పరిమాణాలలో మంచి చెడు రెండింటినీ ఊహాత్మకంగా మానవ నడవడికలో పెంచడం జరిగింది. మనిషి పాత్ర ఒక వైపు, ఆదర్శవంతమైన పౌరుషం, ధర్మం, నైతిక క్రమం యొక్క దైవిక సౌందర్యం, ధర్మంపై స్థాపించబడిన నాగరికత, దయ, సామరస్యం, మాధుర్యం యొక్క ఏకైక బలమైన ఆకర్షణతో అందించబడిన నైతిక ఆదర్శం యొక్క ఔన్నత్యాన్ని వాస్తవం చేసుకోవడం మరోవైపు క్రూరమైన, అరాచకమైన, మానవాతీత అహంకారం స్వీయ సంకల్పం, ఉల్లాసపూరితమైన హింస యొక్క దాదాపు నిరాకార శక్తులు, మానసికస్వభావం, మూర్తీభవించిన రెండు భావనలు, శక్తులు సంఘర్షణకు లోనయ్యేటట్లు చేయబడి, రాక్షస మానవునిపై దివ్య మానవుడు విజయం పొందే నిర్ణయాత్మక పరిష్కారానికి దారితీస్తాయి. భావన ఏకైక స్వచ్ఛతను, ఆకృతుల స్థూలాకారం, ప్రాతినిధ్యం వహించే క్రియాశక్తిని, నివేదనను, విశిష్టతను మానవీయం చేయడానికి సరిపోయేంత చిత్తవృత్తి రంగం విశిష్టతను తగ్గించి వేసే సమస్త సంక్లిష్టత, ఛాయ విడచివేయడం జరిగింది. మన జీవితం వెనుక ఉన్న అపారమైన శక్తులను కవి అద్భుతమైన ఇతిహాస దృశ్యాలు, గొప్ప రాచవీధిగల నగరం, పర్వతాలు సాగరాలు, అడవి, నిర్జన ప్రదేశాలను మనం ఎరిగేటట్లు చేస్తాడు. ప్రపంచం మొత్తం అతని కావ్య దృశ్యం, విషయము. మానవునికి చెందిన మొత్తం దైవిక, రాక్షసిక, శక్యతగా కొన్ని గొప్ప లేదా భయంకరమైన ఆకృతులలో చిత్రీకరించినట్లు

మనకు అనిపించేలా చేస్తాడు. భారతదేశ నైతిక, సౌందర్యాత్మిక మానసం ఇక్కడ తమను తాము ఒక సామరస్య పూర్వకమైన ఐక్యతలో సంలీనం చేసుకొన్నాయి. స్వీయ-వ్యక్తీకరణకు సంబంధించిన అపూర్వమైన స్వచ్ఛమైన విస్తృతతను, అందాన్ని చేరుకున్నాయి. రామాయణం భారతీయ భావనాశక్తికి అత్యున్నతమైన సున్నితత్వంతో కూడిన మానవీయ ఆదర్శాలకు రూపం, బలం, ధైర్యం, సౌమ్యత, స్వచ్ఛత, విశ్వసనీయత, ఆత్మత్యాగాన్ని దానికి సుపరిచితమైన, అత్యంత సామరస్యమైన రూపాలలో భావోద్వేగం మరియు సౌందర్యాత్మిక స్పృహను ఆకర్షించేలా రంగులద్దింది. తిరస్కరణీయ నిష్ఫలనన్నింటినీ తొలగించిన నీతులు ఒకవైపు లేక మరొకవైపు కేవల సర్వసామాన్యత, జీవితానికి సంబంధించిన సాధారణ విషయాలకు, దాంపత్యం సంతానం, మాతృ సోదర భావాలకు, అనుభూతులకు, ఒక కొంత ఉన్నత దివ్యతను కట్టబెట్టింది. నాయకుని భావన విద్యుక్త ధర్మం, అనుచరుని, సామంతుని ప్రభుభక్తి, గొప్ప వారి, మామూలు మనిషి సత్యసంధత, యోగ్యత, నైతిక విషయాలకు ఒక మరింత అంతరాత్మిక అర్థానికి సంబంధించిన దానిని, దాని ఆదర్శదృక్పథాల వర్ణఛాయల మేళవింపుతో అందం వచ్చేటట్లు చేసింది. వాల్మీకి పని భారతదేశం యొక్క సాంస్కృతిక మానసం మూసలో పోసి దాదాపుగా అగణనీయ శక్తికి ఒక మాధ్యమం. ఎంతో దివ్యమైనవిగా కలకాలం నిలిచే ఆరాధనా వ్యవస్థకు, పూజకు లక్ష్యాలుగా తయారయ్యేటటువంటి ఒక సత్యతా, వివేకోదయంతో ఎంతో దివ్యంగా రాముడు సీత రూపాలలా ప్రేమించబడాలని, అనుకరించ బడాలని భారతదేశ మనసు ముందు అది పెట్టింది. లేదా దాని నైతిక ఆదర్శాలకు, సజీవ మానవ ప్రతిరూపాలుగా హనుమంతుడు, లక్ష్మణుడు, భరతుడులను నిలిపింది. ఇది జాతీయ శీలంలో అత్యుత్తమమైన, మధురాతిమధురమైన వాటిని చక్కదిద్దింది. దానిలో చక్కటి సున్నితమైన వైనప్పటికీ, దృఢమైన ఆత్మానురాగాలను ప్రేరేపించింది, స్థిరపరిచింది. మామూలు బాహ్య సుగుణం, నడవడిక కన్న ఎంతో విలువైన, మరింత సున్నిత చిత్తవృత్తుల మానవజాతికి సంబంధించిన దాని, జాతీయ శీలంతో ప్రేరేపించింది, స్థిరపరిచింది.

CWSA 20 : 349 - 351

గురువు : భారతీయ మనస్సుకు కీలకం

భారతీయ మనసు ప్రధాన బీగం ఆధ్యాత్మికత. అనంతత్వ భావన దానికి పుట్టుకతో వచ్చినది. దాని బాహ్యరూపురేఖలు కేవల వెలుగులో జీవితాన్ని సరిగా చూడలేము, దాని కేవల శక్తిలో పరిపూర్ణంగా జీవించలేము అని ఆది నుండి భారతదేశం ఎరిగే ఉంది. ఆమె హేతువాద కాలాల్లో, అజ్ఞానం పెరిగిపోయిన కాలాల్లో సైతం ఆ అంతర్దృష్టి నామె కోల్పోలేదు. పదార్థ ధర్మాలు, క్రియాశక్తుల మహనీయతల నామె ఎరుగు. భౌతిక విజ్ఞాన శాస్త్రాల ప్రాధాన్యతలపై ఆమెకు నిశిత దృక్కు ఉంది. సాధారణ జీవన కళలను ఎలా వ్యవస్థీకరించవచ్చో ఆమెకు తెలుసు. కాని, అతి-భౌతికంతో సరైన సంబంధం పెట్టుకొని ఉండనంతవరకు భౌతికం తన పూర్తి అర్థాన్ని తెలుసుకోలేదని లేక పొందలేదని ఆమె దర్శించింది. విశ్వ సంక్లిష్టతను, వర్తమాన మానవ పరిభాషలో వివరించలేమనీ, లేక ఉపరితలాన్ని మాత్రమే చూడగల అతని దృష్టి చూడలేదనీ, వెనుకగా ఇతర శక్తులున్నాయనీ, మనిషిలోనే ఇతర శక్తులున్నాయనీ, వాటిని గురించి మామూలుగా అతనికేమీ తెలియదనీ, తనలో అతి చిన్న భాగాన్ని గురించి మాత్రమే అతనికి తెలుసుననీ, దృగ్గోచరమయ్యే దాని చుట్టూ అగోచరమైనది ఇంద్రియాలతో గ్రహించగలిగినదాని వెనుక అతీంద్రియ గ్రాహ్యమైనది, సాంతత గలిగిన దాని చుట్టూ అనంతత సైతం ఆవరించి ఉన్నదనేది ఆమె దర్శించింది కూడా. మనిషికి తనను తానధిగమించగల శక్తి ఉన్నదనీ, ఇప్పుడతడున్న స్థితి కంటే తాను మరేదోగా, సంపూర్ణంగా, మహోన్నతుడుగా తయారు కాగలడనీ కూడా ఆమె దర్శించింది - ఈ మధ్యనే యూరపులో ఆ సత్యాలను దర్శించడం ఆరంభమైంది, అయినా అది ఈనాడు కూడా దాని సర్వసామాన్య మేధస్సుకు చాలా గొప్పవన్నట్లే కన్పిస్తున్నాయి. మనిషికావల చాలా పెద్ద సంఖ్యలోనే దేవతలను, దేవతలకావల భగవంతుని, భగవంతునికావల అనిర్వచనీయ శాశ్వతత్వాన్ని దర్శించింది. మన జీవితానికావల జీవన అంతస్తులు, మన ప్రస్తుత మనస్సుకావల మనసు అంతస్తులు, వీటిపైన ఆమె అధ్యాత్మ వైభవాలను దర్శించింది. భయమంటే లేక అల్పత్వమంటే, ఆధ్యాత్మిక లేక మేధోపరమైన నైతిక లేక ప్రాణిక ధైర్యం నుండీ కుంచించుకు పోని ఆమె అంతఃస్ఫూర్తికి సంబంధించిన ప్రశాంత సాహసంతో, అతడు తన సంకల్పానికి, జ్ఞానానికి శిక్షణ ఇస్తే వీటిలో అతను సాధించలేనిది ఏ

ఒక్కటీ లేదని ఆమె ప్రకటించింది. మనసుకు గల ఈ అంతస్తులను జయించి, అధ్యాత్మ కాగలడు, ఒక దేవత కాగలడు, భగవంతునితో ఒకటి కాగలడు, అనిర్వచనీయ బ్రహ్మమూ కాగలడు. ఆమె మనసును, వర్గీకరించిన లేక విశ్లేషించిన తార్కిక ఆచరణా విధానంతో, విజ్ఞానశాస్త్రం, వ్యవస్థీకృతమైన క్రమ విధానపు స్పృహతో, మార్గాన్ని కనుగొని వెంటనే సమాయత్తమైంది. అందుచేత ఈ అంతర్దృష్టి, అభ్యాస సుదీర్ఘ కాలాల నుండి ఆమెలో ఆమె ఆధ్యాత్మికత, శక్తివంతమైన అంతరాత్మికధోరణి, అనంతంతో తలపడి దానిని స్వాధీనం చేసుకోవడమనే గొప్ప తపన, ఉన్మూలించనలవిగాని మతపరమైన స్పృహ, ఆమె ఆదర్శవాదం, ఆమె యోగ, ఆమె కళలు, ఆమె తాత్త్వికతలు ఆమెలో జీర్ణమైపోయి ఉన్నాయి.

CWSA 20 : 6 - 7

బలమైన మేధస్సు

కాని ఈ సర్వోన్నత ఆధ్యాత్మికత, జీవితం, సృజనకు సంబంధించిన ఊర్జం, జీవనానందాల ఈ సుసంపన్న సౌభాగ్యం అంతా కలిసినా, గతంలోని భారతదేశ ఆత్మ కాలేవు. ఒక వినీల అనంతత్వ ఆకాశాల క్రింది ఉష్ణమండల వృక్ష సంపదకు సంబంధించిన దిగ్భ్రాంతి కలిగించే వైభవం కాదది. అటువంటి సౌభాగ్యానికలవాటు పడిలేని కనులకు మాత్రమే, సంపన్న జీవన రూపాలతో క్రిక్కిరిసిన స్థలంలో, అధికత్వపు విలాసవంత అపక్రమత లేక స్వేచ్ఛాయుతంగా ఉండేందుకు పరిమితిని విధించుకొనకుండటం, స్పష్టమైన సమతుల్యత లేకపోవడం, ప్రణాళిక ప్రకారం ఆలోచించక పోవడం అనేది ఉన్నట్లు కన్పిస్తాయి. ఎందుచేతనంటే ప్రాచీన భారతీయ ఆత్మ మూడవ శక్తి ఏకకాలంలో కఠినమూ, సంపన్నమూ, దృఢమూ, సూక్ష్మమూ, శక్తివంతమూ, సున్నితమూ, సూత్రరీత్యా అతి ప్రమాణమూ, వివరణలో జిజ్ఞాస కల ఒక బలమైన మేధస్సు - దాని ప్రధాన ప్రేరణ క్రమబద్ధత, సక్రమ ఏర్పాటు కాని అది వస్తువుల ఆంతరిక ధర్మం, సత్యం కోసం అన్వేషణ, దానిని సదా ధర్మ పరాయణతతో ఆచరించే సాధ్యతను దృష్టిలో ఉంచు అన్వేషణ మీద స్థాపితమైంది. భారతదేశం అన్నింటినీ మించి ధర్మ, శాస్త్రం, కల దేశం. ఆమె ఆంతర సత్యం కోసం ప్రతి మానవ లేక విశ్వ సంబంధ కార్యకలాపపు ధర్మం కోసం వెదుకులాడింది. దానిని కనుగొని

జీవితానికి సంబంధించిన వాస్తవం నియమం రూపంలో దాని అన్వయ ఏర్పాటుకు సంబంధించిన సవివరమైన నిబంధనల రూపమివ్వడానికి ఆమె శ్రమించింది.

CWSA 20 : 8 - 9

రెండు ఆదర్శాలు

మానవాత్మ తనను తాను ధృవీకరించుకొనే ఔన్నత్యాన్ని, స్వేచ్ఛ, ఆధిపత్యం, స్వాధీనతలకు సంబంధించిన దాని తృష్ణను గూడా భారతీయ మనస్సు తన ఆదర్శాలలో చేర్చుకొంది. తనను తాను ప్రక్షాళన లేక పరిత్యజించడాన్ని పరాధీనతను, లోబడడాన్ని, ఆత్మార్పణల ఔన్నత్యాన్ని కూడా భారతీయ మనస్సు తన ఆదర్శాలలో చేర్చింది. జీవితంలో సుసంపన్నంగా జీవితాన్ని గడుపడం, పేదరిక ఆదర్శాన్ని, రాజభోగపు చివరి వరకూ, ఎటువంటి ఆచ్ఛాదనలు లేని సంతృప్తి చివరి వరకూ అనుభవించడమనే ఆదర్శాన్ని నిలిపింది. తను బాగా ఇష్టపడిన స్వకీయ భావనలు, స్థిరపడిపోయిన జీవన అలవాట్లచేత అంధంగాకుండా ఉంచేందుకు, దాని అంత:స్ఫురణలు, బాగా స్పష్టంగానూ, ధైర్యమైనవిగానూ ఉండేవి. సాంఘిక వ్యవస్థకు ఒక చిహ్నంగా ఏకరీతిని సాగే వర్ణవ్యవస్థను ఆమె అంగీకరించినా, ఆ వర్ణ-తత్త్వం మరచిపో తగినదని, మానవ అంతరాత్మ, మానవ మనసు వర్ణానికతీతమైనవని పూర్తిగా ఎన్నడూ మరువలేదు. ఎందుకనంటే అత్యంత అధమ మానవునిలో సైతం అధిష్టాన భగవంతుడిని, నారాయణుడిని దర్శించింది. అదిభేదాన్ని ఒత్తి చెప్పడం, వాటిపై దృష్టిసారించి, సమస్త భేదాలను తిరస్కరించడానికే. చివరకు రాచరిక సిద్ధాంతం గొప్పదని చెప్పేందుకు, రాజు భగవంతుడు అని ప్రకటించడానికి, రాజకీయ అవసరాలు, పరిస్థితులు బలవంత పెట్టడమనేది, అదివరకు గల గణతంత్ర నగర ప్రభుత్వాల, స్వతంత్ర సంయుక్త రాష్ట్రాల వ్యవస్థను రద్దుచేసి, కేంద్రం నుండి దూరంగా పోయే వైఖరికి అనుకూల్యమైనదే అవుతుంది. అందువల్ల అది ప్రజాస్వామిక వ్యవస్థను అభివృద్ధి చేయలేకపోయినప్పటికీ, దానికి ప్రజాస్వామ్య భావన ఉంది. దానినది పల్లెలోనూ, సమితులలోనూ, పురపాలక సంఘాలలోనూ, స్వయంగా వర్ణవ్యవస్థలోనూ, అమలుచేసింది. అది మొదట ప్రజలలో ఒక దివ్యత్వాన్ని ధృవీకరించింది. ఆ పిదప ఆతని అధికార

మహోన్నత దశలో "ఓ రాజా, మూర్తీభవించిన ప్రజాసామాన్య సేవక ప్రధానుడవు" అని గొంతెత్తి చాటింది. స్వర్ణయుగమంటే దాని భావన స్వేచ్ఛాయుతమైన ఆధ్యాత్మిక అరాచకం. ఇంద్రియ సంబంధ జీవితాన్ని, దాని భోగాలను సుదీర్ఘ కాలంపాటు లోతులను తరచి చూడకుండా దాని ఆధ్యాత్మిక తీవ్రవాదం నివారించలేకపోయింది. అక్కడ కూడా అది ఇంద్రియ విషయ సంబంధ అనుభవాల సూక్ష్మతలు, లోతులు, తీవ్రతల అత్యంత సుసమృద్ధతనే కాంక్షించింది. కాని గమనించవలసిన విషయం, అత్యంత వ్యతిరేక చరమ లక్ష్యాలకైన ఈ అన్వేషణ, అస్తవ్యస్థ స్థితిని కలుగచేయలేదు. దాని అత్యంత ఆనందవాద కాలం కూడా ఒకప్పుడు ఒకటికన్న మించి అనేకసార్లు పుట్టుకొచ్చిన విశృంఖల అవినీతి లాంటిది పుట్టుకురాలేదు. ఎందుకనంటే భారతీయ మనసు ఆధ్యాత్మికమూ, నైతికమూ అయినది మాత్రమే కాక, మేధోవంతమైనది, కళాత్మకమైనది. బుద్ధి నియమం, సౌందర్యలయ, అస్తవ్యవస్థతత్వానికి వ్యతిరేకమైనవి. ప్రతిదాని చిట్టచివరి దశలో భారతీయ తత్త్వం, ఆ అంత్యదశ నియమంలోను అన్వయింప జేయడంలో ఒక ధర్మం కోసం, ఒక ప్రమాణం కోసం, ఒక నిర్మాణం కోసం వెదుకులాడుతుంది. అదలా ఉంచి, చిట్టచివరి దశలను తట్టడం, అంతకంటె మరింతగా తన శీలంలో సహజంగా భాగమైపోయిన శీలంచే సమతుల్యం చేయబడింది. ఆ శీలం, సమన్వయాత్మక ధోరణి, అలా ప్రతి ప్రేరకాన్ని దాని చిట్టచివరి సంభవత వరకూ నెట్టుకుంటూ వెళ్ళిన భారతీయ మనస్సు అది సముపార్జించిన జ్ఞానాన్ని, కర్మ, ఆచారాలతో ఎంతోకొంత విలీనం చేసి తత్ఫలితంగా సమరసతను, సమతుల్యతను సాధించడం వైపు చూపు మళ్ళించింది. ఆత్మ- పరిమితీకరణచే గ్రీకులు చేరుకొన్న సంతులనం, లయలను, తన మేధో పరిజ్ఞానంతో, నైతిక, సౌందర్యారాధన పద్ధతులతో, దాని మనసు, జీవితాల సమన్వయాత్మక ప్రేరణల ద్వారా చేరింది.

CWSA 20 : 11 - 12

స్వధర్మ, స్వరాట్, సామ్రాట్

తన అంతరంగంలోనే జీవనం చేసేవాడు విశ్వాన్ని అందుకోగలడు. విశ్వంలో లీనం కాగలడు. అట్టివాడు స్వతంత్రుడు, స్వానుభవం కల స్వయం

చోదకుడు. అతడే సామ్రాట్టు! తన ప్రపంచాన్ని తానే రూపొందించుకోగలడు. అతడు ఆత్మానుబంధంతో ఎదగగలడు. ఈ నిజాన్నే మన అభివృద్ధి మనకు నేర్పగల పాఠం! ప్రాచీన భారత విజ్ఞానం మనకు అందించిన 'సనాతన ధర్మం' ఇదే.

మనలోని అంతరంగ న్యాయం మనకు నిర్దేశించింది స్వధర్మమే. ఇదే ప్రాథమిక అవసరం. ఇది లేకపోతే జీవితము కకావికలమే! అవసరం మేరకు కర్తవ్యాన్ని నిర్వహించకపోతే మిగిలేది నిరాశే. దాని వలన అసమర్థత, బలహీనత, మానసిక దౌర్బల్యానికి దారితీస్తాయి. ఇక మన చుట్టూ ఉన్న శక్తులు మనలను పీడిస్తాయి. అవి మనపై ఆధిపత్యం సంపాదిస్తాయి. జ్ఞానంతో వాటిని సక్రమంగా నిర్వహణ చేయకపోయినా, మన ప్రమేయం లేకుండా మన అంతర్గత శక్తులు మౌనంగా ఉన్నా, మనకు మానసిక వైకల్యము సంభవించి బలం క్షీణిస్తుంది. ఆ విధంగా జీవితం నిరుపయోగం అవుతుంది. దృఢత్వం లేకపోతే జీవితంలో సమన్వయం నశిస్తుంది. క్రమంగా అది వ్యతిరేకతకు, పోరాటానికి, దారితీస్తుంది. అయినప్పటికీ, భౌతిక శక్తులు తగిన ప్రేరణ పొంది, సహాయకారులుగా అవతరించగలవు!

CWSA 20 : 49

ఛాందస ముక్త, సమీకృత మత సిద్ధాంతము :

మూల సిద్ధాంతాలను ఆకళింపు చేసుకుంటేనే హైందవం యొక్క ఆచార వ్యవహారాలు, పూజా పునస్కారాలు, ఆరాధనా విధానం అర్థం అవుతాయి. మన విధానంలో ఛాందస భావాలు ఉండవు. దుస్సాంప్రదాయాలు ఉండవు. ఈ విధానం ఏకాత్మతా భావం నుండి రూపుదిద్దుకుంది. ఇందులో క్రైస్తవ, మహ్మదీయ భావాలకు కూడా సమాన గౌరవం ఉన్నది. ఇది ఏ మతాన్నయినా తనలో ఇముడ్చుకోగలదు. ఇందులో ఉన్నదంతా భౌతికాతీత అనంత విశ్వంపై విశ్వాసం మాత్రమే! ఆ అనుకూలతే ఈ మతం యొక్క ఆంతరంగిక విశ్వాసం.

మతం కేవలం కొంతమంది మతాధికారులు నమ్మకాలకు మాత్రమే సంబంధించినది కాదు. అది మానవాళికంతటికి చెందినది. దానికి కేవలము సహేతుక, ఇంద్రియాతీత శక్తులతో సంబంధం ఉంటే చాలదు. జీవితావసరాలన్నిటితోనూ సంబంధం ఉండాలి. అంతరంగ మానసానికి

చెందిన సహజాతాలతోనూ, మనోభావాలతోనూ దానికి అనుబంధం ఉండాలి. మతం మానవుల హేతుబద్ధత కంటే ఉన్నతమైన ఆధ్యాత్మిక సత్యం వైపు పయనించాలి. ఆ మార్గంలో అది హేతుబద్ధతను స్వీకరించవచ్చు. కాని అది సంక్లిష్టమైన మానవ ప్రకృతిని దాటి దైవం దిశగా పయనించటానికి దోహదపడాలి. యథాతథ ప్రాపంచిక ఉనికిని ఆధ్యాత్మికం చేయాలి. ఇది మానవ ప్రకృతికి అనుకూలమైన విధానంలోనే జరగాలి; అర్థంకాని సంక్లిష్ట విధానం కాకూడదు. ఇదే హిందూమత నిజమైన లక్ష్యం. కాని, కొందరు ఈ మార్గాన్ని సరిగా అర్థం చేసుకోలేదు. కొందరికి ఇది నిర్హేతుకంగా తోచింది. యూరోపియన్లు దీనిని అపార్థం చేసుకొని తిరస్కరించారు. వారికి హేతుబద్ధతే ముఖ్యం; అంతర్గత పరమాత్మ అనే మహాసముద్రంలో అతడొక కెరటం. అతని దివ్య జ్యోతి యొక్క అగ్నికీల ఉద్భవించింది అనంత భావాతీతస్థితినుండి. తాను ఆరాధించే దైవస్వరూపం తనలోనే కలిగియున్నవాడు. అతడు అతీతుడు. తనలో జంతుస్వభావం అంతర్గతంగా ఉన్నా, అది అతని అసలు ఉనికి కానే కాదు. అది అతని నిజస్వభావం కూడా కాదు. అతని అంతరాళంలో ఉన్న సత్యం మాత్రం దైవస్వరూపమే. అది దివ్యతేజఃపుంజపు విస్ఫులింగము. దానిని అన్వేషించి తన సాధన ద్వారా బహిర్గతం చేయటం కేవలం అతనికే సాధ్యం. అటువంటి ఆధ్యాత్మిక శక్తి మానవునికే ఉంటుంది. ఇతర జీవులకు ఇది అసాధ్యం. భారతీయ సంస్కృతి దీనిని చక్కగా గుర్తించింది.

పూర్తిగా పరిణతి చెందని మానవత్వం నుండి అందరూ బయటపడలేరు. కాని తనలోని దివ్యత్వాన్ని పాక్షికంగానైనా వికసింపజేసికోవటం కొందరికి సాధ్యమే. కొంత పరిణతి చెందిన పాక్షిక మనసు విశ్వచేతనను సమీపించగలదు. దివ్యత్వాన్ని సంతరించుకోగలదు. దైవంలో ఐక్యం కాగలదు. విశ్వాతీతమైన శాశ్వత ఆనందంలో ఓలలాడగలదు. అటువంటి వారి శక్తి చలన శీలమై అతీత జ్యోతిలా వెలుగొందుతుంది. కేవలం అహం పరిధిలోనే ముడుచుకొని యుండుట అనంత పరిపూర్ణత కాజాలదు. మానవుడు 'విశ్వాత్మ' కావాలి. అందరిలో కలిసిపోవాలి; ఏకం కావాలి. అదే మానవాళి లక్ష్యం.

రెండు ప్రముఖ మార్గాలు :

భారతీయత ముఖ్యంగా రెండు విషయాలపై కేంద్రీకరిస్తుంది. జీవిత నిర్వహణలోనూ, ఆధ్యాత్మికతలోనూ ఇది ఇంతే. మొదటిది మన ఉనికి పరిణామం చెందాలంటే భావంకాదు. హిందూ భావాలను హేతుబద్ధతతో పరిశుద్ధం చేయాలని ప్రయత్నించారు కూడా! కాని, వారికి హైందవ అంతఃసత్యం అర్థం కాలేదు. ఇటువంటి 'సంస్కరణ' ఐరోపా దేశంలో ఎటువంటి ఫలితాలను ఇచ్చిందో మనకు అవగతమే. ఆ విధంగా వారి మతం క్రమంగా బలహీనపడి మృగ్యమైపోయింది. "వైద్యం చేయించడం వలన రోగి మరణించాడు" అన్నట్లు అయింది. వైద్యం లేకపోయినా అతడు జీవించే వాడేమో!

CWSA 20 : 147 - 148 *శ్రీ అరవిందులు*

మానవ భావన :

వేదాంతంలో గాని, పూర్వ ఋషులు గాని భారతీయులు పాశ్చాత్యులకంటే ఉన్నతమైన గౌరవ స్థానం మానవునకు ఇచ్చారు. పాశ్చాత్యుల దృష్టిలో మానవుడు తాత్కాలిక జీవి మాత్రమే. అతడు దైవ ఇచ్ఛానుసారం సృష్టించబడిన అభివ్యక్తి. అసాధ్యమైన పరిస్థితులలో జీవయాత్ర సాగిస్తూ, దైవ సాన్నిధ్యాన్ని చేరుకోగల బాటసారి. అట్టివాడు నరకకూపంలోని అగ్నికి ఆహుతి కావటానికి కాని, మరే ఉపద్రవానికి కాని సిద్ధంగా ఉండాలి. అదే సమయంలో తన విచక్షణా జ్ఞానము, పట్టుదల వలన ప్రయత్నించి ఈ బాధలనుండి బయటపడవచ్చు; ప్రకాశవంతమైన స్థితిని చేరుకోవచ్చు.

కాని, భారతీయ భావన దీనికి కూడా మించినదై ఉంటుంది. దాని ప్రకారం దైవం, లేక సృష్టికర్త వలన సృజింపబడిన మానవుడు ఆత్మస్వరూపుడు. కర్మ పాశానికి బద్ధుడైన మానవుడు పరమాత్మ స్వరూపుడుగా ఎదగవచ్చు. అందువలన మానవుడు దైవస్వరూపుడే! 'కొన్ని మజిలీలను' దాటవలసి రావటం, ఆ ప్రయాణంలో కొన్నిసార్లు అదాటున దూకవలసి వస్తుంది. కాని సర్వసాధారణంగా మనం దానిని సహజమైనదని పేర్కొనవచ్చు. అది క్రమబద్ధమైన పురోగతి. జీవితం ఎప్పుడూ సంక్లిష్టమైనదే. మానవ లక్షణమూ అంతే ప్రతి జన్మలోనూ ఏదో ఒక క్లిష్టతను ఎదుర్కొని

దానిని సరియైన విధంగా తీర్చిదిద్ది, మొదటగా మానవ సహజమైన *CWSA 20 : 154 - 155* సంక్లిష్టతను అర్థం చేసుకొని దానిని క్రమంగా చక్కబరచాలి. ఆరంభం లోని గతిశక్తి జన్మసహజమైన 'అహం'ను అభివృద్ధి చేస్తూనే ఉంటుంది. స్వార్థ ప్రయోజనమూ, ఇంద్రియానందమూ, అనేక ఆకాంక్షలూ మానవుని ప్రాథమిక ప్రేరణలే. అర్థ, కామములు సహజమే. భారతీయ సంస్కృతి దీనిని బాగా గ్రహించింది. వీటిని త్రోసిరాజనడం కంటే క్రమబద్ధం చేయటమే ఉత్తమమైనదని మన తత్త్వవేత్తలు గ్రహించారు. అదే సమయంలో అహంకార బంధుర జీవితాన్ని కూడా ప్రేమించి అర్థవంతంగా, ప్రయోజనకరంగా కొనసాగించవలసిందే! అహాన్ని తిరస్కరించటం కంటె క్రమబద్ధీకరించి ఫలవంతం చేయటమే ప్రయోజనకారి. నిరంకుశ సంవేదనలను బలవంతంగా శాంతింపజేయటం గాని, పైశాచికానందాన్ని పొందటానికి గాని ప్రయత్నించకూడదు. ఆ విధంగా మాత్రమే అది పరిపూర్ణత్వం చెంది ఉన్నత ఆధ్మాత్మికానందంగా పరిణామం చెందగలదు. అంతర్గతంలో గాని, బహిర్గతంలో కాని అరాచకత్వం ఎన్నటికీ ధర్మం కాజాలదు. దురాశ, స్వార్థప్రయోజనము, ఉద్రేకము, ఇంద్రియా నందము ఎప్పటికీ కోరకూడదు. భౌతిక ఆకర్షణలే పాశ్చాత్యపు నాగరికతకు తూకపురాళ్ళుగా మారి దాన్ని భౌతిక సుఖాలకు పరిమితం చేశారు. ఇది ఆధ్యాత్మికతకు వ్యతిరేకమైనది. ఆ భావన వలననే 'ప్రాకృతిక' సిద్ధాంతం ఆవిర్భవించింది. ఇదే క్రైస్తవానికి పూర్వం ఉన్న "పెగానిజం". భారతీయ భావన... దీనికి భిన్నమైనది. అది ఆధ్యాత్మిక భావన.

CWSA 20 : 161 - 162

ధర్మము, నీతి సూత్రాలు :

అనంతం, భావన తర్వాత ధర్మం, భావన దాని ప్రధాన స్వరం, అధ్యాత్మ తరువాత ధర్మం, భావన దాని జీవన పునాది. బోధన, ఆదేశం, కథ, కళాసృజనలలాంటి ఆకృతుల రూపాల ఉదాహరణలతో, తన అత్యంత ఆదర్శ, ప్రగాఢ రూపంలో వత్తిడి చేయని నైతిక భావనయేఒక్కటీ లేదు. సత్యం, హుందాతనం, సత్యసంధత, విధేయత, ధైర్యం, పవిత్రత, ప్రేమ, తమాయించుకొనే శక్తి, ఆత్మ త్యాగం, అపకారం చేయకుండడం, క్షమాగుణాన్ని కలిగి ఉండడం, అనుకంప, దానశీలత, పరోపకారత, అనేవి దాని సర్వసామాన్య ఆలోచనా విషయాలు, దాని దృష్టిలో సరియైన మానవ జీవన అసలు భ్రమయే అవి, మానవ ధర్మసారం, తన ఉన్నత, ఉదాత్త, నైతికతతో బౌద్ధమతము, ఆత్మ-విజయానికి సంబంధించిన కఠిన ఆదర్శంతో జైనమతం, ధర్మానికి సంబంధించిన సకల పార్శ్వముల అద్భుతమైన ఉదాహరణలతో హిందూమతం, ఏ మతానికన్నా లేక వ్యవస్థకన్నా సంబంధించిన నైతిక బోధన, ఆచరణకన్నా తక్కువవి కావు. విశేషించి ఉన్నతోన్నత శ్రేణికి చెందినవి, బలీయమైన ప్రభావం చూపిన శక్తి కలవి. పురాతన కాలంలో ఈ సుగుణాలను ఆచరించారని ఋజువు చేయడానికి ఆంతరంగిక, విదేశీ అంశాలు సమృద్ధిగా ఉన్నాయి. కాలం గడిచేకొద్దీ ఎంతగా దిగజారిపోయినప్పటికీ స్వేచ్ఛామయ నేలపై మాత్రమే తమ అత్యంత పూర్ణశక్తిలో బాగా వర్ధిల్లగల మగటిమి లక్షణాలు కొంత డీలా పడిపోయినప్పటికీ చెప్పుకోదగినంతగా ఇంకా వాటి ముద్ర మిగిలేఉంది. భారతీయ తత్త్వ శాస్త్రం ముక్తి మార్గం కర్మలలోకన్నా అధికంగా, జ్ఞానంలో ఉన్నదని నొక్కిచెప్తున్నదని పొరపడిన క్రైస్తవం వైపు మొగ్గిన ఆంగ్ల పండితమ్మన్యుల మనసులలో అందుకు విరుద్ధమైన ఒక ఇతిహాసం ఆరంభమైంది. ఒక పరిశుద్ధ సాత్విక మనస్సు జీవనం, దివ్యజ్ఞానం మొదటి మెట్టు అని భారతీయ ఆధ్యాత్మిక అన్వేషకుల కందరికీ బాగా తెలిసిన నియమ అర్థాన్ని వారు గుర్తించినట్లు లేక గ్రహించినట్లు లేదు - దుష్కర్మలు చేయువారు నన్ను కనుగొనలేరు, అని గీత చెప్తున్నది. సత్యాన్ని గురించిన

జ్ఞానం అంటే భారతీయ మనసుకు, మేధోపరమైన ఆమోదం కాదు, లేక గుర్తింపు కాదు, కాని, పరమాత్మ సత్యాన్ననుసరించే ఒక నూతన చేతన, ఒక జీవనం అనేదాన్ని వాళ్ళు గ్రహించలేకపోయారు. పశ్చిమ దేశాల మనస్సుకు నైతికత అంటే చాలావరకు బాహ్య ప్రవర్తన మాత్రమే. కానీ భారతీయ మనస్సుకు బాహ్య నడవడిక ఆత్మస్థితికి సంబంధించిన ఒక వ్యక్తీకరణ, ఒక చిహ్నము మాత్రమే. హిందూమతమే లెక్కలేనన్ని ధర్మాదేశాలను పరిశీలన కోసం యదాలాపంగా మాత్రమే గుదిగ్రుచ్చింది. నైతిక ధర్మాల పట్టికనొక దానిని తయారుచేసింది. ఒక ఆధ్యాత్మిక లేక మనసుకు సంబంధించిన నైతిక పరిశుద్ధతను ఇంకా లోతుగా, అది ఆధ్యాత్మిక నైతిక శుద్ధమనస్సును కర్మను, ఒక బాహ్యసూచికగా మరింత గట్టిగా నిర్దేశించింది. చాలా గట్టిగా బలోపేతంగా "నీవు చంపొద్దు" అని నొక్కి చెప్తుంది. 'నీవు ద్వేషించకు, దురాశ కోపము, దుర్మార్గాలకు లొంగొద్దు" ఏలన హతమార్చడానికి మూలకారణాలను హెచ్చరించింది. హిందూమతం సాపేక్ష ప్రమాణాలను అంగీకరిస్తుంది. అది యూరోపియన్ల అవగాహనకు అతి కష్టము, అసాధ్యమైన జ్ఞానం. దాని ధర్మాలన్నింటి కన్న ఉన్నతోన్నతమైనది అహింస. అహింసో పరమో ధర్మః. ఐనప్పటికీ ఒక యోధునిపై దానినొక భౌతిక నియమంగా విధించదు. కాని దయను, కరుణను, యోధుడు కాని వాని యెడల బలహీనుని, నిరాయుధుని, తనచే ఓడింపబడిన వానిని, ఖైదీని, గాయపడిన వానిని, పారిపోయేవాడిని, గౌరవించడాన్ని అతనినుండి అభ్యర్థిస్తుంది. ఆ విధంగా చేయడం చేత సకల జీవనానికి ఒకే విధమైన అతి పరిపూర్ణుని, ఆచరణయోగ్యం కాని నియమాన్ని విధించకుండా తప్పించుకొంటుంది.

CWSA 20 : 148 - 149

జీవితాన్ని గురించిన భారతీయ భావన

ఒక లోతైన కేంద్రం నుండి జీవితాన్ని గురించిన భారతీయ భావన మొదలై ఒక చాలా భిన్నమైన లక్ష్యాన్ని చేర అతి తక్కువగా బాహ్య విధానాలపై సాగుతుంది. చింతనకు సంబంధించిన భారతీయ దృష్టి విలక్షణత, అది రూపం ద్వారా, క్రియాశక్తి ద్వారా సైతం చూస్తుంది. ప్రతిచోట వస్తువుల ఆత్మకోసం అన్వేషించడం, జీవనంలో భారతీయ సంకల్ప విలక్షణత, తాను విఫలం కాలేదని సంవేదించడం, పరిపూర్ణతతో

సంపర్కంలో లేనని, ఆత్మ సత్యాన్ని కనుగొని అందులో జీవించకపోయి ఏదైనా మధ్యస్థ స్థితిలో శాశ్వతంగా జీవించ సంతృప్తినివ్వదనీ సంవేదించడం. ప్రపంచం, ప్రకృతి, సృష్టిని గురించిన భారతీయ భావన భౌతికమైనది కాదు, మనోవైజ్ఞానికమైనది, ఆధ్యాత్మికమైనది. అధ్యాత్మ, అంతరాత్మ, చేతన, జడపదార్థం కంటె నిశ్చేతన శక్తి కంటె గొప్పవి మాత్రమేగాక, అవి ముందుండి చిన్న చిన్న వాటిని ప్రభవింపచేస్తాయి. క్రియా శక్తి అంతా ఒక రహస్య అధ్యాత్మ శక్తి లేక ఆలంబనం. ప్రపంచాన్ని భరించేది ఒక సచేతన సంకల్పం. ప్రకృతి దాని కార్యనిర్వాహక శక్తి, యంత్రాంగం. దానిలోనే దాగి ఉన్న పదార్థం, ఒక దేహం, లేక ఒక చేతనాక్షేత్రం. పదార్థ విశ్వం, పరమాత్మ ఒక రూపం, ఒక చలనం, స్వయంగా మనిషి పదార్థం నుండి పుట్టి, శాశ్వతంగా భౌతిక ప్రకృతికి బానిసయైన ఒక ప్రాణి ఒక మనసు కాదు, కాని ప్రాణాన్ని, దేహాన్ని ఉపయోగించుకొంటున్న ఒక అధ్యాత్మ. CWSA 20 : 154 - 155

ఆర్య, మనిషి ఆదర్శం

భారతీయ భావనలో విశ్వాలింగక ధర్మం అనేది, అభివృద్ధి చెందుతున్న మనిషి మనస్సు, అంతరాత్మలకు ఆదర్శవంతమైన పరిపూర్ణతకు సంబంధించిన ఒక ధర్మం.

ఒకానొక ఉన్నత విశాలమైన, విశ్వజనీన లక్షణాల శక్తి, క్రియాశక్తిలో ఎదగడానికి అది అతనిని బలవంతం చేస్తుంది.

వాటి సామరస్యతలో ఒక ఉన్నతతర మనుషత్వ వర్గాన్ని నిర్మిస్తాయి. భారతీయ ఆలోచనలో జీవితంలో శ్రేష్టుని, మంచివాడు లేదా ఉదాత్త మనిషి ఆదర్శం ఇది.

ఆర్య, శ్రేష్ట, సజ్జన, సాధువులలా తమను తాము పరిపూర్ణం చేసుకొనే వారి కొరకు ఈ ఆదర్శం పూర్తిగా నైతిక భావన కాదు. అది ప్రధాన అంశంగా ఉన్నప్పటికీ కూడా అది మేధాపరమైన, క్రమశిక్షణ ఇది. మతపరమైన, సామాజిక, సౌందర్యోపాసక, మొత్తంగా ఆదర్శ మనిషి వికసనకు సంబంధించి మొత్తం మానవ స్వభావం పరిపూర్ణత చెందడానికి సంబంధించిన ఆదర్శం.

భారతీయ భావనలో శ్రేష్ఠ, ఆర్య అన్న పదాలకు సంబంధించిన

అవగాహనలో అత్యంత వైవిధ్య లక్షణాలు కలిసి ఉన్నాయి. అవి హృదయంలో దానశీలత, పరోపకారం, ప్రేమ, కరుణ, పరహితత్వం, ఔదార్యత, సహనం; అవసరమైన చోట నడవడికలో ధైర్యం, పరాక్రమం, శక్తి, విధేయత, సంయమనం, సత్యం, గౌరవం, న్యాయం, విశ్వాసం, విధేయత; కానీ పాలించటానికి దిశానిర్దేశం చేయడానికి అవసరమైన శక్తి, చక్కటి నమ్రత ఉన్నా బలమైన స్వతంత్రత, ఉదాత్తమైన ఆత్మాభిమానం, అనే లక్షణాలూ, ప్రేమతో అభ్యసించడం, జ్ఞానం, అన్నిటికంటే ఉత్తమ ఆలోచనకు సంబంధించిన జ్ఞానం, కవిత్వం, కళలు, సౌందర్యాలకు స్పందించుట, కర్మలో విద్యగరుపబడిన సామర్థ్య నైపుణ్యాలు; అంతర అస్తిత్వంలో బలమైన మతపరమైన స్పృహ, భక్తి, దేవుని ఎడల ప్రేమ, అత్యున్నతమైన ఆధ్యాత్మిక మలుపుకోసం అన్వేషణ; సామాజిక సంబంధాలలో తండ్రిగా, కొడుకుగా, భర్తగా, సోదరునిగా, బంధువుగా, స్నేహితునిగా, పాలకునిగా లేదా కర్తగా, యజమానిగా లేదా సేవకునిగా, పూజారిగా లేదా యోధునిగా లేదా కార్మికునిగా, రాజుగా లేదా ఋషిగా, వంశం లేదా కులసభ్యునిగా అన్ని సామాజిక ధర్మాలను ఖచ్చితంగా పాటించగలగటం.

ఇది ఆర్య సంపూర్ణ ఆదర్శం, ఉన్నత స్థాయి వ్యక్తిత్వం, ఉదాత్త స్వభావం.

CWSA 20 : 163 - 64

చతుర్విధ వ్యవస్థ

పురాతన చాతుర్వర్ణ వ్యవస్థను, దాని తరువాత విచ్ఛిన్నమైన క్షీణత, పూర్తి అర్థరహిత అనుకరణ. కుల వ్యవస్థ ద్వారా అంచనా వేయకూడదు. అర్చకత్వం, ప్రభువులు, వ్యాపారవర్గం, సేవకులు లేదా కార్మికులు ఇలా ఇతర నాగరికతలలో ఉన్నట్లు ఇది ఖచ్చితంగా విభజనల వ్యవస్థ కాదు. ఇది బాహ్యంగా అదే ప్రారంభస్థానం కలిగి ఉండవచ్చు. కానీ దీనికి చాలా భిన్నమైన ప్రాముఖ్యత ఇవ్వబడింది. మనిషి తన స్వభావాన్ని బట్టి నాలుగు రకాలుగా విభజించబడ్డాడనేది ప్రాచీన భారతీయ ఆలోచన. మొదటిది అత్యున్నత మైనది, అభ్యాసం, ఆలోచన, జ్ఞానం ఉన్న వ్యక్తి; తర్వాత శక్తివంతమైన కార్యచరణ గల వ్యక్తి, పాలకుడు, యోధుడు, నాయకుడు, నిర్వాహకుడు; మూడవది ఆర్థికవేత్త, నిర్మాత, సంపద పొందేవాడు, వ్యాపారి, కళాకారుడు, సాగుచేసేవాడు; బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలలో ఉపనయన దీక్షను

పొందిన వారు రెండు సార్లు జన్మించినట్లు భావిస్తారు. మొదటి జన్మ భౌతికమైనది, రెండవ జన్మ 'ఆధ్యాత్మికం'. ఈ రెండవ పుట్టుక అనేది ఉపనయన దీక్షా సమయంలో సమాజంలో ఒక పాత్రను నెరవేర్చినప్పుడు సంభవిస్తుంది. చివరగా అంతగా అభివృద్ధి చెందని వర్గం వస్తుంది. అదే శూద్రుడు. ఒక స్థాయికి ఇంకా సరిపోని, తెలివిలేని, శక్తిలేని, సృష్టి లేదా మేధో ఉత్పత్తి స్థాయికి అసమర్థునిగా, నైపుణ్యం అవసరం లేకుండా శ్రమిస్తూ, తక్కువ స్థాయికి చెందిన పనికి మాత్రమే సరిపోయే వర్గం. సమాజ ఆర్థిక క్రమం ఈ నాలుగు రూపాలలో విభజించబడింది. సమాజానికి పూజారులు, ఆలోచనా పరులు, అక్షరాస్యులు, శాస్త్రవేత్తలు, పండితులు, మత పెద్దలు, మార్గదర్శకులను ఇవ్వాలని బ్రాహ్మణ తరగతికి పిలుపునిచ్చారు. క్షత్రియవర్గం దాని రాజులు, యోధులు, పాలకులను, నిర్వాహకులను ఇచ్చింది. వైశ్య క్రమం దాని ఉత్పత్తిదారులు, వ్యవసాయదారులు, హస్త కళాకారులు, చేతి వృత్తుల వారు, వ్యాపారులు, వ్యాపారులకు సరఫరా చేసే వారిని అందించింది. శూద్రవర్గం ఇతర అవసరాలకు, సేవకులకోసం పరిచర్య చేసింది. ఇది జరిగినంతవరకు, వ్యవస్థలో అసాధారణమైన మన్నిక తప్ప వేరేమీ జరగలేదు. మతం, ఆలోచన, అభ్యాసానికి ఇచ్చిన అత్యున్నత స్థానం తప్ప మరేమీ లేదు. స్థాయి పై భాగంలో మాత్రమే కాదు, ఒకటి రెండు ఇతర నాగరికతలకు సమాంతరంగా ఉంటుంది - కానీ ఆధిపత్యశక్తిగా. CWSA 20 : 170 - 71

పుట్టుక కాదు ఆంతరిక చిత్తవృత్తి

నాలుగు వర్ణాల భారతీయ వ్యవస్థ నిజమైన గొప్పతనం, ఆర్థిక పనితీరును సక్రమంగా విభజించడంలో లేదు. దాని నిజమైన వాస్తవికత, శాశ్వత విలువల సమాజపు ఆలోచనాపరులు, నిర్మాతలు ఈ నైతిక, ఆధ్యాత్మిక తత్వాన్ని ఈ రూపాల్లో గ్రుమ్మరించడంలో ఉంది. వ్యక్తి మేధస్సు, నైతిక, ఆధ్యాత్మిక ఎదుగుదల జాతికి ప్రధాన అవసరం అనే ఆలోచనతో ఈ అంతర్గత విషయం ప్రారంభమైంది. సమాజమే ఈ ఎదుగుదలకు ఎంతో అవసరమైన నిర్మాణం. అది దానికి అవసరమైన మాధ్యమాన్ని, క్షేత్రపరిస్థితులను సహాయక ప్రభావాలతో అందించే వ్యవస్థ. వ్యక్తిగతంగా మనిషి సమాజంలో సురక్షితమైన స్థానాన్ని కనుగొని, దానినుండి ఒకేసారి ఈ బంధాలకు సేవ చేయగలగాలి. అతని బాధ్యతా సహకారాలతో సమాజానికి సహాయం చేస్తూ తన ఋణాన్ని

చెల్లించాలి. సామూహిక జీవితం నుండి సాధ్యమైనంత శ్రేష్టమైన సహాయంతో తన స్వీయ అభివృద్ధి పొందాలి. జననం మొదటి స్థూల సమాజ సూచికగా ఆచరణలో అంగీకరించబడింది. భారతీయ మనస్సు వంశపారంపర్యతను ఎల్లప్పుడూ అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశంగా పరిగణించింది. వ్యక్తి తన పూర్వ జన్మలో ఆత్మాభివృద్ధి కోసం సిద్ధం చేసుకున్న పరిసరాల సూచికగా, స్వభావానికి చిహ్నంగా దానిని పరిగణించింది. కానీ పుట్టుక అనేది వర్ణానికి ఏకైక పరీక్ష కాదు. మనిషి మేధో సామర్థ్యం, అతని నైతిక స్వభావం, అతని ఆధ్యాత్మిక స్థాయి, ఇవి ముఖ్యమైన అంశాలు. అందువల్ల కుటుంబ జీవన నియమం, వ్యక్తిగత పరిశీలన, స్వీయ-శిక్షణ వ్యవస్థ, విద్య ఈ ముఖ్యమైన విషయాలను రూపొందించి బయటకు తీసుకురావడానికి ఏర్పాటుచేయబడింది.

వ్యక్తి సామర్థ్యాలు, అలవాట్లు

సాధనలలో జాగ్రత్తగా శిక్షణ పొంది జీవితంలో తనకు కేటాయించిన విధిని నిర్వర్తించడానికి అవసరమైన గౌరవాన్ని, కర్తవ్యాన్ని అలవాటు చేసుకోవాలి. తను చేయవలసిన పనిని నిష్కపటంగా నిర్వహించాలి. దానిలో విజయం సాధించడానికి, అత్యున్నత నియమం, నియమావళి, కార్యకలాపాల పరిపూర్ణతను సాధించడానికి ఉత్తమ మార్గం. ఆర్థిక, రాజకీయ, మతపరమైన, సాహిత్య, పాండిత్యం లేదా మరేదైనా కావచ్చు. చాలా తృణీకరించబడిన సాధనలో కూడా వారి విద్య, నియమావళి, వారి విజయకాంక్ష కనిపిస్తుంది. వారి గౌరవభావం, కష్టపడి పనిచేయడం వారి స్థిర పరిపూర్ణతకు గౌరవం, వారు ఈ లక్షణాలను కలిగి ఉన్నందున, తక్కువ ఆకర్షణీయమైన వాటిలో కూడా నిర్దిష్టస్థాయిలో ఆత్మ అన్వేషణ, ఆత్మ సంతృప్తిని కలిగి ఉంటారు.

CWSA 20 : 172 - 7

ఆధ్యాత్మిక లక్ష్యం

భారతీయ, ఐరోపియ సంస్కృతి మధ్యగల భేదం యొక్క మొత్తం మూలం భారతీయ నాగరికత ఆధ్యాత్మిక లక్ష్యం నుండి పొటమరిస్తుంది. దాని రూపాల, లయల సంపన్న, పుష్కల వైవిధ్యత అంతటిపైన ఈ లక్ష్యం విధించే మలుపే దానికి అనుపమాన శీలాన్ని కట్టబెట్టింది. ఎందుచేతనంటే ఇతర సంస్కృతులలో ఉన్నదే దానిలోనూ ఉన్నప్పటికీ ఆ మలుపు

కొట్టొచ్చినట్లు కన్పించే మౌలికతను, దేవికీ లేని గొప్పతనాన్ని తెచ్చిపెట్టింది. ఈ సంస్కృతిని శాసించే క్రియాశక్తి, దాని భావనా కేంద్రం, దానిని నియంత్రించే గాఢావేశం, ఒక ఆధ్యాత్మిక ఆకాంక్ష. జీవన అత్యున్నత లక్ష్యంగా ఆధ్యాత్మికతను తయారు చేయడం మాత్రమే గాక, మానవజాతి గత పరిస్థితులలో చేయగలిగినంత వరకు ఆధ్యాత్మికతవైపుకు మొత్తం జీవనాన్ని మలుపు త్రిప్ప ప్రయత్నించింది. మానవమనసులో మొదట సహజంగా నివాసమేర్పరచుకొనేది మతం, ఆధ్యాత్మిక ప్రేరణ పరిపూర్ణరూపం గలదైనట్లయితే, ఆధ్యాత్మిక భావన ఆధిపత్యం, జీవితం మీద పట్టు సాధించడానికది చేసే కృషి, మత మూసలోనికి, ఆలోచనను, కర్మను పోతపోయవలసిన జీవితానికి సంబంధించిన ప్రతి పరిస్థితికి సంబంధించిన దానిలో పట్టు విడువకుండా మతభావను నింపే ఆవశ్యకత యేర్పడింది. వ్యాప్తిచెందుతూ వుండే మత తాత్వికతా సంస్కృతికై అది పట్టుబట్టింది. మత రూపం, మౌఢ్యం చేత శాసించడమే నిమ్న దశ అన్వేషణకు చాలా పైన ఒక స్వేచ్ఛామయ, విస్తృత వాతావరణంలో నిజంగా అత్యున్నత ఆధ్యాత్మికత చరిస్తుంది. వాటి పరిమితులనది తేలికగా భరించదు. ఒకవేళ అంగీకరించినా, అది వాటికతీతంగా ఉంటుంది. మామూలు మత మనసుకు, అర్థంకాని అర్థం చేసుకోలేని ఒక అనుభవంలో అది నివసిస్తుంది. ఆ ఆంతరిక అత్యున్నత ఉద్ధరిత స్థితికి మనిషి వెంటనే చేరలేడు. వెంటనే చేరాలని వత్తిడి కలిగించినా, అతనెప్పటికీ చేరలేడు. మొదట్లో ఆరోహణకు సంబంధించిన తక్కువస్థాయి ఆధారాలు, దశలు అతనికి అవసరం అవుతాయి. మౌఢ్యానికి సంబంధించిన కొంత పరంజాలాంటి సరంజామాను పూజ, విగ్రహం, చిహ్నం, ఆకారం, సంకేతం, అధ్యాత్మకు సంబంధించిన దేవాలయాన్ని తనలో నిర్మించే సమయంలో నిలబడడానికి, అర్ధ-సహజ ప్రేరక మిశ్రమానికి సంబంధించిన దాని జోక్యాన్ని, అనుమతిని అర్థిస్తాడు. దేవాలయం పూర్తైన తరువాత మాత్రమే, పరంజాలాంటి ఆధారాలను తొలగించుకొంటాడు, పరంజా సరంజామా అదృశ్యమైపోతుంది. ఇప్పుడుహిందూయిజం పేరుతో చెలామణి అవుతున్న మతపరమైన సంస్కృతి, ఈ పనిని నెరవేర్చడమే గాక, కొన్ని శాఖాపరమైన మతాలలా గాక, దాని పనేమిటో దానికి తెలుసు. అది తనకే పేరూ పెట్టుకోలేదు, ఎందుకనంటే అది తనకు తానుగా యేవిధమైన తెగకు సంబంధించిన పరిమితులు పెట్టుకోలేదు. తనకు తానుగా విశ్వజనీనమైన దానివని బంధమేర్పరచుకోలేదు. ఏకైక దోషరహిత కఠిన సిద్ధాంతాన్ని అని

ధృవీకరించుకోలేదు, ముక్తికి సంబంధించిన ఏకైక సంకుచిత మార్గాన్ని లేక ద్వారాన్ని నిలబెట్టుకోలేదు. మానవ అధ్యాత్మకు సంబంధించిన భగవంతుని వైపు విశాలమయ్యే ఒక నిరంతర కృషికన్న తక్కువ కాని ఒక శాఖ లేక మతారాధన వ్యవస్థ. తనను తాను ఆధ్యాత్మికంగా నిర్మాణం చేసుకోవడంలో, ఆత్మను - కనుగొనడంలో అపారమైన బహు పార్శ్వముల, బహుదశలకు ఆస్కారం కలిగించింది. తనను తాను పిలచుకొనే హక్కు గల, దానికి తెలిసిన ఒకే ఒక పేరు 'సనాతన ధర్మం'. భారతీయ మతానికి గల యీ అర్ధాన్ని, తత్వాన్ని సరైన విధంగా, ప్రశంసాపూర్వకంగా అర్ధం చేసుకోగలిగినపుడు మాత్రమే, భారతీయ సంస్కృతి యధార్థ అర్ధాన్ని, తత్వాన్ని అర్ధం చేసుకోగలుగుతాం.

CWSA 20 : 178-79

నాలుగు మానవ జీవనావశ్యకతలు :

మానవ జీవనంముందు భారతీయ మతం నాలుగు ఆవశ్యకతల నుంచింది. మొదటిది : దేని నుండి సమస్తమూ వెలువుడుతున్నాయో, తమకు తెలియకుండానే దేని యందు నివసిస్తున్నాయో, చరిస్తున్నాయో, దేనిని గురించి ఏదో ఒక రోజు యెరుగగలుతాయో, పరిపూర్ణమూ, శాశ్వతమూ, అనంతమూ అయిన దానివైపుకు తిరిగి పయనమౌతున్నాయో, అదివున్నదని, ఒక అత్యున్నత చేతనలోనూ లేక విశ్వజనీనమూ, విశ్వాతీతమూ అయిన స్థితి వున్నదనే నమ్మకాన్ని, మానవ మనస్సుపై విధించింది. తరువాత మనిషి ఈ మహనీయ అస్తిత్వం లోనికి సచేతనంగా యెదిగే కృషి చేయ మనిషి తనను సంసిద్ధం చేసుకొని అభివృద్ధి చేసుకోవడం ద్వారా అనుభవం ద్వారా, సంసిద్ధం చేసుకొనే అవసరాన్ని వ్యక్తి జీవితం మీద మోపింది. మూడవది : దానికి పటిష్టంగా ప్రతిష్ఠించబడిన, బాగా పరిశోధించిన, బహుశాఖలుగా విస్తరించిన సదా విశాలంగా విస్తరించుకొనే జ్ఞాన, ఆధ్యాత్మిక, లేక మత పరమైన క్రమశిక్షణను సమకూర్చి పెట్టింది. చివరిది : ఈ ఉన్నత దశలకు యింకా సంసిద్ధంగా లేని వారికి, ఒక వ్యక్తిగత, సాముదాయక జీవన వ్యవస్థను, వ్యక్తిగత, సాంఘిక క్రమశిక్షణను, నడవడికను, కాలక్రమంలో మహనీయ మనుగడకు అతని స్వభావాన్ననుసరించి సంసిద్ధం కాగలట్లుగా అతని పరిమితులలో అతను తయారయ్యే విధంగా, మానసిక, నైతిక, ప్రాణిక అభివృద్ధికి సంబంధించిన ఒక చట్రాన్ని సమకూర్చి పెట్టింది. ఏ మతానికైనా మొదటి మూడు అంశాలు చాలా ముఖ్యమైనవి. కాని హిందూత్వం

ఎల్లప్పుడు చివరి దానికి కూడా చాలా గొప్ప ప్రాముఖ్యతనిచ్చింది. మతపరమైన, ఆధ్యాత్మిక పరమైన జీవనానికి, తగనిదని, అన్యమైనదనీ, జీవితపు యే అంశాన్నీ అది విడిచి పుచ్చలేదు. CWSA 20 : 181

బ్రహ్మాండమైన జీవశక్తి

భారతదేశ గతంవైపు మనం దృష్టి సారించినపుడు, తరువాత మనకు కొట్టొచ్చినట్లు కన్పించేది, ఆమె బ్రహ్మాండమైన జీవశక్తి, అక్షయమైన ఆమె ప్రాణశక్తి, జీవనానందం దాదాపు ఊహకందనంత ఆమె విస్తారమైన సృజన శక్తి. కనీసం మూడు వేల సంవత్సరాలు - నిజానికి యింకా దానికంటే చాలా యెక్కువ కాలమే - సమృద్ధిగా, అవిరామంగా, పుష్కలంగా, తరగిపోని బహుముఖీయమైన గణతంత్ర రాజ్యాలను, రాజ్యాలను, సామ్రాజ్యాలను, తాత్విక సిద్ధాంతాలను, జగదుత్పత్తి సిద్ధాంతాలను, విజ్ఞాన శాస్త్రాలను, మతాలను, కళలను, కావ్యాలను, సకల విధాలైన జ్ఞాపక చిహ్నాలను, రాజ భవనాలను, దేవాలయాలను, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను, సమాజాలను, సంఘాలను, మత విధానాలను, చట్టాలు, నిబంధనలు, కర్మకాండలను, భౌతిక విజ్ఞాన శాస్త్రాలను, మనో వైజ్ఞానిక శాస్త్రాలను, యోగ విధానాలను, రాజకీయ, పాలనా విధానాలను, ఆధ్యాత్మిక కళలు, ప్రాపంచిక కళలు, వాణిజ్యాలు, పరిశ్రమలు, లలిత కళలు - జాబితాకు అంతులేదు. ప్రతి అంశంలోనూ దాదాపు భరించలేనంత కార్యకలాపం సృజించుకొంటూ పోవడం కన్పిస్తుంది. సృజిస్తుంది, ఇంకా ఇంకా సృజిస్తుంది, తృప్తిలేదు, అలసిపోదు, దాని అంతమంటూ ఆమెకు లేదు, విశ్రాంతికి చోటు, ఆవశ్యకతా కన్పించదు. తమస్సుకు, నిర్జీవంగా పడి ఉండేందుకామెకు సమయం లేదు. ఆమె తన సరిహద్దులను దాటి కూడా విస్తరించుకొన్నది. ఆమె నావలు సముద్రాలను దాటిపోయాయి. జూడియా, ఈజిప్టు, రోములపై ఆమె సంపద చక్కగా పొంగిపొరలింది. ఆమె వలస స్థానాలు ఆమె కళలను, ఇతిహాసాలను, ద్వీప సముదాయాలలోని తెగలలోనికి విస్తరింపజేశాయి. ఆమె జాడలు మెసపటోమియా నేలలో కూడా కన్పించాయి. ఆమె మతాలు చైనాను, జపానును జయించి, పాలస్తీనా, అలెగ్జాండ్రియా వరకు పశ్చిమం వైపు విస్తరించాయి. ఉపనిషద్రూపాలు, బౌద్ధుల సుభాషితాలు, క్రీస్తు పెదవుల మీద ప్రతిధ్వనించాయి. తన భూమిపై లాగా ఆమె కార్యాలలో ప్రతిచోటా జీవనానికి సంబంధించిన అత్యధిక సమృద్ధ శక్తి గ్రుమ్మరిల్లింది.

CWSA 20 : 7 - 8

భరతమాత రూపం

భారతదేశ దేహం

ఒక దేశ ప్రజల తత్త్వదర్శనం, ఉన్నత చింతన మనకు దాని ఉనికికి చెందిన క్రియాశీలక దృక్పథాన్ని, జీవన చైతన్యానికి చెందిన విశుద్ధమైన, విస్తృతమైన బహుసాధారణమైన సూత్రబద్ధతను అందిస్తుంది. ఆ తాత్వికతతో కూడిన మతం దాని ఊర్ధ్వగమన తీవ్రసంకల్ప రూపాన్ని, దాని ఉద్దేశ్యం, దాని ఉన్నతాదర్శ సాఫల్యత వైపుగా, అంతరాత్మలోని ఆకాంక్షను రూపొందిస్తుంది. దానితో కూడిన కళ, కవిత్వం, సాహిత్యం మనకు సృజనాత్మక వ్యక్తీకరణను, దాని అంత:ప్రేరిత ప్రభావ ముద్రను, ఊహను, కీలక మలుపును, సృజనాత్మక మేధస్సు రాజనీతి వాటి వాటి రూపాల్లోనే ఒక బాహ్యచట్రాన్ని ఏర్పాటుచేస్తుంది. ఇక ఆ చట్రంలో బాహ్యజీవనం అక్కడి వాతావరణంలోని కష్టనష్టాలకు లోబడే దానిదైన ప్రత్యేక వ్యక్తిత్వం, స్వభావం దానిదైన ప్రేరణదాయక ఆదర్శం కోసం పనిచేయగలదు. ఎంతగా అది జీవనానికి సంబంధించి ముడిపదార్థాన్ని స్వీకరించిందో, దానితో ఏమి చేసిందో, లోలోతుల్లో ఉన్న ఆత్మశక్తికి దారి చూపే చేతనను ప్రతిబింబించేలా సాధ్యమయినంత మేర రూపుదిద్దిందో, మనం చూడగలం. వాటిల్లో ఏదీ దాని వెనుక ఉన్న మొత్తం రహస్యశక్తిని వ్యక్తపర్చవు. కానీ దానినుండీ వాటికి అవసరమైన ముఖ్య భావనలను, సాంస్కృతిక శీలాన్ని పొందుతాయి. దానితోపాటు దాని ఆత్మను, మనో శరీరాలను సిద్ధపరుస్తుంది. భారతీయ నాగరికత తత్వదర్శనం, మతం విషయానికొస్తే, మతం వలన తత్వదర్శనం క్రియాశీలకమౌతుంది. తక్కినవి ఎంత ఉత్తమంగా వాటిననుసరించగలవో అంతగా అనుసరించుతాయి. ఇది నిజంగా దీని మొదటి విలక్షణ వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వాన్నే బాగా అభివృద్ధి చెందిన ఆసియా ప్రజలతో పంచుకొంటుంది. కాని ఎటూ జంకని పూర్తి వ్యాపకత్వానికి చెందిన ఒక అసాధారణ స్థాయికి తీసుకెళ్ళింది. దీన్ని బ్రాహ్మణ సంస్కృతిగా చెప్పుకొన్నప్పుడు, ఇది ఒక నిజమైన విశిష్ఠత గల పదబంధం. ఈ పదబంధం నిజానికి ఏ విధమైన అగ్ర ఆచారత్వ ఆధిక్యతను ధ్వనింపచేయులేదు. అయినా కొన్ని నిమ్నఅంశాల్లో ఆచార్యత్వ ప్రధానమైన మనస్సు తన ప్రాభవాన్ని అతిగా

కనబరిచింది; ఎందుకంటే సంస్కృతికి సంబంధించిన గొప్ప విధానాలను మల్చగల్గడమన్నది ఒక పూజారి చేతిలో లేదు. కాని తాత్విక చింతనాశీలురు, ధార్మిక మనస్తత్వాల వల్లనే దీని ప్రధాన ఆశయాలు రూపుదిద్దుకొన్నవన్నది వాస్తవమే కానీ వారు పుట్టుకతో బ్రాహ్మణులు కావడం వలన కాదు. ఆధ్యాత్మిక సాంప్రదాయాలను, జ్ఞానాన్ని, భారతజాతికి సంబంధించిన పవిత్ర ధర్మాలను పదిలపర్చడమే తమ విధిగా భావించే వారి వర్గం అభివృద్ధి చెందింది అన్నది యధార్థం. దీనికోసమే కాని, ఒక సామాన్య పూజారి వ్యాపకం కాదు, - ఈ వర్గం వేలాది సంవత్సరాలు సంస్కృతిలో అధిక భాగాన్ని సంభాళించింది, కాని అది గుత్తాధిపత్యంగా కాదు, జాతీయ భావనను, చేతనను సామాజిక నియమాలు, రూపాలు, విధానాల దిశానిర్దేశం కల్గి ఉండటమే ఇక్కడ స్వాభావికమైన సూచన. భారతీయ సంస్కృతి మొదటినుంచీ ఆధ్యాత్మికమైన, అంతర్ముఖ, ధార్మిక తత్వచింతనాశీలమైన సంస్కృతిగా విలసిల్లింది అన్నది దీని వెనుకనున్న యధార్థం. దానిలోని ప్రతి అంశమూ ఆ ఒకే ఒక కేంద్రం నుండీ, మౌలిక విలక్షణతలో నుండీ వెలువడింది, లేదా ఏదో విధంగా దానిపై ఆధారపడిందే, లేదా దానికి అనుషంగికంగా ఉన్నదే; ఆఖరికి బాహ్యజీవితం కూడా అంతర్ముఖ ఆత్మదర్శనం లక్ష్యంగా కల్గి ఉంది.

CWSA 20 : 106 - 108

భారతదేశ ఐక్యత

కాని ఆధ్యాత్మిక ఐక్యత విస్తృతమైనది, అనువైనది. అది రాజకీయ, బాహ్య కేంద్రీకరణపై, ఏకరూపతపై ఒత్తిడి తెచ్చే దానికి మల్లే ఉండదు. ఇంకా అది వ్యవస్థలో వ్యాపక ప్రవృత్తితో ఉంటుంది. జీవిత స్వేచ్ఛను, గొప్ప వైవిధ్యాన్ని అనుమతించడానికి తయారుగా ఉంటుంది. ఇక్కడ మనం ప్రాచీన భారత సమైక్యతా సమస్యకు చెందిన కష్టంలో ఉన్న రహస్యాన్ని స్పృశిస్తున్నాం. స్వేచ్ఛాయుత సామూహిక స్వేచ్ఛలను అణగద్రొక్కే కేంద్రీకృత, ఏకరూప సర్వసత్తాక రాజ్యానికి సంబంధించిన మామూలు విధాన సంపత్తితో ఇది సాధించబడదు. ఈ దిశగా ప్రతిసారీ ఒక ప్రయత్నం జరిగింది. పైకి కనిపించే ఆ విజయం ఎంత దీర్ఘకాలం పాటు అయినాగానీ నిలిచినా... అది విఫలమైనదే. భారత భాగ్య సంరక్షకులు ఎంతో వివేకంతో ఆ రకమైనదాన్ని,

విఫలం చేసే ఒత్తిడి తెచ్చారు. తద్వారా ఆమెలోని ఆంతరిక ఆత్మశక్తి నశించకూడదు. ఆమె ఆత్మ తాత్కాలిక రక్షణాయంత్రానికి దాని జీవన మూలాధారంగా మారకం చెందాలి. ప్రాచీన భారతీయ మానసం దానికున్న అవసరాన్ని గూర్చి సూక్ష్మ అంతర్బుద్ధిని కల్గి ఉన్నది; దానికున్న సామ్రాజ్య భావనన సమైక్య పర్చే శాసనం, అది సమూహ స్వేచ్ఛను, మనుగడలో ఉన్న ప్రతి స్థానిక స్వేచ్ఛను గౌరవించింది. అది అనవసరంగా సజీవ స్వయంప్రతిపత్తిని అణిచివేయదు. అది ఆమె సమన్వయ పూర్వకమైన జీవనాన్ని ప్రభావితం చేస్తుంది తప్ప యాంత్రికమైన ఏకత్వాన్ని కాదు. తరువాత కాలంలో పరిస్థితులకు లోబడి ఒకానొక పరిష్కారం జాగ్రత్తగా పరిణమించి, దానిదంటూ నిజమైన సామగ్రిని, ఒక ఆకృతిని, ఆధారాన్ని కనుగొని ఉండవచ్చు. అది అదృశ్యమై, దానికి బదులుగా అక్కడ ఏకఛత్రాధిపత్య సామ్రాజ్యం నెలకొల్పే పెద్ద ప్రయత్నం జరిగి ఉండవచ్చు. ఆ మహాప్రయత్నం ఒకానొక తక్షణ, బాహ్యమైన అవసరం కల్గించే ఒత్తిడి చేత శాసించబడింది. దానిదంటూ ఒక వైభవం, మహత్వం ఉన్నప్పటికీ సంపూర్ణ విజయాన్ని సాధించడంలో విఫలమైయ్యింది. దానినది నెరవేర్చుకో లేకపోయింది, ఎందుకంటే భారతీయ ఆంతరంగిక భావనలో గల అసలు మలుపుకు ఎట్టకేలకు సానుకూలం కాని పోకడను అనుసరించింది. భారతీయ రాజకీయ సామాజిక విధాన వ్యవస్థకు వ్యవస్థలుగా, గ్రామ, పట్టణ, రాజధాని నగర, సామాజికవర్గం, మతపరమైన సంఘం, ప్రాంతీయమైన సమూహాల ప్రతిపత్తి, పాలనల సమన్వయంగా కనబడుతుంది. దేశం లేదా రాజ్యం లేదా గణతంత్ర సమాఖ్య ఆయా స్వయంపాలక వ్యవస్థలను ఒక సజీవమైన, స్వతంత్ర్యమైన సర్వాంగ సమన్వయ వ్యవస్థగా కలిపి, పట్టి ఉంచడంలో ఒక సాధనంగా ఉంది. సామ్రాజ్యవాద సమస్య ఈ రాజ్యాన్ని, ప్రజల్ని, మళ్ళీ సమన్వయ పరచడంలోనూ, వాటి ఐక్యతను ప్రభావితం చేయడంలోనూ దానితో పాటు వారి స్వయం ప్రతిపత్తిని గౌరవిస్తూ, ఒక బృహత్తర స్వతంత్ర, సజీవ వ్యవస్థగా ఉంచడంలోనే ఉండి ఉన్నది.

CWSA 20 : 431 - 32

సమైఖ్యా ఏకత్వం

మహాభారతం ఐతిహాసిక లిఖిత ప్రమాణం లేదా ఒక ధర్మరాజ్యాన్ని

స్థాపించే ఐతిహాసిక ప్రయత్నం అయినా కావచ్చు. ఒక ఆదేశపూర్వక, విస్తృత అంగీకారయోగ్యమైన ఆదర్శం దానిలో కానవస్తుంది. దీనికి నిదర్శనంగానే ధర్మాచరణలో భాగంగా యుధిష్ఠరుడు తలపెట్టిన రాజసూయ యాగంలో తన విధేయత ప్రకటించి, పాల్గొనే నిమిత్తం కలహ స్వభావి అయిన శిశు పాలుడు కూడా యాగానికి ప్రాతినిధ్యం వహించబడ్డాడు. రామాయణంలోనూ ఒక సుస్థిరమైన విశ్వజనీన ధర్మరాజ్యానికి సంబంధించిన ఒక ఆదర్శవంతమైన చిత్రణను మనం చూడగలం. దీనిలోకూడా ఒక నిరంకుశ ప్రభుత్వం కాకుండా, భారతీయ విధానంలో ధర్మం ఆలంబనగా శాసనాలతో కూడిన సామూహిక స్వయంచాలక సంఘాలను సమన్వయ పర్చే ఏకాధిపత్యానికి సంబంధించి విశాల ఆదర్శాన్ని కల్గి ఉండి, సమాజంలోని అన్ని వర్ణాలు, ప్రాంతాలు, అలాగే ఒక స్వతంత్రమైన సమూహాలకు చెందిన నగరాల మద్దతు ఏర్పడిన విశ్వజనీన ప్రభుత్వం దర్శనమిస్తుంది.

ఆదర్శవంతమైన విజయం పొందడం అంటే రాజకీయ, సాంఘిక సంస్థాగతమైన వ్యవస్థలోని వివిధ అంగాల స్వాతంత్ర్యాన్ని కాలరాసి, స్వాధీనమైన ప్రజల ఆర్థిక వనరుల్ని కొల్లగొట్టే దురాక్రమణం కాదు. ఒక సమర్పణా పూరితమైన ఎదుగుదలగా, దానితో ఒక సైనిక బలం కల్గి ఉండి, దాని ద్వారా ఏర్పడే ఫలితం అంగీకరించబడేలాగా ఉండాలి, ఎందుకంటే ఓటమి అన్నది పరాజితులకు అవమానంగా, బలవంతపు దాస్యంగా, దు:ఖభరితంగా ఉండకూడదు. అదీనూ ధర్మానికి, దేశానికి ఆదర్శనీయ ఏకత్వాన్ని స్థాపించే ప్రభుత్వ సత్తాకు అనుసంధానించబడేదిగా ఉండి దానిని బలోపేతం చేసేదిలా ఉండాలి. ప్రాచీన ఋషుల ఆదర్శం, ఉద్దేశ్యం చాలా స్పష్టమైనది : వారు సైనిక, రాజకీయ ప్రయోజనాన్ని, ఆ క్షేత్రానికి చెందిన పోరాడే ప్రజలను, విభాజితంగా ఉన్న దాని ఏకీకరణ ఆవశ్యకతను గమనిం చారు. స్థానిక ప్రజల స్వేచ్ఛాయుత జీవితాన్ని, సామూహిక స్వాతంత్ర్యాలను అవమానపర్చడమన్నది కూడా సురక్షితం కాదని, ఎందు కంటే అది కేంద్రీకృతమైన నియంతృత్వం లేదా సంకుచితమైన కేంద్రీకరణ కోసం వాదించే ఏకసత్తాక రాజ్యం ద్వారా కాదని వారు గమనించి ఉన్నారు.

CWSA 20 : 435 - 36 - *శ్రీ అరవిందులు*

ıl. 52, No. 9
ptember 2022

Date of Publication
1st September 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo

Picture on the Cover:

The Cover Map is from Mahabharata period wherein we can see the one indivisible India with its different kingdoms yet united through a common religion and culture. It is the vision of akhand bharat as seen by the seers of the Vedas, the Aryabhoomi, land of the noble and of dharma.



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
ıblished from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

ıgle copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

అక్టోబర్ 2022



యథార్థ జీవన విధానం

(శ్రీ అరవిందులు మదర్ రచనల నుండి)

విషయ సూచిక




శ్రీమాత

భగవత్సాక్షాత్కారానికి ద్వారం

దైవం నీలో ఉన్నాడనీ అంత బాగానూ నీవు దైవంలో ఉన్నావనీ ఏదో విధంగా ఊహకందినా, సంవేదించినా, ప్రారంభంగా సైతం ఆమోదించినా, అప్పుడు ఇది సాక్షాత్కారానికి కొంచెంగా, ఎక్కువగా కాదు, కొంచెం ఓరగానైనా ద్వారం తెరుస్తుంది. అప్పుడు ఆ తరువాత తెలుసుకోవడానికి, అలా ఉండిపోవడానికి తీవ్రమైన అవసరం ఏర్పడుతుంది. ఆ పిదప ఆ తీవ్రత అవసరం నెమ్మదిగా చొచ్చుకుని పోగలిగేంతగా ద్వారాన్ని విస్తృతం చేస్తుంది. అలా లోపలకి చొరబడిన తర్వాత తానేమిటో అతనికి తెలుస్తుంది.

CWM 7 : 236 — *ది మదర్*


కలియుగం అంతమైంది.
మరణిస్తున్న గతకాలం ఉమిసిన చిట్టచివరి భయానక జిగటజాడ
జాతులనిపుడు అతాలకుతలం జేస్తోంది
అది సాగిపోయాక
అస్పష్టతల నుండి భువిక్షాళితమై సాగసులీను.
- శ్రీ అరవిందులు

ఆంతర అస్తిత్వ గుహలో

... ఆ అపారమైన ఆంతర అస్తిత్వగహాలో ఆంతరిక ఆధారం కోసం మునక వేయాలి. దిగిపోవాలి ఇంకా బాగా దిగిపోవాలి. ఇంకా ఇంకా అధికాధికంగా, స్తరం తర్వాత స్తరం, చేతన తర్వాత చేతనలోనికి, గత ముద్రలన్నింటినీ వెనుక విడిచి వేస్తూ, అసలు లోతులోనికి నిరాకుల పరమ శాంతిని కనుగొనేంతవరకు దిగిపోవాలి. అస్తిత్వపు ఈ అపార నిశ్చలత్వంలో బాహ్య సంబంధ రణగొణ ధ్వనికి దూరంగా, బాధావ్యధలకు చాలా దూరంగా, ఆలోచనలు ఊహలకు చాలా దూరంగా, ఇంద్రియ సంవేదనా తరంగాల నుండి చాలా చాలా దూరంగా, జాగ్రత్తగా, ఎచట అహం ఉండదో, ఆ దైవ సానిధ్యాన్ని సంవేదించ ప్రవేశించాలి. ఇంకా ముందుకు వెళ్ళవలసి ఉంది, ఆవిష్కరించవలసిందింకా ఉంది,ప్రతి దానిని నెరవేర్చే, సర్వశక్తివంతమైన మహాశక్తి కంపిస్తుండే చోటుకు చేతనములోనికి త్రిప్పడానికి వెళ్ళవలసి ఉంది. ఇంకా లోతునకు, కర్మ లేని చోటుకి, భావముద్ర సైతం లేని చోటుకి, అహంలేని, ప్రత్యగాత్మలేని, సంతస తరంగాలు దప్ప ప్రతిదాని మూలమందు లేక ఆదియందు గల ఒక కంపనం తప్ప మరేమీ లేని అలా సమంగా (సంజ్ఞ) ఒక పరిపూర్ణ సమచిత్తంతో సాగిపోవాలి. ఈ పరిపూర్ణ మార్పులేని శాంతిలో సంవేదించడానికి, ఏకం కావడానికి సాగిపోవాలి. కేంద్రీయ పురుషునితో చేతన సంపూర్ణంగా తాదాత్మ్య స్థితిలో ఉండే నిరాకుల ఆనంద స్థితిలోనికి ప్రవేశించ సాగిపోవాలి. ఇంకా అక్కడ ఇకనెంత మాత్రం ద్వంద్వ స్థితి ఉండదు, మనుగడ అంటూ ఉండదు, ఏది ఏదీ ఉండదు. మనలోనే నివసిస్తున్న అమృత జ్వాల సంబంధిత ఈ విస్ఫులింగం (నిప్పురవ్వ-అను)తో, అంతర్యామి దైవం, అనుపమాన, ఏకం, పరమ అంతరాత్మతో ఒకటై ఉండిపోతాం.

ఇంకా లోతుగా, ఈ పవిత్రీకరించు జ్వాలలో శ్రీ అరవిందులు నివసిస్తున్నారు - అమరమైన ఆనందం, సర్వశక్తివంతము, అజేయము మన అస్తిత్వ పరమ ప్రభువు, సృష్టిలో సర్వవ్యాపకుని అభివ్యక్తి, తన ప్రభావాలతో సహా ఉన్న సర్వశక్తివంతుడు, అభివ్యక్తమైన పరమోన్నత శక్తి సర్వజ్ఞత, పరమ గమ్యం, గురువు, ప్రియాతి ప్రియుడు, పురుషోత్తముడు కూడా అయినవాడు.

ఆయనను నిజంగా పిలిచినప్పుడు ఇచటి నుండే (మదర్ హృదయ స్థానాన్ని చూపిస్తుంది) శ్రీ అరవిందులు సమాధానం చెప్తారు. అది ఆయన పేరుతో చేతనతో కంపిస్తుంటుంది. అచట శ్రీ అరవిందుల నామం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. ఎందుకనంటే వారి ముద్ర అచట ఉంది (సంజ్ఞ).

ఆ లో లోతులలో నివసిస్తున్నది అతడే.... సమస్త సృష్టి ఆయన వల్ల జీవిస్తోంది. ఆయన వల్ల కంపిస్తోంది. మొత్తం విశ్వమంతా ఆయన వల్ల కదలాడుతోంది. ప్రతి దానియందూ ఆయన ఉన్నాడు. తన సాన్నిధ్యంతో ప్రతిదానినీ స్పందింప చేస్తూ కదిలిస్తున్నాడు.

ఆయన నామం ఆనంద స్వరంలోనికి చొచ్చుకుపోయి, సమస్తాన్నీ పరిశుద్ధం చేస్తుంది. శాశ్వతమూ, యధార్ధమూ అయిన మహోన్నత సంతసంతో ప్రతి చోటా గింగురు మంటుంది. తిరిగి తిరిగి ధ్వనిస్తుంటుంది. ఆయన నామంతో సృష్టి ఒక అర్థాన్ని సంతరించుకుంటుంది.

ఈ సకల విశ్వంలో ప్రతిదానిలో దాగి ఉన్న అంతర్యామి దైవాన్ని తిరిగి ఆవిష్కరించుకొనడం... ఆయనను కనుగొనడం అనేది శాశ్వతమైన ఆట. ఆయనను సంవేదించడం అంటే పరిపూర్ణ పరిశుద్ధతకు సంబంధించిన అమర ప్రశాంతిని సంవేదించడమే. ఆయనను సాక్షాత్కరింప చేసుకోవడం అంటే శాశ్వత సంతసాన్ని కనుగొనడమే. ఆయనను పిలవడమంటే అనంతపు ద్వారాలను తెరవడమే. శ్రీ అరవింద నామం వెనుక గల శక్తి ఇది. (సమాధి)

కృతజ్ఞత అర్థం ఇది. దైవం ఉన్నాడు, నిరంతరాయ కృతజ్ఞతాచర్య రూప ఆత్మార్పణకు సంబంధించిన ఒక అద్భుత ఇంద్రియ సంవేదనతో ఒక సర్వోత్తమ ఆనందం మన అస్తిత్వాన్ని నింపివేయడం, మన అస్తిత్వ సర్వోన్నత ప్రభువునకు ఒక శాంతియుత ఆరాధనలో మనల్ని మనం అర్పించుకొనడం.

ప్రశ్న : కానీ మదర్, మీరు మాలో ఉన్నది మీరని శ్రీ అరవిందులు ఎప్పుడు చెబుతూ ఉన్నారే?

అవును అది యధార్థం ముమ్మాటికి సరైన మాటే.

అశాశ్వత జ్వాలలో ఒక దివ్య సన్నిధిగా, కర్మను సాగించే ప్రారంభించే ఒక మహాశక్తిగా, సమస్తాన్నీ మధురంగా, శాంతంగా మార్చివేసే పరమ శాంతిగా, పొంగిపొరలే నిర్మలం చేసే పరమ సంతసంగా, పరిశుద్ధం చేసే వెలుగుగా, సమస్తానికీ ఆమోద ముద్ర వేసే దానిగా నేనక్కడున్నాను.

ఆధారమై ప్రోత్సహించే దివ్య అస్తిత్వంగా శ్రీ అరవిందులచట ఉన్నారు. ఒక మార్గదర్శకురాలిగా నేను అక్కడ ఉన్నాను. వాస్తవానికి ఒకే వ్యక్తిత్వం రెండిట్లో ఉన్నది. పరిశీలిస్తుండేది ఒకటి - సాక్షి, మరొకటి నెరవేర్చేది - మహాశక్తి.

దాన్ని నిజం చేసుకోనంతవరకు ఏమీ అర్థం కాదు.

అవును, నా బిడ్డా! శ్రీ అరవిందులను నన్ను గుర్తించిన వ్యక్తికి - వాస్తవానికి అది ఒక్కటే. అదే అభిన్నత సమస్త అవరోధాలు, సమస్త సంకటాలు, సమస్త కుయుక్తులు, పరమ సత్యం వైపు సాగే నడకలో ఎదురయ్యే అవాంతరాలని పిలువబడేవన్నీ- ఈ జీవితంలో మరణించిన తర్వాత, రాబోయే జన్మలలోను అనంతకాలం వరకు తుడిచి పెట్టుకు పోతాయి. శాశ్వతంగా తొలగించి వేయబడతాయి.

అవును అతనికి పరమ ప్రభువే సమస్త శక్తి.

"మా శ్రీ అరబిందో, మా శ్రీ అరబిందో" అని మననం చేయి చాలు.

"సమాధి"...

మదర్‌తో సంభాషణ నుండి జ్ఞప్తి తెచ్చుకొని మోనాసర్కారు ది సుప్రీం గ్రంథంలో పుటలు 79- 82లో వ్రాసినది.

నేను నీకు చెప్పిన దానిని జ్ఞాపకం ఉంచుకో. నన్ను కనుగొనడానికి శ్రమించు. నీ ముందు నేను వెదకి తయారు చేసి వుంచిన మార్గాన్ని అనుసరించు. ఈ పని లాగా ప్రాముఖ్యం గలది మరొకటి లేదు. దీనితో పోల్చదగినదేదీ లేదు. దైవం మాత్రమే. దైవాన్ని కనుక్కో. ఇదే జీవితం, ఇదే లక్ష్యం, ఇదే సంతసం. ఆయన ఎల్లప్పుడూ నీతో ఉండేటట్లు దైవాన్ని ప్రేమించు. సమస్తాన్ని ఆయనే నిర్వహించుగాక. ఆయన నీతో పని చేస్తాడు. ఆయన నీతో పాటు పెనుగులాడుతాడు. ప్రతి క్షణం ఆయన నీకు మార్గం చూపుతుంటాడు.

ది సుప్రీం పుట 97 — *ది మదర్*



శ్రీమాత - శ్రీ అరవిందులు

జీవన మార్గాన్ని వెలిగించే ఒక కరదీపిక

దైవాన్ని కోరుకొనే వ్యక్తి స్థాయిపై స్థాయిగా అందనటువంటి దానిని, తిరిగి అధిరోహించాలని ప్రయత్నించినపుడు అతను తన జ్ఞానము, అంత:స్ఫూర్తి అంతా తనను ఈ అనంత తత్వంలో ఒక్క అడుగు కూడా ముందుకు తీసుకువెళ్లలేవనే విషయాన్ని విస్మరిస్తాడు. తాను సాధించాలనుకున్నది తన నుండి సుదూరంగా ఉందని, తాను విశ్వసించేది తనలోనే ఉన్నదనే విషయం అతనికి తెలియదు.

తనలోనే ఆ మూలాల ఎరుక కలుగనంత వరకు అతను ఆ మూలాల గురించి ఎలా తెలుసుకోగలడు?

తనను తాను అర్థం చేసుకోవటం ద్వారా తనను తాను తెలుసుకోవటాన్ని నేర్చుకోవడం ద్వారా అతను ఈ పరమోన్నతమయిన పరిశోధన చేయగలడు. ఆశ్చర్యంతో బైబిల్‌లోని అర్చకునిలా 'భగవంతుని (మందిరం) యిక్కడే ఉంది. నేను తెలుసుకోలేక పోయానని' ఆక్రందిస్తాడు.

అందువలననే మనం ఆ పరమోత్కృష్టమయిన ఆలోచన అయిన ఈ భౌతిక ప్రపంచాలకు జనని అయిన దానిని వ్యక్తం చేయాలి, స్వర్గాన్ని, భూమిని పరిపూరించే ఆ మంత్రాన్ని అందరికీ చాటి చెప్పాలి.

అది అందరికీ అవగతమయినపుడు ప్రమాణం చేయబడిన మహత్తరమైన రూపాంతరీకరణ జరిగే రోజు మనకు అందుబాటులో ఉంటుంది. పదార్థపు ప్రతి అణువులో, అంతరాళాలలో నిర్మించే దైవపు అంత: సంకల్పాన్ని మనిషి గుర్తించ గలిగినపుడు, జీవించే ప్రతి ప్రాణిలోనూ భగవంతుని సంకేతపు సూచనను గ్రహించగలుగుతాడు. ప్రతి మనిషి తన సహోదరుడిలో దైవాన్ని చూడగలిగినపుడు, ప్రకృతిపై భారంగా నిలిచిన అంధకారాన్ని, అసత్యాన్ని, అజ్ఞానం, దోషం, దు:ఖాలను తరిమివేసే ఉషోదయం వెల్లివిరుస్తుంది. ఎందుకంటే ప్రకృతి సమస్తం దు:ఖిస్తూ, రోదిస్తూ దైవ పుత్రుల జ్ఞానానికై నిరీక్షిస్తూ ఉంది.

నిజానికి యిదే మిగిలిన అన్నిటినీ సంక్షిప్త పరచే కేంద్రకమయిన ఆలోచన. జీవితాన్ని ప్రకాశింపజేసే సూర్యుడిలా నిత్యం మన స్మృతిలో మెదలవలసిన ఆలోచన.

అందువలననే నేను దానిని మీ జ్ఞప్తికి తీసుకువస్తున్నాను. ఈ ఆలోచనను మన హృదయాలలో ఒక అమూల్యమయిన ఆభరణంలా, విలువైన నిధిలా ఆ మార్గాన్ని అనుసరించినట్లయితే, మనలో ప్రజ్వలింపజేసే పరివర్తన చెందించే తన కార్యాన్ని చేయనిస్తే మనకు జీవులందరి కేంద్ర స్థానంలో తాను పనిచేస్తుందనే విషయం తెలుస్తుంది, తనలో విశ్వపు మహాద్భుతమైన ఏకత్వాన్ని అనుభూతి చెందుతాము.

అప్పుడు మనం మన అల్పమైన సంతృప్తులు, దర్పం, పసిపిల్లల మనస్తత్వం, మన మూర్ఖమైన కలహాలు, చిరు వ్యామోహాలు, అంధమైన ఆగ్రహాలను మనం అర్థం చేసుకుంటాం. మన చిన్న చిన్న దోషాలు, మన పరిమిత వ్యక్తిత్వపు చివరి బలమైన నమ్మకాలు, మందమైన అహంకారం కరిగిపోవటం చూస్తాము. మనము మన సంకుచిత పరిమితులు, అవధుల నుండి విడిపించే సత్యమైన ఆధ్యాత్మికత ఉత్కృష్ట ప్రవాహంలో కొట్టుకొనిపోవటాన్ని మనంతటగా అనుభూతి చెందుతాము.

వ్యక్తిగత ఆత్మ, విశ్వాత్మ ఒక్కటే. ప్రతి లోకంలో, ప్రతి జీవిలో, ప్రతి వస్తువులో, ప్రతి అణువులో దైవపు ఉనికి ఉంది. దానిని ఆవిష్కరించడమే మనిషి ఆశయం కావాలి.

ఆలా చేయాలంటే ముందుగా తాను తనలోని దైవసాన్నిధ్యపు ఎరుకను పొందాలి. కొంతమంది వ్యక్తులు దీనిని సాధించటానికి, నిజమైన శిక్షణ పొందాలి. వారి అహంకార తత్వం అన్నిటినీ శోషింపజేసుకొని, బిగువుగా, అది సాంప్రదాయబద్ధంగా ఉంటుంది. దానితో వారి పోరాటం సుదీర్ఘంగా బాధాకరంగా సాగుతుంది. ఇతరులు అందుకు విరుద్ధంగా ఎవరైతే అహంకార రహితంగా నమనీయంగా, ఆధ్యాత్మికంగా ఉంటారో వారు తరగని తమ దివ్య మూలాలతో సులభంగా స్పర్శలోకి వస్తారు. కానీ మనం విస్మరించకూడని విషయమేమిటంటే దానికి అనుగుణంగా మారటానికి, పరివర్తన చెందటానికి రీతిబద్ధమైన ప్రయత్నం చేయటానికీ ప్రతి రోజూ నిలకడగా వారు తమను తాము అంకితం చేసుకోవాలి. అందువలన ఆ నిర్మల జ్యోతి వెలుగును వారిలో ఏదీ కూడా మసకబర్చకుండా ఉంటుంది.

ఒకసారి మనం లోతైన చైతన్యాన్ని సాధించిన తరువాత దృక్కోణం ఎంతగానో మారిపోతుంది. ఏవిధంగా అవగాహన విశాలమవుతుందో, కారుణ్యం ఎలా పెంపొందుతుందో చూస్తాం.

దీని గురించి ఒక మహర్షి చెబుతారు 'అతి నీచమైన మానవులలో కూడా వసించే అంతరమైన దైవాన్ని గ్రహించగల స్థాయికి ప్రతి ఒక్కరూ రావటాన్ని నేను అభిలషిస్తాను. అతనిని తిరస్కరించే బదులు మనం ఓ జ్వాజ్వల్య మానమైన ఓ వ్యక్తి, నిత్యమూ, నిర్మలమూ, జనన మరణాల కతీతమూ అయిన ఎవరివో ఆ సర్వశక్తిమంతా పైకి లే, లేచి నీ ప్రకృతి స్వభావాన్ని ఆవిష్కరించు' అని అంటాము.

ఈ అందమైన వాక్కులను మనం జీవిద్దాం. అపుడు ఒక విచిత్రమైన అద్భుతంలా మన చుట్టూ ఉన్నదంతా పరివర్తన చెందటాన్ని మనం చూస్తాం.

ఇది సత్యమైన, చైతన్యవంతమయిన, విచక్షణాయుతమైన ప్రేమ వైఖరి. ఏ ప్రేమకయితే పైపై బాహ్య రూపాల వెనుక వున్న దానిని ఎలా చూడాలో తెలిసి ఉంటుందో, మాటలున్నప్పటికీ అర్థం చేసుకుంటుదో, తాను అవాంతరాల మధ్య కూడా లోతులతో నిరంతరం అనుసంధానమై ఉంటుంది.

మన స్పందనలకూ, కోరికలకూ, ఆతురత, ఆగ్రహావేశాలు, మన బాధలూ, పోరాటాలు, ఈ అంతరమైన ఒడిదుడుకులన్నీ మన నియంత్రణ లేని ఊహతో అవసరానికి మించి నాటకీయం చేయబడుతుంది. మన ఉనికి హృదయాంతరాళాల నుండి ఉత్కృష్టమయిన దివ్యప్రేమ మనపై వాలి, మన బలహీనతలను భరిస్తూ, మన వస్తువులను సవరిస్తూ, మన గాయాలను మాన్పుతూ, తన సంజీవని ప్రవాహికలో మన సంపూర్ణ ఉనికిని స్నానిస్తూ ఉన్నపుడు అది ఎటువంటి విలువను కలిగి ఉంటాయి.

ఎందుకంటే ఈ అంతర దైవం తనను తాను మనపై ఆపాదించుకోదు, దేనినీ కోరదు లేదా భయపెట్టదు. ఆమె తనను తాను అర్పించుకుంటుంది, యిచ్చివేస్తుంది. సమస్త ప్రాణుల హృదయాలలోను వస్తువులలోను దాగి ఉండి తనను తాను విస్మరిస్తుంది. ఎవరినీ దూషించదు, ఎవరినీ బేరీజు వేయదు, శపించదు లేదా ఖండించదు, కానీ విశ్రమించకుండా, పరిమితులు, షరతులు లేకుండా పరిపూర్ణత కోసం పనిచేస్తుంది. దూషించకుండా సరిదిద్దుతుంది. అసహనం లేకుండా ప్రోత్సహిస్తుంది. ప్రతి ఒక్కరినీ వారు స్వీకరించగలిగే సంపదతో భాగ్యవంతులను చేస్తుంది.

ఆమె ఎవరి ప్రేమ ఫలాన్నీ కలిగి పోషిస్తుందో, రక్షిస్తుందో, విశ్లేషించి ఊరడిస్తుందో ఆ తల్లే ఆమె. ఎందుకంటే ఆమె అన్నిటినీ అర్థం చేసుకుంటుంది. అన్నిటినీ సహిస్తుంది. అన్నింటినీ క్షమించి వదిలేస్తుంది.

CWM 2 : 40-42 — *- శ్రీమాత*

ఆంతర దివ్య సన్నిధి యెరుకను పొందాలి

నేను నీతో ఎల్లప్పుడూ ఉన్నాను. ఆంతరిక సాన్నిధ్యతనెరిగి ఉండుట సాధనలో అతి ముఖ్యమైన నియమాలలో ఒకటి X ని అడగండి, సాన్నిధ్యమనేది విశ్వాసం లేదా మానసిక కల్పన విషయం కాదని చెపుతాడు. చాలా పదార్థ నియమాలవలె చేతనలో అది వాస్తవం, సంపూర్ణంగా స్పష్టమైనది, యథార్థమైనది, ప్రత్యక్షమైనది.

*

ప్రశ్న : ప్రియమైన శ్రీమాతా, భగవంతుని సాన్నిధ్యాన్ని ఎల్లప్పుడూ, ప్రతిచోటా అనుభూతిని కల్పించే ప్రేమ మూలాన్ని నేను ఎలా కనుగొనగలను?

మొదట నీవు అంతర్గతీకరణ, ఏకాగ్రత ద్వారా శ్రీ అరవిందులలో నీ ప్రేమ సమర్పణ ద్వారా దైవాన్ని కనుగొనాలి. ఒకసారి నీవు భగవంతుడిని పొందగలిగితే సహజంగానే నీవు అతనిని అన్ని వస్తువులలో ప్రతిచోటా దర్శించగలవు.

*

దైవంతో ఐక్యతకు రెండు మార్గాలు కలవు. మొదటిది హృదయంలో ఏకాగ్రత ద్వారా అతని సాన్నిధ్యాన్ని పొందుటకు కావలసిన లోతులలోకి ప్రవేశించాలి. రెండవది పూర్తి సమర్పణతో, మాతృమూర్తి చేతులలో శిశువు ఒదిగిపోయినట్లు అతని చేతులలో ఒదిగిపోవడం. రెండింటిలో రెండవది సులభమైనదిగా కనిపిస్తోంది.

CWM 16:160-61

ప్ర. ప్రియమైన శ్రీమాతా మానవ ఉద్వేగాలు దైవంపట్ల ప్రేమకోసం మారి పోయినవి అని తెలిపే ఎర్రని రోజా గురించి నేను రోజంతా చింతిస్తున్నాను. మానవ ఉద్వేగాల గురించి నేను స్పష్టంగా తెలుసుకోవాలనుకుంటున్నాను.

తీవ్రమైన కోరికలు అన్నీ మానవుడిని ఆక్రమించుకుని తుదకు అతని జీవితాన్ని శాసిస్తాయి. త్రాగుబోతుకు మద్యం పట్ల పిచ్చి కోరిక ఉంటుంది. జారుడికి మహిళల పట్ల పిచ్చికోరిక ఉంటుంది. జూదరికి పాచికల పట్ల పిచ్చి కోరిక ఉండటం మొదలైనవి. ఒక వ్యక్తి మరొకరిపట్ల తీవ్రమైన, నియంత్రించుకోలేని ప్రేమను అనుభూతి చెందితే అది పిచ్చి కోరికగా

పిలువబడుతుంది. దీని గురించే మనం మాట్లాడుకుంటున్నాము. మానవులు మరొకరిపట్ల అనుభూతి చెందే ఉద్వేగపూర్వక ప్రేమ తప్పనిసరిగా దైవంపట్ల ప్రేమగా మారాలి.

*

నీవు దుఃఖిస్తూ, అంతకంటే ఎక్కువగా విలపిస్తూవుంటే నా నుండి ఎక్కువ దూరమవుతావు. దైవమనేది దుఃఖం కాదు. దైవాన్ని పొందేందుకు నీవు అన్ని దుఃఖాలు, అన్ని భావనామయ బలహీనతలను నీ నుండి తొలగించుకోవాలి.

దుఃఖించవద్దు. ఎల్లప్పుడూ అదే యుద్ధంలో చాలాసార్లు విజయం సాధించాలి. ముఖ్యంగా ప్రతికూల శక్తులపై పోరాడుతున్నపుడు. అందువలననే ప్రతి ఒక్కరూ ఓపికతో, తుది విజయం పట్ల విశ్వాసంతో ఉండాలి.

ప్రశ్న : కారణమేదయినప్పటికీ, నీ చేతన నిన్ను కోల్పోయినపుడు నేను సంతోషం, శక్తి లేకుండా అయిపోతాను.

ఏక్షణమైనా నిన్ను నేను మరిచిపోతానా. నీకు నాకు మధ్య ఏవైనా ఇతర శక్తులను అనుమతిస్తానా?

*

ప్రశ్న : శ్రీమాతా, నా సమీపంలో నిరంతరం మీ సాన్నిధ్యం అనుభూతి చెందుట ఎందుకు అంత కష్టంగా ఉంటుంది? నా హృదయాంతరాలలో నీవు లేని నా జీవితానికి అర్థమే లేదని నాకు బాగా తెలుసు. అయినప్పటికీ నా మనస్సు కొద్ది అవకాశం చిక్కినా అటూ ఇటూ విహరిస్తుంది.

సాన్నిధ్య భావనను నీవు కోల్పోవడమే దీనికి ప్రధాన కారణం. నీలో శూన్యత సృష్టించుకోవాలని కోరడం సరైనదే. ఈ శూన్యత అగాధాలలో దైవముంటాడని నీవు త్వరలోనే తెలుసుకుంటావు.

నిర్దిష్టమైన గంటల ధ్యానసమయంకంటే స్థిరంగా ఏకాగ్రతతో ఒకేచోట కేంద్రీకరించే దృక్పథం చాలాముఖ్యం.

ఒకరు ఏమి చేస్తున్నారు అనే దానిపై కాకుండా దానిని ఎలా చేస్తున్నారు అనే దానిపైనే యోగ జీవితం ఆధారపడి ఉంటుంది. నా ఉద్దేశ్యం ధోరణిగా కనిపించే చర్య కాదు. ఏవిధమైన భావనతో చేస్తున్నారనేదే ముఖ్యం.

*

ప్రశ్న : శ్రీమాతా, నేను నిన్ను ప్రేమిస్తున్నానని, నీకు చెందుతానని చెప్పను. నేను నా చర్యలలో నిరూపించుకోవాలి. అవి లేకుండా ఇవన్నీ వ్యర్థమైన మాటలు. వాటి వెనుక ఒక వ్యక్తి ఆశ్రయం, సంరక్షణ అర్థిస్తాడు. అయినప్పటికీ నేను ఎల్లప్పుడూ నీ శిశువునే..


అది మంచిదే. నీవు ఎల్లప్పుడూ నా బిడ్డవే. పూర్తి చిత్తశుద్ధితో, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. శాశ్వతంగా నేను నీదానినే అని విశ్వాసంతో నాతో చెప్పగల ఇంకా మంచి శిశువుగా నీవు మారాలని నేను ఆశిస్తున్నాను.

CWM 16:159, 159-184 శ్రీమాత

మనం కోరుకొనే దైవం ఎక్కడో దూరంగా అందకుండా లేడు. అతను అతని స్వీయ సృష్టి కేంద్రంలో ఉన్నాడు. అతనిని కనుగొనేలా, అతనిని తెలుసుకునే సామర్థ్యం పొందేందుకు మన వ్యక్తిగత మార్పు ద్వారా అతనిలో ఐక్యం చెందాలని తుదకు అతని చేతనతో వ్యక్తం కావలసిందిగా అతను కోరుకుంటాడు. మనల్ని మనం పవిత్రీకరించుకోవడమంటే ఇదే. మన అస్తిత్వానికి వాస్తవ కారణమిదే.

CWM 13:347 శ్రీమాత





శ్రీమాతకు అర్పించుకుని సన్నిహితులైన ఆమె శిశువులు వారి అంతఃచేతనలో ఆమెకు సమీపంగా ఉంటారు. ఆమెకు భౌతికంగా సమీపంలో ఉన్నవారు కాదు.

SABCL 25:170 *శ్రీ అరవిందులు.*

అంతరాత్మిక ఆధ్యాత్మిక మాతృత్వం

శ్రీ మాత బిడ్డవు నీవు. బిడ్డల మీద శ్రీమాత ప్రేమ పరిమితి లేనిది. వారి స్వభావంలోని లోపాలను శ్రీమాత చాలా సహనంతో సహిస్తారు. శ్రీమాత నిజమైన బిడ్డగా ఉండడానికి ప్రయత్నించు. అది నీలోనే ఉంది. కానీ బాహ్యమైన నీ మానసిక చిన్నచిన్న అనవసరమైన విషయాలతో ఆక్రమించబడి ఉంది. పైగా తరచుగా వాటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. కలలో శ్రీమాతను చూడటమే కాదు, నీలోనే ఆమెను చూడాలి, అనుభూతి చెందాలి. అన్ని సమయాల్లో ఆమె నీలోనే ఉందని గ్రహించుకోవాలి. అప్పుడు నిన్ను నీవు నిగ్రహించుకోవడం మార్చుకోవడం చాలా తేలిక అని తెలుసుకుంటావు. ఎందుకంటే శ్రీమాత అచట ఉండడం వల్లనే అలా చేయగలుగుతావు.

SABCL 25:174

స్పష్టమైన వ్యత్యాసాలు, సులభమైన సత్యాలని కూడా అర్థం చేసుకోలేని అసమర్ధత మీరు నాకు రాసిన ఉత్తరంలో కనిపించి చాలా ఆశ్చర్యం అనిపించింది. X అనే భౌతిక శరీరానికి జన్మనిచ్చిన ఒక సాధనం అయిన వ్యక్తి నిస్సందేహంగా ఆమె జీవిత కాలంలో అతని భౌతికమైన తల్లి. కానీ శ్రీమాత ఆ X మధ్య (శ్రీమాత, ఆమెను అంగీకరించే అందరి మధ్య) ఉనికిలో ఉన్న బంధం అంతరాత్మిక, ఆధ్యాత్మిక మాతృత్వం. భౌతిక శరీరాన్ని ఇచ్చిన తల్లికి ఆమె బిడ్డతో ఉన్న సంబంధం కన్నా ~~ఈ~~ ఆధ్యాత్మిక అంత రాత్మిక సంబంధం చాలా గొప్పది. మానవ మాతృత్వం ఇవ్వగలిగినదంతా ఇస్తుంది. కానీ చాలా ఉన్నతమైన మార్గంలో అది దానిలో అనంతంగా ఎక్కువ కలిగి ఉంటుంది. ఇది చాలా గొప్పది, మరింత సంపూర్ణమైనది. కాబట్టి భౌతిక సంబంధం స్థలాన్ని పూర్తిగా తీసుకోవచ్చు. అంతర్గత మరియు బాహ్య జీవితంలో రెండింటిని భర్తీ చేయవచ్చు. కొంచెం ఇంగిత జ్ఞానం, నేరుగా ఉండే తెలివితేటలు ఉన్నవారిని కంగారు పెట్టేది ఏదీ లేదు. ఉన్నతమైన అంతరాత్మిక ఆధ్యాత్మిక సత్యం అనే మార్గంలో భౌతిక వాస్తవం అనేది కొంచెం కూడా నిలవలేదు, సత్యంగా ఉండడంలో నిరోధించేది లేదు. శ్రీమాత అతనికి నిజమైన తల్లి అని చెప్పినప్పుడు అతను ఖచ్చితంగా నిజమే చెప్పాడు. ఎందువలన అంటే అంతర్గత జీవితంలో అతనికి ఆమె ఒక క్రొత్త జన్మ నిచ్చింది. ఒక కొత్త దైవిక అస్తిత్వాన్ని ఆమె అతనికి సృష్టిస్తోంది.

CWSA 32 : 108



విశ్వంకన్న విస్తృతమైనది ఆమె దివ్య ప్రేమ
ఆమె యేకైక హృదయమందు సమస్త ప్రపంచం ఆశ్రయం పొందగలదు.

సావిత్రి, పుట. 15 - *శ్రీ అరవిందులు*

మదర్ నిజమైన బిడ్డగా తయారవ్వు

ఒక సాధకుడు : నిన్న నా ప్రవర్తనకి చింతిస్తున్నాను. దానికి నేను క్షమాపణ కోరవచ్చా? మీ నిజమైన సేవకుడిగా నేను ఉండాలని కోరుకుంటున్నా.

శ్రీమాత : నేను నిన్ను నిజమైన సేవకుడిగా ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్నాను. కానీ నీవు నిజమైన బిడ్డగా మారాలని కోరుతున్నాను. తద్వారా నీవు దానిలో ఉన్న పూర్తి ఆనందాన్ని పొందెదవు గాక.


నా ప్రేమ మరియు ఆశీస్సులతో.

CWM 17:1209-10

ఒక సాధకుడు : నా జీవితం అంతా మీకు అంకితం చేయబడింది. నాకు ఏమి జరుగుతుందో అని నేను కొంచెం కూడా బాధపడకుండా ప్రశాంతంగా ఉంటాను.

ఇది చాలా బాగుంది. కానీ నాకు నీవు బాగా తెలుసు అని, నిన్ను నీవు ప్రేమించిన దానికంటే నేను ఎక్కువ ప్రేమిస్తానని, నీకు మంచి ఏదో నీకన్నా నాకు ఎక్కువ తెలుసు అని అన్న ఆలోచనను నీవు దీనికి జోడిస్తే అది సరైనది.

CWM 16:168 — శ్రీ మాత





ఆమె చూపు, ఆమె దరహాసం, స్వర్గలోక స్పృహను మేలుకొలుపు

సావిత్రి, పుట. 15 - *శ్రీ అరవిందులు*

తికమకబడిన సాధకునికి మదర్ సలహా

ప్రశ్న : నాచైతన్యం కప్పబడి ఉంది నేను మీ బిడ్డనా?

జ : ఖచ్చితంగా. నీ మానసిక జీవి నా బిడ్డ. అది దానికి బాగా తెలుసు.


ప్రశ్న : నేను ఇంకా ఎన్నిరోజులు ఈ చీకటి, బాధాకరమైన అగాధంలో బాధపడాలి?

జ : నీ ఉద్దేశం ఏమిటో నాకు అర్థం కావట్లేదు. నీవు నా బిడ్డవి కావని నేను ఎప్పుడూ చెప్పలేదు. దీనికి విరుద్ధంగా నీ మానసిక స్థితిలో నీవు నా బిడ్డవని, నీ మానసిక అస్తిత్వంలో నీవు తెలుసుకున్నప్పుడు నీకు పూర్తిగా దాని గురించి యెరుక ఏర్పడుతుంది.

ప్రశ్న : నేను మీ బిడ్డను. మీ నమ్మకమైన సేవకుడిని కాలేకపోయాను. కాబట్టి నేను విచారంగా ఉన్నాను. అయినప్పటికీ నేను ఇక్కడ ఉన్నాను.

జ : నేను సరిగ్గా అర్థం చేసుకున్నది అదే. నేను మళ్లీ ఇంకోసారి చెబుతున్నాను. (నీ స్వయం సంకల్పం తప్పించి) ఏదీ మిమ్మల్ని నా బిడ్డగా, నా నమ్మకమైన సేవకుడిగా మారకుండా నిరోధించలేదు.

CWM 17:113-14 — *శ్రీ మాత*



పసిబిడ్డ మార్గం లాంటిది

ప్రశ్న : చిన్నపిల్లల్లా మారడం అంటే ఏమిటి?

జ : పిల్లల్లో మానసిక జీవితం తెలివితేటలతో కప్పబడి ఉండదు. పిల్లవాడు పూర్తిగా అన్ని విధాల పరిపూర్ణుడు కానందున అతను ఎదుగుదలకు గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు, తగినంత అనుగుణంగా పురోగమించగలడు.


ప్రశ్న : ఈ యోగంలో చిన్న పిల్లల మార్గం గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను.

జ : చిన్నపిల్లల మార్గం ఒక ప్రశ్నించలేని నమ్మకం, మొత్తం ఆధారపడడం, పూర్తిగా లొంగుబాటు వంటిది.

ప్రశ్న : శ్రీమాత చిన్నపిల్లల వంటి మార్గం నాకు మంచిదని మీరు భావిస్తారా?

జ : పిల్లల వంటి మార్గం ఎప్పుడూ మంచిదే. కానీ అంత సులభం కాదు. అది ఎప్పటికప్పుడు పూర్తి నిజాయితీతో తీసుకోవాలి.

CWM 17:121 — శ్రీమాత



చిన్న పిల్లల వంటి నమ్మకం


చిన్నపిల్లల వంటి నమ్మకం అనేది చాలా ముఖ్యమైన పరిస్థితి. చిన్న పిల్లలు వాళ్ళంతటవాళ్ళు దాని గురించి అడగరు. కానీ వాళ్లకి అది ఖచ్చితంగా వస్తుందని దాపరికం లేని నమ్మకం. పిల్లలకి ఏదైనా అవసరమైతే అది ఖచ్చితంగా రాబోతోందని వారికి నమ్మకం. ఇది, ఈ రకమైన నమ్మకం. నిజానికి చెప్పాలంటే చాలా ముఖ్యమైన పరిస్థితి.

ఆకాంక్షించడం అనేది అనివార్యమైనది. కానీ కొంతమంది మనుషులు విశ్వాసం ఉండడం, విశ్వాసం లేకపోవడం మధ్య, నమ్మకం, అపనమ్మకం మధ్య, ఆశావాదం ఖచ్చితంగా విజయం పొందడం, నిరాశ వాదం, ఎప్పుడు విపత్తు వస్తుందని దానంతట అది అడుగుతుంది. వీటి మధ్య వాళ్ళ లోపల సంఘర్షణ జరుగుతుంది.

ఒకరు శక్తి కోసం ఆకాంక్షించినప్పుడు దైవాన్ని సహాయం కోసం అడిగినప్పుడు, వారు కనుక కదిలించలేని ధృవీకరణతో అది వస్తుంది అని అడిగితే, రాదు అనడానికి అది అసాధ్యము. ఖచ్చితంగా వచ్చి తీరుతుంది. ఇది ఈ రకమైనది.... నిజం, ఇది నిజంగా లోపల తిరగబడి ఉంది. ఇది సంపూర్ణమైన విశ్వాసం. కొంతమంది మనుషులు నిరంతరం ఈ స్థితిలో ఉంటారు. అక్కడ అందుకోవలసినది ఏదయినా ఉంటే, వారు అందిపుచ్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

అక్కడ ఆకస్మికంగా, నిష్కపటంగా, ప్రశ్నించలేనిదిగా విశ్వాసం ఉంటే అది చాలా మెరుగ్గా పనిచేస్తుంది, దాని ఫలితాలు కూడా అద్భుతంగా ఉంటాయి. వైరుధ్యాలతో, మనసు సందేహాలతో ఒకరు ప్రతిదీ పాడు చేస్తారు. ఒకరు కష్టాల్లో ఉన్నప్పుడు ఈ రకమైన భావంతో అనుకుంటారు. "ఓహ్! ఇది అసాధ్యం. నేను ఎప్పటికీ నిర్వహించలేను. ఒకవేళ ప్రస్తుతం నేను ఉన్న పరిస్థితులు మరింత తీవ్రతరం కానుంటే ఇది నాకు ఇష్టం లేదు. నేను మరింత దిగజారి పోతూ ఉంటే.... ఉంటే... అలా వారు అందిపుచ్చుకోవాలనుకున్న శక్తికి వారికి మధ్య ఒక గోడ నిర్మించుకుంటారు.

CWM 06:403-04 — *శ్రీ మాత*



పిల్లికూన వైఖరి పురుష ప్రయత్నం

"పిల్లిపిల్ల దృక్పథాన్ని ఎంచుకో," అనటం చాలా సులభం. కానీ చేయటం అంత సులభం కాదు. అలా పిల్లిపిల్ల దృక్పథాన్ని స్వీకరించడం నీ వ్యక్తిగత ప్రయత్నం మొత్తాన్ని దూరం చేస్తుందని విశ్వసించవద్దు. ఎందుకంటే నీవు పిల్లిపిల్లవు కాదు, మనుష్యులు పిల్లిపిల్లలు కారు! తమను తాము మాత్రమే విశ్వసించడానికి అలవాటుపడిన అసంఖ్యాక మూలకాలు నీలో వున్నాయి, అవి తమ స్వంత పని చేయాలనుకుంటాయి. వీటన్నింటినీ నియంత్రించడం చాలా కష్టం, వాటిని అన్ని సందర్భాలలో అలా వదిలేయటం ఉత్తమం. ప్రప్రథమంగా గమనించడం, విమర్శించడం, సందేహించడం, సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం- వీటిని అత్యంత ఇష్టపడే మనసు అద్భుత పనివిధానం ఎప్పటికీ వుంటుంది. అది ఇలా అంటుంది, "ఇది ఈ ప్రకారంగా మంచిదేనా?", అలా ఇంకా "మంచిది కాదా". కనుక ఇది అలా కొనసాగుతునే వుంటుంది. మరి పిల్లిపిల్ల ఎక్కడ వుంది? ఎందుకంటే పిల్లిపిల్ల ఆలోచించదు! అది దీనంతటి నుండి స్వేచ్ఛగా వుంటుంది. కనుక దానికి ఇంకా ఎక్కువ సులభంగా వుంటుంది!

నువ్వు ఏ విధానం అనుసరించినా, ఎప్పటికీ ఏకతాక్షణం వరకు వ్యక్తిగత ప్రయత్నం అవసరం. ఆ క్షణంలో సమస్త ప్రయత్నము ఒక చిరిగిన వస్త్రం

లాగ నీ నుండి జారిపోతుంది... నువ్వు జాగరూకతతో, నిశ్శబ్దంగా వుంటూ ఆంతరిక స్ఫూర్తి కొరకు వేచిచూడాలి, బాహ్య ప్రతిచర్యలకు ఏమీ చేయవద్దు, పైనుండి దిగివచ్చే కాంతి చేత కదిలించబడాలి, స్థిరంగా, క్రమంగా, ఆ కాంతిస్ఫూర్తితో చర్య తీసుకోవాలి తప్ప మరి దేనివల్ల కాదు. ఎప్పుడూ ఆలోచించవద్దు, ఎప్పుడూ ప్రశ్నించవద్దు, ఎప్పుడూ అడుగవద్దు, "నేను ఇది చేయాలా, అది చేయాలా?" అని, కానీ తెలుసుకోవడానికి, చూడటానికి, వినడానికి సిద్ధంగా వుండు. ప్రశ్నించకుండా, సందేహించకుండా ఒక ఆంతరిక నిశ్చలతతో చర్య తీసుకోవాలి. ఎందుకంటే నిర్ణయమన్నది నీనుండి వచ్చేది కాదు, పైనుండి వస్తుంది.

CWM 04:94-05 *శ్రీమాత*

భూమిపై దైవసత్యాన్ని ప్రతిష్టించడం కోసం

ప్రశ్న : అమ్మా, ఈ చిత్రంలో మీరు ఎందుకు ప్రణామం చేస్తున్నారు? ఎందుకు? ఎవరికి?

(శ్రీమాత సమాధానం మొనాసర్కారు జ్ఞాపకాల నుండి తీసుకోబడినది)

నేను పరమసత్యమునకు నమస్కరించడం నీవు చూడలేదా? ఇది అవసరమైన భంగిమ. ఇది ఆరాధన, వినయములకు చెందిన దృక్పథం, పరమసత్యం ఏకైక నిర్దేశకుడయ్యే దినం కొరకు నేను ఓర్పుతో వేచిచూస్తూ వుంటాను. ఈ దృక్పథం చాలా ముఖ్యం. పృథ్వి ఇక్కడ దివ్యసత్యం స్థిరపడాలని కోరుకుంటే, తన మొత్తంలో, అది అలవరుచుకోవలసిన దృక్పథం ఇదే. కేవలం ఇది మాత్రమే భూమిని కాపాడుతుంది.

ఈ దృక్పథంలో నిలిచివుండటం, ఊర్ధ్వం వైపుగా ఆకాంక్షించడం. భూమి ఈ దృక్పథంతో దివ్యసత్యం ముందు వంగి నమస్కరించడం నేర్చుకోవాలి. ఇది వందనము, అలాగే ఆరాధన. ఇదే భూమి నేర్చుకోవాలి : ఇది ఇంకా ఎక్కువ ప్రతీకాత్మకమైనది. ఇది కొంత గాఢమైనది, నిగూఢమైనది.

శ్రీమాత

(స్వీట్ మదర్ హార్మనీస్ ఆఫ్ లైట్ భాగం 1, పుట. 15)

మన ప్రస్తుత అపరిపూర్ణ ప్రకృతి వెనుక

మన ప్రస్తుత అసంపూర్ణ స్వభావం వెనుక మన చర్యల అధిపతి తాను రూపాంతరం చెందిస్తున్నప్పటికీ మన స్వంత స్వభావాన్ని గౌరవిస్తాడు. అతను ఎప్పటికీ స్వభావం గుండా పనిచేస్తాడు తప్ప నిరంకుశ చపలచిత్తం చేత కాదు. మన అపరిపూర్ణ స్వభావం మన పరిపూర్ణతా అంశాలను కలిగి వుంటుంది, కానీ అస్థిరంగా, విరూపం చేయబడి, తప్పుడు స్థానంలో వుంటూ, క్రమం లేకుండా, లేదంటే ఒక హీన అపరిపూర్ణ క్రమంలో వుంటుంది. ఈ పదార్థం మొత్తం ఓర్పుతో సంపూర్ణంగా, శుద్ధిగా, పునర్వ్యవస్థీకరించబడి, కొత్తగా మలచబడి, రూపాంతరం గావించబడాలి, సరళమైన నిర్బంధంతో, తిరస్కారంతో గాయపరచడం, నరకడం, వధించడం, ఖండించడం, నాశనం చేయడం వుండకూడదు. ఈ ప్రపంచం ఇందులో నివసించే మనం ఆయన సృష్టి, అభివ్యక్తి, ఆయన దానితో, మనతో వ్యవహరించే విధానం మనం నిశ్శబ్దమయ్యి, దివ్యజ్ఞానానికి ఉన్మీలనమైతే తప్ప మన సంకుచిత, అజ్ఞాన మనసు అర్థం చేసుకోలేదు. మన అన్వేషించే మేధకు తన అర్థాన్ని ప్రకటించడానికి శ్రమించే ఒక సత్యపదార్థం మన తప్పులలో వుంటుంది. మానవమేధ తప్పును దానితో వున్న సత్యాన్ని వేరు చేసి ఇంకో అర్థ-సత్యంతో, అర్థ-తప్పు చేత పునఃస్థాపిస్తుంది. కానీ దివ్యజ్ఞానము ప్రతి అసత్య కప్పు క్రింద దాగి, సంరక్షించబడుతున్న సత్యాన్ని చేరడానికి మన తప్పులు కొనసాగేవరకూ బాధిస్తుంది. మన పాపాలు పాపాన్ని కాకుండా, పరిపూర్ణతను, దివ్యపుణ్యం అని మనం కొంత పిలిచే దానిని లక్ష్యంగా చేసుకునే ఒక అన్వేషించే శక్తి తప్పుగా నిర్దేశించబడిన అడుగులు. తరచుగా అవి రూపాంతరం చెంది, వికారమైన ఈ ప్రచ్ఛన్న వేషము నుండి విడుదల కావలసిన గుణం ముసుగులు; లేకపోతే విషయాల పరిపూర్ణ దృష్టాంతంగా అవి జీవించి వుండటానికి, లేదా కొనసాగటానికి బాధపడేవి కాదు. మన కర్మల అధిపతి ఒక మూఢుడు కాదు, ఒక ఉదాసీన సాక్షి కాదు, అనవసర చెడుల విలాసంతో పరిహసించేవాడు కాదు. ఆయన మన హేతువు కన్నా మన పుణ్యం కన్నా ఎక్కువగా వివేకి.

శ్రీ అరవిందులు


రూపాంతరీకరణ యోగంలో కర్మ ప్రాముఖ్యత

మనసును నిశ్శబ్దం చేసి, ఆధ్యాత్మిక అనుభవం పొందడానికి మొదట అవసరమైనది స్వభావమును శుద్ధి చెందించి, సిద్ధం చేయటం. కొన్నిసార్లు ఇది చాలా సంవత్సరాలు తీసుకుంటుంది. సరైన దృక్పథంతో కర్మ నిర్వర్తించబడటం దానికి అతి సులభమైన మార్గం - అంటే కోరిక, అహంకారము లేకుండా కర్మ నిర్వర్తించడం, కోరికకు, ఆపేక్షకు, అహంకారానికి చెందిన అన్ని చలనాలను, అవి వచ్చినపుడు నిరాకరించడం, దివ్య జననికి ఒక అర్పణగా నిర్వర్తించడం, ఆమె జ్ఞాపకార్థం, ఆమె శక్తిని అభివ్యక్తం చేసి, చర్య తీసుకోమని ఆమెను ప్రార్థించడం, అలా చేయడం వలన కేవలం ఆంతరిక నిశ్శబ్దంలో మాత్రమే కాకుండా అక్కడ కూడా ఆమె ఉనికిని, ఆమె పని విధానాన్ని నీవు అనుభూతి చెందుతావు.

CWSA 29:226

పురాతన ఆధ్యాత్మిక భారతదేశంలో పరిగణించినట్లుగా వ్యాపారాన్ని కొంత చెడ్డదిగా, కళంకితమైనదిగా నేను ఎంత మాత్రము పరిగణించలేను. ఒకవేళ అలా నేను చేసి ఉంటే 'ఎక్స్' నుండి ఈస్ట్ ఆఫ్రికాతో వ్యాపారం చేసే బొంబాయిలో వున్న కొంతమంది నా శిష్యుల నుండి డబ్బు స్వీకరించలేను; అలాగే వారిని తమ కార్యంతో కొనసాగమని ప్రోత్సహించలేము. ఆ డబ్బును ఆవల పెట్టి కేవలం వారి ఆధ్యాత్మిక ప్రగతిని మాత్రమే చూసుకోమని ప్రోత్సహిస్తాము. ఆధ్యాత్మిక కాంతిని, అలాగే తన యంత్రాన్ని అన్వేషించే 'ఎక్స్'ను ఎలా సమన్వయం చేయగలము? తన యంత్రాన్ని దానికే, దయ్యానికి వదిలేసి, ధ్యానం చేయడానికి ఒక ఆశ్రమానికి వెళ్ళమని చెప్పలేను కదా? నా వరకు నేనే రాజకీయాల మీద అధికారమున్నట్లుగా వ్యాపారం చేసే అధికారాన్ని కూడా కలిగి వుంటాను. దానిని నేను అతి తక్కువ ఆధ్యాత్మిక, నైతిక మనస్తాపం లేకుండా చేయవచ్చు. విషయం ఎటువంటి ఆత్మశక్తితో చేయబడింది, ఏసిద్ధాంతం మీద నిర్మించబడింది, దేని వైపు మళ్ళింది అన్న దానిమీద అంతా ఆధారపడి ఉంటుంది.

CWSA 29:248-49 *శ్రీ అరవిందులు*



ఆతడు మన బీజము, కేంద్రము, మన శిఖరము, మూలము
ఆతడున్నందువల్ల నిశ్చేతన తన కార్యాన్ని సాగించు
ఆతడున్నందువల్ల ప్రపంచము మరణించ మరుచు
భగవంతుని వృత్తపు కేంద్రము ఆతడు
ప్రకృతి గమన పరిధి ఆతడు

సావిత్రి, పుట. 681

భగవంతుడు, వెలుగు, స్వేచ్ఛ, అమృతత్వము

మనిషి తనలో జాగృతి చెందిన ఆలోచనలలో మొదటగా అనివార్యంగా చిట్టచివరి వ్యాపకంలో ఇది చాలా కాలం సంశయాన్ని తట్టుకుంటూ, బహిష్కరణ చెందిన ప్రతిసారి తిరిగి వస్తుంది - ఇది తను ఊహించగలిగే అత్యున్నతమైన ఆలోచన. ఇది భగవంతుని భవిష్యవాణి, పరిపూర్ణత వైపు ప్రేరణ, స్వచ్ఛమైన సత్యం, ఇంకా కలగని ఆనందం కోసం అన్వేషణ, ఎప్పటికీ ఉండిపోయే రహస్య భావనలో వ్యక్తమవుతుంది. మానవ జ్ఞానానికి గల పూర్వ మహోన్నతమైన సూర్యోదయాలు ఈ స్థిరమైన ఆకాంక్షకు సాక్షిగా మిగిలిపోయాయి; ఈ రోజు మనం మానవాళిని సంతోషంగా చూస్తున్నాము కానీ ప్రకృతి బాహ్యతల విజయవంతమైన విశ్లేషణతో ఇంకా సంతృప్తి చెందకుండా అది దాని ప్రాచీన కోరికల వైపు తిరిగి వెళ్ళడానికి సిద్ధమవు తోంది. జ్ఞానానికి ప్రారంభ - అంతిమ సూత్రంగా దైవం, కాంతి, స్వేచ్ఛ, అమరత్వం అని వాగ్దానం చేస్తుంది.

జంతువు అనేది ఒక సజీవ ప్రయోగశాల, దీనిలో ప్రకృతి మనిషిని తయారు చేసిందని చెప్పబడింది. మనిషి స్వయంగా ఆలోచిస్తూ జీవించే ప్రయోగశాల కావచ్చు, అతనిలో అతని చేతన సహకారంతో అతనిని ఆమె దివ్య మానవునిగా, భగవంతునిగా రూపొందించడానికి సంకల్పిస్తున్నది. లేక దేవుణ్ణి ప్రత్యక్షపరచ సంకల్పిస్తున్నదని పరిణామం అనేది ఆమెలో నిద్రపోయిన లేదా పనిచేసిన దాని ప్రకృతి ద్వారా ప్రగతిశీల అభివ్యక్తీకరణ అయితే, అది ఆమెలో రహస్యంగా ఉండి బహిర్గతమైన సాక్షాత్కారం కూడా. కాబట్టి, ఆమె పరిణామ క్రమంలో ఒక నిర్దిష్ట దశలో మనము ఆమెకు విరామం ఇవ్వలేము, లేదా మతవాద వక్రబుద్ధి, దురభిమానంతో లేదా హేతువాది లాగా ప్రమాణీకరించు లక్ష్యాన్ని లేదా తనను తాను దాటి ఆవలకు పోవడానికి చేసే కృషిని భ్రాంతిగా ఖండించలేము. పరమాత్మ అనేది పదార్థంలో నిమగ్నమై ఉండటం, కన్పించే ప్రకృతి రహస్య దైవం అనేది నిజమైతే, తనలోని పరమాత్మ అభివ్యక్తీకరణ, అంతర్గతంగాను, బహిర్గతంగాను భగవంతుని సాక్షాత్కారమే భూమిపై సాధ్యమయ్యే అత్యున్నతమైన అత్యంత ఉన్నత స్థాయికి చెందిన లక్ష్యం.

CWSA 21 : 3 - 4,6 — *- శ్రీ అరవిందులు*

జీవితాన్ని దివ్యీకరించడం

పాత ఆధ్యాత్మికత అనేది జీవితం నుండి దివ్యసత్యతలోకి తప్పించుకోవడం, ప్రపంచాన్ని ఉన్న చోటే వదిలివేయడం, అయితే మన కొత్త దృష్టి కోణం, పై దానికి విరుద్ధం, జీవిత దివ్యీకరణ, భౌతిక ప్రపంచాన్ని దివ్య ప్రపంచంగా మార్చడం.

CWM 9:150

మీరు ఈ క్షణంలో ఇక్కడ భూమిపై ఉన్నారు. అంటే, ఒక సమయంలో మీరు దానిని ఎంచుకున్నారు. ఇది మీకు గుర్తు లేదు, కానీ నాకు తెలుసు- అందుకే మీరు ఇక్కడ ఉన్నారు, సరే- మీరు పని చేయడంలో ఎత్తుకు ఎదగాలి. మీరు పోరాడాలి, మీరు అన్ని బలహీనతలను, పరిమితులను జయించాలి. అన్నింటికంటే మించి మీరు మీ అహంకారానికి చెప్పాలి: " నీ సమయం అయిపోయింది" అని. మనకు అహంకారం లేని జాతి కావాలి, అహంకారం స్థానంలో దివ్య చేతన ఉన్న జాతి కావాలి. ఇదీ మనకు కావలసింది. దివ్య చేతనయే జాతి తనంతట తానుగా అభివృద్ధి చెందడానికి అతి మానస జీవి పుట్టుకను అనుమతించగలదు.

CWM 11:307

మానవజాతి మొదట సృష్టించబడినప్పుడు, అహం ఒక ఏకీకృతం చేసే అంశం. అహం చుట్టూ విభిన్న చేతనా స్తరాల సమీకరణ జరిగింది. కానీ ఇప్పుడు అతి మానవజాతి పుట్టుక సిద్ధమవుతోంది, అహం అదృశ్యమై చైత్య పురుషునికి దారి ఇవ్వాలి, ఇది దివ్య మానవుడు అభివ్యక్తంగావడడానికి దైవ జోక్యం ద్వారా నెమ్మదిగా ఏర్పడుతుంది. అంతరాత్మిక ప్రభావం క్రింద మనిషిలో దైవం అభివ్యక్తమౌతుంది, ఆ విధంగా అతి మానవ జాతి ఆవిర్భావం సన్నద్ధమౌతుంది. అమరత్వం లక్షణంగా కలిగిన చైత్య పురుషుని ద్వారా అమరత్వం ఈ భూమిపైన వ్యక్తీకరించబడుతుంది. కాబట్టి ఇప్పుడు ముఖ్యమైన విషయం ఏమిటంటే, చైత్య పురుషుని కనుగొనడం, దానితో ఏకం కావడం, మన అహంకారాన్ని భర్తీ చేయడానికి చైత్యపురుషుని అనుమతించడం. అప్పుడు చైత్య పురుషుని ద్వారా మన అహం మారడానికి గాని, అదృశ్యం కావడానికి గాని దానిపై ఒత్తిడి జరుగుతుంది.

CWM 16:434 — *శ్రీమాత*

భగవంతుని వైపుకు ఆరోహణ : మూడు పద్ధతులు

చారిత్రక సంఘటనల పై ఒక నిర్ణయానికి రావాలంటే కొంత యెడంగా ఉండి చూడటం అవసరం. అదే విధంగా, భౌతిక తలానికి సంబంధించిన అనేక అవశ్యకతల నుండి అవసరమైనంత పైకి ఎదిగితే గాని భూతల జీవిత సమస్తాన్ని వీక్షించడానికి వీలు కాదు. ఆ క్షణం నుండి మనకు సులభంగా అర్థం అయ్యే విషయం ఏమిటంటే మానవాళి సకల ప్రయత్నములు ఒకే లక్ష్యం వైపుకు దారితీస్తున్నాయి అనే.

సమష్టిగా గాని వ్యక్తులుగా గాని మనుషులు అనుసరించే మార్గాలు విభిన్నంగా ఉండటం వాస్తవమే అయినా, మొదటి సారి చూసినప్పుడు కొన్ని మార్గాల తీరుతెన్నులు అనేక మలుపులతో కూడి లక్ష్యానికి విరుద్ధ మార్గములోకి

దారితీయునట్లు కనిపించినప్పటికీ ఆ మార్గాలన్నీ సచేతనం గానో అచేతనంగానో త్వరగానో, నిదానంగానో లక్ష్యం వైపుకే దారితీస్తున్నాయి.

మరి ఈ మార్గాలన్నీ ఏ లక్ష్యం కోసం ?

మానవ జీవన పరమార్థం అలాగే ఈ విశ్వం లో అతని ఉనికికి కారణం ఈ లక్ష్యం ఒక్కటే.

ఆ లక్ష్యం ఇదే: ఏకం సత్ విప్రా బహుధా వదంతి దానిని ఏ పేరుతో పిలిచినా సరే, అన్ని పేర్లు ఆ ఒక్క దానిని సంబోధిస్తున్నవే అని జ్ఞానులచే చెప్పబడినది.

చైనీయుల దావో

హిందువుల బ్రహ్మము

బౌద్ధుల ధర్మము

(హెర్మెస్) మంచితనము

సనాతన యూదు మత సాంప్రదాయము ప్రకారము, పేరు పెట్టలేనిది.

క్రిస్టియన్‌ల భగవంతుడు

ముస్లిముల అల్లా

భౌతిక వాదుల సత్యము న్యాయము.. (ఇవన్నీ ఒక్కటి)

మానవుని జీవిత లక్ష్యం తత్ పట్ల సచేతనుడు కావడమే, అతను చేయవలసిన కార్యం (మిషన్) దానిని మరింత అభివ్యక్తం చేయడమే.

అన్ని మతాలు అనేక మహాత్ముల బోధనలు ఈ లక్ష్యము అందుకొనుటకు ఆవలంబించవలసిన పద్ధతులు మాత్రమే. వీటినన్నిటిని మూడు ముఖ్యమైన తరగతులుగా విభజించవచ్చును.

మొట్టమొదటి పద్ధతి :

వివేకమును- బుద్ధిని ఉపయోగించుట - సత్యము పట్ల ప్రేమ కలిగి, నిరపేక్షముకొరకై అన్వేషణ చేయుట.

వివేచన, స్వాధ్యాయము, ఆలోచన చేయుడం, విశ్లేషణ, మనో నియంత్రణ, ఏకాగ్రత ద్వారా "వ్యక్తిగత నేను" అనే భ్రమను తొలగించుకోవడానికి వీలవుతుంది. అది కేవలం ఒక అణువుల సుడి వంటిది అది ఒకే పదార్థం నుంచి నిర్మితమైనది. కానీ ఆ పదార్థం కూడా వాస్తవానికి లేదు అది శూన్యం ఘనీభవించగా ఏర్పడిన స్థితి.

మనము నేను అని పిలుస్తున్నది దేనిని మన శరీరాన్నా? ఇంద్రియ సంవేదలనా? అనుభూతులనా? ఆలోచనలనా?, వీటిలో ఏది కూడా స్థిరంగా లేదే? ఏదైతే కొనసాగుతున్నట్లుగా మనకు కనిపిస్తున్నదో అది కేవలం నిర్ణయించబడింది అంతే. ఈ నిర్ణయాత్మకత అనేక భూమికలలో పనిచేస్తుంటుంది. దీనికి అనేక బాహ్యాంతర కారణాలు ఉంటాయి. అటువంటప్పుడు "నేను" అనేది ఎక్కడ ఉన్నట్టు? అదేమైనా స్థిరంగా శాశ్వతంగా నిలకడగా ఉన్నదా?

సత్యాన్ని కనుగొనాలంటే ఒక లోతు నుండి ఇంకొక లోతుకి, ఒక సాపేక్షం నుండి ఇంకొక సాపేక్షతకు ప్రయాణించాల్సి వస్తుంది. ప్రతిదీ సాపేక్షతలో ఉండేదే కదా, ఎంతవరకు మనము ఆ నిరపేక్షమైన సత్యాన్ని చేరుకోలేమో అంతవరకు సాపేక్షంలోనే ఉంటాము. నిరపేక్ష మైనది మన ఆలోచనలకు అందనిది అందుకోలేనిది భాషలో వ్యక్తీకరించలేనిది అయినా సరే అది మనలో భాగము కనుక ఆ సత్యాన్ని నీలోనే నీవు గానే తెలుసుకొనుటకు వీలవుతుంది అది మన అస్తిత్వానికి ప్రాణం, కేంద్రము.

రెండవ పద్ధతి : దైవం పట్ల ప్రేమ

ఎవరికైతే మతపరమైన ధర్మాచార పరమైన భావనలు ఉంటాయో వారికి ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది. సమగ్ర ప్రకాశము ఒకే ఒక్క క్షణంలో మనం దర్శించిన సమస్త వస్తువుల దివ్యసారం వైపు ఆకాంక్ష ఉండడం.

అటువంటి దైవిక సారభూత సత్తాకు పరిపూర్ణంగా ఆత్మ సమర్పణ కావించుకొని ప్రతి సమయంలోనూ ప్రతి పనిలోనూ ప్రతి కర్మలోను తనదైనంతా పూర్తిగా దైవానికి అర్పించుకోవడం. ఒక దాస భావన, యజమాని పట్ల పూర్ణ విధేయత.

ఆ ప్రేమ ఎంత పరిపూర్ణం అవ్వాలంటే ఇంక మరేదీ కోరలేము అంతగా దైవ ప్రేమలో పూర్తిగా మునిగి సంపూర్ణంగా మమేకం అవుతాము.

దైవం పట్ల ప్రేమ అనే భావనే దైవాన్ని నిన్ను వేరుగా ఉంచుతుంది. (ప్రేమించేవాడు - ప్రేమించబడే దైవం) అదీగాక దానిని మించి పైకి పోవడం అసాధ్యం కాదు. ఎందుకనంటే ప్రేమికుడు ప్రేమించబడే దైవం మధ్య స్వయంగా ప్రేమే ఒక తెర. జరుగవలసింది తాదాత్మ్యత.

మూడో పద్ధతి : మానవాళి పట్ల ప్రేమ

మానవాళి అంతులేని తీవ్రమైన బాధ పట్ల అతి స్పష్టమైన అంతర్దృష్టి కలిగి తీవ్రమైన సంవేదన కలిగి ఉండడం వల్ల మన జీవితాన్ని మానవాళి బాధను సమూలంగా నిర్మూలించడం కోసం అర్పించుకోవాలనే గట్టి నిర్ణయానికి రావడం జరుగుతుంది.

తమ ఆలోచనలో కర్మలో తమలోని శక్తినంతా ఏ కొద్దిమేరకైనా మానవాళి దుఃఖ నివారణకై వినియోగించి అందులో మునిగిపోవడం వలన తమ గురించి తామే మరిచిపోయే స్థితి కలుగుతుంది.

"కరుణతో నిండి ఉప్పొంగు హృదయాలతో
బాధాతప్త ప్రపంచంలోనికి అడుగు వేయండి
బోధకులు కండి
ఎక్కడ అజ్ఞానం అనే చీకటి రాజ్యమేలుతుందో
అక్కడ వెలుగు దివ్వెలను వెలిగించండి"

మానవాళి బాధా నివారణకై నిన్ను నువ్వు అర్పించుకొనడం అనేది నాలుగు విధాలుగా ఉంటుంది. భౌతికమైవి ఇవ్వడం, బౌద్ధికమైనవి ఇవ్వడం - అంటే జ్ఞానము

ఆధ్యాత్మికమైనవి ఇవ్వడం - అంటే సౌందర్యము, సామరస్యత, లయ

పై మూడు మార్గాలను అనుసరించిన వారు, అభివృద్ధికి సంబంధించి సమస్త విధానాలను తమలో సమన్వయం చేసుకొన్నవారు, శాశ్వతమైన

తత్‌ను యెరుగగలిగిన వారు మాత్రమే యివ్వగలిగిన - ఉదాహరణ అనే కానుక.

ఉదాహరణగా ఉన్న వానికి తాను ఉదాహరణననే యెరుక ఉండదు. అతడు శాశ్వత దైవ చేతనలో నివసిస్తున్నవాడు గనుక అతడు ఉదాహరణ అవుతాడు.

CWM 2:129-131 - *శ్రీమాత*

యోగ సాఫల్యత

ఎవరూ నిజానికి తన సొంత సామర్థ్యంతో యోగంలో కృతకృత్యుడు కాలేడు. నీ పైన ఒక మహాశక్తి ఉంది. దాని ద్వారా ఇది జరుగుతుంది - అది పిలుపు. అన్ని మార్పుల్లోనూ, అట్లాగే గట్టిపట్టుతో ఆ శక్తి వైపుకే ఉంటే, తద్వారా సాఫల్యత కలుగుతుంది. నీవు కనీసం సక్రియాత్మకంగా ఆకాంక్షించలేకపోతుంటే శ్రీమాత వైపుకు తిరిగి ఆమె సహాయానికై ప్రార్థించు. అదే సర్వవేళలా చేయదగినది.

CWSA 32 : 294

దైవమే తన శక్తి ద్వారా విశ్వంలో జరిపే సమస్తంలోనూ, సమస్త కార్యానికి వెనుకనున్నాడు. కాని తన యోగమాయ చేత దాచబడుతూ నిమ్న ప్రకృతిలో జీవులలోని అహంకారం ద్వారా పనిచేస్తున్నాడు.

యోగంలో కూడా దైవమే సాధకుడిగా, సాధనగా అయి ఉన్నాడు. అతడి శక్తియే తన ప్రకాశం, బలం, జ్ఞానం, చైతన్య ఆనందాలతో ఆధారంపై పనిచేస్తుంది. అది ఆమెకు తెరవబడినప్పుడు, ఆమె ఆ దివ్య శక్తులతో దానిలోనికి ధారా ప్రవాహంగా ప్రవేశించగా సాధన సాధ్యమవుతుంది. కానీ ఎప్పటి వరకు నిమ్న స్వభావం క్రియాశీలంగా ఉంటుందో అప్పటివరకు సాధకుని వ్యక్తిగత ప్రయత్నం అవసరమౌవుతుంది.

ఈ వ్యక్తిగత ప్రయత్నం, ఆకాంక్ష, నిరాకరణ, సమర్పణలకు సంబంధించిన త్రివిధమైన పరిశ్రమగా జరగాలి....

CWSA 32 : 6

.... కానీ నీ జాగ్రత్తలో నీవు ఉండాలి. నీ చిన్న పార్థివమైన మనసుతో దివ్యమాతను అర్థం చేసుకోవడానికి ఇది అని తీర్మానించడానికి ప్రయత్నించకు, అది దాని స్వంత నిబంధనలను, ప్రమాణాలను, దాని

సంకుచిత హేతుబద్ధతలను, తప్పు ప్రభావముద్రలను, నిరాధారమైన కలహానికి కాలు దువ్వే దాని మూర్ఖత్వాన్ని, దాని అల్ప ఆత్మవిశ్వాసంతో కూడిన జ్ఞానాన్ని ప్రేమిస్తూ దానికి అతీతంగా ఉన్న వాటినేటినీ చూడనైనా చూడదు. దానికున్న సగం వెలుగుతో మసకబారిన బంధిఖానాలో ఉన్న మానవ మనసు దివ్య శక్తి బహుదిశా స్వేచ్ఛా పూర్వకమైన అంగలను అనుసరించలేదు. ఆమె దర్శన, చర్యల సంక్లిష్టత, వేగాలు దాని తడబాటు అవగాహనను దాటిపోతాయి. ఆమె చలన కొలమానాలు అది ఊహించిన కొలమానాలు కావు. ఆమె బహు విభిన్న శీఘ్ర పరివర్తిత మూర్తిత్వాలను ఆమె లయగతులను ఏర్పరచడం, లయ గతులను భంగపర్చడం, వేగతీవ్రతను హెచ్చించడం, క్రమంగా తగ్గించడం, ఒకరి సమస్య పట్ల వేరొకరి సమస్య పట్ల వ్యవహరించే విభిన్న విధానాలు, ఫలానా విధానాల్ని, ఫలానా సమయంలో చేపట్టడం, విడిచిపెట్టడం, వాటన్నిటిని ఒకే జట్టుగా ఏకీకృతం చేయడం లాంటి వాటినన్నింటికీ అది గాబరా పడుతుంది. పరాత్పరశక్తి వర్తులాకారంగా సుడులు తిరుగుతూ విసురుగా అజ్ఞాన సంక్లిష్ట వ్యూహం గుండా దివ్య ప్రకాశంలోకి పోయే త్రోవను అది తెల్సుకోలేదు. దానికన్నా నీ అంతరాత్మను ఆమెకు తెరిచిపెట్టు. అంతరాత్మిక స్వభావంతో ఆమెను అనుభూతి చెందడంలో తృప్తి చెందు, అంతరాత్మిక దృష్టితో ఆమెను చూడు, అది మాత్రమే నేరుగా సత్యానికి స్పందన కాగలదు. అప్పుడు శ్రీమాత స్వయంగా వాటి వాటి అంతరాత్మిక సూక్ష్మ మౌలికాంశాల ద్వారా నీ మనస్సును, హృదయాన్ని, నీ ప్రాణాన్ని, పదార్థ చేతనను, ఉద్దీపింప జేస్తుది. ఆమె విధానాలను, ఆమె స్వభావాన్ని వాటికి కూడా వ్యక్తపరుస్తుంది.

సర్వశక్తివంత సర్వజ్ఞ భగవత్ తత్వానికి సంబంధించి ఏర్పరచుకునే మన పైపై మొరటు తలంపులకు అనుగుణంగా దైవశక్తి ఎల్లప్పుడూ పనిచేయాలని పట్టుబట్టి అడిగే అజ్ఞాన మనస్సు చేసే తప్పును కూడా నీవు నివారించు. ఎందుకంటే మన మనసు ప్రతి మలుపులోను కళ్ళు చెదిరే మెరుపు కాంతికి, శ్రమలేకుండా తేలిగ్గా అందే విజయానికి చమత్కార శక్తికి ప్రభావితం కావాలని గోల పెడ్తుంది. లేకపోతే అసలిక్కడ దైవము ఉన్నట్లు కూడా నమ్మలేదు. శ్రీమాత అజ్ఞాన క్షేత్రాల్లో అజ్ఞానం అనేదానితోనే వ్యవహరిస్తూ ఉంది. ఆమె, పైననే పూర్తిగా లేదు; ఆమె, అజ్ఞానంలోకి దిగి వచ్చింది. ఆమె తన శక్తిని, జ్ఞానాన్ని పాక్షికంగా దాస్తూ పాక్షికంగా ప్రకటిస్తూ ఉన్నది.

CWSA 32 :25 - 26 — *శ్రీ అరవిందులు*

యధార్థ జీవన విధానం

అన్ని ఇక్కట్టులను తీర్చేది.... ఒకే ఒక్క చింతామణి. సంపూర్ణమైన నిర్భరత్వ ధోరణి. అది సరైన సాధన విధానంలోని గొప్ప రహస్యం. 'నిర్భరత' అంటే దైవం పట్ల అకుంఠిత విశ్వాసం. ఇక అది ఎలాంటి పరిస్థితి కానీ లేదా ఎలాంటి కష్టాలైనా కానీ... 'నిర్భరత'. అంతా సవ్యంగా జరిగేటప్పుడు దీనికంతా అర్థం ఉండదు. ఇది ఒక సంతులన స్థితి దీనిని ఎవరైనా గ్రహించాలి. నీవు దీనిలో ఎదగాలి.

ప్రశ్న : ఇప్పుడు నాకు చెప్పండి. ప్రాణికం ఉద్వేగపడుతున్నా నేనెలా నిర్భరతను కల్గి ఉండాలి? అప్పుడు తిరస్కరించాలా? దాని నుండి వేరు కావాలా?

జ : మొదట వేరు పడటం, వేరుపడుతూ నిరాకరించడం.

ప్రశ్న : అసంతృప్తితో కూడిన సూక్ష్మ ఒత్తిడి అంతరంగంలో జరుగుతున్నప్పుడు నాకు నేనెలా దాని నుండి వేరైపోగలను?

అసంతృప్తి నుండి వేరైపోవాలి.

"చెడితే చెడనీ, నిమ్న ప్రాణికం బద్దలవ్వనీ ఆపై అంతా చక్క బడుతుంది" అని బిగ్గరగా అరవనా?

అది నిర్భరత కాదు.

విడివడటమంటే ఆంతరికంగా వెనుక సాక్షీమాత్రంగా నిలిచి ఉండడం, ఆ జరిగే తతంగాన్ని తనదిగా (తన ఆత్మకు సొంతమైనదిగా) చూడటాన్ని త్రోసిపుచ్చుతూ... దానిని గత స్వభావానికి చెందిన అలవాటుగా లేదా మామూలు నైజానికి చెందిన ఒక ఆక్రమణగా చూడటం. అప్పుడు దానికి తగినట్లుగా వ్యవహరించడం. అది చూడడానికి కష్టంగా అనిపిస్తుంది కానీ అదే ఒక మొండి ప్రయత్నంతో మంచిగా అయిపోతుంది.

శ్రీ అరవిందులు

శ్రీ అరవిందులతో నిరోద్ బరన్ ఉత్తర ప్రత్యుత్తరాలు

Vol. II (1984 ed) పుట 650-57

దివ్య కృపయందు తనలో విశ్వాసాన్ని కలిగి ఉంటే దివ్యకృప ఆ వ్యక్తికి పైగా ఉండి పర్యవేక్షిస్తూ ఉంటుంది. ఏమి జరుగుతున్నది అని కాదు, అది ఏదైనా కాని దివ్యకృప అక్కడ ఉంటుంది. అతనిని వీక్షిస్తూ ఉంటుంది.

ఈ విశ్వాసాన్ని అతడు తన జీవితంలో ఎల్లవేళలా కల్గి ఉంటే, దీని సహాయంతోనే అన్ని ఆపదలను దాటుకుంటూ పోతాడు, అన్ని కష్టాలను ఎదుర్కొంటాడు, ఏదీ అతడిని చలింపచేయలేదు, నీవు విశ్వాసాన్ని కలిగి ఉన్నావు కనుక దివ్యకృప నీతోనే ఉంటుంది. అది అమిత శక్తివంతమైనది, బహు సచేతనమైనది, నీ భౌతిక నిర్మాణానికి సంబంధించిన పరిస్థితులపై ఆధారపడని ఒక అక్షయశక్తి. అది దివ్యకృపపై తప్ప దేనిపై ఆధారపడదు. కనుక దీనికి సత్యమే ఆలంబన, దీనిని ఏదీ చలింపజేయలేదు

CWM 5:297 — *శ్రీమాత.*

తంత్రులకుదురు (టెయల్ పీస్)

మనం నేర్చుకోవలసిన అత్యంత ముఖ్యమైన పాఠం దేవునిపై సంపూర్ణంగా ఆధారపడటం. ఇక ప్రతీదీ దీనిని అనుసరిస్తుంది. మనకవసరమైన ప్రతి చిన్న విషయంలోనూ దేవుని వైపు తిరగాలి. దీవెన పొందిన శుభదినం వచ్చేసరికి మనకేదీ అవసరం లేదని మనం కనుగొంటాం. మన ఒకే ఒక అవసరం దేవుడు. ఇలా ఎప్పుడైతే జరిగిందో మనకు కావాల్సిందంతా సమకూర్చబడు తుంది. సహజంగా అప్రయత్న సిద్ధంగా అది అక్కడ ఉంటుంది. మన అవసరానికి మునుపే అది అక్కడ ఉంటుంది సరైన సమయానికి. ప్రతిదీ సరైన తరుణంలో సరైన విధంగా వచ్చిపోతుంది. అప్పుడిక మనిషి జీవితం రాజు లాగా సాగుతుంది. ఎప్పుడు రాజు వెడలుతాడో, దానికెంతో ముందే అతడికి సర్వం సిద్ధం చేయబడుతుంది. అతడు దేనికోసమూ అడగాల్సిన అవసరం ఉండదు. అతడి అవసరాలు ముందుగానే ఊహించబడి, దానికి తగిన ఏర్పాట్లు చేయబడతాయి.

- జేపీ వాశ్వాని



నావైపు దృష్టి సారించిన వారికెంత మాత్రం వ్యధచెందరు.

సావిత్రి, పుట. 684

అనుబంధం

శ్రీ టి.వి. కపాలి శాస్త్రి గారి పరిశీలనలు

(1)

నన్ను నమ్మండి. నా భక్తి విశ్వాసాలు ఆదర్శవంతంగా సంపూర్ణంగా లేవు. ఇప్పుడు కూడా శ్రీమాత అనే నామమే నాకు ఎంతో చేసింది. దానిని సాధించడం కోసం ఎన్ని జన్మలెత్తినా అది అసాధ్యం. ప్రతి వారం నవ నవోన్మేష బృహత్ సీమలు తెరుచుకుంటున్నాయి. ఏ యోగమూ ఒక్క క్షణంలో మానవజీవిని పంకిలం నుండి దివ్యమాతకు చెందిన శిరోన్నతికి లేవనెత్తదని నాకు తెలుసు.

నాకున్నది ఒకే ఒక ఆలోచన - అదే శ్రీమాత

(2)

సూర్యుడి నుండి వెలుగు ప్రసరిస్తున్నట్లు ఆమె నుండి అనుగ్రహం ప్రవహిస్తుంది. ఇక నేను ఆమెను ఎందుకు అడగను? నాకు కావాల్సింది ఏమిటో ఆమెకు ఎందుకు చెప్పను? దేవుణ్ణి ఈ నైతిక అసంపూర్ణతలను తొలగించమని ప్రార్థిస్తున్నప్పుడు నేనెందుకు ఫలానా ఫలానా కష్టాలను ఇక్కట్లను తొలగించమని ప్రార్థించను? అయితే ఎలాంటి సమాధానము వచ్చినా నేను శిరసావహిస్తాను. నా సమర్పణ లేక నా ప్రార్థనలోని అంతర్భావం 'నీ ఇచ్ఛయే నెరవేరుగాక.'

(3)

మార్గం సుదీర్ఘమైనది, శ్రమతో కూడుకున్నది. కానీ ఒక వ్యక్తి ఈ యోగంలో ఒంటరిగా నడువడు. తనకున్న సమయంలో తెలుసుకుంటూ సన్నిధిని సంవేదిస్తూ మార్గంలో దివ్యమాత కృపా ప్రకాశంతో కలుస్తున్నప్పటి నుండీ ఏ ఆత్రుత, లేదా భయం లేదా వైఫల్యానికి ఆస్కారం ఉండదు. ఇక్కడ కావాల్సింది బలం. దానిని ఆమె మాత్రమే ప్రసాదించగలదు. అది ఆమె ఖచ్చితంగా చేస్తుంది. మనం ఈ మార్గంలో ఎదుగుతున్న కొద్దీ లేదా ఆమె అంతటామే మన ప్రగతిని శీఘ్రపర్చుతుంది.

(ఫ్లేమ్ ఆఫ్ వైట్ లైట్, 1960 ఇ.డి, పుట 32,35,23)

Vol. 52, No. 10
October 2022

Date of Publication
1st October 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Flower on the cover:

Realisation

The goal of our efforts.

(Spiritual significance and explanation of the flower given by the Mother)
Botanical name: Delonix regia

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల


అఖిల భారత పత్రిక

నవంబర్ 2022

పూర్ణ యోగ సూత్రాలు



విషయ సూచిక





శ్రీమాతవైపుకు తిరిగిన ప్రతి ఒక్కరూ నా యోగం చేస్తున్నారు. పూర్ణయోగాన్ని స్వీకరించి తన స్వయం కృషితో, యోగానికిచెందిన అన్ని పార్శ్వాలలో సఫలం అవుతాడని ఊహించడం ఒక పెద్ద పొరపాటు. ఏ మనిషీ అలా చేయలేడు. అతడు చెయ్యాల్సిందల్లా తనను తాను శ్రీమాత చేతుల్లో ఉంచుకొని, తన సేవ ద్వారా, భక్తి ద్వారా, ఆకాంక్ష ద్వారా ఆమెకు తెరుచుకోవడమే. అప్పుడు శ్రీమాత తమ ప్రకాశంతో, భక్తితో అతడిలో పనిచేస్తుంది. తద్వారా సాధన అతడిలో జరుగుతుంది. ఒక యోగిగా ఉండాలనుకోవడం లేదా అతి మానస జీవిగా ఉండాలనుకోవడం, నేను ఆ దిశగా ఎంతవరకూ వెళ్ళి ఎంత పొందాను అనే ఆపేక్షను కల్గి ఉండడం కూడా పొరబాటే. అంకిత భావంతో ఉండి శ్రీమాతకు సమర్పించుకోవడం, నీవెలా ఉండాలని ఆమె ఆశిస్తుందో అది ఏమైనా గాని అలా ఉండటమే సరిగ్గా నీవు ప్రవర్తించవలసిన తీరు. తక్కిదనంతా నీలో ఏమి చేయాలో ఆమె నిర్ణయిస్తుంది.

- శ్రీ అరవిందులు

చంపక్‌లాల్ స్పీక్స్, పి.పి. 334-35

యోగంలోనికి పిలుపు

యోగం ద్వారా నీకేమీ కావాలని నీవు కోరుకుంటున్నావు? శక్తి పొందాలనా? శాంతిని, స్థిరతనూ పొందాలనా? లేక మానవాళికి సేవ చేయాలనా? వీటిల్లో ఏ ఉద్దేశ్యాలూ నీవు ఈ మార్గం నిమిత్తం ఉన్నావని చూపడానికి సరిపోవు.

ఈ ప్రశ్నకు నీవు సమాధానం చెప్పవలసి ఉంటుంది. నీవు దైవం కోసమే యోగాన్ని చేపట్టాలనుకుంటున్నావా? దైవమే నీ జీవితానికి ఏకమాత్ర పరమ వాస్తవమా? ఎంతవరకు అంటే ఆ దైవం లేకుండా అది ఏదైనా సరే అసంభవంగా తోస్తుందా? అది లేకపోతే నీ ఉనికికే అర్థమన్నది లేదని భావిస్తున్నావా? అలా గనుక అయితే నీవు ఈ మార్గంలోనికి రావడానికి నీకు పిలుపు ఉన్నదని చెప్పగలం.

మొట్టమొదటిగా కావలసిన అంశం - దైవం కోసం ఆకాంక్షించడం.

రెండవ అంశం - ఆకాంక్షను పరిపోషించుకోవడం. సదా తత్పరతతో, జాగరూకతతో, సజీవంగా దానిని ఉంచడం. దీనికి ముఖ్యంగా కావలసింది ఏకాగ్రత. దైవేచ్ఛకై, దైవ ఉద్దేశానికై ఒక సమగ్రమైన సమర్పణ చేసుకొనే దృష్టితో దైవంపై ఏకాగ్ర దృష్టితో ఉండటం.

హృదయమందు ఏకాగ్రత నుంచి, దానిలోకి ప్రవేశించి, లోపలికంటూ వెళ్ళు, లోతుల్లోకంటూ నీవెంత దూరం పోగలవో అంతదూరం వరకూ వెళ్ళు. అన్ని వైపులకూ వ్యాపించేసిన నీ చేతనాతంత్రులను దగ్గరకు చేర్చి, వాటినన్నింటినీ చుట్టచుట్టి ఒకే ఒక మునక వేసి లోపలికి లాగి వేసుకో.

ఆ హృదయ ప్రగాఢ అచంచలతలో ఒక అగ్ని ప్రజ్వరిల్లుతున్నది. అదే నీలో ఉండే దైవత్వం. అదే నీ యథార్థ అస్తిత్వం, దాని స్వరాన్ని విను. తాను చెప్పినది అనుసరించు. కేంద్రీకరిచడానికి ఇంకా ఇతర కేంద్రాలు కూడా వున్నాయి. ఉదాహరణకు ఒకటి నుదుటిపైన, మరొకటి భృకుటిలో. ప్రతి దానికీ దానికంటూ ఒక సమర్థత ఉంది. అది నీకు ఒక నిర్దిష్టమైన ఫలితాన్ని ఇస్తుంది. కానీ మూల కేంద్ర పురుషుడు హృదయంలో ఉండి అక్కడ నుంచే అన్ని కేంద్రాల చలనాలను నడుపుతూ ఉంటాడు. సాక్షాత్కార శక్తిని, రూపాంతరీకరణకై ప్రేరణను, క్రియా శీలతనంతటినీ కలుగజేస్తూ ఉంటాడు.

యోగానికై సంసిద్ధత

యోగానికై తనను తాను ఆయత్తపర్చుకోవడానికి ఏమి చేయాలి?

మొట్టమొదట సచేతనుడై ఉండాలి. మనం మన అస్తిత్వంలోని అంతగా ప్రాముఖ్యత లేని భాగం పట్ల సచేతనులమై ఉంటాం. చాలామటుకు మనం అచేతనులమే. ఇదిగో ఈ అచేతనే అవ్యవస్థితమైన మన స్వభావపు దిగువ భాగంలో మనలను ఉంచి వేసి, దానిలో రూపాంతరీకరణ జరుగనీకుండా ఆపుతుంది. అచేతన ద్వారానే అదైవీ శక్తులు మనలోకి ప్రవేశిస్తాయి. మనల్ని వాటికి బానిసలుగా మార్చుకొంటాయి. నీ పట్ల నీవు యెరుక కలిగి ఉండాలి. నీ స్వభావం పట్ల దాని కదలికల పట్ల జాగరూకుడువిగా ఉండాలి. వేటి గురించి అయినా నీవెలా భావిస్తున్నావు? వేటి గురించి ఎలా ఆలోచిస్తున్నావు, ఎందుకు చేస్తున్నావు? ఏమి చేస్తున్నావు? అన్నది నీకు తెలియాలి.

నీ అంతర్ ఉద్దేశాలను, భావావేశాలను బయటకు కనిపించే, దాగి ఉండే, నిన్ను నడిపించే శక్తుల్ని బాగా అర్థం చేసుకోవాలి. వాస్తవానికి నిన్ను నీవు యంత్రం మాదిరిగా మొత్తాన్ని చిన్న భాగాలుగా విడగొట్టుకోవాలి. ఒక్కసారి నీవు సచేతనుడవయ్యావంటే అన్ని వ్యవహారాలను వేరువేరుగా చూడగలవు. జల్లెడ పట్టగలవు. ఏ శక్తులు నిన్ను లాగి పడేస్తున్నాయో, ఏ శక్తులు నీకు దోహదపడుతున్నాయో నీవు చూడగల్గుతావు. నీవెప్పుడైతే తప్పు నుండి సరైన దానిని, అసత్యం నుండీ సత్యాన్ని, అదైవికం నుండి దైవాన్ని వేరుపర్చి చూడగలవో అప్పుడు నీ ప్రజ్ఞ, అవగాహన బట్టి వాటి పట్ల వ్యవహరించగలవు. చెప్పాలంటే స్థిరంగా ఒక దానిని అంగీకరించి, వేరే దానిని తిరస్కరించగలవు. ద్వంద్వమన్నది ప్రతి అడుగులోనూ ఉంటూ అడుగడుగునా నీవు ఎంచుకోవల్సి ఉంటుంది. నీవు ఓరిమితో పట్టువీడక తత్పరుడవై "నిద్రపోకుండా" ఉండాలి. విజ్ఞులు చెప్పినట్లు నీవు దివ్యమైన వాటికి విరుద్ధంగా ఉండే అదివ్యమైన వాటికి అవకాశమివ్వడాన్ని తిరస్కరిస్తూనే ఉండాలి.

CWM 3:173-74. - *శ్రీమాత*

యోగమార్గం

ఇక్కడ అనుసరించే యోగవిధానానికి ఇతరాల కంటే భిన్నమైన ఉద్దేశ్యం ఉన్నది. దీని లక్ష్యం సాధారణ అజ్ఞాన ప్రాపంచిక చేతనలో నుండి దివ్య

చేతనలోకి లేవడం మాత్రమే కాదు, ఆ దివ్య చేతనకు చెందిన అతిమానస శక్తిని ఈ దిగువన వున్న అజ్ఞాన పూరిత మనస్సు, జీవనం, శరీరంలోకి తీసుకు రావడం. వీటిని రూపాంతీకరించి, పృథ్వి మీదనే దైవాన్ని అవతరింపచేసి, ఈ పదార్థంలోనే దివ్య జీవనాన్ని సృష్టించడం అన్నది ఒక అతిశయ దుష్కర లక్ష్యం, కష్టతరమైన యోగం. చాలామందికి చాలామటుకు ఇది అసంభవమే అన్నట్లు కనిపిస్తుంది. సాధారణ అజ్ఞాన ప్రపంచ చేతనకు చెందిన పాతుకుపోయి ఉన్న శక్తులు సర్వం దీనిని వ్యతిరేకిస్తాయి, కాదంటాయి. ఆపివేయడానికి యత్నిస్తాయి. దీనిని సిద్ధింప చేసుకోవడంలో సాధకుడు తన స్వంత మనస్సు, ప్రాణికం, శరీరం మొండి, మూర్ఖమైన అడ్డంకులతో నిండి వున్నవిగా కనుగొంటాడు. నీవు గనుక ఈ ఆదర్శాన్ని మనస్ఫూర్తిగా అంగీకరిస్తే ఇలాంటి కష్టాలనన్నింటినీ ఎదుర్కోవాలి. గతాన్ని దాని లంకెల్ని నీ వెనుకే విడిచిపెట్టు. సర్వాన్ని త్యజించడానికి సిద్ధపడి దివ్య సంభావ్యత కోసం ప్రతి దానికి సాహసించు. అప్పుడు మాత్రమే దానివెనుక వున్న సత్యాన్ని నీ అనుభవం ద్వారా ఆవిష్కరించ ఆశించగలుగుతావు.

ఈ యోగానికి సంబంధించిన సాధన కొన్ని మానసిక ప్రబోధాల ద్వారా లేదా ధ్యానానికి సంబంధించి విధించిన పద్ధతులు, మంత్రాలు లేదా ఇంకే ఇతరాల వలనా జరుగదు. ఆకాంక్ష ద్వారా, ఊర్ధ్వంగా లేదా అంతర్గతంగా స్వీయ ఏకాగ్రత ద్వారా తనకు తానుగా ఒకానొక ప్రభావానికి, మనకు పైన ఉన్న దివ్యశక్తికి దాని క్రియా కలాపాలకు, హృదయంలోని దివ్య సన్నిధికి తెరుచుకోవడం ద్వారా, ఈ విషయాలన్నింటికి వేరుగా పరాయివిగా ఉన్న వాటిని తిరస్కరించడం ద్వారా సాధన జరుగుతుంది. కేవలం విశ్వాసం, ఆకాంక్ష శరణాగతి ద్వారా ఆత్మ వికసనం జరుగుతుంది.

పూర్ణ యోగ లక్ష్యం

యోగలక్ష్యం దైవానికి చేతనను తెరచిపెట్టడం, చేతనలో అధికాధికంగా జీవిస్తూ దాని నుండే బాహ్య జీవితంలో వ్యవహరించడం, లోపల వున్న అంతరాత్మను ముందుకంటూ తీసుకొని వచ్చి, అంతరాత్మిక శక్తితో ఈ జీవనాన్ని పునీతం చేసి మార్చివేయడం, జరిగినప్పుడు అది రూపాంతరీ కరణానికి సమాయత్తమౌతుంది. దివ్య జ్ఞానం, దివ్య చైతన్యం, దివ్య ప్రేమలతో సమైక్యమవ్వడం జరుగుతుంది. రెండవది-యౌగిక చేతనను

వృద్ధి పరచడం. అంటే మన అస్తిత్వ తలాలన్నింటినీ విశ్వమయం చేయడం. విశ్వశక్తుల పట్ల, విశ్వ పురుషుని పట్ల ఎఱుకను పొందడం, అధి మనస్సు వరకూ అన్ని భూమికల్లో దైవంతో ఐక్యతను పొందడం. మూడవది - విశ్వాతీత దైవంతో సంపర్కంలోనికి రావడం. అధి మనస్సుకు ఆవలిగా అతి మానస చేతన ద్వారా స్వభావాన్ని అతి మానసిక చేతనమయం చేసి, క్రియాశీలక దివ్య సత్యాన్ని సాక్షాత్కరించుకొనేందుకు భూ ప్రకృతి లోనికి దాని రూపాంతరీకరణ శీలమైన అవతరణ జరిగేందుకు తనను తాను పరికరంగా తయారు చేసుకోవడం.

CWSA 29:19-20

పూర్ణ యోగ సూత్రం

ఈ యోగంలో మూలసూత్రం దివ్య ప్రభావానికి తెరుచుకోవడమే. అది నీకు పైన ఉన్నది. దానిపట్ల ఒక్కసారి కనుక నీవు సచేతనుడవ్వగల్గితే దానిని క్రిందకు నీలోకి పిలవాలి. అది మనస్సులోకి, శరీరంలోకి, శాంతిగా, ప్రకాశంగా, పనిచేసే శక్తిగా ఆకారంతోనో లేదా నిరాకారంగానూ దైవ సన్నిధిగా, ఆనందంగా దిగుతుంది. ఈ చేతన కల్గి ఉండటానికి ముందు వికసనానికి (తెరుచు కోవడానికి) ఆకాంక్షను, విశ్వాసాన్ని కల్గి ఉండాలి. ఆకాంక్షించడం, పిలవడం, ప్రార్థించడం, ఒకే వస్తువుకి చెందిన వివిధ రూపాలు, అన్నీ ప్రభావాన్ని చూపేవే. నీకు అందివచ్చే రూపాన్ని లేదా నీకు తేలిక అనిపించిన దానిని నీవు గైకొనవచ్చు. మరో మార్గం ఏకాగ్రత. నీ చైతన్యాన్ని హృదయంలో (కొందరు శిరస్సులో లేదా శిరస్సుకు పైన దృష్టినుంచుతారు) దృష్టిని కేంద్రీకరించవచ్చు. హృదయంలో శ్రీమాతను ధ్యానిస్తూ ఆమెను హృదయంలోకి ఆహ్వానించ వచ్చు. ఈ రెండు పద్ధతులను విభిన్న వేళల్లో అనుసరించవచ్చు. అప్పుడు నీకు సహజంగా ఏమనిపిస్తుందో, ఆ క్షణానికి ఏ రీతిన అనుసరించడానికి ప్రేరణ వస్తుందో అలా చేయవచ్చు. ప్రధానంగా ప్రారంభంలో మనస్సు నిశ్చలమవడం అత్యంత ఆవశ్యకం. ధ్యాన సమయంలో సాధనకు అన్యమైన అన్ని ఆలోచనల్ని, కదలికల్ని తిరస్కరించు. నిశ్చల మనస్సులో అనుభవానికి అవసరమైన ప్రగతిశీల ఆయత్తత ఉంటుంది. ఒక్కసారి ఉన్నపళంగా చేయలేనంత మాత్రాన నీవు అసహనం చెందవలసిన అవసరం లేదు. మనస్సులో పూర్ణ అచంచలత్వం ఏర్పడడానికి సమయం తీసుకుంటుంది. చేతన సంసిద్ధమయ్యే వరకూ నీవు సాగిపోవల్సిందే.

*

ఈ యోగంలో ఒక వ్యక్తి దివ్య ప్రభావానికి వికసనం చెంది, దానికి లోను కాగలడా లేదా అన్నదానిపైనే అంతా ఆధారపడి ఉంటుంది. అన్ని రకాల ఆటంకాలు ఉన్నప్పటికీ ఉన్నత చేతనలోకి రావడానికి సహనంతో కూడిన సంకల్పం, ఆకాంక్షలో నిజాయితీ ఉంటే ఉన్మీలనమన్నది ఒక రూపంలో కాకపోతే మరో రూపంలోనైనా వచ్చి తీరుతుంది. శరీరం, హృదయం, మనస్సులో సంసిద్ధంగా ఉండడం, ఉండకపోవడాన్ని బట్టి స్వల్పకాలంలోనో లేదా దీర్ఘకాలంలోనో సంభవిస్తుంది. కాబట్టి అవసరమైన ఓరిమి కల్గి ఉండకపోతే ప్రారంభ కష్టం కారణంగా ప్రయత్నం ఆగిపోవచ్చు. ఈ యోగంలో ఏకాగ్రతను కల్గి ఉండడం, ముఖ్యంగా హృదయంలో కేంద్రీకరించడం తప్పని సరి. ఈ జీవన అస్తిత్వాన్ని మొత్తం చేపట్టడానికి, ఆమె శక్తి పనిచేయడం ద్వారా చేతనను రూపాంతరీకరించడానికి శ్రీమాత శక్తిని, సన్నిధిని ఆహ్వానించడం తప్ప వేరే మార్గం లేదు. శిరస్సులో లేదా కనుబొమ్మల మధ్య ధ్యానం చేయవచ్చు. కానీ ఇది చాలామందికి బహు కష్టమైన ఉన్మీలన మౌతుంది. ఎప్పుడైతే మనస్సు నిశ్చలమై, ఏకాగ్రత శక్తివంతమై, ఆకాంక్ష తీవ్రమౌతుందో అప్పుడు అనుభవం కల్గడం మొదలవుతుంది. విశ్వాసం ఎంత అధికమౌతుందో, ఫలితం కూడా అంతే శీఘ్రమైనది అవుతుంది. సాధకుడు తన స్వంత ప్రయత్నం పైనే ఆధారపడి ఉండక దైవంతో అనుబంధాన్ని ఏర్పరచుకోవడంలో శ్రీమాత శక్తిని, సన్నిధిని గ్రహించడంలో సఫలుడు కావడం అనేది ఇంకా మిగిలే ఉంది.

CWSA 29:106-07. *- శ్రీ అరవిందులు*

యోగంలో వచ్చే ప్రమాదాలు

యోగం ప్రాత్యుల కంటే పాశ్చాత్య ప్రజలకు, ఎక్కువ ప్రమాదకారి కాదు. ప్రతీదీ దానిని ఏ భావనతో తీసుకొంటున్నావు అన్నదానిపైనే ఆధారపడి ఉంటుంది. నీ స్వార్థం కోసం, నీ వ్యక్తిగత ఉపలబ్ధి కోసం వాంఛిస్తున్నట్లయితే అది ప్రమాదకరం కాగలదు. దీనికి భిన్నంగా దీనిపట్ల పవిత్ర భావంతో, ఎల్లప్పుడు దైవాన్ని కనుగొనడమే లక్ష్యంగా జ్ఞప్తి యందుంచుకొని, దానిలో ప్రవేశించగల్గితే అది ప్రమాదకారి కాబోదు. పైగా శ్రేయోదాయకం, సురక్షితం కాగలదు.

మనుషులు యోగాన్ని దైవం నిమిత్తం చేపట్టినప్పుడు కష్టాలు, ప్రమాదాలు ఎదురౌతాయి. ఎందుకంటే శక్తిని ఆకర్షించాలని, యోగం ముసుగులో ఏవేవో వాంఛలను సంతృప్తి పర్చుకోవడం చేస్తారు. కోరికల నుండీ విముక్తి పొందని పక్షంలో నీవీ అంశాన్ని ముట్టుకోవద్దు. ఇది నిప్పు. తగలపెడుతుంది.

ఇక్కడ మరో ప్రమాదం; కామోద్రేకాలకు సంబంధించినది. యోగం దాని శుద్ధీకరణ ప్రక్రియలో లోపల దాగి వున్న వాంఛలను, భావావేశాలనన్నింటినీ బయటకు నెట్టేస్తుంది. విసిరి కొడుతుంది. నీవీ విషయాలను దాచకుండా ఉండడం లేదా ఒక ప్రక్కకు నెట్టకుండా ఉండడం నేర్చుకోవాలి. వాటిని ఎదుర్కొని వాటిపై గెలుపొంది, మళ్ళీ వాటిని మరోలా పోతపోయాలి. యోగంలో మొదటి చర్య, ఏమైనప్పటికీ మహా నియంత్రణను ఎత్తివేయడమే అవుతుంది. నిద్రాణంగా ఉన్న ఆ కుళ్ళు ఒక్క ఉదుటున కట్టలు తెంచుకుని విసురుగా వ్యక్తిని ఆక్రమించేస్తుంది. మానసిక నియంత్రణ స్థానంలో దైవ నియంత్రణ భర్తీ చేయబడనంత వరకూ, ఆ నడుమ ఒక వ్యవధి ఉంటుంది. అప్పుడు నీ నిజాయితీ, శరణాగతి పరీక్షకు నిలబెట్టబడతాయి. సాధారణంగా ఈ కామానికి సంబంధించిన భావోద్రేకాల్లో వాస్తవానికి శక్తి దాగుంటుంది. దానివల్లనే మనుషులంతా ఆ ఉద్వేగాలపైనే దృష్టి పెట్టి అతిగా ప్రస్తావిస్తూ ఉంటారు. వాటిని చాలా తీవ్రంగా నిరసిస్తారు. బలవంతంగా వాటిని నియంత్రించడానికి లోపల లోపలే వాటిని పట్టుకొని వాటిపై కూర్చొంటారు. ఎంత ఎక్కువగా ఒక విషయాన్ని "నాకిది వద్దు. నాకిది వద్దు" అంటావో అంత ఎక్కువగా దానికే బంధించబడతావు. నీవు చేయాల్సిందేమిటంటే ఆ ప్రస్తావనను నీ నుండి దూరంగా నెట్టివెయ్యి. దాని నుండి వైదొలగు. సాధ్యమైనంత వరకు దానిని పట్టించుకోకు. దానిని గూర్చి ఆలోచించాల్సి వచ్చినా, అనాసక్తంగా, సంబంధం లేని వాడివిగా ఉండు. యోగానికి సంబంధించిన పీడనం, ఒత్తిడితో భావోద్రేకాలు, వాంఛలు బయటపడితే, పవిత్రత, నిస్సంగ భావన ద్వారా అవి ఏవో పరాయివి, బయట లోకానికి చెందినవిగా వాటిని ఎదుర్కోవాలి. వాటిని దైవానికి సమర్పించి వెయ్యాలి. తద్వారా దైవం వాటిని చేపట్టి మార్చుతాడు.

CWM 3:405. - శ్రీ మాత

దివ్య జీవనానికి చెందిన యోగం

నీవు పిలుపు అందుకొన్నట్లుగా, యోగానికి తగిన వాడివి కావచ్చు. ఇక్కడ చాలా భిన్నమైన మార్గాలున్నాయి. ప్రతీదీ విభిన్నమైన లక్ష్యంతో, దాని ఎదుట ఒకానొక ముగింపు కలిగి ఉన్నది. కోరికల్ని జయించడమన్నది అన్ని విధానాల్లోను సాధారణం. జీవితంలోని సామాన్యమైన బంధుత్వాలను ఒక ప్రక్కకు నెట్టడం అనిశ్చితి గుండా సాగిపోయి ఎన్నటికీ నిల్చిపోయే నిశ్చయ స్థితికి చేరుకోవడానికి ప్రయత్నించడం సర్వసాధారణం. ఒక వ్యక్తి నిద్రని, కలల్ని, ఆకలి దప్పికల్ని జయించడం కూడా చేయవచ్చు. జీవితంలోనూ, ప్రపంచంలో ఏదో చేయడం, లేదా ఇంద్రియాలను చంపివేయడం లేదా వాటి పనిని అణచివేయడం నా యోగంలో భాగం కాదు. జీవితంలోకి ప్రకాశాన్ని, శక్తిని, దివ్యసత్యానందాన్ని, దాని క్రియాశీలక నిశ్చయాలను దింపుకురావడం ద్వారా దీనిని రూపాంతరీకరించడం ఈ యోగ లక్ష్యం. ఇది లోకాన్ని నిరసించే విరాగి సన్యాసయోగం కాదు. దివ్య జీవనానికి చెందినది. మరో విధంగా సమాధి స్థితిలోకి ప్రవేశించి, ప్రపంచ అస్తిత్వంలో సర్వ సంబంధం నిలిపి ఉంచుకోవడం ద్వారా ఈ లక్ష్యాన్ని సిద్ధింపజేసుకోవచ్చు.

CWSA 29:19. — *శ్రీ అరవిందులు*

నీవు యోగంలోకి వచ్చినపుడు, నీ సమస్త మనో నిర్మాణాలను, నీ సమస్త ప్రాణిక పరంజాలను తుత్తునియలు గావించుకోవడానికి సిద్ధం కావలసి ఉంటుంది. విశ్వాసం తప్ప మరేదీ కూడా ఊతంగా లేకపోయినా గాలిలో అలా (అనిశ్చితత్వంలో) తేలియాడటానికి సిద్ధంగా ఉండాలి. నీ గతంలో నీవు ఎలా ఉన్నావో దానిని దానికి చెందిన బంధనాలను పూర్తిగా నీ చేతనలోనుండి తుడిచి వేసే ప్రతిబంధనం నుండి స్వేచ్ఛ పొంది తిరిగి సంపూర్ణంగా నూతనంగా జన్మించాలి.

నీవు గతంలో ఎలా వున్నావు, భవిష్యత్తులో ఎలా అవ్వాలనుకుంటున్నావు అనేది వదిలేసి పూర్తిగా నీవు సాధించవలసిన దానిలో నిలవాలి. నిర్జీవమైన గతాన్ని వదిలి తిన్నగా భవిష్యత్తులోకి చూడు. నీ మతం, దేశం, కుటుంబం అక్కడ భవిష్యత్తులో ఉన్నాయి. అది దైవం.

CWM 3:83-84 — *శ్రీమాత*

యోగం రెండు మార్గాలు

యోగానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి తపోమార్గం (క్రమశిక్షణ) మరొకటి సమర్పణా మార్గం. తపోమార్గం కష్టభూయిష్టం ఇక్కడ పూర్తిగా మీపై మీరు ఆధారపడతారు. మీ స్వీయశక్తితోనే ముందుకు సాగుతారు. మీ శక్తికి ప్రమాణానికి అనుగుణంగా మీ ఆరోహణ మీరు సాధించేది ఉంటుంది. క్రిందపడే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. ఒకసారి అగాధంలో పడి ముక్కలయిన తరువాత దానికి చికిత్స ఉండదు. రెండవది సమర్పణా మార్గం. ఖచ్చితమూ, సురక్షితమూ అయినది. కానీ పాశ్చాత్యులు ఇక్కడే ఇబ్బందికి గురవుతారు. వాళ్ళు మొదటి నుండి వారి వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని ప్రశ్నించే దేనికయినా భయపడడానికి దానిని దాటివేయడానికి అలవాటు పడి ఉంటారు. వారు ఉగ్గుపాలతో వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని నూరిపోసుకొని ఉంటారు. సమర్పణ అంటే దానినంతటినీ త్యాగం చేయడమే. ఇంకో విధంగా చెప్పాలంటే రామకృష్ణ పరమహంస చెప్పినట్లుగా మీరు మర్కట కిశోర న్యాయాన్నీ లేదా మార్జాల కిశోర న్యాయాన్ని అనుసరించాలి. కోతిపిల్ల తన తల్లిని గట్టిగా పట్టుకుంటుంది. సరిగా పట్టుకోకపోయినా, పట్టు కొంచెం సడలినా అది క్రిందపడిపోతుంది. కానీ పిల్లిపిల్ల అలా కాదు అది తల్లిని పట్టుకోదు. తల్లే పిల్లను పట్టుకుంటుంది. పిల్లిపిల్లకు బాధ్యత కానీ భయం కానీ ఉండవు. అదేమీ చేయనక్కరలేదు. తల్లిని పట్టుకోనిచ్చి మ్యావ్‌మ్యావ్ అని అరవడం తప్ప.

మీరీ సమర్పణా మార్గాన్ని నిజాయితీగా అనుసరించటన్లయితే ఏ విధమైన ప్రమాదంకానీ తీవ్రమైన కష్టం కానీ ఉండవు. కానీ ఇక్కడ ప్రశ్న కేవలం నిజాయితీ మాత్రమే. మీలో ఈ నిజాయితీ లేకపోతే యోగాన్ని ప్రారంభించ కుండా మీరే మానవ సంబంధాలతో వ్యవహరిస్తున్నట్లయితే మీరు మోసానికి పాల్పడవచ్చు. కానీ భగవంతునితో వ్యవహరించేటప్పుడు ఎక్కడా మోసం చేయడం సాధ్యం కాదు. మీరు స్వచ్ఛందంగా ఉండి మీ ఆంతర్యం తెరచి ఉన్నప్పుడు మీ అంతిమ లక్ష్యం భగవంతుడు తెలుసుకొని, పొందడం దైవం చేత నడిపించబడటం అయినపుడు మీరే పథంలో సురక్షితంగా సాగిపోగలరు.

నిజకేంద్రం

మీ సంకల్పాన్ని పటిష్టంగా ఉంచుకోండి. మీలో తిరుగుబాటు చేసే

అంశాలను అవిధేయులైన పిల్లల్లా చూడండి. వాటిపై నిరంతరం సహనంతో పనిచేయండి. వాటి తప్పులను వాటికి తెలియజేయండి.

మీ చైతన్యపు లోతులలో అంతరాత్మ దాగి ఉంది. అదే మీలోని దైవ మందిరం. మీలోని నిరోధించే కార్యకలాపాలు మీలోని విభిన్నమైన అంశాల ఏకీకరణం ఈ కేంద్రం చుట్టూ జరగాలి. ఒక్కసారి ఈ చైతనత్వ చేతనను తన ఆకాంక్షను పొందినపుడు ఈ అనుమానాలు ఇబ్బందులు అంతరించి పోతాయి. అది ఎంతో కొంత సమయాన్ని తీసుకొన్నప్పటికి మీరుచివరికి ఖచ్చితంగా విజయవంతమవుతారు. ఒకసారి మీరు దైవం వైపు తిరిగి 'నేను నీ వాడను కావాలనుకుంటున్నాను' అంటే దైవం అలానే అని ఉంటేఈ ప్రపంచం మొత్తం కూడా మిమ్మల్ని ఆపలేదు. ఒకసారి మీ కేంద్రస్థానం సమర్పణ అయిన తరువాత ముఖ్యమైన కష్టం తొలగిపోయినట్లే, బయట ఉండేది కేవలం ఒక పెచ్చు మాత్రమే. సామాన్య మానవులలో ఈ పెంకు ఎంత గట్టిగా మందంగా ఉంటుందో వాళ్ళు తమలోని దైవం ఎరుకను కలిగి ఉండరు. ఒకసారి ఒక క్షణకాలమైనా మీ అంతరమైన ఉనికి 'నేనిక్కడ ఉన్నాను. నేను నీకే చెందుతాను అని అంటే అప్పుడొక వంతెన నిర్మించ బడినట్లే. కొంచెం కొంచెంగా ఆ పెచ్చు పలుచబడి పలచబడి, ఆరెండు పూర్తిగా అనుసంధానమైన బాహ్యాంతరాలు రెండూ ఒక్కటి అయిపోతాయి.

CWM 3:8

దైవ సంకల్పాన్ని తెలుసుకోవడం

మిమ్మల్ని దైవ సంకల్పమే నడిపిస్తున్నదని తెలుసుకోవడం ఎలా? అని మీరు అడగవచ్చు. దివ్యసంకల్పాన్ని తెలుసుకోవడం కష్టం కాదు. దానిని పొరబడలేము ఈ మార్గంలో చాలా దూరం వెళ్ళకుండానే మీరు దానిని తెలుసుకోవచ్చు. కేవలం మీరు దాని స్వరాన్ని వినాలి. మీ హృదయంలో ఉండే చిన్న స్వరం మీరొకసారి వినటానికి అలవాటుపడిన తరువాత మీరు దైవ సంకల్పానికి విరుద్ధంగా ఏమయినా చేసినపుడు మీరొక అనుభూతి చెందుతారు. మీరు అపమార్గంలో కొనసాగినట్లయితే మీరు చాలా అలజడికి గురవుతారు. ఈ అసౌకర్యానికి మీరేదో భౌతికమయిన నెపాన్ని కారణంగా చెప్పి మీదారిలో సాగిపోయినపుడు మీ నైపుణ్యాన్ని, గ్రహణ శీలతను, క్రమంగా కోల్పోయి మీరు అన్ని రకాల పొరపాట్లను చేసినా ఏ విధమైన అసౌకర్యాన్ని అనుభూతి చెందరు. కానీ మీరు స్వల్పమయిన అసౌకర్యాన్ని

అనుభూతి చెందినా మీకు నిజమైన సమాధానం దొరుకుతుంది. అప్పుడుసమస్య మీకు స్పష్టమవుతుంది. మీకు కొంత క్రుంగుబాటు లేదా అసౌకర్యం కలిగినా ఒక భౌతికమయిన వివరణ ఇవ్వడానికి ప్రయత్నించకండి. మీరు ఆగి కారణం కోసం వెతికినపుడు చాలా సూటిగా, నిజాయితీగా ఉండండి. మొదట మీ మనసు హేతు బద్ధమైన, అందమైన వివరణను నిర్మిస్తుంది. దానిని అంగీకరించ వద్దు. అందుకు అతీతంగా చూడడానికి ప్రయత్నించి, ఈ కదలిక వెనుక ఉన్నదేమిటి? ఈ అన్ని స్థాయిలలోనూ, కార్యకలాపాలు తృప్తి కోసమేఅయి ఉంటాయి. ఎవరైతే నాట్యం చేసి ఎగిరి గంతులు వేసి అరుస్తారో వారు ఆవేశం చాలా అరుదైనదనే భావాన్ని కలిగి ఉంటారు. వారి ప్రాణికచేతన అలా చేయడంలో చాలా ఆనందాన్ని పొందుతుంది.

మీరు దైవం అవనతమయినపుడు ఆ ఒత్తిడిని భరించాలంటే చాలా శక్తివంతంగా బలంగా ఉండాలి. లేకపోతే మీరు తుత్తునియలై పోతారు. కొంతమంది అడుగుతుంటారు 'దైవంఎందుకు ఇంకా దిగి రాలేదని?' ఎందుకంటే మీరు సంసిద్ధంగా లేరు. ఒక చిన్న బిందువంత మాత్రమే మిమ్మల్ని పాడి, నాట్యం చేసి, అరిచేటట్లు చేస్తే పూర్తిగా మొత్తం క్రిందికి దిగివస్తే ఏమవుతుంది?

అందుకనే శరీరం, ప్రాణికం, మనసులలో దృఢమైన, పటిష్టమయిన, సమర్ధవంతమైన ఆధారం లేని వారికి మేం చెప్తూ ఉంటాం. 'లాగకండి' అని. దాని అర్ధమేమిటంటే 'దివ్య శక్తులను క్రిందికి లాగటానికి ప్రయత్నించ కండి. ప్రశాంతంగా నిశ్చలంగా నిరీక్షించండి' లేకపోతే వాళ్ళు అనవతమయ్యే శక్తిని భరించలేరు. కానీ కావలసిన ఆధారాన్ని పునాదిని కలిగి వున్న వారికి అందుకు విరుద్ధంగా చెబుతాం. 'ఆకాంక్షించండి, అందుకోండి' అని ఎందుకంటే భగవంతుని నుండి దిగివచ్చే శక్తులను వారు ఏ మాత్రం తలక్రిందులు కాకుండా స్వీకరించగలరు.

CWM 3:8-10

ఆధ్యాత్మికమయిన క్రమశిక్షణ

ధ్యానంలో ఎన్నిగంటలు గడిపామన్నది ఆధ్యాత్మిక ప్రగతికి ఏ మాత్రం ఋజువు కాదు. ఎప్పుడైతే ధ్యానం చేయడానికి మీకు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉండదో అదే మీ ప్రగతికి తార్కాణం. అప్పుడు బహుశా ధ్యానాన్ని ఆపడానికి మీరు ప్రయత్నం చేయవలసి వస్తుంది. ధ్యానం

ఆపడం కష్టతరమవుతుంది. భగవంతుని గురించి ఆలోచించకుండా ఉండడం కష్టతరమవుతుంది. సాధారణ చేతనకు దిగిరావడం కష్టతరమౌతుంది. అప్పుడు ఖచ్చితంగా మీరు ప్రగతి చెందినట్లే... భగవంతునిపై మనసును కేంద్రీకరించడం మీ జీవన ఆవశ్యకత అయిపోయినపుడు అది లేకుండా మీరు నిలువలేనపుడు ఎపుడైతే అది, ఉదయం నుండి రాత్రి వరకు మీరు అభివృద్ధి సాధించినట్లే. మీరు ధ్యానం చేయడానికి ఆసీనులైనా, లేదా బయటకు వెళ్ళి ఏదైనా పని చేయాలనుకున్నా మీకు కావలసిందల్లా చైతన్యం. అదొక్కటే అవసరం. నిరంతరం దైవాన్ని గురించిన ఎరుక కలిగి ఉంటుంది.

కానీ ధ్యానానికి కూర్చోవటమనేది చాలా అవసరమైన క్రమశిక్షణ కదా. అందువలన భగవంతుని మరింత గాఢంగా ఏకాగ్రతలో సంయోగం చెందే అవకాశం ఉంటుందికదా? కావచ్చు. కానీ మనం కేవలం ఒక క్రమశిక్షణతో కోరుకోవడం లేదు. మనం కోరుకునేది మనం చేసే ప్రతి పనిలోనూ, అన్ని వేళలా మన కార్యకలాపాలన్నిటిలోను, ప్రతిక్షణం భగవంతునిపై ఏకాగ్రత. ఇక్కడ కొంతమందికి ధ్యానం చెయ్యమని చెప్పాం. కొంతమందికి అస్సలు ధ్యానం చేయమనే చెప్పలేదు. కానీ వాళ్ళేమీ ప్రగతి చెందడం లేదని అనుకోకూడదు. వాళ్ళుకూడా ఒక క్రమశిక్షణను అనుసరిస్తారు. కాకపోతే అది ఒక భిన్నమయిన స్వభావానికి చెందినది కావచ్చు. భక్తిలో అంతరికమైన సమర్పణా భావంతో పనిచేయడం కూడా ఒక ఆధ్యాత్మిక క్రమశిక్షణ. కేవలం ధ్యానములో కాక అన్ని పరిస్థితులలో జీవితపు దైనందిన కార్యక్రమాలన్నింటిలో నిరంతరం దైవంలో అనుసంధానమై ఉండడమే చివరి ధ్యేయం.

కొందరుంటారు. ధ్యానంలో కూర్చునపుడు అదొక ఆనందకరమూ, సుందరమైన స్థితిలో ఉన్నానని భావిస్తుంటారు. వాళ్ళు ప్రపంచాన్ని మరచిపోయి ఒక ఆత్మానంద స్థితిలో ఉండిపోలేరు. కానీ ఏదైనా అలజడి వలన వారి ధ్యానానికి అంతరాయం కలిగితే వాళ్ళు కోపంగా, అప్రసన్నంగా ఆస్థితి నుండి బయటకు వస్తారు. అది ఆధ్యాత్మిక ప్రగతికి క్రమశిక్షణకి తీర్మానం కాదు. కొంతమంది ధ్యానం చేయటాన్ని వాళ్ళు భగవంతుడికి చెల్లించవలసినది. ఋణంలా భావిస్తారు. అలా ప్రవర్తిసార్తు. వారానికొకసారి చర్చికి వెళ్ళేవాళ్ళు ఈ విధమైన వ్యక్తులు. వాళ్ళు భగవంతునికి తాము

బకాయి పడిన ఋణాన్ని చెల్లించేసాను అనుకుంటారు.

మీకు ధ్యానంలోకి వెళ్ళడానికి ఇంకా ప్రయత్నం అవసరం అవుతుందీ అంటే ఆధ్యాత్మిక జీవనాన్ని గడపడానికి మీరు ఇంకా చాలా దూరంలో ఉన్నారని అర్ధం. ధ్యానం నుండి బయటకు రావడానికి ప్రయత్నం అవసరం అవుతుంది. అంటే మీ ధ్యానం మీరు ఆధ్యాత్మిక జీవనంలో ఉన్నారనేది సూచిస్తుంది.

CWM 3:20-21

మార్గంలో కొనసాగడం

సమర్పణ ద్వారా సంయోగం సమర్ధవంతమవుతుంది. యోగమంటే భగవంతునితో సంయోగం. ఈ సంయోగం సమర్పణతో సమర్ధవంతమవుతుంది. ఇది నిన్ను నీవు దైవానికి అర్పించుకోవడం మీద ఆధారపడి ఉంటుంది. ప్రారంభంలో దీనిని ఒక సాధారణ విధానంలో అర్పించుకోవడంతో మొదలు పెడతావు. అది కొనసాగుతుంది. "నేను దైవానికి సేవకుడను, నా జీవితం పూర్తిగా దైవానికే ఇవ్వబడింది, నా సకల ప్రయత్నాలు దివ్య జీవన సాక్షాత్కారినికే' అంటావు. కానీ అది కేవలం మొదటి అడుగు మాత్రమే. ఇది సరిపోదు. ఒకసారి ప్రతిజ్ఞ పూనితే, నీ మొత్తం జీవితం దైవానికే ఇవ్వాలని నువ్వు నిర్ణయించుకుంటే, ప్రతిక్షణం దానిని గుర్తుంచుకొని, నీ అస్తిత్వంలోని అన్ని వివరణలలో దానిని కొనసాగించాలి. నువ్వు దైవానికి చెందిన వాడవని ప్రతి అడుగులో అనుభూతి చెందాలి. నువ్వు ఏది ఆలోచించినా, ఏ పని చేసినా నీ ద్వారా చర్య తీసుకుంటున్నది దైవ చైతన్యమే అన్న స్థిరమైన అనుభవం ఉండాలి. నువ్వు స్వంతమని పిలుచుకునేదేదీ ఉండదు. ప్రతిదీ దైవం నుండే వస్తున్నట్లుగా అనుభూతిస్తావు. దానిని నువ్వు తిరిగి దాని మూలానికి అర్పించాలి. దీనిని నువ్వు వాస్తవం చేసుకున్నపుడు నువ్వు సాధారణంగా పెద్దగా శ్రద్ధ పెట్టని అతి చిన్న విషయం కూడా అల్పంగా, అప్రాముఖ్యంగా అనిపించడం ఆగిపోతుంది. అది పూర్తి అర్ధంతో అతీతంలోని ఒక విస్తార తలాన్ని తెరుస్తుంది.

నీ సాధారణ సమర్పణను, వివరణతో కూడిన అర్పణలుగా కొనసాగించాలంటే నువ్వు చేయవలసింది ఇదే. దైవం ఉనికిలో నిరంతరము

జీవించు; నిన్ను కదిలించేది, నీ కోసం అంతా చేస్తున్నది ఈ దివ్య ఉనికే అన్న అనుభూతిలో జీవించు. నీ సమస్త చలనాలు దానికే సమర్పించు, ప్రతి మానసిక చర్య మాత్రమే కాదు, ప్రతి ఆలోచన, ప్రతి భావన, తినటం లాంటి అత్యంత సాధారణ బాహ్య చర్యలు కూడ, తింటున్నపుడు నీ ద్వారా తింటున్నది దైవమే అని అనుభూతించాలి. అలా నీ సమస్త చలనాలను ఒక జీవితంలోనే సమీకరించనపుడు నీలో విభజనకు మారుగా ఏకత నెలకొంటుంది. ఇక నీ స్వభావంలోని ఒక భాగం మాత్రమే భగవంతునికి ఇవ్వకూడదు, ఎందుకంటే మిగిలినది సాధారణ విషయాలలో నిమగ్నమయ్యి తన సాధారణ విధానాలలోనే వుండిపోతుంది; నీ మొత్తం జీవితాన్ని హస్తగతం చేసుకోవాలి. క్రమేణ ఒక సంపూర్ణ పరివర్తన నీలో వాస్తవమవుతుంది.

CWM 3:23-24

నిరంతరము స్మృతిలో వుంచుకోవడం

యోగప్రారంభంలో దైవాన్ని చాలా తరచుగా మరిచిపోయేవానిగా వుంటావు. కానీ స్థిరమైన ఆకాంక్షతో నీ స్మృతిని పెంచుకుంటావు, మరుపును తగ్గిస్తావు. కానీ ఇది ఒక కఠినమైన క్రమశిక్షణలానో, లేదా ఒక కర్తవ్యంలానో జరుగకూడదు; ఇది ప్రేమ, సంతోషాల ఒక చలనమై వుండాలి. అప్పుడు నువ్వు దైవ ఉనికిని ప్రతికణంలో, నువ్వు చేసే ప్రతి పనిలో అనుభూతించకపోతే ఒక్కసారిగా ఒంటరిగా, బాధగా, వ్యాకులంగా అనిపించే స్థితి ఒకటి త్వరలో సంభవిస్తుంది.

దైవం సన్నిధి స్పృహ లేకుండా నువ్వు ఏదైనా చేయగలవు, అయినా సంపూర్ణ సుఖంతో వుండగలవు అని కనుగొన్నప్పుడల్లా, నీ అస్తిత్వంలోని ఆ భాగాన్ని నువ్వు పవిత్రీకరించలేదని అర్థంచేసుకోవాలి. అది భగవంతుని ఎటువంటి ఆవశ్యకతను అనుభూతి చెందని సామాన్య మానవజాతి విధానం. కానీ దివ్యజీవనాన్ని అన్వేషించేవారికి, ఇది పూర్తిగా భిన్నం. దైవంతో సంయోగాన్ని పూర్తిగా వాస్తవం చేసుకున్నపుడు, దైవం నీనుండి ఒక కణం విరమించుకున్నా, నువ్వు మరణించినట్లుగా పడిపోతావు; ఎందుకంటే ఇప్పుడు దైవం నీ జీవితానికి, నీ సమస్త ఉనికికి, నీ మొత్తం ఆధారానికి పరమప్రాణంగా వున్నాడు. దైవం అక్కడ లేకపోతే ఏదీ వుండదు.

CWM 3:26-27

నిశ్శబ్దం, సమత్వం, నిజాయితి, విశ్వాసం

నువ్వు ఎంత నిశ్శబ్దమవుతావో అంతకంత బలమవుతావు. ఆధ్యాత్మిక శక్తి మొత్తానికి స్థిరమైన ఆధారం సమచిత్తత. నీ సమతుల్యతను భంగపరచే ఏ అంశాన్ని నువ్వు అనుమతించకూడదు; అప్పుడు నువ్వు ఏ రకమైన దాడికైనా ఎదురొడ్డి నిలబడగలవు. ఒకవేళ అదనంగా తగినంత వివేచన నీలో వుంటే చెడు సంకేతాలను అవి నీ వద్దకు వచ్చినట్లుగా చూడగలవు, పట్టుకోగలవు, వాటన్నింటినీ తోసివేయటం నీకు ఇంకా సులభమవుతుంది; కానీ కొన్నిసార్లు అవి నువ్వు గుర్తించకుండా నీ వద్దకు వస్తాయి, అప్పుడు వాటితో యుద్ధం చేయటం చాలా కష్టమవుతుంది. అలా జరిగినపుడు నిశ్శబ్దంగా కూర్చుని శాంతిని, ఒక గాఢ ఆంతరిక నిశ్చలతను క్రిందకు పిలవాలి. నిన్ను నువ్వు స్థిరంగా నిలుపుకుని విశ్వాసంతో, శ్రద్ధతో పిలువు; నీ ఆకాంక్ష స్వచ్ఛమైనది, స్థిరమైనది అయితే నీకు తప్పక సహాయం అందుతుంది.

ప్రతికూల శక్తుల నుండి దాడి అనివార్యం; వాటిని నీ మార్గంలో పరీక్షలుగా తీసుకుని అగ్ని పరీక్ష నుండి ధైర్యంగా ముందుకు సాగాలి. ఘర్షణ కఠినంగా వుండవచ్చు, కానీ దానినుండి నువ్వు బయటపడినపుడు నువ్వు కొంత సాధించావు, ఒక అడుగు ముందుకు వేశావు. ప్రతికూల శక్తుల ఉనికి అవసరం ఒకటి అక్కడ వుంది. అవి నీ పట్టుదలను ఇంకా దృఢం చేస్తాయి, నీ ఆకాంక్షను ఇంకా స్పష్టం చేస్తాయి.

ఇది సత్యం, ఏదిఏమైనా అవి అస్తిత్వంలోకి రావటానికి కారణాన్ని నువ్వు ఇచ్చావు కాబట్టే అవి మనగలుగుతున్నాయి. వాటికి సమాధానమిచ్చే కొంతవిషయం నీలో వున్నంతవరకు, వాటి జోక్యం పరిపూర్ణంగా న్యాయసమ్మతమైనది. ఒకవేళ నీలో ఏ అంశము ప్రతిస్పందించకపోతే, నీ స్వభావంలోని విభాగం మీద వాటికి పట్టు లేకపోతే, అప్పుడు అవి విరమించుకుని నిన్ను వదిలిపెడతాయి. అప్పుడు ఏ సంగతిలోనైనా నీ ఆధ్యాత్మిక పురోగతిని ఆపే లేదా దెబ్బతీసే అవసరం వాటికి వుండదు.

ప్రతికూల శక్తులతో చేసే పోరాటంలో నిన్ను విఫలం చేసి ఒకే ఒక మార్గం దివ్యసహాయం మీద నిజమైన విశ్వాసం లేకుండా వుండటం. ఆకాంక్షలో నిజాయితి ఎప్పటికీ తగినంత ఉపకారాన్ని క్రిందకు తెస్తుంది. ఒక నిశ్చలమైన పిలుపు, ఈ దైవసాక్షాత్కారం వైపుగా చేసే ఈ ఆరోహణలో నువ్వు ఒంటరిగా సాగటం లేదన్న ఒక నమ్మిక అవసరమైనపుడు అందే

సహాయం అక్కడుందనే ఒక విశ్వాసం నీకు సులభంగా, సురక్షితంగా మార్గనిర్దేశం చేస్తుంది.

CWM 3:34

ఆలోచనకు గల శక్తి

ఆలోచనలు ఒక వ్యక్తిత్వం కలిగిన రూపాలు, అవి తమ రూపకర్తకు స్వంతం. అతనినుండి బయట ప్రపంచానికి పంపించబడి, తమ అస్తిత్వ స్వంత ప్రయోజనాన్ని వాస్తవం చేసుకోవడం వైపుగా చలిస్తాయి. నువ్వు ఎవరిగురించైనా ఆలోచించినపుడు, నీ ఆలోచన ఒక రూపం తీసుకుని అతడిని కనుగొనటానికి ప్రయాణం చేస్తుంది, ఒకవేళ నీ ఆలోచన దాని వెనుకనున్న కొంత సంకల్పంతో కలిస్తే , నీ నుండి బయటకు వెళ్ళిన ఆలోచనారూపం తనను తాను వాస్తవం చేసుకోవడానికి ఒక ప్రయత్నం చేస్తుంది. ఉదాహరణకు ఫలానా వ్యక్తి రావాలని నీకు ఒక తీక్షణ కోరిక వుంటే, ఈ కోరిక ప్రాణిక ప్రేరణతో పాటుగా ఒక బలమైన ఊహ నువ్వు తయారుచేసిన మానసిక రూపానికి తోడైతే, "ఒకవేళ అతను వస్తే, అది ఇలా వుంటుంది, లేదా అది అలా వుంటుంది," అంటూ ఊహిస్తావు. కొంతకాలం తర్వాత నువ్వు ఆ ఆలోచనను పూర్తిగా వదిలిపెట్టి వుంటావు, నువ్వు దానిని మరిచిపోయిన తర్వాత కూడ నీ ఆలోచన ఉనికి కొనసాగుతుందని నీకు తెలియదు. అది ఇంకా ఉనికిలో వుంటూ చర్య తీసుకోవడంలో వుంటుంది. నీనుండి స్వంతంగా వుంటూ దానిని ఆ పని నుండి వెనక్కు తీసుకోవాలంటే గొప్ప శక్తి అవసరమవుతుంది. అది స్ఫురించిన వ్యక్తి వాతావరణంలో పనిచేస్తూ అతనిలో రావాలనే కోరికను సృష్టిస్తుంది. ఒకవేళ నీ ఆలోచనా రూపంలో తగినంత సంకల్ప శక్తి వుంటే, అది చక్కగా నిర్మించబడిన నిర్మాణమయితే , అది తన స్వీయ వాస్తవీకరణకు చేరుతుంది. కానీ ఈ నిర్మాణానికి, వాస్తవానికి మధ్యన ఒక నిర్దుష్ట కాలగతి వున్నట్లైతే, ఈ విరామంలో నీ మనసు పూర్తిగా ఇతర విషయాలతో ఆక్రమితమై వున్నపుడు, అప్పుడు నువ్వు మరిచిపోయిన ఆలోచన సఫలం కావడం జరుగుతుంది. ఒకప్పుడు దానికి నువ్వు ఆశ్రయమిచ్చావని కూడ నీకు గుర్తుండదు; ఆ చర్య ప్రేరేపకుడవు, జరిగినదానికి కారణము నువ్వేనన్నది నీకు తెలియదు. ఫలితం వచ్చినపుడు దానిని కోరుకోవటం గానీ, దానిమీద శ్రద్ధ పెట్టడం గానీ ఆగిపోవటమనేది తరచుగా జరుగుతుంది. ఇటువంటి బలమైన నిర్మాణాత్మకశక్తి ఉన్న వ్యక్తులు కొందరుంటారు, వారు

ఎప్పుడూ వారి నిర్మాణాలు వాస్తవం కావటం చూస్తారు, కానీ వారిలో ఒక మంచి క్రమశిక్షణతో వున్న మానసిక, ప్రాణిక తత్వం లేకపోవడం వలన వారు ఇప్పుడు ఒకటి కోరుకుంటారు, వెంటనే ఇంకొకటి, ఈ విభిన్న లేదా వ్యతిరేక నిర్మాణాలు, వాటి ఫలితాలు ఒకదానితో ఇంకొకటి సంఘర్షిస్తూ గొడవపడతాయి. ఇంత గొప్ప గందరగోళంలో, అసామరస్యతలో ఎలా జీవిస్తున్నామా! అని వీరు ఆశ్చర్యపోతారు. ఇది కేవలం వారి స్వంత ఆలోచనలు, కోరికలే వారికి అసంగతంగా, వైరుధ్యంగా వారికి కనిపించే చుట్టూ వున్న పరిస్థితులను నిర్మించాయని అర్థం చేసుకోరు.

CWM 3:50-51 *శ్రీమాత*

ఆందోళన తొందరపాటును వదిలించుకోవడం

నీవు దివ్య చేతనతో ఏకమై ఉంటే ఒక పని పూర్తికావడానికి వెయ్యి సంవత్సరాలు పట్టినా లేక ఒక సంవత్సరంలో పూర్తయినా, అది పట్టించుకోవలసిన విషయం కాదు. అప్పుడు ఒక మానవ స్వభావానికి చెందిన విషయాలన్నింటిని నీవు బయట వదిలి దైవ స్వభావమైన అనంతత్వంలోకి నిత్యత్వంలోకి ప్రవేశిస్తావు. అప్పుడు మనుషులు తాము అనుకున్న పనులు పూర్తికావాలనే విషయంలో పట్టుదల కలిగి ఉండడం వల్ల అనుభవించే ఆందోళనతో కూడిన తొందరపాటు నుంచి నీవు బయట పడతావు. ఆందోళన, అశాంతి, తొందరపాటు వల్ల మనకు ఒరిగేదేమీ లేదు. అది సముద్రంపై నురగవలె పొంగి తనకు తానే మళ్ళీ ఆరిపోయే ఒక హడావిడి వంటిది. మనుషులు కాలంతో పాటు పరుగెత్తి నిరంతరం పనిచేయకపోతే పని పూర్తి కాదు అనే భావనతో ఉంటారు. ఇటువంటి ఆదుర్దాతో చేసే పనులు మార్పును తీసుకువస్తాయి అనుకోవడం భ్రమ. అది ఒక కప్పులో నీరు తీసుకుని దాన్ని కలియపెట్టడం లాంటిది. ఎంత కలియతిప్పినా ప్రయోజనం లేదు. తామేదో చేయడం వల్ల ఏదో జరిగిపోతుంది అని అనుకోవడం మానవ స్వభావంలోని అతిపెద్ద భ్రమ. ఎప్పుడు ఏదో ఒకదాని వెంట పరుగులు పెట్టడం అనేది నీ అభివృద్ధిని కుంటు పరుస్తుంది. నీవు ఈ భ్రమను గ్రహించి దానివల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఎరిగినపుడు దానితో సాధించగలిగింది ఏదీ లేదు అని అర్థం అవుతుంది. అలా పరుగెత్తి

వాళ్ళంతా అలా తమను ఆడించే శక్తుల చేతిలో పనిముట్లుగా అవుతారు. పైగా అవి చెప్పుకోదగినంత గొప్ప శక్తులు కూడా కావు.

ఈ లోకంలో ఏదైనా సాధించబడినదంటే అది ఏ కొద్దిమందో మౌనంలో నిలిచి జరిగే దానికి వేరుగా ఉండడం వల్లనే. వారే నిజంగా దైవ పరికరాలు. వారు శక్తివంతమైన చేతనాపూర్వకమైన పరికరాలు. వారే లోకాన్ని మార్చగల శక్తిని దిగువకు తీసుకురాగల సామర్థ్యం కలవారు. అలా పనులు పూర్తి చేయవచ్చు. అంతేకాని అవిశ్రాంతంగా పనిచేయడం వలన కాదు.

ప్రపంచ శాంతి మౌనం, నిశబ్దంలో నిర్మించబడుతుంది. నిజంగా ప్రతిసారీ వాస్తవంగా ఏదైనా నిర్మించబడినదంటే అది శాంతి నిశబ్దం, మౌనం ద్వారా నిర్మించబడినదే. నీవు ఉదయం నుండి రాత్రి వరకు పరిగెత్తి అన్నిరకాల ఉపయోగం లేని పనులతో శ్రమించి ప్రపంచం కోసం ఏదో చేయగలను అనుకోవడం అజ్ఞానమే అవుతుంది. ఒక్కసారి నీవు ఈ అవిశ్రాంతంగా పనిచేసే శక్తుల నుండి వేరుగా నిలిచి చూసినపుడు ఇదంతా భ్రమ అనేది అర్థం అవుతుంది. మానవజాతి సమస్తం ఏమి చేస్తున్నారో ఎందుకు చేస్తున్నారో తెలీని, ఒకరిపై ఒకరు కింద మీద పడుతూ తట్టుకొంటూ వున్న ఒక అంధ జీవుల సమూహంగా నీకు కనిపిస్తుంది. పైగా ఈ పిచ్చితనాన్ని వీరు కర్మ అని, జీవితం అని పిలుచుకుంటున్నారు. అది కర్మకాదు. అది నిజమైన జీవితం కాదు. కేవలం ఒక వ్యర్థమైన శూన్యసమమైన అలజడి, ఆందోళనతో కూడిన హడావిడి మాత్రమే.

CWM 3:66-67

భయాన్ని వదిలించుకోండి

నీవు ఒక మారు యోగమార్గంలోకి ప్రవేశించాక అన్ని భయాలను వదిలించుకోవాలి - మానసికమైనవి, ప్రాణికమైనవి, కణాలలో నిక్షిప్తమైన శారీరకమైన భయాలు ఇవన్నీ వదిలించుకోవాలి. నీవు యోగమార్గంలో నీకు తగిలే అనేక దెబ్బలు తన్నులు వల్ల కలిగే ఒకానొక ఉపయోగం. ఈ నీ భయాలను వదలించుకోవడం. నీవు వాటి ముందు స్వేచ్ఛగా, ఉదాసీనంగా, స్వచ్ఛంగా, నిశ్చలంగా ఉండే వరకు ఈ భయాలకు కారణమైన విషయాలు మళ్ళీ మళ్ళీ నీపై దాడి చేస్తుంటాయి. ఒకరికి సముద్రం అంటే భయం, ఇంకొకరికి నిప్పు అంటే భయం. ఇలా నిప్పు అంటే భయపడేవారు అనేక

మార్లు ఆ అగ్నిజ్వాలను ఎదుర్కోవలసి వస్తుంది. చివరికి వారి శరీరంలో ఒక్క కణం కూడా అలజడి లేకుండా నిలిచేలా అది అతన్ని తయారు చేస్తుంది. దేనికి నీవు భయపడితే ఆ భీతి పోయేంత వరకు అది మళ్ళీ మళ్ళీ తిరిగి వస్తూనే ఉంటుంది. ఎవరైతే పరివర్తన కోసం ఎదురుచూస్తున్నారో, ఆధ్యాత్మిక యోగ మార్గాన్ని అనుసరిస్తున్నారో వారి స్వభావంలోని ఏది కూడా దేనివలనైనా కదలిపోకుండా ఏదీ వారిని తాకకుండా ఉండే విధంగా మెల్లమెల్లగా నిర్భయంగా మారాలి.

CWM 3:57

మార్గంలో పురోగతి

అంతరాత్మిక లోకం, లేక చేతనాభూమిక ప్రత్యక్షంగా దైవ చేతన ప్రభావం క్రింద ఉండే లోకంలోని ఒక భాగం, అస్తిత్వపు ఒక భాగం. ప్రతికూల శక్తులు దానిపై స్వల్పమైన చర్య కూడా చేయలేవు. అది శాంతి సామరస్యమయ ప్రపంచం. ప్రతీదీ దానిలో వెలుతురు నుండి ప్రకాశంలోకి, వృథా నుండి పురోగతికి పయనిస్తుంది. అది వ్యక్తిలోని దివ్య చైతన్యం, దైవ పీఠం. ఇది ప్రకాశం, సత్యం, జ్ఞానం, సౌందర్యం, శాంతిల కేంద్రం. మీ ప్రతి ఒక్కరిలోను దివ్యత్వం అతని ఉనికి ద్వారా కొద్దికొద్దిగా రూపొందుతుంది. అది దానిలోనే భాగమైన దివ్య చైతన్యం ద్వారా ప్రభావితమవుతుంది, రూపొందుతుంది, పయనిస్తుంది. మీ అందరిలో అంతరాళంలో వున్నదని మీరు గుర్తించుకోవాలి. మీలోని దైవంతో సాహచర్యం పొందాలి. అది దివ్య చైతన్యం, మీ బాహ్య చైతన్యం మధ్య గల మధ్యస్థ స్థాయి. ఆంతరిక జీవన నిర్మాణకారి. బాహ్య ప్రకృతిలో దైవ సంకల్పపు ఆదేశాలను, నియమాలను రూపొందిస్తుంది. చైత్య పురుషని మీ బాహ్య చైతన్యంలో మీరు గుర్తించగలిగితే, దానితో ఏకమైతే, మీరు శుద్ధమైన శాశ్వత చైతన్యాన్ని దర్శించగలరు. దానిలోనే జీవించగలరు. సాధారణంగా మానవుడు అజ్ఞానంలో కొట్టుకొని పోతుంటాడు. అలాగాకుండా మీలోని శాశ్వత ప్రకాశాన్ని, జ్ఞానం ఉనికిని గుర్తించేలా మీరు పురోగతి సాధిస్తారు. మీరు దానికి శరణాగతి చెందితే దానితో సమగ్రంగా అంకితమైతే అన్ని విషయాలలో దాని ద్వారా కదిలించబడతారు. మీలోని భాగమైన మీ చైత్య పురుష దైవానికి ఇప్పటికే సమర్పించబడినది. లోనుండి వెలుపలకు

గణనీయంగా ప్రభావం వ్యాప్తిస్తుంది. మీ చైతన్యం యొక్క పదార్ధ సరిహద్దులు మీ పూర్తి స్వభావాన్ని రూపాంతరం చెందిస్తాయి. ఇక్కడ అస్పష్టత ఏమీ లేదు. ఇది మీలోని ప్రకాశవంతమైన భాగం. చాలామంది వ్యక్తులు వారిలోని అంతరాత్మిక భాగం గురించి స్పృహ కలిగి ఉండరు. యోగంలో కృషి దానిని గుర్తించేలా చేస్తుంది. తద్వారా తక్కువ శ్రమతోనే శతాబ్దాలుగా సాగే రూపాంత రీకరణ ప్రక్రియ ఒకే జీవితంలో లేదా కొద్ది సంవత్సరాలకే జరుగవచ్చు.

చైత్య పురుష మరణం తరువాత కూడా ఉంటుంది. కారణం అది నీ శాశ్వత ఆత్మ, శాశ్వతత్వం. అది చైతన్యాన్ని జన్మజన్మాంతరాలుగా ముందుకు తీసుకుపోతుంది. చైత్య పురుష మీలోని యధార్థ దివ్య వ్యక్తి యొక్క నిజమైన వ్యక్తిత్వం.

CWM 3:62-63

అంతటినీ నూతనంగా నిర్మించాలి

పరమాత్మ స్వేచ్ఛలో, స్వేచ్ఛగా ఉండడం నీ లక్ష్యమైతే నీ అస్తిత్వపు ఆంతరిక సత్యం కానటువంటి, అధోచేతన అలవాట్ల నుండి వచ్చే సమస్త బంధాలను తప్పక వదిలించుకోవాలి. నీవు నిన్ను దైవానికి పూర్తిగా, సంపూర్ణంగా, పవిత్రంగా సమర్పించుకోవాలనుకుంటే నీవు ఆ పనిని అన్నివిధాలా సంపూర్ణంగా చేయాలి. ఇక్కడా, అక్కడా, తునకలకు కట్టుబడి ఉండకూడదు. ఒక వ్యక్తిని బంధనాల నుండి పూర్తిగా వేరు చేయుట సులభం కాదని నీవు అభ్యంతరం చెప్పవచ్చు. కొద్ది సంవత్సరాలలో నీలో జరిగిన మార్పులను పరిశీలించడానికి ఎప్పుడూ వెనుదిరిగి చూడలేదా? అలా చేసినపుడు దానిని సంవేదించినపుడు, అలా యెలా సంవేదించగలిగాను, కొన్ని పరిస్థితులలో పనిచేసినట్లు యెలా పనిచేయగలిగాను అని దాదాపు అన్ని సార్లూ నిన్ను నీవు ప్రశ్నించుకొంటావు. కొన్ని సమయాలలో పది సంవత్సరాల క్రింద ఉన్నప్పటి నిన్నే నువ్వు గుర్తించలేవు. అలాంటప్పుడు గతంలో ఉన్న దానికి, ఇప్పుడు ఉన్న దానికి లేక భవిష్యత్తు ఏది జరుగవచ్చో, జరుగలేదో, ఏది ఉన్నదో లేదా ఏమి లేదని లేదా ఎలా జరుగుతుందో లేదా అనేదాన్ని ముందుగా నీవెలా స్థిరం చేసి కట్టివేసుకుంటావు?

నీలోని అన్ని బాంధవ్యాలను ఆంతరిక స్వేచ్ఛామయ ఎంపిక ఆధారంగా నూతనంగా నిర్మించాలి. పరిసరాల ప్రభావం ద్వారా లేదా సాధారణ మనసు

ద్వారా నీవు జీవించిన లేదా నిన్ను పెంచిన ఆచారాలు లేదా ఇతరుల ఎంపికల ద్వారా నీపై మోపబడ్డాయి. నీ సమ్మతిలో నిర్బంధపు అంశం ఉంటుంది. మతమే మానవులపై విధించబడింది. మతభీతి సూచనలు లేదా కొన్ని ఆధ్యాత్మిక లేదా ఇతర భయాల ద్వారా పెంచుతాయి. దైవంతో నీ బాంధవ్యంలో అటువంటి విధింపు ఉండదు. అది స్వతంత్రంగా నీ స్వంత మనస్సు, హృదయం ఎంపికగా, ఉత్సాహం, ఉల్లాసంతో నిలబడి ఉంటుంది. అటువంటి కలయికతోనే ప్రతి ఒక్కరూ వణికిపోతూ, నేను బంధీని, నేను ఇతర విధంగా చేయలేను అనే ఐకమత్యం యెటువంటిది? సత్యమనేది ప్రత్యక్ష ప్రమాణం కలది. అది ప్రపంచంపై మోపబడలేదు. మానవులు దానిని అంగీకరించవలసిన అవసరం దానికి లేదు. దాని కోసం అది స్వయం యదార్థమయినది. ప్రజలు దాని గురించి ఏమనుకుంటున్నారో అనే దాని మీద నమ్మకాల మీద ఆధారపడి ఉండదు.

CWM 3:82-85

యోగం అస్వస్థత

యోగం చేస్తున్న వారిలోకి పైనుంచి దిగివచ్చే శక్తి వాళ్ళు రూపాంతరం చెందటంలో సహాయం చేస్తుంది. వివిధ రకాలైన మార్గాలలో అది పనిచేస్తుంది. చేయవలసిన పని స్వీకరించే స్వభావం బట్టి వాటి ఫలితాలు మారుతుంటాయి. మొట్టమొదట ఆ జీవిలో రూపాంతరం చెందడానికి సిద్ధమై వున్నదంతా చాలా త్వరగా రూపాంతరం చెందుతుంది. అతను కనుక అతని మనసును తెరుచుకొని ఉండి స్వీకరించుకోగలిగితే యోగ శక్తి స్పర్శతో చాలా త్వరగా మార్పుమొదలయి అభివృద్ధి చెందుతాడు. శరీరంలో ప్రాణిక చైతన్యం లేక దేహ చైతన్యం కనుక సిద్ధంగా ఉంటే అదే వేగంతో మార్పు జరుగవచ్చు. కానీ శరీరంలో యోగ రూపాంతరీకరణ శక్తి కొంతమేరకు మాత్రమే పనిచేస్తుంది. కారణం శరీర గ్రహణ శక్తి పరిమితం. విశ్వానికి సంబంధించిన అత్యంత పదార్థ భూమిక ఇంకా పెద్ద మొత్తంలో వున్న నిరోధంతో కలగలిసిన స్వీకరణ గల స్థితిలోనే ఉంది. అలా కాక మరోపక్క సాధారణంగా మందకొడిగా, జడంగా, ఏమీ పట్టనట్లుగా వుంటుంది. ఈ భాగంలో స్పందించనిదేదైనా నీలో వుంటే ఇక్కడ నిరోధం ఉంటే, కారణం, అస్తిత్వపు తక్కిన భాగమంతా తొందరగా కదలగల సామర్థ్యం దేహానికి లేకపోవడం. అది సమయం తీసుకొనక తప్పదు. సాధారణ జీవితంలో లాగానే అది తన మామూలునడకతోనే సాగుతుంది.

ఎదిగిన వారు పిల్లలతో కలసి నడుస్తున్నప్పుడు ఒక్కోసారి వేగంగా ముందుకు పోతారు. కానీ వారు ఆగి వెనుకబడిన పిల్లలు తమను దాటి కొంచెం ముందుకు పోయే దాకా ఆగుతారు కదా. ఆంతరిక అస్తిత్వంలో యీ పురోగతి, దేహానికి సంబంధించిన యీ తమస్సుకు మధ్య వున్న యీ భిన్నత్వం తరచుగా వ్యవస్థలో ఒక స్థాన చలనాన్ని సృజిస్తుంది. అదిగో అది అస్వస్థతగా బయట పడ్తుంది. ఇందుచేతే యోగాన్ని స్వీకరించిన వారు, ఏదో ఒక భౌతిక అసౌకర్యంతో లేక అనారోగ్యంతో మొదట తరచుగా బాధపడతారు. వాళ్ళు తమ జాగ్రత్తలో తాముంటే, అది సంభవించనవసరం ఉండదు. లేక వాళ్ళ దేహంలో, అసాధారణ గొప్ప స్వీకరణ శక్తిఉంటే కూడా వాళ్ళు తప్పించుకుంటారు. యోగ ప్రక్రియకు తగినట్లు అదివరకే దేహం సంసిద్ధం చేయబడి ఉంటే తప్ప, ఆంతరిక రూపాంతీ కరణానికి దగ్గరగా భౌతిక భాగాలు అడుగేస్తూ అనుసరించేటట్లు చేయగల అమిశ్రిత స్వీకరణ శక్తిని పొందడం సాధ్యం కాదు.

CWM 3:85-86

అస్తిత్వ ఇతర భాగాలలో సమమైన పురోగతి అనుసరించకపోతే ఒక భాగంలో మాత్రవే జరిగే వేగవంతమైన పురోగతి, స్వభావంలో అసామరస్యతను, అస్తిత్వంలో ఎక్కడోచోట స్థానచలనం కలిగిస్తుంది. ఎప్పుడైనా సరే ఎక్కడైనా సరే యీ స్థాన చలనం జరిగితే అది తనంతట తనను అస్వస్థతగా మార్చి వేసుకొంటుంది. స్థాన చలనం స్వభావం మీద ఆధారపడి అస్వస్థత స్వభావం ఉంటుంది. ఒక రకమైన అస్వస్థత మనసును ఇబ్బంది పెడ్తుంది. అదిపుట్టించే అలజడి, పిచ్చివాడయ్యేంతదాకా తీసుకుపోతుంది. మరోరకమైన అసామరస్యత దేహం మీద జ్వరంగా, లేక చెమట పొక్కులుగా, లేక మరో విధమైన చిన్న పెద్ద అశాంతిగా తనను తాను చూపుకోవచ్చు.

ఒకపక్క తనమీద పనిచేసే శక్తిని స్వీకరించడానికి, ప్రతిస్పందించడానికి సంసిద్ధంగా వున్న అస్తిత్వ భాగాలలో రూపాంతరీకరణ కార్యాన్ని యోగ క్రియా శక్తుల చర్య వేగవంతం చేస్తుంది. ఈ రకంగా యోగం, సమయాన్ని పొదుపు చేస్తుంది. సకల ప్రపంచం, ఒక పురోగమనాత్మక రూపాంతరీకరణ ప్రక్రియలో ఉంది. యోగాభ్యాసం చేస్తే నీలో యీ ప్రక్రియ వేగవంతమౌతుంది.

సాధారణ రీతిలో అయితే సంవత్సరాలు పట్టే పనికి యోగం వల్ల కొద్ది రోజుల్లో, కొద్ది గంటల్లో సైతం చేయగలవు. కానీ ముందుకు నడిపే యీ ప్రేరణకు విధేయమై ఉండేది నీ ఆంతరిక చేతన. ఎందుకనంటే నీ అస్తిత్వపు ఉన్నత భాగాలు, యోగపు చురుకైన, ఏకాగ్రమైన చలనాన్ని వెంటనే అనుసరించి, అందువల్ల ఉత్పన్నమయ్యే ఆవశ్యకతకు తగినట్లు తనను తాను అవిరామంగా చక్కదిద్దుకొనడానికి, మలచుకొనడానికి అర్పించుకొంటాయి.

దైవ కృపకు సమర్పణ

నీవు ఏమి చేసినా, ఎటువంటి ప్రక్రియ ఉపయోగించినా, నీవు గొప్ప నైపుణ్యం, శక్తిని సంపాదించుట జరిగినా, ఆ ఫలితము మాత్రము భగవంతుని చేతులలోనే వదిలివేయాలి. నువ్వు ప్రయత్నం చేసి ఉండవచ్చు కానీ నీ కృషికి ఫలాన్ని ఇవ్వడం, ఇవ్వకపోవడం అనేది భగవంతుని పని. అక్కడ నీ వ్యక్తిగత శక్తి ఆగిపోతుంది. ఒకవేళ ఫలితం వస్తే, అది భగవంతుని శక్తివల్లే కానీ నీ ప్రతిభవ వల్ల వచ్చింది కాదు. ఈ విషయాల కోసం దైవాన్ని అడగటం సరైనదేనా అని మీరు ప్రశ్నించారు. కానీ నైతికలోపాన్ని తొలగించమని ప్రార్థించడంకంటే శారీరక లోపాన్ని తొలగించడం కోసం దైవాన్ని ఆశ్రయించడం వల్ల ఎక్కువ హాని లేదు. కానీ మీరు ఏది కోరినా, మీ కృషి ఏదయినా, మీరు ఎంత జ్ఞానం ఉపయోగించినా, ఎంతో శక్తి వెలువరించినా మీ ప్రయత్నం మీరు మంచిగా చేస్తున్నప్పటికీ ఫలితం అనేది భగవంతుని దయ మీద ఆధారపడి ఉంటుందని మీరు ఖచ్చితంగా భావన చేయాలి. ఒకసారి యోగాన్ని మీరు తీసుకొన్నాక మీరు ఏది చేసినా పూర్తి శరణాగతి స్ఫూర్తితో చేయాలి.

మీ ధృక్పథం ఇలా ఉండాలి. 'నేను ఆకాంక్షిస్తున్నా, నా లోపాలను నయం చేయడానికి ప్రయత్నిస్తాను. నేను నా వంతు కృషి చేస్తాను. కానీ ఫలితాన్ని మాత్రం నేను పూర్తిగా భగవంతుడి చేతులలో పెట్టాను.

CWM 3:97

ధ్యానంలో కూర్చొనుట

మీరు ధ్యానం చేసే విభిన్న పరిస్థితులు ఉన్నాయి. అవన్నీ లోనికి తీసుకువచ్చిన లేదా క్రిందికి దించబడిన శక్తులపై వాటి కార్యంపై ప్రభావం

చూపుతాయి. మీరు ఒంటరిగా కూర్చుంటే, మీ స్వంత అంతర్గత,బాహ్య స్థితి మాత్రమే పరిగణనలోకి వస్తుంది. మీరు ఇతరులతో కూర్చుంటే, సాధారణ పరిస్థితికి ప్రాథమికంగా ప్రాముఖ్యత ఉంటుంది. కానీ ఏ సందర్భంలోనైనా పరిస్థితులు ఎల్లప్పుడూ మారుతూ ఉంటాయి. ఆ శక్తుల సమాధానం ఎప్పుడూ రెండుసార్లు ఒకేలా ఉండదు. సరిగ్గా చేసిన అంటే ఐక్యతతో కూడిన ఏకాగ్రత గొప్పశక్తిగా ఉంటుంది. పన్నెండు మంది హృదయపూర్వక వ్యక్తులు తమ సంకల్పాన్ని వారి ఆకాంక్షలను ఏకం చేసి, దైవాన్ని పిలిస్తే దైవం ప్రత్యక్షమవుతుందని పాత సామెత. కానీ సంకల్పం ఒకే లక్ష్యం కలదై ఆకాంక్ష నిజాయితీగా ఉండాలి. ప్రయత్నం చేసే వాడికి జడత్వంలో లేదా పొరపాటున లేదా వికృతమైన కోరికలో కూడా ఐక్యంగా ఉండవచ్చు. ఫలితం వినాశకరమైనది కావచ్చు.

మీ ధ్యానంలో మొదటి తప్పనిసరైన అవసరం అన్ని వేళలా చైతన్యంతో సంపూర్ణ చిత్తశుద్ధితో కూడిన స్థితి. మిమ్మల్ని మీరు మోసగించుకోకూడదు. ఇతరులచే మోసపోకూడదు అనేది తప్పని సరి. తరచుగా వ్యక్తులకు ఒక కోరిక, మానసిక ప్రాధాన్యత లేదా ప్రాణిక కోరిక ఉంటుంది. అనుభవం ఒక నిర్దిష్ట మార్గంలో జరగాలని, వారి ఆలోచనలు, కోరికలు ప్రాధాన్యతలను సంతృప్తిపరిచే మలుపు తీసుకోవాలని వారు కోరుకుంటారు. వారు తమను తాము ఖాళీగా, ముందుగా అభిప్రాయాన్నేర్పరచుకొనకుండా ఉండలేరు. జరుగుతున్నదాన్ని నిరపేక్షంగా, నిజాయితీగా చూస్తూ ఉండలేరు.

అప్పుడు ఏమి జరుగుతుందో, అది మీకు నచ్చకపోతే మిమ్మల్ని మీరు మోసంచేసుకోవడం సులభం. మీరు ఒకదాన్ని చూసి దానిని కొద్దిగా మెలిద్రిప్పి మరిదేన్నోగా చేస్తారు. మీరు చాలా చిన్న విషయాన్ని స్పష్టంగా తెలిసేదాన్ని వికృతం చేస్తారు. లేదా దానిని అసాధారణమైన అనుభవంగా పెద్దది చేస్తారు. మీరు ధ్యానంలో కూర్చునప్పుడు మీరు మీ బాహ్య మనస్సుతో జోక్యం చేసుకోకుండా, ఏమీ ఆశించకుండా, దేనిమీదా పట్టుబట్టకుండా, చిన్న పిల్లల వలె నిక్కచ్చిగా, సరళంగా ఉండాలి. ఈ పరిస్థితి వచ్చిన తర్వాత, మిగతావన్నీ మీలో లోతైన ఆకాంక్షపై ఆధారపడి ఉంటాయి. మీరు శాంతికోసం లోపల నుండి అడిగితే, అది వస్తుంది. బలం కోసం, శక్తికోసం, జ్ఞానం కోసం అడిగినా అవి కూడా వస్తాయి. కానీ మీరు స్వీకరించే సామర్థ్య ప్రమాణం మీద ఆధారపడి ఉంటాయి. మీరు దైవాన్ని పిలిస్తే, అప్పుడు కూడా ఎల్లప్పుడూ

మీ పిలుపు వైపుకు దైవం తిరిగి ఉంటాడని అంగీకరిద్దాం. అంటే మీ పిలుపు అతనిని చేరుకోడానికి తగినంత స్వచ్ఛంగా, బలంగా ఉందని అంగీకరిద్దాం. మీకు సమాధానం ఉంటుంది.

CWM 3:98-99

వికర్షణను వదలించుకోవడం

సంతసాన్ని కలిగించని అందంగా లేని వస్తువులతో ప్రపంచం నిండి ఉంది. వీటి యెడల ఒక నిరంతర వికర్షణాభావాన్ని కలిగి ఉండడానికది కారణం కాకూడదు. మానవ మనసును కలత చెందించే, బలహీన పరిచే, ముడుచుకుపోవడం, యేవగింపు, భయం లాంటి సమస్త సంవేదనలను అధిగమించాలి. యోగి ఈ ప్రతికూల చర్యలను అధిగమించాలి. ఎందుకనంటే యోగంలో దాదాపు మొట్టమొదటి అడుగే, ఒక పరిపూర్ణ సమచిత్తతను సమస్త జీవుల యెడల, వస్తువుల యెడల, సంఘటనల యెడల, సాధకుడు నిలుపుకోవాలిన అభ్యర్థిస్తుంది. వాటిచే తాకబడకుండా, చలింపజేయబడకుండా అతడు స్థిరంగా ఉండాలి. యోగి బలం అందులోనే ఉండేది. ప్రమాదకరమైన, క్రూర జంతువులు సైతం యెదురైనపుడు సంపూర్ణ స్థిరత, ప్రశాంతత వాటిని నిరాయుధుల్ని చేస్తుంది.

వికర్షణ, అజ్ఞానపు ఒక చలనం. అది సత్వర రక్షణకై యేర్పడిన ఒక సహజాతాత్మక భావ సూచిక. ఏ ప్రమాదం నుండైనా నిన్ను కాపాడేది, నిర్హేతుక జంకు కాదు, జ్ఞానం. ప్రమాద స్వభావానికి సంబంధించిన జ్ఞానం, ప్రమాదాన్ని తొలగించే లేక రూపుమాపే సాధనాలను యెరుకతో ఉపయోగించడం.

అజ్ఞానాన్ని వదిలించుకోవడం

ఒక సర్వసామాన్య మానవస్థితికి సంబంధించిన అజ్ఞానం నుండి ఈ కదలికలు లేస్తాయి. మన చుట్టూ వున్న బాహ్య అస్తిత్వం నుండి ప్రారంభమయ్యే ఆదిమ మానవ స్వభావానికి మనం కట్టివేయబడినవారము కాదు.

పెరుగుతున్న చేతనతో అజ్ఞానం చెల్లాచెదురౌతుంది. నీకవసరమైనది చేతన, ఎప్పుడూ అధిక చేతన, శుద్ధమూ, సరళమూ, ప్రకాశమయమూ అయిన చేతన. పరిపూర్ణ యీ చేతన వెలుగులో వున్నవి వున్నట్లుగా మనం

అవి యెలా కన్పించాలని అనుకుంటామో అలాగాక మనకు వస్తువులు కనిపిస్తాయి. కదిలిపోతున్నపుడు సమస్త వస్తువులను విశ్వసనీయంగా నమోదు చేసే ఒక తెరలాగా ఉంటుంది. ఏది ప్రకాశవంతమైనదో, ఏది చీకటిలాంటిదో, ఏది తిన్ననైనదో ఏది వంకరపోయి వున్నదో చూస్తావు. నీ చేతన ఒక తెరలా లేక అద్దంలా తయారవుతుంది. సాధకుడు ధ్యాన స్థితిలో వున్నపుడో, కేవలం ఒక పరిశీలకునిగా ఉన్నపుడో అలా జరుగుతుంది. నీవు సక్రియంగా వున్నపుడు ఒక కాగడా అవుతుంది. దేన్నైనా, ఏ చోటునైనా, వెలుగులో, నిశితంగా చూడాలంటే నీవు చేయవలసిందల్లా ఆ కాగడాను వెలిగించడమే.

సమర్పణ, త్యాగం

మనయోగంలో త్యాగం అనేదానికి చోటులేదు. కాని ఆమాటకు నీవిచ్చే అర్థం మీదే అంతా ఆధారపడి వుంది. దాని విశుద్ధ అర్థంలో ఒక భక్తిపూర్వక నివేదన, దైవం కోసం చేసే పవిత్ర కార్యం. కాని యిప్పుడు ఆ మాటకున్న అర్థంలో, త్యాగం అంటే విధ్వంసం కలిగించేది. దాని చుట్టూ ఒక నిషిద్ధ భావం వుంటున్నది. ఈ విధమైన త్యాగం అంటే సాఫల్యత కాదు. అదొక తిరస్కృతి, ఆత్మహననం, నీ శక్యతలను నువ్వే వదలించుకోవడం. అత్యంత పదార్థ సంబంధమైన వాటి దగ్గర్నుండి అత్యంత ఆధ్యాత్మికమైన వాటి వరకు గల నీ మూర్తిత్వపు శక్యతలను, ఉపలబ్ధులను త్యజించడం. త్యాగం నీ ఆస్తిత్వాన్ని క్షీణింపచేస్తుంది. భౌతికంగా నీ జీవితాన్ని దేహాన్ని త్యాగం చేస్తే భౌతిక భూమికపై నీ శక్యతలన్నింటినీ వదిలి వేసుకొన్నట్లే. నీ భూ సంబంధ అస్తిత్వపు ఘన కార్యాల ఉపయోగాన్ని కోల్పోయినట్లే. అదేవిధంగా నైతికంగా నీ జీవితాన్ని త్యాగం చేయవచ్చు. నీ అంతర అస్తిత్వపు విశాల పరిధిని, స్వేచ్ఛామయ సాఫల్యతను వదలివేసుకొంటావు. ఆత్మ పావన భావంలో యెల్లప్పుడూ ఒత్తిడికి లోనవడం అనే సంపీడన, ఎవరో విధించిన ఆత్మ తిరస్కృతి స్పృహ ఉండనే ఉంటుంది. అంతరాత్మ లోతైన విశాల, అప్రయత్నంగా చేసే పనులకు చోటివ్వని ఒక ఆదర్శం యిది. మన అర్థంలో సమర్పణ అంటే యిది కాదు, కాని అదొక అప్పటికప్పుడు అప్రయత్నంగా జరిగే ఆత్మ-నివేదన, నీవు కూడా ఒక భాగమై వున్న ఒక మహనీయ చేతనకు, దైవానికి నీ మొత్తం అస్తిత్వాన్ని నివేదనగానే చేయడం. అది మూర్తిత్వాన్ని

తగ్గించదు. లేక బలహీన పరుచదు, లేక ధ్వంసం చేయదు. దానినది బలోపేతం చేస్తుంది. అతిశయింపజేస్తుంది. సమర్పణ అంటే నివేదించడంలో వుండే సమస్త ఆనందంతో నివేదన చేయడం, అందులో త్యజించడమనే స్పృహ ఉండదు. త్యాగం చేస్తున్నాననే సంవేదన యెంత కొంచెం వున్నా, అది సమర్పణ యెంత మాత్రం కాదు. ఎందుకనంటే దానర్థం, నిన్ను నీవు మినహాయించుకొంటున్నావన్నమాట లేక నివేదించ ప్రయత్నిస్తున్నావన్నమాట. అయిష్టతతో లేక బాధతో, శ్రమతో కానుక సమర్పిస్తున్నానన్న ఆనందం లేకుండా, బహుశా నీవుగా నివేదన చేస్తున్నాననే అనుభూతి కూడా లేకుండా నివేదిన చేస్తున్నావన్నమాట. నీ అస్తిత్వం మీద ఒత్తిడినను భవిస్తూ యేదైనా చేస్తున్నప్పుడు దానిని అపసవ్యంగా చేస్తున్నావని కచ్చితంగా చెప్పవచ్చు. యథార్థ సమర్పణ నిన్ను విశాలం చేస్తుంది. నీ సామర్థ్యాన్ని పెంచుతుంది. లక్షణ పరంగా, పరిమాణ పరంగా, నీకది వరకు లేనంత ఉన్నత ప్రమాణంలో అందిస్తుంది. లక్షణానికీ, పరిమాణానికీ సంబంధించిన ఈ నూతన గొప్ప ప్రమాణం అది వరకు నీవు పొందినదేదైనా దానంతటికన్న భిన్నంగా ఉంటుంది. నీవు సమర్పణగాకపోయినట్లయితే ప్రవేశించలేని మరోలోకం లోనికి, ఒక విస్తారతలోనికి ప్రవేశిస్తావు. ఒకనీటిబొట్టు సముద్రంలో పడినప్పటి లాగా ఉంటుంది. ఇంకా అది అచట తన ప్రత్యేకతను నిలిపి వుంచుకొంటే, అది ఒక నీటిబొట్టులాగానే గాని, అంతకు మించినది గాకుండా మిగిలి పోతుంది. అది సమర్పణ గాలేదు కనుక, చుట్టూ వున్న సమస్త అపరిమేయత చేత అణచివేయబడుతున్న ఒక చిన్ని బొట్టుగా మిగిలిపోతుంది. కాని సమర్పణ గావడం వల్ల అది సముద్రంతో యేకమౌతుంది. మొత్తం సముద్రపు స్వభావంలో శక్తిలో వైశాల్యతలో పాలు పంచుకొంటుంది.

CWM 3:114-15

సమర్పణ - ఆత్మార్పణ

దైవానికి తన జీవిత బాధ్యతనప్పగించటం గురించి తీసుకొన్న నిర్ణయం సమర్పణ. ఈ నిర్ణయం జరుగకపోతే యేదీ సాధ్యం గాదు. సమర్పణగాకపోతే, యోగం గురించి ఆలోచించే పనే ఉండదు. ప్రతిదీ దాని తర్వాతే సహజంగా లభిస్తుంది. ఎందుకనంటే మొత్తం ప్రక్రియ సమర్పణతోనే ఆరంభమౌతుంది.

జ్ఞానం ద్వారా లేక భక్తి ద్వారా సమర్పణగావచ్చు. దైవమొక్కటే సత్యం అని ఒక బలమైన ఘర్షణ దైవం లేకపోతే బ్రతుకలేననే ఒక ప్రకాశవంతమైన నమ్మకం ఉండవచ్చు. లేక ఈ మార్గమొక్కటే సుఖంగా, సంతోషంగా ఉంచే మార్గామనే అప్రయత్న సంవేదన ఉండవచ్చు, దైవానికి మాత్రమే యెట్టి మినహాయింపులు లేకుండా చెందిన వాడననే ఒక బలమైన అంతరాత్మిక వాంఛ వుండవచ్చు. "నేను నాకు చెందను" అని అనవచ్చు, అని నీ అస్తిత్వ బాధ్యతను పరమ సత్యానికి అప్పగించవచ్చు. ఆ పిదప ఆత్మార్పణ చోటు చేసుకొంటుంది. "మంచి, చెడు, అంధ, వివేక విభిన్న లక్షణాలు గల ఒక జీవిగా నేనిక్కడున్నాను. నేనెలా ఉన్నానో అలాగే నన్ను నీకర్పించుకొంటు న్నాను. నా ఉచ్ఛ నీచాలన్నింటితో సహా, పరస్పరం విరోధించే ప్రేరేపణలు, వైఖరులన్నింటితో నన్ను స్వీకరించు. నన్నేం చేయాలనుకొంటున్నావో అదే చెయ్యి". ఆత్మార్పణ జరుగుతున్నప్పుడు ప్రప్రథమంగా యేది నీలో యీ నిర్ణయం తీసుకుందో దానిచుట్టూ కేంద్రీయ అంతరాత్మిక సంకలం నీ అస్తిత్వాన్ని యేకద్రాటిపై నిలుపనారంభిస్తావు. స్వభావానికి సంబంధించిన తగాదా పడుతుంటే అంశాలన్నింటినీ సమన్వయ పరచవలసి వుంటుంది. వాటిని ఒక్కొక్కదాన్ని ఒకదానితర్వాత మరొకటిగా తీసుకొని కేంద్రీయ పురుషునితో యేకం చేయవలసి ఉంటుంది. ఒక అప్రయత్న కదలికతో నిన్ను నీవు దైవానికి అర్పించుకోవచ్చు. ఈ యేకీకరణ లేకుండా ప్రభావవంతంగా నిన్ను నీవు అర్పించుకోవడం సాధ్యం కాదు.

సమర్పణ, పవిత్రీకరణ

ఎంతగా యేకీకరణ జరిగితే అంతగా ఆత్మ - నివేదనను వాస్తవం చేసుకోగలుగుతావు. ఒకసారి గనుక ఆత్మ - నివేదన సంపూర్ణమైతే పవిత్రీకరణ దానిననుసరించి జరుగుతుంది. సాక్షాత్కార ప్రక్రియ మొత్తానికది మకుటం, శ్రేణీవ్యవస్థలో చివరి మెట్టు. దాని తర్వాత యిబ్బంది ఎంత మాత్రం వుండదు, అంతా సవ్యంగా మృదువుగా పరుగెడ్తుంది. సమగ్రంగా పవిత్రుడనైనానని ఒక్కసారిగా అనుకొనకుండా వుండడం మరిచిపోవద్దు. అటువంటి నమ్మకం కలిగించే భ్రమకు తరచుగా లోనవుతావు. ఎందుకనంటే ఒకటిరెండ్రోజులు అటువంటి బలమైన చలనం నీలో కలుగుతుంది. ప్రతిదీ ఇహ నుంచి ఆ జ్ఞానంతో మేలుకొని

సంకల్పించకుండా దానంతటదే అనుసరించి జరుగుతుందని ఆశించే వైపు దారితీస్తుంది. కాని వాస్తవంలో, కనీసంగా అయినా కొంచెం ఆత్మ తృప్తికి లోనైతే, నీ పురోగతిని నీవే వెనక్కు లాగిన వాడివౌతావు. ఎందుకనంటే, ఒకదానితో మరొకటి పోరాడే అసంఖ్యాక ధోరణులతో నీ అస్తిత్వం నిండి వుంది. విభిన్న మూర్తిత్వాలతో దాదాపు నిండివుంది అని కూడా చెప్పవచ్చు. వాటిల్లో ఒకటి తనను తాను అర్పించుకొంటే, యితరమైనవి తలెత్తి ఆ ఒప్పుదలను తిరస్కరించవచ్చు. "మమ్మల్ని మేము అర్పించుకోలేదు" అని గగ్గోలు పెట్టవచ్చు. పెట్టి వాటి స్వేచ్ఛ కోసం, తమను వ్యక్తం చేసుకొనడం కోసం రొద చేయనారంభిస్తాయి. అప్పుడు వాటిని సముదాయించి వాటికి పరమ సత్యాన్ని చూపించు. ప్రతి మూలమూలను శోధిస్తూ, తాము పైకి రావడానికి తమకు తగిన మానసిక క్షణం కోసం వేచి చూస్తూ వున్న నీలోని అరాచక అంశాలన్నింటినీ యెదుర్కొంటూ, నీ అస్తిత్వం మొత్తం చుట్టూ సహనంతో తిరిగి రావలసి ఉంటుంది. నీ మానసిక, ప్రాణిక, భౌతిక స్వభావం చుట్టూ పూర్తిగా ఒక చుట్టు తిరిగి ప్రతిదానినీ, తనను తాను దైవానికి అర్పితమయ్యేటట్లు ఒప్పించేటట్లు చేసి, తద్వారా ఒక పరిపూర్ణ ఏకీకృత పవిత్రీకరణ జరిగిన తరువాత మాత్రమే, నీ యిక్కట్లకు నీవు పూర్తి ముగింపు పలుకుతావు. జబౌవీ 3:126-27

వైరాగ్యం

గ్రంథాలలో వైరాగ్యాన్ని గురించి యెంతో చెప్పారు. నీ అధీనంలో వున్నవాటిని, త్యజించు, సంగత్వాలను త్యజించు, కోరికలను త్యజించు అని చెప్పారు. దేన్నైనా త్యజించవలసి వున్నంత కాలం, యీ మార్గంలో లేనివాడవే అవుతావనేది నా అభిప్రాయం. ఎందుకనంటే, విషయాలను అవి వున్నట్లు వున్నవిగా చూచినపుడు వాటి యెడల పూర్తిగా యేవగింపు చెందకపోతే, వాటిని త్యజించే కృషి చేయవలసి వున్నంత కాలం, అతి మానస సాక్షాత్కారానికి నీవు సంసిద్ధంగా లేవన్నమాట. అధి మనసు నిర్మాణాలు - అది నిర్మించిన ప్రపంచం, అది ఆధారభూతంగా వున్న ఇప్పటి క్రమం ఇంకా నీకు సంతృప్తి కలిగిస్తుంటే, ఆ సాక్షాత్కారంలో నీవు పాలుపంచుకోగలవని ఆశించకు. అటువంటి ప్రపంచం రోత పుట్టిస్తున్నదని భరించలేకపోతున్నానని, సమ్మతించ లేకపోతున్నానని తెలుసుకొన్నప్పుడు మాత్రమే, నీవు చేతన పరివర్తనానికి తగిన వాడివవుతావు. అందుచేతే నేను వైరాగ్యానికంత

ప్రాముఖ్యతనివ్వను. త్యజించడం అంటే, నీవు దేనికి విలువనిస్తున్నావో దానిని వదలి వేయడమన్నమాట, దేనిని అట్టేపెట్టుకోవడం మంచిదని భావిస్తున్నావో దానిని విడిచి వేయడమన్నమాట. దానికి విరుద్ధంగా, యీ ప్రపంచం అందవిహీనంగా వుంది, దీనికి మతి లేదు, కర్కశంగా వుంది, భరించలేనంత బాధామయ స్థితిలో నిండిపోయి ఉంది అనే సంవేదన వుండాలి. ఒకసారి యీ సంవేదన కలిగితే సమస్త భౌతిక, సమస్త మానసిక చేతన, పదార్థ సంబంధ సమస్త చేతన, అదలా ఉండకూడదనుకొనే చేతనంతా, పరివర్తన జరగాలని "నాకు మరోదే కావాలి - సత్యమైనది, సుందరమైనది, ఆనందమూ, జ్ఞానమూ, చేతన నిండుగా వున్న మరేదో కావాలి అని ఆక్రందిస్తాయి". ఇచ్చట వున్న సమస్తం ఒక అంధకార చేతనా సంద్రంలో తేలియాడుతోంది. కాని నీ సమస్త సంకల్పంతోనూ, సమస్త చేతనతోనూ, సమస్త ఆకాంక్ష తీవ్రతతోనూ దైవాన్ని కోరుకొన్నప్పుడు అది తప్పకుండా ప్రాప్తిస్తుంది. కానీ కేవలం ప్రపంచాన్ని మరమ్మత్తు చేసి బాగుచేయడం కాదు. ప్రభుత్వం మారాలని, సాంఘిక సంస్కరణ, పరోపకార కార్యక్రమం జరగాలని తద్వారా ప్రపంచాన్ని మెరుగుపరచగలమని నినదించే జనం వున్నారు. ఒక నూతన ప్రపంచాన్ని, ఒక యధార్థ ప్రపంచాన్ని, పరమసత్య చేతన ప్రకటనగా వుండే ప్రపంచాన్ని మనం కోరుతున్నాం. అది యెంత త్వరగా జరిగితే అంత మంచిది, అది తప్పక జరగాలి!

అది ఏదేమైనప్పటికీ, విషయగత పరివర్తన అంటే వ్యక్తి అంతరంగిక పరివర్తన మాత్రమే కాదు. మొత్తం భౌతిక జీవితం కూడా రూపాంతరం చెందాలి. మనలో కేవల పరివర్తనాన్ని మాత్రమే పదార్థ ప్రపంచం కోరడం లేదు.

CWM 3:128-29

మన నినాదం, సహిష్ణుత

సహిష్ణుత అనేది నీ నినాదమగుగాక. పితూరీ చేయకుండా వుండి, మహా ఘనకార్యాన్ని సాధించడానికి అవసరమైన సకల స్థితులలోనూ జీవించడం జరగాలని జీవ-శక్తికి అంటే నీ ప్రాణిక అస్తిత్వానికి బోధించు. దేహం చాలా సహనం కల సేవకుడు, భారం మోస్తున్న మచ్చికైన జంతువులా, పరిస్థితి ఒత్తిడినది భరిస్తుంది. ఎప్పుడూ గొణుగుతూండేది, అసౌకర్యంగా ఉండేది అనేది ప్రాణిక అస్తిత్వం. ఎంతటి దాస్యానికి, చిత్రహింసకు భౌతికాన్ని అది గురిచేస్తుందో చెప్పలేం. నిర్హేతుక తన చిత్త చాంచల్యానికనుగుణంగా ప్రతిదీ మారిపోవాలని పట్టుబడ్తూ తనవ్యామోహాలకు, మోజులకు, దయనీయమైన దేహాన్ని మెలిపెడ్తుందో, వికృతం చేస్తుందో! సహిష్ణుత అసలు

సారమేమిటంటే, ప్రాణికం తన నిలకడలేని యిష్టాయిష్టాలను, స్థిరంగా నిలుపుకోగలిగేటట్లు చేయడం. ఇతరులు నీ యెడల అమర్యాదకరంగా ప్రవర్తించినా లేక నీ సుఖానికంతరాయం కలిగించేదేదైనా జరిగినా, కలత చేయడానికి బదులుగా సంతోషంగా ఉండాలి. ఏదీ నిన్ను కొంచెం కూడా కలవరపెట్టకుండా ఉండాలి. ప్రాణికం, తన అల్ప యిబ్బందులను, అట్టహాసంగా అతిశయింపజేస్తూ చెప్పబోతున్నపుడు ప్రపంచంలో అనేకమంది కంటే నీవెంత సంతోషంగా వున్నావో చెప్తూ వాటిని పట్టించుకోవడం మానెయ్యి. గత యుద్ధంలో పోరాడిన సైనికులు ఎటువంటి పరిస్థితులలో జీవించవలసి వచ్చిందో ఒక్క క్షణం ఆలోచించు. అటువంటి కష్టాలను గనుక భరిస్తే, నీ అసంతృప్తుల పూర్తి అవివేకాన్ని గ్రహించగలుగుతావు. అయినప్పటికీ నీవు కష్టాలు పడాలని నేననుకోవడం లేదు. నేను కోరేదేమంటే నీ జీవితానికి సంబంధించిన విలువలేని చిన్నిచిన్ని యిబ్బందులను సహించడం నువ్వు నేర్చుకోవాలని మాత్రమే.

సహిష్ణుత లేకుండా గొప్ప విషయాలేవీ సాధించబడవు.

CWM 3:136

విశ్వాసం

బాహ్య చేతన అవగాహన, అంతరాత్మిక అవగాహనను తిరస్కరించవచ్చు. కాని అంతరాత్మకు యథార్థమైన జ్ఞానం వుంది. అంతఃస్ఫురిత సహజాతాత్మిక జ్ఞానం. "నాకు తెలుసు కాని కారణాలు చెప్పలేను. కాని నాకు తెలుసు" అని అది అంటుంది. ఎందుకనంటే దాని జ్ఞానం అనుభవం మీద, లేక యథార్థమని ఋజువు చేసిన దానిమీద ఆధారపడిన మానసిక జ్ఞానంకాదు. ఋజువులుచూపించిన తర్వాత గూడ అది నమ్మదు. విశ్వాసం అనేది అప్పటికప్పుడు అప్రయత్నంగా, సరాసరిగా జరిగిన అంతరాత్మ చలనం. దానిని తిరస్కరిస్తూ మొత్తం ప్రపంచమంతా కలిసి, వేలకొలది ఋజువులు చూపినప్పటికీ అది ఒక ఆంతరిక జ్ఞానం ద్వారా తెలుసుకొంటుంది. దేనికైనా సరే యెదురు నిలువగల, తాదాత్మ్యతా అవగాహన వల్ల, అపరోక్ష అవగాహన వల్ల అది తెలుసుకుంటుంది. అంతరాత్మ జ్ఞానం, ఘనిష్టమైనది, స్పర్శనీయమైనది, ఒక బండరాయిలాంటిది. దానిని వ్యక్తి, మానసికంలోనికి, ప్రాణికంలోనికి, భౌతికంలోనికి కూడా తీసుకురావచ్చు. నిజంగా పర్వతాలను సైతం కదలించివేయగల సమగ్ర విశ్వాసం అవుతుంది నీది. "ఇదిలా కాదు"

అని చెప్పేదేదీ నీ అస్తిత్వంలో ఉండకూడదు, లేక పరీక్షిద్దాం అనేది కూడా ఉండగూడదు. ఎంత కొంచెంగానైనా అర్థనమ్మకముంటే అది వ్యవహారాన్ని పాడు చేస్తుంది.

విశ్వాసం గనుక సమగ్రమూ, అచంచలమూగాకపోయినట్లయితే పరాత్పరుడెలా అభివ్యక్తం అవుతాడు? స్వయంగా విశ్వాసం తనకు తానుగా సదా అచంచలం - అది దాని అసలైన స్వభావం. ఎందుకనంటే అలా గాకపోతే అది అసలు విశ్వాసమే గాదు. అంతరాత్మిక చలనాన్ని మనస్సు, లేక ప్రాణికం, లేక భౌతికం అనుసరించకపోవడం జరుగవచ్చు. ఒక మనిషి ఒక యోగి దగ్గరకు వెళ్ళినపుడు, ఈ వ్యక్తి తనను గమ్యానికి చేర్చగలడు అనే విశ్వాసం ఆకస్మికంగా కలుగవచ్చు. ఆ యోగికి అందుకుతగిన జ్ఞానం వున్నదా లేదా అనేది వెళ్ళిన వానికి తెలియదు. ఒక అంతరాత్మిక ఘాతాన్ని (దెబ్బను) సంవేదించి, తన గురువును కలుసుకొన్నానని తెలుసుకుంటాడు. సుదీర్ఘ మానసిక పరిగణనల తర్వాత, లేక అనేక మహిమలు చూచిన తర్వాత గాని నమ్మడం అనేది జరుగదు. మనకుండి తీరవలసిన అర్హత గలది ఈ విధమైన విశ్వాసం మాత్రమే. వాదించడం మొదలుపెడ్తే నీ భవిష్యత్తునెప్పుడూ కోల్పోతూనే ఉంటావు.

CWM 3:152 - ది మదర్

నీ అనుభవం ఏ రకమైనదైనా కావచ్చు. దానిలో భయానికి చోటు ఇవ్వరాదు. ఒక స్థిరమైన ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలి. అంతేగాక ఏది జరగవలసి ఉ ందో అదే జరుగుతుంది అనే భావన కలిగి ఉండాలి. ఒకసారి నీవు నీ మార్గాన్ని ఎంచుకున్నాక దాని పర్యవసనాలన్నిటిని ధైర్యంగా స్వీకరించ డానికి సిద్ధంగా ఉండాలి. ఒకసారి ఒక మార్గాన్ని ఎంచుకుని మళ్ళీ తిరిగి వెనక్కు పోయి, మళ్ళీ రావడం మళ్ళీ వెనక్కు పోవడం, ఎల్లప్పుడూ సందేహిం చడం, ఎల్లప్పుడూ భయపడుతూ ఉండడం ఇలా మనలో ఒక సమన్వయం లేకుండా ఉండే స్థితిని సృష్టించుకోవడం అభివృద్ధిని నిరోధించడమే కాక మనసులో, ప్రాణికంలో, అనేక రకాల అలజడికి, శరీరంలో అసౌకర్యానికి, అనారోగ్యానికి కారణమవుతుంది.

CWM 3:91 - శ్రీమాత

సరైన వైఖరి

ఇది నిజమా... ఎల్లప్పుడూ జరిగేది ఏదైనా ఉత్తమమైనదేనా? జరిగిందంతా మరోవిధంగా గాక అలాగే జరిగి తీరవలసి ఉన్నదే అనేది సుస్పష్టం. సార్వత్రిక నిర్ణయాత్మకత ద్వారా ఇది జరగవలసి ఉంది. కానీ మనము, అది జరిగిన తర్వాత మాత్రమే చెప్పగలము. ముందు కాదు. సమస్యల విషయానికొస్తే జరిగేది ఏదైనా ఉత్తమమైనదే, ప్రత్యేకమైన సమస్యే. ఆ ప్రత్యేకత ఒక జాతికి సంబంధించినదైనా కావచ్చు. లేదా ఒక వ్యక్తికి సంబంధించినదైనా కావచ్చు. అన్నీ వ్యక్తిగత వైఖరిపై ఆధారపడి ఉంటాయి. అయితే జరుగబోయే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీవు సాధ్యమయ్యే అత్యున్నత వైఖరిని ఎంచుకోవచ్చు. అంటే, నీవు నీ చేతనను అందుబాటులో ఉన్న అత్యున్నత చేతనతో కలిపినట్లయితే, ఆ సందర్భంలో నీకు జరిగింది ఉత్తమమైనదని నీవు ఖచ్చితంగా గ్రహించవచ్చు. కానీ నీవు ఈ అత్యున్నత చేతన నుండి అధో చేతనకు పడిపోయిన వెంటనే, అప్పుడు నీవు నీ ఉత్తమ చేతనతో కలిపినట్లయితే, ఆ సందర్భంలో నీకు జరిగింది ఉత్తమమైనదని నీవు ఖచ్చితంగా గ్రహించవచ్చు. కానీ నీవు ఈ అత్యున్నత చేతన నుండి అధోచేతనకు పడిపోయిన వెంటనే, అప్పుడు నీవు నీ ఉత్తమ చేతనలో లేవు అనే సాధారణ కారణం వలన, అది స్పష్టంగా ఉత్తమమైనది కాదు అని నీకు అనిపిస్తుంది. ప్రతి ఒక్కరి తక్షణ ప్రభావ పరిధిలో సరైన వైఖరి ఎలాంటి పరిస్థితుల్లోనైనా లాభపడే శక్తి మాత్రమే కాదు, ప్రతికూల పరిస్థితిని సైతం మార్చగల శక్తిగలదని నేను ధృవీకరించి చెప్పగలను. ఉదాహరణకు ఒక వ్యక్తి నిన్నుచంపడానికి వచ్చినప్పుడు నీవు సాధారణ చేతనలో వుండి భయపడినట్లయితే, అతను వచ్చిన పనిని చేయడంలో విజయం సాధిస్తాడు. కానీ నీవు బాగా భయంతోనైనా సరే భగవంతుని సహాయం కోసం ప్రార్థన చేసినట్లయితే అతను నిన్ను చంపకుండా చిన్నగాయం చేసి వదిలి వేయవచ్చు. నీకు సరైన వైఖరి ఉండి నీ చుట్టూ ఉన్న పరిసరాలలోని దైవిక ఉనికి గురించి పూర్తిగా స్పృహ ఉంటే, అతను నీకు వ్యతిరేకంగా వేలు కూడా ఎత్తిచూపలేడు. సరైన వైఖరి శక్తిని గురించి నా దగ్గర అసంఖ్యాక ఉదాహరణలు ఉన్నాయి. ఒకే ఒక్క వ్యక్తి సరైనవైఖరితో విపత్తుల నుండి ప్రజలను రక్షించడాన్ని నేను చూశాను. కానీ సరైన వైఖరి ఉన్నతంగా మాత్రమే ఉండి, బాహ్య శరీరాన్ని దాని సాధారణ ప్రతిచర్యలను వదిలి వేయకూడదు. “దేవుని చిత్తం నెరవేరనివ్వండి” అని నీవు ఉన్నతంగా ఆలోచిస్తే కూడా నీవు చంపబడవచ్చు.

ఎందుకు అంటే, నీ బాహ్య శరీరం దివ్యత్వం లేకుండా ఉండి, భయంతో వణుకుతూ ఉండడం వల్ల అలా జరుగుతుంది. అసలు విషయం ఏమిటంటే బాహ్య శరీరం నిజమైన చేతనతో, కొంచెం భయం కూడా లేకుండా, దైవిక శాంతితో నిండి ఉంటే అప్పుడు నిజంగా ప్రమాదమే లేదు.

ఊహ శక్తి

ఊహ నిజంగా మానసిక నిర్మాణ శక్తి. ఈ శక్తిని దైవిక సేవలో ఉంచినప్పుడు అది నిర్మాణాత్మకమైనది మాత్రమే కాదు సృజనాత్మకమైనది కూడా. అయితే అవాస్తవ నిర్మాణం అనేదే లేదు. ఎందుకంటే ప్రతి ఊహ కూడా మానసిక తలాలలోని వాస్తవికతే. ఉదాహరణకు నవల కథాంశం అంతా భౌతికం నుండి స్వతంత్రంగా ఉన్న మానసిక తలాలలో ఉంటుంది. మనమందరము కూడా ఎంతోకొంత మేరకు నవలా రచయితలమే. మానసిక తలాలలో రూపాలను తయారుచేయగల సామర్థ్యం ఉన్నవారమే. వాస్తవానికి మన మెరుగైన జీవితం మన ఊహల ఉత్పత్తియే. ప్రతిసారీ నీవు అనారోగ్యకమైన రీతిలో నీ ఊహలో మునిగిపోయి, నీ భయాలకు, ప్రమాదాలకు, దురదృష్టాలకు ఒక రూపాన్ని ఇస్తున్నావ్ అంటే నీవు నీ భవిష్యత్తును అణగదొక్కుతున్నావన్నమాటే. మరోవైపు నీవు ఆశావాదం వైపు మరింతగా మళ్లితే, లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి నీకు ఎక్కువ అవకాశం ఉంటుంది. మానసిక నిర్మాణ శక్తి యోగంలో కూడా చాలా చక్కగా ఉపయోగపడుతుంది. నీ మనస్సును దైవ సంకల్పంతో ఏకీకృతం చేసినపుడు, అతి మానస సత్య అవరోహణ ప్రారంభమవుతుంది. ఇది మనస్సు, ఉన్నత స్థాయి కాంతుల మధ్య ఉండే పొరల ద్వారా జరుగుతుంది. ఒకవేళ, అది మనస్సును చేరినపుడు, అక్కడ రూపాలను తయారు చేసే శక్తిని కనుగొన్నట్లు అయితే, అది చాలా సులువుగా సాకార రూపం తీసుకొని, నీలో సృజనాత్మకత శక్తిగా నిలిచి ఉంటుంది. అందుకని నేను నీకు చెప్పేదేమిటంటే, ఎన్నటికీ విచారానికి లోనుగావద్దు, నిరాశ పడకూడదు. నీ ఊహను ఎల్లప్పుడూ ఆశాజనకంగా ఉండనివ్వు. ఉన్నత సత్యం తెచ్చే ఒత్తిడికి ప్రతిగా ఆనందంతో కూడిన నమ్యతను కలిగి ఉండు. అందువలన దీని తర్వాత అవసరమైన నిర్మాణాలతో ఉన్న నిన్ను కనుగొని, అది సృజనాత్మకత కాంతితో నిన్ను నింపవచ్చు. అత్యున్నత దివ్య సత్యపు

సృజనాత్మక వెలుగును పట్టి ఉంచుకొనడానికావశ్యకమైన రూప నిర్మాణంతో నీవు నిండి వున్నావని కనుగొంటుంది.

ఊహ ఒక చాకులాంటింది. దానిని మంచి కోసము, చెడు కోసమూ కూడా ఉపయోగించవచ్చు. నీవు ఎప్పుడూ రూపాంతరం చెందబోతున్నాను అనే ఆలోచనలను, అనుభూతులను కలగి ఉంటే, యోగ ప్రక్రియకు సహాయం చేస్తున్నావన్నమాటే. ఒకవేళ, దీనికి విరుద్ధంగా నీవు నిరుత్సాహంతో ఉంటూ ఆత్మసాక్షాత్కారానికి నేను తగిన వ్యక్తిని కాదు అని అనుకుంటూ ఉంటే నిన్ను నీవు విషపూరితం చేసుకున్నట్లే. ఈ చాలా ముఖ్యమైన నిజాన్ని దృష్టిలో పెట్టుకొని నేను అవిశ్రాంతంగా పట్టుదలతో నీకు చెప్పేది ఏమిటంటే ఏది ఎలా అన్నా జరగనివ్వు, కానీ నీవు మాత్రం నిరాశ చెందవద్దు. నీవు చేస్తున్న పనిలో తప్పక విజయాన్ని సాధించగలవు అనే స్థిరమైన ఆకాంక్ష, పమ్మకంతో జీవించు. శ్రీ అరవిందులపై నీకున్న విశ్వాసం ద్వారా ఊహాశక్తిని రూపొందించుకోగలవు. అటువంటి ఆకాంక్షతో కూడిన నమ్మకమే కదా, శ్రీ అరవిందుల పనిని చేయగలిగేది. ఆ పని కేవలం రూపాంతరీకరణ మాత్రమే కాదు, అత్యుత్తమ విజయానికి చివరి మెట్టు కూడా. దానిని శ్రీ అరవిందులు అతిమానస ప్రపంచం అన్నారు. మనం ఉన్నది అటువంటి ప్రపంచాన్ని ఇప్పుడే భూమి మీదకి తీసుకురావడానికి కాదా?

కష్టాలు - దైవకృప

మీరు ఎదుర్కొనే కష్టం మీరు పొందే విజయాన్ని సూచిస్తుంది. ఆ విజయం మీ యోగంలో ఒక ఉదాహరణగా తయారవుతుంది. ఈ కష్టాన్నే దాని వ్యతిరేకత అయిన, కేవల విస్తారత విజయంగా మార్చగల శక్తి కూడా నీకున్నదని అర్థం. అటువంటి స్వార్థం ఉన్నప్పుడు, ఎంతోకష్టమైనది కూడా ఆ కష్టానికి వ్యతిరేకంగా పనిచేసి, పూర్తిగా విజయంగా మార్చే శక్తి కూడా మీకు ఉంటుంది. ఏదైనా సాక్షాత్కరింపజేసుకొనడానికి ఉన్నప్పుడు, మీలో కేవలం దానికి విరుద్ధమైన లక్షణం కూడా ఉంటుంది. లోపాన్ని, కష్టాన్ని ముఖాముఖిగా ఇలా అంటు 'అయ్యో! నేను అలా ఉన్నాను! ఎంత భయంకరంగా ఉంది అది" అయితే ఈ పరిస్థితి ఎంతవరకు నిజమో చూడాలి. మీకు మీరే ఇలా చెప్పుకోండి. "నా కష్టం నేనుచివరికి దేనికి ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నానో నాకు స్పష్టంగా చూపిస్తోంది. దానిని

సంపూర్ణంగా నిరాకరించాలంటే మరో చివరలో వున్న నాణ్యతను చేరుకోవాలి. ఇది నా మహాకార్యం". సాధారణ జీవితంలో కూడా కొన్నిసార్లు మనకు విరుద్ధమైన అనుభవం ఉంటుంది. ఒక పిరికివాడు, పరిస్థితుల ముందు ధైర్యం లేనివాడు కూడా చాలా భరించగలడని నిరూపించగలడు. భగవంతుని కాంక్ష కలిగిన వ్యక్తికి, అతని ముందు ఎప్పుడూ ఉండే కష్టమే తన వ్యక్తిగత పద్ధతిలో భగవంతుడిని పొందే ద్వారంగా మారుతుంది. అది దైవ సాక్షాత్కారానికి అతని ప్రత్యేక మార్గం. ఎవరికైనా వంద కష్టాలు ఎదురైతే, అతనికి అపారమైన సాక్షాత్కారం ఉంటుందని అర్థం. వాస్తవానికి, అతనిలో ఓర్పు, సహనం ఉన్నాయి. లోపాలను దహిస్తూ ఆకాంక్షాగ్ని జ్వాలని అతను రగిలిస్తాడు. గుర్తుంచుకోండి. దైవకృప సాధారణంగా మీ కష్టాల నిష్పత్తిని బట్టి ఉంటుంది.

CWM 3:143 -శ్రీమాత

ప్రతి ఉదయం మీరు లేచినప్పుడు, మీ రోజును ప్రారంభించే ముందు ప్రేమాభిమానాలతో, కృతజ్ఞతతో ఈ గొప్ప కుటుంబాన్ని అభినందించండి. ఎల్లప్పుడూ ఒకేలా ఉండే ఈ మానవ జాతి రక్షకులుగా, మార్గదర్శకులుగా, బోధకులుగా తమ సోదరులకు అద్భుత వినమ్రత గల సేవకులుగా పరిపూర్ణత అనే నిట్టనిలువు మార్గంలో అధిరోహించడానికి సహాయం చేయడానికి వచ్చారు, కాలం అంతమయ్యే దాకా వస్తూనే ఉంటారు. ఈ ఏకాగ్రతతో ఎన్నో ప్రయోజనకరమైన ప్రభావాలను త్వరలోనే అనుభవిస్తారు. మీ పిలుపుకు వారి సన్నిధి ప్రతిస్పందిస్తున్నట్లు మీరు అనుభూతి చెందుతారు. వారి కాంతి ప్రేమలతో నిండిపోతారు. అప్పుడు కొంచెం బాగా అర్థం చేసుకోవడానికి, మరికొంత ప్రేమించడానికి, ఎక్కువ సేవ చేయడానికి రోజువారీ ప్రయత్నం మరింత ఫలవంతంగా అదే సమయంలో సులభంగా ఉంటుంది. మీరు ఇతరులకు చేసే సహాయం మరింత ప్రభావవంతంగా మారుతుంది. మీ హృదయం అచంచలమైన ఆనందంతో నిండిపోతుంది.

CWM 2:115-16 - శ్రీమాత

కేవలం నీ ఆకాంక్ష మాత్రమే చాలు; శ్రీమాతను అనుసరించడానికి

సిద్ధంగా వుంటావు. ఆమె ఇచ్ఛకు, విరుద్ధమైన దానినంతా తిరస్కరించు, ఆమెను నీలో పనిచేయనివ్వు. అదేవిధంగా నీవు నీ కార్యక్రమాలనన్నీ శ్రీమాత కార్యక్రమాలుగా భావిస్తావు. ఆమె శక్తియే నీకు అటువంటి శక్తిని ఇచ్చిందని విశ్వసిస్తావు. ఈ విదంగా మనసును సిద్ధం చేస్తే క్రమంగా నీకు అవగాహన పెరిగి, విజ్ఞానం వికసిస్తుంది. అందువలన శ్రీమాత అనుగ్రహాన్ని పొందటానికి మానసికాన్ని తెరచి ఉంచు. అది సరియైన అధీనంలో ఉండడం వలననూ, నీవు ఆమె అనుగ్రహాన్ని పొందగలవు.

మానసికంగా వికసించి గ్రహించటానికి సంసిద్ధంగా ఉండడం వలన సాధనకు కావలసినదంతా సమకూరుతుంది. అదే అసలు విషయం. సాధనకు మూలమైన రహస్యం.


వికసించనిదేదీ నీలో లేదు. కాని ఉన్న వికాసాన్ని ఎల్లప్పుడూ విస్తృతం చేసుకుంటూ ఉండాలి. నీ గ్రహణ శక్తి పరిపూర్ణం కావాలి. నిజానికి ఈ పరిపూర్ణత కూడా శ్రీమాత అనుగ్రహం మీదనే ఆధారపడి ఉంటుంది. కాని ఇప్పటిలాగనే ఎల్లవేళలా విశ్వాసంతో అప్రమత్తుడనై అంకితభావంతో ఉండాలి.

శ్రీ అరవిందులు నీ లేఖకు జవాబు వ్రాస్తూ, నీవు శ్రీమాతనే ధ్యానించాలనీ, ఆమెకు నీ జీవితాన్నంతా సమర్పించాలనీ సూచించారు. ఆమె నామాన్ని నీవు జపం చేయవచ్చు. నీ ఉనికిని మార్చి, నీ తత్వాన్ని పరిశుద్ధం చేయమని ఆమెను ప్రార్థించాలి.

శ్రీమాత ప్రశాంతత.... ఆమె శాంతి స్థిరతల క్రిందికి పిలువడంపై కేంద్రీకరించి, క్రమంగా ఆమె వెలుగును, శక్తినీ, ఆనందాన్నీ పొందాలి. అవి మెదడుకు, ఊర్ధ్వంలో ఎల్లప్పుడూ ఉంటాయి. మానవ మేధస్సుకు అవి అతీతం. కేంద్రీకృత ఆకాంక్ష వలన అవి అతని యెరుకలోకొస్తాయి. ఆధార భూమికను జాగృతం చేసి, మనః ప్రాణదేహాలలో ఊర్ధ్వ మానస ప్రభావాన్ని ప్రవేశింపజేసే మార్గం సుగమం చేస్తుంది.

శ్రీమాతవైపుగా చేతనను తెరచియుంచడానికి నీ అంతరంగంలోనూ, బాహ్యంలోనూ సంసిద్ధుడవుగా ఉండాలి. యధార్థంగా అన్ని విషయాలు ఆమెకు నివేదించాలి. నీ భావాలు ఉన్నవి ఉన్నట్లుగా వివరించటానికి సంకోచించవద్దు. అప్పుడే నీవు సంసిద్ధతపై యున్నావని అనుకోవచ్చు. ఈ స్థితి నీకు సహాయకారిగా ఉంటుంది.

CWSA 32:26 - శ్రీ అరవిందులు



నీ చిత్తాన్ని శ్రీమాత వైపుగా తెరచి యుంచటమే సంపూర్ణ సాధన

ఈ అనుభవం కలగటానికి చాలాకాలం పట్టవచ్చు. నిరుత్సాహ పడకుండా మనో వికాసాన్ని కొనసాగించటమే కర్తవ్యం.

శ్రీమాతపై పూర్తి విశ్వాసంతో పూర్తి వికాసాన్ని పొందటమే అత్యుత్తమ మార్గం.

ప్రశ్న : ఓ మాతా, ఎంతకాలము నీవు నా నుండి దూరంగా ఉంటావు? నేను నీ బిడ్డను కానా?

సమాధానం : శ్రీమాత నీలోనే ఉన్నారు. నీ నుండి ఎప్పుడూ దూరంగా లేరు. నీ మానసం వికసించి తెరుచుకొని యుంటే ఆమెను నీలోనే దర్శించగలవు.

కోరిక : మధుమయీ, నన్ను నీలో చేర్చుకో!

సమాధానం : శ్రీమాతవైన శాంతికి, ఆనందానికి వికసిత మానసంతో విప్పారిన పుష్పంలా తెరుచుకొని సిద్ధమై ఉండు. నీవు నీ అంతరంగంలో జీవిస్తావు.

అంతరాత్మిక కేంద్రాన్ని తెరవటం సులభమే. కానీ అహం కేంద్రాన్ని సంకుచితం చేయాలి. శ్రీమాత పట్ల భక్తిని దృఢతరం చేయాలి. ఆధ్యాత్మికం వలన కలిగిన నమ్రత, అణుకువలతో ఆమెపై ఆధారపడాలి. అది అవసరం.

CWSA 3:154,63 — *- శ్రీ అరవిందులు*

Vol. 52, No. 10
November 2022

Date of Publication
1st November 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao


Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

డిశంబర్ 2022



అమృతత్వానికై అన్వేష


విషయ సూచిక

సంపాదకీయం

జననం - మరణం

జననం, మరణం - మరణం, జననం అనే మాటలుయుగాల నుండి మన ఆలోచనను చేతనను ప్రభావితం చేస్తూ వచ్చాయి. పైగా అవి స్థిరమైన రెండు వ్యతిరేకతలుగా కన్పించాయి. కానీ యెంతో కాలం నుండి కన్పించకుండా దాగి వున్న పుటలు మనం కలనైనా కనలేని సత్యాలను బహిర్గతం చేస్తూ తెరుచుకున్నాయి. వున్నది జీవితం మాత్రమే లేక మారు వేషం ధరించిన జీవితమే మృత్యువు - జీవనం అంటే యేమిటో ఆశ్చర్యంతో మనం తెలుసుకునేంతవరకు జీవితం ఒక అల్పకాలిక మృత్యువు.

- అనువాదం కె.వి. రావు.



మరణ భయం

మన జీవితాల ద్వారా ఇచ్ఛానుసారం మృత్యువు సంచరిస్తుంది.
మన ప్రతి ఉచ్ఛ్వాసంతో మృత్యువు ముచ్చటిస్తూనే ఉంది.
భయమేల ఆమె అంటే? చూడు ఆమె నగుమోము
మనోరంజకమైన సోయగపు వెలుగుతో ఎరుపెక్కిన
పుష్పాల సేకరించు దయార్ద్ర, ప్రేమాన్విత కన్నె వసంత చినుకులతో
ప్రక్షాళనమైన మధురోద్యానములు.
దీనికా నీవు భయపడేది? తేజోమయ యువ సేవకురాలు
మన అంతరాత్మలకు కాంతిమయ లోకాల తెరిచేటి యామె
మెలిపెట్టబడిన శాఖ అనుభూతి చెందు బాధ కారణమా?
అతి సున్నిత హస్తాలు దాని వైభవాన్ని దొంగిలించ
కుసుమరహిత రెమ్మ నిరుత్సాహియై తలవాల్చిన
ఎంతో సుందరమైన ఇప్పటి దారుణ స్థితి కారణమా?
లేక నిన్ను ధైర్యంచాలని వారి చలింపజేసే ప్రవేశ ద్వారపు భీతిల్లజేయు
కర్కశ స్వరమా?

శాశ్వతుని ద్వారం ముందు వైవాహిక దుస్తులతో వేచి వుండుటకు మన వసనాలను మార్చుకొనుటే మృత్యువంటే.

CWS 2:219.

మృత్యుభీతి, దానిని జయించు నాలుగు పద్ధతులు

భయం ఒక గొప్ప అవరోధం

మనిషి పురోగమన దారిలోని, బహుశా ఒక గొప్ప అవరోధం భయం. భయమనేది, బహు పార్శ్వాలు గలది. బహు రూపాలు గలది. తనను తానే వ్యతిరేకించేది. కుతార్కికం, నిర్హేతుకమైనది. తరచుగా, హేతుబద్ధం కానిది. భయాలన్నింటికన్న అత్యంత సూక్ష్మం, అత్యంత స్థిరంగా అంటిపెట్టుకొని వుండేది మరణభయం. ఉప చేతనలో బాగా లోతుకు చొచ్చుకుపోయిన వ్రేళ్ళు గలది. దానిని తొలగించడం సులభం కాదు. పరస్పరం అల్లుకుపోయిన అనేక అంశాలతో అది తయారైందనేది స్పష్టం. చేతన నిరంతరాయంగా కొనసాగేందుకు, నిత్యమై ఉండేందుకు, తనను తాను నిలబెట్టుకోవాలనే భావన, తెలియని దానిని చూచి ముడుచుకుపోవడం, ఆశించని దాని వల్ల, ముందుకు చూడలేని దాని వల్ల కలిగే అసౌకర్యం అనేవి ఆ అంశాలు. బహుశా, మృత్యువు అనివార్యం కాదనీ, కొన్ని షరతులను నెరవేరిస్తే, దానిని జయించవచ్చుననే సహజాతం వీటన్నింటి వెనుక జీవ కణాల లోతులలో దాగి వుండవచ్చు. నిజం చెప్పాలంటే ఆ విజయాన్నిసాధించడానికి స్వయంగా భయమే ఒక గొప్ప అవరోధం. ఎందుకనంటే, దేనికి భయపడతామో దానిని జయించలేం. అదీగాక మృత్యువుకు భయపడే వాడు అదివరకే మృత్యువుచే జయించబడ్డాడు.

ఈ భయాన్నధిగమించడం యెలా? దీని కోసం అనేక పద్ధతుల్ని ఉపయోగించవచ్చు. ఈ మన కృషిలో మనకు సహాయపడే కొన్ని ప్రాథమిక అవగాహనలు మనకవసరం. ప్రాణం ఒక్కటే, అది అమరం అనేది, ప్రప్రథమ అత్యంత ముఖ్యమైన విషయం. రూపాలనేకం, అవి మారుతుంటాయి, పెళు సైనవి ఈ జ్ఞానాన్ని మనసులో, శాశ్వతంగా భద్రంగా ఉండిపోయేట్లు ప్రతిష్ఠించాలి. ప్రతి రూపం నుండి స్వేచ్ఛ పొందినటువంటి కాని సమస్త రూపాలలో అభివ్యక్తమయ్యేటటువంటి శాశ్వత ప్రాణంతో సాధ్యమైనంతగా తన చేతనను మమేకం చెయ్యాలి. సమస్య ఉంటూనే ఉంటుంది గనుక దానితో తలపడడానికి, అనివార్యమైన ఒక మనోతాత్త్విక ఆధారాన్ని మనకందిస్తుంది. సమస్త భయానికి అతీతంగా ఆంతర అస్తిత్వం చాలినంత జ్ఞానం పొంది వున్నప్పటికీ, భయమనేది యింకా దేహ జీవకణాలలో

అస్పష్టంగా, అప్రయత్నంగా, హేతుబుద్ధి కందనంత ఆవలగా, సాధారణంగా దాదాపు అచేతనంగా దాగి ఉంటూనే ఉంటుంది. ఇదిగో ఈ అస్పష్ట లోతులలో దానిని కనుగొని, చేజిక్కించుకొని, దానిపై జ్ఞాన నిశ్చాయకతలకు సంబంధించిన వెలుగును ప్రసరింపజేయాలి.

ప్రాణం మరణించదు, రూపాలు మాత్రమే కరిగిపోతాయి.

ప్రాణం మరణించదు. రూపం అదృశ్యమైపోతుంది. ఇదిగో యీ విధంగా రూపం అదృశ్యమవ్వడాన్ని చూచే భౌతిక చేతన భయపడుతుంది. అయినప్పటికీ రూపం అనవరతం మారిపోతూనే వుంటుంది. పురోగమనాత్మకమైన యీ మార్పును సారతః యేదీ అడ్డుకోలేదు. ఈ పురోమగనాత్మక మార్పు మృత్యువును యెంత మాత్రం అనివార్యం చేయదు. కాని దీనిని సాధించడం చాలా కష్టం. చాలా కొద్ది మంది మాత్రమే నెరవేర్చగల షరతులపై అది పట్టుబడ్తుంది. అందుచేత మృత్యువునధిగమించడానికి అనుసరించవలసిన పద్ధతి, వ్యక్తి స్వభావాన్ని బట్టి, చేతనా స్థితిని బట్టి భిన్నంగా ఉంటుంది. ఈ పద్ధతులను నాలుగు ప్రధాన సూత్రాలుగా వర్గీకరించవచ్చు. ఒక్కొక్క దానిలో అనేక వైవిధ్యాలు కలిసి ఉంటాయి. వాస్తవానికి ప్రతి వ్యక్తీ తన స్వకీయ విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలి.

భయ విశ్లేషణ

మొదటి పద్ధతి, సహేతుకమైనది. ప్రస్తుత ప్రపంచ స్థితిలో మృత్యువు అనివార్యం అని చెప్పవచ్చు. జన్మనెత్తిన ఒక దేహం యేదో ఒక రోజు అవశ్యం మరణించవలసినదే. ప్రతి విషయంలోనూ అదెప్పుడు వచ్చి తీరాలో అప్పుడే తప్పక వస్తుంది. దాని ఘడియ నెవరూ వేగిర పరచలేరు లేక ఆలస్యం చేయలేరు. దానికోసం ఆరాటపడే వ్యక్తి దానిని పొందడానికి చాలా కాలం వేచి ఉండవలసి రావచ్చు. మరొకరు యెన్ని ముందు జాగ్రత్తలు తీసుకొన్నా దాన్ని గురించి యెంతగా భయపడ్డా అకస్మాత్తుగా దాని బారిన పడవచ్చు. మరణ ఘడియ నిర్దయగా నిశ్చితమై పోయి వుంటుంది. మొత్తం మీద మానవజాతికి అందుబాటులో లేని శక్తులు కలిగి వున్న కొద్దిమంది వ్యక్తుల విషయంలో అది అలా వుండకపోవచ్చు. మనం తప్పించుకోలేని దానికి మనం

భయపడడం అనేది అర్థం లేని విషయమని, మన హేతుబుద్ధి మనకు బోధిస్తోంది. చేయవలసిన ఒకే ఒక్క పని మరణాన్ని అంగీకరించి, యేం సంభవించబోతున్నవో అనే దానిని గురించి విచారించకుండా, ప్రతి నిత్యం, ప్రతి ఘడియలో చేయవలసిన దానిని ప్రశాంతంగా అత్యుత్తమంగా చేసుకుంటూ పోవడమే. హేతుబుద్ధి ధర్మాన్ననుసరించి పనిచేసుకొంటూ పోయేందుకలవాటు పడిన బుద్ధి గతజీవుల విషయంలో యీ ప్రక్రియ చాలా ప్రభావం చూపిస్తుంది. తమ అనుభూతులలో నివసిస్తూ, ఆ అనుభూతుల ప్రభావం క్రింద జీవిస్తూ ఉండే ఆవేశపూరితులైన వారి విషయంలో యిది విజయవంతం అవ్వదు.

చైత్య పురుషునికై అన్వేషణ

ఇటువంటివారు ఆరంతరిక అన్వేషణ అనే రెండో పద్ధతి నిస్సందేహంగా అవలంబించవచ్చు. భావావేశాలన్నిటికావలగా, మన అసిత్త్వ నిశ్చల నీరవ, ప్రశాంత లోతులలో నిరంతరం ప్రకాశిస్తూండే వెలుగు, అంతరాత్మిక చేతన వెలుగు ఒకటి వున్నది. ఈ వెలుగును అన్వేషిస్తూ లోపలకి వెళ్లు. దాని మీద కేంద్రీకరించు. అది నీలోపలే వున్నది. పట్టువీడని సంకల్పంతో నీవు దానిని తప్పక కనుగొనగలవు. దానిలోనికి నీవు ప్రవేశించగానే, అమృతత్వ స్పృహ కలుగుతుంది. నీవు ఎల్లప్పుడూ జీవించే వున్నావు. యెల్లపుడూ జీవిస్తూనే ఉంటావు. నీవు మొత్తంగా నీ దేహం నుండి స్వతంత్రుడవుగా తయారవుతావు. నీ సచేతన మనుగడ దాని మీద ఆధారపడదు. అభివ్యక్తమైన, మార్పు చెందుతుండే రూపాలలో ఒకటి మాత్రమే ఈ నీ దేహం. మృత్యువు నీ అంతం కాదు, నీవు లేకుండా పోవడం కాదు, మార్పు జరగడం మాత్రమే. సమస్త భయమూ క్షణంలో అంతర్ధానమౌతుంది. తప్పకుండా ఒక స్వేచ్ఛా మానవుడిననే ఒక ప్రశాంత నిశ్చితత్వంతో జీవితం ద్వారా సాగిపో.

విశ్వాస పద్ధతి

భగవంతుని యందు తమ భగవంతుని యందు విశ్వాసం గల వారిదీ, తమను తాము ఆతనికి యిచ్చివేసుకొన్న వారిదీ మూడో పద్ధతి. వారు సమగ్రంగా ఆయన వారే. వారి జీవితాలలో చోటుచేసుకొనే సమస్త

సంఘటనలు వారికి దైవసంకల్ప ప్రకటనలుగా కన్పిస్తాయి. వాటిని వారు కేవలం ఒక ప్రశాంత విధేయతతో మాత్రమే గాక, కృతజ్ఞతతో అంగీకరిస్తారు. ఎందుకనంటే యేం జరిగినా అవి తమ మంచికే అని వాళ్ళు దృఢంగా నమ్ముతారు. వాళ్ళ భగవంతుని యందు వాళ్ళకొక చెప్పలేని దృఢ నమ్మకం, వ్యక్తిగత బాంధవ్యం వుంటాయి. ఆయనకు తమ సంకల్పాన్ని పూర్తిగా సమర్పించుకొని వుంటారు. ఆయన నిశ్చలమైన రక్షణను అనుభూతి చెందుతారు. ఆ సంకల్ప సమర్పణ, ఆ నిశ్చల ప్రేమ, రక్షణ అనుభూతులు జీవన్మరణాల సంఘటనలచే ప్రభావితం కాక స్వతంత్రంగా వుంటాయి. తమ దివ్య ప్రేమికుని పాదాల చెంత సంపూర్ణ ఆత్మ సమర్పణా భావంతో పడి వున్ననిరంతరానుభవం వాళ్ళకు ఉంటుంది. లేక ఆయన హస్తాలలో ఊయలలూగుతూ పరిపూర్ణ రక్షణను భోగిస్తున్న అనుభవం వుంటుంది. భయానికి, ఆరాటం లేక క్లేశానికి వారి చేతనలో యే విధమైన చోటు వుండదు. వాటి స్థానాన్నంతా ఒక ప్రశాంత, ఆహ్లాదకర ఆనందం ఆక్రమిస్తుంది.

కానీ ఒక ఆధ్యాత్మిక జ్ఞాని కాగల అదృష్టం ప్రతి ఒక్కరకీ దక్కదు.

వీరయోధుని పద్ధతి :

జన్మతః యోధులైన వారి విషయం ఇప్పుడు చివరకు చూద్దాం. జీవితాన్ని ఉన్నదున్నట్లుగా వాళ్ళు అంగీకరించరు. ఒక సమగ్రమైన, భౌతిక అమృతత్వానికి వాళ్ళకు హక్కు ఉన్నదనే ఒక కంపనను వాళ్ళనుభూతి చెందుతుంటారు. మరణం ఒక చెడ్డ అలవాటు దప్ప మరేం కాదనే అంతః స్ఫురిత జ్ఞానం వాళ్ళకు స్వతహాగా ఉంటుంది. దాన్ని జయించాలని తీర్మానించుకొనే తాము జన్మించినట్లు కన్పిస్తున్నారని భావిస్తారు. కానీ భయంకరమైన సూక్ష్మ శత్రు మూకలకు వ్యతిరేకంగా నిరంతరంగా, దాదాపు ప్రతి నిమిషం, తెగించి చేయవలసిన పోరు అది. అజేయమైన ఆత్మస్థైర్యం గలవారు మాత్రమే అందుకు ప్రయత్నించాలి. ఆ పోరుకు అనేక క్షేత్రాలుంటాయి. ఒకదానితో మరొకటి కలసిపోయి, ఒకదానికొకటి ఊతమిచ్చుకొనే అనేక భూమికలపై సాగించవలసిన సమరం అది.

మనసులో యుద్ధం :

మొదట చేయవలసిన యుద్ధమే భయంకరమైనది. పెద్దస్థాయిలో తలమున్కలయ్యేటట్లు చేసే, వత్తిడి కలిగించే, వేలకొలది సంవత్సరాల అనుభవంపై ఆధారపడిన ఒక సూచనకు ఎట్టి మినహాయింపు లేనట్లు కన్పించే ప్రకృతి ఒక ధర్మానికి వ్యతిరేకంగా జరిగే మానసిక సంగ్రామమిది. అది యీ విధమైన ఒక కఠిన స్వీయ సమర్ధనగా రూపొందింది. అదెప్పుడూ అలాగే వుంది. మరోవిధంగా వుండలేదు. మరణం అనివార్యం. అది మరేదోగా వుంటుందని, కావాలని అనుకోవడం పిచ్చితనం. ఆ స్వరసమ్మేళనం ఏకగ్రీవం. ఇప్పటి వరకు అత్యంత పురోగామియైన శాస్త్రవేత్త సైతం దానికి భిన్నమైన స్వరాన్ని వినిపించడానికి సాహసించలేదు. భవిష్యత్తుపై ఆశను కూడా ప్రకటించలేదు. మతాల విషయంలో వాటిల్లో చాలా మతాలు మృత్యువు వాస్తవం అనే ఆధారం మీదే తమ కార్యనిర్వహణ సాగించాయి. భగవంతుడు అతనిని చనిపోయే వానిగానే సృజించాడు గనుక, మనిషి మరణించక తప్పదు అని ధృవీకరించాయి. వాటిల్లో అనేకం మరణాన్ని విడుదల గానూ, ముక్తం అవ్వడం గానూ, కొన్ని కాలాల్లో ఒక బహుమతిగానూ తయారు చేసాయి. అవి చెప్పిన ప్రబోధం : అత్యున్నతమైన దానికి తలవంచు, తిరుగుబాటు చేయకుండా మరణ భావనను అంగీకరించు. అప్పుడు నీకు శాంతి, సుఖం లభిస్తాయి. ఇవన్నీ ఇలా ఉన్నప్పటికీ మనసు అచంచలంగా తన నమ్మకాన్ని నిలుపుకోవాలి. మొక్కవోని సంకల్పంతో మనుగడ సాగించాలి. కానీ మృత్యువును జయించాలని తీర్మానించుకొన్న వ్యక్తిపై యీ సమస్త సూచనలు ప్రభావం చూపలేవు. అతని నిశ్చితత్వం ఒక గంభీరమైన వివేకోదయం మీద ఆధారపడి వుంది.

అనుభూతుల సమరం :

రెండవ సమరం, అనుభూతుల సమరం. సృజించుకొన్న ప్రతిదానిపై గల, తాను ప్రేమించిన ప్రతి దానిపై గల మమకారానికి వ్యతిరేకంగా సాగించే సమరం. పట్టుదలతో సాగించే శ్రమ చేత, ఒక్కోసారి గొప్ప ప్రయత్నాలు చేసైనా, నీవొక యింటిని, ఒక జీవన పోషక మార్గాన్ని, ఒక సాంఘిక,

సాహితీపరమైన కళకు సంబంధించిన, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన, లేక రాజకీయాలకు సంబంధించిన కార్యక్రమాన్ని తయారు చేసుకొంటావు. నిన్ను కేంద్రంగా చేసుకొని కనీసం అది నీ మీద ఆధారపడినంతగా, దానిమీద ఆధారపడే ఒక పర్యావరణాన్ని రూపొందించు కొంటావు. నీ చుట్టూ జన సమూహం, బంధువులు, స్నేహితులు, సహాయం చేసేవాళ్ళు, జీవితం విషయం వచ్చేసరికి, నీ ఆలోచనలో నీకెంత గొప్పస్థానం వుందో అంత గొప్ప స్థానాన్ని వాళ్ళు ఆక్రమిస్తారు. ఎంతగా అంటే, వారు నీ దగ్గరుండి అకస్మాత్తుగా దూరమైపోతే, నిన్ను నీవు కోల్పోయినట్లు, నీ అస్తిత్వంలో ఒక చాలా ముఖ్యమైన భాగం లేకుండా పోయినట్లు అనుభూతి చెందుతావు.

అవన్నీ కలసి, కనీసం చాలావరకు నీ మనుగడ లక్ష్యమూ, ఉద్దేశ్యమూ గనుక వాటన్నింటినీ వదలుకోమని చెప్పడం లేదు. కానీ వీటన్నింటి యెడల నీకు గల మమకారాన్ని వదలుకోవాలి. అవి లేకపోయినా జీవించగల సామర్ధ్యం నీకున్నదని నీవు భావించగలిగేలా తయారవ్వాలి. అలా అయినపుడు అవి నిన్ను వదిలిపోయినా, నీకుగా నువ్వు ఒక నూతన జీవితాన్ని, జీవన విధానాన్ని నూతన పరిస్థితుల్లో యెంతకాలమైనా జీవించగలిగేటట్లు నిర్మించుకొని సంసిద్ధుడవౌతావు.

అమృతత్వ పర్యవసానం అలాగే ఉంటుంది కదా! ఈ స్థితిని యీ రకంగా కూడా నిర్వచించవచ్చు. అత్యంత జాగ్రత్తగా, సావధానుడవైనప్పటికీ, సమస్త కోరిక, సంగత్వాల నుండి స్వతంత్రుడవై ప్రతిదానినీ నిర్వహించ వ్యవస్థీకరించ సమర్ధుడవౌతావు. ఎందుకనంటే మృత్యువు నుండి తప్పించుకోవాలనుకొంటే, నశించిపోయే దేనితోనూ నిన్ను నీవు బంధించుకోగూడదు.

అనుభూతుల తర్వాత యింద్రియ సంవేదనలు. ఇచ్చట పోరు నిర్దాక్షిణ్యంగా వుంటుంది. శత్రు మూకలు భయంకరమైనవి. అవి అతి చిన్న బలహీనతను సైతం పసిగట్టి, రక్షణ లేని అచట నిన్ను దెబ్బకొడ్తాయి. నీవు జయించిన విజయాలు క్షణికాలు, అదే సమరాలను అనంతంగా తిరిగి తిరిగి చేయవలసి వస్తుంది. నీవు ఓడించినానని అనుకొన్న నీ శత్రువు మరల మరల పైకిలేచి నిన్ను దెబ్బకొడ్తాడు. ప్రతి ఓటమిని, ప్రతి తిరస్కారాన్ని, ప్రతి ఖండనను, ప్రతి నిరుత్సాహ స్థితిని, నిత్య జీవనానుభవానికి భౌతిక

సంఘటనలకు విరుద్ధమైన స్థితులలో నీవు వున్నావని అనుకొన్నందువల్ల కలిగే అపార అలసత్వాలను తట్టుకొని నిలబడేందుకు ఒక బలమైన శీలప్రవృత్తి, అలుపెరుగని సహిష్ణుత నీకుండాలి.

అన్ని యుద్ధాలకంటే అత్యంత భయంకరమైన భౌతిక యుద్ధం, దేహంలో సాగించవలసిన భౌతిక యుద్ధం విషయం చూద్దాం. ఎందుకనంటే ఏ విధమైన విరామం గాని, తాత్కాలిక ఒడంబడిక గాని లేకుండా కొనసాగే యుద్ధమిది. పుట్టుకతో మొదలై పోరాడే వారిలో యెవరో ఒకరి ఓటమితో అది ముగుస్తుంది. ఇద్దరు పోరాట యోధులు, ఒకరు రూపాంతీకరణ శక్తి, మరొకరు ఖండఖండాలుగా విభజించే శక్తి. నేను పుట్టినప్పటి నుండి యెందుకన్నానంటే వాస్తవానికి, ప్రపంచంలోనికి పుట్టుకొచ్చిన క్షణం నుండి రెండు కదలికలు ఒకదానినొకటి ప్రతిఘటించుకుంటూనే ఉంటాయి. కాని ఆ తరువాత చాలా కాలానికి ఆ ఘర్షణ యెరుకతో బుద్ధిపూర్వకంగా జరుగుతోందని తెలుస్తుంది. ప్రతి అపసవ్యత, ప్రతి అస్వస్థత, ప్రతి అపసవ్య రూప నిర్మాణం, దుస్సంఘునటలు సైతం ప్రతి దానినీ తునాతునలు చేసే శక్తి చేసే పని ఫలితమే. అలాగే యెదుగుదల, సమరస పూర్వక అభివృద్ధి, వాటిని నిరోధించడం అస్వస్థత నుండి తేరుకోవడం, తిరిగి మామూలు స్థితికి వచ్చే ప్రతి వ్యవహారం, ప్రతి పురోగమనాత్మకమైన యెదుగుదల అనేవి రూపాంతరీకరణ శక్తి కార్య ఫలితం. తరువాత, అది కావాలని యిచ్ఛాపూర్వకంగా చేసే యుద్ధమైనపుడు, అది రెండు పరస్పర వ్యతిరేక, పోటీపడే కదలికల మధ్య జరిగే ఒక ఉన్మత్త పూరిత పరుగు పందెంలా, రూపాంతరీకరణయా లేక మృత్యువా యేది ముందు తన గమ్యాన్ని చేరుకోగలదో చూడడానికి జరిగే పరుగు పందెంలా మారుతుంది. దీనర్థం పునరుజ్జీవింపజేసే శక్తిని క్రిందికి పిలువడానికి, ఈ శక్తిని స్వీకరించు సామర్థ్యాన్ని అధికం చేయడానికి, దశల వారీగా అంశాల వారీగా, విధ్వంసకర, క్షీణింపజేయు శక్తుల సర్వవినాశకర కార్యానికి వ్యతిరేకంగా పోరు సలుపడానికి, ఆరోహణా తపనకు స్పందించే సామర్థ్యం గల ప్రతిదానిని దాని పట్టు నుండి విడదీయడానికి, వివేకం కలిగించడానికి పరిశుద్ధం చేయడానికి, నిలకడ కలిగించడానికి జరిగే ఒక నిర్విరామ కృషి ఒక నిరంతర సావధానత. అదొక అస్పష్ట, మొండి పెనుగులాట.

చాలా తరచుగా పైకేఫలితమూ కన్పించని లేక గెలిచిన పాక్షిక విజయాలకు సంబంధించిన ఎట్టి చిహ్నాలూ కన్పించని, ఎప్పటికీ అస్థిరంగానే

ఉండేవిగా కన్పించే అదొక అస్పష్ట, మొండి పెనుగులాట. ఎందుకనంటే అదివరకు చేసిన పనినే యెల్లప్పుడూ తిరిగి తిరిగి చేయవలసిన అవసరం ఉన్నట్లు కన్పిస్తుంది. వేసిన ప్రతి ముందడుగూ ఎక్కడో అక్కడ వెనకడుగు వేయవలసి వస్తుంది. ఒకరోజు పూర్తి అయిన పని తరువాత చేసిన పనిని నిష్ప్రయోజనం చేస్తుంది. మొత్తం పని పూర్తైనప్పుడే సాధించిన విజయం, సురక్షితమూ, యెల్ల కాలమూ నిలిచి వుండేది అవుతుంది. దానికంతా యెంతో కాలం పడ్తుంది. శత్రు శక్తుల బలాన్ని పెంచుతూ సంవత్సరాలు నిర్దయగా గడిచిపోతాయి.

ఈ కాలమంతటిలో చేతన ఒక కందకంలోని కాపలా సైనికునిలా నిలిచి ఉంటుంది. నీవు గట్టిగా, ఎంత శ్రమకైనా ఓర్చుకొని, భయం తాలూకు వణుకు లేకుండా, జాగరూకతతో వెసులుబాటు లేకుండా, నిర్వహించవలసిన కార్యంలో నిన్ను ఉత్తేజ పరచి, నిలబడేటట్టు చేసే ఊర్ధ్వం నుండి అందే సహాయంలో అచంచల విశ్వాసాన్ని నిలుపుకొంటూ అంటిపెట్టుకొని ఉండాలి. ఎందుకనంటే విజయం అత్యంత సహిష్ణుత గల వానినే వరిస్తుంది.

CWM 12:82-87 - *శ్రీమాత*

శాశ్వతత్వం అంటే ఏమిటి?

శాశ్వతత్వం అంటే మరణం తరువాత మానసిక వ్యక్తిత్వం జీవించి ఉండటం కాదు. అది కూడా నిజమే అయినా, దేనికైతే శరీరం కేవలం ఒక పనిముట్టు, ఛాయా మాత్రమో అటువంటి పుట్టుక లేని, చావులేని పరమాత్మను జాగ్రదావస్థలో వశవర్తిని చేసుకోవటం.

శాశ్వతత్వం అనేది ఆది, అంతం లేని పుట్టటం, గిట్టటం లేని ఒక జీవితం. అది పూర్తిగా శరీరం నుండి స్వతంత్రం. అది ప్రతి వ్యక్తి ప్రధాన అస్తిత్వం అయినటువంటి పరమాత్మ జీవితం. ఈ ప్రధాన అస్తిత్వం విశ్వజనీన పరమాత్మతో ఒక ఏకత్వ భావనను కలిగి వుంటుంది. యథార్థంలో అది విశ్వజనీన పరమాత్మ ప్రతిరూపంగాను, ప్రత్యేకవ్యక్తిగాను వ్యక్తీకరించబడినది. దానికి ఆదిగాని, అంతంగాని లేదు. జీవితం గాని, మరణం గాని లేదు. అది నిరంతరంగా ఉండేటటువంటిది. అదే శాశ్వతత్వం అంటే. మనం ఈ పరమాత్మను సంపూర్ణంగా ఎఱిగి ఉంటే, మనం దాని శాశ్వత జీవితంలో పాలు పంచుకొంటాం. ఆ విధంగా మనం శాశ్వతులమవుతాం.

CWM 12:82-87.

శాశ్వతత్వం కోసం ఆపేక్ష మానవ ప్రకృతిలోని సహజ సిద్ధ లక్షణం

ఒకరోజు ఏ సందర్భంలోనో సరిగా గుర్తులేదు. వేదాలను వ్రాసిన పూర్వీకులను ఏది ప్రేరేపించి ఉంటుందా అని చూడడం జరిగింది. అది శాశ్వతత్వ ఆవశ్యకత. వారు శాశ్వతత్వం అన్వేషణలో ఉన్నారు. తరువాత, నేనుబుద్ధుడివైపు పరికించి, బుద్ధుడు తన మార్గంలోకి వెళ్ళడానికి కారణం ఏమై ఉంటుందా అని చూశాను. ఈ రకమైన శాశ్వతత్వం ఆవశ్యకం అదే పూర్తిగానూ, నేరుగానూ. అశాశ్వతమైనటువంటి విషయాల దర్శనం అతడిని విపరీతంగా కలచివేసింది. అతడు శాశ్వతత్వ ఆవశ్యకతకు అనుభూతి చెందాడు. అతడి మొత్తం అన్వేషణ శాశ్వతత్వాన్ని కనుగొనటానికే జరిగింది. అతడు శాశ్వతత్వం కోసం అంతగా ఎందుకు ఆరాటపడ్డాడు? అటువంటివే మానవ ప్రకృతిలో మరికొన్ని ఉన్నాయి. మానవ అవసరాల అగాధాలలో. తదనంతరం అటువంటిదే మరియొక ఆవశ్యతను నేను చూచాను. రూఢిగా కావాల్సిన అవసరం భద్రత.

..... అది జీవితావసరాలలో ఒకటి (ఇంకా చాలానే ఉన్నాయి). అదే మనిషిని ప్రస్తుతం అతడు వున్న స్థితి నుండి బయట పడడానికి పురికొల్పి, మరియొక దానిని కనుగొనేటట్లు చేస్తుంది. ఈ అవసరాలే (వాటిని ఏమంటారు?... బీజాలు (విత్తనాలు), పరిణామ అంకురాలు. అవి మనలను పురోభివృద్ధి కోసం బలవంతం చేస్తాయి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ నవంబర్ 27,1962

అమృతత్వాన్ని అర్ధం చేసుకోవడం

కాని ఈ శాశ్వతత్వం అనే పదాన్ని కొంత పొరపాటుగా అర్ధం చేసుకోవడం జరిగింది. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇదే పొరపాటు అనేక మారులు మాటిమాటికి పునరావృతమైంది. శాశ్వతత్వం గురించి మాట్లాడడం జరిగితే, దానిని చాలామంది నిరవధికంగా శరీరం జీవించి ఉండటంగా అవగతం చేసుకుంటారు.

శరీరం నిరవధికంగా జీవించి ఉండగలగాలంటే కేవలం మొదట జరగవలసినది, అది తన శాశ్వత పరమాత్మ ఎఱుకను పూర్తిగా కలిగి ఉండి, దానితో ఐక్యమై, దానితో తాదాత్మ్యమైపోగలగాలి, ఎంతవరకంటే, అదే సామర్థ్యంతో, అదే నైపుణ్యంతో నిరంతరం పరివర్తన చెందుతూ

ఉండగలిగేటంతగా. అప్పుడు అది విశ్వ గమనాన్ని అనుసరించగలుగుతుంది. శరీరం గనుక తట్టుకొని నిలిచి ఉండాలంటే, ఇది పూర్తిగా అనివార్యమైన నిబంధన. కారణం శరీరం కఠినమైనది. అది పరిణామ గమనాన్ని అనుసరించలేదు. ఎందువల్లనంటే అది శీఘ్రంగా తనకు తాను తగినంతగా నిరంతరం పరివర్తన చెంది విశ్వ పరిణామంతో తనకు తానుగా మమేకం కాలేదు. అది శిథిలమైపోయి నశిస్తుంది. తనకు తానుగా అది మార్పు చెందడానికి దాని స్థిరత్వం, కఠినత్వం, దాని అసమర్థతలే అడ్డు. అవే దాని వినాశనాన్ని తప్పనిసరి చేస్తాయి. ఆ విధంగా జరగటం మూలంగా దాని ద్రవ్యం సర్వసాధారణ భౌతికద్రవ్య అధీన ప్రదేశంలోనికి తిరిగి చేరిపోవడం జరుగుతుంది. దాని మూలంగా శరీరం ఇంకా అధిక పురోభివృద్ధి సామర్థ్యం కలిగిన కొత్త రూపాలలోకి తిరిగి పోతపోయబడి, దానితో ఇంకా ఆవలి పురోభివృద్ధికి సామర్థ్యం పొందినదవుతుంది. కాని సర్వసాధారణంగా ఎవరైనా శాశ్వతత్వం గురించి మాట్లాడటం జరిగితే, జనులు భౌతిక శాశ్వతత్వం గురించే ఆలోచిస్తారు. అది ఇంకా వాస్తవం కాని విషయమేనని చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ అరవిందులు ఇది సాధ్యమేనని చెప్తూ, అది జరుగుతుందని కూడా అన్నారు. కాని ఆయన ఒక నిబంధన పెట్టారు. శరీరం తప్పకుండా అతి మానసీకరణమై తీరాలి. దానికి తప్పకుండా అతి మానస అస్తిత్వ కొన్ని లక్షణాలు ఉండి తీరాలి. అవి మృదుత్వము నిరంతర పరివర్తనా లక్షణాలు. శ్రీ అరవిందులు శరీరాన్ని "ఒక పనిముట్టు, ఒక నీడ" అని వ్రాసినప్పుడు ప్రస్తుతంలో శరీరం ఏ విధంగా ఉన్నదో దాని గురించే మాట్లాడారు. బహుశా ఇదే విధంగా సుదీర్ఘకాలం వరకు కొనసాగటం జరగవచ్చు. అది కేవలం పరమాత్మ పనిముట్టు మాత్రమే. పరమాత్మకు చెందిన చాలా అసంపూర్ణ వ్యక్తీకరణ. అది ఒక నీడ, ఒక విధమైన సందిగ్ధత. శాశ్వతుడగు పరమాత్మ ప్రకాశము, నిర్దుష్టతలతో పోలిస్తే చాలా అస్పష్టం.

CWM 10:28-29.

మనలోని శాశ్వతత్వ ఉనికి

జనుల్లో అధిక బాహుళ్యం "నేను" అంటారు. అది వారిలో భాగం. వారి అనుభూతి, వారి శరీరం, వారి ఆలోచన, నిష్పక్షపాతంగా మాట్లాడేది.

అది ఏదో ఎల్లప్పుడు మార్పు చెందుతూ ఉండేది. కాబట్టి వారి 'నేను' అసంఖ్యాకం లేదా ఆ 'నేను' ఎల్లప్పుడు విభిన్నంగా ఉండేది. అప్పుడు నిరంతరంగా ఉండేదేది? స్పష్టంగా అంతరాత్మిక అస్తిత్వమే ఏలననగా, ఒక విషయం నిరంతరంగా ఉండాలంటే అది మొదలు తప్పక శాశ్వతమై ఉండాలి. అలా కానప్పుడు అది నిరంతరంగా ఉండలేదు. అనుభవాల ద్వారా సాగిపోతున్నప్పుడు, అది తప్పకుండా స్వతంత్రమైనది కూడా అవుతుంది. అదే అనుభవాలు కాబోదు. అందువల్ల అది కచ్చితంగా నదిని కలిగి ఉండే నదీగర్భం కాదు. గర్భము అనేది ఒక సందర్భమే అవుతుంది. పోలికను మరింత ముందుకు పోనిస్తే (పోలికలు పనికిమాలినవి, వాటిలో జనులు వారికేం కావాలో వాటినే చూస్తారు) నది అనేది జీవితానికి ఒక మంచి ప్రతీక. నదిలో నింరతరంగా ఉండే విశేషం 'జలం'. అది ఎల్లప్పుడు ఒకే నీటి చుక్క కాదు, కాని అది ఎల్లప్పుడూ జలమే. నీరు లేకపోతే నది లేదు. మానవ అస్తిత్వంలో చెక్కు చెదరకుండా నిలిచి ఉండే విశేషం 'చైతన్యం'. దానిలో చైతన్యం ఉండటం మూలంగా అది నిలిచి ఉంటుంది. ఎల్లకాలమూ ఉండేవి రూపాలు కాదు, చైతన్యం. అది ఈ రూపాలనన్నింటిని పట్టి ఉంచే ఆధిపత్య శక్తి. ఈ రూపాలన్నింటి గుండా సాగిపోయేది, కేవలం వాటి స్మృతిని ఉంచటమే కాదు (స్మృతి అనేది ఏదో పూర్తిగా బాహ్య పరమైనది) చైతన్యపు ఒకే విధమైన స్పందనను నిలిపి ఉంచేది.

CWM 04:173

అవును, మొత్తం వ్యవస్థ వెనుక అంతరాత్మ ఉందనే మాట నిజమే. ఈ మావన జీవితానికి చైతన్యపు మూడు విధాలైన వ్యవస్థకు వెనుక ఉండి శ్వాతమైన తన చైతన్యంతో దానికి ఆసరా (దన్ను)గా అంతర్మాత ఉంటుంది. దానికి కారణం మనకున్నటువంటి అంతరాత్మకు స్పష్టంగా అమరత్వ భావన ఉంది. అలా కాని పక్షంలో ఇప్పుడు నీవు ఉన్న దానిని, నీ 3 సంవత్సరాల ప్రాయంతో పోలిస్తే, సహజంగానే నీవు ఏ విధంగానూ భౌతికంగా కాని, ప్రాణికంగా కాని, మానసికంగా కాని నిన్ను నీవు గుర్తించలేని పరిస్థితే ఉంటుంది. సాదృశ్యం అనేది ఏ రకంగానూ ఉండదు. కాని దాని వెనుక అభివృద్ధికి, అస్తిత్వ వృద్ధికి ఆసరాగా ఉండే అంతరాత్మ ఉంది. అది ఈ చైతన్యం యొక్క పరంపరను ఇస్తుంది. ఒక వ్యక్తి అతడిప్పుడు సంపూర్ణంగా

వేరుగా ఉన్నా అతడు ఒకే అస్తిత్వ అనుభూతిని పొందేటట్లు చేస్తుంది. తరువాత గనుక అతడు తనకు తాను బాగా పరిశీలించి చూసుకుంటే, ఆ సమయంలో (పసితనంలో, అతడు చూసి, అవగాహన చేసుకుని), చేయగలిగినవన్నీ ఇప్పుడు పూర్తిగా భావింప శక్యముగానటువంటివే. అతడిప్పుడు ఏ మాత్రం అదే విధంగా ఎన్నటికీ చేయలేడు. అయినప్పటికీ అక్కడ శాశ్వతమైన అంతరాత్మ అస్తిత్వం ఉండటం మూలంగా, ఆ వ్యక్తికి అది ఎల్లప్పుడూ ఒకే అస్తిత్వమనే అనుభూతి ఉంటుంది. అది కొనసాగుతూనే ఉంటుంది. హెచ్చు తగ్గులతో కూడిన పురోభివృద్ధితో, హెచ్చు తగ్గులతో కూడిన ఎఱుక మార్పులతో అక్కడ అది అలాగే కొనసాగుతుంది.

CWM 7:218-19

దైవం మనిషిలో అంతరాత్మ ప్రభావం కింద అభివ్యక్తమౌతాడు. ఆ విధంగా రాబోయే అతి మానవజాతి సిద్ధం చేయబడుతుంది. అంతరాత్మ అస్తిత్వం శాశ్వతం కాబట్టి దాని ద్వారా శాశ్వతత్వం భూమిపై అభివ్యక్తం కాగలదు.

కాబట్టి ఇప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం వ్యక్తి తన అంతరాత్మ అస్తిత్వాన్ని కనుగొనటం, దానితో ఐక్యం కావటం, దానితో అహంకారాన్ని పునఃప్రతిష్ట చేయటం. అహంకారం బలవంతంగా మార్పు చెందడం కాని లేక కనబడకుండా (అదృశ్యమై) పోవటం గాని జరుగుతుంది.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ ఫిబ్రవరి 8, 1972

వైజ్ఞానిక దృష్టి, ఆధ్యాత్మిక దృష్టి

భౌతిక పరిణామానాకి సంబంధించిన వాస్తవాలపై వాదించాలన్నప్పుడు సైన్సు దాని పరిధికి బయట వున్న సంభవతలనన్నింటినీ వదిలి పెట్టి అధ్యయనం చేస్తుంది. తార్కిక పర్యవసానంగా ఆత్మ అమరత్వాన్ని కాదంటూ ఒక తీర్మానానికి రావటంలో సైన్సు సమర్థించబడుతుంది. ఒకవేళ ఆధ్యాత్మికమైన కార్యకలాపాలు భౌతికంపై ఆధారపడినవే అయితే మార్మికంగా మృత్యు వ్యవస్థ ద్వారా వాటి ప్రక్రియలతో సహా భౌతిక జీవితం నిలిచిపోయినప్పుడు అంతరాత్మిక ప్రక్రియ అయిన మానవ వ్యక్తిత్వం కూడా ముగిసిపోవాలి. ఎప్పుడు శరీరం చచ్చుతుందో, అంతరాత్మ చచ్చుతుంది. ఒక చెట్టుకు పూచిన పుష్పం, పునాది ధ్వంసమైన ఇల్లుఎలా నిలిచి ఉండవో అలా శరీరాన్ని పట్టుకొని ఉన్న అంతరాత్మ నిలిచి ఉండదు. శరీరం కాండం,

అంతరాత్మ పువ్వు. శరీరం పునాది, అంతరాత్మ ఒక కాంతి. తాత్కాలిక బాహ్య ఆకృతి. దీన్నంతటినీ హిందువుల తత్వ చింతన నేరుగా కొట్టి పారేస్తుంది. సైన్సు భౌతిక ప్రకృతిని పరిశోధించినట్లుగానే అంతరాత్మిక జీవితాన్ని తరచి తరచి శోధిస్తూ హిందూతత్త్వ చింతన యిలా ప్రకటించింది. అంతరాత్మ శరీరానికి ముందు, ఆ తరువాత కూడా నిలిచి ఉంటుంది. భౌతిక జీవితం అంతరాత్మిక జీవనం నుండీ జరిగే పరిణామం, అది అంతరాత్మిక కార్యాచరణకు చెందిన తదుపరి, తాత్కాలిక నిర్వాకానికి మించి మరేమీ కాదు. శరీరం పువ్వు, అంతరాత్మ కాండం; అంతరాత్మ ఆధారం, శరీరం ఒక పెళుసైన వికాస శీల బాహ్య నిర్మాణం.

CWSA 17:236-37

అమృతాత్మ మనలోనే ఉంది

అంతరాత్మ జీవంలోనూ, పదార్థంలోనూ ఉన్న దైవాగ్నికి చెందిన విస్ఫులింగంగా అభివర్ణించబడింది. అది ఒక బింబం. అది చేతనకు చెందిన విస్ఫులింగంగా వర్ణించబడలేదు. అంతరాత్మ చేతనకు భిన్నంగా మానసిక, ప్రాణిక, భౌతిక చేతన ఉన్నది. అవి చైత్య పురుష, చేతన కంటె భిన్నం.

చైత్య పురుష, చేతన ఒకే విధమైనవి కావు.

అంతరాత్మ లేదా "దివ్యాగ్ని విస్ఫులింగం" ఒక అంతరాత్మిక వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయనెపుడు ఆరంభిస్తుందో, అప్పుడు ఆ అంతరాత్మిక వ్యక్తిత్వం చైత్య పురుషగా పిలువబడుతుంది.

అంతరాత్మ లేదా చైత్య పురుష వ్యవస్థీకృత, ప్రాణ మనస్సులు అభివృద్ధి చెందడానికి ముందే ఉన్నది. అంతరాత్మ దైవానికి చెందినదై యుండి, దానితో పాటు దివ్య సూత్రాన్ని కల్గి ఉండి వ్యక్తి పరిణామానికి అజ్ఞానంలో నుండి ప్రకాశంలోకి పరిణమించడానికి దోహద పడేందుకు పరిణామంలోకి దిగి వస్తుంది. ఒక నియమిత పరిణామ కాల వ్యవధిలో అది ఒక అంతరాత్మిక వ్యక్తిత్వంగా లేదా వైయక్తిక ఆత్మగా జన్మ జన్మకు ఎదుగుతూ పరిణామ శీల మనస్సు, ప్రాణశరీరాలను తప ఉపకరణాలుగా ఉపయోగించుకుంటుంది.

అంతరాత్మ అమృత ప్రాయమైనది అవ్వగా తక్కినది అనైక్యమైనది. అది ఒక జీవితం నుండీ మరో జీవితానికి సారతః దాని అనుభవాన్ని

మోసుకుపోతూ వ్యక్తి పరిణామాన్ని కొనసాగించుతూ పోతుంది. మొత్తం మానసిక, ప్రాణిక, భౌతిక చేతనంతా పైకి లేచి, ఉన్నత చేతనతో కలవాలి. ఒక్కసారి ఈ కలయిక ఏర్పడితే ఉన్నతం వాటిల్లోకి అవరోహిస్తుంది. వెనుకగా వున్న చైతన్య పురుష మొత్తానికి ఆధారంగా ఉంటుంది.

CWSA 28:119-20

శరీర అమరత్వం కాదు, పదార్థంలోకి అధిమనస్సు దిగడం లేదా ఆఖరికి భౌతిక మనస్సులోకి లేదా భౌతిక మనో చేతనపై సవరించబడిన అతి మానస ప్రకాశంతో అమరత్వానికి చెందిన చేతన శరీరంలోకి దిగి వస్తుంది.

CWSA 28:119-20 -*శ్రీ అరవిందులు*

మన లోపలి దైవంలోకి ఉద్గమించడం ద్వారా మనం స్వేచ్ఛామయుల మౌతాం. లోక బంధనాల నుండీ మృత్యుజాలం నుండీ విముక్తుల మౌతాం. ఎందుకంటే దైవమే స్వేచ్ఛ, దైవమే అమరత్వం. మృత్యువుని దాటుతూ అమరత్వాన్ని ఆనందిస్తాం మనం.

CWSA 17:304

పురాతన పవిత్ర గ్రంథాలలో అమృతత్వ ప్రస్తావన

అమరత్వానికి దారి :

మనిషి అనిత్యమయిన ఉనికి గల మృత్యువుకు, అమిత అసత్యానికి లోనవుతూ భౌతిక విశ్వంలో జీవిస్తాడు. ఈ మృత్యువును దాటి ఎదగడానికి, అమరులలో ఒకరవడానికి అతడు అసత్యాన్నుండి సత్యంవైపు తిరగాలి. వెలుగువైపు తిరిగి అంధకార శక్తులతో పోరాడాలి, గెలవాలి. దివ్యశక్తులతో సంపర్కం పెట్టుకొని వాటి సహాయంతో యిది చేస్తాడు. ఈ సహాయం కోసం క్రిందికి పిలిచే మార్గమే వేద మార్మికుల రహస్యము. ఈ ఉద్దేశ్యానుసారం ప్రపంచ వ్యాప్తంగా బాహ్యాయజ్ఞాల సంకేతాలకు ఓ అంతరార్థమివ్వబడింది. అది మానవునిలోని దేవతలను పిలుస్తుండడానికి, సంబంధాల నేర్పరుస్తుండే హోమి ఓ సన్నిహితమయిన పరస్పర మార్పిడి, పరస్పర సహాయం, అన్యోన్య సంబంధం ఏర్పరుస్తాయి. అక్కడ దైవత్వ శక్తులను మనిషిలో నిర్మించడం, అతడిలో దివ్య స్వభావ విశ్వజనీనతను రూపొందించడం ఉంటుంది. ఎందుకంటే దేవతలు సత్య రక్షకులు, సత్యాన్ని

యినుమడింపజేసే వారు, అమరత్వ శక్తులు, అనంతమయిన మాత బిడ్డలు; అమరత్వానికి దారి, దేవతల ఊర్ధ్వముఖ మార్గం, సత్యమార్గం, ఓ ప్రయాణం, దేని వలన అక్కడ సత్య నియమం, ఋతస్య పంథాలోనికి అభివృద్ధి జరుగుతున్నదో ఆ ఆరోహణ. తన స్వీయ భౌతిక పరిమితులనే కాక, అతడి మానసిక, అతడి సాధారణ అంతరాత్మిక స్వభావ పరిమితులను దాటి ఛేదించి, ఉత్తమ స్తరంలోనికి, సత్యపు ఉత్తమోత్తమ ఆకాశంలోనికి మనిషి చేరుతాడు. ఎందుకంటే అక్కడ అమరత్వపు త్రివిధ అనంత సహజస్థానమున్నది. ఈ భావాల మీద వేద జ్ఞానులు ప్రగాఢమయిన మానసిక, అంతరాత్మిక క్రమశిక్షణను నిర్మించారు. దానినే అది దాటి ఉత్తమ ఆధ్యాత్మికతకు దారి తీసింది. తర్వాత భారతీయ యోగ కేంద్ర బిందువు యున్నది. అప్పటికే వాటి బీజంతో, వాటి పూర్తి విస్తరణలు లేనప్పటికీ, భారతీయ ఆధ్యాత్మిక లక్షణాత్మక భావాలెన్నింటినో కలిగి యున్నది. అక్కడ వ్యక్తిని, విశ్వాన్ని దాటి విశ్వాతీత ఏకైక ఉనికి, ఏకం సత్ ఉన్నది. మనకెవరు ఆయన దివ్యత్వ పలు రూపాలను, నామాలను, శక్తులను, మూర్తిమత్వాలను యిస్తారో ఆ ఏకైక దైవం ఉన్నదక్కడ. అక్కడ జ్ఞానానికి, అజ్ఞానానికి మధ్య తేడా, మర్త్య ఉనికికి చెందిన అమిత అసత్యానిది లేక మిశ్రమ సత్యాసత్యాలకు విరుద్ధంగా అమృతత్వ జీవితానికి చెందిన గొప్ప సత్యమున్నది. అక్కడ భౌతికాన్నుండి అంతరాత్మికం ద్వారా ఆధ్యాత్మిక స్థితికి మనిషి అంతరంగాభివృద్ధి చెందే క్రమశిక్షణ ఉన్నది. అక్కడ మృత్యువును గెలవడం, అమరత్వ రహస్యం, దివ్యత్వాన్ని వాస్తవంజేసికోగల్గిన మానవ ఆత్మ గ్రాహ్యత ఉన్నది. మన బాహ్యజ్ఞాన అహంభావంలో దేనిని మానవాళి బాల్యదశన్నట్లు చూడడానికి అలవాటు పడ్డామో లేదా మహా అయితే ఓ తీవ్రమయిన అనాగరిక కాలమన్నామో ఆ కాలంలో దేనితో పురాతన మానవ పితరులు, పూర్వే పితరేమన్యులు, భారతదేశంలో ఓ గొప్ప ప్రగాఢ నాగరికతకు పునాది వేశారో ఆ ప్రేరేపించిన, అంతఃస్ఫురిత అంతరాత్మిక ఆధ్యాత్మిక బోధ యిది.

CWSA 20:202-03

అమరత్వానికి తగిన వారెవరు?

ఆ నిజమయిన వాస్తవం? ఆ ఉత్తమ గమ్యం యేమిటి? దేని ద్వారా మానవజాతి అమరత్వానికి తగినట్లు తనను సిద్ధం చేసుకుని, తయారు

జేసుకుంటాడో అది ప్రపంచ మహాచరిత్రలలో యుగాల ద్వారా పునరావృతమవుతున్న ఆ మానవ జీవన్మరణాలు ఓ సుదీర్ఘ ప్రక్రియ మాత్రమేనా? అతనెలా తయారు జేసుకుంటాడు? అందుకు తగిన మనిషెవరు? తాను ఒక ప్రాణం, ఒక దేహం అన్న భావనకు మించి ఎవరు ఎదిగి, ఎవరు పదార్ధ, సంవేదనాత్మక స్పర్శల ప్రాపంచికమయిన విలువలను లేక ఏ విలువకు భౌతిక మానవుడు అంటి పెట్టుకున్నాడో ఆ విలువను ఆమోదించడు. తనను, ఆత్మ అన్నింటిని తెలుసుకున్నదెవరో, అతడి దేహంలో గాక అతడి ఆత్మలో జీవించడం నేర్చుకున్నాడో అతడు యితరులతో కేవలం భౌతిక జీవులన్నట్లుగాక ఆత్మలన్నట్లు వ్యవహరిస్తాడు. ఎందుకంటే అమరత్వమంటే మరణాన్ని జయించడమని గాదర్ధం. మనసుతో జన్మించిన ప్రతి జీవికి అప్పటికే యివ్వబడింది. జీవితానికి, మరణానికి అతీతమవడం. దీనర్థం ఆరోహణతో మనసు, సమాచార దేహంగా మనిషి జీవించడమాపివేసి చివరికి ఒక ఆత్మగా ఆధ్యాత్మలో జీవించడం. ఎవరయితే విచారానికి, దుఃఖానికి లోనవుతాడో, సంవేదనలకు ఉద్వేగాలకు బానిసో, అశాశ్వతమయిన విషయాల స్పర్శతో వ్యాప్తమయి ఉంటారో వారు అమరత్వానికి తగినవారు కాలేరు. వాటిని గెలిచేవరకు, విముక్తుడయిన మనిషికివి బాధాకరమవలేనంత వరకు, ప్రాపంచిక పదార్ధ సంబంధితమయిన వాటన్నింటిని ఆనందాన్ని, దుఃఖాన్ని యిచ్చే వేవయినా వివేకవంతమయిన, ప్రశాంతమయిన సమానత్వంతో మనలో రహస్యంగానున్న ప్రశాంతమయిన, శాశ్వతమయిన ఆత్మవలె గూడా! స్వీకరించగలిగేంత వరకు ~~ఈ~~ విషయాలనుంచుకోవాలి. దుఃఖంతో భీతితో అర్జునుడు కలవరపడినట్లు కలవర పాటుకు లోనవడం, ప్రయాణించవలసిన మార్గాన్నుండి తప్పిపోబడడం, స్వీయ సానుభూతి, దుఃఖం భరించలేక పోవడాలతో ఆక్రమింపబడడం, తప్పించుకోలేని దేహ మృత్యువు అనే అల్పమయిన సన్నివేశాన్నుండి వెనుకకు దూకడం, అనార్యుల అజ్ఞానమిది. ఇది అమరమయిన జీవితం వైపు ప్రశాంతమయిన బలంతో ఎక్కుతున్న ఆర్యుని మార్గంగాదు.

జనన మరణాలు మైలురాళ్ళు

మనుష్యుల మరణం కోసం మనం దుఃఖించడం ఎవరి గురించి విచారించడానికక్కడ మరణం లేదో వారి కోసం అజ్ఞానపూరితంగా విచారిస్తుండడమే. ఎందుకంటే వారు ఉనికిలో నుండి వెళ్ళిపోలేదు. ఏ బాధాకరమయిన లేక భయంకరమయిన పరిస్థితి మార్పులోనూ విలవిలలాడలేదు. కానీ మృత్యువుకు ఆవల ఉండడం తక్కువేమీ గాదు. జీవితంలో కంటే ఎక్కువ సంతోష ప్రదమవని, పరిస్థితిలోనూ లేదు. కాని యధార్థతలో ఉన్నత సత్యమే అసలయిన సత్యం. అందరూ ఆ నేనే, ఆ ఒక్కటే. మన అవగాహనకందని ఓ అద్భుతంగా, మనమెవరిని చూస్తామో, మాట్లాడతావెూ, వింటావెూ ఆ దివ్యత్వం. ఎందుకంటే మనం కోరుకుంటున్నది, జ్ఞానమని ప్రకటించుతున్నది ఏ మానవ మనసు ఎప్పటికీ తెలుసుకోని ఈ పరిపూర్ణతను తెలుసుకున్న వారి నుండి నేర్చుకున్నది. ఇక్కడ వున్న యిది ప్రపంచంతో, దేహ గురుత్వంతో కప్పివేయబడింది. జీవితమంతా దాని నీడ మాత్రమే. ఆత్మలోనుండి భౌతిక వ్యక్తీకరణలోనికి రావడం, దానిలో నుండి మరణంతో మనం వెళ్ళిపోవడం దాని అల్పచలనాలలో ఒకటి మాత్రమే, ఇదని మన గురించి మనమెప్పుడు తెలుసుకుంటే అప్పుడు చంపేవాడు లేక చంపబడింది అన్నది ఓ అసంబద్ధత అవుతుంది. జీవన్మరణాలనే మైలు రాళ్ళతో నున్న యాత్రనే గొప్ప వలయంలో విరామ ప్రాంతాలుగా నున్న ఆవలి ప్రపంచాలతో, మన అభివృద్ధి, పోరాటం, గెలుపులకు మాధ్యమాలుగా సంతోషంగానో, సంతోషం లేకుండానో ఉన్న జీవిత పరిస్థితులన్నింటితో, దేనివైపు ఆత్మ ప్రయాణిస్తుందో ఆ అమరత్వమే నివాసంగా ఉన్న దానితో మనిషి ఆత్మగా తననభివ్యక్తం జేసుకుంటూ ఉన్నదో ఆ శాశ్వతత్వం, మనం ఎందులో జీవించాలో ఆ ఒక్క విషయం మాత్రమే సత్యం.

CWSA 19:61-64 — *- శ్రీ అరవిందులు*

అమృతత్వం - లోతైన అర్థం

వ్యక్తిగత దేహం మరణించకుండా బ్రతికి ఉండడం అనే అర్థం ప్రాచీన ఆధ్యాత్మిక బోధనలో ఒక అంశంగా యెన్నడూ భావించబడలేదు. ఆ అర్థంలో తీసుకొంటే సమస్త జీవులు అమరమైనవే, నశించేవి కేవలం రూపాలే. మోక్షం

పొందలేని అంతరాత్మలు పునరావృతమయ్యే యుగాల ద్వారా జీవిస్తూనే ఉంటాయి. అభివ్యక్త లోకాలు లయించినపుడు సమస్తమూ, బ్రహ్మమునందు ముకుళించుకొని లేదా రహస్యంగా ఉండిపోయి మరో నూతన సృష్టి ప్రకటితం కాగానే తిరిగి జన్మిస్తాయి. యుగాంతం, ప్రళయం అంటే యుగాల వలయాకార గమనంలో తిరుగుతూండే వ్యక్తిగత రూపాలు అన్నీ విశ్వం రూపంలో వున్న సృష్టి అంతా తాత్కాలికంగా లయించిపోవడం. కాని అది కేవలం ఒక క్షణిక విరామం మాత్రమే. నూతన సృష్టి విజృంభణం ముందుండే ఒక నిశ్చల నీరవ విరామ సమయం. ఆ జీవులు తిరిగి ప్రత్యక్షమై తన పురోగతికి సంబంధించిన గతిశక్తిని తిరిగి పొందేందుకు మళ్లీ ఒక మొత్తంగా తయారై, పునర్నిర్మితమౌతాయి. మన భౌతిక మరణం కూడా ఒక ప్రళయమే. గీత ప్రస్తుతం మృత్యువుకు సంబంధించి యీ అర్థంలోనే ప్రళయం అనే పదాన్ని "ప్రళయ వేత్థి దేహభృత్" అని వాడింది. దేహాన్ని ధరించిన అంతరాత్మ ప్రళయానికి చేరుకుంటుంది. అంటే పదార్ధ రూపం నశించి పోవడం దగ్గరకు చేరుకుంటుంది. ఆ పదార్ధ రూపంతో తానేకమని జీవి భావించేటట్లు అజ్ఞానం తయారు చేసిన ఆ రూపం తన ప్రాకృతిక మూలకాల (పంచభూతాల)లోనికి యిప్పుడు లయింపజేసుకుంటుంది. విశ్వ పురుషుడు లేక విశ్వ అస్తిత్వం తన అంతంలేని యుగాల చక్రాన్ని, కొంత విరామ సమయం తరువాత తిరిగి ప్రారంభించినట్లుగానే కొంత విరామం తరువాత ప్రళయంలో కూడా నిలిచి వున్న అంతరాత్మ స్వయంగా ఆ చ్రకంలో తిరిగి తిరిగి వస్తుండే మూలకాల (పంచభూతాల) నుండి తయారైన ఒక నూతన దేహాన్ని తీసుకొంటుంది. కాలచక్రంలోని యీ అమరత్వం దేహధారులైన సమస్త జీవులకు సామాన్యమే.

లోతైన అర్ధంలో అమృతత్వం అంటే ఈ విధంగా మృత్యువును దాటి జీవించడం, సదా యిలా తిరిగి తిరిగి రావడం కన్న భిన్నమైనది. అమృతత్వం ఒక మహోన్నత స్థితి. ఆ స్థితి యందు పరమాత్మ తాను జనన మరణాలకతీతమైన దాననని, తన అభివ్యక్తిచే నియమించబడువాడను గానని, తాను అనంతం, అవినాశి, మార్పులేని శాశ్వతత్వాన్ని యెరిగి ఉంటుంది. అది అమరం ఎందుకనంటే ఎన్నడూ జన్మించనిది గనుక యెన్నడూ

మరణించనిది. పరమేశ్వరుడు, పరంబ్రహ్మమూ అయిన పురుషోత్తముడు, యీ అమృత శాశ్వతత్వాన్ని సదా పూని ఉంటాడు. దేహాన్ని తీసుకొన్నందు వల్ల లేక నిరంతరం జగద్రూపాలను, శక్తులను తనమీద ఆరోపించు కొన్నందు వల్ల ప్రభావితుడు గాడు, ఎందుచేతనంటే అతను యీ ఆత్మ జ్ఞానంలో సదా కొనసాగుతూ స్థిరంగా ఉంటాడు. తన స్వీయ శాశ్వతత్వ యెరుకతో యెట్టి మార్పు లేకుండా ఉండటమే అతని అసలు స్వభావం. ఆద్యంతాలు లేనట్టి ఆత్మ యెరుక గల వాడు ఆతడు. ఇక్కడ సర్వదేహాలలో నివసిస్తున్న వాడు, కాని ప్రతి దేహంలో జన్మించని వాడుగా, ఆ అభివ్యక్తివల్ల తన చేతనలో పరిమితికి లోను గాని తానూ తనపై ఆరోపించుకొన్న భౌతిక ప్రకృతికి పరిమితుడు గాని వానిగా నివసిస్తున్నాడు. ఏలనన తన విశ్వజనీన ప్రేరేపిత సృష్టి క్రీడకు సంబంధించిన కేవలం ఒక స్వల్ప సందర్భం మాత్రమే. మోక్షం, అమృతత్వం అంటే పురుషోత్తముని, మార్పు చెందనవకాశమే లేని యీ సచేతన శాశ్వత అస్తిత్వంలో నివసించడం, కాని యిచటికి యీ మహనీయ ఆధ్యాత్మిక అమృతత్వంలోనికి చేరడానికి దేహం ధరించిన అంతరాత్మ, నిమ్న ప్రకృతి ధర్మం ప్రకారం నివసించడం యెంత మాత్రం జరుగకూడదు. వాస్తవానికి తన స్వకీయ శాశ్వత, సారభూత, నిజ ధర్మం అయినటువంటి దైవ మహోన్నత జీవన ధర్మాన్నది సంతరించుకోవాలి. తన రహస్య ఆది మౌలిక అస్తిత్వం కంటే అల్పమైనది కానటువంటి తన సంభూతికి సంబంధించిన ఆధ్యాత్మిక పరిణామంలో అది భగవంతునితో సారూప్యతలోనికెదగాలి.

CWSA 19:421-23

మహనీయ సంభావ్యత

మానసిక మనుగడ కంటే మరింత నిజమైన మనుగడ లభిస్తుందనీ, భౌతిక జీవనం కంటే ఒక మహనీయమైన జీవనం లభిస్తుందనీ ఆశించినట్లుగానే ఇచటి మానవులు సాధారణంగా, గారవించి కావాలని కోరుకొనే తన రూపాలతో వున్న నిమ్న జీవితం, భోగాలు ఇక నెంత మాత్రం జాగృతమైన ఆత్మకు వాంఛా విషయం కాజాలదు. ఆవల వున్న దానికై అతడు

ఆకాంక్షించాలి. ఈ మృత్యు మయ కేవల దృశ్యమాన ప్రపంచానికావలగా వున్న తన యధార్థ స్థితిలోనికి చేరు అర్హతను పొంద తాను తయారుగావడానికి అతడు వాటి నుండి ముందుగా స్వేచ్ఛను పొందాలి. అప్పుడు మాత్రమే అతడు నిజంగా యీ ప్రపంచంలోని మరణించే జీవితంలోనే మర్త్య చేతన నుండి తనను తాను స్వతంత్రునిగా చేసుకొని, అమృతునిగా, శాశ్వతునిగా ఉండగలడు. లేని యెడల తనను తాను కోల్పోయినట్లు తన యధార్థ ముముక్షత్వం నుండి పతనమైనట్లు అనుకొంటాడు.

CWSA 18:16-17

బ్రహ్మ ప్రాప్తి

మృతత్వ స్థితి నుండి అమృతత్వ స్థితిలోనికి తప్పించుకొని పోవడమే మనకు బ్రహ్మప్రాప్తి. దానివల్ల మనకు అర్థమయ్యేదేమిటంటే మృత్యువు లేకుండా బ్రతుకడం గాక, జనన మరణాల ద్వంద్వ సంకేతాలకావలగా వున్న మన శాశ్వత అస్తిత్వ యధార్థ ఆత్మను కనుగొనడం అని. దేహంలో మార్పు చెందుతూన్న అశాశ్వతమైన జీవితానికి విరుద్ధమైన కేవల అంతరాత్మ జీవితం అని అమృతత్వానికి మనమిచ్చే అర్థం. దేహంలోని జీవితమన్నది జననం, మరణం, పునర్జన్మల ద్వారా జరుగుతుంది. నిస్సహాయంగా చావు, పుట్టుకల యీ ధర్మానికి లోబడి లేక నిమ్న ప్రకృతి యీ ధర్మానికి తదితర ధర్మాలకు, తన అజ్ఞానం వల్ల లోబడినట్లు కన్పిస్తూన్న కేవల మానసిక జీవిలా జీవిస్తున్న దైహిక జీవనం కంటే అది ఉన్నతమైనది. స్వేచ్ఛామయ పరిపూర్ణ యధార్థ స్వభావాన్నెరిగి, స్వంతం చేసుకొని తనకు తాను, తన నిర్దిష్ట రూపాలకు సర్వాధికారిగావడం అనేవి వాటికతీతంగా యెదగడానికి అంతరాత్మకు గల ఆలంబనాలు. దీన్ని తెలుసుకొని, స్వంతం చేసుకోవడమంటే బ్రహ్మమునెరిగి స్వంతం చేసుకోవడమే. అశాశ్వత ప్రపంచం నుండి శాశ్వత ప్రపంచంలోనికి సాంత ప్రపంచం నుండి అనంత ప్రపంచంలోనికి ఉద్ధరితం గావడమే. భువి సంబంధ విషాదానందాల నుండి విశ్వాతీత ఆనంద సుఖ స్థితిలోనికారోహించడమే.

అశాశ్వత ప్రపంచంలో వస్తువుల ఆకారాలపై వుండే మమకారాన్ని, రాగాన్ని లేకుండా చేసుకోవడం ద్వారానే యిది జరగాలి. మనం యేకత్వాన్ని,


అమృతత్వాన్ని సాధించాలంటే దాని మృత్యువును, ద్వంద్వాలను మన నుండి దూరం చేయాలి. కాని ఇంకా మనమీ ప్రపంచంలోనే ఉన్నాం గనుక యీ ప్రపంచంలో వున్న యేదో దాని ద్వారా మాత్రమే యీ ప్రపంచానికతీతంగా వెళ్ళగలం. అంటే దాని ఆకారాల ద్వారా మాత్రమే మనం కేవల పరిపూర్ణతను కనుగొనాలి. అందుచేత మనం వాటిని నిశితంగా పరిశీలించి, మొదట మనస్సు, జీవితం, భాషణం, యింద్రియ రూపాలను అవగాహన చేసుకొందాం. అవన్నీ కూడా పైకి కన్పించే ఆకారాలు, అపరిపూర్ణ సూచనలు, వాటి వెనుక జగత్తు సూత్రాలున్నాయి. యీ సూత్రాల ద్వారా యేకైకం పనిచేస్తోంది. ఇదిగో యీ జగత్తు సూత్రాల దగ్గరకు మనం పోదాం. పోయి వాటి స్వకీయ యేకైక భగవత్తత్త్వం, ప్రభువు, బ్రహ్మం నందు వాటి స్వకీయ పరమోన్నత లక్ష్యాన్ని, నిరపేక్ష చలనాన్ని కనుగొనేందుకు, ప్రపంచంలో వాటి సాధారణ లక్ష్యం, చలనాల నుండి వాటిని మరలించుదాం. సాధారణ మనస్సు తన కార్య విధానాలను వీడి అతీత చేతనా మనస్సును కనుగొనేటట్లు, సాధారణ అభిభాషణ, యింద్రియం, తన కార్య విధానాలను వీడి అతి మానస ఆది పరమ వాక్కును, అతి మానస యింద్రియాన్ని కనుగొనేటట్లు ఐహిక జీవితానికి సంబంధించిన పైపైన సాగే కార్య విధానాలను వీడి అతీత జీవన విధానాన్ని కనుగొనేటట్లు వాటిని మళ్లించి లాక్కు రావాలి.

CWSA 18:93-94 — *శ్రీ అరవిందులు*

మరణ భయాన్ని అధిగమించేందుకు మరో మార్గం కూడా ఉంది. ఇది చాలా తక్కువమందికి మాత్రమే అందుబాటులో ఉంది. విషయం తెలియడానికి చెబుతున్నా. బ్రతికుండగానే మృత్యు ప్రపంచంలోనికి ఉద్దేశ్య పూర్వకంగా చైతన్య స్థితిలో వెళ్ళి మళ్ళీ ఆ ప్రాంతం నుండి భౌతిక ఉనికిలోనికి, పూర్తి స్మృహతో శరీరంలోనికి పునః ప్రవేశించాలి. అందుకోసం అతడు గురూపదేశం పొందినవాడై వుండాలి.

CWM 12:86 — *శ్రీమాత*

అమరదివ్య దేహ సాధ్యాసాధ్యతలు



ఇక్కడ వున్నదంతా వైరుధ్యాల విచిత్ర విలాసం
స్వయంగోప్యమైన కాంతి మహత్వమే చీకటి
దాగిన ఆహ్లాదానికి దీనమైన ముసుగే ఆవేదన
సనాతన జీవనానికి సత్సాధనమే మృత్యువు.
బతుకుదారుల వెంట చావు నడిచి వస్తున్నా
దేహం జనించిన వేళ చెంతనే నిలిచి వున్నా
కుటిల మానవ కర్మలపై ఆఖరితీర్పు చెబుతున్నా
దాని ద్వంద్వమైన మోము అసలు రూపు వేరు.
మరణం ఒక సోపానం, ద్వారం, తడబడుగమనం
దానిచేత జీవాత్మ జన్మలు దాటాలి
విజయగర్భితమైన విషాద పరాజయం
మన అమృత స్థితివైపు పురిగొల్పే కొరడా దెబ్బ.
అచేతన జగతి ఆత్మకు స్వయం నిర్మిత గది
తెరిలిలేని రాతిరి సనాతన దివసానికి ఛాయ.

మన అంతమో ఆరంభమో కాదు అంధకారం.
ఓపరాని విశ్వవ్యథలో ముందే మేలుకోకుండా
ఆ కాలజనని గర్భంలో భద్రంగా దాగాము.
చిరంతన తేజం నుండి ఆమె వద్దకు వచ్చాము
తేజంతో జీవిస్తాము, తేజాన్నే చేరుకుంటాము

అమరత్వం అంటే మరణం లేని స్థితి కాదు

అమరత్వానికి మృతిలేని స్థితికి మధ్య తేడా ఉంది. ఆ విషయాన్ని సావిత్రిలో శ్రీ అరొబిందో చాలా చక్కగా వర్ణించారు.

మాన పార్థివ దేహానికి భవిష్యత్తులో సంక్రమించనున్న స్థితి మృతిలేని స్థితి. అది నిరంతర పునర్జననం. నమ్యత లేకపోవడం వల్ల విశ్వచాలనానికి అనుగుణంగా మారలేని అసమర్థత వల్ల మళ్లీ దిగజారకుండా. పతనం కాకుండా భవిష్యద్దిశలో దేహం పతనం చెందుతుంది అన్నమాట.

ఒక్క అంశం మాత్రమే స్థిరంగా మిగులుతుంది. ప్రతి ఒక్క అణువులోను దాని అంతరంగంలోని అంశాల కూర్పువేరు. వాటివల్లనే పదార్థంలో భేదాలు ఏర్పడతాయి. బహుశా అదేవిధంగా ప్రతీవ్యక్తిలోను తన దేహకణాల కూర్పు ప్రత్యేకంగా ఉంటుంది. బాహ్యరూపు మారి నా అంతరంగంలో కూర్పు మారకుండా ఉంటుంది. తక్కినదంతా ధ్వంసంగావించబడి, మళ్లీ పునర్నిర్మించబడుతుంది. అయితే మృత్యువు దిశగా పతనం కాకుండా ఆ విధ్వంసంలో అది నవీకరించబడుతుంది. ఆరని ఆకాంక్షతో దివ్యసత్య ప్రగతిశీల చలనాన్ని అనుసరిస్తూ అది ఎప్పటికప్పుడు తనను తాను పునరావిష్కరించుకుంటుంది.

అది జరగాలంటే ఈ దేహం లేదా దేహ చైతన్యం ముందుగా తనను తాను విస్తరింపజేసుకోవడం నేర్చుకోవాలి. అది తప్పని సరిగా జరగాలి. లేకుంటే అతిమానస తేజపు ఒత్తిడికి దేహ కణాలు అట్టుడుకినట్టు ఉడికిపోతాయి.

సామాన్యంగా ఏమి జరుగుతుందంటే ఆకాంక్ష తీక్షణతలో, ప్రేమ పారవశ్యంలో పతాకస్థితికి శరీరం చేరుకున్నప్పుడు ఆ తీవ్రతకు తట్టుకోలేకపోతుంది. నిర్లిప్తత ఆవరిస్తుంది. స్తబ్దుగా ఉండిపోతుంది. నెమ్మదిగా పరిస్థితులు సర్దుకుంటాయి. ఓ కొత్త ప్రకంపన మునుపు లేని శక్తిని నీలో పూరిస్తుంది. కానీ అంతలోనే అన్నీ వెనుకటి స్థితికి జారుకుంటాయి. కాబట్టి

అతిమానస శక్తి తీవ్రతలను నిబ్బరంగా భరించడం నేర్చుకోవాలంటే నిన్ను నీవు విస్తరింపజేసుకోవాలి. శరీరం స్తబ్దతలోకి జారిపోకుండా నిరంతరం ముందుకు సాగాలి. దివ్య సత్యపు ఆరోహణాత్మక గమనాన్ని అనుసరించాలి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ, నవంబర్ 25, 1959

దేహ పరిమితులు :

మనుషులు మరణించకపోతే, వయసుపైబడుతున్న కొద్దీ శరీరం పనికిరాకుండా పోతుంది కదా? శరీరం సంక్షయం కానపుడే మనుషులు మరణం నుండి విముక్తి పొందగలరు. శరీరం సంక్షయం చెదుతుంది గనుకనే వాళ్లు మరణిస్తారు. శరీరం నిష్ప్రయోజకం అవుతుంది గనుకనే మరణిస్తారు. మరణించకూడదు అంటే శరీరం నిష్ప్రయోజకం కాకూడదు. అందుకు భిన్నమైన పరిణామం జరగాలి. శరీరం సంక్షయం చెందుతుంది కనుక పూర్తి శిథిలావస్థని చేరుకుంటుంది కనుకనే మరణం అవసరమవుతుంది. శరీరం కూడా అంతరాత్మ ప్రగతి శీల చలనాన్ని అలవరచుకుంది అంటే అంతరాత్మ వ్యక్తిత్వానికి ఉండే ప్రగతిశీలత, పరిపూర్ణ పరాయణత శరీరానికి ఉంటే, అది చనిపోవలసిన అవసరం ఇక ఉండదు. ఏళ్లుపైబడుతున్నంత మాత్రాన శైథిల్యం సంభవించనక్కర్లేదు. జీవితం ఆరంభంలో కనిపించే పరిపూర్ణత కోసం ప్రయాస చివరికంటా కొనసాగే అవకాశం లేకపోలేదు. అయితే ఆ ప్రయాస అన్యరూపాల్లో కొనసాగవచ్చు. అయితే నిరంతరాయమైన ఎదుగుదల ఉండే అవకాశం లేదని ముందే ఒకసారి అన్నాను. అదే జరిగితే ఎప్పటిప్పుడు ఇళ్లు ఎత్తు మారుస్తూ పోవలసి ఉంటుంది. ఎత్తులో ~~ఈ~~ వృద్ధికి బదులుగా పరిపూర్ణతలో వృద్ధిని సాధించగలము. ఆకారంలో పరిపూర్ణతను సాధించగలము. ఆకారంలోని అపరిపూర్ణతలని క్రమంగా సవరిస్తూ పోవాలి. బలహీనతల స్థానంలో శక్తిని ప్రవేశపెట్టాలి. అసమర్థతల స్థానంలో కౌశలాన్ని ప్రవేశపెట్టాలి. ఇలా ఎందుకు జరుగకూడదు? మీరు అలా జరుగుతుందని ఎందుకు అనుకోరంటే వాస్తవాలని వేరేవిధంగా చూడడానికి అలవాటు పడ్డారు. అయితే ఇలా జరగకూడదని బలమైన కారణం ఏమీ లేదు.

CWM 5 : 111-12

నిజమైన అమరత్వం

చాలాకాలం క్రితం ఇక్కడికి వచ్చిన వారిలో కొంతమంది ఆశ్రమంలో చేరితే చాలు అమరత్వం సిద్ధిస్తుందని వచ్చేవారు. వాళ్లు అమరత్వాన్ని గాఢంగా

ఆకాంక్షించారు. అది సహజమే. ఎందుకంటే అప్పటికే వాళ్లు ముసలివాళ్లు. వారి బతుకుబాట ఇంకా ఎంతో దూరం ముందుకు పోదని వారికి తెలుసు. ఆ బాట అనంతంగా విస్తరించాలని వారి ఆశ. 'అమరత్వం' అంటే వారి వర్తమాన స్థితిని నిరాఘాటంగా పొడిగించుకోవడం. మనుషులకి అంతే అర్థమవుతుంది. అలాంటి ఆశని వెలిబుచ్చిన ఒకరితో ఇలా అన్నాను. "అందరూ అమరులు కాగలరో లేదో నాకు తెలియదు. కాలేకపోవచ్చు. కానీ అమరత్వాన్ని సాధించగల సత్తాగల వారిలో కూడా దానికి కావలసిన రుసుం చెల్లించగలవారు ఎందరు ఉన్నారు?" అందుకోసం ఎన్నో విషయాలని వదిలిపెట్టవలసి ఉంటుంది. కాబట్టి వారిలో సగానికి సగం మంది "అబ్బ! అదంతా అయ్యే పని కాదులే" అని పెదవి విరుస్తారు.

ఒకసారి ఒక చిత్రకారుడు నవ్యజగతి ఎలా ఉంటుందని అడిగాడు. అతడికి అమరత్వ సిద్ధి గురించి చెప్పాను. అప్పుడిక సూర్యుడి నుండి భూమి మీద పడే కాంతి వంటి ప్రతిబింబిత కాంతి అవసరం ఉండదని, వస్తువులు స్వయం ప్రకాశం అవుతాయని చెప్పాను. నేనా మాటలు అంటుంటే అతడి ముఖంజేవురించింది. కాసేపయ్యాక ఇలా అన్నాడు.

"కాని వస్తువుల కాంతి ప్రస్ఫుటం చెయ్యాలంటే ఛాయ లేకుండా చిత్రాన్ని వేసేదెలా?" అప్పుడు నేనన్నాను, "సమస్యలోని సూక్ష్మాన్ని చక్కగా గ్రహించావు సుమా!"

అన్నిటికన్నా ముఖ్యమైనది, అన్నిటికన్నా కఠినమైనది అహంకారాన్ని విడనాడడం. పరిపాకం లేని వారికి అహంకారాన్ని వొదులుకోవడం అంటే ప్రాణాలు వొదులుకోవడం లాంటిదే. వారికి అహంకార లయం అంటే ఆత్మ లయంతో సమానం. నిజంగా అలా జరగదు కాని మొదట్లో అనిపిస్తుంది. అమరత్వం కావాలనుకుంటే పరిమితులని త్యజించాలి. అన్నిటికన్నా పెద్ద పరమితి అహంకారం. కాబట్టి "నాకు" చెందిన అమరత్వం వల్ల లాభం ఏముంది?

CWM 04:69-70 - *శ్రీమాత*

శారీరక రూపాంతరీకరణము

ఎవరైతే ఈ శరీరాన్ని భౌతికంగా రూపాంతీకరణ చెందించాలను కుంటార్లో వారు తప్పక ఎంతో సహనంతో వేచి ఉండవలసినదే. రూపాంతీకరణకు సమయం ఎంతైనా కావచ్చు. మూడు వందల

సంవత్సరాలు, ఐదు వందల సంవత్సరాలు, ఒక వేయి సంవత్సరాలైనా కావచ్చు. నాకైతే కనీసం మూడు వందల సంవత్సరాలు. నేను పొందిన అనుభవంతో వాస్తవంగా అతి తక్కువగా మూడు వందల సంవత్సరములు అని నేను అనుకుంటున్నాను.

నీ శరీరం ఎలా నిర్మించబడింది? పూర్తిగా జంతు శరీరంలోని అవయవాల్లో అవి పనిచేసే తీరు ఎలా ఉంటుందో అదే విధంగా నిర్మించ బడింది. నీవు పూర్తిగా ఆధారపడినవాడవు. ఒక క్షణంలో వెయ్యోవంతు భాగమైనా గుండె పనిచేయడం ఆగిపోతే నీ జీవితం ఆగిపోయినట్లే అదే ముగింపు కూడా. నీ సచేతన సంకల్పం లేకుండానే శరీరం మొత్తం స్వయంగా దానికదే పనిచేసుకుంటూ పోతుంది. (నీ కోసం సంతోషంగా, శరీరం పనిచేసే తీరును నీవు జాగ్రత్తగా పర్యవేక్షిస్తే అది ఎప్పుడో అపసవ్యదిశతో పనిచేసి ఉండి ఉండేది) అంతా అక్కడే ఉంది. ప్రతిదీ అవసరమే. ఎందుకంటే అది ఆవిధంగా నిర్వహించబడింది. ఏ ఒక్క అవయవం లేకుండా పూర్తిగా ఏ పనీ చేయలేవు. ఆ అవయవాన్ని సూచించడానికి నీలో ఏదో ఒకటి ఉండి తీరాలి.

ఈ భౌతిక అవయవాలతో కూడిన అమరిక అంతా కూడా పూర్తిగా పైనుండి, ఆ ఉన్నత శిఖరాల నుండి ప్రత్యక్షంగా వచ్చే ఒక సచేతనా శక్తితో కదలికతో కదిలించబడిన సచేతనా సంకల్పంతో రకరకాల ప్రకంపనాలతో కూడిన శక్తి కేంద్రాలతో ప్రతీ అవయవాన్నీ భర్తీ చేయడమనే రూపాంతీకరణను సూచిస్తుంది. ఇక ఇక్కడ ఉదరమూ లేదు గుండే లేదు. రక్త ప్రసరణా లేదు. ఊపిరితిత్తులూ లేవు. ఏ భాగమూ లేదు. అంతా అదృశ్యమౌతాయి. కానీ ఆ అవయవాలన్నీ పూర్తిగా సరియైన స్థితిలో వున్న ప్రకంపనాలతో తిరిగి భర్తీ చేయబడినట్లుగా సంకేతిస్తాయి. అవయవాలన్నీ భౌతికశక్తి సంకేత కేంద్రాలు మాత్రమే. అవన్నీ అంత ముఖ్యమైనవీ కావు. వాస్తవాలూ కాదు, కొన్ని కొన్ని పరిస్థితులలో ఒక రూపాన్ని గానీ సహాయాన్ని గానీ వాటికందిస్తాయి. ఈ రూపాంతరీకరణ చెందిన శరీరం అప్పుడు జంతువుల శరీరంలో లాగా అభివృద్ధి చెందిన సాంకేతిక ప్రతినిధులుగా గాక నిజమైన శక్తి కేంద్రాల ద్వారా పనిచేస్తాయి. కాబట్టి ప్రప్రథమంగా జగత్సంబంధ శక్తిలో నీ హృదయం దేనిని సూచిస్తుందో తెలుసుకోవాలి. ఆ విషయాలన్నింటిపట్లా సచేతనంగా ఉన్నప్పుడు

ఆ అవయవాలన్నీ సంకేతాలన్నీ సూచించే నిజమైన ప్రకంపనాల ఎరుక కలిగి ఉంటావు. అప్పుడు నెమ్మదిగా నీవు శరీరంలో వున్న శక్తి కేంద్రాలన్నింటినీ కూడగట్టుకొని ప్రతి అవయవాన్నీ ఒక సచేతన శక్తికేంద్రంగా రూపాంతరీకణ నొందించి ఆ సంకేత చలన దిశను నిజమైన శక్తి చలనంతో భర్తీ చేయగలుగు తావు. అలా జరగడానికి మూడు వందల సంవత్సరాలు పడుతుందని నేను అనుకుంటున్నాను, నమ్ముతున్నాను. అంతటి శక్తి వున్న రూపాన్ని పొందాలంటే చాలా ఎక్కువ సమయం పడుతుంది. అది ఎంతంటే మనకు తెలిసినంత కూడా కాదు. అంతకన్నా మహోన్నతమైనది. ఎవరైనా కలలుగనే సహజమైన మృదుత్వం కలిగిన రూపం, ఎలాగైతే నీ అనుభూతుల కదలికలతో ముఖ వ్యక్తీకరణాలు మారిపోతాయో అలాగే నీ శరీరంతో ఎలా వ్యక్తపరచాలను కుంటున్నావో దానికనుగుణంగానే శరీరం రూపాంతరీకరణ చెందుతుంది. (రూపంలో మార్పు కాదు ఉన్న శరీరంలోనే రూపాంతరీకరణ చెందుతుంది). అది చాలా శక్తివంతమైనదిగా, చాలా కాంతివంతమైనదిగా, నెమ్మదిగా, ప్రశాంతంగా పరిపూర్ణ మృదుత్వంతో సంపూర్ణ స్థితి స్థాపకతతో. అప్పుడు సంకల్పానికనుగుణంగా తేలికౌతుంది. నీవు ఎప్పుడైనా కలగన్నావా? బలంగా భూమిని తాకితే అంతే బలంతో పైకెగరగలవని చాలా ఎత్తుగా నీవు ఎగురగలవు అనీ కలగన్నావా! నీవు ఇటూ అటూ విహరిస్తావు. నీ భుజాన్ని యిటువైపు కదిపితే యిటు కదుల్తావు. అటు కదిపితే అటు కదుల్తావు. నీవు ఎటు కావాలనుకుంటే అటు చాలా తేలికగా వెళ్ళగలవు. అంతా పూర్తయ్యాక చివరకు నీ శరీరంలోకి తిరిగి వచ్చేస్తావు. నీ శరీరంతో కూడా మెలకువగా ఉన్నప్పుడు ఆ విధంగా తప్పక చేయగలగాలి. అలాగే శ్వాసకు సంబంధించిన వాటితో కూడా కొన్ని చేయాలి. కానీ అక్కడ ఇక ఊపిరితిత్తులు లేవు. ఈ సంకేత చలనానికావల తేలిక స్వభావ సమర్థతినిచ్చే నిజమైన శక్తివంతమైన చలనమున్నది. అప్పుడు నీవు ఏ మాత్రమూ గురుత్వాకర్షణకు చెందిన వాడవు కాదు. దాన్నుండి తప్పించుకుంటావు. అలా ప్రతి అవయవానికి కూడా.

ఊహించుకోవడానికి అంతే లేదు. నీవు ఎప్పుడు కాంతివంతంగా ఉండాలనుకుంటే అప్పుడే, ఎప్పుడు పారదర్శకంగా ఉండాలనుకుంటే అప్పుడే ఉండవచ్చు. సహజంగా శారీరక వ్యవస్థలో ఎముకల అవసరమే లేదు. అది

అంతరావయవాలు చర్మంతో కప్పబడిన అస్థిపంజరమూ కాదు. మరొక రూపం. సంకల్పానికి విధేయంగా ఉండే శక్తి కేంద్రము. అంటే ఇక్కడ గుర్తించడానికి ఒక నిర్దిష్ట రూపం ఉండదని కాదు. రూపం ఘన పదార్థాలతోగాక గుణాలతో శక్తికేంద్రాలతో నిర్మించబడింది. చెప్పాలంటే ఆచరణాత్మక కార్యసాధక వాస్తవాలతో కూడిన ఒక రూపం. ఆ రూపం స్థూలంగా, స్పష్టంగా, దృఢంగా కనిపించే పదార్ధ రూపానికి భిన్నంగా వ్యతిరేకంగా, మృదువుగా, చలించేదిగా, సంకల్పంతో సచేతనంగా ఉంటుంది.

CWM :58-60

అమరత్వము - అతిమానసీకరణ ఫలితము

అమరత్వము అతి మానసీకరణ ఫలితమే గాని బాధ్యతతో విధిగా, ఆవశ్యకంగా వచ్చేదిగాను అంటే శాశ్వతమైన అనంతంగా యిప్పుడున్న జీవితం యథాతథంగా కొనసాగడం కాదు. చాలామంది దాన్ని కొనసాగింపుగా అనుకొని తమ కోరికలతో అలాగే ఉండిపోయి అంతులేకుండా వాటిని తృప్తి పరుస్తూనే ఉంటారు. అలాంటి ఆనందానికి ఏ విలువా లేదు. అంతకు ముందే అలాంటివారు అలసిపోతారు. దైవంలో నివసించడం దివ్య చైతన్యాన్ని కలిగి ఉండడమే అమరత్వము. శరీరాన్ని దివ్యత్వం చెందించి దాన్ని దైవకార్యాల కోసం ఉపయోగపడే పరికరంగా ఈ శరీరాన్ని తయారు చేయడమే. దివ్య జీవితం దాని భౌతిక వ్యక్తీకరణ మాత్రమే.

CWSA 28:314 - *శ్రీ అరవిందులు*

చైతన్య పరివర్తన

చైతన్యంలో పరివర్తన ఆవశ్యక అంశం, అది లేనిదే భౌతికసిద్ధి లభించదు. కానీ శరీరం మరణానికి, అస్వస్థతకు, క్షయించడానికి, బాధకు, అచైతన్యానికి, అజ్ఞాన సంబంధ ఇతర ఫలితాలకు బానిసగా వున్నంత వరకు అతిమానసిక రూపాంతరీకరణ పూర్ణత్వం సాధ్యం కాదు. ఒకవేళ ఇవి నిలిచివుంటే, అతిమానసిక అవరోహణ అవసరం లేదు- ఎందుకంటే దైవంతో మానసిక, ఆధ్యాత్మిక సంయోగాన్ని కొని తెచ్చే చైతన్యం- అధిమానసం సరిపోతుంది, ఉన్నతమనసు వరకు కూడ సరిపోతుంది. మన:ప్రాణశరీరాలలో

సత్యం శక్త్యుత్పాదక చర్యకు అతిమానసిక అవరోహణ అవసరమవుతుంది. ఇది భౌతిక అచైతన్యం అదృశ్యమవ్వటాన్ని అంతిమఫలితంగా సూచిస్తుంది, శరీరం ఎప్పటికీ క్షయించడానికి, అస్వస్థతకు స్వాధీనం కాదు. అంటే మరణంగా సంభవించే సాధారణ ప్రక్రియకు ఇది లోబడి వుండదు. శరీర మార్పు జరగాలంటే అది ఆ శరీరంలో నివసించే వ్యక్తి సంకల్పం వల్లనే జరగాలి. ఇది (మూడువేల సంవత్సరాలు జీవించాలనే నిబంధన కాదు, ఎందుకంటే అది ఒక బంధం అవుతుంది) భౌతిక అమృతత్వసారం, ఇంకా వ్యక్తి వేయి సంవత్సరాలు, అంతకన్నా ఎక్కువ కాలం నివసించాలంటే పరిపూర్ణసిద్ధి పొందినప్పుడు అది అసాధ్యం కాదు.

- శ్రీ అరవిందులు

మృత్యువుపై విజయం

మృత్యువును జయించడమనేది అతి మానసీకరణంలోని పరిణామ ఫలంలో ఒకటి గనుక అతిమానస అవరోహణ గురించిన నా అభిప్రాయాలు ముందే తెలిపానేమో నాకు తెలియదు.

కానీ అతిమానస అవరోహణ అప్రయత్నంగానే ప్రతి ఒక్కరినీ అమృతులను చేస్తుందని నేను ఎప్పుడూ చెప్పలేదు, ఆలోచించలేదు. దానికి ఉన్మీలనమై ఉన్న వారికి, ఆ పిదప అతిమానస చైతన్యాన్ని, దాని ఫలితాలను పొందేవారికి మాత్రమే అతిమానస అవరోహణ అత్యుత్తమ పరిస్థితులను కల్పిస్తుంది. కానీ ఇది సాధన ఆవశ్యకతను తొలగించదు. ఒకవేళ అది తొలగిస్తే, సమస్త పృధ్వి మనుష్యులు, కుక్కలు, కీటకాలు హఠాత్తుగా మేలుకొని తమను తాము అతిమానసంగా కనుగొనటమనే హేతుపర్యవసానం వుంటుంది. అప్పుడు ఆశ్రమము, సాధన అవసరముండదు.

అన్నింటికంటె ముఖ్యం చేతన అతి మానసిక పరివర్తన. మరణాన్ని జయించడమన్నది చాలా చిన్న విషయం. అది చిట్టచివరకు లభించే భౌతిక ఫలితమే గాని అన్నింటికంటె ముందు లభించే ఫలితం గాదు లేక అత్యంత ముఖ్యమైన ఫలితమూ గాదు అని నేనెప్పుడూ చెప్తూనే ఉన్నాను. మొత్తం పూర్తి అవ్వడానికి జత చేయవలసిన అంశమే గాని, అవసరమైన, తప్పని సరియైన ఒక అంశం కాదు. దాన్నే ముందు పెట్టడమంటే. ఆధ్యాత్మిక విలువలన్నింటినీ విపర్యం చేయడమే అవుతుంది. అంటే సాధకుడు ఏ

ఉన్నత ఆధ్యాత్మిక లక్ష్యంతో కాకుండా జీవితానికి అంటుకుని ఉండే ఒక ప్రాణికంతో లేదా శరీర రక్షణ కోసం స్వార్థపూరితమైన, సంకుచిత సాధనతో ప్రేరేపితమవుతాడు- అటువంటి ఉద్దేశ్యం అతిమానస పరివర్తనను తీసుకురాదు.

భౌతిక అమృతత్వం

అతిమానసీకరణం లేకుండా శరీరానికి అమృతత్వం వుండదు. యోగశక్తికి ఆ సామర్థ్యం వుంటుంది, యోగం వలన రెండు వందలు లేదా మూడు వందల సంవత్సరాలు లేదా అంతకన్నా ఎక్కువగా జీవించవచ్చు కానీ అతిమానసం లేకుండా అమృతత్వానికి యథార్థ మూలసూత్రం వుండదు.

భవిష్యత్తులో భౌతిక సాధనం ద్వారా మరణాన్ని జయించవచ్చునని విజ్ఞానశాస్త్రం కూడా విశ్వసిస్తుంది. అది ఇచ్చే కారణాలు కూడా పరిపూర్ణం అనిపిస్తాయి. దీనిని అతి మానస శక్తి చేయదనే దానికి కారణం లేదు. భూమి మీద రూపాలు కలకాలం వుండవు (ఇతర తలాలలో ఉంటాయి) ఎందుకంటే ఇవి ఆత్మ పురోభివృద్ధిని ప్రకటించలేనంత కఠినంగా వృద్ధి చెంది వుంటాయి. ఒకవేళ అవి దానిని ప్రకటించడానికి తగినంత నమ్యంగా వుంటే, అవి కలకాలముండవనే దానికి కారణం లేదు.

అమృతత్వం విషయానికొస్తే దేహంపై మమకారం వున్నంత వరకు అది ప్రాప్తించదు. ఎందుకంటే దేహంతో తాదాత్మ్యత లేని, తనలోని అమృత అంశలో జీవించడం ద్వారా, దాని చేతనను, క్రియాశక్తిని జీవకణాలలోనికి తీసుకురావడం ద్వారా అది ప్రాప్తించగలదు. నేను యోగమార్గాల గురించి మాట్లాడుతున్నాను, మరణాన్ని అధిగమించగల భౌతిక సాధనాలను ఆవిష్కరించడం సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు అంగీకరిస్తారు. (కనీసం సిద్ధాంతపరంగా), కానీ అది కేవలం ప్రస్తుత శరీరంలో ప్రస్తుత చైతన్యాన్ని పొడిగించడమే అవుతుంది. చైతన్యంలో పరివర్తన, పనివిధానంలో పరివర్తన వుండనంతవరకూ అది అల్పప్రాప్తి మాత్రమే.

అమృతత్వం అతిమానసీకరణ వలన సాధ్యమయ్యే ఫలితాలలో ఒకటి, కానీ ఇది ఒక విహిత ఫలితం కాదు, దీనివలన శాశ్వతత్వము, జీవితం యొక్క అనిర్ణీత పొడిగింపు వుంటుందని దానర్థం కాదు. అలా వుంటుందని చాలామంది భావిస్తారు, తమ మర్త్య కోరికలతో వారువున్న విధంగానే

నిలిచివుంటారని, ఆకోరికలను అంతం లేకుండా తీర్చుకోవడమే తేడా అని అనుకుంటారు; అటువంటి ఒక అమృతత్వము, సాధించడానికి తగినంత యోగ్యత కలది కాదు, అంతేకాకుండా మనుష్యులు దానికి త్వరలోనే విసిగిపోతారు. దైవంలో నివసించడం, దివ్యచైతన్యాన్ని కలిగివుండడమే అమృతత్వం. శరీరాన్ని దివ్యం చేయగలగటం, దైవ్యకార్యాలకు, దివ్యజీవనానికి సరిపోయే ఒక సాధనంగా తయారుచేయడం దాని భౌతిక ప్రకటన మాత్రమే.

CWSA 28:312-14 - *శ్రీ అరవిందులు*

అతి మానస దేహము

ఈ భూమిమీదకి తీసుకురావలసిన అతిమానస దేహానికి నాలుగు విశేష లక్షణాలు ఉన్నాయి. భార రహితం, అనుగుణ్యాత, నమ్యత, ఒదుగుదల మరియు ప్రకాశం. ఎప్పుడైతే భౌతిక శరీరం సంపూర్ణ దివ్యత్వాన్ని సంతరించుకుంటుందో అప్పటి నుండి ఆ శరీరానికి ఎల్లప్పుడూ గాలిలో తేలుతున్న భావన కలుగుతుంది. శరీరం బరువు లేకుండా తేలికగా తామసిక లక్షణాలు, అజ్ఞానము లేకుండా ఉంటుంది. పరిసరాలకు పరిస్థితులకు అనుగుణంగా మారేశక్తికి అంతులేదు. ఎలాంటి పరిస్థితులలో పెట్టినా అవసరాలకు అనుగుణంగా మారిపోతుంది. ఎందువలన అంటే దాని పూర్తి చేతనను క్రిందకు ఈడ్చేసే జడత్వాన్ని అశక్తతను తరిమి వేస్తుంది. దాడి చేసి తూట్లు పొడవటానికి సిద్ధంగా వున్న దుష్ట శక్తులన్నింటినీ అతిమానస నమ్యతా స్వభావంతో నిరోధిస్తుంది. విరుచుకుపడే ఆ దుష్ట శక్తుల మీద ప్రతిఘటన మందకొడిగా ఉండదు. దానికి విరుద్ధంగా మృదువుగా ఉంటూనే దుష్ట శక్తులను నిర్వీర్యం చేసి బయటకి వెళ్లే మార్గం చూపేదిగా ఉంటుంది. అందువలన దుష్ట పరిణామాలను ఎదుర్కోవలసిన అవసరం ఉండదు. అత్యంత ప్రమాదకర దాడులు సైతం చిన్న నష్టం కూడా కలిగించలేవు. ఆఖరుకు అతి కాంతివంతమైన పదార్థముగా మారి అందులోని ప్రతి కణమూ అతి మానస చేతన కాంతిని ప్రసరింపజేస్తుంది. సూక్ష్మ దృష్టిని తెరచి ఉంచిన వాళ్లు మాత్రమే కాకుండా సాధారణ మానవుడు కూడా ఆ ప్రకాశాన్ని అనుభవించగలుగుతాడు. అది అందరికీ విశదమయ్యే సత్యం, శాశ్వత నిదర్శనం అది సందేహపరులను విశ్వాసం లేని వాళ్లనుకూడా నమ్మించగలదు.

భౌతిక శరీర పరిణామం సర్వోత్కృష్ట ఆధ్యాత్మిక పునర్జన్మ - పరిపూర్ణంగా సాధారణ గతాన్ని తుడిచి వెయ్యడం. ఆధ్యాత్మిక పునర్జన్మ అంటే మన పూర్వజన్మ సంబంధాలను, పరిస్థితులను నిరంతరంగా విసిరి వేస్తూ ప్రతీ స్వచ్ఛమైన క్షణములో జీవితాన్ని నూతనంగా ప్రారంభించడం. నిరంతరంగా కొనసాగే మన పాత కర్మల నుండి స్వేచ్ఛను పొందడం, వేరే విధంగా చెప్పాలంటే స్వాభావికంగా జరిగే కార్యకారణ చర్యల బంధాల నుంచి విముక్తి. చేతనలోంచి గతాన్ని తుడిచి వేయడమనే పనిని విజయవంతంగా సాధించగలిగినపుడు మన జ్ఞాపకాలలో స్పష్టంగా ఉండే మనల్ని పట్టుకుని వేళ్ళాడుతూ జలగల్లా రక్తాన్ని పీల్చుతూ వున్న అతిఘోర తప్పిదాలు, అపరాధాలు, భ్రమలు అన్నీ కూడా మనల్ని విడిచిపెట్టి, మనకి చాలా సంతోషాన్ని కలిగించి వెళ్లిపోతాయి. ఈ స్వచ్ఛత కేవల ఆలోచనలో మాత్రమే కాదు, ఇది ఒక అత్యంత ధృడమైన, ప్రయోగాత్మక ఆచరణాత్మక భౌతిక వాస్తవం. మనం నిశ్చయంగా స్వతంత్రులమైతే, ఏదీ మనల్ని ప్రభావితం చెయ్యలేదు. ఇంకా కట్టి ఉంచలేదు. ఏ బాధ్యతలూ పీడించలేవు. మన గతాన్ని నిరోధించి, తోసి వేయాలనుకుంటే గతాన్ని దాటి పైకి ఎదగాలనుకుంటే,కేవలం శరణాగతి లాంటి చర్యలు మాత్రమే సరిపోవు. మనం మార్పు చెందని గతం ఉన్నదనే సంగతి మర్చిపోయి ప్రకాశవంతమైన చేతనా స్థితిలోకి ప్రవేశించాలి. అదే మన బంధాలను తెగగొడుతుంది. పునర్జన్మను పొందడం అంటే మొట్టమొదటగా మన అంతరాత్మిక చేతనలోకి ప్రవేశించడం, అక్కడ మనం దైవంలో ఒక భాగంగా కలసి ఉన్నాం నిత్య కర్మల ప్రభావం నుంచి శాశ్వత విముక్తితో. కానీ ఆధ్యాత్మికంగా జాగృతమవకుండా ఇది సాధ్యపడదు. దైవానికి యెల్లప్పుడూ సమర్పితమై ఉండి మనలోని అంతరాత్మను ఒకసారి గట్టిగా యెరుగ గలిగితే, బంధాలన్నీ లేకుండా పోతాయి. అప్పుడు విడవకుండా కొత్త జీవితం ప్రారంభం అవుతుంది. అప్పుడు గతం మనల్ని చీల్చలేదు. ఆధ్యాత్మిక పునర్జన్మ చివరకు చేరుకునే ఉన్నత దశను మీకు తెలియ జేయడానికే నేను చెప్పేది. నిజానికి ఈ విశ్వంలోని ప్రతిదీ ప్రతిక్షణం నిరంతరంగా మాయమయిపోయి, మళ్ళీ ప్రతీక్షణం కొత్తగా సృష్టించబడుతోంది.

CWM 3:175-77

మరణ రహిత పరివర్తన

రెండింటి మధ్య పరివర్తన, ఎలా సాధ్యపడుతుందో మనకి తెలియడం ఎలాగంటే... అతిమానస చేతన ఇష్టపూర్వకంగా, చైతన్యవంతంగా ప్రవేశించడం అంటే అతి మానస చేతన ఒక శరీరంలోకి "మెరుగైన శరీరం"లోనికి ప్రవేశించడంతో సాధ్యమౌతుంది. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం వున్న భౌతిక శరీరమే కానీ వృద్ధి చెందింది, ఆ అభివృద్ధి స్వచ్ఛంగా భౌతిక శిక్షణ ద్వారా, ప్రస్తుతమున్న అతిశయోక్త స్థితిలో కాదు సత్యవంతమైన స్థితిలో. ఈ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చూసాను అంటే (ప్రస్తుతం భౌతిక శిక్షణ చాలా త్వరితగతిన అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రారంభం అయి ఇంకా అర్ధ శతాబ్దం కూడా అవలేదు) పరిణామంలో ఆ భౌతిక శిక్షణ మెరుగుదల తెస్తుంది. ఈ నాలుగు లక్షణాలు వాటి అర్థం సమ్యత (మెత్తదనం/సాగేగుణం) జీవిలోని భిన్న భాగాల మధ్య సమతౌల్యత, సహనం, సామరస్యత ఈ నాలుగు లక్షణాలు కలిగిన శరీరం అతి మానస చేతనకి మృదువైన సాధనం లేక పనిముట్టు అవుతుంది.

అంటే అతిమానస చేతన ఈ విధమైన ఇష్టపూర్వక చైతన్యంతో శరీరంలో పరివర్తన సిద్ధమైంది. ఈ శరీరాన్ని అభివృద్ధిలో శిఖరాగ్రానికి తీసుకువెళ్లాలి. శరీర కణాలన్నిటినీ ఉపయోగించి, అవును చైతన్యంతో, సర్వోత్కృష్ట శక్తులతో భర్తీ చెయ్యడం (అది ఇక్కడ జరిగింది శ్రీమాతలో ఆ క్షణంలో) అది కూడా అత్యంత సామర్థ్యంతో. చేతన ఏ శరీరాన్ని తన నివాసంగా చేసుకుందో ఆ శరీరాన్ని సజీవం చేస్తుంది. కావలసిన లక్షణాలన్నీ సరిపడే పరిమాణంలో ఉంటాయి. సాధారణంగా ఆ శరీరాన్ని అత్యంత సమర్ధతతో వాడుకుంటాయి. ఈప్రభావంతో మరణిస్తున్న కుళ్లిపోతున్న వ్యర్ధ కణాల నుండి వచ్చే వ్యర్థాల పరిమాణం అతి తక్కువగా మారుతుంది. అది ఖచ్చితంగా ఎంత అన్న విషయం సరిగ్గా ఇప్పటికీ తెలియనిది.

ఈ విషయాన్ని ఇష్టపూర్వకంగా జీవితాన్ని నిరవధిక కాలానికి పొడిగించకుండా చేతన ఒక శరీరం నుండి ఇంకొక శరీరానికి మారవలసి ఉంటుంది. అది కూడా బాగా సన్నద్ధతో ఉన్న శరీరం. సన్నద్ధత బాహ్యానికి భౌతికంగా (లోపల కాదు) బాహ్యంగానే. నా ఉద్దేశ్యంలో కొన్ని యోగ్యతలు, తన శరీరంలో ముందు లేని వాటిని ఈ అభివృద్ధి ద్వారా ఆర్జించిన తరువాత,

ఆ నాలుగు లక్షణాలు సరిపడే పరిమాణంలో సంపూర్ణంగా లేకపోవడం వల్ల వాస్తవానికి ఆ నాలుగు లక్షణాలు సరిపడ ప్రమాణంతో సంపూర్ణతతో ఉంటే రూపాంతర ప్రక్రియను భరించగలదు.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ నవంబర్ 15-1960

నూతన శరీరంలోనికి మారడం

అవును కానీ నువ్వు నూతన శరీరంలోనికి 'మారడం' గురించి మాట్లాడుతున్నావు? ఆ స్థితిలో ఎవ్వరైనా నూతన శరీరంలోనికి మారవలసిందే. కానీ మార్పు (దాని గుప్త స్థితి దృష్ట్యా అది తెలిసిన వాస్తవం) అప్పటికే సిద్ధంగా వున్న శరీరంలోనికి జరుగుతుంది తప్ప జన్మించబోయే శరీరంలోనికి కాదు. ఈ మార్పు స్వీకరించే శరీరపు ఆధ్యాత్మిక వ్యక్తిత్వ గుర్తింపు ద్వారా జరుగుతుంది. అంటే అది ఆధ్యాత్మిక వ్యక్తిత్వాల సమ్మేళనము, అది సాధ్యమే (శ్రీమాత నవ్వుతూ) నాకు ఆ ప్రక్రియ తెలుసు. ఇది సాధ్యపడాలంటే అహాన్ని వదిలిపెట్టవలసి ఉంటుంది. అవును ఖచ్చితంగా అహాన్ని వదిలి పెట్టాలి. కానీ అతి మానసిక శక్తి కలిగిన వ్యక్తిత్వ సాధనకు అహాన్ని వదిలిపెడితే సరిపోతుందా (నేను వ్యక్తిత్వం అనే పదం వాడవచ్చునా? నాకు తెలియదు. 'అది వ్యక్తిత్వం లేదా మూర్తిత్వం') అతి మానసిక జీవిలోని అహాన్ని రద్దు చెయ్యగానే సమాప్తమైన తరువాత, ఆ జీవి ఇతర జీవులలో ఉన్న అహాన్ని నిర్బల పరచగలదు. అప్పుడు అలా నిర్బల పరచడం వలన సాధారణంగా పునర్జన్మ ద్వారా కలిగే సంకోచ ప్రక్రియ రద్దు చేయబడుతుంది. అది భయంకరమైన విషయం. నువ్వు చూడు అలా సంకోచించి నూతన జీవిలోకి ప్రవేశించడానికి జరిగే కాలయాపన. ఇలా చైతన్యంతో జరిగే మార్పు ఇష్ట పూర్వకమే గాక చైతన్యంతో ఒక శరీరం నుండి ఇంకొక శరీరంలోకి, ఏ శరీరం జీవిలో అహం సంపూర్ణంగా జీవించి ఉండదో దానికి ఇతర జీవుల అహాన్ని రద్దు చెయ్యగల శక్తి దాదాపుగా ఉంటుంది.

దీనంతటికీ నిగూఢ క్రియా విధానం అభివృద్ధి చెయ్యాలి. చేతనకు అది దాదాపుగా హేతుబద్ధం అయ్యుండాలి. అదే సరైన ప్రక్రియ.

జీవిలోని ప్రాణాన్ని దాదాపుగా నిరవధికంగా పొడిగించ గలిగే పరిస్థితులు సుమారుగా లేదా దాదాపుగా తెలుసు (అది భావించడం కన్నా ఎక్కువ. అవి తెలుసు) రూపాంతరం చెందే అత్యంత దుర్బల శరీర భౌతిక సమతుల్యత


దెబ్బతినకుండా నివారించగల ప్రక్రియ ద్వారా ఈ చర్యను నేర్చుకున్నారు. అది ప్రతినిముషం దాదాపుగా అక్కడ ఉండే ప్రతిక్షణం అధ్యయనం. ఇది చాలా క్లిష్టమైన భాగం. ఎందువలన క్లిష్టమైనది అన్న కారణాలను నేను ముందుగానే మీకు చెప్పాను. చొచ్చుకుని వచ్చే శక్తులు చాలా అనిశ్చిత స్థితిలో ఉన్నాయి. ఉండాలి కూడా. అవి చాలా దూరం ప్రయాణించిన తరువాత నూతన సమతుల్యతా స్థితికి చేర్చడం జరిగింది.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఏప్రిల్ 17, 1965.

నూతన శరీరంలోనికి మారడం, అవసరమనిపిస్తే ఆ విధానాన్ని తిరిగి ఉపయోగించవచ్చు. అదే ప్రధాన భావన కాదు. మిక్కిలి స్వాభావికం. అలా జరగవచ్చు. నేను చెప్పేది అంతా ఏమిటంటే ఈ కణాల చేతన అహాన్ని వదిలిపెట్టేసాయి (నేను అనుకోవడం ఎందుకు వదిలిపెట్టాయంటే, ఈ శరీర నిర్మాణం అహం లేకుండా జరగడం మూలాన దాని అవసరం ఒకప్పుడు ఉండి ఉండవచ్చు. ఇహముందావసరం యెప్పటికీ రాదు.) అహాన్ని వదిలివేశాక వేరొక శరీరంలోకి వ్యక్తమవడం పెద్ద కష్టంగా భావించదు. అదేకాక ఇదే సంపూర్ణ ప్రయోగాత్మక అనుభూతి, నా ఉద్దేశ్యంలో చేతన ఈ శరీరాన్ని, ఆ శరీరాన్ని, ఇంకో శరీరాన్ని వాడుకోవడం వంటి అనుభూతులు నాకు చాలా కలిగాయి. అది కొన్ని విషయాలకు కేవలం క్షణికమే అయినా శాశ్వతం కాకపోవచ్చు. కానీ ఇష్టతతో ఆ భావనలో చాలాసేపు ఉండి నేను దృఢంగా దాన్ని అనుభవించగలుగుతాను.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఏప్రిల్ 21, 1965

అనువాదం : డా॥ టి.యస్. రాజకుమారి, 9849412227



అమరత్వామృతం

ప్రతి ఒక్క మతశాఖకు దైవాన్ని సమీపించడంలో తనదైన పద్ధతి ఉంటుంది. అందువల్లనే శ్రీ అరవిందులు వాటిని వేరువేరు కుండలతో పోల్చారు. కాని ఆయన అంటారు నీవు ఏ మార్గాన్ని అనుసరించినా, కేవలం లక్ష్యమే ముఖ్యం. ఏ మార్గాన్ని అనుసరించినా లక్ష్యం ఒక్కటే. ఏ కుండలో ఉన్నా అమృతం ఒకే విధంగానే ఉంటుంది.

కొంతమంది 'కుండ వాసన' విషయం లేవనెత్తుతూ నీవు అనుసరించే మార్గాన్ననుసరించి అమృతం రుచి ఉంటుందని అంటారు. అనగా దైవంతో నీ సంయోగంలో అది ప్రభావం చూపుతుందని చెప్తారు. దానికి శ్రీ అరవిందుల సమాధానం : మార్గం వేరు కావచ్చు, ప్రతి ఒక్కరు తాను ఎక్కువగా ఇష్టపడ్డ మార్గాన్ని లేదా తన అభిరుచికి అత్యధికంగా అనుకూలించే మార్గాన్నే ఎంచుకుంటారు. కాని తనకు తాను అమృతం, దైవంతో సంయోగం, ఎల్లప్పుడు తన ఆధిపత్య శక్తిని కలిగి ఉంటుంది.

ఇప్పుడు దైవంతో సంయోగం ద్వారా మనం అమరత్వ చైతన్య లబ్ధిని పొందుతామని అన్నప్పుడు, దానర్థం మనలోని చైతన్యం ఏది శాశ్వతమో దానితో ఐక్యం చెందుతుందనీ, ఆ కారణంగా తనకు తానుగా శాశ్వతత్వ అనుభూతిని పొందుతుందనీ. మనం శాశ్వతత్వం ఎక్కడ ఉంటుందో ఆ ప్రదేశాల ఎఱుకను పొందుతాం. కాని దీనర్థం మన శరీరం పరివర్తన చెందిందని కాని, శాశ్వతత్వాన్ని పొందిందని కాని కాదు. కారణం, దాని కోసం పూర్తిగా మరొక పద్ధతిని అనుసరించాల్సి ఉంటుంది. నీవు తప్పనిసరిగా ఈ చైతన్యాన్ని మొదట పొందటమే కాకుండా, దానిని ఈ భౌతిక ప్రపంచంలోకి తీసుకు వచ్చి, పరివర్తనకై దానిని భౌతిక చైతన్యం మీద పనిచేయించడమే కాకుండా భౌతిక పదార్థపు పరివర్తన మీద కూడా పనిచేయించాలి అది పూర్తిగా చెప్పుకోతగిన పనే.

CWM 10:83-84.

Vol. 52, No. 12
December 2022

Date of Publication
1st December 2022

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — *Sri Aurobindo*



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001